# telugulō bhahujana vachana kavithvaṁ - vastu rūpa viślēṣhaṇa

A Thesis submitted to the University of Hyderabad in partial fulfilment of the requirement for the award of

Doctor of Philosophy
Telugu

**Researcher**
**RAGHAVENDER K**
**(Reg No: 16HTPH11)**

**Supervisor**
**Prof. G. ARUNA KUMARI**

Department of Telugu
School of Humanities
University of Hyderabad
Hyderabad, Telangana - 500 046
Telangana, India

September – 2022

# తెలుగులో బహుజన వచన కవిత్వం – వస్తు రూప విశ్లేషణ

పిహెచ్.డి., పట్టా కోసం హైదరాబాదు విశ్వవిద్యాలయానికి

సమర్పించిన పరిశోధన గ్రంథం


పరిశోధకుడు

**రాఘవేందర్ కె**

16HTPH11

పర్యవేక్షకులు

**ఆచార్య జి. అరుణ కుమారి**

తెలుగు శాఖ

మానవీయ శాస్త్రాల విభాగం

హైదరాబాదు విశ్వవిద్యాలయం

హైదరాబాదు, తెలంగాణ – 500046


సెప్టెంబర్ - 2022

# DECLARATION

I, **RAGHAVENDER K.(Reg No. 16HTPH11),** hereby declare that this Thesis titled '**telugulō bhahujana vachana kavithvaṁ - vastu rūpa viślēṣhaṇa'** submitted by me under the guidance and supervision of **Professor. G. Aruna Kumari** is a bonafide research work. I also declare that it has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma. I hereby agree that this dissertation can be deposited in Shodhganga / INFLIBNET.

**Date:**

**RAGHAVENDER K**
**Reg. No. 16HTPH11**

# CERTIFICATE

This is to certify the Thesis entitled **'telugulō bhahujana vachana kavithvaṁ - vastu rūpa viślēṣhaṇa'** **submitted** by **Mr. RAGHAVENDER K** bearing **Regd. No. 16HTPH11** in partial fulfilment of the requirements for the award of Doctor of Philosophy in the School of Humanities, Department of Telugu is a bonafide work carried out by him under my supervision and guidance.

The thesis is free from plagiarism and has not been submitted previously in part or in full to this University or any other University or Institution for the award of any degree or diploma.

**A.Published in the following publications:** Parts of this thesis have been: (NOT EXACT PARTS) Issues discussed in the following papers have been presented elaborately in the chapter 3 of the thesis.)

**1. "*telugulō bhahujana vachana kavithvaṁ - sanskaraṇa dr̥kpathaṁ*"(ISSN 2456-4702),** Vol:16. Bhavaveena Pg. No. 192-196, December – 2018. Chief Editor "Pitta Santhi" M.A.(Tel), M.Sc(Psy).M.Ed.,M.Phil(Edu). (Ph.D). C/o. Dr. Busi Venkataswamy. Holy Homes Apartment, Postal colony. 4th Line, 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963. P.A.S. College, Pedanandipadu -522235, Guntur Dist., A.P.

**2.** "Telugu vachana kavitvaṁ - B. C. Vāda spuha" (ISSN2349- 1353). Vol: 7. ARTS & EDUCATION, INTERNATIONAL RESEARCH JOURNAL. Pg. No. 121 – 124, February – 2020. Editors: Dr. Ratnakar D B, Dr. Jgmohan Bajaj & Dr. Mannepalli Gundala. IMRF International Publishing House, #1-90, Near VTPS Main Gate, Ibrahimpatnam, Krishna Dt, A.P., India Website: www.imrfedu.org Email: info@imrf.in Mobile: 09533421234.

A n d

**B.Presented in the following National and International seminars:** (Issues presented in the following papers have been discussed elaborately)

**1. "Telugu vachana kavitvaṁ - strīla vivakṣa" Telugu literature, history & Culture – A Perspective,Internatonal Seminar,** conducted by KVR Govt. College for women, (A), Karnool, Andhra Pradish, India, on February 26&27, 2020.

**2. "Glōbalaijēṣan kathalu - prapañcīkaraṇa prabhāvaṁ" The impact of globalization on Hindi and other Indian Languages,** conducted by St. Joseph's college for women.(A), Vasakhapatnam, A.P, on December 09&10 2016.

Further, the Student has passed the following courses towards fulfilment of coursework requirement for Ph.D.

| **Course Code** | **Name** | **Credits** | **pass/fail** |
|---|---|---|---|
| 1. HT-801 | Research Methodology | 4.00 | PASS |
| 2. HT-802 | History of Telugu Research | 4.00 | PASS |
| 3. HT-803 | Studies in Literature and Language | 4.00 | PASS |
| 4. HT-804 | Specialized Area and Broad Field | 4.00 | PASS |

| Prof. G. Aruna Kumari | Prof. Darla Venkateswara Rao | Prof. V.Krishna |
|---|---|---|
| **Research Supervisor** | **Head, Department of Telugu** | **Dean, School of Humanities** |

# విషయ సూచిక


**కృతజ్ఞతలు** **I –IV**

**ప్రవేశిక** **V – XV**

**మొదటి అధ్యాయం: తెలుగులో వచన కవిత్వం – ఆవిర్భావ వికాసం** **1–41**

1.0. నేపథ్యం 1

1.1. ఆధునికత 2

1.2. ఆధునిక కవితా ప్రక్రియలు 4

1.3. వచన కవిత్వం – అవతరణ 5

1.4. తెలుగులో వచన కవిత – వివిధ పేర్లు 6

1.5. వచన కవిత్వం – నిర్వచనాలు 7

1.6. వచన కవిత్వం – పాశ్చాత్యుల నిర్వచనాలు 8

1.7. తెలుగువాళ్లు చెప్పిన నిర్వచనాలు 9

1.8. వచన కవిత్వం లక్షణాలు 10

1.8.1. నిరాడంబరత 12

1.8.2. లయ–అంతర్లయ 12

1.8.3. అంతర్నాదం 13

1.8.4. తూగు 14

1.8.5. విసురు – ఊపు 14

1.8.6. పాదబద్ధత 15

1.8.7. గమన వైవిధ్యం 16

1.8.8. ప్రాసలు 16

1.8.9. వ్యావహారిక శైలి 17

1.8.10. నియమరాహిత్యం 17

1.9. వచన కవిత్వం – ఛందస్సు 18

1.10. సంప్రదాయ కవిత్యంపై వచన కవుల నిరసన 19

1.11. తెలుగులో వచన కవితారంభం 21

1.12. వచన కవితా వికాసం 22

1.12.1. అభ్యుదయ కవిత్వం 25

1.12.2. నయాగర కవులు 26

1.12.3. దిగంబర కవులు 26

1.12.4. విప్లవ కవిత్వం 27

1.12.5. తిరుగుబడు కవులు 28

1.12.6. చేతనా వర్తన కవులు 29

1.12.7. అనుభూతి కవులు 29

1.12.8. స్త్రీవాద కవిత్వం 30

1.12.9. ఎస్సీ కవిత్వం 33

1.12.10. షెడ్యూల్డ్ తెగల కవిత్వం 35

1.12.11. బి. సి. కవిత్వం 36

1.12.12. మైనారిటీ కవిత్వం 38

1.12.13. ప్రాంతీయ కవితోద్యమం 39

రెండవ అధ్యాయం: తెలుగులో బహుజన సాహిత్యం – ఆవిర్భావ వికాసం 42-89

2.0. ఉపోద్ఘాతం 42

2.1. ఆర్యావర్తనంకు ముందు భారతదేశ స్థితిగతులు 44

2.2. ఆర్యావర్తనంకు ముందు భారతదేశ మూలవాసులు 46

2.3. భారతదేశంలోకి ఆర్యావర్తనం జరగడం 49

2.4 మూలవాసులపై ఆర్యుల దాడి 50

2.5. చాతుర్వర్ణ వ్యవస్థ ఏర్పాటు 51

2.6. చాతుర్వర్ణ వ్యవస్థ ప్రతిఫలనం 54

2.7. హిందూమతం–స్త్రీ 58

2.8. తెలుగులో బహుజన సాహిత్య భీజాలు 60

2.8.1. బహుజన సాహిత్య ఆవిర్భవ నేపథ్యం 64

2.8.2. దళిత నుండి బహుజన వరకు జరిగిన పరిణామ క్రమం 66

2.9. భారతదేశం బహుజన సాహిత్యం – సంక్షిప్త వివరణ 70

2.9.1. మరాఠి బహుజన సాహిత్యం 71

2.9.2. కన్నడ బహుజన సాహిత్యం 72

2.9.3. తమిళ బహుజన సాహిత్యం 73

2.9.4. మలయాళీ బహుజన కవిత్వం 73

2.9.5. హిందీ బహుజన సాహిత్యం 74

2.9.6. గుజరాత్–బహుజన సాహిత్యం 75

2.10. తెలుగులో బహుజన కవిత్వం – ఆవిర్భావం 75

2.10.1. స్త్రీవాద కవిత్వం 76

2.10.2. ఎస్సీ కవిత్వం 79

2.10.3. షెడ్యూల్డ్ తెగల కవిత్వం 82

2.10.4. బి. సి. కవిత్వం 83

2.10.5. మైనారిటీ కవిత్వం 87

**మూడవ అధ్యాయం: తెలుగులో బహుజన వచన కవిత్వం – వస్తు విశ్లేషణ 90–194**

3.0. పరిచయం 90

3.1. వస్తువు 92

3.2. జంబూద్వీప కాలం – బహుజన మూలాలు 94

3.3. ఆర్యుల రాక – మూలవాసుల ఆక్రమణ 97

3.4. అమానవీయ వర్ణవ్యవస్థ – రూపకల్పన 100

3.5. ఆధిపత్య భావజాలం 104

3.6. కులాధిపత్యం 105

3.7. న్యాయవ్యవస్థ – ఆధిపత్య ధోరణి 107

3.8. ఆధిపత్య భావజాలం – నేటి పరిస్థితులు 109

3.9. వర్ణవ్యవస్థపై తిరుగుబాటు 111

3.10. ఆహారంపై ఆంక్షలు 113

3.11. దేశభక్తికి కొలమానం ఏమిటి? 115

3.12. ప్రశ్నించే గొంతును నొక్కివేయడం 117

3.13. మూలవాసులు, విదేశీయులు – బహుజనుల వాదన 120

3.14. బహుజన– బ్రాహ్మణ వ్యత్యాసం 122

3.15.విప్లవం, బహుజనం – వైవిధ్యం 123
3.16.బహుజనులపై దాడులు 127
3.17.ప్రపంచీకరణ పరిణామం శ్రామికులపై ప్రభావం 132
3.18.విద్య ప్రాముఖ్యత 134
3.19.రాజకీయ బానిసత్వం 137
3.20.బహుజన కవిత్వం – సంస్కరణ దృక్పథం 141
3.21.ప్రభుత్వ రిజర్వేషన్– సమస్య 146
3.22.బహుజన అంతర సమస్యలు 155
3.23.పుర గాథలు–వర్ణ వ్యత్యాసం 156
3.24.బహుజనులు– రాజ్యాధికారం 159
3.25.బహుజనులు– ప్రతిఘటనోద్యమం 163
3.26.షెడ్యూల్డ్ కులాలపై వివక్షత 166
3.27.గిరిజనులపై వివక్షత 167
3.28.బి. సి. లపై వివక్షత 173
3.29.ముస్లింలపై వివక్షత 180
3.30.స్త్రీ–సామాజిక వివక్ష 186

**నాల్గవ అధ్యాయం:తెలుగులో బహుజన వచన కవిత్వం – రూప విశ్లేషణ 195 –263**

4.0. రూపం – నిర్వచనం 195
4.0.1. రూపం – లక్షణాలు 196
4.0.2. రూపం – ప్రాధాన్యత 197

4.0.3. రూప – విశిష్టత 197
4.1. వస్తు రూప సంబంధాలు 198
4.2. వాదనా శిల్పం 198
4.3. వర్ణనాత్మక శిల్పం 205
4.4. సత్యనిరూపణ శిల్పం 208
4.5. కథానాత్మక శిల్పం 212
4.6. భావ చిత్రాలు 218
4.7. బహుజన కవిత్వం – భాష 224
4.7.1. మాండలిక పదాలు 232
4.7.2. అలంకారాలు 237
4.7.3. శబ్దాలంకారాలు 237
4.7.4. వృత్యానుప్రాస అలంకారం 237
4.7.5. ఛేకానుప్రాస అలంకారం 238
4.7.6. లాటానుప్రాస అలంకారం 238
4.7.7. అంత్యానుప్రాస అలంకారం 239
4.7.8. యమకాలంకారం 240
4.7.9. అర్థాలంకారాలు 240
4.7.10. ఉపమాలంకారం 240
4.7.11. రూపకాలంకారం 241
4.7.12. ఉత్ప్రేక్ష అలంకారం 242
4.7.13. స్వభావోక్తి అలంకారం 242
4.7.14. అనన్వయాలంకారం 244

4.7.15. సామెతలు 244

4.7.16. జాతీయాలు 246

4.8. వచన కవిత్వ రూప విశ్లేషణ 251

4.8.1. దీర్ఘ కవిత్వం 251

4.8.2. గేయం – గీతం – పాట 255

4.8.3. నానీలు 260

**ఉపసంహారం** 264–273

**ఉపయుక్త గ్రంథసూచి** 274–286

**యుజిసి కేర్ జర్నల్ భావవీణలో, ఐ.ఎం.ఆర్.ఎఫ్. ఇంటర్నేషనల్ పబ్లిషింగ్ హౌస్ లో ప్రచురితమైన అంతర్జాతీయ సదస్సు పత్రాలు & వ్యాసాలు.** 287 – 308

# కృతజ్ఞతలు

నా చదువుకు ఎలాంటి ఆటంకం కలగొద్దని ఎన్నో బాధల్ని కడుపులోనే దాచుకుని "మేము ఇంటి దగ్గర మంచిగానే ఉన్నాం, నువ్వు మంచిగా చదువుకో నాయనా" అని అమ్మ చెప్పిన మాటలు నన్ను ఇక్కడిదాకా నడిపించాయి. హైదరాబాదు విశ్వవిద్యాలయంలో M.A. తెలుగు చదవడానికి అర్హత సాధించిన రోజుల్లో, నా అడ్మిషన్ ఖర్చుల కొరకు అమ్మ దగ్గరున్న చేతికడియాలు తాకట్టుపెట్టి కంటతడి పెట్టిన క్షణాలు వర్ణనాతీతం. వెలకట్టలేని స్వచ్ఛమైన మనసున్న మా అమ్మ(వెంకటమ్మ)ను ఎంత స్మరించుకున్న తక్కువే. అమ్మను ఈ సందర్భంగా స్మరించుకోవడం మధురానుభూతిగా భావిస్తూ, అమ్మకు ప్రత్యేక వందనాలు.

మా ఎదుగుదల కోసం పరితపించడం తప్పా, తన త్యాగానికి తగిన గుర్తింపు ఆశించని గొప్ప త్యాగజీవి నాన్న. ఒక రకంగా చెప్పాలంటే ప్రేమానురాగాలను బయటికి కనిపించకుండా కోపిష్టి అవతారం ఎత్తిన గొప్ప నటుడు నాన్న. నన్ను ముందుకు నడపడానికి తన శక్తినంతా దారపోస్తున్నాడు. ఒక తాత్వికునిలా హితబోధలు చేసి నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిన నాయిన(వెంకటయ్య)కు, మా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ప్రత్యేక వందనాలు.

నీవు పరిశోధన పద్ధతులు ఏ మేరకు పాటించావు, సక్రమంగా చేశావా లేదా అనేది మాత్రమే నేను చూస్తాను. అంతే తప్ప నీ వ్యక్తిగత అభిప్రాయాన్ని నేను కాదనను. కాబట్టి నీ ఆలోచన ప్రకారం పరిశోధనను స్వేచ్ఛగా కొనసాగించు అని, నాకు పరిశోధనలో స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించిన మాతృ సమానురాలయిన ఆచార్య జి. అరుణ కుమారి మేడం గారి గురించి ఎంత చెప్పిన కూడా తక్కువే. మేడం గారు నాకు M.Phil నుండి ప్రస్తుతం Ph.D వరకు సూపర్‌వైజర్‌గా ఉండి ప్రోత్సాహక మాటలతో నాలో ఎంతో ఆత్మవిశ్వాసం కలిగించేది. మేడంగారి దగ్గర పరిశోధన చేయడం అనేది నా అదృష్టంగా భావిస్తాను. ఆచార్య జి. అరుణకుమారి మేడంగారికి ప్రత్యేక ధన్యవాదములు.

ఒక అంశాన్ని విశ్లేషించడానికైనా, విమర్శించడానికైనా మాకు ఎంతో దోహదం చేసిన బోధనలు ఎవరివైనా ఉన్నాయా? అంటే అందులో మొట్టమొదటగా మాకు గుర్తొచ్చే పేరు హైదరాబాదు విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు గారు. సార్ నాకు డాక్టోరల్ కమిటీ మెంబర్‌గా ఉండడమే కాక పరిశోధనకు సంబంధించి విలువైన సలహాలు ఇచ్చేవారు. అందుకుగాను ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు గారికి ప్రత్యేక ధన్యవాదములు.

నా పరిశోధనకు డాక్టోరల్ కమిటీ సభ్యులుగా ఉండి, మంచి సలహాలు, సూచనలు అందించిన డా. డి. విజయ కుమారి మేడం గారికి ప్రత్యేక ధన్యవాదములు. .

హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో నాకు బోధించిన గురువులు ఆచార్య బేతవోలు రామబ్రహ్మం గారు, ఆచార్య ఎన్. ఎస్. రాజు గారు, ఆచార్య శరత్ జ్యోత్స్నారాణి గారు, ఆచార్య రేమిల్ల వేంకట రామకృష్ణ శాస్త్రి, ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు, ఆచార్య పిల్లలమర్రి రాములు గారు, ఆచార్య విజయలక్ష్మి గారు, ఆచార్య పమ్మి పవన్ కుమార్ గారు, ఆచార్య గోనా నాయక్ గారు, ఆచార్య భుజంగ రెడ్డి గారు, డా. భూక్య తిరుపతి గార్లందరికీ ప్రత్యేక ధన్యవాదములు.

నాకు తెలియని ఎంతోమంది బహుజన కవులను పరిచయం చేసిన ఆచార్య ఎండ్లూరి సుధాకర్ సార్ గారికి, ఆచార్య సి. కాశిం గారికి ప్రత్యేక ధన్యవాదములు.

నేను ఉన్నతచదువులు చదువుకోవడానికి అన్ని వసతులు కల్పించిన హైదరాబాద్ విశ్వవిద్యాలయానికీ, ఆర్థిక సాయం అందించిన యుజిసి వారికి కృతజ్ఞతలు.

వైవాహిక జీవితంలో నాకు ఎలాంటి ఒత్తిడి లేకుండా నా ఆలోచనలకు పూర్తిగా స్వేచ్ఛనిచ్చి, నీకు ఏది మంచిగా అనిపిస్తే అది చెయ్ అని చెప్తూ నన్ను ముందుకు నడిపిస్తున్న మంచి మనసున్న నా ప్రియనేస్తం శ్రీలతకు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక వందనాలు.

నాకు M.Phil నుండి ప్రస్తుతం Ph.D వరకు పరిశోధన పరంగా ఎలాంటి సందేహాలు ఉన్నా, ఎన్నిసార్లు అడిగినా ఎంతో ఓపికతో సలహాలు, సూచనలు అందించిన అన్న డాక్టర్ డి. ఉదయ్ భాను అన్నకు వందనాలు.

ఎంతో బిజీగా ఉన్నప్పటికీ సమయం కుదుర్చుకొని తగిన సలహాలు, సూచనలు ఇచ్చిన డా. పెబ్బేటి మల్లికార్జున్ గారికి, అలాగే డా. మోహన్ రెడ్డి గారికి, డా. మార్క్ పొలోనియస్ గారికి, మధుసూదన శర్మ గారికి, డా. ప్రభాకర్ రెడ్డి, కె. రవికుమార్ గారికి, ప్రత్యేక ధన్యవాదములు.

పుస్తక సేకరణలో సహకరించిన కవులు గుడిపల్లి నిరంజన్ గారు, వనపట్ల సుబ్బయ్య గారు, వెంకట్ పవర్ గారు, భీంపల్లి శ్రీకాంత్ గారు, కేపీ లక్ష్మీ నరసింహ, గంధం అరుణ గార్లకు వందనాలు.

నాకు జూనియర్ అయినప్పటికీ కూడా ఒక మిత్రుని వలె, మంచి తమ్ముని వలె సలహాలు, సూచనలు, సహకారాలు ఇస్తున్న మల్లికార్జున్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు.

నాకు ఎలాంటి అవసరం వచ్చిన ముందుగా గుర్తొచ్చే ఆప్తమిత్రులు కొత్తగొల్ల కృష్ణయ్య, భరత వెంకటేష్, ఆర్. గోపాల్. అన్వర్ సార్ గార్లకు వందనాలు.

కర్ణాటక విశ్వవిద్యాలయం(గణితశాస్త్ర విభాగం)లో అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. పర్వతాలు గారికీ, ఉదయ్, శ్రీకాంత్, మధు, మనీష, జనని, అరవింద్ కుమార్, సాయికృష్ణ, గాయత్రి, కార్తీక్‌కులకు,

రాజు(బావ), రవీందర్ అన్న, నరసింహ(కైఫ్), సూరి, సైదులు, రమేష్, నరేష్ రెడ్డి, మహేష్, వీరస్వామి, చందుకు,

సన్నిహిత మిత్రులు రవి సామ్రాట్, పరశురాం, రవి, శ్రీను సార్, చరణ్, భారతి, మహేందర్, బాణాల మల్లేష్, చంద్రన్న, మంత్రి మల్లేష్, శంకర్, అల్లూరి మస్తాన్, మహేష్, గుడ్ల శ్రీను, ఖాజా, మల్లేష్, వెంకటేష్, రాజశేఖర్, నాగేశ్వరరావు, చందు, స్వామి, శివుడు, మల్లిఖార్జున్

సార్, అంజి సార్, బుచ్చిబాబు సార్, సి. రాధాకృష్ణ, మహేశ్వర్ జి, కూర్మకోరె రవి, కమటం కృష్ణ, పంబ పర్వతాలు, లింగరాజు, శివనాగ ప్రసాద్, అంజి, జె. వెంకటేష్, కాశీరాం గార్లకు,

ఉద్యమ విద్యార్థి నాయకులు జిలుకర శ్రీనివాస్ అన్న, పసునూరి రవిందర్ అన్న, దామెర సుమన్ అన్న, గోపని చంద్రన్న, వేణు, వెంకటాద్రి, కమలాకర్, ప్రవీణ్ కుమార్ అన్న, శ్రీలత, ఈశ్వర్, రమేష్, రామ్ చందర్, ధనుంజయ్, హరి, పృద్వీరాజు, సాయిబాబు, మారేపల్లి సురేష్, పడకంటి మహేష్, ఆదినారాయణ అన్న, తిరుపతన్న గార్లకు,

మొదటిసారి పలకపై నాచేత అఆలు దిద్దిచ్చిన మాసయ్య గురువుగారికీ, పద్మనాభయ్య సార్, వేణుగొపాల్ శర్మ సార్, మల్లయ్య గౌడ్ సార్, మురళి మోహన్ సార్, జీవానందం సార్, శిరీష మేడం గార్లకు, పాఠశాల నుండి డిగ్రీ వరకు జ్ఞానానందించిన గురువులకు, నాతో కలిసి చదివిన మిత్రులందరికీ వందనాలు.

కొల్లాపూర్ డిగ్రీ కళాశాలలో నాకు బోధన మెళకువలు నేర్పిన అధ్యాపకులకు, విద్యార్థులకు,

తెలుగు శాఖలో బోధనేతర సిబ్బందిగా ఉండి మాకు అన్నివిధాలుగా సహకరించిన భవాని శంకర్, రాంబాబు, మధు, కృష్ణ గార్లందరికీ,

నా పరిశోధనకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

**రాఘవేందర్ కె**

# ప్రవేశిక

## 1. పరిచయం

నేను జూలై 2015వ సంవత్సరంలో హైదరాబాద్ విశ్వవిద్యాలయం, మానవీయ శాస్త్రాల విభాగం, తెలుగు శాఖలో ఎం.ఫిల్. కోర్సులో ప్రవేశం పొందాను. 'జై తెలంగాణ విప్లవధంకా కవిత్వం – వస్తు వివేచన' అనే అంశాన్ని పరిశీలించాను. ఆగస్టు 2016వ సంవత్సరంలో పిహెచ్.డి. కోర్సులో ప్రవేశం పొందాను. ఆధునిక సామాజిక ఉద్యమ ప్రభావంతో వచ్చిన బహుజన కవిత్వంపై  పరిశోధన చేయాలనుకున్నాను. ఆచార్య జి. అరుణకుమారి గారి పర్యవేక్షణలో "తెలుగులో బహుజన వచన కవిత్వం – వస్తు, రూప విశ్లేషణ" అనే పరిశోధనాంశాన్ని తీసుకొని వారి సలహాలు సూచనలు, పాటిస్తూ పరిశీలించాను.

మారుతున్న పరిణామ క్రమంలో తెలుగు సాహిత్యం ఎన్నో మార్పుల్ని సంతరించుకుంది. వస్తువుతోపాటు శైలిలో ఎన్నో మార్పులొచ్చాయి. మరీ ముఖ్యంగా నేడు విస్తృతంగా వస్తున్న బహుజన సాహిత్యం, మిగతా సాహిత్యానికి ఎంతో భిన్నమైంది. "బహుజన సాహిత్యాన్ని అర్థం చేసుకోవడానికి  భారతీయ, పాశ్చాత్య అలంకారిక సూత్రాలు, సిద్ధాంతాలు పూర్తిగా సరిపోవనీ, దీన్నొక ప్రత్యేకమైన 'దళిత కళాతత్త్వ దృష్టి'తో అధ్యయనం చేయాలనీ విమర్శకులు అభిప్రాయపడుతున్నారు" ఎందుకనగా, చాతుర్వర్ణ వ్యవస్థ కారణంగా తను పుట్టిన కులమే తను ఎలా జీవించాలో నిర్దేశిస్తుంది. ఈ కారణంగా బ్రహ్మ తల నుండి పుట్టినవారు బ్రహ్మణులు మాత్రమే చదవాలనే నిబంధనవల్ల, అతి స్వల్పంగా ఉన్న బ్రాహ్మణులు చదువును వశపర్చుకున్నారు. ఒకవేళ ఇతరులు(ఎస్.సి., ఎస్.టి., బి.సి.)లు పొరపాటున చదివినా, విన్నా కఠిన శిక్షలకు గురయ్యేవారు. దాదాపుగా వెయ్యి సంవత్సరాలకుపైగా బ్రాహ్మణులు తెలుగు సాహిత్యాన్ని తమ గుప్పిట్లో పెట్టుకున్నారు. బ్రాహ్మణ కులంలో పుట్టినప్పటికీ స్త్రీలు లింగ వివక్ష కారణంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బ్రిటిష్ వారు మన దేశంలో ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టిన తర్వాత అన్ని వర్గాల వారికి విద్యాదరణ లభించింది. బహుజనులు చదువుతూ అప్పుడప్పుడే జ్ఞానవంతులవుతున్నారు. ఇందులో భాగంగా తమ చరిత్ర, సంస్కృతిని తెలుసుకునే ఆసక్తి కనబరిచారు. ఇంతకాలం తమకు జరిగిన అన్యాయనికి అసహనం వ్యక్తం చేస్తూ రచనలు

వెలువరించారు. 1985 తర్వాత వెలువడిన దళిత సాహిత్యంలో భాగంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు మొదలుకొని నేటి బి.సి సాహిత్యం వరకు అనేక రచనలు వెలువడ్డాయి. వీరి సాహిత్యం విడివిడిగా వస్తున్నప్పటికీ, వీరి లక్ష్యమంతా తమకంటూ ఒక గుర్తింపు, సమానత్వం సాధించడమే లక్ష్యం. కాబట్టి బహుజనులు(ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ)గా ఉన్న వారందరినీ ఒకే గొడుగు కిందికి తీసుకురావాలనే నేపథ్యమే బహుజన సాహిత్య దృక్పథం. వారు తమ జీవితానుభావాలను కవిత్వంలో ఎలా వ్యక్తపరిచారో తెలుపాలనే ఉద్దేశంతో "తెలుగులో బహుజన వచన కవిత్వం – వస్తు, రూప విశ్లేషణ" అనే అంశాన్ని పరిశోధనగా స్వీకరించాను.

## 2. పరిశోధనాంశ ఉద్దేశ్యం

తెలుగులో దళిత, బహుజన పదాలు వివాదాస్పదంగా మారాయి. వివాదాస్పదానికి గల కారణాలు విశదీకరించాల్సిన అవసరం ఉంది. దళిత అనే పదం అస్పృశ్యత, అవమానం, అణచివేత మొదలగు లక్షణాలు కలిగిన ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలకు వర్తిస్తుంది. "ఎస్.సి., ఎస్.టి., బి.సి., ముస్లిం., మైనారిటీలు దళితులు అని జి.లక్ష్మీనరసయ్య నిర్వచిస్తే, ఊరు దళితులైన బి.సిలు వాడ దళితులైన ఎస్.సి.లు ఒకటి ఎలా అవుతారు. దళిత ఉద్యమానికి ఔట్ సైడర్స్ అనీ, బి.సిలు డీకాస్టిఫై కావాలని సతీష్ చందర్ విమర్శించారు". ఇలాంటి కారణాలతో బి.సిలు తమను దళితుల్లో చేర్చుకోలేదని "బి.సీలను సంకేతించడానికి బహుజనులు అనే కేటగిరిని వాడుకల్లోకి తెచ్చారు. దీనితో దళిత, బహుజన అనే భావనలు ఉనికిలోకొచ్చాయి". దళిత, బహుజన పదాల మూలాల్ని విశ్లేషిస్తే ఈ వివాదాంశానికి పరిష్కారం లభిస్తుంది. ఇప్పటి వరకు తెలుగులో దళిత శబ్దం ఎక్కువగా వాడుకలో ఉన్నది. దళిత అనే పదం కూడా వివాదాస్పదంగా మారింది. దళిత రచనలు పూలే, అంబేడ్కర్ భావజాలంగా కొనసాగుతున్నాయి. కానీ "దళిత అనే శబ్దం పూలె, సాహు, అంబేడ్కర్ రచనల్లో ఎక్కడా కనిపించదు.....బాబాసాహెబ్ అంబేడ్కర్ నడుపుతున్న ఉద్యమాన్ని నిర్వీర్యం చేసేందుకు గాంధీజీ ప్రయోగించిన శబ్దం దళిత్". ఇలాంటి అంశాలు నిజనిజాలు నిగ్గుతేల్చాల్సిన అవసరం ఉంది. బహుజన హితాయ బహుజన సుఖాయ అని బుద్ధుని సూక్తి అందరికి తెలిసిందే. ఇక్కడ బహుజనులు అనగా కేవలం బి.సీలు కాదనేది గమనించదగ్గ విషయం. ఇలాంటి భావనలపై ఒక సదభిప్రాయానికి రావాల్సిన అవసరం ఉంది. విడివిడిగా ఉన్న ఉత్పత్తి కులాలపై వస్తున్న

రచనలను ఏకతాటిపైకి తెచ్చేదే బహుజన దృక్పథం. బహుజన దృక్పథంతో వస్తున్న రచనల్లోని వస్తు, రూపాలను విశ్లేషించాల్సిన ఆవశ్యకత ఉంది. హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో పిహెచ్.డి. చేయడానికి అవకాశం కల్పించినందున "తెలుగులో బహుజన వచన కవిత్వం – వస్తు, రూప విశ్లేషణ" అనే అంశాన్ని పరిశోధనాంశంగా స్వీకరించాను.

## 3. పరిశోధన ఆవశ్యకత

ఎన్నో ఏళ్ళుగా అస్పృశ్యత అణచివేతలతో కూరుకుపోయిన జీవితాలు ఆధిపత్య వర్గాలకు ధిక్కార స్వరంగా నిలిచాయి. బహుజనులు సాహిత్య సాధనంగా తమ గోడును విన్నవించారు. వీరు ఆధిపత్య ధోరణిని నిరసించారు. ఇంతకాలం నీచంగా చూడబడ్డ ఉత్పత్తి కులాలు తమ ఔన్నత్యాన్ని చాటి చెప్పాయి. బహుజన కవులు ఆలోచనా, ఆవేశం కలగలిపి విస్తృతమైన సాహిత్యాన్ని వెలువరించారు. ఇంకా వెలువరిస్తున్నారు. వీటిలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక అంశాలను తమ కవితా వస్తువుగా తీసుకున్నారు. తమ కవితా వ్యక్తీకరణ రూపాల్లో కూడా ఎంతో వైవిధ్యతను కనబరుస్తున్నారు. బహుజన వచన కవులు వ్యక్తీకరించిన వస్తు, రూపాలను పరిశోధించాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుంది.

## 4. పరిశోధన పరిధి

ఆధునిక తెలుగు సాహిత్యంలో బహుజన (ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ) దృక్పథానికి సంబంధించి 1985 తర్వాత రచనలు ఆరంభమైనాయి. 1990 తర్వాత విరివిగా రచనలు వెలువడ్డాయి. మొదట్లో దళిత సాహిత్యంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు సంబంధించిన రచనలు వచ్చాయి. వీటి క్రమంలోనే మైనార్టీ, బి.సీ. సాహిత్యం వెలుగులోకి వచ్చింది. దీనినంతటినీ కలిపి ప్రస్తుతం బహుజన సాహిత్యం అంటున్నాం. తెలుగు సాహిత్యంలో బహుజన సాహిత్యం వివిధ ప్రక్రియల్లో విస్తృతంగా వచ్చింది. ఇంకా వస్తూనే ఉంది. కాబట్టి బహుజన సాహిత్యాన్నంతా పరిశోధించడం అలవికాని విషయం. పరిశోధన కాల పరిమితిని దృష్టిలో పెట్టుకొని 2011 నుండి 2017 వరకు వచ్చిన బహుజన కవిత్వం మీద పరిశోధన చేయదలచి, "తెలుగులో బహుజన వచన కవిత్వం – వస్తు, రూప విశ్లేషణ" అనే అంశంగా స్వీకరించాను.

## 5. పరిశోధన ఆకారాలు(Research Source)

### ప్రాథమిక ఆకారాలు


1. అంజయ్య, పున్న. *చేనేత కవిత.* నల్లగొండ: సాహితీ మేఖల ప్రచురణలు, 2015.
2. అశోక్ తేజ, సుద్దాల. *నేలమ్మా నేలమ్మా....*(గేయ రూప కవిత్వం). హైదరాబాదు. నవచేతన పబ్లిషింగ్ హౌస్, 2016.
3. ఇనాక్, కొలకలూరి. *సర్పయాగం.* అనంతపురం: జ్యోతి గ్రంథమాల, 2016.
4. ఇబ్రహీం నిర్గుణ్. *ఇప్పుడేది రహస్యం కాదు.* హైదరాబాద్: అనుపమ ప్రింటర్స్, 2017.
5. ఉదయమిత్ర. *కాలిబాట.* మహబూబ్ నగర్: పాలమూరు అధ్యయన వేదిక, 2014.
6. ఎల్లయ్య, వేముల. *ముల్కి.* హైదరాబాద్: గుంపు సాహితీ సంస్థ, 2011.
7. ఓల్గా. *ఓల్గా కవితలు కొన్ని.* హైదరాబాదు: స్వేచ్ఛ ప్రచురణలు, 2011.
8. కరీముల్లా, షేక్. *ఎదురుమతం.* ఆంధ్రప్రదేశ్: ముస్లీం రచయితల సంఘం, 2015.
9. కవులు, మిత్రులు, విద్యార్థులు. *నక్షత్ర ధూళి.* హైదరాబాదు: రోష్ని పబ్లికేషన్, 2016.
10. కిరణ్ కుమార్, సి. *అక్షర జాబిలి.* హైదరాబాదు: అంకుష్, 2016.
11. కృపాకర్ మాదిగ,పొనుగోటి(సంపా). *కైతునకల దండెం.* హైదరాబాద్: చరిత ఇంప్రెషన్స్, 2008.
12. కృష్ణ, అరసవిల్లి. *తడి ఆరని నేల.* హైదరాబాదు: పాలపిట్ట బుక్స్, 2012.
13. కృష్ణ, వి. *కావ్యపూలు.* హైదరాబాదు: అన్వేషి రీసెర్చ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్, 2017.
14. చైతన్యప్రకాశ్. *ఆమె.* ఆలగడప: మట్టిముద్రణలు, 2015.
15. జనజ్వాల. *రేపు భూమి ముఖచిత్రం నా పోయెం.* మహబూబ్ నగర్: అరుణ్ గ్రాఫిక్స్, 2016.
16. తిరుమలరావు, జయధీర్. *అక్షర ప్రతిఘటన.* హైదరాబాదు: పోలవరం ట్రైబల్ ప్రొటెక్షన్ ఫోరం, 2014.
17. దిలావర్. *లంబా హై సఫర్.* హైదరాబాదు: నసల్ కితాబ్ ఘర్, 2016.

18. దేవేందర్, అన్నవరం. *బువ్వకుండ.* కరీంనగర్: సాహితీ సోపతి, 2016.
19. నటరాజు, డి. *బహుజన శాసనం.* విజయవాడ: పల్లవి పబ్లికేషన్స్, 2017.
20. నరసింహరాజు, సరికొండ. *చూపుడు వేలుపై సూర్యోదయం.* నాగార్జునసాగర్: సృజన ఆర్ట్స్ అకాడమి, 2015.
21. నిరంజన్, గుడిపల్లి. *ఎరుక.* నాగర్ కర్నూల్: పూలే-అంబేద్కర్ అధ్యయన వేదిక, 2017.
22. నిరంజన్, గుడిపల్లి. *లంద పొద్దు.* నాగర్ కర్నూల్: పూలే-అంబేద్కర్ అధ్యయన వేదిక, 2016.
23. పద్మారావు, కత్తి. *ఈ యుగం మాది.* గుంటూరు: లోకాయుత ప్రచురణలు, 2017.
24. పాలమూరు అధ్యయన వేదిక. *మేమున్నాం.* మహబూబ్ నగర్: పాలమూరు ప్రచురణలు. 2016.
25. ప్రభాకర్, బెల్లం. *అర్థం కాని సందర్భాలు.* కర్నూల్: శరణ్య సాహితీ సంస్థ ప్రచురణలు, 2016.
26. ప్రవీణ్ కుమార్, చితం (సంపా). *సమూహం.* హైదరాబాదు: బి.సి. రైటర్స్ వింగ్, 2016.
27. బాలయ్య, పొన్నాల. *మిగ్గు.* హైదరాబాదు: తెలంగాణ రచయితల సంఘం, 2016.
28. బొజ్జా తారకం. *నేనడుగుతున్నాను.* హైదరాబాద్: అనుపమ ప్రింటర్స్, 2017.
29. భవానిదేవి, సి. నది అంచున నడుస్తూ. హైదరాబాద్: హిమబిందు పబ్లికేషన్స్, 2017.
30. మల్లయ్య, కాలువ. *జీవన దృశ్యాలు.* కరింనగర్: సామాజిక భారత్ ప్రచురణలు. 2014.
31. మల్లా రెడ్డి, కొండి(సంపా). *అలికిడి.* మెదక్: తెలంగాణ రచయితల వేదిక, 2013.
32. మల్లా రెడ్డి, కొండి(సంపా). *ఎనగర్ర.* మెదక్: తెలంగాణ రచయితల వేదిక, 2013.
33. యాదగిరి, సిద్దెంకి. *బతుకు పాఠం.* దరువు ప్రచురణలు, 2014.
34. యాదయ్య, బెల్లి. *నేను గొరెల్ని కాస్తుంటాను.* నల్లగొండ: పదం ప్రచురణలు, 2011.
35. రజిత, అనిశెట్టి. *ఉద్విగ్న.* వరంగల్: రుద్రమ్మ ప్రచురణలు, 2013.
36. రజిత, అనిశెట్టి. *నిర్భయాకాశం కింద.* వరంగల్: రుద్రమ్మ ప్రచురణలు, 2016.
37. రమేష్, దప్పోల్ల(సంపా). *కువ్వ.* హైదరాబాదు: బహుజనం సాంస్కృతిక వేదిక, 2016.

38. రమేష్, దపోల్ల(సంపా). *చిటిక కోలా దండోర.* హైదరాబాదు: బహుజనం సాంస్కృతిక వేదిక, 2016.

39. రాజారాం, జె(సంపా). *కాలంబు రాగానే...*వరంగల్: బంజారా రచయితల సంఘం, 2017.

40. రాజ్యశ్రీ, కేతవరపు. *ఆకాశాన్ని మింగాలని.* నల్లకుంట: మార్వేలాస్ ప్రింటర్స్, 2014.

41. రామానుజం సుజాత లక్ష్మణ్. *మనసు పొరల్లోంచి.* కరీంనగర్: సాహితీ సోపతి, 2016.

42. రాములు, దామెర. భిన్నకాలం. హైదరాబాదు: పాలపిట్ట బుక్స్, 2017.

43. లక్ష్మీనరసింహ, కె.పి. *వెన్నెలవాడ.* హైదరాబాదు: హిమాలయ గ్రాఫిక్స్, 2017.

44. లక్ష్మీనారాయణ, పి. *అరచేయి ఆకాశం.* హైదరబాద్: జనమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక, 2014.

45. విజయ, బండారు. *తడి ఆరని దుఃఖం.* హైదరాబాద్: నవ్య ఆర్ట్ ప్రింటర్స్, 2016.

46. విప్లవ రచయితల సంఘం. *కవితా ఝంకార్.* చరిత ఇంప్రెషన్స్, 2013.

47. విప్లవ రచయితల సంఘం. *మంది పాట ఉరవడిలో...*చిక్కడపల్లి: సూర్య గ్రాఫిక్స్, 2016.

48. విరసం. *లక్ష్మింపేట.* హైదరాబాదు: చరిత ఇంప్రేషన్స్, 2012.

49. విల్సన్ సుధాకర్, తుల్లిమల్లి. *మాకు ఒక భాష కావాలి.* హయ్దరాబాద్: విజయ భారతి పబ్లికేషన్స్, 2013.

50. వీరభద్రాచారి, ఎ.వి. *ఆమె వేకువ.* హైదరాబాదు: చరిత ఇంప్రేషన్స్, 2012.

51. వీరభద్రాచారి, ఎ.వి. *దర్పణం.* హైదరాబాదు: చరిత ఇంప్రేషన్స్, 2014.

52. వెంకటేశ్వరరావు, దార్ల. *నెమలికన్నులు.* హైదరాబాదు: మంజుశ్రీ ప్రచురణలు, 2016.

53. వెంకట్ పవర్, ఆమ్ గోత్. *మరో లదణీ.* తెలంగాణ: గోర్ పరివార్ సాహిత్య పరిశోధక సంస్థ, 2017.

54. వెంకట్, దండి. *అక్షర'దండి'యాత్ర.* హైదరాబాదు: సాయి తిరుమల ప్రింటర్స్, 2017.

55. శిఖామణి. *ఒక మాట చెప్పివెళ్లు.* హైదరాబాద్: కవిసంధ్య గ్రంథమాల, 2017.

56. శిఖామణి. *గిజిగాడు.* హైదరాబాద్: కవిసంధ్య గ్రంథమాల, 2012.

57. శిఖామణి. *చూపుడువేలు పాడే పాట*. యానాం: కవిసంధ్య గ్రంథమాల, 2017.

58. శిలాలోలిత. *గాజునది*. హైదరాబాదు: అనుపమ ప్రచురణ, 2013.

59. శైలజామిత్ర. *రాతిచిగుళ్ళు*. ఓం సాయి గ్రాపిక్స్: నారాయణగూడ, 2013.

60. శ్రీధర్, గాజుల. *వెన్నెల కొలిమి*. హైదరాబాదు: తెలంగాణ రచయితల వేదిక, 2015.

61. శ్రీనివాస్, జిలుకర. *తత్వ*. హైదరాబాదు: ఇండస్ పబ్లికేషన్, 2017.

62. షాజహాన. *దర్దీ*. హైదరాబాదు: అనుపమ ప్రచురణ, 2012.

63. సతీష్, గొల్లపూడి. *న్యూజిలాండ్ నానీలు*. హైదరాబాదు: చరిత ఇంప్రెషన్స్, 2016.

64. సత్యనారాయణ, ఎస్వీ. *దళిత సాహిత్య నేపథ్యం*. నవచేతన పబ్లిషింగ్ హౌస్, 2015.

65. సయ్యద్ గఫార్. *జనన వాంగ్మూలం*. నల్లగొండ: మట్టి ముద్రణలు, 2017.

66. సాబిర్. *ఒక దేశద్రోహి ప్రేమకథ*. గుంటూరు, స్వీయ ప్రచురణ, 2017.

67. సుధాకర్, ఎండ్లూరి. *కొత్తగబ్బిలం*. రాజమండ్రి: మానస మనోజ్ఞ ప్రచురణలు, 2011.

68. సుధాకర్, ఎండ్లూరి. *గోసంగి*. విజయనగరం: అంబేద్కర్ సాహితీ విభాగం, 2011.

69. సుధాకర్, కొమ్ము. *ఉగ్గం*. నల్గొండ, గుంపు సాహితీ సంస్థ, 2013.

70. సుబ్బయ్య, వనపట్ల. *కుర్చీ*. హైదరాబాదు: హిమాలయ గ్రాఫిక్స్, 2016.

71. సుబ్బాచారి, పులికొండ. *బాడిశ మొక్కబోయింది*. హైదరాబాదు: నవోదయ బుక్ హౌస్, 2014.

72. సుభద్రాదేవి, శిలా. *నా ఆకాశం నాదే*. శ్రీ బాలాజీ ఆర్ట్ ప్రింటర్స్, చిక్కడపల్లి. 2014.

73. స్కై బాబ (సంపా). *జల్ జలా*. హైదరాబాదు: నసల్ కితాబ్ ఘర్, 2017.

74. స్కై బాబ (సంపా). *ముఖామి*. హైదరాబాదు: నసల్ కితాబ్ ఘర్, 2017.

75. స్కై బాబ(సంపా). *రజ్మియా*. హైదరాబాదు: నసల్ కితాబ్ ఘర్, 2012.

76. స్ఫూర్తి. *పాదముద్రలు*. నవ తెలంగాణ బుక్ హౌస్, 2017.

77. హెచ్చార్కె. *ఆకుపచ్చ వెన్నెల*. ఆజామాబాద్: చరిత ఇంప్రెషన్స్, 2013.

## ద్వితీయ ఆకరాలు

1. ఎల్లయ్య, వేముల(సంపా). *ముల్కి*. హైదరాబాద్: హైదరాబాదు బుక్ ట్రస్ట్, 2005.

2. ఎండ్లూరి, *తెలుగునాట దళిత ఉద్యమం*. హైదరాబాదు: సమాంతర ప్రచురణలు, 2017.

3. కృష్ణ, కదిరె. *బహుజన.* హైదరాబాదు:భూమి బుక్ ట్రస్ట్, 2017.
4. కృష్ణయ్య, బి(సంపా). *అంబేద్కర్ అనంతర దళిత ఉద్యమాలు, సాహిత్యం.* వరంగల్: డా. బి.ఆర్ అంబేద్కర్ స్టడీస్ సెంటర్ (యు.జి.సి), 2011.
5. కొండలరావు, కె. *ఈ శతాబ్ది బి.సి.వాదం.* హైదరాబాదు: చరిత ఇంప్రెషన్స్, 2007.
6. ఖాజా. *ముస్లింవాద తాత్వికత.* హైదరాబాదు: హేలీ ప్రింట్ మీడియా, 2005.
7. గోపీనాథ్, ఎం. ఎఫ్. *కులాంకలీ.* ఖమ్మం: పూలే-అంబేద్కర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, 2011.
8. గౌరీశంకర్, జూలూరి. *కవిత్వంలో బిసి సూర్యోదయం.* హైదరాబాదు: స్పృహ సాహితీ సంస్థ, 2015.
9. నళిని. *స్త్రీవాదసాహిత్యం ఒక పరిశీలన.* హైదరాబాదు: వందన ప్రచురణలు, 2010.
10. నారాయణరెడ్డి, సుంకిరెడ్డి. *గనుమ.* హైదరాబాదు: తెలంగాణ సాహితీ పబ్లికేషన్స్, 2010.
11. పద్మారావు, కత్తి. *బహుజన దర్శనం.* హైదరాబాదు: అనుపమ ప్రింటర్స్, 2013.
12. జ్యోతి, పాకనాటి. *డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు సంపుటం-15.* హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2016.
13. జ్యోతిరావు, పూలే. *గులాంగిరీ.* హైదరాబాదు: హైదరాబాదు బుక్ ట్రస్ట్, 2017.
14. ప్రసాదమూర్తి. *దళిత కవిత్వం.* ప్రకాశం: బహుజన కెరటాలు ప్రచురణ, 2016.
15. బాలగోపాల్, కె. *దళిత.* హైదరాబాదు: పర్స్పెక్టివ్ సామాజిక శాస్త్రం/ సాహిత్యం, 2011.
16. బోజ్జాతారకం, *కులం వర్గం.* హైదరాబాదు: హైదరాబాదు బుక్ ట్రస్ట్. 2013.
17. మల్లికార్జున్, పి. *తెలుగులో దళిత కవిత్వం – రూపం, వస్తువు.* హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయం ఎం.ఫిల్. అముద్రిత సిద్ధాంత గ్రంథం, 1997.
18. యువ భారతి రజతోత్సవ సదస్సు పత్రాలు. స్త్రీవాద ధోరణులు-సమకాలీన సాహిత్యం. హైదరాబాదు: యువ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ, 1994.
19. యెండ్లూరి. *తెలుగు నాట దళిత ఉద్యమం.* హైదరాబాదు: సమాంతర పబ్లికేషన్స్, 2017.
20. రంగనాథాచార్యులు, కె.కె. (సంపా). *ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు.* హైదరాబాదు: ఆంధ్ర సారస్వత పరిషత్తు, 2005.

21. రవికుమార్, పి. *వలసానంతర బహుజన నవలలు – విమర్శనాత్మక అధ్యయనం.* హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయం పిహెచ్.డి. అముద్రిత సిద్ధాంత గ్రంథం, 2015.
22. రాములు,బి.ఎస్, *బహుజన తత్వం.* హైదరాబాదు: విశాల సాహిత్య అకాడమీ ప్రచురణ, 2003.
23. రాందాస్, రూపావత్. *తెలంగాణలో గిరిజనులు తిరుగుబాట్లు.* హైదరాబాదు: నవచేతన పబ్లిషింగ్ హౌస్, 2016.
24. లక్ష్మయ్య, మల్లెపల్లి. *దళితపక్షం(1).* హైదరాబాదు: సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్, 2010.
25. లక్ష్మీనారాయణ, గంగిశెట్టి. *సాహిత్య పరిశోధన కళ: విధానం.* హైదరాబాదు; హిమాలయా గ్రాపిక్స్, 2017.
26. విజయభారతి, బి(సంపా). *డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు సంపుటం-4* . హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 1993.
27. వెంకటేశ్వరరావు, దార్ల. *దళిత సాహిత్యం మాదిగ దృక్పథం.* హైదరాబాదు: సొసైటీ & ఎడ్యుకేషన్ ట్రస్టు, 2008.
28. వెంకటేశ్వరరావు, దార్ల. *బహుజన సాహిత్య దృక్పథం.* హైదరాబాదు: సొసైటీ & ఎడ్యుకేషన్ ట్రస్టు, 2012.
29. వెంకటేశ్వరావు, దార్ల. *పునర్మూల్యాంకనం.* హైదరాబాదు: సొసైటీ & ఎడ్యుకేషన్ ట్రస్టు, 2010.
30. వెంకటేశ్వర్లు, బూదాటి. *తెలుగు సాహిత్య విమర్శ.* హైదరాబాదు: హిమకర్ పబ్లికేషన్, 2014.
31. శర్మ, ఆర్. ఎస్. *శూద్రవర్ణం ఎలా పుట్టింది.* హైదరాబాదు: హైదరాబాదు బుక్ ట్రస్ట్, 2016.
32. సత్య బతుల. *కులవ్యవస్థ నిర్మాణం – వేదాలు.* హైదరాబాదు: నవచేతన పబ్లిషింగ్ హౌస్, 2016.

33. సత్యనారాయణ, ఎస్. వి. *దళిత సాహిత్య నేపథ్యం.* హైదరాబాదు: నవచేతన పబ్లిషింగ్ హౌస్, 2015.

## 6. పరిశోధన ప్రణాళిక

నేను ఎంచుకున్న పరిశోధన "తెలుగులో బహుజన వచన కవిత్వం – వస్తు, రూప విశ్లేషణ" అనే అంశానికి పర్యవేక్షకుల సహాయంతో పరిశోధన ప్రణాళికను క్రింది విధంగా రూపొందించుకొని పరిశీలన చేశాను.

I. తెలుగులో వచన కవిత్వం – ఆవిర్భావ వికాసం
II. తెలుగులో బహుజన వచన కవిత్వం – ఆవిర్భావ నేపథ్యం
III. తెలుగులో బహుజన వచన కవిత్వం – వస్తు విశ్లేషణ
IV. తెలుగులో బహుజన వచన కవిత్వం – రూప విశ్లేషణ

**మొదటి అధ్యాయం:** మొదటి అధ్యాయంగా 'తెలుగులో వచన కవిత్వం – ఆవిర్భావ వికాసం' అనే అంశంపై చర్చించాను. ఈ అధ్యాయమునందు తెలుగు కవిత్వంలోకి వచన కవిత్వం ఎప్పుడు వచ్చింది, ఏ విధంగా వ్యాప్తి చెందింది అనే అంశాలను పేర్కొన్నాను. వచన కవిత్వానికి పలువురు చెప్పిన నిర్వచనాలు, లక్షణాలు పేర్కొన్నాను. ఈ లక్షణాలలో ప్రధానమైన లక్షణాలు నిరాడంబరత, లయ–అంతర్లయ, అంతర్నాదం, తూగు, విసురు – ఊపు, పాదబద్ధత, గమన వైవిధ్యం, ప్రాసలు, వ్యావహారిక శైలి, నియమరాహిత్యం. ఈ లక్షణాల గురించి సంక్షిప్తంగా వివరించాను. అదేవిధంగా వచన కవిత్వం విభిన్న ధోరణుల్లో విస్తరించిన అంశాలను పేర్కొన్నాను.

**రెండవ అధ్యాయం:** రెండవ అధ్యాయంగా "తెలుగులో బహుజన వచన కవిత్వం – ఆవిర్భావ నేపథ్యం" అనే అంశంపై చర్చించాను. ఇందులో భాగంగా బహుజన కవిత్వ ఆవిర్భావానికి దారి తీసిన కారణాలను వివరించాను. ఆర్యవర్తనానికి ముందు భారతదేశం ఏ విధంగా ఉన్నది, ఆర్యవర్తనం జరిగిన తర్వాత ఎలా ఉంది, ఆర్యులు ఈ దేశ ములవాసులను ఏ విధంగా బానిసలుగా మలచుకున్నారు, అమానవీయ వర్ణవ్యవస్థ ఏ విధంగా ఏర్పడింది, ఈ వర్ణ వ్యవస్థ

వల్ల బహుజనులకు జరిగిన నష్టం గురించి వివరించాను. మహనీయుల ఆలోచనలు బహుజన కవులపై ఏవిధంగా ప్రభావం చూపిందో పేర్కొన్నాను. దేశవ్యాప్తంగా వచ్చిన బహుజన సాహిత్యాన్ని సంక్షిప్తంగా పరిచయం చేశాను. తెలుగు సాహిత్యంలో బహుజన ప్రజలకు సంబంధించిన అంశాలు ఎప్పటినుండి ఆరంభమైనాయో తెలిపాను. వివిధ అస్తిత్వాలుగా బహుజన కవిత్వం ఎలా విస్తరించిందనే అంశాలు ఈ అధ్యాయంలో పేర్కొన్నాను.

**మూడవ అధ్యాయం**: మూడవ అధ్యాయంగా "తెలుగులో బహుజన వచన కవిత్వం – వస్తు విశ్లేషణ" అనే అంశంపై చర్చించాను. ఇందులో భాగంగా బహుజన కవిత్వానికి సంబంధించిన వస్తు విశ్లేషణ గురించి వివరించాను. ఈ దేశంలో జంబూద్వీప కాలంనాటి పరిస్థితులు పేర్కొని, తదనంతరం ఆర్యుల రావడం, మూలవాసులపై దాడి చేయడం, మనుసిద్ధాంతం ప్రకారం వర్ణ వ్యవస్థ ఏర్పాటుచేయడం, తదనంతరం కులం ఏర్పాటు కావడం వంటి విషయాల వివరణ ఉంటుంది. కులాధిపత్యం ఏ విధంగా జరిగింది పేర్కొన్నాను. ఆధిపత్య కులాల భావజాలం ఏవిధంగా ఉంటుంది, ఎన్ని రకాలుగా బహుజనులను చిత్రహింసలు చేస్తున్నారు, ఆధిపత్యంపై తిరగబడే వారిని ఎలా అణచివేస్తున్నారనే అంశాలు విశ్లేషించాను. బహుజనులు శ్రామికులుగా వృత్తిపని చేసుకొని బ్రతుకుతున్న దేశం మనది. అలాంటి దేశంలో నేడు వృత్తులు కనుమరుగయ్యాయి. ప్రపంచీకరణ ప్రభావం వల్ల నేడు వారిజీవితాలు ఎలా చిధ్రమైపోయాయో బహుజన కవిత్వంలో పరిశీలించాను. విద్య, రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలన్నిటినీ కూడా ఈ అధ్యాయంలో వివరించాను.

**నాల్గవ అధ్యాయం**: నాల్గవ అధ్యాయంగా "తెలుగులో బహుజన వచన కవిత్వం – రూప విశ్లేషణ" అనే అంశంపై చర్చించాను. ఇందులో భాగంగా రూప విశ్లేషణ గురించి పరిశీలించాను. రూపం అంటే ఏమిటి, రూపం యొక్క నిర్వచనం, లక్షణాలు పలువురు ఏ విధంగా పేర్కొనడం జరిగిందో చెప్పాను. అదే విధంగా వాదనా శిల్పం, వర్ణనాత్మక శిల్పం, సత్య నిరూపణ శిల్పం, కథానాత్మక శిల్పం, భావచిత్రాలు వంటి అంశాలను పేర్కొన్నాను. భాషాంశాల్లో భాగంగా జాతీయాలు, సామెతలు, మాండలిక పదాలు, అలంకారాలు పేర్కొన్నాను. వచన కవిత్వ ప్రక్రియలో భాగమైన దీర్ఘ కవిత్వం, నానీలు, గేయం గురించి సంక్షిప్తంగా ఈ అధ్యాయంలో వివరించాను.

# అధ్యాయం-1

# మొదటి అధ్యాయం

# తెలుగులో వచన కవిత్వం – ఆవిర్భావ వికాసం

## 1.0 నేపథ్యం

పాశ్చాత్య ప్రభావం మరియు ఉద్యమాల ప్రభావంతో ఆధునిక సాహిత్య యుగంలో తెలుగు సాహిత్యంలోకి నూతనమైన ఎన్నో ప్రక్రియలు వెలువడినాయి. అందులో భాగంగానే వచన కవితా ప్రక్రియ కూడా తెలుగు సాహిత్యంలోకి ప్రవేశం పొందింది. మొదటి వచన కవిత ఏది అనేది కొంత సందిగ్ధత ఉన్నప్పటికీ 1930వ సంవత్సరానికి అటు ఇటుగానే వచన కవిత్వం ఆరంభమైందనే విషయం స్పష్టమవుతుంది. మొదటగా వచన కవిత్వంలో ఛందస్సు నియమము అక్కడక్కడా కనిపించినప్పటికీ తదనంతర కాలంలో పూర్తిస్థాయిలో ఛందో నియమానికి స్వస్తి చెప్పడం జరిగింది. ముఖ్యంగా వచన కవిత్వం ప్రస్తుతకాల సమస్యల మీద దృష్టిసారించడం అనేది కనిపిస్తుంది. శిష్ట్లా ఉమామహేశ్వరరావు, కవికొండల వెంకటరావు, ముద్దుకృష్ణ వంటి కవులతో వచన కవిత్వం ప్రారంభమైంది. తదనంతరం కుందుర్తి ఆంజనేయులు వచన కవిత్వంను అందరిలోకి తీసుకువెళ్లారు. అందుకే కుందుర్తినీ వచనకవితాపితామహుడు అన్నారు. అనంతరం అభ్యుదయ కవితా వాదులు వచన కవిత్వాన్ని ముందుకు తీసుకెళ్లారు. క్రమంగా విప్లవ కవులు, దిగంబర కవులు, అనుభూతి కవులు, చేతనావర్త కవులు, స్త్రీవాద కవులు, షెడ్యూల్డు కులాల కవులు, షెడ్యూల్డ్ తెగల కవులు, బి.సి. కవులు, మైనారిటీవాద కవులు, ప్రాంతీయవాద కవులు ఇంకా మరికొన్ని వాదాలకు చెందిన కవులు తెలుగు వచన కవిత్వాన్ని విశ్వవ్యాప్తం చేశారు. వీరందరి కృషివల్ల వంద సంవత్సరాలు పూర్తికాకుండానే వచన కవిత్వం తెలుగు సాహిత్యంలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నది. ఇంతటి చరిత్ర కలిగిన వచన కవిత ఆరంభ వికాసాలను గురించి పరిశీలిద్దాం.

## 1.1 ఆధునికత

"సాహిత్యంలో ఆధునికతను రెండు విధాలుగా నిర్వచించవచ్చు. మొదటిది సమకాలినతనే ఆధునికతగా నిర్వచించటం. ఈ దృష్టిలో సమకాలంలో వచ్చిన ఏ సాహిత్యమైన సాంప్రదాయికం లేదా నవీనం – ఆధునికం అవుతుంది. రెండవది మారిన ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులు పునాదిగా ఏర్పడిన కొత్త దృక్పథాలను, స్వరూపాన్ని సంతరించుకోవడమే ఆధునికత అని నిర్వచించటం. ఈ విధమైన సాహిత్యానికి అంతకు ముందులేని ప్రత్యేక లక్షణాలు కొత్త విలువలు ఉంటాయి. ఇక్కడ ఆధునికత అనేది కాలాన్ని సూచించేది కాదు. అది ఒక తత్త్వం. ఒక తత్త్వంగా ఆధునికతలో రెండు భిన్నధోరణులు కనిపిస్తాయి. సామాజిక ప్రయోజనం, హేతుబద్ధమైన శాస్త్రీయ దృష్టి, వాస్తవికతలపైన ఆధారపడిన సాహిత్య దృక్పథాలు తాత్విక భూమికగా కలిగిన ఆధునికత ఒకటి. అభ్యుదయవాద, విప్లవవాద, వాస్తవికతా వాదాలు కొంతవరకు ఈ కోవలోకి వస్తాయి. పైన చెప్పిన విలువలు లేకుండా వ్యక్తివాద, అరాచకవాదులు తాత్విక భూమికగా కనిపించే ఆధునికత రెండవది. ఆధునికవాదం(Modernism) పేరుతో పాశ్చాత్య దేశాలలోని సాహిత్యంలోనూ ఇతర కళలలోను 19,20వ శతాబ్దాలలో కొన్ని ధోరణులు వచ్చాయి. మొదటి ప్రపంచ యుద్ధానికి కొంచెం ముందు, తరువాత ఈ ఆధునికవాదం పరాకాష్టనందుకుంది."[1] ఆధునికత అనేది కేవలం కాలాన్ని మాత్రమే సూచించేది కాదు. సామాజిక అనుభవాలకు సంబంధించిన గుణాత్మక విభాగం. అది ఒక్క జీవన విధానం, చారిత్రకానుభవం, ఆలోచనాసరళి, అభివ్యక్తి విధానం. ప్రత్యేక చారిత్రక కాలంలోని సమాజ స్వరూప, స్వభావాలు, అనుభవాలు, విలువలు, తనచుట్టూ ఉన్న ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి రూపొందించుకున్న జ్ఞాన సిద్ధాంతాలు, సమాజాన్ని నిర్మించుకోవడానికి ఏర్పరచుకున్న తాత్విక భావనలు, దానికనుగుణంగా రూపం తీసుకునే భాషాభివ్యక్తి కలిస్తే ఆధునికత ఉత్పత్తి విధానంలో గుణాత్మకంగా వచ్చే మార్పులతో సంవదిస్తూ పూర్వ వ్యవస్థతో సంఘర్షించడంగా ఆధునిక వ్యవస్థ ఏర్పడుతుంది. పూర్వ వ్యవస్థతో పోల్చినప్పుడు లోక

---

[1] ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు. రంగనాథాచార్యులు, కె.కె. పుట: vii

వృత్తంలో, సమాజ సంబంధాలలో గుణాత్మక భేదం కనిపిస్తుంది. నిశ్చలం (statics), సరళం (Simple), స్వయం సమగ్రం (Integrated), నియతం, పరిమితం(Closed) అయిన సమాజం సంప్రదాయ సమాజం. సంఘ(Community) జీవనం, సంఘానికి అధీనమైన వ్యక్తి అస్తిత్వం, అలౌకిక శక్తులమీద విశ్వాసం సంప్రదాయ వ్యవస్థ స్థూల లక్షణాలు. నిత్యచలన శీలం (Dynamic), సంక్లిష్టం (Complex). సందిగ్ధం/ సమస్యాత్మకం (Problematic), అనియతం, అపరిమితం (Open) అయిన సమాజం ఆధునిక సమాజం : సమాజ (Society) జీవనం, సమాజంలో భాగంగా వ్యక్తి స్వతంత్ర అస్తిత్వం, హేతువు (Reason) ఆధునిక వ్యవస్థ లక్షణాలు. పూర్వ వ్యవస్థలకంటే ఆధునిక వ్యవస్థ అభివృద్ధికరమైనదని ఆధునికులు భావిస్తారు. జ్ఞాన వికాసం(Enlightenment) సంక్రమించిన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికవాదం మొదలైనవి ఆధునిక భావజాలంలో భాగమయ్యాయి."[2]

తెలుగు సాహిత్యంలో ఆధునికత తొలిసారిగా కందుకూరి, గురజాడలో కనిపిస్తుంది. వీరు సామాజిక సంస్కరణను ఆచరణలో చూపి ప్రగతిశీల మార్గానికి పునాదులు వేశారు. సంప్రదాయ భావజాలం విస్తృతంగా పరుచుకున్న సమాజంపై ఇది ఒక తిరుగుబాటుగా పనిచేసింది. అభివృద్ధి క్రమంలో ఈ సంస్కరణభావాలు ఆయా వ్యవస్థల సంప్రదాయక చరిత్రను తర్కించే జ్ఞానాన్ని సమాజానికి అందించాయి. వ్యక్తిస్వేచ్ఛా వికాసమే లక్ష్యంగా సాగిన చైతన్యం ప్రతిఘటన పాఠాలను బోధించింది. ప్రగతిశీల భావాలను వ్యాపింపజేసింది. కవిత్వ విమర్శపరంగా కందుకూరి చేసిన కృషి ఆధునిక విమర్శకు ఒక స్పష్టమైన మార్గాన్ని ఏర్పరచింది. భాషా సాహిత్యాదులలో గురజాడ ముత్యాలసరాల్లాంటి రచనలతో వాడుక భాషకు దగ్గరయ్యారు. ఈ పరిణామాలు తెలుగు కవిత్వంలో ఆధునికతను పరిపుష్టం చేయడానికి తోడ్పడ్డాయి. ఈ క్రమంలో సామాజిక మూలాలను కదిలించే భావాలకు ప్రేరకంగా నిల్చింది ఆధునికత. ఆధునికత అనే భావన సాపేక్షమైదే గాని సుస్థిరమైంది కాదు, అంటే అన్ని కాలాలకు ఒకే ఆధునికత అంటూ ఉండదు. ఎప్పటికప్పుడు మారుతున్న సామాజిక స్థితులను బట్టి వాటిలోని

[2] ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు. రంగనాథాచార్యులు, కె.కె. పుట: 247

అంశాలను గుర్తించి చూసే పద్ధతిని బట్టి ఆధునికత అనే భావన ఎప్పటికప్పుడు కొత్తగా అన్వయించుకోవాల్సి వుంటుంది. అయితే ఆధునికత అనే ఈ భావన సంక్లిష్టమైంది. ఈ వైఖరి భావన విలువలకు సంబంధించింది.

## 1.2.ఆధునిక కవితా ప్రక్రియలు

తెలుగు సాహితీవేత్తలు పాశ్చాత్య సాహిత్యమును సృజించిన తరువాత తెలుగు సాహిత్యంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. "పాశ్చాత్య సాహిత్యంలో మనకున్న పరిచయం సుమారు రెండువందల యేండ్ల నాటిది. క్రితం శతాబ్దం ఉత్తరార్థం నుంచీ దీని ప్రభావం భారతీయ సృజనాత్మక సాహిత్యం మీద విస్పష్టంగా కనిపిస్తుంది. ఈ శతాబ్దమందలి కాల్పనిక – యుగంలోని కవులందరూ ఆంగ్ల రోమాంటిక్ కవుల గాఢమైన పరిచయన్ని వాంచించినవారే. 1935 తరువాత తెలుగు సాహిత్య స్వరూప స్వభావాలతో తీవ్రమైన మార్పులు వచ్చాయి. ఒకవంక కాల్పనిక సాహిత్యానికి ప్రతిస్పర్థిగా అభ్యుదయ కవితా ధోరణి వచ్చింది. దీనికి వెనుక ఒక అంతర్జాతీయ భూమిక ఉంది. దీనికి సమాంతరంగా పాశ్చాత్య దేశాలలోని ఇతర సాహిత్య రీతులు – అధివాస్తవికత వంటివి కూడా తెలుగు సాహిత్యంలోకి తొంగిచూశాయి. నవల, చిన్నకథ మున్నగు వానిని పాశ్చాత్య సాహిత్యం ప్రభావితం చేసింది."[3]

"ఆధునిక కవిత్వ లక్షణాలలో ప్రక్రియా వైవిధ్యమే కాదు, ప్రక్రియా వైశిష్ట్యం కూడా ముఖ్యమైనదే. అంతకుముందులేని కవిత్వ ప్రక్రియలు ప్రవేశించాయి. పాశ్చాత్య కవిత్వ ప్రభావం వల్ల కొత్తదనానికి ప్రాధాన్యం ఇవ్వాలను కోవటం వల్ల ఉద్యమాల ప్రభావం వల్ల కొత్త ప్రక్రియలు ఆవిర్భవించాయి."[4] అని ద్వానా శాస్త్రి పేర్కొన్నట్లుగా ఆధునిక తెలుగు సాహిత్యంలో భిన్నమైన శైలిలో వికాసం పొందింది. పాశ్చాత్య ప్రభావం వల్ల కావచ్చు, సాహిత్యాన్ని కొత్త కోణంలో ముందుకు తీసుకువెళ్ళాలనే ధోరణి కావచ్చు, భిన్నమైన శైలిలో రచనలు విస్తృతంగా రావడం జరిగింది. వివిధ ప్రక్రియలు రావడమే కాకుండా అనతి కాలంలోనే ఆయా ప్రక్రియలకు సుస్థిర స్థానం కల్పించారు. ఇలా ఆధునిక కాలంలో వచ్చిన ప్రక్రియలు నాటకం, నాటిక, ఏకాంకిక,

[3] పాశ్చాత్య సాహిత్య విమర్శ చరిత్ర – సిద్ధాంతాలు. మందేశ్వరరావు, వడలి. పుట: ప్రస్తావన

[4] తెలుగు సాహిత్య చరిత్ర. శాస్త్రి, ద్వా.నా. పుట: 304

ప్రహసనం, నవల, కథ, కథానిక, వ్యాసం, జీవిత చరిత్ర, స్వీయచరిత్ర, ముత్యాల సరాలు, గజల్స్, రుబాయిలు, ఖండకావ్యాలు, వచన కవిత, లేఖా సాహిత్యం, గల్పిక, సంపాదకీయం, వార్తా వ్యాఖ్య, మినీ కవిత్వం, హైకూలు, నానీలు, పేరడి, మొదలైన ఎన్నో ప్రక్రియలు వెలువడినాయి. ఆధునిక కాలంలో వచ్చిన ఈ పక్రియలు. పాఠకులను ఎంతో ఆకట్టుకున్నాయి.

## 1.3 వచన కవిత్వం – అవతరణ

పాశ్చాత్య ప్రభావం వల్ల తెలుగు సాహిత్యంలోకి వచన కవిత్వం ప్రారంభమైంది. అనతి కాలంలోనే విస్తృతంగా వ్యాప్తి చెందింది. ఇంత విస్తృతంగా వ్యాప్తి చెందిన వచన కవిత్వం తెలుగు సాహిత్యంలోకి ఎప్పుడు ప్రవేశించిందో తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. "వచనగేయమును ఫ్రెంచిభాషలో Verse Libre అని, ఇంగ్లీషులో Free Verse అనియందురు. ఈ ప్రక్రియకు మొదట ఫ్రెంచిభాషలో జూలిస్ లాఫోర్జ్ (Jules Laforgue) మున్నగువారు పాదులు వేసిరి. ఈ తెగకు చెందిన గేయము ఛందోబద్ధమైన కవిత్వమున కేమాత్రము తీసిపోదని గుర్తించిరి. మలార్మే అను ప్రఖ్యాత ఫ్రెంచి రచయిత సాహిత్యములో వచనమను ప్రత్యేక ప్రక్రియ లేనేలేదని అభిప్రాయపడెను. ఒకటికిమించిన శబ్దములు సంయుక్తమైనప్పుడది పద్యమేయగునని వాదించెను. మలార్మే ప్రభృతులు విషయవైశద్యమున్నప్పుడు వచనమని, నిగూఢ భావనిబంధన మున్నప్పుడు పద్యమని అభిప్రాయపడిరి. ఫ్రెంచికవుల ప్రభావమునకు లోనైన ఇంగ్లీషుకవులు ఈ ప్రక్రియను చేపట్టిరి. ఈ ప్రక్రియ ఇంగ్లీషులో ఆర్నాల్డ్, వాల్ట్ విట్ మన్ వంటివారి రచనలలో తీగలుసాగినది. అయినను వీరికిముందే షేక్స్పియరు, వెబ్బర్, మిల్టన్ మున్నగువారి రచనలలో కొన్ని భాగములు వచనగేయమునకు సన్నిహితమైనవి లేకపోలేదు. కాని ప్రధానముగా ఫ్రెంచి కవుల ప్రభావమువలననే ఇంగ్లీషులో వచనగేయమునకు రూపురేఖ లేర్పడినవి."[5] పైన ఉన్న వచన కవితకు స్పష్టమైన అర్థమును పరిశీలిస్తే " ఫ్రెంచి భాషలో libre(లీబ్ర), Libere(లిబేరే) అని రెండు విశేషణాలు ఉన్నాయి. libre 'సిద్ధ' విశేషణం, Libere క్రియ నుంచి సాధించిన 'సాధ్య'

[5] ఆధునికాంధ్ర కవిత్వం సాంప్రదాయములు: ప్రయోగములు. నారాయణ రెడ్డి, సి. పుట: 617

విశేషణం (Hartman 1980)”[6] Libre అంటే పుట్టుకతోనే స్వేచ్ఛ కలిగింది అని అర్థం. Libere అంటే బంధాలను తెంచుకొని స్వేచ్ఛ సాధించుకొన్నది అని భావం.’ సిద్ధ స్వేచ్ఛ’ను సూచిస్తూ Verse Libre అనే పదబంధం ’సాధ్య స్వేచ్ఛ'ను సూచిస్తూ verse libere అనే పదబంధం వాడుకలోకి వచ్చాయి.

పందొమ్మిదవ శతాబ్దంలో ఫ్రెంచి ప్రతీక వాదులు వచన కవిత్వాన్ని బాగా ప్రచారం చేశారు. ఫ్రెంచి కవుల ప్రభావంతో ఆంగ్లంలో ఆర్నాల్డ్, వాల్ట్ విట్ మిన్, టి.ఎస్ ఇలియట్ వంటి కవులు ఈ ప్రక్రియను చేపట్టారు. ఫ్రెంచి భాషలోని Verse libere ఆంగ్లంలో ’Free verse’గా ప్రాచుర్యం పొందింది. ఈ ’Free Vers’ ప్రక్రియే తెలుగు వచన కవిత్వానికి స్ఫూర్తిగా ఉంది. “వచన కవిత్వం ఇంగ్లీషు సాహిత్యం నుంచి స్ఫూర్తి పొందిందంటే ఇంగ్లీషు కవితా ధోరణినే అనుసరించిందని కాదు. తెలుగు సాహిత్య ప్రక్రియలపై ఇతర సాహిత్యాల ప్రభావాలు ఉన్నా, అవి ప్రత్యక్షంగా దిగుమతి అయినవి కావు. ప్రేరణ పొందినవి మాత్రమే.”[7] కాబట్టి వచన కవితకు స్వయం ప్రతిపత్తి ఉందనే అభిప్రాయాన్ని చేకూరి రామారావు వ్యక్తం చేశాడు.

## 1.4 తెలుగులో వచన కవిత – వివిధ పేర్లు

పాశ్చాత్య ప్రభావంతో తెలుగు సాహిత్యంలోకి ప్రవేశించిన వచన కవిత్వానికి రకరకాల పేర్లు కనిపిస్తున్నాయి.“ఫ్రీవర్‌కి తెలుగులో చాలా మంది చాలా పేర్లు వాడారు – వచన గేయం, వచన పద్యం. ముక్తచ్ఛందం, స్వచ్ఛంద కవిత్వం, స్వేచ్ఛాకవిత్వం, అనిబద్ధ కవిత్వం, స్వేచ్ఛాగీతి మొదలైనవి. కాని “వచన కవిత్వం” అనే పేరు స్థిరపడింది. ఇంకా కొందరు వచన పద్యం అనీ కేవలం ‘పద్యం’ అనీ వాడుతున్నారు. ‘వచన కవిత్వం కుందుర్తి పాత్ర’ అనే పుస్తకంలో ఎస్వీడి చంద్రశేఖర్ చక్కగా వివరించారు. “వచన కవిత్యం ప్రాథమిక దశ వచన పద్యం. అటు తరువాతి దశ వచన గేయం. అటుపైన ఇది వచన కవిత్వంగా ప్రచారం పొందింది. వచన పద్యానికి, వచన గేయానికి వచన కవిత్వానికి చాలా తేడాలున్నాయి. తొలి వచన కవితా నిర్మాతలు పద్యస్థితి నుంచి

[6] వచనకవిత : రూప పరిశీలన. రాజు, ఎన్.ఎస్(సంపా). పుట: 141–142

[7] వచనకవిత : రూప పరిశీలన. చేకూరి రామారావు, పుట. 20

విడవలేక చేసిన వచన కవితా రచనలను వచన పద్యాలనవచ్చు. పాదబద్దత, యతి ప్రాసల గణాల ప్రభావం అధికంగా వుండి ఈ రచనలు పద్యానికి దగ్గరగా ఉంటూ వుండేవి. అటు తరువాతి దశలో ఈ వచన పద్యమే వచన గేయం అయ్యింది. వచన పద్యంలోని పద్యలక్షణాలన్నీ వదులుకుంటూ గేయగుణాన్ని సంతరించుకొన్న మాత్రా ఛందో ప్రభావంగల కవితలు వచన గేయాలయ్యాయి. భావకవుల్లో వచన గేయ రచనలు చేసినవారు అధికంగా ఉన్నారు. ఈ వచన గేయమే పూర్తిగా వచనత్వాన్ని వ్యవహారిక శైలిని సంతరించుకొని వచన కవిత్వం అయ్యింది."[8] ఈ వచన కవిత్వాన్ని ఇంకా కొందరు వచన గీతం అని అన్నారు. శిష్ట్లా ఉమామహేశ్వరరావు 'ప్రహ్లాద కవిత్వం' అని, చేకూరి రామారావు 'నిర్బంధ కవి' అని, వరవరరావు 'స్వచ్ఛంద కవిత' అని ఇలా రకరకాల పేర్లతో ఆరంభం నుండి పిలువబడుచు చివరికి వచన కవితగా స్థిరపడిపోయింది.

"వచన కవిత్వానికి 'ఫ్రీవర్స్' అనే పేరు తగినట్లుగా అనిపిస్తుంది. కానీ సామాన్యులకు కవితా రూపాన్ని దగ్గరగా తీసుకొస్తూ ఇంగ్లీషులో పేరు పెట్టడమెందుకు? 'స్వచ్ఛంద కవిత్వ' లేక 'ముక్తచ్ఛంద కవిత్వ' అనే పేర్లు బాగుంటాయి కాని ఛందస్సు వదిలిన కవిత్వం అనటం కంటే 'వచన కవిత్వ' అనే పేరే తగినట్లుగా వుంటుంది."[9] ఏ పేరు బాగుంటుందనీ పరిపరివిధాలుగా ఆలోచించి చివరికి 'వచన కవిత్వ' అనే మాటను రూఢి పరచుకున్నారు. అందుకే Free Verse అనే మాట ఎన్ని పేర్లతో పిలువబడినప్పటికీ చివరకు 'వచనకవి' అనే పేరు బాగా ప్రచారం పొంది స్థిరపడిపోయింది. నేడు కవిత్వం అంటే వచన కవిత్వమే అన్నంతగా అది తన స్థానాన్ని సుస్థిరం చేసుకొంది.

## 1.5 వచన కవిత్వం – నిర్వచనాలు

ఏ నియమానికి లొంగనటు వంటి వచన కవిత్వాన్ని ఏదో ఒక రకమైన నిర్వచనానికి బంధించడం అనేది కూడా కష్టసాధ్యమైన విషయమే. అయినప్పటికీని కూడా ఇంకా కొంత మంది కొన్ని నిర్వచనాలను ఇచ్చే ప్రయత్నం చేశారు. వారు ఇచ్చిన నిర్వచనలతో వచన

[8] తెలుగు సాహిత్య చరిత్ర. శాస్త్రి, ద్వా. నా. పుట: 310

[9] తెలుగు కవితా వికాసం. రామమోహన రాయ్, కడియాల. పుట: 290

కవిత్వమును కొంతవరకు అంచన వేయడానికి అవకాశం ఉంటుంది. పాశ్చాత్యులు, తెలుగువారు వచన కవిత్వమును నిర్వచించే ప్రయత్నం చేశారు.

**1.6 వచన కవిత్వం – పాశ్చాత్యుల నిర్వచనాలు:**

వచన కవిత్వం గురించి పాశ్చాత్యులు ఇచ్చిన నిర్వచనాలు.

"verse that does not follows a conventional matrical or stanzaic pattern and has either an irregular rhyme or no rhyme"[10] సంప్రదాయబద్ధమైన ఛందస్సును, పాదనియతిని పాటించని కవిత్వం కాకుండా, విలక్షణమైన ఛందస్సును పాదలని వాడే కవిత్వం వచన కవిత్యం అని దీని అర్థం.

"Verse characterized by much rhythmic variation, new, irregular or unsual stanzaic from and either absence of rhyme or a loose rhyme pattern."[11] విభిన్నమైన ఛందోరీతుల్లో కొనసాగే కొత్తదైన కవిత్వం వచన కవిత్వం. క్రమబద్ధం కాని అసాధారణమైన పంక్తి నిర్మాణ విధానాన్ని కలిగిన కవిత్వం వచన కవిత్వం. ఇంతే కాకుండా లయలేని లేదా వదులైన లయను కలిగిన కవిత్వం వచన కవిత్వం అని దీని అర్థం.

"Free verse is an open form of poetry. It does not use consistent meter patterns, rhyme or any other musical pattern. It thus tends tends to follow teh rhythm of natural speech"[12] వచన కవిత్వం అనేది నియమబద్ధమైన కవిత్వం కాదు. అది నిలకడైన ఛందస్సును కానీ, లయను కానీ లేదా ఎలాంటి సంగీత విధానాల్ని కానీ అనుసరించని కవిత్వం. అది సహజమైన భాషలో ఉండే ప్రాసను మాత్రమే వాడేదిగా ఉంటుంది అని దీని అర్థం.

---

[10] The Grolier international dictionary.525

[11] Websters Dictionary. Page: 731

[12] wikipedia

“A type of poetry that does not have a regural rhythm or rhyme”[13]

క్రమమైన ప్రాస లేదా లయ లేని కవిత్వం వచన కవిత్వం అని దీని అర్థం.

## 1.7 తెలుగువాళ్లు చెప్పిన నిర్వచనాలు

వచన కవిత్వమును గూర్చి తెలుగువాళ్ళు ఇలా నిర్వచించారు.

“ఏ నియమము లేకుండా శుద్ధ వచనమును లయాత్మకముగా మార్చినచో అది వచన గేయమగును.”[14] అని సి. నారాయణ రెడ్డి గారు ‘ఆధునికాంధ్ర కవిత్వం సంప్రదాయాలు ప్రయోగాలు’ గ్రంథంలో పేర్కొన్నాడు.

“వచనం లాగా భాషించే మాటల్లో కవితా స్వభావమైన భావానుభూతిని కలిగించే ప్రయత్నం వచనకవిత్వం.”[15] అని అరపిరాల విశ్వం తెలిపాడు.

“వచనం కవితామయంగా ఉంటే ఆ రచన వచన కవిత్వం.”[16] అని సర్దేశాయి తిరుమలరావు పేర్కొన్నాడు.

వచన కవిత్వానికి తెలుగువాళ్ళు – పాశ్చాత్యుల వాళ్ళు చెప్పిన నిర్వచనాల్లో నిగూఢంగా భావం ఒక్కటే కనిపిస్తుంది. ఒక వాక్యంలో చెప్పాలనుకుంటే సర్దేశాయి తిరుమలరావు గారు చెప్పిన ‘వచనం కవితామయంగా వుంటే ఆ రచన వచన కవిత్వం’ అనేది చెప్పుకోవచ్చు. “వచన కవిత్వము అంటే ఏంటో తెలుసుకొనుటకు ఈ నిర్వచనాలు అన్ని కూడా కొద్దివరకే దోహదపడుతాయి. అంతే కానీ సమగ్రంగా, శాస్త్రీయంగా నిర్వచనం అయితే కనిపించదు. వచన కవిత్వాన్ని నిర్వచించాలంటే కవిత్వాన్ని నిర్వచించాలి. కవిత్వం అనిర్వచనీయం. అనుభవైకవేద్యం కవిత్వాన్ని నిర్వచించే ప్రయత్నాలు విఫలమైనట్టుగా వచనకవిత్వాన్ని నిర్వచించే ప్రయత్నాలు కూడా విఫలం కాక తప్పదు  అని చేకూరి రామారావు అభిప్రాయపడ్డారు.”[17] వచన

---

[13] www.macmillan dictionary. com

[14] ఆధునికాంధ్ర కవిత్వం సాంప్రదాయములు: ప్రయోగములు. నారాయణ రెడ్డి, సి. పుట: 618

[15] అరిపిరాల విశ్వం, వచన కవిత్వం అంటే ఏమిటి?. వీచిక. ఏప్రిల్ 1977. పుట: 27

[16] సర్దేశాయి తిరుమలరావు.  వచన పద్య – వచన కవిత్వం – పద్యవచనం. భారతి. అక్టోబర్ 1977 పుట: 95

[17] వచనకవిత రూప పరిశీలన. రాజు, ఎన్. ఎస్. పుట: 153

కవిత్వాన్ని ఖచ్చితంగా నిర్వచించాలనే భావనను వదిలి, కవులు, విమర్శకులు లక్షణాలను మాత్రమే చెప్పడానికి పూనుకున్నారు.

## 1.8 వచన కవిత్వం లక్షణాలు

ఒక ప్రక్రియగా కొనసాగించాలి అంటే ఆ ప్రక్రియకు ప్రత్యేకమైన లక్షణాలు ఉండాలి. వచన కవిత్వానికి కూడా ఎలాంటి లక్షణాలు ఉన్నాయనే విషయం కవులు, విమర్శకులు భిన్న కోణాల్లో పేర్కొన్నారు. వారు వచన కవిత్వానికి ఇచ్చిన లక్షణాలు చూద్దాం. "వచన కవిత్వోద్యమ నాయకుడైన కుందుర్తి వివరణ ఇది. వచన గేయం యొక్క ప్రధాన లక్షణాలు నిరాడంబరత, నిరలంకారత కాదు గాని, అనవసర అలంకారాల భారరాహిత్యం అలాగే, కవితలో వర్ణనాధిక్యతకు స్వస్తి, కథాభంజకం కానంత వరకే అలంకారాల వర్ణనల స్వీకరణ, కవితలో సారళ్యం, సూటిగా హృదయానికి తాకే విధంగా శబ్దాల కూర్పు, తెనుగు నుడికారపు సొంపులను, రస పోషణలను తగినంతగా వినియోగించుకోవడం, అన్నిటికంటే కవిత తెలుగు సంభాషణ స్థాయికి దగ్గరగా రావటం"[18] వచన కవితా లక్షణాలను కుందుర్తి చెప్పిన విధంగా ద్వానా శాస్త్రి గారు పేర్కొన్నారు.

సినారె వచన కవిత లక్షణాలను ఈ విధంగా పేర్కొన్నాడు. "వచన గేయములో 'లయ' ముఖ్యము. ఈ 'లయ' గణములను కూర్చుటతోనే ఉత్పన్నము కాదు. ఒకానొక ఊపులో; విసురులో పదములను గుప్పించుటవలన ఈ లయ ఏర్పడును. ఏ నియమములు లేకుండ శుద్ధవచనమును లయాత్మకముగా మార్చినచో అది వచనగేయమగును. వచనమునకు వచనగేయమునకిక్కడే వ్యత్యాసమున్నది. వచనములో విషయప్రకటనమే ముఖ్యలక్ష్యము. అందుకు వచన రచయిత వైశద్యముకొరకు మాత్రమే ప్రయత్నించును, వచన గేయములో వైశద్యము ప్రధాన గుణముకాదు. పాఠకునిలో భావోద్వేగము కలిగించు 'అంతర్లయ' దీని ప్రధాన లక్షణము."[19] అని సినారె గారు వచన కవిత్వానికి లక్షణాలను పేర్కొన్నారు.

---

[18] తెలుగు సాహిత్య చరిత్ర. శాస్త్రి, ద్వా. నా. పుట. 311

[19] ఆధునికాంధ్ర కవిత్వం సాంప్రదాయములు: ప్రయోగములు. నారాయణ రెడ్డి, సి. పుట: 618

చాలామంది కవులు వచన కవిత్వానికి వివిధ రకాల లక్షణాలు చెప్పిన తర్వాత, ఆ లక్షణాలనన్నింటిని పరిశీలించి ప్రధానంగా కొన్ని లక్షణాలను ఎస్జీడి చంద్రశేఖర్ సూచించారు. “వచన కవిత్వానికి ముఖ్యమైన లక్షణాలుగా గమన వైవిధ్యం, నిరాడంబరత గణ అనియతత్వం పాదవిభజన, అర్థపుష్టి, భావానుగుణమైన శబ్దవైచిత్రి, లయ, అంతర్లయ, ఊపు, విసురు, తూగు, నియమ రాహిత్యం, అంత్య ప్రాస, యమకం, అనవసరాలంకారభార రాహిత్యం, వర్గాధిక్యతకు స్వస్తి చెప్పటం, వ్యవహారిక శైలి అనేవి కన్పిస్తున్నాయి. వీటన్నింటినీ ఏకత్రా రాశీభూతం చేసే కవితా రచనే వచన కవిత్వం”[20]

వచన కవితకు వివిధ కవులు కింది లక్షణాలు పేర్కొనడం జరిగింది. అందులో ప్రముఖమైన లక్షణాలను చూద్దాం.

1. నిరాడంబరత
2. లయ – అంతర్లయ
3. అంతర్నాదం
4. తూగు
5. విసురు – ఊపు
6. పాదబద్ధత
7. గమన వైవిధ్యం
8. ప్రాసలు
9. వ్యవహారిక శైలి
10. నియమ రాహిత్యం

వచన కవిత లక్షణాలకు సంబంధించిన వివరణను సంక్షిప్తంగా పరిశీలిస్తే అర్థం అవుతుంది.

---

[20] వచన కవిత్వం: కుందుర్తి పాత్ర. చంద్రశేఖర్, ఎస్జీడి. పుట: 25

## 1.8.1నిరాడంబరత

వచన కవిత్వానికి పితామహుడిగా చెప్పబడుతున్న కుందుర్తి ఆంజనేయులు వచన గేయానికి మొట్టమొదటి లక్షణంగా నిరాడంబరతను సూచించారు. వచన కవిత్వానికి వర్ణనలు, సమాస భూయిష్ట పదాలు, అలంకారాలు మొదలైన వాటిచేత బందీకాకుండా ఎలాంటి ఆడంబరం లేకుండా నిరాడంబరంగా ఉంటుంది. నేటివరకు వెలువడ్డ వచన కవిత్వాన్ని పరిశీలిస్తే ఈ లక్షణం మనకు స్పష్టంగా కనిపిస్తుంది. వచన కవిత్వం సామాన్యుణ్ణి దృష్టిలో ఉంచుకొని సాహిత్యంలోకి ప్రవేశించిందని చెప్పవచ్చు.

"మనదేశంలో కోట్లాది పేద ప్రజల దగ్గరకు వెళ్ళాలంటే కవిత్వం ఇప్పటి వచన కవిత్వంలో కంటే యింకా సారళ్యంతో నిరాలంకార సుందరంగా – నిరాడంబరంగా తన రూపాన్ని మార్చుకుంటేనే వెళ్ళగలుగుతుంది."[21] అని కుందుర్తి తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు. అప్పుడు వచన కవిత్వం తన ప్రయోజనాన్ని నెరవేరినట్లు అవుతుంది. నిరాడంబరత వచన గేయానికి ముఖ్యమైన లక్షణమని కుందుర్తి చెప్పిన దాన్ని సి. నారాయణరెడ్డి సమర్థించారు. ఆయన దృష్టిలో "నిరాడంబరత అనగా నిరలంకారత కాదు. అనవసరమైన శబ్దార్భటిని, పొల్లు వదముల పొలరింతలను ఇది నిరసించినది"[22] గా వచన కవిత్వాన్ని గురించి తెలిపాడు. శబ్ద ఆర్భాటాలు, హంగులు అనేవి పద్యానికి సంబంధించినవి. పద్యంపై, పద్య ఆభరణాలుగా అలంకరించుకున్న ఛందస్సు అలంకారాలపై తిరుగుబాటుగా వచ్చిన వచన కవిత్వానికి నిరాడంబరంగా ఉండడమే ప్రధానమైన లక్షణమైంది.

## 1.8.2 లయ–అంతర్లయ

వచనాన్ని కవితగా మార్చేదే లయ. "Free verse or verse liber is modern and unrhymed. It is free from the rigour of metre. It stands between those of prose and verse, having phythm in between those of prose and verse,

[21] కుందుర్తి వ్యాసాలు. కుందుర్తి. పుట: 141

[22] ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు–ప్రయోగములు. నారాయాలు రెడ్డి, సి. పుట. 618

having phythm in between those of two"[23] అని విమర్శకులు భావించారు. 'లయ'ను పాటించడం వల్లనే వచన కవిత అనేది ఇటు వచనానికి, అటు పద్యానికీ మధ్య నిలబడిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశాడు.

"ఈ 'లయ' గణములను కూర్చుటతోనే ఉత్పన్నం కాదు. ఒకానొక ఊపులోకి, విసురులో పదాలను గుప్పించుట వల్ల ఈ లయ ఏర్పడుతుంది. ఏ నియమాలు లేకుండా శుద్ధ వచనాన్ని లయాత్మకంగా మార్చినచో అది వచన గేయమగును."[24] అని వచన కవితలో లయ ప్రాముఖ్యాన్ని గూర్చి డా.సి. నారాయణ రెడ్డి తన అభిప్రాయం పేర్కొన్నాడు.

లయనే కాకుండా అంతర్లయ వచన కవిత్వానికి ముఖ్య లక్షణంగా సి. నారాయణ రెడ్డి ఇలా పేర్కొన్నాడు. "పాఠకునిలో భావోద్వేగము కలిగించు 'అంతర్లయ' దీని ప్రధానమైనటువంటి లక్షణము. దీనిలో కేవలము అనుప్రాసాదుల వలన సంక్రమించు శబ్దలయ అనుషంగికమైంది. దీనికి అతీతమైన 'భావలయ' ముఖ్యమైంది. భావలయ అనగా వచన గేయమున పూసలలో దారమువలె ఉండు అంతర్లయ."[25] భావలయ, అంతర్లయలు రెండూ ఒకటేనని సి. నారాయణ రెడ్డి అభిప్రాయం. వచన కవిత్వాన్ని నిర్వచిస్తూ "ఛందో రహితమైన కేవల వచనంలో భావలయ ప్రధానంగా పలికే కవిత్వానికి వచన కవిత్వమని స్థూలంగా నిర్వచనం చెప్పవచ్చు"[26] పైన పేర్కొన్న విధంగా అరిపిరాల విశ్వం తన అభిప్రాయాన్ని పేర్కొన్నాడు. వీరి ఉద్దేశంలో కూడా వచన కవితకు భావలయ ముఖ్యమని తెలుస్తుంది.

## 1.8.3 అంతర్నాదం

ఈ అంతర్నాదం అనే లక్షణం గురించి మాదిరాజు రంగారావు 'అంతర్నాదం' అనే కొత్త లక్షణాన్ని వచన కవితకు ప్రతిపాదించడం జరిగింది. "అనుభూతి ప్రమాణంలో, ఆవేశపు పొంగులో మనోగతిని బట్టి, శబ్ద సంయోజనమూ, వాక్య రీతీ, భావ విన్యాసమూ రూపొందిన

---

[23] స్వాతంత్ర్యానంతర కాలాన తెలుగుకవిత. భక్తవత్సలరెడ్డి, ఎన్. పుట: 160

[24] ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు–ప్రయోగములు. నారాయాలు రెడ్డి, సి. పుట. 618

[25] ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు–ప్రయోగములు. నారాయాలు రెడ్డి, సి. పుట. 618

[26] అరిపిరాల విశ్వం, వచన కవిత్వం అంటే ఏమిటి?. వీచిక. ఏప్రిల్ 1977. పుట: 24

రచనలు ఇవి. ఇందులో ఏ ఛందస్సు ఉద్దేశించలేదు. అంతర్లయ కన్నా అంతర్నాదం అనుభవానికి వచ్చే స్వేచ్ఛా కవితగా భావిస్తాను."[27] అని రంగారావు 'యుగసంకేతం' (1969) పీఠికలో పేర్కొన్నాడు. అయితే ఆయన అంతర్నాదానికి సరైన వివరణగానీ, అంతర్లయ కన్నా అంతర్నాదం ఏ విధంగా భిన్నమైనదో గానీ స్పష్టత ఇవ్వలేదు.

"యతి ప్రాసలు లేని లయబద్ధం కాని సంప్రదాయ ఛందోరీతికి చెందిన రచన ఫ్రీవర్స్. ఫ్రీవర్స్ రచనలు కొన్ని బరువూ తూగు కలిగి అంతర్లయ ప్రధానంగా ఉన్నాయి. ఎక్కువగా అంతర్నాదం ప్రధానంగా వస్తున్నాయి. అంతర్లయలో లయచ్ఛాయ ఉంటుంది. అంతర్నాదంలో లయచ్ఛాయ ఉండదు."[28] అని అంతర్నాదం గురించి విమర్శకులు అభిప్రాయపడ్డారు. వీరి వివరణలో అంతర్నాదం అంటే సరైన స్పష్టత కనిపించదు. అంతే కాకుండా అంతర్లయకన్నా అంతర్నాదం ఏ విధంగా భిన్నమైందో వీరు చెప్పకపోవడంవల్ల అంతర్నాద విషయమై కొంత అస్పష్టత ఏర్పడింది.

## 1.8.4 తూగు

వచన కవిత్వ నిర్మాణంలో పాద విరుపు అనేది ఉండును. "వచన గేయానికి ఒక స్థిరత్వం, ఒక స్థిమితత్వం ఏర్పడాలంటే పంక్తి నిర్మాణంలో ఒక తూగు కూడా అవసరం."[29] పాదాల విరుపులో ఒకపాదం పొడువుగానూ, మరోక పాదం పొట్టిగానూ ఉండే అవకాశం ఉంటుంది. పాఠకుడికి పాదాల హెచ్చు తగ్గులున్నాయన్న భావన స్ఫురించనీయకుండా సమతూకాన్ని కల్పించేదే తూగు. తూగు సక్రమంగా లేనప్పుడు కవిత్వంలోని భావం అస్పష్టంగా ఉండవచ్చు. కాబట్టి 'తూగు'ను వచన కవిత్వానికి ప్రధానమైన లక్షణంగా చెప్పవచ్చు.

## 1.8.5 విసురు – ఊపు

వచన కవిత్వంలో ఆవేశం సాధారణంగా కనిపిస్తుంది. కవి తన మనసులోని ఉద్వేగభరితమైన భావాల్ని కవితగా మార్చే క్రమంలో వ్యక్తమయ్యే శబ్దాల కూర్పును 'విసురు'

---

[27] వచన కవిత రూప పరిశీలన. రామారావు, చేకూరి. పుట: 12

[28] స్వాతంత్ర్యానంతర కాలాన తెలుగుకవిత. భక్తవత్సలరెడ్డి, ఎన్. పుట:169

[29] వచన కవిత రూప పరిశీలన. రామారావు, చేకూరి. పుట: 10

లేదా 'ఊపు' అంటారు. ఈ ఊపు, విసురులు వేరు వేరు పదాలుగా కనిపించినప్పటికీ రెండూ ఒకటిగానే భావించవచ్చు. "వచన గేయాన్ని కుంటుపడనీయకుండా ఆద్యంతం చదివేటట్టుగా చేయగల సొగసు, విసురు అలవరచటం ఛందోబద్ధం అయిన పద్య రచనకంటే కష్టమైన పని – వచన గేయంలో ఒక్క ఉపమానాల విషయంలోనే కాదు, ఇతర సందర్భాల్లో కూడా ఈ విసురు ఒక ముఖ్య లక్షణంగా ప్రతిపాదిస్తున్నాను"[30] అని కుందుర్తి తెలిపారు. "మాత్రా ఛందస్సు వల్ల, కావ్య భాషా గుణం వల్లా వచ్చిన ఊపు, విసురు తెలుగు నుడికారపు సొంపువల్ల తేవాలనే ప్రయత్నం వచన గేయంగా రూపొందింది."[31] అని ఆయన పేర్కొన్నాడు. కొత్తపల్లి వీరభద్రరావు "వచన కవితలో ఛందస్సు లేకుండా ఒక ఊపు, ఒక తూగు చాపకింద నీరులా ఉండాలి."[32] అని తెలిపాడు. విమర్శకులు ప్రతిపాదించిన ఊపు, విసురు, తూగు అనే వాటిని గుర్తు పట్టడానికి సరైన సాధనాలు లేవని చేకూరి రామారావు అభిప్రాయపడ్డారు. అవి కేవలం భాషా నిర్మాణానికి సంబంధించిన విషయాలుగా ఆయన భావించారు.

## 1.8.6 పాదబద్ధత

కోవెల సంపత్కుమార 'పాదబద్ధత' అనే లక్షణాన్ని వచన కవిత్వానికి నిరూపించాడు. పద్యంలో మాదిరిగా వచన కవిత్వంలో పాదాలుగా విడగొట్టబడి ఉంటాయి. అయితే ఇవి భావ గణాలు, భావాంశాలుగా వచన కవిత్వంలో విడగొట్టబడి ఉండును. వచన కవిత్వం అనేది గద్యం కాదని పద్యశాఖకు సంబంధించిందని పేర్కొన్నాడు. "వచనం నుంచి పద్యాన్ని భేదింపజేసేది దాని పాద బద్దత, పద్యానికి సంబంధించి ఇతర విషయాలు అనేకం ఎట్లా ఉన్నా, అది పద్యం కావటానికి దాని పాదబద్ధత ప్రధాన లక్షణం. పాద బంధంగా ఉండాలన్నదే ప్రధానం తప్పా పాద సమత్వంగానీ, పాద సంఖ్యా నియమం గానీ కావు."[33] అని చేకూరి అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.

---

[30] వచన కవిత రూప పరిశీలన. రామారావు, చేకూరి. పుట: 10

[31] వచన కవిత రూప పరిశీలన. రామారావు, చేకూరి. పుట: 10

[32] స్వాతంత్ర్యానంతర కాలాన తెలుగుకవిత. భక్తవత్సలరెడ్డి, ఎన్. పుట:171

[33] వచన కవిత రూప పరిశీలన. రామారావు, చేకూరి. పుట: 21

పాదవిభజనే వచన కవిత్వ శిల్ప నిర్మాణాన్ని కొన్నిసార్లు సూచిస్తుంది. "వాక్య నిర్మాణంలో మార్పు, పాద విభజనలో ఒక తూగును లక్షించడం, ఒక భావంతోనో, భావాంశంతోనో పాదాలను విభజించడం, పాదాలలో పాదాంతాలలో ఒకే విధమైన పదాలనో, వర్ణాలనో నిలపడం, ఒక పద్ధతిలో ఉపమానాలనో, రూపకాలనో వరుసగా ప్రయోగించడం ఇవీ వచన కవితలో ప్రయోగించే శిల్ప మార్గాలలో కొన్ని"[34] గా భావించవచ్చును. "నిర్దిష్టమైన పరిమితి, గణ నిర్మాణం, పద్య పాదానికి లక్షణాలు. ఈ రెండు లేని పాదాలు పద్యపాదాలు కాలేవు. అందువల్ల పద్యానికి ప్రధానమైన పాదబద్ధత అనే లక్షణం వచన పద్యం అనే కవితా రూపానికి లేదు."[35] అని చేకూరి రామారావు పేర్కొన్నాడు. ఆయన వచన పద్యం పద్యంకాదనీ, గద్యమేననీ సిద్ధాంతీకరించారు. ఈ అంశంపై సంపత్కుమార, చేకూరి రామారావుల మధ్య సుదీర్ఘకాలం వాదోపవాదాలు చర్చలు జరిగాయి.

## 1.8.7 గమన వైవిధ్యం

గమన వైవిధ్యం లక్షణాన్ని చూస్తే "వచన గీతానికి ప్రాణప్రదమైన లక్షణం గమన వైవిధ్యం. ఇది సంభాషణలోని యాసలూ, కాకువులూ, ఉచ్చారణ విశేషాల మీద ఆధారపడి ఉంటుంది"[36] అని శ్రీశ్రీ తొలి రోజుల్లోనే తెలిపాడు. గమన వైవిధ్యం అనేది కవిత్వాన్ని ప్రారంభించి నిర్వహించే క్రమం. పాఠకుని చూపు పక్కకు వెళ్ళకుండా కవి గమన వైవిధ్యంతో కవితను నడుపుతాడు. పదాల కూర్పులోనూ, యాసలోనూ వైవిధ్యాన్ని ప్రదర్శించలేకపోతే చెప్పదలచుకున్న విషయం చదువరికి స్పష్టంగా అందదు.

## 1.8.8 ప్రాసలు

అంత్య ప్రాస, అను ప్రాస, యమకం మొదలైనవి శబ్దాలంకారాలు. వచన కవిత్వానికి సొగసును, లయను ఇవి చేకూరుస్తాయి. అయితే, ఒక్కోసారి అదేపనిగా తెచ్చిపెట్టుకున్నట్లుగా ఉండే ప్రాసలు ముఖ్యమైన అంశాన్ని దెబ్బతీసే అవకాశము ఉంటుంది. నేటికీ అనేక మంది

---

[34] స్వాతంత్ర్యానంతర కాలాన తెలుగుకవిత. భక్తవత్సలరెడ్డి, ఎన్. పుట:172

[35] వచన కవిత రూప పరిశీలన. రామారావు. చేకూరి. పుట: 21

[36] నేటి తెలుగు కవిత కొత్త పోకడలు–భారతి ఫిబ్రవరి, 1939. శ్రీరంగం శ్రీనివాసరావు.

కవులు వచన కవిత్వమంటే అను ప్రాసలతోనో, అంత్య ప్రాసలతోనో రాయాలి అనే భావన కలిగి ఉన్నారు. "ఛందస్సులను ధిక్కరించిన వచన కవులు అంత్య ప్రాసలకు లొంగిపోయారన్న విమర్శ అర్థవంతమైందే. సమర్థులైన కవులు అంత్య ప్రాసకోసం ప్రాకులాడరు"[37] అని విమర్శకులు అభిప్రాయపడ్డారు. గొప్పలయను, శబ్ద వైచిత్రిని సాధించిన కవులు అనేకమంది తెలుగులో ఉన్నారు. అయితే సందర్భానుగుణంగా వచ్చేటి ప్రాసలు వచన కవిత్వానికి బలాన్ని చేకూరుస్తాయి.

## 1.8.9 వ్యావహారిక శైలి

ప్రాచీన పద్యం అనేది కేవలం పండితులకు మాత్రమే పరిమితమైన ప్రక్రియ. సామాన్యుడికి పద్యం అందుకోలేనంత దూరంలో ఉంది. వచన కవిత్వం సామాన్యుడిని లక్ష్యంగా చేసుకొని కొనసాగింది. చదివేవారికి సులభంగా ఉంటుంది. గ్రాంథిక భాషకు ముగింపు చెప్పి సామాన్య ప్రజలకు, పాఠకులకు అర్థమయ్యే విధంగా వ్యావహారిక శైలిలో రాయడమనేది వచన కవిత్వానికి ఒక లక్షణంగా కొనసాగింది. వచన కవిత్వాన్ని ప్రారంభంనుండి నేటివరకు వ్యావహారిక శైలిలోనే కవులు రచనలు చేస్తున్నారు.

## 1.8.10 నియమరాహిత్యం

వచన కవిత్వానికి ఎన్ని లక్షణాలు చెప్పుకున్నా అవి ఖచ్చితంగా ఉండాలనే నియమమేమీ లేదు. నియమ రాహిత్యమే వచన కవిత్వం యొక్క ముఖ్యమైన లక్షణం. కవి రాసిన కవిత్వాన్ని బట్టి అందులో లక్షణాలు వెతకవచ్చు. లక్షణాలను ముందు ఉంచుకొని వచన కవిత్వం రాయాలనే సిద్ధాంతం ఏమీలేదు. పైన చెప్పిన లక్షణాలే కాకుండా గణ అనియతత్వం, అర్థపుష్టి మొదలైనవి వచన కవిత్వానికి లక్షణాలుగా కనిపిస్తున్నాయి. "స్థూలంగా వచన కవిత అంటే నియమితమైన లక్షణాలు లేంది అని అర్థం. అంతేగాని లక్షణాలు లేంది అనిగాదు. పద్యాల్లో గేయాల్లో వున్న పాద నియమం దగ్గర నుంచీ, పదచిత్రం, ప్రాస నియమం, యతిమైత్రి కూర్చడం,

[37] తెలుగు కవితా వికాసం. రామమోహన రాయ్, కడియాల. పుట: 292

జాతీయాల్ని గుప్పించడం, నుడికారాల్ని పాటించడం, అక్షర రమ్యతని పాటించడం, నానార్థాల్ని, పర్యాయ పదాల్ని అనుగుణంగా అమర్చడం, శ్లేషల్ని పాటించడం, ఉపమానాది సామాగ్రిచేత వస్తువుని చిత్రించడం, ధ్వన్యనుకరణల్ని ఉపయోగించి వర్ణ్యనీయ వస్తువుని కన్నులకు కట్టడం, క్రియా పదాల్ని, క్రియా విశేషణాల్ని తగ్గించి, ఎక్కించి 'బరువు'ని కలిగించడం లాంటి గుణాల్ని అనియతంగా వాడుకోవడం వచన కవితా లక్షణం."[38] అని డా.ఎన్. భక్తవత్సలరెడ్డి భాషకు సంబంధించిన అనేక అంశాల సముదాయాన్ని ఒకే లక్షణంగా సూచించాడు. కవి అభిరుచిని అనుగుణంగా లక్షణాలు మారుతుంటాయని ఆయన పేర్కొన్నాడు.

## 1.9 వచన కవిత్వం – ఛందస్సు

తెలుగు వచన కవిత్వానికి ఛందస్సు ఉందా? లేదా? వచన కవిత్వానికి ఛందస్సు ప్రాధాన్యతా అవసరమా? అనే వాటిపై చాలా విస్తృత చర్చ జరిగింది. వచన కవిత్వంలో ఛందస్సు పరిణామం ఎలా ఉందనే విషయాలన్నింటిని క్రోడీకరించి సినారె గారు ఇలా పేర్కొన్నారు. "తెలుగున వచన గేయమతినవ్యుల చేతులలో విశ్వరూపము దాల్చినది. శ్రీశ్రీ 'కవితా ఓ కవితా' అన్నది వచన గేయమైనను దానిలో మాత్రా చ్ఛందో వాసనగల పంక్తులు లేకపోలేదు. 'నానాగానా నూనస్వానావళితం' మున్నగు పంక్తులిట్టివే. ఈ మాత్రము మాత్రాచ్ఛందో గంధముగూడ లేకుండ అతినవ్యులు వచన గేయమును నడపినారు. ఇంతకు గేయమునకు వచన గేయమునకుగల భేద మెక్కడ? గేయము నియమిత మాత్రలతో నడచు ఛందఃప్రక్రియ. ఒక పాదములో ఇన్ని మాత్రలు అనెడు నియమము వీడినంత మాత్రమున అది వచన గేయము కాదు. మాత్రల నియమంతోపాటు మాత్రా చ్ఛందస్సునకు ప్రధానమైన ఖండత్ర్యచతురస్రాదిగతులు కూడ తొలగిపోవలసియుండును. అనగా గేయములోని మాత్రా నియమముగాని, కనీసము మాత్రా చ్ఛందస్సులగతిగాని లేకుండుట వచన గేయమునకు ప్రాథమికమైన గుణము. మాత్రాఘటనముతో గేయమున శబ్దలయ, సంగీత గుణము పెరిగిపోవును. ఇవి భావదారిద్ర్యమును కప్పిపుచ్చుటకు ఉపయోగపడవచ్చును. కావున మాత్రానియమ

[38] స్వాతంత్ర్యానంతర కాలాన తెలుగు కవిత. భక్తవత్సలరెడ్డి, ఎన్. పుట: 159, 160

నిరసనముతో శబ్దలయప్రాధాన్యము, సంగీతాత్మకత ఎగిరిపోయినవి. వృత్తము అక్షరగణ నియమము కలది. గేయము వృత్తములోని కఠిన నిర్బంధములను కొంత సడలించుకొన్న క్రొత్త ప్రయోగము. అనగా వృత్తములో ఒక పాదమున 'నా' అను అక్షరమున్నదనుకొనుడు. ప్రతి పాదమున ఆ స్థానములో అట్టి దీర్ఘాక్షరమే ఉండితీరవలెను. గేయములో ఈ నిర్బంధము కొంత సడలినది. 'నా' అనుటకు బదులుగా 'నన' అను వీలుచిక్కినది. అనగా దీర్ఘాక్షరమునకు బదులుగా రెండు మాత్రలు వేయుటకు అవకాశము కలిగినది. దీనితో వృత్తములోనిబిగింపులు సడలిపోవుటతో గేయము కొంత స్వేచ్ఛను సంపాదించుకొన్నది. గేయములోగూడ మాత్రానియమమొక అడ్డంకిగా పరిణమించినది. చెప్పదలచుకొన్న విషయమును స్వచ్ఛందముగా. సమర్థముగా చెప్పుటకు ఒక్కొక్కప్పుడీ మాత్రల నియమము అడ్డువచ్చినది. ఈ మాత్రల నియమమును త్రోసివేసి, పాద నియమును తీసివేసి భావమునకు అనుగుణముగా పద ప్రయోగము చేయవలసిన అవసరము వచ్చినది. ఈ అవసరమే వచన గేయసృష్టికి మూలహేతువు."[39] సినారె గారు పేర్కొన్న మాదిరిగా నియమ నిబంధనలకు గురికానిది వచన కవిత్వం అనే విషయం స్పష్టంగా తెలుస్తుంది.

## 1.10 సంప్రదాయ కవిత్వంపై వచన కవుల నిరసన

ఆధునిక ప్రభావంతో తెలుగు సాహిత్యంలో వచ్చిన వచన కవిత్వాన్ని అనుసరిస్తున్న కవులు సంప్రదాయ కవిత్వంపై వ్యతిరేకత చూపించారు. "వచన కవిత్వం ప్రక్రియని అభ్యుదయవాదులు తీసుకొచ్చారు. ఇది పద్యకవిత్వానికి వ్యతిరేకంగా ప్రారంభమైన ప్రక్రియ అనటంలో సందేహం లేదు. ఆధునిక భావాలకు పద్యం పనికిరాదనీ, ప్రజలకి పద్య కవిత్వం చేరువ కాలేదనీ వీళ్ళు భావించారు. కుందుర్తి సన్మాన సంచిక (1975)లో సోమసుందర్ ఇలా అంటారు "నిన్నటివరకూ కవితా సంధానం ఛందోబద్ధ పద్యనిర్మాణంగానే పరిగణింపబడింది. ఛందస్సు కవితకొక మంచి PACKING గా ఆనాడు గౌరవించబడిన మాట నిజమే! కాని వర్తమానయుగంలో ఉత్త పేకింగ్‌ను మాత్రమే చూపి, లోపల అమూల్య వస్తువున్నదన్న

[39] ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు–ప్రయోగములు. నారాయాలు రెడ్డి, సి. పు: 617, 618

దబాయింపుతో ఆ మార్గం బ్రతకచూస్తోంది. అలవాటయిన చతుష్పాద ఛందోమార్గం అమాయకులను భ్రమపెడుతోంది. దార, శయ్య కుదిరితే చాలు, భావాభావం ఎంత ఉన్నా విద్య కవిత్వం కాబోలన్న భ్రమ చాలామందికి యీ దేశంలో అలవాటయి ఉంది. అట్టివారికి వర్తమాన ఆలోచనా ధారను ఆవాహనం మోయలేదన్న సంగతి తెలియదు. ఆధునిక భావధార మత్తగజం వంటిది. దానిని లాక్షణిక ఛందస్సుల డెమ్మీ ఆక్టోవ్ పేకెట్ లో బంధించడం ఎవరికీ సాధ్యం కాదు. ఒక్క పుటలో ముద్రితమైన verseలో universeను కవితకు ప్రాణలక్షణం!"[40] కేవలం పండితులతో మాత్రమే పరిమితమైన గ్రాంథిక భాష సామాన్యులక అర్ధం కావడం కష్టమని, పద్య కావ్యాలు కూడా సామాన్య ప్రజానికానికి అర్థం కాదని, అందుకోసం ఆధునిక కవులు పద కవిత్యంపై వ్యతిరేకత అనేది చూపించారు.

"తెలుగు కవిత్వంలో ఛందస్సులిచ్చిన ఇనుపతొడుగుల్ని నిరసించి కావ్యభాషలో గేయాల అవతరణ తర్వాత కూడా మిగిలి ఉన్న కృతిమత్వాన్ని నిరాకరించి, కావ్యగమనాన్ని నిరాఘాటం చేసేందుకు ఆధునిక కవులు చేపట్టిన రచనా పద్ధతే వచన గేయం."[41] ఛందస్సు అనేది రచన భావుకతకు ఇనుపతొడుగు వంటిదని, కావ్యగమమానికి ఛందస్సు ఆటంకంలాంటిదని, అందుకోసమే ఆధునిక కవులు వచన కవితలను ఆదరించినారని పేర్కొనడం జరిగింది.

ఇంకొంత మంది ఆధునిక కవులు సంప్రదాయ సాహిత్యంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. పఠాభి సంప్రదాయ కవిత్వాన్ని వ్యతిరేకిస్తూ ఇలా పేర్కొన్నాడు.

"నా యీ వచన పద్యాలనే దుడ్డు కర్రల్తో
పద్యాల నడుముల్ విరగదంతాను
చిన్నయ సూరి బాలవ్యాకరణాన్ని చాల దండిస్తాను."[42]

ఈ విధంగా సంప్రదాయ కవిత్వంపై కొందరు ఆధునిక కవులు తీవ్రమైన విమర్శలు చేశారు.

---

[40] తెలుగు సాహిత్య చరిత్ర. శాస్త్రి, ద్వా. నా. పుట: 309

[41] తెలుగు సాహిత్య చరిత్ర. శాస్త్రి, ద్వా. నా. పుట: 310

[42] తెలుగు సాహిత్య చరిత్ర. శాస్త్రి, ద్వా. నా. పుట: 310

## 1.11 తెలుగులో వచన కవితారంభం

ఆధునిక తెలుగు సాహిత్యంలో అనతి కాలంలోనే విస్తృతంగా రచనలు వెలువడిన వచన కవిత్యం ఎప్పటి నుండి ప్రారంభం అయ్యిందనే విషయం గూర్చి కూడా తెలుసుకోవలసిన అవసరం ఉంది. వివిధ కవులు, విమర్శకుల అభిప్రాయాన్ని బట్టి మొదటి వచన కవిత్వం. ఎప్పటి నుండి ఆరంభం అయ్యిందో అంచనా వేయవచ్చు. "వచన కవిత్వం ఎప్పటినుంచి వచ్చిందో ఇదమిత్థంగా తారీఖులు చెప్పటం కష్టం. "నిజానికి వచన పద్యం ముద్దుకృష్ణ –'జ్వాల' మొదటి పత్రికతోనే నిస్సంకోచంగా తెలుగు గడ్డమీద అడుగు పెట్టిందని చెప్పాలి." అని ఆరుద్ర పేర్కొన్నాడు. ముద్దుకృష్ణ రచించిన "తురాయి" తెలుగుపత్రికలో దొరికిన మొదటి వచనకవిత అంటూ ఆరుద్ర దాన్ని ఉదాహరించారు. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారి 'సమాలోచనం'లో

"మొన్న
యీ దారినే నే వొచ్చినప్పుడు
బైటపడుతున్న సిగ్గును
బెరడు గప్పిదాచుకో బోయి
తత్తరిల్లినది తలదించి
సిగ్గు సింగార మొలకి
రెండు వానలు కురిసి
వాగులన్నీ పరుగు బారుతున్నవి
యిపుడు
యెర్రపువ్వుల తల దురిమి
ముసుగు చిగురు చాటునుంచి
ముసి ముసిగ నవ్వుతున్నది
నన్ను చూసి"

కవికొండల వెంకటరావు రాసిన 'నక్కాసామిగాడు' (1933) కృష్ణాపత్రికలో అచ్చయిన వచనగీతిక. కాబట్టి అప్పటి నుంచే వచన కవితా రచన ఉండవచ్చు. 1939లో ఫిడేలు రాగాల డజన్ (పఠాభి) మొదటి కవితా గ్రంథమని కొందరు, 1938లో వెలువడిన నవమి చిలుక – విష్ణుధనువు (శిష్టా ఉమామహేశ్వరరావు) మొదటిదని కొందరు అభిప్రాయపడ్డారు."[43] ఈ విధంగా వచన కవితా ఆరంభాన్ని గురించి పలువురు పలు రకాలుగా పేర్కొన్నారు.

తెలుగు సాహిత్యంలో వచన కవిత్వం 1933వ ప్రాంతానికి అటూ, ఇటుగా ప్రారంభం అయ్యిందనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. కానీ ఏది మొదటి కవిత్వం అనే విషయంలో మాత్రం స్పష్టత కనిపించడం లేదు. ఇదే అంశశాన్ని కోవెల సంపత్కుమారచార్య గారు కొంచెం వివరంగా చెప్పే ప్రయత్నం చేశారు. పఠాభి కన్నా ఆరేళ్ళు ముందుగానే; అంటే 1933 జూన్ 17 నాటి 'కృష్ణాపత్రిక'లో కవికొండల వెంకటరావు గారి 'నక్కసామిగాడు' అనే రచన ఒకటి వెలువడింది. దాన్ని రావుగారే 'వచన గీతిక' అని పేర్కొన్నారు. దీన్నే 'వచన గీతం' అంటూ చిన్న మార్పు చేసి శ్రీ శ్రీ ప్రచారంలోకి తెచ్చారు. అని సంపత్కుమారచార్య గారు తన అభిప్రాయాన్ని పేర్కొన్నాడు. తెలుగు సాహిత్యంలోకి వచన కవితా ప్రక్రియకు కనీసం వంద సంవత్సరాల చరిత్ర లేకపోయినప్పటికీ, అనేక మంది కవుల ఆదరణ పొంది సాహిత్యంలో నేడు ఒక ప్రధాన భూమికగా విరాజిల్లుతుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

## 1.12 వచన కవితా వికాసం

తెలుగు సాహిత్యంలోకి వచన కవిత్వం ఇంచుమించుగా 1933వ సంవత్సరంలో వచ్చింది. మొదట కొంత ఛందో నియమాలు కలిగి ఉన్నప్పటికీ, తదనంతరం నిర్బంధ రచనే ధ్యేయంగా స్వేచ్ఛాయుతమైన కవిత్వమే ఉత్తమం అని భావించిన కవులు ఛందో నియమాలు విడనాడి పూర్తిగా వచనంలోనే రచనలు వెలువరించారు. ఆధునిక కాలంలో పాశ్చాత్య ప్రభావం వల్ల కావచ్చు, ఉద్యమ నేపథ్యం వల్ల కావచ్చు, విపరీతమైన కవితా ప్రక్రియలు వెలువడ్డాయి. కానీ కొన్ని ప్రక్రియలు మాత్రమే ఆదరణ పొంది, సుస్థిర స్థానాన్ని సంపాదించుకొన్నాయి. వాటిలో

[43] తెలుగు సాహిత్య చరిత్ర. శాస్త్రి, ద్వా. నా. పుట: 312

వచన ప్రక్రియ కూడా ఒకటి అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఒకరకంగా చెప్పాలంటే కవిత్వం అంటేనే వచన కవిత్వమేమో అన్నంతగా ముద్రపడిపోవడం అనేది గమనార్హం. ఇంతలా విశేష ఆదరణ వచన కవిత్వానికి రావడానికి ప్రధాన కారణం కవుల కృషి అని చెప్పవచ్చు.

తెలుగు సాహిత్యంలో కనీసం వంద సంవత్సరాలు కూడా పూర్తి కాకముందే స్థిరమైన ముద్ర వచన కవిత్వానికి వచ్చింది. అందుకోసం దోహదం చేసిన ధోరణులు ఏమిటి అనేది తెలుసుకోవలసిన అవసరం ఎంతైన ఉంది. వచన కవిత్వ ప్రారంభదశ చూస్తే "వచన కవితకు ఆధ్యుడుగా పేర్కొనదగినవాడు శిష్ట్లా ఉమామహేశ్వర రావు (16-5-1906 - 2-1-1965). అతడు 1930 నుంచి రచించిన వచన గీతములు 1938 లో 'నవమిచిలుక, విష్ణుధనువు' అను రెండు కావ్యసంపుటాలుగా, రూపొంది వెలువడినవి. శిష్ట్లా తన కవిత్వాన్ని 'ప్రాహ్లాద కవిత్వ'మని పేర్కొనినాడు. "ప్రాహ్లాద కవిత్వం పూర్వ కవిత్వం కాదు. భావ కవిత్వం కాదు. నూతనములో బహు నూతన కవిత్వం" అని నవమి చిలుకకు వ్రాసిన మున్నుడిలో ప్రకటించుకొన్నాడు. ప్రాహ్లాద కవిత్వం ఆరిపోయే దీపాన్ని వెలిగిస్తుంది. పరుగెత్తే పామరుణ్ణి నిలదిస్తుంది' అని తన కవిత్వ లక్ష్యమును శిష్ట్లా నిర్దేశించినాడు. 'నవమిచిలుక' గ్రామ జీవితములోని వివిధ సంఘటనలను గర్భీకరించుకొని ఉదయించిన కావ్య సంపుటము. 'విష్ణుధనువు' లో ప్రేమ సిద్ధాంత ప్రవచనము ముఖ్యధ్యేయము. అయినను పురాణ వ్యక్తులను సంగ్రహించి వారిని సరిక్రొత్త రీతిలో సమన్వయించు కొనుటలో ఇందు నవ్యత వ్యక్తమగు చున్నది."[44] శిష్ట్లా కవితా సంకలనంలోని 'విష్ణు ధనువు'లోని మొదటి కవిత.

"ప్రేమయనగా
చూచుట గాదు
పలుకుట గాదు
విహ్వాల చిత్తంతో

[44] తెలుగు సాహిత్య సమీక్ష(రెండవ సంపుటము). నాగయ్య, జి. పుట:693

వాపోవుట గాదు ......"[45]

శిష్ట్లా ఉమామహేశ్వరరావు గారు వచన కవిత్వానికి ఆద్యుడుగా పేరుగాంచి 'నవమి చిలుక', 'విష్ణు ధనువు' రచనలతో మంచి గుర్తింపు సంపాదించాడు.

కవికొండల వెంకటరావుగారు రచించిన 'నక్కసామి గాడు' అనే రచన కూడా మొదటి వచన కవిత అని కొందరు విమర్శకులు అభిప్రాయపడ్డారు. ముద్దుకృష్ణ గారి 'తురాయి' వచన కవిత లభ్యమైన తొలి వచన కవిత అని ఆరుద్రగారు పేర్కొన్నారు.

తెలుగు సాహిత్యంలో ఛందో నియమంపై తీవ్ర విమర్శలు చేసిన వారిలో ప్రముఖంగా గుర్తుండిపోయే పేరు పఠాభి. "పఠాభి పూర్తిపేరు. తిక్కవరపు పట్టాభిరామిరెడ్డి (19-2-1919). 1938 లో పఠాభి కలకత్తాలో చదువుకొంటున్నపుడు ఆ నగరములో విలయ తాండవము చేసిన ఆకలి, దారిద్ర్యము, విలువలు కోల్పోవుచున్న మనుష్యులను కళ్ళారా చూచినాడు. అపుడతనికి రవీంద్రుని సౌందర్య భావన, భావకవుల తియ్యని తలపులు అర్థ రహితముగా తోచినవి. పాతవిలువలను ధ్వంస మొనర్చుచు పఠాభి, 'ఫిడేలు రాగాలడజన్' అనుపేర 12 వచన గేయములను వ్రాసినాడు. 'ఫిడేలు రాగాల డజన్'కు శ్రీశ్రీ 'ఇంట్రో' (Introduction) వ్రాసినాడు. "నా ఈ వచన పద్యాలనే దుడ్డుకర్రల్తో పద్యాల నడుముల్ విరుగదంతాను. చిన్నయ సూరి బాలవ్యాకరణాన్ని చాలదండిస్తాను" అని పఠాభి తెలుగు ఛందస్సుపై, వ్యాకరణముపై దాడి చేసినాడు."[46] పఠాభి 1939లో రచించిన 'ఫిడేలు రాగాల డజన్' మొదటి గ్రంథమని కొందరు పేర్కొన్నారు.

భినమైన ఆలోచన కలవారికి, ఉద్యమకారులకు వచన కవిత్వం అనేది ఒక దిక్సూచిగా మారింది. 20వ శతాబ్దం పూర్వభాగంలో ప్రారంభమైన వచన కవిత్వం ఎలా వికాసం చెందిందో తెలుసుకుందాం.

వచనకవితపితామహుడిగా పేరుగాంచిన కుందుర్తి ఆంజనేయులు "విప్లవ అవగాహనతో భూస్వామ్య వ్యవస్థమీద శ్రామికుల తిరుగుబాటుగా తెలంగాణా పోరాటమును

[45] తెలుగులో కవిత్వోద్యమాలు. తెలుగు అకాడమి. 258

[46] తెలుగు సాహిత్య సమీక్ష(రెండవ సంపుటము). నాగయ్య, జి. పుట:694

కావ్య వస్తువుగా స్వీకరించి 1949 లో తెలంగాణా కావ్యమును 16 పర్వములుగా 16 దినములలో పూర్తిచేసినాడట. అప్పటికి పోలీసుచర్య జరగలేదు. 1956లో మరి రెండు పర్వములను పెంచి 18 పర్వములుగా ఈ కావ్యమును ప్రచురించినాడు. బహుశా యిదే మొదలనుకుంటాను, గేయాలు తెచ్చిన కొత్త వెలుగు ఆధునిక యుగంలో ఒక పూర్ణ కావ్యంగా బ్రతుకును వర్ణించటం అని కుందుర్తి చెప్పినట్లు పూర్తిగా వచన కవిత్వములో వచ్చిన మొదటి కావ్యమిది. మార్క్సిస్టు సిద్ధాంత అవగాహనతో సామాజిక చైతన్యమును ఉద్బోధించుచు సంఘమును పురోగమింపజేయుట కుందుర్తి కవితా లక్ష్యము. సామాన్యమానవునిలో చైతన్యము కల్గించుట కుందుర్తి కవిత్వపరమార్థము. సంస్కృత సమాసభూయిష్ఠమైన శైలికి, ఆంగ్ల పదములను విరివిగా నుపయోగించుటకు కుందుర్తి పూర్తి వ్యతిరేకి. ఆయన కవిత్వము తేటతెలుగు మాటలతో కూడి నిరక్షరాస్యులకు కూడ ఆహ్లాదము నిచ్చును."[47] కుందుర్తి ఆంజనేయులు గారి 'తెలంగాణ' వచన కావ్యం ఎంతో ప్రసిద్ధి చెందింది. తొలి తెలుగు విప్లవకావ్యం కూడా రాశాడు. 'నయాగరా' కావ్యంలో కుందుర్తి రాసిన మూడు గేయాలు ఉన్నవి.

## 1.12.1అభ్యుదయ కవిత్వం

తెలుగు సాహిత్యంలో వచన కవిత్వాన్ని పరిచయం చేసింది అభ్యుదయ కవులే. మార్క్సిజాన్ని ప్రాథమిక సిద్ధాంతంగా చేసుకొని ముందుకొచ్చినటువంటి అభ్యుదయోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటాన్ని తనలో అంతర్భాగం చేసుకున్నది. అభ్యుదయ ఉద్యమం శ్రామికుల పక్షాన నిలబడింది. బానిసత్వం నుండి విముక్తి పొందడమే లక్ష్యాంగా ముందుకు వచ్చింది, అసమానతలు తొలిగిపోవాలని పోరాడింది. వీటిని నెరవేర్చడానికి అభ్యుదయ ఉద్యమకారులు వచన కవిత్వాన్ని ఆయుధంగా మలుచుకొని ముందడుగు వేశారు. శ్రీశ్రీ 'మహాప్రస్థానం', ఆరుద్ర 'త్వమేవాహం', రాశరథి 'మహాంధ్రోదయం" కాళోజీ 'నా గొడవ', ఆవంత్స సోమసుందర్ 'వజ్రాయుధం', అనిశెట్టి 'అగ్నివీణ', గంగినేని 'ఉదయిని', రెంటాల 'సర్పయాగం' వంటి రచనలు అభ్యుదయ ధోరణిలో వెలువడిన ప్రసిద్ధమైన రచనలు. కుందుర్తి,

---

[47] తెలుగు సాహిత్య సమీక్ష(రెండవ సంపుటము). నాగయ్య, జి. పుట: 708

తిలక్, విద్వాన్ విశ్వం, పురిపండ వంటి కవులు అభ్యుదయోద్యమ కాలంలో వచన కవిత్వానికి బలం చేకూర్చారు.

## 1.12.2 నయాగర కవులు

1946 లో నయాగర కవులైన కుందుర్తి ఆంజనేయులు, బెల్లంకొండ రామదాసు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం గార్లు 'నయాగర' అనే కవితా సంపుటాన్ని ప్రచురించి తొలి వచన కవితా సంకలనంగా దీనిని పరిచయం చేశారు. వచన కవిత్వం నాలుగు కాలాల పాటు నిలవాలంటే కథాకావ్యాలు రావాల్సిన అవసరం ఎంతైన ఉందని కుందుర్తి భావించడం జరిగింది.

## 1.12.3 దిగంబర కవులు

తెలుగు సాహిత్యంలో వచ్చిన స్తబ్దతను తొలగిస్తూ తెలుగు సాహితీలోకానికి 'షాక్ ట్రిట్మెంట్' ఇచ్చిన వారు దిగంబర కవులు. నగ్నముని, నిఖిలేశ్వర్, చెరబండరాజు, భైరవయ్య, జ్వాలాముఖి, మహాస్వప్న అనే వీరు దిగంగర కవులు. వీరు సమాజంలో ఉన్న కుళ్ళను అన్యాయాలను, దోపిడీలను ఎదురిస్తూ తీవ్రమైన రీతిలో విరుచుకుపడే విధంగా రచనలు చేశారు. 1965 నుండి 1968 వరకు కొనసాగిన వీరి కవిత్వ ప్రవాహంలో మూడు కవితా సంపుటాలు వెలువడినాయి. వీరి రచనల్లో దొంగనాటకాలకు తావు ఉండదు. నంగినండి మాట్లాడేమాటలకు స్వస్తి పలికారు. మేం మేంగా మాట్లాడదలుచుకున్నాం అని ప్రకటించున్నారు. నిఖిలేశ్వర్ రచించిన దిగంబర కవిత్వం మొదటి సంపుటంలోని మొదటి కవిత ఇలా ఉంది.

"నన్నయ్యను నరేంద్రుడి బొందలోనే
నిద్రపోనియ్యి
లేపకు
పీకనులిమి గోతిలోకి లాగుతాడు
ప్రబంధాంగనల తొడలు తాడిమొద్దులు
తాకితేకాళ్ళు విరగ్గొట్టు
పండిత వర్యా! రికార్డులా నోరు త్రిప్పకు

నవసృష్టిని కాలదన్నకు

భావకవుల నపుంసక హావభావాలకు సవాలు

అభ్యుదయ కవీ నల్లమందు తిని నిద్రపోయావ్

నయాగరా జలపాతంలో

దూకలేకపోయిన అన్నయ్యా

గుడ్బై ! మీ కందరికి సలామాలేకుమ్"[48]

అని ఇంతకు ముందు ఉన్న సాహిత్య సాంప్రదాయలపైన విమర్శలు చేశారు. ఇందులో దిగంబర కవుల లక్ష్యం, ఆవిర్భావ హేతువు చెప్పబడింది. ప్రాచీన కవిత్వ నిరసన, సంప్రదాయ పండితులు నియమాలపై వ్యతిరేకత, భావ – అభ్యుదయ కవులపై ధ్వజం ఎత్తారు. ముసుగుతో రాసే వాళ్ళందరికి గుడ్ బై చెప్తున్నాడు. అంటే మేము రాసే కవిత్వం వీటికి భిన్నమైనదని భావం.

దిగంబర కవులు తమకు కొత్త పేరు, కొత్త సంవత్సరాలు, కొత్త ఋతువులు, కొత్త వారాలు ప్రత్యేకంగా సృష్టించుకున్నారు. నగ్నముని 'జైలో సముద్రం', 'కుష్ఠు రోగి' వంటి రచనలు చేశాడు. నిఖిలేశ్వర్ 'ఆత్మయోన', 'యాచకీయాల', 'సమాధుల చుట్టూ మంటలు' వంటి రచనలు చేశారు. చెరబండరాజు 'వందేమాతర', 'చితిపేర్చుకుందాం' వంటి రచనలు చేశాడు. జ్వాలాముఖి 'సూర్యస్నానం', 'కిలికించిత','పునర్ యోని ప్రవేశం','శస్త్రచికిత్' వంటి రచనలు చేశాడు. మహాస్వప్న 'మేం మనుషులం కాదు ఇంకేదో పేరుంది' వంటి రచనలు. చేశాడు. భైరవయ్య 'చెరబండ గీత', 'దిగంబరి వంట' రచనలు చేశాడు. ఈ విధంగా కొద్ది కాలమే వెలసిన దిగంబర కవితా సంపుటాల్లో వచన కవిత్వాన్ని ప్రధాన భూమికగా చేసుకున్నారు.

## 1.12.4 విప్లవ కవిత్వం

1950లో అభ్యుదయోద్యమం నిరసించిన తర్వాత అభ్యుదయ కవులు తమ సిద్ధాంతాలను విడిచిపెట్టి సినిమా, రాజకీయ రంగాలపై ఆసక్తి చూపడం ప్రారంభించారు. ఇదే

[48] తెలుగులో కవిత్వోద్యమాలు. తెలుగు అకాడమి. పుట: 126

సమయంలో పశ్చిమ బెంగాల్ లోని 'నగ్జల్బరీ' రైతుల తిరుగుబాటు స్ఫూర్తితో శ్రీకాకుళంలో సుబ్బారావు, పాణిగ్రాహి, వెంపటాపు సత్యం వంటి వారి నేతృత్వంలో భూస్వాములపై గిరిజనుల తిరుగుబాటు మొదలైంది. ఈ నేపథ్యంలోనే కొన్ని అనివార్య కారణాల వల్ల అప్పటి వరకు అరసంలో కీలకపాత్ర పోషించిన శ్రీశ్రీ 1970 జూలై నెలలో విప్లవ రచయితల సంఘం ఏర్పాటు చేసి దానికి అధ్యక్షుడయ్యారు. స్థానిక ప్రజల సమస్యల్ని చెప్తూ వారిలో చైతన్యం తీసుకురావడం, తిరుగుబాటుతోనే సమాజంలో మార్పు తేవడం వంటి అంశాలను విరసం తీర్మాణం చేసింది. 'ఝంఝ' విరసం ప్రచురించిన తొలి కవితా సంకలనం. ఇవేకాక 'లే', 'మార్చ్', 'విప్లవం వర్ధిల్లాలి' సంకలనాలు వంటివి కూడా వచ్చాయి. శ్రీశ్రీ 'మరోప్రస్థానం', కె.వి.రమణారెడ్డి 'జైలుకోకిల', 'ఎర్ర పిడికిలి', వరవరరావు 'జీవనది', శివారెడ్డి 'ఆసుపత్రి గీతం', 'రక్తం సూర్యుడు', దిగంబరం నుండి విరసంలోకి వచ్చిన చెరబండరాజు 'నన్నెక్కనివ్వండి బోను', నగ్నముని 'తూర్పుగాలి', 'కొయ్యగుర్రం', నిఖిలేశ్వర్ 'మండుతున్న తరం' వంటి వచన కవితా సంపుటాలు కూడా విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి ప్రయత్నించాయి.

శివసాగర్, చెరబండరాజు వంటివారు పాటతో పాటు వచనకవిత్వాన్ని కూడా పదునుగా రాశారు. విరసంలో నేటికీ లెక్కకు మించి కవులు మంచి కవిత్వాన్ని రాస్తున్నారు. 'విరసం' అంటే కవుల సంస్థగా స్థిరపడిపోయింది. విప్లవోద్యమంలో పాట ప్రాధాన్యం వహించినప్పటికీ వచనకవిత్వం కూడా అదే స్థాయిని అందుకుంది.

## 1.12.5 తిరుగుబడు కవులు

"తిరుగుబడు" స్వచ్ఛంద కవితా సంకలనం – 1969 డిసెంబర్లో స్వేచ్ఛా సాహితీ ప్రచురణలుగా వచ్చింది. పదిమంది యువకులు ఇందులో ఉన్నారు. పెండ్యాల వరవరరావు, పెండ్యాల యాదగిరిరావు, పెండ్యాల కిషన్ రావు, నెల్లుట్ల సంజీవరావు, దేవులపల్లి సుదర్శన రావు, ఎక్స్ రే, లోచన్, వడ్డేపల్లి సుధాకర్, టంకశాల అశోక్, ఐ వీరు శ్రీకాకుళఉద్యమ సెగతో, దిగంబర కవుల ప్రేరణతో 'తిరుగుడు' కవులై పుట్టుకొచ్చారు. వీరిలో ఎక్కువ మంది వరంగల్లుకు చెందినవారే. వీరు కూడా వచన కవిత్వాన్ని ప్రధాన భూమికగా ఎన్నో రచనలు వెలువరించారు.

## 1.12.6 చేతనావర్తన కవులు:

"వచన కవిత్వములో వైవిధ్యము వచ్చి అభ్యుదయ భావములనే గాక ప్రేమ, భక్తి, తాత్త్విక చింతన మొదలైన భావములు కూడ కవితలో వ్యాపించినవి, మనిషి మొదటి తన ఆత్మనుభూతిలో నుండి సమాజ చైతన్యములోనికి ప్రయాణించుచున్నాడు. ఈ చేతనావర్తమే కవిత్వమని భావించి సంపత్కుమార, వే. నరసింహారెడ్డి, పేర్వారం జగన్నాథం, సుప్రసన్న' అను నలుగురు కవులు కలిసి 'చేతనావర్తం' అను పేరుతో సామాజికమైన తమ చైతన్యమును వచన కవితా సంకలనముగా 1967లో వెలువరించినారు. చేతనావర్తం కవులను ఏక సూత్రమున బంధించునది ఆధునిక భావ చైతన్యము. ఆధునిక భావ చైతన్యం వ్యక్తికీ సమాజానికీ మధ్య విరోధాన్ని పరిహరించి, ఏకకాలంలో రెంటి ఎదుగుదలకూ కారణమైన దృక్పథం."[49] వీరు కూడా వచన కవిత్వంను వికసింపజేయుటలో తోడ్పడినారు.

## 1.12.7 అనుభూతి కవులు

"అనుభూతి కవితగా గుర్తుపట్టడానికి ప్రధానమైన లక్షణం కవిత చదివిన తరువాత మిగిలేది ఒక సందేశం, ఒక భావనం, ఒక దృక్పథం కాకుండా కేవలం అనిర్దిష్టమయిన అనుభూతి కావాలి. అది పోలికల ద్వారా, ఊహల అల్లికల ద్వారా, యింద్రియ సంవేదన రేకెత్తించే వర్ణన ద్వారా కావచ్చు – కాని, అందులోని నవ్యత హృదయానికి హత్తుకొనే అనిర్వచనీయమైన, అనిర్దిష్టమైన అనుభూతిగా మిగలాలి" అని అనుభూతి కవిత్వం గురించి ఆర్.ఎస్. సుదర్శనం వివరించారు.

ఇంద్రగంటి శ్రీకాంతశర్మ, ఇస్మాయిల్, మాదిరాజు రంగారావులు అనుభూతి కవుల్లో ముఖ్యులు. వేగుంట మోహన ప్రసాద్ ని [మో] కూడా ఒక విధంగా అనుభూతి కవిగానే పేర్కొనాలి. కొత్తపల్లి సత్య శ్రీమన్నారాయణ, వాడ్రేవు చినవీరభద్రుడు, వజీర్ రెహమాన్, రేవతీదేవి, వై. శ్రీరాములు మొదలైన వాళ్ళు అనుభూతి కవుల కోవలోకే చెందుతారని

[49] తెలుగు సాహిత్య సమీక్ష(రెండవ సంపుటము). నాగయ్య, జి. పుట: 724

చెప్పాలి."[50] ఇస్మాయిల్ 'చెట్టు నా ఆదర్శం', 'మృత్యువృక్షం', 'చిలుకలువాలన చెట్టు' వంటి రచనలు చేశాడు. శ్రీకాంశర్మ 'అనుభూతి గీతాల' సంపుటి రచించాడు. వేగుంట మోహన ప్రసాద్ 'చితి – చింత', 'బతికిన క్షణాలు', 'రహస్తంత్రి' వంటి రచనలు చేశాడు. మాదిరాజు రంగారావు రచనలు ఇటీవలి కాలంలో 'స్వేచ్ఛా కవిత్వం' పేరుతో మూడు సంపుటాలు వెలువడ్డాయి. ఈ విధంగా తెలుగు సాహిత్యంలో అనుభూతి వాద కవుల రచనలు వచన కవిత ప్రక్రియా రూపంలో విస్తృతంగా వచ్చాయి.

## 1.12.8 స్త్రీవాద కవిత్వం

మనదేశంలో సింధూ నాగరికత కాలంలో మాతృస్వామ్య వ్యవస్థ ఉన్నది. సింధూ నాగరికత కాలం వరకే స్త్రీలు స్వేచ్ఛగా జీవించడం కన్పిస్తుంది. తర్వాత ఆర్యుల వర్ణవ్యవస్థ పాలనలో స్త్రీ ఒక పంజరంలోని పక్షిగా బంధింపబడినది. స్త్రీల ఆలోచనలకు, అభిప్రాయాలకు తావే లేకుండా చేశారు. కేవలం ఇంటిపని చేస్తూ జీవనం గడిపేవిధానం కనిపిస్తుంది. బాల్యవివాహాలు, సజీవదహనం, వరకట్నం వంటివి స్త్రీలను వేదిస్తున్న సమస్యలు. మన దేశంలోనే కాదు స్త్రీలు ప్రపంచవ్యాప్తంగా అణచివేతకు గురి కాబడుతున్నారు. ఇందుకుగాను "నిర్దిష్టంగా 1975వ నుండి అంతర్జాతీయ మహిళా సంవత్సరం ఆ సందర్భంగా స్త్రీ సమస్యల గురించీ, సమాజంలో స్త్రీ స్థానం గురించీ, ప్రపంచవ్యాప్తంగా జరిగిన స్త్రీల ఉద్యమాల గురించీ ఎంతో చర్చ జరిగింది. ఆ ప్రభావం తెలుగు సాహిత్యం మీద కాస్త ఆలస్యంగానే అయినా బలంగా పడింది. 1980వ దశాబ్దం నుంచీ చలం, కుటుంబరావులు అందించిన రాడికల్ భావాలను యిప్పటి పరిస్థితుల్లో కొనసాగించడానికి స్త్రీవాదులు తమ కవితలతో, కథలతో, నవలలతో సాహిత్యరంగంలో ప్రవేశించారు." (ఉ, సా. (సంపా). 2011: 198).

కొన్ని స్త్రీవాద కవితల్ని "నీలిమేఘాలు" సంకలనం నుంచి పరిశీలిద్దాం. 1972లోనే ఓల్గా 'ప్రతి స్త్రీ ఒక నిర్మల కావాలి' అనే స్త్రీవాద కవిత రాయడం గమనార్హం. అప్పటికే ఇంత తీవ్రంగా రాయటం వల్ల బహుశా మొదటి స్త్రీవాద కవితగా దీనినే పేర్కొనవలసి వుంటుందేమో!

"అందమైన దోపిడికీ
పవిత్రమైన హింసకూ

[50] తెలుగు సాహిత్య చరిత్ర. శాస్త్రి, ద్వా. నా. పుట: 532

న్యాయమైన దాస్యానికీ
బలైపోయిన నేను
భారత స్త్రీని!
అంటూ ప్రారంభమైన ఈ కవిత ఇలా ముగుస్తుంది –
"కానీ రేపు
నేను పతివ్రతామ తల్లిని కాను
ప్రబంధకన్యను గాను
పంచదార చిలకను కాను
ఫ్యాషన్ పెరేడ్ బొమ్మను కాను
పసిపాపల చంపే పాపిని కాను
పంచాది నిర్మల వారసురాలిని!"[51]

ఈ కవిత ద్వారా తెలుగు సాహిత్యంలో స్త్రీవాద కవిత్వం 1980 ముందుగానే ప్రారంభం అయినట్లుగా తెలుస్తుంది.

స్త్రీవాద దృక్పథంతో తెలుగులో విస్తృతమైన కవిత్వం పుట్టుకొచ్చింది. 1980లో రేవతిదేవి 'శిలాలోలిత' కవితా సంకలనాన్ని తీసుకొచ్చింది. మరీ ముఖ్యంగా కవిత్వరంగంలో పురుషాధిపత్యాన్ని నిరసించిన విధానం తీవ్రంగా కనిపిస్తుంది. పూర్వం మాతృస్వామ్య వ్యవస్థ వున్న మనదేశంలో స్త్రీలను అబలగా చిత్రించి ఒక కీలుబొమ్మగా చేశారు. ఇప్పటికీ పురుషులు స్త్రీలను సమానంగా చూడలేకపోతున్నారు. స్త్రీలు అడుగడుగున లైంగిక వేధింపులకు గురవుతున్నారు. ఆడదై పుట్టిన కారణంగా పురుషుని కంటే అధమురాలని, తన జీవితాన్ని తండ్రి కళ్ళతోనో, భర్త కళ్ళతోనో చూడవలసిందేనని, తన అభిప్రాయాలకు గౌరవం ఉండదని తెలిసి రోధిస్తుంది. ఇలాంటి అవమానాలను అధిగమించే ప్రయత్నంలో భాగంగా విస్తృత కవిత్వం వెలుగులోకి వచ్చింది. మందరపు హైమావతి 'సర్పపరిష్వంగం' కవిత్వంలో స్త్రీలు రాజీపడే జీవనం తెలిపింది.

[51] తెలుగు సాహిత్య చరిత్ర. శాస్త్రి, ద్వా. నా. పుట: 555, 556.

"…..భారత స్త్రీ నైనందుకు
సంప్రదాయాల సజీవ సమాధిలో
ఊపిరాడక గిలగిల కొట్టుకుంటూ
వివాహం ఊబిలో
కూరుకుపోతున్నప్పుడు
జీవితం నుంచి కాదుగదా
శరీరం నుంచైనా కించిత్తు కూడా
దూరమవడం నా చేతుల్లో లేనిపని
క్షణక్షణం ఇలా
రాజీపడుతూనే
మృత్యుపర్యంతం
బ్రతికేస్తూనే వుంటాను
నీ సర్ప పరిష్వంగంలో"[52]

సాంప్రదాయ స్త్రీ అంటే మగవాడి అవసరాలకు ఉపయోగపడుతున్న ఒక యంత్రంగా కనిపిస్తుంది. పుట్టింది మొదలు చనిపోయే వరకు ఊపిరి మాత్రమే స్త్రీది, స్త్రీ జీవనమంతా మగాడిదే. స్త్రీలకంటూ ఆలోచనలు, అభిప్రాయాలు, కోరికలు కూడా ఉంటాయనే భావనే కనిపించదు. అందుకే హైమావతి స్త్రీల జీవితమే రాజీపడడమని, ఏ విధమైన స్వేచ్ఛ లేదని పేర్కొనడం జరిగింది.

కుటుంబంలో పురుషాధిక్యమే కానీ స్త్రీలకు ఎలాంటి గుర్తింపు అనేది ఉండదు. స్త్రీలకు సమాజంలో తగిన గుర్తింపు లేదని విమల 'వంటిల్లు' అనే కవితలో ఈ విధంగా పేర్కొన్నది.

"ఈ వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మే రాణి
అయినా చివరకు వంటింటి గిన్నెలపైనా మా నాన్న పేరే!"[53]

---

[52] నీలి మేఘాలు. అస్మిత ప్రచురణ. పుట: 60

[53] నీలి మేఘాలు. అస్మిత స్త్రీలు. పుట: 86

అని పురుషాధిపత్యాన్ని పేర్కొంటుంది విమల.

సమాజంలో స్త్రీలు లైంగికంగా, సామాజికంగా రకరకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆ సమస్యలన్నింటిని ప్రతిబింబిస్తూ చాలా మంది స్త్రీలు, పురుషులు వారివారి దోరణిలో కవిత్వాన్ని సృష్టించారు. సావిత్రి 'బంధిపోట్లు', అంజన 'స్త్రీ అమ్మ–బొమ్మ', పాటిబండ్ల రజని 'రాజీవనాలు', కొండేపూడి నిర్మల 'తెల్లార కట్ట కివతల', 'లేబర్ రూం', విజయ బండారు 'అలల అంతరంగం', జూపాక సుభద్ర 'అయ్యయ్యో దమ్మక్కా...' చల్లపల్లి స్వరూప రాణి 'మంకెన పూలు', విజయలక్ష్మి పండిట్ 'ఆకాశంలో అర్ధభాగం', మందరపు హైమావతి 'నిషిద్ధాక్షరి', అనిశెట్టి రజిత 'అనగనగా కాలం' జ్వలిత 'పరివ్యాప్తి' వంటి కవితా సాహిత్యం స్త్రీ వాద దృక్పథంతో విరివిగా వచ్చింది.

## 1.12.9 ఎస్సీ కవిత్వం

ఎస్సీలను మాత్రమే ఉద్దేశించి 'దళిత' అనే పదాన్ని వాడుతున్నారు కొందరు. ఎస్సీ, ఎస్టీలను కలిపి 'దళిత అనే పదం వాడుతుంటారు ఇంకొందరు. మరికొందదు ఎస్సీ, ఎస్టీ, బి.సిలనూ ఉద్దేశించి 'దళిత' అనే పదాన్ని వాడుతున్నారు. కావున దళిత అనే పదాన్ని ఎవరికి ఏ విధంగా తోస్తే ఆ విధంగా వాడుతున్నారు. కావున ఈ దళిత వాదనను పక్కనపెట్టి ఎస్సీలకు సంబంధించిన కవిత్వాన్ని నేను ఇక్కడ పేర్కొంటున్నాను.

చాతుర్వర్ణ వ్యవస్థ విధానాన్ని ఆర్యులు అమలుపరిచింది అందరికి తెలిసిందే. ఈ వర్ణవ్యవస్థకు దూరంగా వెలివేయబడ్డవారు అంటరానివారు. వీరినే అతిశూద్రులంటారు. వీరు గ్రామీణ జీవితానికి ఏ మాత్రం సంబంధం లేకుండా జీవించాలి. వీరి నుండి ప్రకృతి మలినం కాకుండా ఉండాలంటే మూతికి ముంత, ముడ్డికి తాటాకు కట్టుకోవాలనే నిబంధన విధించారు. అస్పృశ్యతను అంటగట్టడంతో వీరు దుర్భర జీవనాన్ని అనుభవించారు. అంటరానితనం అనుభవించిన షెడ్యూల్డ్ కులాలవారు వర్ణవ్యవస్థపై తీవ్రంగా విరుచుకుపడ్డారు.

"ఏ వర్ణం వలన
నేను అవమానింపబడ్డానో
ఏ వర్ణం నన్ను
అవమానవీకరణకు గురిచేసిందో

ఏ వర్ణం నా ఆత్మగౌరవాన్ని

పత్రహరితాన్ని ఆకుపురుగులా నాకివేసిందో

ఆ వర్ణాన్ని నేను తుడిచివేస్తున్నాను." (లక్ష్మీ నారాయణ, కె. (సం). 2002: 40)

వేల సంవత్సరాలు చిత్రహింసకు గురైన అస్పృశ్యులు వర్ణవ్యవస్థ విధానం పట్ల తీవ్ర వ్యతిరేకత చూపించడం కనిపిస్తుంది.

షెడ్యూల్ కులాలపై కొనసాగుతున్న దాడులు, అవమానాలు, అణచివేతలకు సంబంధించిన సాహిత్యం విస్తృతంగా వచ్చింది. వస్తూనే ఉంది.ఎండ్లూరి సుధాకర్ 'నెత్తుటి ప్రశ్న' అనే కవిత్వంలో అంటరానితనం ఎదుర్కొంటున్న శూద్రుల గురించి ఈ విధంగా పేర్కొన్నాడు.

"నేనింకా నిషిద్ధ మానవుణ్ణే

నాది బహిష్కృత శ్వాస

నా మొలకు తాటాకు చుట్టి

నా నోటికి ఉమ్మి ముంత కట్టి

నన్ను నలుగురిలో

అసహ్య మానవ జంతువుని చేసిన మనువు

నా నల్లటి నుదుటి మీద బలవంతంగా

నిషిద్ధముద్ర వేసినప్పుడే

నా జాడంతా

క్రమక్రమంగా హత్య చేయబడింది."[54]

వెలివేతకు గురైన శూద్రుల దయనీయ పరిస్థితిని ఎండ్లూరి సుధాకర్‌గారు పేర్కొన్నాడు. ఈ విధంగా అతిశూద్రుల గురించిన సాహిత్యం వచన కవితారూపంలో విరివిగా రావడం జరిగింది. జి.లక్ష్మీనరసయ్య, త్రిపురనేని శ్రీనివాస్ సంపాదకత్వంలో 'చిక్కనవుతున్నపాట', బొజ్జా తారకం 'నేనస్పృశ్యుణ్ణి', ఎండ్లూరి సుధాకర్ 'కొత్త గబ్బిలం', 'దళితాయణం', 'వర్గీకరణం', శిఖామణి 'వాడే అశుద్ధ మానవుడు', సతీష్ చందర్ 'పంచమవేదం', 'ఆదిపర్వం' పరిమళ్

[54] దళిత కవిత్వం. లక్ష్మినారాయణ, కె(సంపా). పుట. 75.

‘మట్టిగంప’ మద్దూరి నగేష్‌బాబు ‘మీరేవుట్లు’, జూలా రంగస్వామి ‘అంటరానివాడెవ్వడు’, నాగప్పగారి సుందర్రాజు ‘చండాల చాటింపు’, ‘మాదిగోడు’ గుంటి ప్రశాంత్ ‘మాలపల్లె’ నేతల ప్రతాప్ కుమార్ ‘అన్నంగిన్నె’ కత్తిపద్మారావు ‘ఆత్మగౌరవ స్వరం’ నాగమ్మ పూలే ‘కులగీత’ కృపాకర్ మాదిగ ‘కైతునకల దండెం’ వంటి షెడ్యూల్ కులాలకు సంబంధించిన సాహిత్యం విస్తృతంగా వచ్చింది.

## 1.12.10 షెడ్యూల్డ్ తెగల కవిత్వం

షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన సాహిత్యం ప్రత్యేకంగా చాలా తక్కువగా వచ్చింది. వీరిని గిరిజనులు అంటారు. ప్రస్తుతం నాగరిక సమాజానికి దూరంగా అడవుల్లో జీవిస్తున్న గిరిజనుల జీవితం చాలా దయనీయంగా ఉంటుంది. పోలవరంవంటి ప్రాజెక్టులవల్ల గిరిజన నివాసితులు ముంపుకు గురవుతున్నారు. గత్యంతరం లేక వారంతా వీధిన పడుతున్నారు. గిరిజన సమస్యలపై ప్రభుత్వం శ్రద్ధ చూపదు. అడవుల్లో జీవిస్తున్న గిరిజనులకు ప్రాజెక్టులద్వారా కలుగుతున్న నష్టాన్ని, అడవిపై వారికున్న అనుబంధాన్ని, అడవిలో నివసిస్తున్న జంతువులపై వారికున్న వాత్సల్యాన్ని ‘ఆదివాసీల బాసలు’ కవిత్వంలో జీవన్ ఈ విధంగా తెలిపాడు.

“ప్రాజెక్టులు కట్టినా
పరిశ్రమలు పెట్టినా
నిండా మునిగేది మేమే!
అడవితల్లి పేగుబంధం
తెంచుకునేది మేమే!
మీ జలయజ్ఞాల్లో
సమిధలమయ్యేదీ మేమే!
నమ్ముకున్న అడవితల్లి
నట్టేటమునుగుతుంది!
కుందేళ్ళ పరుగులూ
జింకల గెంతులూ

నెమళ్ళ నాట్యాలూ

పులుల గర్జనలూ

కొండవాగుల గలగలలూ

పాపికొండల సోయగాలూ

కనుమరుగవుతాయంటేనే

గుండెల్లో ముల్లు గుచ్చుకున్నట్టవుతుంది!”[55]

అడవిని నమ్ముకొని జీవిస్తున్న గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించాడు కవి. ప్రాజెక్టులు కట్టిన, పరిశ్రమలు పెట్టిన గిరిజనుల జీవితాలు అగమ్యగోచరంగా మారిపోతుంది. ప్రభుత్వం మంచి వసతులు కల్పించడానికి ఆసక్తి కనబరచదు. ప్రాజెక్టులు, పరిశ్రమలు పేరుతో ప్రకృతిని నాశనం చేస్తున్నారని కవి వాపోయాడు.

ప్రస్తుతం వట్టెం రిజర్వాయర్ నిర్మాణంలో ముంపుకు గురవుతున్న తాండాల ఆవేదనను వెంకట్ పవార్ ‘మరో లదణీ’లో పేర్కొనాడు. పంతులు వడ్త్య ‘నసాబ్’, సూర్య ధనంజయ్ ‘బంజారా నానీలు’ వంటి ప్రసిద్ధ కవిత్వాలు రాశారు.

## 1.12.11 బి. సి. కవిత్వం

చాతుర్వర్ణ వ్యవస్థలో భాగంగా పాదాలనుండి పుట్టిన శూద్రులను బానిసలుగా చేసి వెట్టిచాకిరి చేయించారు. వీరి దయనీయ పరిస్థితిని కొండ్రు బ్రహ్మం ‘మేమే పాలించుకుంటాం’ కవితలో ఇలా పేర్కొన్నారు.

“మనువుగాడి రాతలకు

మా తలరాత గిట్లయింది

అరికాలు నుంచి పుట్టి

ఆధిపత్యాలకు సేవచేసే

అంగడి సరుకులం మేం

మురికి బట్టలను

[55] అక్షర ప్రతిఘటన. తిరుమల రావు, జయధీర్. పుట: 111

మల్లెగ జేసే ముతక జీవులం

గచ్చపొదల గడ్డాల గొరిగి

మీ ముఖాలను బంతి పూలుగా జేస్తిమి

ఊపిరితిత్తుల నిండా గాలి పీల్చి

ఊది ఊది ఊపిరాగుతుంటే

పేరుకు మాత్రమే "స్వర్ణకారులం"

మా బతుకంతా "మరణకాలమే"

ధనవంతుల భవంతులకు

తవ్విన పునాదులం

బతుకుబండల్ని పగులగొట్టిన వడ్డెర్లం

నీ శాఖాహార సూత్రానికి బువ్వ దొరక్క

కత్తితో కండగ కోయడానికి సిద్ధంగున్న

మటన్ కొట్టులో మాంసం ముద్దలం

కఠిన బతుకుల 'కటికలం'..........

'చాకలి మంగలి పొత్తు ఇంటికి దాని ఇత్తు'

అనే పిచ్చి సామెతలతో మా ఐక్యత దెబ్బతీస్తిరి

..........ఇక మేము పూలే –అంబేద్కర్ బాటలో నడుస్తం

మమ్మల్ని మేమే పాలించుకుంటాం"[56]

వర్ణ వ్యవస్థలో భాగంగా శూద్రులు పాదాలనుండి పుట్టినారని, పైన ఉన్న బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య వర్ణాలకు సేవ చేయడమే వీరి ధర్మం అని పేర్కొన్నారు. పై వర్ణాలవారు జీవించడానికి కావలసిన అన్ని వనరులను పొందడం కోసం వెనుకబడిన కులాలను బానిసలుగా మార్చుకొని వెట్టిచాకిరి చేయించుకున్నారు. మేమంతా ఒకటి కాకుండా ఎప్పటికప్పుడు చిచ్చు పెడుతూనే

[56] సమూహం. ప్రవీణ్ కుమార్, చిత్రం. పుట: 33

ఉన్నారు. ఇదంతా గమనించినటువంటి వెనకబడిన కులాలవారు మహనీయుల ఆలోచనతో ఒకటవ్వాలని నిశ్చయించుకున్నారు. బహుజనులు ఐక్యతతో తమ హక్కులను సాధించుకునే దిశగా పయనించాలనేది కవి ఆశయం.

బి.సి.వాద దృక్పథంతో చిత్తం ప్రవీణ్ కుమార్ 'సమూహం', వనపట్ల సుబ్బయ్య 'కుర్చీ', జాజుల గౌరీశంకర్ 'వెంటాడే కలాలు', 'నాలుగో కన్ను' 'కొలిమి', 'కల్లులు' వంటి ప్రసిద్ధ రచనలు వచ్చాయి.

## 1.12.12 మైనారిటీ కవిత్వం:

ఈ దేశంలో మత మైనార్టీల మీద దాడులు జరుగుతున్నాయి. ముస్లీంలనైతే ఉగ్రవాదులని, పాకిస్తానీయులని అంటూ కొందరు బహిరంగ ప్రకటనలు చేసి వారి మనస్సులను గాయపరచిన సందర్భాలెన్నో లేకపోలేదు. ఈ దేశ మూలవాసులమైన మమ్మల్ని పరాయివారని చిత్రించడం సహించని సయ్యద్ గఫార్ 'అంగట్లోదొరికే కుంకుమకాదు దేశభక్తి' కవితలో ఈ విధంగా పేర్కొన్నాడు.

> "ఈ దేశపటాన్ని చుట్టు చుట్టి తలకిందపెట్టుకోవడానికి
> అది నీ అయ్య జాగీర్ కాదు
> అంగట్లో దొరికే కుంకుమ కాదు దేశభక్తి!
> తెగిన దేశ సరిహద్దు రేఖని
> అతికిన వీరజవానుల్లో మేము వున్నాం
> ఇక ఎవరి దేశభక్తి ఎన్నిపాళ్ళో నిక్కచ్చిగా తేలాలంటున్నా" (గఫార్, సయ్యద్. 2005: 79)

ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరిగి అందరిలో జీవిస్తున్న ముస్లింలను కొందరు ఈ దేశం కాదని నొప్పించిన సందర్భాలున్నాయి. అందుకు చలించిన కొందరు కవులు ముస్లింల దేశీయతను కనబర్చారు. ముస్లింలు కూడా అందుకు సమాధానమిస్తూ మేము ఇక్కడే పుట్టాము అని, దేశభక్తి చూయించడానికి అంగట్లో దొరికే సరుకు కాదని, ఈ దేశంకోసం ప్రాణాలర్పించిన వారిలో

మేముకూడా ఉన్నామని, దేశంపైన ముస్లింలకుండే దేశభక్తిని చాటుకున్నాడు. అలాగే స్కైబాబ 'ముఖామి', 'రజ్మియ్య' ,'జల్ జలా', 'అలావా' షాజహాన 'దర్దీ', ఖాదర్ మొహియుద్దీన్ 'పుట్టుమచ్చ' రాజాహుస్సేన్ 'తిరంగా ముసల్మాన్' షేక్ కరీముల్లా 'ఈద్ ముబారక్' వంటి ప్రసిద్ధమైన కవిత్వాలు వెలువడినాయి.

## 1.12.13 ప్రాంతీయ కవితోద్యమం

వచన కవితా ప్రక్రయలో ప్రాంతీయ వచన కూడా బలంగా రావడం జరిగింది. "గత పదేళ్ళుగా ఆధునిక సాహిత్యంలో ప్రాంతీయతకి ప్రాధాన్యం ఎక్కువైంది. గడిచిన అయిదు సంవత్సరాలలో మరీ ఎక్కువైంది. కవిత్వంలో, కథలో ప్రాంతీయతా ధోరణి విస్తృతంగా చోటుచేసుకుంది. ముందుగా తెలంగాణా ప్రాంతం నుంచీ ప్రాంతీయవాద ధోరణి పుంజుకుంది. దానికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం బలాన్నిచ్చింది. రాయలసీమ రచయితలు, ఉత్తరాంధ్ర రచయితలు తమ ప్రాంతీయ అస్తిత్వ రచనలు చేస్తున్నారు."[57] ఆయా ప్రాంతంలో ఉన్న సమస్యలను తెలుపడానికి ప్రాంతీయ వాదులు విస్తృతంగా రచనలు చేశారు. ప్రాంతీయ సమస్యలను తెలుపడానికి వచన కవిత్వాన్ని ప్రధాన భూమికగా చేసుకున్నారు.

రాయలసీమలో ఉన్న కరువును, ఫ్యాక్షనిజాన్ని తెలుపుతూ అనేక రచనలు వెలువడినాయి. ప్రాంతాన్ని వదిలి వెళ్లే దుస్థితి కూడా కనిపిస్తుంది. రాచపాళెం చంద్రశేఖర రెడ్డి తన కవితలో రాయలసీమ దుస్థితిని ఇలా పేర్కొన్నాడు.

"ఇక్కడ
జీవితాలు నిజంగానే నీటి బుడగలు
ఇక్కడ
జీవితాలు పేలుతున్న బాంబులు
ఇక్కడ జీవితాలు తెగుతున్న పేగులు
ఇక్కడ ఎవడి జీవితమూ వాడి సొంతం కాదు

---

[57] తెలుగు సాహిత్య చరిత్ర. శాస్త్రి, ద్వా. నా. పుట: 802

ఇదీ పరాధీనా సీమ"[58]

అంటూ రాయలసీమ దుస్థితిని తెలిపాడు. ఇదే విధంగా రాయలసీమ వైనాన్ని పేర్కొంటూ ఎస్. మునిసుందరం, పులికంటి కృష్ణారెడ్డి, సన్నపురెడ్డి వెంకట రామిరెడ్డి, కేతు విశ్వనాథరెడ్డి, చిలుకూరి దేవపుత్ర, మధురాంతకం నరేంద్ర, రాధేయ, దాదాహయాత్, గోపిని కరుణాకర్, హనుమంతరెడ్డి మొదలైనవారు సీమ సమస్యల్ని చిత్రీకరిస్తూ రచనలు చేస్తున్నారు.

ఉత్తరాంధ్ర కూడా అభివృద్ధిలో వెనకడుగులోనే వుంది. వీళ్ళు వలస సమస్యని ఎదుర్కొంటున్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతీయతని చాటి చెప్తూ కవిత్వం బలంగానే వెలువడింది. 'జముకు', 'యానగాలి', 'రెక్క తలుపులగోస' వంటి కవితా సంకలనాలు వెలువడినాయి.

తెలంగాణ ప్రాంతీయత గురించి విపరీతమైన సాహిత్యం వెలుగులోకి వచ్చింది. 1956 లో భాషా ప్రాతిపదికన తెలంగాణ, ఆంధ్ర ప్రాంతాలను కలుపుతు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఆంధ్ర రాజకీయ నాయకుల ఆధిపత్య ధోరణిలో తెలంగాణ అన్ని రంగాలలో వెనకబాటుకు గురికావడం జరిగింది. అందుకు నిరసనగా తెలంగాణ ప్రాంతీయ అస్తిత్వాన్ని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును కాంక్షిస్తూ ఎన్నో రచనలు వెలువడినాయి. మొదటి దశ తెలంగాణ ఉద్యమం ప్రారంభం అయిన 1969 సంవత్సరంలోనే రుక్నుద్దీన్, యాదగిరి అనే కవులు పాలెం ఓరియంటల్ డిగ్రీ విద్యార్థులుగా ఉన్న క్రమంలోనే 'జై తెలంగాణా విప్లవ ఢంకా' కవితా సంకలన్ని తీసుకువచ్చారు.

'1969 - 1973 తెలంగాణ ఉద్యమ కవిత్వం' అనే పేరుతో సంపాదకీయంగా 'విప్లవఢంక', 'విప్లవ శంఖ', 'జనధర్మ' అనే రచనలన్ని ఒకే దగ్గర కూర్చి సంగిశెట్టి శ్రీనివాస్, సుంకిరెడ్డి నారాయణరెడ్డి గార్లు వెలువరించారు. మలిదశ తెలంగాణోద్యమంలో విస్తృతమైన కవిత్వం వచ్చింది. జూలూరి గౌరీశంకర్, వేణుగోపాల్, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, కాసిం, గుడిపల్లి నిరంజన్, దపొల్ల రమేష్, వనపట్ల సుబ్బయ్య, భీంపల్లి శ్రీకాంత్, కసిరెడ్డి వెంకట్ రెడ్డి, డి.ఉదయభాను, నందిని సిధారెడ్డి, వేముల ఎల్లయ్య, స్కైబాబా, పాజహానా, కోట్ల

[58] తెలుగు సాహిత్య చరిత్ర. శాస్త్రి, ద్వా. నా. పుట: 802

వెంకటేశ్వరరెడ్డి, కె.పి. లక్ష్మినరసింహా వంటి కవులెందరో తెలంగాణ అస్తిత్వం, ప్రత్యేక రాష్ట్ర కాంక్షతో విస్తృతమైన వచన కవిత్వాన్ని వెలుగులోకి తెచ్చారు.

తెలుగు సాహిత్యంలో 1930 తర్వాత ప్రారంభమైన వచన కవిత్వం నేడు విస్తృతంగా వ్యాప్తి చెందుతూనే ఉంది. మరి ముఖ్యంగా ఆధునిక భావజాలం కలిగిన కవులు ఈ ప్రక్రియను ఆయుధంగా వాడుతున్నారు. వివిధ ఉద్యమ ధోరణులు కలిగిన కవులు ఎక్కువగా వచన కవిత్వమునే ఉపయోగిస్తున్నారు. అతి తక్కువ కాలంలోనే వచన కవిత్వం ఎంతో ఖ్యాతిని పొందిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

# అధ్యాయం-2

## రెండవ అధ్యాయం

# తెలుగులో బహుజన సాహిత్యం – ఆవిర్భావ నేపథ్యం

## 2.0 ఉపోద్ఘాతం

మారుతున్న పరిణామక్రమంలో తెలుగు సాహిత్యం ఎన్నో మార్పుల్ని సంతరించుకుంది. వస్తువుతో పాటు శైలిలో ఎన్నో మార్పులొచ్చాయి. మరీ ముఖ్యంగా నేడు విస్తృతంగా వస్తున్న బహుజన సాహిత్యం, మిగతా సాహిత్యానికి ఎంతో భిన్నమైంది. "దళిత, బహుజన సాహిత్యాన్ని అర్థం చేసుకోవడానికి భారతీయ, పాశ్చాత్య అలంకారిక సూత్రాలు, సిద్ధాంతాలు పూర్తిగా సరిపోవనీ, దీన్నొక ప్రత్యేకమైన 'దళిత కళాతత్త్వ దృష్టి'తో అధ్యయనం చేయాలనీ విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే భారతీయ విశ్వవిద్యాలయాల్లో దళిత సాహిత్యం ఒక ప్రత్యేక పాఠ్యాంశంగా అధ్యయనం చేయడం ప్రారంభమైంది. దళిత సాహిత్యంలో ఇతివృత్తం, కావ్యనాయికా నాయకులు, వర్ణనలను, భాషా తదితర అంశాలను భారతీయ సంప్రదాయాలంకారిక లక్షణాలతోనో, కేవలం పాశ్చాత్య సౌందర్య దృష్టితోనో, మార్క్సిస్టు దృక్పథంతోనో అధ్యయనం చేస్తే సరిపోదనీ, ఇవన్నీ పాక్షికంగా మాత్రమే స్వీకరించగలిగే అవకాశాలున్నాయనే వాళ్ళున్నారు. కళాతత్త్వమనగానే కేవలం అది ప్రధానంగా సాహిత్య, కళానిర్మాణానికి సంబంధించింది కూడా. అందుకనే కళల్ని అధ్యయనం చేసేటప్పుడు మార్క్సిస్టు, దళిత, బహుజన సాహితీవేత్తలు భావజాలానికి అధిక ప్రాధాన్యాన్నిస్తున్నారు. ఇదికూడా కేవలం కళ కళకోసమా? కళ ప్రజల కోసమా? అని సాగిన వాదోపవాదాల సారాంశంగా స్వీకరించవలసిన అంశం మాత్రమే కాదు."[1] సాహిత్యంలో వెలువడిన అన్ని ధోరణుల వలే కాకుండా బహుజన సాహిత్యాన్ని ప్రత్యేకమైన దృష్టితో చూడాలనే విషయం బోధపడుతుంది.

చాతుర్వర్ణ వ్యవస్థ కారణంగా తను పుట్టిన కులమే తను ఎలా జీవించాలో నిర్దేశిస్తుంది. ఈ కారణంగా బ్రహ్మ తల నుండి పుట్టినవారు బ్రహ్మణులు మాత్రమే చదవాలనే

[1] బహుజన సాహిత్య దృక్పథం. వెంకటేశ్వర రావు, దార్ల. పుట: 21.

నిబంధనవల్ల, అతి స్వల్పంగా ఉన్న బ్రాహ్మణులు చదువును వశపర్చుకున్నారు. ఒకవేళ ఇతరులు(ఎస్.సి., ఎస్.టి., బి.సి.)లు పొరపాటున చదివినా, విన్నా కఠిన శిక్షలకు గురయ్యేవారు. దాదాపుగా వెయ్యి సంవత్సరాలకు పైగా బ్రాహ్మణులు తెలుగు సాహిత్యాన్ని తమ గుప్పిట్లో పెట్టుకున్నారు. బ్రాహ్మణ కులంలో పుట్టినప్పటికీ స్త్రీలు కూడా లింగ వివక్ష కారణంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బ్రిటిష్‌వారు మనదేశంలో ఆంగ్ల విద్యను ప్రవేశపెట్టిన తర్వాత అన్ని వర్గాలవారికి విద్యాదరణ లభించింది. బహుజనులు చదువుతూ అప్పుడప్పుడే జ్ఞానవంతులవుతున్నారు. ఇందులో భాగంగా తమచరిత్ర, సంస్కృతిని తెలుసుకునే ఆసక్తి కనబరిచారు. ఇంతకాలం తమకు జరిగిన అన్యాయానికి అసహనం వ్యక్తం చేస్తూ రచనలు వెలువరించారు. 1985వ సంవత్సరం తర్వాత వెలువడిన దళిత సాహిత్యంలో భాగంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు మొదలుకొని నేటి బి.సి సాహిత్యం వరకు అనేక రచనలు వెలువడ్డాయి. వీరి సాహిత్యం విడివిడిగా వస్తున్నప్పటికీ, వీరి లక్ష్యమంతా తమకంటూ సమాజంలో ఒక గుర్తింపు, సమానత్వం సాధించడమే. కాబట్టి బహుజనులు(ఎస్.సి., ఎస్.టి., బి.సి.,మహిళలు, మైనారిటీ)గా ఉన్న వారందరినీ ఒకే గొడుగు కిందికి తీసుకురావాలనే నేపథ్యమే బహుజన సాహిత్య దృక్పథం.

ప్రస్తుత సాంకేతిక యుగంలో ప్రపంచ దేశాలు దినదినాభివృద్ధి సాధిస్తూ ముందుకు దూసుకుపోతున్నాయి. ఇలాంటి తరుణంలో కూడా మనిషిని మనిషిగా చూడని దయనీయ పరిస్థితికి మనదేశం దిగజారిపోతుంది. వేల సంవత్సరాల కాలంనాటి వర్ణవ్యవస్థ విధానాన్ని నేటికి కూడా అమలు పరుస్తున్నారు. వర్ణ, కుల, మత, లింగ ఆధిపత్యాలు ఈ దేశాన్ని పట్టిపీడిస్తున్నాయి. అత్యధికంగా ప్రజలు కటిక దరిద్ర్యాన్ని అనుభవిస్తున్న ఈ దేశాన్ని అభివృద్ధికి సూచిగా పేర్కొనడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఇప్పటికీ ఈ దేశంలో వర్ణ, కుల, లింగ, మతాలకు సంబంధించిన దాడులు అడుగడుగున జరుగుతూనే ఉన్నాయి. స్త్రీలపై లైంగిక వేధింపులు, లైంగిక హత్యలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. ఇలాంటి వర్ణ, కుల, లింగ, మత ఆధిపత్యాల ధోరణికి ముగింపు పలకాలనేదే బహుజనోద్యమ దృక్పథం. ఇందుకై బహుజన కవులు సాహిత్యాన్ని ఆయుధంగా మలుచుకొని విస్తృతంగా రచనలు చేశారు. ఈ అధ్యాయంలో బహుజనోద్యమ సాహిత్యానికి దారితీసిన కారణాలను తెలియజేశాను.

అందులో భాగంగా ఆర్యులు భారతదేశానికి రాకముందు ఇక్కడ ఉన్న స్థితిగతులు, నాగరిక జీవన విధానం, ఈ దేశ మూలవాసుల గురించి, ఆర్యులు ఈ దేశానికి వలసగా రావడం, మూలవాసులపై దాడులు చేయడం, బహుజన సాహిత్య నేపథ్యం వంటి విషయాలు ఈ అధ్యాయంలో పేర్కొనడం జరిగింది.

## 2.1ఆర్యావర్తనానికి ముందు భారతదేశ స్థితిగతులు

భారతదేశ పరిస్థితులను అధ్యయనం చేయాలంటే ముందుగా, ఆర్యులు భారత దేశంలోకి రాకంటే పూర్వం ఎలా ఉండేది, ఆర్యులు వచ్చిన తర్వాత జరిగిన పరిణామాలు ఏంటి? అనే విషయం కూడా తెలుసుకోవాలి. ఆర్యులు రాకముందే భారతదేశం నాగరికతతో విలసిల్లుతున్నది. ఏ దేశమైన మొదటగా అనాగరికంగా ఉండి, తర్వాత నాగరికంగా అభివృద్ధి చెందుతుంది. కానీ అందుకు భిన్నంగా క్రీ. పూ. పదిహేను వందల సంవత్సరాలకు పూర్వమే నాగరికత సాధించిన భారతదేశం తదనంతరం వెనుకబాటుకు గురైంది. ఆర్యులు భారతదేశానికి రాకపూర్వం ఇక్కడున్న భౌగోళిక పరిస్థితులు చూస్తే "ఆర్యులు ఇండియాకి రాకపూర్వం ఈ దేశంలో ఆనాటి ప్రాచీన నగర సమాజాలైన ఈజిప్టు, మెసపటోమియా, చైనాలకు ధీటుగా హరప్పా, మొహంజొదారో, ధోళవీర, లోథల్, రాఖిగఢి, గన్వేరివాల లాంటి నగరాలు దాదాపు లక్షాయాభై వేల చదరపు మైళ్ళ విస్తీర్ణములో క్రీస్తుకు పూర్వం 3000 నుండి 1700 సంవత్సరాల వరకు దాదాపు 1300 సంవత్సరాలు సింధూనది పరివాహక ప్రాంతములో పట్టణ నాగరికత విలసిల్లింది. ప్రాచీన ఇండియాలో క్రీస్తుకు పూర్వం 2600 సంవత్సరం నాటికే(అంటే 4700 సంవత్సరాల క్రితం), నగరం చుట్టూ కోట ప్రహరీ, ఇటుకలతో కట్టిన భారీ వేదికలు, పోడియంలు ఉండేవి. ప్రతీ ఇల్లు 1 x 2 x 4 నిష్పత్తిలో తయారుచేసిన ఇటుకలతో కట్టబడి బాత్రూం, లెట్రిన్, భూగర్భ మురుగునీటి పారుదల, ప్రత్యేక స్మశానవాటికలు, సమాంతర రోడ్లు ఉండేవి. తూనికలు కొలతలు, లిపి కలిగిన భాష, అత్యంత నాణ్యత కలిగిన సీల్స్‌పై జంతు బొమ్మలు ముద్రించడమే కాకుండా లిపి ఉండేది. రాగి, ఇత్తడితో చేసిన పరికరాలు, టెర్రకోట బొమ్మలు, నలుపు, ఎరుపు రంగులు పూసిన కుండలు, కళలు, వృత్తి నైపుణ్యంపై అమోఘ అభివృద్ధి ఉండేది. అధునాతన నీటి నిర్వహణ పద్ధతులు, నగర ప్రణాళిక వ్యవస్థతో ప్రపంచ ప్రాచీన నాగరికతల్లో, ప్రాచీన అమెరికాగా

ప్రసిద్ధికి ఎక్కింది"[2]. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన నేటి కాలంలో కూడా పల్లె, పట్టణం అనే తేడా లేకుండగా సరైన వసతులు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. ఇండ్లు, నీళ్ళు, బాత్రూంలు, మోరీలు వంటి సౌకర్యాలన్ని కూడా నేటికి ఏ ప్రాంతంలో పూర్తిగా లభించడం లేదు. అలాంటిది క్రీస్తు పూర్వం పదిహేను వందల సంవత్సరాల కాలానికి ముందే ఈ సౌకర్యాలన్నీ ఉండడం ఎంతో గొప్ప విషయం. సమాంతరంగా ఉండే రోడ్ల నిర్మాణం, కొలతలతో కూడిన ఇళ్ళ నిర్మాణాలు, వృత్తి జీవన విధానాలు చూస్తే మనదేశం అప్పటికే అధునాతనంగా కనిపిస్తుంది.

మనదేశంలో వ్యవసాయం కూడా విస్తారంగా పండించే విధానం మనకు అప్పటికే కనిపిస్తుంది. రకరకాల వృత్తి జీవన విధానం కూడా మనకు కనిపిస్తుంది. "వ్యాపారస్తులు, రైతులు, పత్తి, బార్లీ, గోధుమ, పంటలు పండిస్తూ, వృత్తిపనివారు చేనేతకారులు, స్వర్ణకారులు పూసలతో మరియు ఆభరణాలు తయారుచేస్తూ ఉండేవారు. వడ్రంగి, కమ్మరి, కుమ్మరి లాంటి ఉత్పాదక వర్గాల వినూత్న పరికరాలు కనిపెట్టారు"[3]. క్రీస్తు పూర్వం పదిహేను వందల సంవత్సరాలకు పూర్వం రైతులు పత్తి, బార్లీ, గోధుమ వంటి రకరకాల పంటలతో పూర్తిస్థాయి వ్యవసాయం చేయడం గమనించవచ్చు. జీవనానికి ఉపాధిగా ఉంటూ, ఇతరులకు లబ్ధిచేకూరునటువంటి వృత్తులు కూడా అప్పటికే మొదలైనాయి. బంగారు ఆభరణాలు తయారు చేయడానికి వడ్రంగి, కమ్మరి, కుమ్మరి వంటి పరికరాలు తయారు చేసే పరికరాలను మనవాళ్ళు ఆనాడే తయారు చేయగలిగారు. గ్రామంలో ఉన్నవారి ఒకరి అవసరాలు మరొకరు తీర్చుకోవడానికే ఈ వృత్తి జీవన విధానం ప్రారంభం అయినట్లుగా కనిపిస్తుంది.

ఆర్యులు రాకపూర్వం భారతదేశంలో మాతృస్వామ్య వ్యవస్థ ఉన్నది. మాతృస్వామ్య వ్యవస్థలో ప్రజలు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తుంది. "రాతియుగం వరకు స్త్రీలే సమాజంలో, వ్యవసాయ రంగంలో ముందంజ వేయడం వలన గౌరవం ఉండేది. ప్రపంచంలోని అన్ని తెగలలో తల్లే రకరకాల దేవతలుగా అన్ని ప్రాంతాలలో అనేక పేర్లతో వ్యవహరింపబడేది.

---

[2]**కులవ్యవస్థ నిర్మాణం – వేదాలు.** బత్తుల, సత్య. పుట:17.

[3] **కులవ్యవస్థ నిర్మాణం – వేదాలు.** బత్తుల, సత్య. పుట:17.

అంకమ్మ, గంగమ్మ, పెద్దమ్మ, నూకాలమ్మ, ఎల్లమ్మ, పోచమ్మ, మైసమ్మ, రేణుకమ్మ, ముత్యాలమ్మ... మొదలైనవారు మాతృస్వామ్య వ్యవస్థ ఉండడం వల్లనే గ్రామదేవతలుగా అవతరించారు.....సింధూ నాగరికత కాలం మాతృస్వామిక సంస్కృతికి చివరియుగం”[4] ఇలాంటి ఆధారాల వల్ల మనదేశంలో సింధూ నాగరికత కాలం వరకు మత్రుస్వామ్య వ్యవస్థ కనిపిస్తుంది. వ్యవసాయ రంగంలో కూడా స్త్రీలు ముందున్నారని తెలుస్తుంది. ఇప్పటికీ కూడా గ్రామాలలోని స్త్రీలు పురుషులతో పాటు సమానంగా వ్యవసాయం చేయడం అందుకు నిదర్శనంగా కనిపిస్తుంది. పైన పేర్కొన్నదాన్ని ప్రకారం చూస్తే భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా మాతృస్వామ్య వ్యవస్థ ఉన్నదని, అందుకారణంగానే అన్ని తెగలవారు కూడా స్త్రీ దేవతలను కొలవడం జరిగింది. మాతృస్వామ్య వ్యవస్థ అంతరించినప్పటికీ కూడా మనదేశంలో స్త్రీలను ఆరాధ్యంగా కొలవడం కొనసాగుతూనే వచ్చింది.

భారతదేశంలోని ప్రజలు నేటికి కూడా ఆనందంగా జీవించలేకపోతున్నారు. కూడు, గుడ్డ, గూడు అనే కనీసవసరాలు లేక ప్రజలు అల్లాడిపోతున్నారు. పట్టణాలలో మురుగునీరు సమస్య విపరీతంగా ఉంటుంది. సాంకేతిక యుగంలో కూడా మనుషులు కనీసవసరాల పొందడానికి ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. అలాంటిది క్రీస్తు పూర్వం పదిహేనువందల సంవత్సరాలకు పూర్వమే భారతదేశం నాగరిక అభివృద్ధి సాధించగలిగింది.

## 2.2 ఆర్యావర్తనానికి ముందు భారతదేశ మూలవాసులు

నాగరికత సాధించకముందు మానవుడు మిగతా జీవులవలె సంచార జీవనాన్ని గడిపాడు. భౌగోళిక పరిస్థితుల వల్ల వివిధ తెగలుగా ఉన్న మానవ సమూహాలంతా సంచార జీవనాన్ని గడిపారు. దీనినిబట్టి మన పూర్వికులంతా కూడా వేటనే జీవనాధారంగా చేసుకొని సంచార జీవనాన్ని గడిపారు. ఈ పరిణామ క్రమంలోనే మానవుడు వ్యవసాయం చేయడం మొదలు పెట్టాడు. మానవుని సంచార జీవనానికి వ్యవసాయమే ముగ్గింపు పలికి స్థిరత్వాన్ని

[4] తెలుగు కవిత్వం భవిష్యద్దర్శనం. అరుణకుమారి, జి. పుట: 288

ఏర్పాటు చేసుకోవడానికి దారి తీసింది. ఈ స్థిరత్వమే తదనంతరం కుటుంబాలుగా, గ్రామాలుగా, ప్రాంతాలుగా, దేశాలుగా ఆయా కాలాలకనుగునంగా రూపుదిద్దుకున్నవి. ఇవి క్రమంగా సరిహద్దులనే అడ్డుగోడలుగా ఏర్పడ్డాయి. మానవుని అవసరాన్ని బట్టి, సామార్థ్యాన్ని బట్టి సరిహద్దులను నిర్మించుకోవడం జరిగింది. ఒకరకంగా చెప్పాలంటే నా కుటుంబం, నా గ్రామం, నా దేశం అంటూ రకరకాల సరిహద్దులను మానవుడు సొంతం చేసుకోవడమనేది పరిణామక్రమంలో సహజంగా జరిగిపోయింది. సంచార జీవనానంతరం స్థిరత్వం చెందినప్పటి నుండే మానవుడు ప్రకృతిపైన తన(నా) అనే భావన ఏర్పరచుకోవడం జరిగింది. ఈనాడు తన(మన)సొత్తు అని ముద్ర వేసుకున్నాడు. ఈ విధంగా క్రీ.పూ. పదిహేను వందల కాలం నాటికే మనదేశంలో రెండు రకాల జాతులు ఉన్నట్లుగా తెలుస్తుంది. అవి "రాగియుగం నాటి సమాజాల ప్రజలకూ, ఆర్యులకు మధ్య జరిగిన సామాజిక సర్దుబాట్లను గురించి తగినంత సమాచారం లేనప్పటికీ తాత్కాలికంగా కొన్ని నిర్ధారణలు చేయవచ్చు. ఆర్యులు భారతదేశంలో అడుగుపెట్టిన తొలిదశలో దస్యులలాంటి ప్రజల్నీ, వాళ్ళ నివాసాల్నీ సంపూర్ణంగా ధ్వంసం చేయడం జరిగింది. కొత్తగా ఏర్పడిన సమాజంలో విలీనం కానివాళ్ళు వాయవ్య భారతంలో చాలా తక్కువ మందే మిగిలిపోయారు. కానీ తరువాతి దశల్లో ఇలా జరిగివుండకపోవచ్చు. మిగిలినవాళ్ళల్లో అధిక సంఖ్యాకులు, అందులోను వెనుకబడ్డ వర్గాలకు చెందినవాళ్ళు బానిసలయ్యారు. ఆర్యుల్లోని విశులు సహజంగా నిమ్నవర్గాల్లోనూ, వేదకాలంనాటి పురోహితులూ, సైనికులూ మునుపటి సమాజాల్లోని వున్నతవర్గాల్లోనూ, కలిసిపోయారు. కొత్తగా ఏర్పడిన సంకీర్ణ సమాజంలో ఆర్యుల శత్రువులకు కొన్ని సందర్భాల్లో ఉన్నత హోదా ఇవ్వబడిందని చెప్పడానికి రెండు ఆధారాలున్నాయి. మొదటి ఆధారం రుగ్వేదం (6–22–1). ఇందులో ఇంద్రుడు దాసుల్ని ఆర్యులుగా మార్చినట్లు ఒకచోట చెప్పబడింది. మరోచోట (రుగ్వేదం 10-49-3) ఇంద్రుడు దస్యులకు ఆర్యులనే బిరుదు లేకుండా చేశాడని రాయబడింది. దీన్నిబట్టి కొంతమంది దస్యులకు ఆర్యుల హోదా ఇవ్వబడిందనీ, బహుశా ఆర్యవ్యతిరేక కార్యకలాపాల కారణంగా వాళ్ళు మునుపటి స్థాయికి దిగజార్చబడ్డారనీ అనుకోవచ్చు"[5]. ఇలాంటి ఆధారాల వల్ల భారతదేశంలోకి ఆర్యులు

[5]**శూద్రవర్ణం ఎలా పుట్టింది.** శర్మ, ఆర్. యస్. పుట: 14.

రాకముందే దాసు, దస్య అనే రెండు జాతులకు చెందినవారు ఉన్నారని తెలుస్తుంది. ఆర్యులు వచ్చిన తర్వాత వారి నిబంధనలకు కట్టుబడి ఉన్నవారితో సఖ్యతగా ఉండడం, లేదంటే దాడులు చేయడం లాంటి సంఘటనలు చాలా ఉన్నాయి. " ఆర్యులకూ, వాళ్ళ శత్రువులకూ మధ్య జరిగిన పోరాటంలో ప్రధానంగా శత్రువుల కోటలూ జనవాసాలూ ధ్వంసం చేయబడ్డాయి. అనేక సురక్షిత గ్రామాలు దాసుల, దస్యుల ఆధినంలో ఉండేవి. సాధారణంగా ఇవి ఆర్యుల శత్రువులకు సంబంధించినవని భావిస్తుండేవారు. తరువాతి కాలంలో కనుక్కోబడ్డ హరప్పా గ్రామాల్లోని రక్షణ ఏర్పాట్లు ఈ సందర్భంలో మనకు గుర్తొస్తాయి. అయితే ఆర్యులకూ, హరప్పా నివాసులకూ మధ్య పెద్ద ఎత్తున ఘర్షణ జరిగిందని చెప్పడానికి స్పష్టమైన పురాతత్వ ఆధారమేది ఇంతవరకూ లభించలేదు. ఎక్కడా స్థిరంగా నివాసమేర్పరచుకోని ఆర్యులదృష్టి గ్రామాల్లో వారి శత్రువులు కూడబెట్టిన సిరిసంపదలవైపు మళ్లిందనీ, వీటికోసం వాళ్ళమధ్య నిరంతర పోరాటం జరుగుతుండేదనీ తెలుస్తుంది. యజ్ఞయాగాదులు చేయనివాళ్ళను చంపి, వాళ్ళ సంపదను ప్రజలకు పంచిపెట్టాలని ఆస్తికులు ఆపేక్షించసాగారు. సంపన్నులైనప్పటికీ(ధనిన:), యజ్ఞయాగాదులు చేయని వాళ్ళుగా(అక్రతు:) దస్యుల్ని వర్ణించారు. దాసుల్లో ప్రముఖుల్ని సిరిసంపదలు కోరేవాళ్ళుగా చిత్రీకరించడం జరిగింది. ఇంద్రుని ద్వారా దాసశక్తిని అణగదొక్కి వాళ్ళు కూడబెట్టిన సంపదను ప్రజలకు పంచిపెట్టాలని కోరడం కూడా జరిగింది. దస్యులవద్ద పుష్కలంగా బంగారు, నగలు వుండేవి. దీన్ని చూసి బహుశా ఆర్యులకు ఈర్ష్య కలిగి వుండవచ్చు. పశువుల ఆధారంగా జీవన విధానాన్ని మలుచుకున్న ఆర్యులలాంటి వాళ్ళు శత్రువుల పశుసంపద వైపే ఆకర్షించబడుతారు"[6]. వీటి ఆధారంగా చూస్తే భారతదేశంలోకి ఆర్యులు(బ్రాహ్మణులు) రాకముందే ఇక్కడ దాసు, దస్య అనే రెండు జాతులవారు ఉన్నారనే విషయం తెలుస్తుంది. దాస, దస్య జాతులవారు సురక్షిత గ్రామీణ జీవనం కొనసాగించారు. ఆ కాలంనాటికే ఈ దేశ మూలవాసుల వద్ద బంగారు ఆభరణాలు కూడా ఉండడం గమనించవచ్చు. ఈ విధంగా వ్యవసాయం చేస్తూ, సకల వనరులతో జీవనం కొనసాగిస్తున్న వీరిపట్ల ఆర్యులు ఆకర్షితులైనారు. దాస, దస్య జాతులపై దాడులు చేసి గ్రామాలను ఆర్యులు తమ ఆధినంలోకి

---

[6] **శూద్రవర్ణం ఎలా పుట్టింది.** శర్మ, ఆర్. యస్. పుట: 8, 9.

తీసుకున్నట్లుగా తెలుస్తుంది. ప్రధానంగా చూస్తే ఆర్యులు భారతదేశంలోకి రాకముందే ఇక్కడ దాస, దస్య అనే జాతులవారు నివసించారనే విషయం బోధపడుతుంది.

## 2.3 భారతదేశంలోకి ఆర్యావర్తనం జరగడం

ఆర్యుల(బ్రాహ్మణ) తెగకు చెందినవారు ఈ దేశంలోకి వలసగా వచ్చినట్లు తెలుస్తుంది. "బ్రాహ్మణులు భారతదేశపు ఆదిమవాసులు కారని నిస్సందేహంగా ఇటీవలి పరిశోధనలు నిరూపించాయి. ప్రాచీన యుగాల్లో, బహుశా 3,000 సంవత్సరాలకి ముందు కాలంలో – ప్రస్తుత బ్రాహ్మణజాతి యొక్క ఆర్యపూర్వీకులు సింధూనది హిందూకుష్ పర్వతాలకీ, వీటిని ఆనుకొని ఉన్న ఇతర ప్రాంతాలకీ అవతలి వైపు నుంచి భారతదేశపు మైదానాల మీదికి వలసవచ్చారు. మానవ శాస్త్రజ్ఞుడు డా. ప్రిట్చర్డు గారి అభిప్రాయం ప్రకారం వీరు "ఇండో – యురోపియను జాతుల్లో ఒక శాఖకి చెందినవాళ్లు. ఈ జాతుల నుంచే పర్షియనులు, మీడులు ఆసియాలోని ఇతర ఇరానియను జాతులూ, యూరపులోని ముఖ్య జాతులూ పుట్టాయి. జెందు, పర్షియను, సంస్కృతం, ఇతర యూరోపియను భాషలోని పరస్పర సాహిత్యాన్ని బట్టి చూస్తే, వీటన్నిటికీ ఒకే సామాన్య పుట్టుక ఉందని తెలుస్తుంది. ఈ జాతి తొలి నివాసప్రాంతం ఊసర క్షేత్రమూ, పర్వత ప్రాంతమూ కావడం వల్లా, పెరుగుతున్న జనాభాకి కావలసినంత పోషన సదుపాయాలు ఇవ్వకపోవడం వల్లా, వాళ్లు తూర్పుపడమరలుగా విడిపోయి వలస వచ్చినట్టు కనిపిస్తుంది. భారతదేశంలోని అతి సారవంతమైన భూములూ, వాటి ఉత్పత్తి పెంపూ, సుప్రసిద్ధమైన ఈ దేశపు ప్రజల ఐశ్వర్యమూ, భోగభాగాల్ని ప్రసాదించే లెక్కలేనన్ని వనరులు (ఇటీవల కాలంలో పాశ్చాత్యుల్ని లోభపెట్టినవి ఇవే) నిస్సందేహంగా ఆర్యుల్ని ఆకర్షించి ఉంటాయి"[7]. మానవ శాస్త్రజ్ఞుడు డా. ప్రిట్చర్డు అభిప్రాయం ప్రకారం ఆర్యులు(బ్రహ్మణ తెగలు) మనదేశానికి మూడు వేల సంవత్సరాల కాలంలో వలసగా వచ్చారని, వీరి మూలాలు ఇండో – యూరోపియను జాతులకు చెందినవారనే విషయాన్ని సూచాప్రాయంగా పేర్కొనడం జరిగింది. ఈ వాదనను బలబరిచే ఆనవాలెన్నో మనకు లభిస్తున్నాయి. "ఆర్యులు దాదాపు

[7] **గులాంగిరీ.** జ్యోతిరావు పూలే. పుట: 4,5.

నాలుగు వేల సంవత్సరాల క్రితమే మధ్య ఆసియా నుండి పంజాబ్ ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డారని చెప్పవచ్చు. దండయాత్రీకులై వచ్చి స్థిరపడిన వారి గురించి చరిత్రకారులకు రుగ్వేదం నుండి తగినంత సమాచారం లభించింది. రుగ్వేద శ్లోకాలను రచించినవారు నిస్సందేహంగా ఇక్కడ ఉన్న వారికన్నా మెరుగైన నాగరికతనే అభివృద్ధి చేసుకున్నారు. అయితే తమ సొంతయిళ్ళను వదిలి సుదూర దేశాలకు తరలి వచ్చే సాహసీకులు సాధారణంగా ఉన్నత కుటుంబాలకు చెందినవారై ఉండరు. దృఢమైన శరీర నిర్మాణంతో అమిత ధైర్యశాలులైన క్రింది తరగతులకు చెందినవారే అయి ఉంటారు. తొలి నాటి ఆర్యదండయాత్రికులు కూడా యింతే”[8]. సంచార జాతులుగా ఉన్న ఆర్యులు నాలుగు వేల సంవత్సరాల క్రితం మనదేశానికి వచ్చారనే విషయం గమనించవచ్చు. పలువురు చెప్పిన అభిప్రాయాల ప్రకారం కాలంలో కొంత అటు, ఇటు ఉన్నపటికీ కూడా, మనదేశానికీ ఆర్య తెగల(బ్రాహ్మణ తెగల) సమూహాలు వలసగా వచ్చారనే విషయం నిరూపించతగినదిగా కనిపిస్తుంది.

## 2.4 **మూలవాసులపై ఆర్యుల దాడి**

మనకు లభించిన ఆధారాల ప్రకారం ఆర్యులు మనదేశానికి రాకముందే సింధూ నాగరిక జీవన విధానం కనిపిస్తుంది. అప్పటికే మనదేశంలో వ్యవసాయం అభివృద్ధి చెంది, స్థిరనివాసాన్ని ఏర్పరచుకోవడం జరిగింది. దాస, దస్య జాతులవారు గ్రామీణ జీవనాన్ని గడుపుతుండేవారు. ఈ క్రమంలోనే ఆర్య(బ్రాహ్మణ) తెగలవారు వలసగా రావడం జరిగింది. గ్రామీణ జీవితాన్ని గడుపుతున్న దాస, దస్య జాతులపై దాడులు చేయనారంభించారు. “సంచార జాతులైన ఆర్యగుంపులు మూలవాసుల గ్రామాలను ఆక్రమించే ప్రక్రియను కొనసాగించినట్లు అర్థం అవుతుంది. ఆర్యగుంపులు మూలవాసుల గ్రామంమీద దాడిచేసి గ్రామాన్ని, గ్రామస్థుల భూమిని ఆక్రమించి, వ్యవసాయ భూమి కలిగివున్న వారిని, వ్యవసాయం చేయడం తెలిసిన వారిని వారి భూమిలోనే, వారి పొలాల్లోనే బానిసలుగా మార్చుకొనే ప్రక్రియ మీద వీరు విపరీత అనుభవం గడించినట్లు తెలుస్తుంది. వీరికి ఇతర

[8] **హిందూ సామ్రాజ్యవాద చరిత్ర**. స్వామి ధర్మతీర్థ. పుట: 08.

గ్రామస్థుల నుండి, ఇతర గ్రామాలనుండి సహాయం పొందకుండా వెలివేసే ప్రక్రియ మీద వీరు విపరీత అనుభవం గడించినట్లు తెలుస్తుంది. వ్యవసాయదారులను బానిసలుగా చేసుకొనే పద్ధతి మీద సాధించిన ఆధిపత్య అనుభవంతో మరికొన్ని తరాల్లో గ్రామాలను ఆక్రమించే ప్రక్రియను కొనసాగించినట్లు తెలుస్తుంది. మొదట పాకిస్థాన్ పశ్చిమ ప్రాంతంలో ప్రారంభం అయిన గ్రామాల ఆక్రమణ తూర్పు, దక్షిణ ప్రాంతాలకు విస్తరించారు. వివిధ ఆర్య గుంపులు వివిధ గ్రామాలను(జనపదాలు) కలిపి "మహాజనపదా"ల పేరుతో బానిసలుగా చేసుకొని దోచుకున్నట్లు పాలించినట్లుగా బోధపడుతుంది"[9]. ఈ విధంగా ఆర్యులు మనదేశంలోకి సంచార జాతులుగా ప్రవేశించారు. ఇక్కడ నివసిస్తున్న గ్రామీణ ప్రజలపై దాడులు చేశారు. గ్రామాలను తమ ఆధీనంలోకి తీసుకుని, గ్రామ ప్రజలను బానిసలుగా మలచుకున్నారు. ఆర్యులు వలసగా పాకిస్థాన్ పశ్చిమ ప్రాంతంలో ప్రారంభమై క్రమంగా దేశమంతా విస్తరించారని తెలుస్తుంది. ఆర్యుల వృత్తి కూడా పశుపోషణ కాబట్టి, వ్యవసాయమే ప్రధానంగా చేసుకొని జీవిస్తున్న గ్రామాలపై వారి దృష్టి పడింది. అందుకోసం ఆర్యులు ఈ దేశ గ్రామాలపై దండయాత్ర చేయడానికి పూనుకున్నారు. సంచార జాతులుగా ఉన్నపటికీ మనకంటే  ఆర్యులు "ధృఢమైనవారు. ధైర్యశాలులు. అధర్మానికైనా జంకని వారు, మూఢవిశ్వాసాలు కలిగినవారు. తమ మార్గానికి అడ్డు వచ్చిన వారిపైన తమ శక్తివంతమైన దక్షిణ హస్తాన్ని ప్రయోగించడానికి ఏ మాత్రం వెనుదీయని క్రూరమైన సాహసికులు. వారు ఏ ప్రాంతానికైతే వచ్చారో ఆ ప్రాంతంలో తమకు కావలసిన దానిని పొందడానికి ఎంతటి బలప్రయోగానికైన సిద్ధపడతారు"[10]. యుద్ధ నైపుణ్యం కలిగి, బలవంతులైన ఆర్యులు ఈ దేశంలోని గ్రామాలను తమ ఆధీనంలోకి తీసుకున్నట్లుగా తెలుస్తుంది. ఈ విధంగా భారతదేశంపై ఆర్యులు దండయాత్ర చేసిట్లుగా ఆధారాలు లభిస్తున్నాయి.

## 2.5 చాతుర్వర్ణ వ్యవస్థ ఏర్పాటు

ముందుగా సంచార తెగలుగా ఉన్న బ్రాహ్మణులు భారతదేశానికి వచ్చిన మొదట్లో పశువుల కాపర్లుగా జీవనం కొనసాగించారు. తరువాత వారి దగ్గరున్న బాణాలు, గుర్రాలు

---

[9] **కులవ్యవస్థ నిర్మాణం – వేదాలు.** బత్తుల, సత్య. పుట: 58.

[10] **హిందూ సామ్రాజ్యవాద చరిత్ర.** స్వామి ధర్మతీర్థ. పుట: 08

ఉపయోగించి గ్రామాల్లో ఉన్న ప్రజలపై దాడి చేశారు. వారినే సేవకులుగా మలచుకున్నారు. గ్రామాల్లో ఉన్న ప్రజలపై ఎప్పటికీ ఈ ఆధిపత్యం కొనసాగించాలనే ఉద్దేశంతో మనుస్మృతిని నిర్మిచుకొన్నారు. "ప్రాచీన సాంప్రదాయం ప్రకారం బ్రహ్మ తొలుత రచించిన స్మృతిని మనువుకు ఉపదేశించాడని, ఆ మనువు భృగుమహర్షికి బోధించాడని, ఆ భృగుమహర్షి సమస్త మునులకు వెల్లడించాడనేది మనుస్మృతి పుట్టుక గురించి కథ. ప్రతి బ్రాహ్మణుడు ఈ మనుధర్మ శాస్త్రాన్ని అధ్యయనం చేయాలని, శిష్యులకు చెప్పాలని, ఇతర వర్ణస్తులకు చెప్పరాదని, మనుస్మృతి చదివే అధికారం ఇతర వర్ణాలవారికి లేదని మనువు భావన"[11]. ఈ విధంగా బ్రహ్మ మానవులను నాలుగు వర్ణాలుగా విభజించినట్లు తెలుస్తుంది. ఈ ధర్మాన్నంతా కూడా బ్రహ్మ మనువుకు ఉపదేశించగా, మనువు భృగుమహర్షికి చెప్పాడు. భృగుమహర్షి సమస్త మునులకు ఉపదేశించాడని, దీనిని కేవలం బ్రాహ్మణులే పఠించాలనే భావన మనకు కనిపిస్తుంది. దీనిని బట్టి బ్రాహ్మణులు తమ ఆధిపత్యం కోసం ఈ చాతుర్వర్ణ వ్యవస్థను సృష్టించినట్లుగా అర్థం అవుతుంది.

ఈ వర్ణవ్యవస్థ నిర్మాణం గురించి తెలుసుకోవసిన అవసరం ఉంది. ఈ మానవ సృష్టినంత కూడా బ్రహ్మ నుండి నాలుగు వర్ణాలుగ విభజించాడని, వారికి కొన్ని ధర్మాలను ఇచ్చాడని ఆర్యులు ఒక అమానవీయ చర్యను కల్పించారు. దీని ప్రకారం "సకల సృష్టికర్త అయిన బ్రహ్మముఖం నుంచి బ్రాహ్మణులు, బాహువుల నుంచి క్షత్రియులు, తొడల నుంచి వైశ్యులు, పాదాల నుంచి శూద్రులు జన్మించినారు. వేదాలను, శాస్త్రాలను చదవడం, బోధించడం, యజ్ఞాలు చేయడం మొదలైనవి బ్రాహ్మణులు చేయాలి. ప్రజా సంరక్షణ, దానాలు చేయడం, యాగాలు చేయడం మొదలైనవి క్షత్రియధర్మాలు. గో సంరక్షణ, వ్యాపారం చేయడం, వ్యవసాయం చేయడం మొదలైనవి వైశ్య ధర్మాలు. శూద్రులకు ఒక్కటే ధర్మం. అది మిగిలిన వర్ణాల వారికి సేవలు చేయడం"[12]. ఈ విధంగా ఆర్యులు వర్ణవ్యవస్థను సృష్టించి ఈ దేశ మూలవాసులను భయబ్రాంతులకు గురిచేసి వేల సంవత్సరాలుగా తమ ఆధిక్యతను కొనసాగించారు. ఈ వర్ణవ్యవస్థలో భాగం కానివారిని అంటరానివారుగా

[11] **మనుస్మృతి.** కృష్ణారెడ్డి, పానుగోటి. పుట: 01.

[12] **మనుస్మృతి.** కృష్ణారెడ్డి, పానుగోటి. పుట: 10.

చిత్రించడం జరిగింది. వీరు గ్రామీణ వ్యవస్థకు ఏమాత్రం సంబంధం లేకుండా దూరంగా బ్రతకాలి. వీరి పుట్టుకే నీచమైనదిగా భావిచారు. అస్పృశ్యులు ఉమ్మిస్తే నేల మైలపడిపోతదని మూతికి ముంతను తగిలించారు. వీరు నడిచిన నేల మైల పడుతుందని నడుముకు తాటాకు కట్టారు. ఎవరు ఏ వర్ణంలో పుడుతే ఆ వర్ణ ధర్మాలను కచ్చితంగా పాటించాలి. తమ ఆధిక్యతను కాపాడుకోవడం కోసం ఆర్యులు ఈ వర్ణ వ్యవస్థ విధానాన్ని ఏర్పాటు చేసుకొని అమలుపర్చారు.

ఆర్యులు ఈ దేశంపై ఆధిపత్యాన్ని సాధించడానికి వర్ణవ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది.  ఈ ఆధిపత్యం చిరస్తాయిగా ఉండాలనే భావన ఆర్యులకు కలిగింది. దీనిని అమలు చేయడానికి  కఠినమైన చర్యలు తీసుకురావడానికి గల కారణాలు లేకపోలేదు. “చాతుర్వర్ణ వ్యవస్థ ఏర్పాటు విషయంలో మరో ఇబ్బంది ఉంది. చాతుర్వర్ణ వ్యవస్థ ఏర్పడిందే అనుకొందాం. ఏర్పడిన తర్వాత దానిని నిర్వహించడం ఎలా! ఈ చాతుర్వర్ణాలను కచ్చితంగా అమలుపరచాలంటే – దానికోసం ఆ ప్రక్కనే ఒక నేర విచార శాఖను కూడా ఏర్పాటు చేసుకోవలసి ఉంటుంది. మానవుల్ని నాలుగు వర్ణాలుగా విభజించడం అంటే, ఆ పక్కనే వర్ణసంకరం కూడా ఉన్నదన్న మాట. వర్ణ సాంకర్య దోషానికి ఖచ్చితమైన శిక్షలను నిర్ణయించకపోయినట్లయితే, మానవులు తమ తమ వర్ణాలకు కట్టుబడి ఉండరు. మానవులందరినీ నాలుగు వర్ణాలుగా విభజించడం అంటే, అది మానవ స్వభావానికే విరుద్ధం కనుక, వర్ణ సంకరం తప్పదు. కనుక, అందుకోసం ఒక శిక్షాస్మృతి లేకపోతే, చాతుర్వర్ణ వ్యవస్థ పద్ధతి ఎక్కడికక్కడే కూలిపోక తప్పదు. చాతుర్వర్ణ పద్ధతుల్లో స్వభావ సిద్ధమైన మంచి ఏమీ లేదు. పైగా అది మానవ స్వభావానికి విరుద్ధం. అందువల్ల ఆ పద్ధతి స్వశక్తి మీద నిలవడం సాధ్యంకాదు. కాగా చట్టంద్యారా దానిని అమలుపరచవలసి ఉంది”(అంబేడ్కర్, బి. ఆర్. 2018: 48). కాబట్టి ఆర్యుల ఆధిపత్యం నిరంతరం కొనసాగడానికి మనుధర్మం అనే చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. మనుధర్మ నిబంధనలు ఉల్లంగించకుండా కఠినమైన శిక్షలను కూడా చట్టబద్ధం చేసుకున్నారు. ఈ విధమైన చాతుర్వర్ణ వ్యవస్థతో కూడిన పాలన వేల సంవత్సరాలు మనదేశంలో కొనసాగింది.

వర్ణవ్యవస్థ నిబంధనలను ఉల్లంఘిస్తే శిక్షలు విధించేవారు. ఈ శిక్షలల్లో కూడా వ్యత్యాసం ఉంటుంది. శూద్రులకు శిక్షలు మిగతా వర్ణాల వారికంటే కూడా కఠినంగా ఉంటాయి. "తోటి మానవుడికి ఇవ్వవలసిన అతి సామాన్య హక్కుల్ని కూడా వాళ్లకి ఇవ్వడానికి నిరాకరించారు. వాళ్లని ముట్టుకొంటేనే – కాదు కాదు – వాళ్ల నీడ పడితేనే అంటు అని భావించారు. వాళ్లని భోగవస్తువుల్లా చూశారు. నీచాతినీచమైన పురుగుకన్నా ఏ మాత్రం ఎక్కువగా ఏనాడు పరిగణించలేదు. శూద్రుణ్ణి చంపిన బ్రాహ్మడికి స్మృతుల్లో విధించిన శిక్ష ఏమిటంటే;....... చాంద్రాయణ ప్రాయశ్చిత్తం. ఇది చేసుకొంటే చాలు పాపం పరిహారమౌతుంది. ఈ పరిహారం ఏమిటంటే: ఏ పెద్ద కష్టమూ, బాధా లేని కొన్ని గంటల సేపు ఉపవాసం. ఇక బ్రాహ్మణ్ణి గనుక శూద్రుడు చంపితే, అది పాపిష్ఠి నేరం. మరణమే వాడికి తగిన శిక్ష"[13]. చాతుర్వర్ణ వ్యవస్థ శిక్షలు కూడా వర్ణాన్ని బట్టి విభజించడం జరిగింది. అగ్ర వర్ణాలవారికి ఆ తప్పులనుండి మోక్షం పొందేట్టుగా, కింది వర్ణాలవారికి భయభ్రాంతులకి గురిచేసినట్లుగా శిక్షలు విధించారు. ఆర్యులకు అనుకూలంగా ఈ వర్ణ వ్యవస్థను నిర్మించుకోవడం జరిగింది.

## 2.6 చాతుర్వర్ణ వ్యవస్థ ప్రతిఫలనం

ఆదిమానవుడిగా ఉన్న మానవుడు పరిణామం చెందుతూ నాగరిక జీవనం నిర్మించుకుంటున్నాడన్నది మనందరికీ తెలిసిన విషయం. భౌగోళికంగా నివసిస్తున్న ప్రాంతాన్ని బట్టి వివిధ సమూహాలు రకరకాల సంస్కృతి, సంప్రదాయాలను అలవరచుకోవడం జరిగింది. ఈ విధంగానే ఆయా జాతులను బట్టి, వారి నమ్మకాలను బట్టి రకరకాల దేవుళ్ళను కొలవడం ఆచారంగా వస్తున్నది. ఆదిమానవుని క్రమం నుండి జరిగిన ప్రతిదీ కూడా మానవుడు నిర్మించిన సృష్టే. దేవుడు ఉన్నాడు లేదు అనే వాదనను పక్కనపెడితే, ప్రతి జాతిలో కూడా వాళ్ళ వాళ్ళ నమ్మకాన్ని బట్టి దేవుళ్ళను కొలిచే ఆచారం మాత్రం ఉందనేది వాస్తవం. హిందువులైనా, ముస్లింలైనా, క్రైస్తవులైనా ఏ మతం వారైనా వారికొక నమ్మకం ఉంది. ఆ నమ్మకం ఒక దేవుడిగా కొలవడం ఉంది. బ్రాహ్మణుల నుండి మాదిగల వరకు ఏ కులాన్ని తీసుకున్న కూడా ప్రతీ కులానికి ఒక దేవుడు ఉన్నాడు. ఆర్యేతర కులాల వారిలో దేవతలు అధికంగా ఉన్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఈ ప్రపంచంలో ఆయా

---

[13] **గులాంగిరీ.** జ్యోతిరావు పూలే. పుట: 6, 7.

జాతుల ప్రత్యేక సంస్కృతి సంప్రదాయాలు వారికున్నాయి. రాజ్యపాలనలో పాలకవర్గాల సంస్కృతులు, సంప్రదాయాలు అక్కడ జీవిస్తున్న వారి జాతులపై ప్రభావం చూపాయి. ఆయా జాతుల నమ్మకాన్ని బట్టి ఒకే దేవున్ని కొలవడం ఒక ఆచారంగా జరుగుతున్నదనేది వాస్తవం. కానీ దైవాన్ని అడ్డుపెట్టుకొని మానవ సమూహాన్ని రకరకాలుగా విభజించడం అనేది బ్రాహ్మణుల(ఆర్యుల) నుండి మాత్రమే కనిపిస్తుంది. అదే చాతుర్వర్ణ విధానం. ఆయా వర్ణంలో పుట్టినది మొదలుకొని వారిని ఒకే రకమైన జీవన విధానానికి నిర్బంధించడం అనేది కేవలం ఒక హిందూ మతంలో మాత్రమే కనిపిస్తుంది. పైగా అది ఒక దైవాంశ నిర్ణయంగా పేర్కొంటూ ఈ దుశ్చర్యకు పాల్పడడం జరిగింది. "చెట్లు, జంతువులు, పక్షులు, పాములు వివిధ జాతులుగా ప్రకృతిలో ఉండడం ఎంత నిజమో, మానవులు కూడా వివిధ వర్ణాలుగా ఉండడం అంతే నిజమని చెప్పారు. పుట్టుకతోనే వివిధ గుణగణాలు కలిగిన ప్రజలు ఉంటారని, ఆ గుణాలను మార్చలేమని చెప్పారు. ప్రపంచంలోని ప్రతి వస్తువు వివిధ వర్గాలుగా విడిపోయి వున్నప్పుడు, మానవుడు కూడా అందుకు భిన్నంగా ఉంటాడని చెప్పారు. అత్యున్నత స్థాయిలో అభివృద్ధి చెందిన మెదడు కలిగి అత్యంత ప్రతిభాశాలి అయిన మానవుణ్ణి ప్రకృతిలోని ఆలోచనా జ్ఞానం లేని చెట్లు, వివిధ జీవజాతులతో పోల్చి కులవ్యవస్థను నిర్మించారు. ఒక సత్యాన్ని ఇంకొక అసత్యంతో పోల్చి, సారూప్యత ప్రమాణాలను ఆధారంగా మానవులను వర్గీకరించి, ఇంకొక అర్థసత్యాన్ని సృష్టించి, ఆలోచనకు ప్రాథమికమైన వర్గీకరణతో నమ్మించి, నరనరాల్లోకి సునాయాసంగా వర్ణవ్యవస్థను ఎక్కించారు."[14] ఈ విధంగా ఒక అసమానతలతో కూడిన అమానవీయ ప్రపంచాన్ని ఆర్యులు సృష్టించారు. ఈ విధానాన్ని దైవాంశంగా ప్రచారం చేశారు. చెట్లు, జంతువులు, పక్షులు, పాములలో రకరకాల జీవాలు ఉన్నట్లుగా మానవులను కూడా వర్గీకరణ చేయడం గమనించవచ్చు. ఈ వర్ణ వ్యవస్థ స్థిరస్థాయిగా ఉండడం కోసం కఠినమైన శిక్షలను అమలుపరిచారు.

ఆర్యులు శూద్రులను బానిసలుగా చేసుకొనివారి వృత్తిజీవనాన్ని కులంగా చిత్రించారు. కులవ్యవస్థ వల్ల ఆయా కులంలో పుట్టినవారు అదే వృత్తి చేయాలనే నిబంధనను పెట్టారు. ఈ విధంగా శ్రమను నమ్ముకుని జీవిస్తున్నవారిని వృత్తులుగా విభజించి కులాన్ని సృష్టించారు. "శ్రమ విభజనకు కుల వ్యవస్థ ఒక రూపం అన్నప్పుడు, అందులో మరొక పెద్ద లోపం కనిపిస్తుంది. కుల వ్యవస్థ తెచ్చిపెట్టిన శ్రమ విభజనలో వ్యక్తి యొక్క ఇష్టాయిష్టాలకు

[14] **కులవ్యవస్థ నిర్మాణం – వేదాలు.** బత్తుల, సత్య. పుట: 78.

స్థానం లేదు. వ్యక్తిగతమైన అభిరుచికి స్థానం లేదు. కర్మ సిద్ధాంతంపై అది ఆధారపడింది. సాంఘిక సామర్థ్యం గురించి ఆలోచించినప్పుడు, పారిశ్రామిక వ్యవస్థలో ఉన్న గొప్ప ఇబ్బంది పేదరికం ఒక్కటే కాదు. అందులో పనులు చేస్తున్న చాలామందికి ఆయాపనుల పట్ల ఒక రకమైన అసహ్యతను ద్వేషాన్ని పుట్టిస్తాయనీ, పని ఎగగొట్టే మనస్తత్వం కూడా అందువల్లనే కలుగుతుందనీ మనం గుర్తించక తప్పదు. ఇండియాలో అనేక వృత్తులు హిందువులచే హీనంగా చూడబడడం చేత వాటిని అవలంబించే వారిలో అవి అమితమైన హేయభావాన్ని కలిగిస్తున్నవి. అటువంటి వృత్తుల నుంచి, తప్పించుకోవడానికీ, వాటిని వదులుకోవడానికి వారు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటారు. ఎందువల్ల? హిందూ మతం ఆ వృత్తుల మీద చల్లిన మురికి అంత అసహ్యకరమైంది కావడం వల్ల." (అంబేద్కర్, బి.ఆర్. 2018:29). శ్రమ విభజన పరంగా కులాలుగా విభజించబడినవని చెప్పినప్పటికి, ఆ శ్రమపట్ల, వృత్తిపట్ల గౌరవం అనేది ఉండాలి. నేటికి కూడా కులాలపట్ల, వృత్తులపట్ల హెచ్చుతగ్గులు కనిపిస్తున్నవి. శ్రమపట్ల కూడా సమానమైన భావన లేదు. అందుకే కొన్ని వృత్తుల నుండి కొందరు పూర్తిగా దూరం కావాలనుకుంటున్నారు అని అంబేద్కర్ నిరూపన. శ్రమను, వృత్తిని, కులాన్ని తక్కువగా చూడడం అనేది హిందూమతంలో సర్వసాధారణమని ఇలాంటి చర్యలు మనుషులకు ద్వేషాన్ని పుట్టిస్తాయని పేర్కొన్నాడు.

సాంకేతికంగా భారతదేశం అభివృద్ధి చెందిన తర్వాత వృత్తులను మాత్రమే నమ్ముకొని జీవించిన కులాలవారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. శ్రామిక వృత్తుల మీద ఆధారపడి జీవించే వారి సంఖ్య రోజురోజుకు తగ్గుముఖం పడుతుంది. కులాన్ని వేల సంవత్సరాలు ఒకే పనికి అంకితం చేసి ఆ వృత్తి తప్ప వేరేపని ఎంచుకోని విధంగా కులవ్యవస్థ సమాజాన్ని నిర్మించింది. "స్వభావసిద్ధమైన, సురక్షితమైన, శక్తి సామర్థ్యాలను బట్టికాక, కేవలం తల్లిదండ్రుల సాంఘిక స్థాయిని బట్టి వ్యక్తులు చేయవలసిన పనులను ముందుగానే నిర్ణయించడం కులవ్యవస్థలోని ముఖ్య ఉద్దేశం. కుల వ్యవస్థలోని ఈ పద్ధతి వ్యక్తులు చేయవలసిన పనుల్ని, అవలంభించిన వృత్తుల్ని, పుట్టుకను బట్టి ముందే నిర్ణయించడం అనే పద్ధతి మరొక విధంగా కూడా ఇది చాలా వినాశకరమైనట్టిది. ఉదాహరణకు, ఏ పరిశ్రమైనా తీసుకోండి, పరిశ్రమ ఎప్పుడూ ఒకే విధంగా ఉండేది కాదు. త్వరితగతినీ, ఆకస్మికంగాను మార్పులు ఎన్నో అందులో జరుగుతూ ఉంటాయి. ఆ రకమైన మార్పులను అనుసరించి తమ పనులను, వృత్తులను మార్చుకొనే స్వేచ్ఛ వ్యక్తికి ఉండవలసి ఉంది. మారే పద్ధతులకు

అనుగుణంగానూ తననుతాను మార్చుకొనే స్వేచ్ఛ వ్యక్తికి లేనప్పుడు అతడు బ్రతుకుదెరువు చూసుకోవడమే అసాధ్యమవుతుంది. తాము ఏ పనికి తగుదురో, ఏ వృత్తికి సమర్థులో అట్టి పనులకు వృత్తులను చేపట్టే స్వేచ్ఛను హిందువులకు కులవ్యవస్థ అనుమతించడం లేదు. తన కులానికి ప్రత్యేకించబడ్డ వృత్తిని తప్ప, ఆకలితో మాడి చావనైనా చస్తాడు కాని, మరొక కొత్త వృత్తిని హిందువు చేపట్టడు. దీనికి కారణం కులవ్యవస్థలోనే మనకు కనిపిస్తుంది. వృత్తులలో పరిస్థితులను బట్టి, శక్తి సామర్థ్యాలను బట్టి సర్దుబాట్లు జరగకుండా అరికట్టడం వల్ల కులవ్యవస్థే దేశంలోని నేటి నిరుద్యోగ సమస్యకు చాలా వరకు ప్రత్యక్ష కారణం అవుతున్నది."(అంబేద్కర్, బి.ఆర్.2018:29). కులవృత్తికి వ్యక్తులను అలవాటు చేయడం వల్ల, వారి పరిస్థితులు మారి ఆ వృత్తి అంతరించినప్పుడు మిగతా పనులు చేయడానికి వారు అంత తొందరగా అలవాటు పడలేరని, అందువలన వారు ఖాళీగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుందని అంబేద్కర్ 1935లోనే పేర్కొన్నాడు. నేటికి కూడా చేనేత వృత్తులవారు, కుండలు చేసేవారు, వడ్రంగివారు, చెప్పులు కుట్టేవారు మొదలగువారు శ్రామిక వృత్తులను నమ్ముకుని జీవిస్తున్నవారి పరిస్థితి సాంకేతిక యుగంలో దీనావస్థకు చేరింది. వేల సంవత్సరాలు ఒకే వృత్తిని నమ్ముకొని మిగతా వృత్తులపని చేసి జీవించే అలవాటు పడక సతమతమవుతున్నారు. ఈ విధంగా కూడా కులవ్యవస్థ వల్ల శూద్రలకు, అతిశూద్రులకు నష్టం కలిగింది.

మాతృస్వామ్య వ్యవస్థలో నాగరిక జీవనం కొనసాగిస్తున్న ఈ దేశంలోకి ఆర్యుల అసమానతల పాలన దేశాన్ని నేడు అట్టడుగు స్థానంలోకి నెటింది. ముఖ్యంగా మనుషులను అనేక రకాలుగా చీల్చింది. కొందరిని నీచంగా, కొందరిని ఉన్నతంగా చిత్రీకరించారు. ఈ హెచ్చుతగ్గుల చాతుర్వర్ణ వ్యవస్థ విధానం అధికంగా ఉన్న జనాభాను బానిసలుగా చేసుకొని నియంతృత్వ పాలనకు ఆర్యులు బాటలు వేశారు. ఈ వర్ణవ్యవస్థను అంబేద్కర్ ఇలా పేర్కొన్నాడు. "చాతుర్వర్ణం వంటి భ్రష్ట వ్యవస్థ ప్రపంచంలో మరెక్కడా కనిపించదు. ప్రజలను జీవచ్ఛవాలుగా, నిర్వ్యాపారులుగా, పక్షపాత రోగులుగా, క్షత గాత్రులుగా, ఎందుకూ పనికిరాని దద్దమ్మలుగా తయారుచేసిన నికృష్ట నీచ వ్యవస్థ ఇది. ఇందులో అతిశయోక్తి ఏమి లేదు. చరిత్రే దీనికి ప్రబల సాక్ష్యం."(అంబేద్కర్, బి.ఆర్. 2018:52).

## 2.7 హిందూమతం–స్త్రీ

భారతదేశంలో మొదటగా మాతృస్వామ్య వ్యవస్థ ఉన్నది. మాతృస్వామ్య వ్యవస్థలో అందరూ సమానం అనే భావన ఉండడం జరిగింది. మొదటగా మనదేశంలో స్త్రీ, పురుషుల మధ్య ఆధిపత్య భావన అనేది లేకున్నది. అందుకు ఉదాహరణగా మాతృదేవతలను మనవాళ్ళు పూజించడానే చెప్పవచ్చు. నేటికి కూడా మాతృదేవతలను కొలిచే ఆచారం వివిధ వర్గాల వారిలో ఎక్కువగానే కనిపిస్తున్నది. "సింధూ నాగరికత కాలం మాతృస్వామిక సంస్కృతికి చివరియుగం. స్త్రీని ప్రకృతిగా భావించి ఆరాధించారు. సృష్టికి స్త్రీ మూలమన్నారు. స్త్రీని పంటదేవతగా కొలిచారు. పునరుత్పత్తి విజ్ఞానం లేని పురుషునికి స్త్రీ ఒక అద్భుతశక్తిగా కనిపించింది. వ్యవసాయం, పశుపోషణ మూలంగా, లైంగిక విభజన వలన స్త్రీలు ఇంటికి పరిమితం కావడం, ఉత్పత్తికి దూరమై పురుషునిపై ఆధారపడటం మొదలైంది. ఈ విధంగా మాతృస్వామ్యం వెనుకబడి పితృస్వామ్యం ముందంజ వేసి ఆధిపత్యాన్ని వహించి లైంగిక వివక్షకు దారితీసింది."[15] భారతదేశంలో స్త్రీ స్వేచ్ఛగా జీవించింది అనేది సింధూ నాగరికత కాలం వరకే మనకు కనిపిస్తుంది. తదనంతరం ఇంటిపని చేయడానికి మగవాడి అవసరాలు తీర్చడానికి మాత్రమే పరిమితం చేశారు. స్త్రీ పుట్టింది మొదలుకొని చనిపోయేవరకు కూడా తన అభిప్రాయాలకు తావు అనేదే లేకుండా చేశారు.

ఆర్యులు మొదటగా ఈ దేశానికి వలసగా వచ్చి, ఇక్కడి మూలవాసులతో యుద్ధాలు చేశారు. ఆర్యుల యుద్ధ నైపుణ్యాలకు భారతీయ మూలవాసులైన దాస, దస్య జాతులు ఓడిపోయినపుడు ఆర్యులకు తమ స్త్రీలను బానిసలుగా పంపించడం కనిపిస్తుంది. దాస, దస్య జాతుల భర్తలు యుద్ధంలో చనిపోగా వారి స్త్రీలను కూడా ఆర్యులు బానిసలుగా చేసుకోవడం మొదట్లో జరుగుతుండేది. "తొలి ఋగ్వేదకాలంలో మాత్రం బానిసలుగా పనిచేసే ఓ చిన్న దాసి వర్గం ఉండేది. ఆర్యుల దండయాత్రలో భర్తల్ని పోగొట్టుకున్న స్త్రీలందరూ ఇలా బానిసలుగా ఏర్పడి ఉండవచ్చు. ఉదాహరణకి ఋగ్వేదంలో(8-19-36) పురుకుత్సుని కుమారుడైన త్రసదస్యుడు యాభైమంది స్త్రీలను కానుకగా ఇచ్చాడని చెప్పారు. అధర్వణవేదంలోని తొలిభాగాల్లో కూడా దాసి జనం ఉనికికి సంబంధించిన ఆధారాలున్నాయి. అందులో ఒక దాసి తడిచేతులతో ఉన్నట్లో, నోటిలో ఏదో పదార్థాన్ని నూరుతున్నట్లో, ఆవు పేడపై నీళ్ళు

---

[15] తెలుగు కవిత్వం భవిష్యద్దర్శనం. అరుణకుమారి, జి. పుట: 288

చల్లుతున్నట్లు వర్ణించబడింది."[16]. దీనిని బట్టి చూస్తే భారతదేశంలో ఆర్యులు దాస, దస్య జాతులపై దండెత్తి, వారిని ఓడించి వారి గ్రామాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. యుద్ధంలో భర్తలు చనిపోతే వారి భార్యలను ఆర్యులు బానిసలుగా చేసుకున్నారు. త్రస దస్యుడు యాభై మంది స్త్రీలను ఆర్యులకు ఇవ్వడంలాంటి సంఘటనలు చూస్తే స్త్రీలను ఒక ఆటవస్తువుగా చేసిన తీరు కనిపిస్తుంది. అప్పటినుండి స్త్రీలను వంటపని చేయడానికి మాత్రమే ఉపయోగించారు.

ఆర్యుల పాలనలో స్త్రీ ఒక అబలగా మగాడి అవసరాలు తీర్చడానికి మాత్రమే ఉపయోగపడు యంత్రంగా తయారు చేశారు. ఏ వర్ణానికి చెందినవారైనప్పటికీ కూడా స్త్రీల జీవనం బానిసగా కనిపించడం గమనార్హం. ఆర్యులు భారతదేశానికి రాకపూర్వం స్త్రీ పాలన ఉండేదని తెలుస్తుంది. ఆర్యులు వచ్చిన తర్వాత స్త్రీనీ ఏ విధంగా బలహీనపరిచారో అంబేద్కర్ కులం పుట్టుక గురించి చెప్తున్న సందర్భంలో ఇలా పేర్కొన్నాడు. "కులంలోని అంతర్వివాహ పద్ధతిని కాపాడాలంటే రెండు భిన్న పద్ధతులలో ఈ మిగులు లేకుండా చేయాలి. మరణించిన భర్త చితి మీదనే భార్యను కూడా ఉంచి కాల్చివేసి ఆమెను లేకుండా చేసుకోవటం మొదటి పద్ధతి. అయితే ఆడా మగ మధ్య ఉన్న నిష్పత్తి తేడాను పరిష్కరించటానికి ఇది ఆచరణ సాధ్యం కాని మార్గం. కొన్ని సందర్భాలలో ఇది పనిచేయవచ్చు. మరికొన్ని సందర్భాలలో పని చెయ్యకపోవచ్చు. దీని ఫలితంగా ప్రతి మిగులు స్త్రీనీ లేకుండా చేయటం సాధ్యం కాదు. ఎందుకంటే పరిష్కారం సులువుగానే కనిపిస్తుంది కాని ఆచరణలో ఇది చాలా కష్టం అవుతుంది. మిగులు స్త్రీ(విధవ)ని లేకుండా చేసుకోకపోతే ఆమె బృందంలో మిగిలిపోతుంది. ఆమె బ్రతికి ఉండటం వల్ల రెండు ప్రమాదాలున్నాయి. కులం వెలుపలివానిని పెళ్లి చేసుకొని ఆమె అంతర్వివాహ పద్ధతిని అతిక్రమించవచ్చు లేదా కులం లోపలివానినే పెళ్లి చేసుకొని కులం లోపల పెళ్ళి కావలసిన అమ్మాయిలతో పోటీ పడి వారి వివాహ అవకాశాలను దూరం చేయవచ్చు. ఎలా చూసినా ఆమె కులానికి ప్రమాదకరమే. ఆమెను భర్త చితిమీద కాల్చి చంపివెయ్యకపోతే మరో విధంగానైనా లేకుండా చేసుకోవాలి.

ఇక రెండో పద్ధతి ఏమంటే జీవితకాలమంతా వితంతువుగా బ్రతకాలని ఆమెకు చెప్పటం. ఆశించిన ఫలితాన్ని సాధించాలనుకుంటే మాత్రం వితంతువుగా బ్రతకాలనటం

---

[16] **శూద్రవర్ణం ఎలా పుట్టింది.** శర్మ, ఆర్. యస్. పుట: 16.

కంటే కాల్చి చంపేయటమే మంచి పద్ధతి.” కులం శాస్వతంగా ఉండడం కోసం స్త్రీ, పురుషుల సంఖ్య సమం చేయడం కోసం సతీసహగమనం, వితంతు వంటి హేయమైన విధానాలు తెచ్చి వేల సంవత్సరాలు స్త్రీలను బాధించారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. పురుషాధిక్య విధానం వల్ల నేటికి కూడా స్త్రీ ఏదో ఒక రూపంలో బాధింపబడుతూనే ఉంది.

## 2.8 తెలుగులో బహుజన సాహిత్య భీజాలు

ఈ దేశంలో ఆధిపత్య భావజాలం అంతమొంది సమసమాజ స్థాపనే బహుజన ఉద్దేశంగా పేర్కొనడం జరిగింది. దీనిని బట్టి చూస్తే బహుజన సాహిత్యానికి పునాదులు ఎక్కడినుండి మొదలైనాయో చెప్పవచ్చు. తెలుగులో తొలి కావ్యమైన నన్నయను బహుజనులు(దళితుల) శత్రువుగా పింగళిశాంసన్ పేర్కొన్నాడు. “కృష్ణ ద్వైపాయనుండను బ్రహ్మర్షి....వేదవ్యాసుండై నిజతపోమహత్త్వంబునంజేసి బ్రహ్మచేతననుజ్ఞాతుండై యష్టాదశ పురాణంబులును ధర్మశాస్త్రార్థ తత్వంబులును జతుర్వేద వేదాంతాభిప్రాయంబులును జతుర్యుగ మహర్షి రాజవంశ చరితంబులును జతుర్వర్ణాశ్రమ ధర్మంబులును....ధన, విజ్ఞాన మయంబైన వాగ్దర్పణంబునం దేర్పడు వెలుగుచుం...”(భారతం-అవతారిక. వ: 30).

“చాతుర్వర్ణ వ్యవస్థను బలోపేతం చేయడం వ్యాసునికి, తద్వారా తనకు కర్తవ్యంగా నన్నయ భావించాడు. భారతకథలో ప్రణాళిక ప్రకారం వర్ణవ్యవస్థను స్థిరీకరింపజేయడానికి పూనుకున్నాడు. వర్ణాధికులుగా బ్రహ్మణులను, అవర్ణులుగా నిషాదులను ప్రవచింపచేశాడు. బ్రాహ్మణ వర్ణానికి సాహిత్యంలోనూ, తద్వారా సమాజంలోనూ అగ్రస్థానం కల్పించింది భారతం. వర్ణాశ్రమ ధర్మాలు చెప్పి, వాటిలో ఇమడని వారిని నీచులుగా హీన జాతివారిగా సంకర జాతివారిగా, అస్పృశ్యులుగా, నేడు వ్యవహారంలో ఉన్న సిసలైన దళితులుగా తీర్చిదిద్దాడు. అణచివేత, అస్పృశ్యతకు సాహిత్యం ద్వారా మార్గం చూపించి అణచివేసే వారికి (సవర్ణులకు) ఆదిగురువు, అణచివేతకు గురయ్యేవారికి ఆదిశత్రువు అయ్యాడు నన్నయ్య.”[17] ఒక రకంగా పిల్లి శాంసన్ అభిప్రాయం ప్రకారం వర్ణవ్యవస్థ ధర్మం నుండి విముక్తి కావడమే దళిత(బహుజన) దృక్పథంగా కనిపిస్తుంది. తెలుగు సాహిత్యంలో వర్ణ ధర్మ పరిరక్షణకు బీజం వేసింది నన్నయగా చెప్పవచ్చు.

వర్ణధర్మ పరిరక్షణకు బీజం వేసింది నన్నయ అయితే, వర్ణధర్మాన్ని నిరసించినది మాత్రం శైవ సాహిత్యం. కావున పిల్లిశాంసన్ ప్రకారం దళిత(బహుజన) సాహిత్యానికి

[17]**దళిత సాహిత్య చరిత్ర.** శాంసన్, పిల్లి. పుట:5,6.

పునాదులు శైవ సాహిత్యం నుండి మొదలైనదని పేర్కొన్నాడు. శైవ సాహిత్యం నుండి బహుజన సాహిత్యానికి పునాదులు పడ్డాయనడానికి శాంసన్ బలమైన కారణాలను పేర్కొనడం జరిగింది. "ఆరుద్ర శివకవుల వర్ణదృక్పథాన్ని గురించి ఆర్థిక అసమానతలను, అవమానకరమైన జాతి భేదాలను తొలగించే మతం కనుక అగ్రవర్ణాల వారికన్నా అడుగు వర్ణాలవారు, అట్టడుగు వృత్తులవారు బసవన్న మతంలో చేరారు. బసవన్న చెప్పింది చేస్తాడు. కుల భేదాలు లేవు గనుక మధుపయ్య అనే బ్రాహ్మణుని కుమార్తెను హరళయ్య అనే చర్మకారుడు కొడుకుకు యిచ్చి పెళ్ళి చేయతలపెట్టాడు....గొప్ప సాంఘిక విప్లవమైన వర్ణాంతర వివాహాన్ని(క్రీ.శ.1196 ఫిబ్రవరి, పన్నెండో తేదీనాడు) శివచరణులు చాలా ఉత్సాహంగా జరిపించారు. దేశంలో కల్లోలం పుట్టింది. బ్రాహ్మణ కన్యను మాదిగవాడి కొడుకు పెళ్ళాడుతాడా అని సనాతనులు ఆగ్రహోదగ్రులయ్యారు."[18] అంబేద్కర్ కులనిర్మూలన జరగాలంటే కులాంతర వివాహాలు జరగాలని 1935లో చెప్పిన వాదన 12వ శతాబ్దిలోనే మొదలవ్వడం గొప్ప మార్పుగానే చెప్పవచ్చు. పాల్కురికి రచనలలో దళిత(బహుజన) కులాలవారి ప్రస్తావన కనిపిస్తుంది.

"కుల జాగ్రగణ్య దాసుల నిలయముల
గులజులు కాక దుష్కులజులున్నారె?
లింగ సహితులయ్గణంబులను
లింగుల కాక మాదింగులున్నారె?
పరమేశ సద్భక్తి పరుల నిందించి
నరకాన్ని శిఖల చేనెరియ మార్గెదరు."(పం.చ, దీ. ప్ర.పు:127)

నేడు వర్గీకరణ సమస్యతో విభేదించుకుంటున్న మాలమాదిగల గురించి ప్రస్తావిస్తూ, మాలమాదిగలకు ఎలాంటి కుల భేదాలు లేవని పాల్కురికి సోమన ప్రస్తావించడం విశేషం. ఇలాంటి ప్రస్తావనలతో తెలుగులో బహుజన(దళిత) సాహిత్యానికి పునాదులు 12వ శతాబ్దంలో ఏర్పడినట్లుగా చెప్పవచ్చు.

12వ శతాబ్దంలో వర్ణవ్యవస్థ నిరసన అనేది సాహిత్యంగా, సామాజికంగా కనిపిస్తుంది. తదనంతరం కృష్ణదేవరాయల మాలదాసరి పాత్రలో కనిపిస్తుంది. వేమన సాహిత్యంలో కూడా బహుజన(దళిత) దృక్పథం కనిపిస్తుంది.

[18] సమగ్ర ఆంధ్ర సాహిత్యం. ఆరుద్ర. సంపుటి:1. పుట: 286.

"మాలవాని నేల మఱి మఱి నిందింప
తోలు మాంసములను తుదకు తినక
కొవ్వు తినెడివారి కులమొ గా జూడిడీ
విశ్వదాభిరామ వినురవేమ."[19]

వేమన హేతుబద్ధంగా చెప్పాడు. పశువులనుండి మాంసం వచ్చినట్లుగా, పాలు పాలద్వారా నెయ్యి వస్తుందని ఇదంతా కొవ్వు పదార్థమేనని చెప్పాడు. మాంసం తినేవాళ్ళు అస్పృశ్యులు అయితే, కొవ్వు తినేవారు కూడా అస్పృశ్యులని ఈ విధంగా బ్రాహ్మణులు కూడా అస్పృశ్యులు అవుతారని పేర్కొన్నాడు.

పోతులూరి వీరబ్రహ్మం ఏకంగా మాలమాదిగలు రాబోవు రాజ్యాధిపతులు అవుతారని కితాబిచ్చాడు.

"బ్రాహ్మణులు మాదిగలు వాదమాడేరండి
వాదమున మాదిగల మాట చెల్లేనండి
మాల మాదిగలకు మంచి యోగంచొచ్చు
దేశంబు పాలించు దొరలుగా మారేరు"(వీరబ్రహ్మంగారి అమృత వాక్కులు)

ఈ విధంగా ప్రాచీన సాహిత్యంలో దళిత(బహుజన) ప్రస్తావన కనిపిస్తుంది.

ఆధునిక సాహిత్యంలో పిల్లిశాంసన్ అభిప్రాయం ప్రకారం గురజాడ, మంగిపూడి వేంకటశర్మలను దళితసాహిత్య మార్గదర్శకులుగా పేర్కొన్నాడు. కులాధిపత్యాన్ని గురజాడ నిరసిస్తూ...

"మంచి చెడ్డలు మనుజులందున
యెంచి చూడగ, రెండెకులములు
మంచియన్నది మాలయైతే
మాలనే అగుదున్"[20]

ఈ విధంగా సమాజంలో మంచి, చెడు అనేవి మాత్రమే ఉండాలి కానీ, కులాలు ఉండరాదని పేర్కొన్నాడు. మంగిపూడి వేంకటశర్మ 'నిరుద్ధభారతం' అనే కావ్యంలో దళితుల(బహుజనుల) పట్ల అణచివేతను నిరసించాడు.

---

[19] **దళిత సాహిత్య చరిత్ర.** శాంసన్, పిల్లి. పుట: 26.

[20] **గురజాడ రచనలు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. పుట: 25**

జాతీయోద్యమ సమయాన గరిమెళ్ళ సత్యనారాయణ బ్రిటీష్ పరిపాలనను నిరసిస్తూ 'మాకొద్దీ తెల్లదొరతనము' రాస్తే, కుసుమ ధర్మన్న ఈ దేశంలో ఉన్న కులాధిపత్యాన్ని నిరసిస్తూ 'మాకొద్ది నల్లదొరతనం' రాశాడు. హరిజన శతకం కూడా రాశాడు. ఉన్నవ లక్ష్మీనారాయణ కులదోపిడి గురించి 'మాలపల్లి' నవల రాశాడు.

ఇప్పటివరకు సాహిత్యంలో అణచివేతలనుండి విముక్తి మార్గంలో నడిచే ఆనవాళ్ళు మాత్రమే ఎక్కువగా కనిపించాయి. కానీ జాషువా కాస్త లోతుగా పూర్తిస్థాయి సమస్యలను 'గబ్బిలం' అనే ఖండకావ్యం ద్వారా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు.

"ముసలివాడైన బ్రహ్మకు బుట్టినారు
నలువురు కుమారులనుట విన్నాముగాని
పసరముకన్న హీనుడభాగ్యుడైన
యైదవ కులస్థుడెవరమ్మా! సవిత్రి"[21]

అని అంటరానితనం పుట్టుక గురించి పేర్కొంటూ వర్ణవ్యవస్థను నిలదీశాడు జాషువా. దళిత(బహుజన) భవిష్యత్ సాహిత్యానికి మార్గనిర్దేశకుడిగా జాషువాను పిల్లిశాంసన్ పేర్కొన్నాడు. "జాషువా దళిత సాహిత్యం సమకాలీన కవులకు, అనంతర కవులకూ మార్గదర్శకమైంది. దళిత సమస్యపై జాషువా స్పందించిన తీరును అనంతర కవులు ఒక్కొక్కరు ఒక్కో కోణంలో స్పృశించారు. పద్య రచనలోనూ, భావవ్యక్తీకరణలోనూ, జాషువా మార్గంలో దళిత సాహిత్యం స్పృశించారు. జాషువా సమకాలీనులు ఎక్కువమంది అస్పృశ్యతను నిరసించారు. దళితులకు సామాజిక సమానత్వం కావాలని, రావాలని కాంక్షించారు. కొందరు జాషువాకన్నా పదునుగా సాహిత్యం సృష్టించే ప్రయత్నమూ చేశారు. జాషువా రచనా రీతిలోనూ భావనలోనూ పయనించిన దళిత కవుల సాహిత్యం పరిశీలించడమైంది"[22]. తెలుగు సాహిత్యంలో ప్రత్యేకమైన దళిత(బహుజన) సాహిత్యంగా 1990 తర్వాత ఒక ఉద్యమంగా అవతరించినప్పటికీ, ఇందుకు గల మూలాలు శైవ సాహిత్య కాలంలోనే ఆరంభం అయ్యింది.

[21] జాషువ రచనలు. జాషువ. పుట: 35

[22] దళిత సాహిత్య చరిత్ర. శాంసన్, పిల్లి. పుట:96.

## 2.8.1 బహుజన సాహిత్య ఆవిర్భవ నేపథ్యం

భోగోళిక సమాజంలో ఆదిమ కాలాన మానవులు మిగతా జీవులవలె సంచార జీవితాన్ని గడిపారు. ఆకలి తీరడం కోసం బలమైన జీవి, బలహీన జీవులను వేటాడేవి. వేటనే జీవనాధారంగా ఉన్న సంచార జంతుజాతిలో ఒకటైన మనుషులు, తన తెలివితేటలతో మిగతా జీవులకంటే భిన్నమైన వైవిధ్యతను కనబరిచారు. "చింపాంజి నుండి మానవుడిగా మారిన క్రమం, జంతువులను వేటాడుతూ బ్రతికిన క్రమం మనం చూడవచ్చు. పాతరాతి యుగం, కొత్తరాతి యుగం, రాతి పనిముట్లు ఉపయోగించి బ్రతకడం మనం చూడవచ్చు. ఈ గ్రామీణ సమాజం వ్యవసాయంలో అధిక ఉత్పత్తి సాధించి పట్టణీకరణ చెందడాన్ని చూడవచ్చు"[23]. మానవులు జంతువులను వేటాడడంలో ఆయుధాలు ఉపయోగించడం, నిప్పును కనుకొని కాల్చిన మాసం తినడంవంటి రకరకాల ప్రయోగాలు చేయడం మొదలుపెట్టారు. ఈ విధంగా కొనసాగుతున్న క్రమంలో మనుషులు వ్యవసాయం చేయడం మొదలు పెట్టారు. మనుషులకు వ్యవసాయం చేయడం మొదలు పెట్టినప్పటినుండి స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడానికి అవకాసం కలిగింది. స్థిర నివాసంతో పాటు ప్రకృతిని సొంతం చేసుకునే పరిణామం కూడా చోటుచేసుకుంది. మిగతా జీవులకంటే భిన్నమైన ఆలోచనలతో మానవులు ఒక కొత్త నాగరిక సమాజాన్ని ఏర్పరచుకున్నారు. గుంపులుగుంపులుగా ఉంటున్న వారందరు అక్కడి ప్రాంతీయ పరిస్థితుల ప్రభావంతో ప్రత్యేక సంస్కృతీ, సంప్రదాయాలను ఏర్పరచుకున్నారు. సంచార జీవనం నుండి సమూహంగా స్థిరనివాసం ఏర్పరచుకున్న మానవులు వస్తు మార్పిడి విధానంతో ఒకరి అవసరాలు ఒకరు తీర్చుకుంటూ సంతోషంగా జీవనాన్ని గడిపారు. మనిషి జీవితం ఇంతటితో తృప్తి పడలేదు. ఇప్పటివరకు మనిషి స్వభావాన్ని చూస్తే ఆకలి, నివాసం అనే అవసరాలు తీరడం కోసం పరితపించి కష్టపడే విధానం మాత్రమే మనకు కనిపించింది. ఆకలి కోసం వేటాడే జీవులు కూడా ఇతర జీవుల్ని వేటాడే విధానమే కాని, ఒకే జాతి జీవులు తమ జాతి జీవులపట్ల మమకారం కలిగి ఉండడమనేది సహజంగా కనిపిస్తుంది. ఒకే జాతికి చెందినవారిపై పైచేయి సాధించి, ఇబ్బందులకు గురిచేసి తాము సుఖంగా బ్రతకాలనే ఆధిపత్య ధోరణి మనుషులలో

[23] మనుస్మృతి. బత్తుల, సత్య. పుట. 35.

చిగురించింది. మనుషిని మనిషి జయించాలనే ఆలోచన మొదలైంది. అప్పటినుండి రకరకాల ఆయుధాలు కలిగిన బలమైన తెగలు బలహీనమైన తెగలపై దాడి చేయడం మొదలు పెట్టినవి. ఈ విధానమే రాజరిక వ్యవస్థకు దారి తీసింది. బలమైన తెగలే రాజులుగా చెలామణి చేస్తూ స్థానికులను లొంగతీసుకున్నారు. అంతటితో ఆగక రాజులుగా చెలామణి అవుతున్నవారందరు రాజ్య విస్తరణ కోసం ఒకరిపై ఒకరు నిరంతరం యుద్ధాలు చేసుకున్నారు. రాజులపాలనకు అనుకూలంగా బ్రతకడమేతప్పా స్థానికులకు ఎలాంటి గత్యంతరం లేకపోయింది. ఈ ప్రపంచంలో స్థానికంగా జీవిస్తున్న ప్రజలు వేల సంవత్సరాలు బానిసలుగా దుర్భర జీవితాన్ని గడిపారు. భారతదేశంలో రాజులుగా చెలామణి అయినవారి సంస్కృతిని, భాషను దేవాలయాల రూపంలో, సాహిత్య రూపంలో జాతీయం చేయడం జరిగింది. ఈ ఆధిపత్యాన్ని సమర్థించే సాహిత్యానికి ప్రోత్సాహం ఎక్కువగా ఉన్నది. సమానతకు సంబంధించి పాల్కురికి, అన్నమయ్య, వేమన వంటివారి రచనలు చాలా తక్కువగా కనిపిస్తాయి. ఒక వర్గానికి చెందిన వారి యొక్క ఆధిపత్యం ఎల్లప్పుడూ ఉండాలనే దురుద్దేశంతో బ్రాహ్మణులు వర్ణవ్యవస్థను సృష్టించారు. వర్ణ వ్యవస్థ కారణంగా ఈ దేశంలో అధికంగా ఉన్న శూద్ర, అతిశూద్ర వర్ణాల ప్రజలు వేల సంవత్సరాలుగా చిత్రహింసలకు గురవుతున్నారు. ఆధునిక యుగంలో వర్గాధిపత్య ధోరణిని రూపుమాపడానికి పూలే, పెరియార్, అంబేద్కర్ వంటి మహానీయులు ఎంతో కృషి చేశారు. వీరి కృషి ఫలితంగా స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగం ప్రకారం సమానత్వానికి చట్టబద్ధత కల్పించారు. సమానత్వానికి చట్టబద్ధత కల్పించి దాదాపు డెబ్బై సంవత్సరాలు అవుతున్నప్పటికీ దేశం నలుమూలల వర్ణ వ్యవస్థతో కూడిన వర్గాధిపత్య దాడులు ఇప్పటికీ అడుగడుగున జరుగుతూనే ఉన్నాయి.  నేటికి అస్పృస్యతగా భావించేవారు కాలుమీద కాలువేసుకున్న, ఎదురు మాట్లాడిన, చెప్పినపని చేయకున్నా, గుడిలో అడుగు పెట్టిన, ఎక్కువ మార్కులోచిన, గణంగా పెళ్ళి చేసుకున్నా, గుర్రం ఎక్కినా, ఊరిలో అంబేద్కర్ విగ్రహాలు పెట్టిన, అగ్రకులాల వారి బండి ఓవర్టేక్ చేసినా, కులాంతర వివాహాలు చేసుకున్న దాడులకు, హత్యకు గురైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. నేటి కంప్యూటర్ యుగంలో కూడా ఇంకా ఆత్మగౌరవం కోసం పోరాడాల్సిన దుర్భర పరిస్థితులున్నాయి. ఈ దేశంలో వర్గాధిపత్యం అంతమొంది, సమతా

భావనను కలిగినప్పుడే దేశం అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తుంది. ఈ ఆశయ సాధనకోసం ఆవిర్భవించినదే బహుజన సాహిత్యం.

## 2.8.2 దళిత నుండి బహుజన వరకు జరిగిన పరిణామ క్రమం

తెలుగు సాహిత్యంలో దళితులు అంటే ఎవరు?, బహుజనులు అంటే ఎవరు? అనేది చర్చనీయాంశంగా మారింది. ముందుగా తెలుగు సాహిత్యంలో దళిత సాహిత్య ఆవిర్భావ కాలంలో(90 దశకంలో) ఎవరు దళితులు అనే విషయంపై విస్తృత చర్చ జరిగింది. ఈ చర్చపై భిన్నమైన వాదనలు వెలుగులోకి వచ్చినాయి. పలువురి భిన్నమైన వాదనలను ఎస్వీ సత్యనారాయణ గారి సంపాదకత్వంలో 'దళితవాద వివాదాలు' అనే పేరుతో ముద్రించారు. ఇందులోని వ్యాసాలూ దళిత, బహుజన అనే భావనను సాహిత్య పరంగా ఎలా చూడాలనే కోణాన్ని స్పష్టంగా అవగతం చేస్తుంది. ఎవరు దళితులు అనే చర్చలో భాగంగా సతీష్ చందర్ గారి అభిప్రాయం ప్రకారం "వాడ దళితుడి కష్టసుఖాలు ఊరి దళితుడికెలా తెలుస్తాయి?"[24] అని పేర్కొన్నాడు. సతీష్ చందర్ గారి అభిప్రాయం విస్తృత చర్చకు దారి తీసింది. ఈ వాదన ప్రకారం బి.సి. లు దళితులు కారని కొందరు పేర్కొనగా, మరికొందరు బి. సి. లు కూడా దళితులని సమర్థించిన వాళ్ళు ఉన్నారు. మరికొందరి అభిప్రాయం ప్రకారం బి. సిలు సమాజంలో తమకు జరుగుతున్న అవమానాలను దాస్తున్నారని, వాళ్ళ సమస్యలు కూడా బయటికి చెప్పుకోవాలని పేర్కొన్నారు. బి. సిల గురించి కవిత్వం రావలసిన అవసరం ఉందంటూ శిఖామణి గారు ఇలా పేర్కొన్నారు. "అవమానాల దొంతర నుంచి ఆవిర్భవించిన బి. సి కవులు, విమర్శకులు తమలోని పులుపును చంపుకోవాలి. గాయాలను ధైర్యంగా బయట పెట్టగలగాలి."[25] అనే వాదన కూడా వెలుగులోకి వచ్చింది.

మరికొందరు కవులు దళితులనగా కేవలం ఎస్.సి., ఎస్.టి., బి.సిలు మాత్రమే అని పేర్కొన్నారు. దళితులు పోరాడుతున్నది హిందూ కులతత్వం మీద అనీ వాళ్ళు కూడా హిందువులేనని మరచిపోకూడదు. వాళ్ళు కోరుతున్న సమానత్వం అంతిమంగా హిందువుల్లో కులరాహిత్యానికి దారి తీయాలి. ఐదు వర్ణాలు ఐక్యం సాధించాలి.....ముస్లింలు

---

[24] దళితవాద వివాదాలు. సత్యనారాయణ, ఎస్వీ(సంపా). పుట: 71.

[25] దళితవాద వివాదాలు. సత్యనారాయణ, ఎస్వీ(సంపా). పుట: 88.

ఎదుర్కొంటున్నది అభద్రతే గానీ విచక్షణను కాదు.” అనే వాదనను కొప్పర్తి వంటి కవులు పేర్కొంటూ దళితులనగా కేవలం ఎస్.సి., ఎస్.టి., బి.సిలు మాత్రమేనని దళితుల సమస్యలు ముస్లింల సమస్యలు ఒక్కటి కావని, దళితులది అవమానంతో కూడిన సమస్య అయితే, ముస్లింలది కేవలం అభద్రత మాత్రమేనని పేర్కొన్నారు. కవి ఇక్బాల్ చంద్ గారు ముస్లింలను ‘ఆరో వర్ణం’ పేర్కొనడం గమనార్హం.

భారత దేశంలో పీడనకు గురవుతున్నవారందరూ కూడా దళితులు అవుతారనే భావనను ఓల్గా, వసంత కన్నాభిరాన్, కల్పన కన్నాభిరాన్ ఒక్క మాటలో చెప్పారు. “కుల, మత, పురుషాధిపత్యపు అణచివేతపై చైతన్యంతో పోరాటం చేస్తున్న వారందరూ దళితులే.” అని పేర్కొన్నారు. దీని ప్రకారం దళితులు అంటే కేవలం ఎస్సీ, ఎస్టీలు మాత్రమే కాదనేది తెలుస్తుంది. “అస్పృశ్యత, అణచివేత, దోపిడి కేవలం సంఘ బహిష్కృతులు, మూలవాసులకు మాత్రమే ఉంది. వీటిలో అస్పృస్యతను మినహాయించి అణచివేతకు గురైన మిగిలిన మూలవాసులు(బహుజనులు) సృష్టించే సాహిత్యమూ దళిత సాహిత్యంగా విశ్వరూపాన్ని సంతరించుకుంది. బహుజనులు తమ బాధల నిరసనలతోపాటు, అస్పృశ్యతనూ నిరసిస్తూ సాహిత్యం సృష్టిస్తున్నారు. అదే దళిత సాహిత్యం”[26]. పిల్లి శాంసన్ బీసీలను బహుజనులు అని, వారి బాధలను తెలిపేది దళిత సాహిత్యం అని పేర్కొనడం ఇక్కడ కొంత గందరగోళానికి గురిచేస్తుంది. ఇక్కడ స్పష్టమైన అభిప్రాయం కనిపించడం లేదు. ఎవరు దళితులు అనే చర్చ విస్తృతంగా జరిగిన రోజుల్లోనే కొందరు బహుజన వాదం గురించి కూడా ప్రస్తావన చేసిన సందర్భం కూడా మనకు కనిపిస్తుంది. శివసాగర్ గారు బహుజన సాహిత్యం గురించి ఇలా పేర్కొన్నాడు. “నేడు దళిత శిబిరంలోనూ దాన్ని బలపరిచేవారిలోనూ చర్చ జరుగుతుంది. దళితులంటే ఎవరు అనే ప్రశ్నకు ఎన్నోరకాల జవాబులోస్తున్నాయి. దళితులంటే 1. అంటరానివాళ్ళు, 2. ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ, స్త్రీలు, 3. అంతరానివాళ్ళతోబాటుగా చాకలి, మంగలి తదితర చిన్న కులాలు, 4. అణచివేతకు గురైన ప్రతి ఒక్కరూ దళితులే. ఇలా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వీరందరితో వచ్చే సాహిత్యాన్ని దళిత సాహిత్యం అనడం కంటే ‘బహుజన సాహిత్యం’ అని అనడం మంచిదని

---

[26] దళిత సాహిత్య చరిత్ర. శాంసన్, పిల్లి. పుట:03.

కొందరి అభిప్రాయం."[27] అని పేర్కొన్నాడు. 90 దశకంలో బహుజన సాహిత్యం అనే భావన గురించి కొందరు ప్రస్తావన చేశారు కానీ అప్పట్లో దళిత అనే భావన వెలుగులోకి వచ్చినంతగా బహుజన అనే భావన వెలుగులోకి రాలేకపోయింది. 1998వ సంవత్సరంలో 'మొగి' అనే పేరుతో నల్గొండకు చెందిన 'గోసంగి నీలి సాహితీ' ప్రచురణతో దళిత బహుజన కవిత్వం వెలుగులోకి వచ్చింది. 'బహుజన హితాయ బహుజన సుఖాయ' అని బహుజన పదాన్ని బుద్ధుడు మొదట ప్రయోగించాడు. సుఖంగా లేని అధిక సంఖ్యాకులు సుఖ సంతోషాలతో జీవించాలని దీనర్థం. ఆ కాలంలో బుద్ధుడు కేవలం బీసీలను దృష్టిలో ఉంచుకొని చెప్పింది కాదని తెలుస్తుంది. ప్రస్తుత కాలంలో అవమానాలు, అణచివేతలకు గురవుతున్న అత్యధికులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలను ఐక్యం చేయాలని కాన్షీరాం సంకల్పించాడు. బుద్ధుని బహుజన సూత్రం ఆధారంగా పూలే, అంబేడ్కర్ లాంటి మహనీయుల ఆశయాలు ఎజెండాగా "1984, ఏప్రిల్ 14వ తేదీన భారతదేశంలో బహుజన సమాజ్ పార్టీ ఏర్పడిన తర్వాత సామాజికరంగంలో బహుజనులు అనే భావన బాగా వ్యాప్తిలోకి వచ్చింది. మనువాద వ్యవస్థ వల్ల కష్టనష్టాలకు గురైన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులతో పాటు, మతపరంగా అల్పసంఖ్యాకవర్గాలైన సిఖ్ఖు, ముస్లీం, క్రైస్తవులు, పార్శీలు, బౌద్ధులంతా బహుజనులవుతారని 'బహుజన సమాజ్ పార్టీ' తమ పార్టీ ప్రణాళికలో ప్రకటించింది. సమాజంలో వీళ్ళంతా సుమారు 85 శాతం మంది ఉన్నారనీ, అయినా 15 శాతం కూడా లేని అగ్రవర్ణ హిందూవులు రాజకీయాధికారాన్ని చెలాయిస్తూ బహుజనుల్ని అన్ని రంగాల్లోను అణచివేతకు గురిచేస్తున్నారనే భావాల్ని ప్రచారం చేసింది"[28]. రాజ్యాధికారం ఆశయంతో తెలుగు రాష్ట్రాల్లోకి బహుజన అనే భావన తెలుస్తుంది. సాహిత్య పరంగా దళిత అనే భావన నుండి బహుజన అనే భావనకు ఎలా పరిణామం జరిగిందో జి. లక్ష్మీ నరసయ్య స్పష్టంగా పేర్కొన్నారు. దళిత వేరు, బహుజన వేరు కాదు. బహుజనుల్లో దళిత కూడా ఒక భాగం. బహుజన ఉద్యమం అంటే మొత్తం ఎస్సీలూ, ఎస్టీలూ, బీసీలూ, మైనారిటీలూ కలిసి జరిపే ఉద్యమం అని ఈనాటి బహుజన వాదుల అవగాహన. ఈ సామాజిక శ్రేణులు సాహిత్యంలో సాగించే ఆచరణ బహుజన

[27] దళితవాద వివాదాలు. సత్యనారాయణ, ఎస్వీ(సంపా). పుట: 103.

[28] బహుజన సాహిత్య దృక్పథం. వెంకటేశ్వరరావు, దార్ల. పుట: 13

సాహిత్యోద్యమం అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో 1980ల నుంచీ 2000 వరకూ కుల, మత పీడితులందరూ దళితులే అనే అవగాహన నడిచింది. కారంచేడు ఉద్యమంలో భాగంగా సాగిన దళిత మహాసభ ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీలంతా దళితులే అని నిర్వచించింది. ఈ మేరకు ఎస్సీలయిన కత్తి పద్మారావు, బొజ్జా తారకంలతో పాటు బీసీ అయిన భీరం మస్తాన్ రావూ, ఇంకా మైనారిటీలకు చెందిన నాయకులు దళిత మహాసభ నాయకులుగా వున్నారు. అయితే ఆ తరవాతి కాలంలో కంచ ఐలయ్య లాంటి మేధావులు ఈ అందరినీ కలిపి ఓకే మాటగా దళిత బహుజన అని పిలవడం మొదలు బెట్టారు. దళిత బహుజన అని పలికడంకంటే, అందరినీ కలిపి బహుజనులని పిలుచుకోవడమే సరైనదని ప్రస్తుత అవగాహన. బుద్ధుడు తాత్విక అర్థంలో సంఖ్యాత్మకంగా వాడిన 'బహుజన హితాయ, బహుజన సుఖాయ' నుంచి కాన్షీరాం అభివృద్ధి చేసిన 'బహుజన అధికారం' అనే రాజకీయ అర్థం రీత్యా కుల,మత వివక్షలకు గురయ్యే పై శ్రేణులందరినీ 'బహుజన' అని పిలవడమే సరైనదని ఎక్కువ మంది ఆలోచనా పరులూ, మేధావులూ చేసిన వాదన సాధారణ ఆమోదం పొందింది. కనుక తెలుగు సమాజంలో పీడిత కులాలవారు, మైనారిటీ మతాల ప్రజలు కులవ్యవస్థ కారణంగా, హిందూ మత వ్యవస్థల కారణంగా ఎదుర్కొంటున్న వివక్షకు వ్యతిరేకంగా సాగిస్తుతున్న ఉద్యమాన్ని ముందు 'దళిత' ఉద్యమమనీ, తరవాత 'దళితబహుజన' ఉద్యమం అనీ, ప్రస్తుతం 'బహుజన' ఉద్యమం అనీ వ్యవహరిస్తున్న విషయం మనం గుర్తించాలి.

ఇవే దశలూ, పరిణామాలు పీడిత కులాల సాహిత్యోద్యమంలో కూడా చోటుచేసుకున్నాయి. సాహిత్య విమర్శకు, సిద్ధాంతానికి కూడా ఇది వర్తిస్తుందని వేరే చెప్పక్కర్లేదు. ఉదాహరణకు 1992లో ఏర్పడిన 'దళిత రచయితల కళాకారుల మేధావుల ఐక్యవేదిక' ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రచయితల ఐక్యవేదికగా పనిచేసింది. దీని నాయకుల్లో సభ్యుల్లో ఈ శ్రేణులన్నింటినుంచీ ప్రాతినిధ్యం ఉంది. "సమస్త కుల, మత, వర్గ వివక్షతలకూ, అసమానతలకూ, బ్రాహ్మణ వాదానికీ, మనుధర్మానికి వ్యతిరేకంగా పోరాడుతుంది. చార్వాకులు మొదలుకొని బుద్ధుడు, వేమన, పూలే, అంబేడ్కర్ ల వారసత్వాన్ని స్వీకరిస్తుంది" అని ఈ సంస్థ మ్యానిఫెస్టోలో ప్రకటించారు. ఇదే ధోరణిలో తరవాతి కాలంలో 'దళిత

బహుజన సాహిత్య వేదిక,' 'బహుజన రచయితల సంఘం', 'బహుజన రచయితల వేదిక', 'బహుజన సాహిత్య కచ్చీరు', లాంటి అనేక సాహిత్య సంఘాలు ఏర్పడ్డాయి. నిజానికి సాహిత్య రంగంలో మాదిగ సాహిత్యం, బీసీ సాహిత్యం, ముస్లింవాద సాహిత్యం, ఎస్టీల సాహిత్యం లాంటి బహుజన శ్రేణుల ప్రత్యేక పాయలు కూడా వచ్చినప్పటికీ అవన్నీ బహుజన సాహిత్య ప్రవాహంలోనే విభిన్నంగా కొనసాగుతున్నాయి. అంటే వివిధ బహుజన శ్రేణులు తమ తమ ప్రత్యేక ఆకాంక్షల్నీ, సవాళ్ళనీ వ్యక్తం చేస్తూనే పైన పేర్కొన్న సాధారణ బహుజన తాత్వికతను అవి పంచుకొంటున్నాయి."[29]

తెలుగురాష్ట్రంలో కారంచేడు హత్యలు మొదలుకొని, అస్పృస్యత, అసమానతలు, అవమానాలవంటి సంఘటనలను బహుజనులు నేటికి(2018 వరకు) కూడా ఎదుర్కొంటున్నారు. కాబట్టి తెలుగు రాష్ట్రంలో కూడా బహుజనులు ఏకమై సమానత్వాన్ని సాధించుకోవలసిన అవసరం ఉన్నది. ఈ క్రమంలోనే కాన్షీరాం బహుజన ఉద్యమాన్ని విస్తరించుటకై పూనుకొని "బిఎస్పిని దక్షిణ భారతదేశంలో వ్యాపింప చేయాలనే ఉద్దేశంతో 1988 – 89లో తెలుగు నేలపై కాన్సీరాం ప్రారంభించాడు"(చంద్రయ్య, గోపని. 2018: 28). ఈ విధంగా తెలుగురాష్ట్రంలో బహుజనోద్యమం ఆవిర్భవించింది.

## 2.9 భారతదేశం బహుజన సాహిత్యం – సంక్షిప్త వివరణ

భారతదేశానికి వలసగా వచ్చిన ఆర్యులు ఈ దేశాన్ని ఆక్రమించుకోవడం జరిగింది. ఈ ఆధిపత్యం కొనసాగింపుగా ఉండాలనే భావనతో దైవాంశంగా చాతుర్వర్ణ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. క్రమంగా శ్రామికవృత్తుల వారిని కులాలుగా విభజించారు. అప్పటి నుండి కులాధిపత్యం చెలాయించారు. వర్ణ, కుల ఆధిపత్య ధోరణి దేశమంతా వ్యాపించడం జరిగింది. "దీని కారణంగా సకల అవమానాలకు, అత్యాచారాలకూ, దుర్మార్గమైన హింసకూ గురైన దళితులు దేశవ్యాప్తంగా కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించారు. ఎప్పటికప్పుడూ ఉద్యమిస్తూనే ఉన్నారు. దాంతోపాటు సాహిత్యాన్ని సృష్టించారు. సృష్టిస్తూ వున్నారు. ధర్మం పేరుతో, హిందూత్వం పేరుతో సాగుతున్న అమానవీయ ఆచారాలకు వ్యతిరేకంగా లోకాయుత, చార్వాక, బౌద్ధ, జైన దర్శనాలు తిరుగులేని పోరాటాలు సాగించాయి.

[29] https://kolimi.org దళిత బహుజన సాహిత్య విమర్శ. జి. లక్ష్మీ నరసయ్య.

వేదాలనూ, వేద సాహిత్యాన్నీ ఎదుర్కొని వేల సంవత్సరాలు తమ తర్కాన్ని సజీవంగా వుంచగలిగాయి. బౌద్ధం సంస్కృత భాష ఆధిపత్యాన్ని ధిక్కరిస్తూ ప్రజల భాష అయిన పాళీభాషలో ఎంతో సాహిత్యాన్ని సృజించింది. ....ఆనాటి నుండీ ఆధునిక దళిత సాహిత్య దశవరకు అనేక పద్ధతుల్లో దళిత సాహిత్యం వచ్చింది. రామానుజుడు, స్వామి రామానంద, శ్రీ చైతన్య, బసవేశ్వరుడు, కబీర్, నానక్, చోఖమేళుడు మొదలైనవారు భక్తి ఉద్యమకారుల్లో ప్రముఖులుగా కన్పిస్తారు. దక్షిణ భారతదేశంలో శైవ సంప్రదాయంలో దళితులు భక్తులుగా కీర్తించబడ్డారు. ఉత్తర భారత దేశంలోనూ, దక్షిణాది రాష్ట్రాలలోనూ వచ్చిన దళిత ఉద్యమంపైనగానీ, దళిత సాహిత్యోద్యమాలపైనగానీ మన రాష్ట్రంలోనూ అంబేద్కర్ నాయకత్వంలో నడిచిన దళిత ఉద్యమం ప్రభావం ఎంతగానో ఉంది. మహారాష్ట్రలో నడిచిన సాహిత్యోద్యమం ప్రభావంతోనే మిగతా భాషల్లో దళిత సాహిత్యం అభివృద్ధి చెందిందని చెప్పవచ్చు."[30] ఈ విధంగా వర్ణ, కులాధిపత్యం మొదలైన క్రమంలోనే, ఈ ఆధిపత్యాన్ని నిరసించే ఆనవాలు కూడా ప్రాచీనం నుండే కనిపిస్తున్నాయి. ప్రధానంగా దేశవ్యాప్తంగా ఈ దళిత(బహుజన) సాహిత్యానికి అంబేద్కర్ దృక్పథం మూలమనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. ఈ దేశంలో బహుజన సాహిత్యానికి సంబంధించిన సాహిత్యాన్ని సంక్షిప్తంగా తెలుసుకోవలసిన అవసరం ఉంది.

### 2.9.1 మరాఠి బహుజన సాహిత్యం

"దళిత(బహుజన) ఉద్యమానికి మార్గ నిర్దేశంగా మనకు మహారాష్ట్ర కనిపిస్తుంది. అందుకుగల కారణాలు లేకపోలేదు. ఎందుకనగా మహాత్మ జ్యోతిరావుపూలే, అంబేద్కర్‌లు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికోసం అహర్నిషలు పాటుపడిన మహానుభావులు మహారాష్ట్రలోనే జన్మించడం ఒక ప్రత్యేకత. అంతవరకు బహుజనుల మీద సానుభూతిపరమైన ఉద్యమమే నడిపిన వ్యక్తులు ఎంతోమంది ఉన్నారు. కానీ, పూలే, అంబేద్కర్‌లు సమాజంలో ఉన్న ప్రతి వనరులపట్ల అందరికీ సమాన హక్కులుండాలని పాటుపడ్డారు. బారతదేశంలో బహుజన సాహిత్యానికి పునాదులు ఏర్పడ్డవి మహారాష్ట్రలోనే. "1956 డిసెంబర్‌లో దళిత రచయితల మహాసభను డాక్టర్ అంబేద్కర్ అధ్యక్షతన జరపాలని నిర్ణయం అయ్యింది. 1956 డిసెంబర్ 6వ తేదీన డాక్టర్ అంబేద్కర్ ఆకస్మికంగా మృతి

[30] తెలుగు మరాఠీ దళిత కవిత్వం. శిఖామణి. పుట. 25,26.

చెందడంతో మహాసభ రద్దయింది. ప్రభుద్ధ భారత్. 18.01.1958లో బొంబాయిలో మహారాష్ట్ర దళిత సాహిత్య సంఘం ఆధ్వర్యంలో దళిత రచయితల మహాసభ జరిగింది."[31]

ఈ విధంగా మొదట అంబేద్కర్ ఉన్నప్పుడే బహుజన సాహిత్యాన్ని ప్రారంభించాలనే ఆలోచనలు ఉన్నట్లు తెలుస్తుంది. తను అకాలమరణం చెందడంతో రెండేళ్ళ తర్వాత దళిత రచయితల మహాసభ ఏర్పడింది. మొదటగా దళిత(బహుజన) దృక్పథం అంబేద్కర్ ఆలోచనతో కూడుకొన్నదిగా మనకు కనిపిస్తుంది.

మరాఠీ సాహిత్యంలో బాబూరావు బాగుల్ అనే రచయిత 'నేను కులాన్ని రద్దుచేసుకొంటే' అన్న కథల సంపుటాన్ని తీసుకువచ్చాడు. ఈ కథలు మహారాష్ట్రలో పలువురిని కలకలం సృష్టించింది. అన్నభావుసాథే, శంకరరావు ఖారత్ వంటివారు కూడా దళిత సాహిత్యానికి మంచి కృషి చేస్తున్నారు. తర్వాత దళిత పాంథర్స్ ఉద్యమం సాహిత్యంగా, సామాజికంగా ప్రభావితం చేసింది. "దళిత రచయితలు కేవలం అన్యాయాలకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే కవిత్వం రాస్తే మాత్రమే చాలదన్న అభిప్రాయానికి వచ్చారు. అమెరికాలోని నల్లజాతి ఉద్యమం, వారి సాహిత్యం కూడా ఈ చర్చల్లో వచ్చేవి. వీరంతా అమెరికాలో నడుస్తున్న బ్లాక్ ఫాంథర్స్ ఉద్యమం పట్లా, ఆ ఉద్యమకారులు సృష్టించిన సాహిత్యం పట్లా ఎంతగానో ఆకర్షితులయ్యారు. ఫలితంగా నామ్‌దేవ్ ఢస్సాల్, అర్జున్ డాంగ్లే, జె.విపవార్‌ల చొరవలో 1972, జూలై 9వ తేదీన బొంబాయిలో 'దళిత ఫాంథర్స్' ప్రారంభమైంది."[32] ఈ విధంగా మహారాష్ట్రలో దళిత(బహుజన) ఉద్యమం విస్తృతంగా రావడం జరిగింది.

### 2.9.2 కన్నడ బహుజన సాహిత్యం

మహారాష్ట్ర దళిత సాహిత్యాన్ని ఆదర్శంగా తీసుకొని కన్నడంలో కూడా దళిత సాహిత్యాన్ని సృష్టించారు. 1970లో ఏర్పాటు చేసిన దళిత సంఘర్షణ సమితి నాయకులు కార్యకర్తల్లో ఎక్కువ మంది కవులే ఉండేవారు. కన్నడ దళిత సాహిత్యంలో మూడు రకాల అంశాలు మనకు కన్పిస్తాయి. "1.వేదాలు మత గ్రంథాలమీద నిరసన, దళితుల స్థితికీ, వారిపైన జరుగుతున్న అన్యాయాలకీ అవే కారణమన్న ఆగ్రహం దళిత కవులు, సాహిత్యకారులు వ్యక్తం చేశారు. 2. గ్రామీణ ప్రాంతాల్లో వేళ్ళానుకొని వున్న

---

[31] తెలుగు మరాఠీ దళిత కవిత్వం. శిఖామణి. పుట. 80.

[32] తెలుగు మరాఠీ దళిత కవిత్వం. శిఖామణి. పుట: 67.

కులభూస్వామ్యం మీద తిరుగుబాటు ఆగ్రహం. 3. ప్రేమ కవిత్వం."[33] ఈ విధంగా కన్నడ బహుజన సాహిత్యం బాగానే వచ్చింది. అగ్రకుల ఆధిపత్యంపై వ్యతిరేకత అధికంగా కనిపిస్తుంది. చెన్నన్నవాలీకర్ రాసిన 'ధావేహకువరు' నాటకం, సిద్ధలింగయ్య కవి రాసిన 'సానిరారునదిగళు', గంగారామ్ చండాల కవి రాసిన 'వెట్టికార్మికుడు', దేవనూర మహాదేవ రాసిన 'బదలాల', 'అనూస' కథలు ఎంతో ప్రాచుర్యాన్ని పొందాయి. ఈ విధంగా బహుజన సాహిత్యం కన్నడంలో వచ్చింది.

## 2.9.3 తమిళ బహుజన సాహిత్యం

తమిళంలో పూర్తిగా అంబేద్కర్ ఆలోచన విధానంతో కూడిన దళిత(బహుజన) సాహిత్యం మొదటగా రాలేకపోయింది. జాతీయోద్యమ ప్రభావంతో, గాంధీ ప్రభావంతో, వామపక్షాల ఆలోచనలతో కూడిన దళిత రచనలే కనిపిస్తాయి. పూర్తిస్థాయిలో బహుజన దృక్పథంతో "90ల నాటికి తమిళనాడులో దళిత కార్యక్రమాలు తీవ్రమయ్యాయి. దాంతో దళిత సాహిత్యం విరివిగా రావడం మొదలైంది. ఎంతో మంది కవులు, రచయితలు ముందుకు వచ్చారు. దళిత రచనలకు ప్రాచుర్యం పెరిగింది."[34] ఈ విధంగా తమిళంలో దళిత సాహిత్యం వెలుగులోకి వచ్చింది. శివకామి అనే దళిత మహిళ రాసిన 'పళయన కళిదళ్' నవల ప్రసిద్ధిగాంచినది.

## 2.9.4 మలయాళీ బహుజన కవిత్వం

మళయాలి సాహిత్యంలో దళిత(బహుజన) స్పృహతో కూడిన రచనలు తక్కువగానే కన్పిస్తున్నాయి. ఎక్కువగా అగ్రకుల భావజాలంతో కూడిన రచనలే వస్తున్నాయి. దళిత జీవితం ఇతివృత్తంగా వచ్చిన The Slayer Slain అనే నవల కేరళలో మొదటి నవలగా చెప్పుకోవచ్చు. మిసెస్ కాలిన్స్ అనే విదేశీ క్రైస్తవ మిషనరీ ఆ నవలను ఇంగ్లీషులో రాసింది. క్రైస్తవమతం తీసుకున్న దళితులైన మలయాళీలపట్ల అగ్రకులాలకు చెందిన సీనియర్ క్రైస్తవులు పాటిస్తున్న అంటరానితనం, వివక్ష, హింసలు ఈ నవలలో చిత్రితమయ్యాయి. కేరళ బ్రాహ్మణులు వందల సంవత్సరాల క్రితమే క్రైస్తవాన్ని స్వీకరించారు. అయితే అంటరానివారిని తమతో సమానంగా చూడటానికి నిరాకరించారు."[35] కేరళ రాష్ట్రంలో

[33] తెలుగు మరాఠీ దళిత కవిత్వం. శిఖామణి. పుట: 26.

[34] తెలుగు మరాఠీ దళిత కవిత్వం. శిఖామణి. పుట: 33.

[35] తెలుగు మరాఠీ దళిత కవిత్వం. శిఖామణి. పుట: 36.

క్రైస్తవంలోకి మారిన అగ్రకులాలవారు దళితులను అంటరానివారిగా చూడడం అనేది ఎక్కువగా కన్పించడం జరుగుతుందని దీన్నిబట్టి చూస్తే తెలుస్తుంది. కుమరన్ ఆసాన్ రాసిన 'దురవస్థ' కవితా సంకలనం, తక్కళి రాసిన 'రండి దంగళి' నవల, కదమ్మనిత్తరామకృష్ణన్ రాసిన 'కురటీ' కవితా సంకలనం యివన్నీ దళితుల దయనీయమైన పరిస్థితులను చిత్రించాయి. ఇప్పుడిప్పుడే బహుజన సాహిత్యం మళయాళంలో వెలుగులోకి రావడం జరుగుతుంది.

### 2.9.5 హిందీ బహుజన సాహిత్యం

హిందీలో కులాధిపత్యాన్ని నిరసిస్తూ వచ్చిన రచనలు భక్తి సాహిత్యంలో కన్పిస్తాయి. రామానందుడు, కబీర్, రామ్‌దాస్, నానక్, సేనా, సీపా, ధన్నా మొదలైనవాళ్ళు కింది కులాల నుండి వచ్చిన భక్తకవులు. వీళ్ళంతా ఏదో ఒక సందర్భంలో కులాధిపత్యాన్ని వ్యతిరేకించారు. ఆధునిక హిందీ సాహిత్యంలో తొలుత ప్రేమ్‌చంద్ దళిత జీవితాన్ని, దళితుల బాధల్ని, కష్టాల్నీ అవమానపూరితమైన అనుభవాన్నీ తన నవలల్లో చిత్రించాడు. ఆయన తన 'సద్గతి' అనే కథలో 'దుఖీ' అనే చర్మకారుడి ఇతివృత్తాన్ని చిత్రించాడు. నిరాలా కవి 'తోడ్ చీ పత్తర్', 'భిక్షక్' కవితల్లో కులాధిపత్యాన్ని నిరసించాడు. అక్కడక్కడా దళిత స్పృహతో కూడిన సాహిత్యం కనిపిస్తుంది. "అదే విధంగా 1962లో జలంధర్(పంజాబ్) నుండి అచ్చయిన 'భీమ్‌పత్రిక'లో కూడా దళిత కవిత్వం వచ్చేది. అయితే దళిత అభివ్యక్తి అప్పటికీ యింకా అభివృద్ధి కాకపోవడం మనం గమనించవచ్చు. 1980 నుంచి హిందీలో దళిత సాహిత్యం అభివృద్ధి వేగవంతం అయింది. అంతకుముందు 1973 బిహారీలాల్ హారిత్ రాసిన 'భీమాయనిక్' కృతి ప్రముఖమైనది. 1985లో ఢిల్లీలో 'భారతీయ దళిత సాహిత్యమంచ్' ఏర్పడింది. డాక్టర్ సోహన్ లాల్ సుమనాక్షర్, డాక్టర్ కుసుమ్ వియోగి కర్మశీల్ భావతి, మాసారామ్ విద్రోహి, లక్ష్మీనారాయణ్ సుధాకర్, రామ్‌దాస్ శాస్త్రి, రాజ్‌పాల్ సింగ్‌రాజ్ మొదలైన రచయితలు ఈ సంస్థ ఏర్పాటులో పాలుపంచుకున్నారు. ఆ తర్వాత డాక్టర్ సోహన్‌లాల్ సుమనాక్షర్ 'భారతీయ దళిత సాహిత్య అకాడమీ' స్థాపించారు. ఈ అకాడమీ అంబేడ్కర్ చనిపోయిన డిసెంబర్ 6వ తేదీ మొదలైన ప్రత్యేక రోజుల్లో జాతీయ స్థాయిలో సాహిత్య సమ్మేళనాలు నిర్వహించడం చేసేది. ఆచార్య గురుప్రసాద్, నావల్ వియోగి, పద్మశ్రీ డాక్టర్ శ్యామ్‌సింగ్ శశి, డాక్టర్ ధర్మవీర్, డాక్టర్ సుఖ్‌వీర్‌సింగ్, మోహన్‌దాస్ నైమిశిరాయ్

మొదలైన దళిత రచయితలు ఈ అకాడమీ ద్వారా వెలుగులోకి వచ్చిన వారే."[36]. హిందీలో 1980వ సంవత్సరం నుండి ఎక్కువ బహుజన సాహిత్యం రావడం జరిగింది.

ఈ విధంగా మహారాష్ట్రలో మొదలైన దళిత(బహుజన) సాహిత్యం దేశమంతటా పూలే, అంబేద్కర్ దృక్పథంతో విస్తృతంగా వచ్చింది.

### 2.9.6 గుజరాత్ – బహుజన సాహిత్యం

పూలే, అంబేద్కర్ ఆలోచనతో కూడిన బహుజన సాహిత్యమే పూర్తిస్థాయి బహుజనులకు మేలు చేకూర్చే సాహిత్యంగా కనిపిస్తుంది. వీరి ఆలోచన కాకుండా బహుజనుల గురించి ప్రస్తావించే సాహిత్యం కేవలం సానుభూతితో కూడుకొని ఉండడం జరుగుతుంది. గుజరాత్‌లో కూడా 20వ శతాబ్దం మొదటి నుండే దళిత(బహుజన) ప్రస్తావన ఉన్నప్పటికీ అది వారి మీద కరుణ చూపించే విధంగా మాత్రమే కన్పిస్తుంది. దళిత(బహుజన) సాహిత్యం గుజరాత్‌లో "1970ల ఉత్తరార్ధంలో ఆక్రోష్, కాలాసూరజ్, గరుడ్, దళిత్‌బంధు, నయామార్గ్, దిశ మొదలైన పత్రికలు దళిత సాహిత్యాన్ని మరింత ముందుకు నడిపించాయి. 1980ల ప్రారంభం నాటికి గుజరాతీ దళిత సాహిత్యం ఒక విప్లవాత్మక ప్రత్యామ్నాయ సాహితీ ఉద్యమంగా రూపుదిద్దుకుంది. ఒరిజినాలిటీ, క్వాలిటీ విషయంలో అనేక చోట్ల ప్రధాన స్రవంతి సాహిత్యాన్ని ఇది తలదన్నిందని ప్రముఖ గుజరాతీ దళిత రచయిత కె.ఎం.షరీఫ్ అన్నారు. జోసెప్ మాక్వాన్, దళ్‌పత్ చౌహాన్, మోహన్ పర్మార్, బి.ఎన్. వణకార్ లాంటివారు గుజరాతీ దళిత సాహిత్యానికి తుఫాను రూపాన్నిచ్చారు."[37]. ఈ విధంగా గుజరాత్‌లో దళిత(బహుజన) సాహిత్యం వచ్చింది.

## 2.10 తెలుగులో బహుజన కవిత్వం – ఆవిర్భావం

ఎస్సీ, ఎస్టీ, బి.సీ, మైనారిటీ, మహిళలపై వర్ణ, కుల, మత, పురుషాధిపత్యం వ్యతిరేకించునది బహుజన సాహిత్యం అని మనం ఇదివరకే చెప్పుకోవడం జరిగింది. ఈ విధంగా బహుజన సాహిత్యం ఎప్పుడు సాహిత్యంగా ఆరంభం అయ్యిందంటే 1980 సంవత్సరం అని చెప్పవచ్చు. ఎందుకనగా ఎస్సీ, ఎస్టీ, బి.సీ, మైనారిటీ, మహిళలు బహుజనులు అన్నప్పుడు, మహిళలకు సంబంధించిన స్త్రీవాద సాహిత్యం మొదలైనప్పటి

[36] తెలుగు మరాఠీ దళిత కవిత్వం. శిఖామణి. పుట: 39.

[37] ఒక దశాబ్దాన్ని కుదిపేసిన దళిత కవిత్వం. ప్రసాదమూర్తి. పుట: 31.

నుండే బహుజన సాహిత్యం ఆరంభం అయినట్లుగా పేర్కొనవచ్చు. ఈ విధంగా 1980 నుండి వచ్చిన బహుజన కవిత్వం ఏ విధంగా కొనసాగిందో తెలుసుకుందాం.

### 2.10.1 స్త్రీవాద కవిత్వం

"తరతరాలుగా తమ జీవితాల్లో 'సహజమైనవి'గా భావిస్తూ వచ్చిన నియమాలు, కట్టుబడులు, ఆచారాలు, నిర్వచనాలు అన్నీ సహజమైనవికావనీ, క్రమ పద్ధతిలో తమ పట్ల జరిగిన అణచివేత పథకంలో అవన్నీ భాగమనీ స్త్రీలు గుర్తించారు. ఉదాహరణకు వివాహ వ్యవస్థలో పవిత్రత, భద్రత ఉన్నాయనీ, కనుక స్త్రీకి అదే పరమార్ధమనీ, ఈ వ్యవస్థను అతిక్రమించిన స్త్రీ సహజంగానే పతనం చెందుతుందనే కట్టుకథలకు కాలం చెల్లింది. వివాహ వ్యవస్థలో పవిత్రతే ఉంటే, పురుషుడు ఎందుకు వివాహేతర సంబంధాలను నిర్లజ్ఞగా, నిస్సంకోచంగా కొనసాగించగలుగుతున్నాడు, ఈ వ్యవస్థలో 'భద్రత' ఉంటే, వందలాది మంది స్త్రీలు ఎందుకు అత్తగారింట్లోనే భర్త సమక్షంలోనే చాలాసార్లు అతని చేతిలోనే బలవన్మరణాలు పొందుతున్నారు?, కనుక పవిత్రత, భద్రత అనేవి స్త్రీలను కట్టడిలో ఉంచడానికి పితృస్వామ్య వ్యవస్థ ఏర్పరచిన సూత్రాలేనని, అవి అణచివేత క్రమంలో భాగాలనీ నేటి స్త్రీకి అర్థమైంది. అందువల్లే ఈనాటి యువతి వివాహం స్త్రీకి అనివార్యమని అంగీకరించడం లేదు. వివాహం చేసుకోడానికి గానీ, మానడానికిగానీ స్త్రీకి స్వేచ్ఛ వుండాలని డిమాండ్ చేస్తుంది."[38]

మనదేశంలో సింధూనాగరికత కాలంలో మాతృస్వామ్య వ్యవస్థ ఉన్నది. సింధూనాగరికత కాలం వరకే స్త్రీలు స్వేచ్ఛగా జీవించడం కన్పిస్తుంది. తర్వాత ఆర్యుల వర్ణవ్యవస్థ పాలనలో స్త్రీ ఒక పంజరంలోని పక్షిగా బంధింపబడినది. స్త్రీల ఆలోచనలకు, అభిప్రాయాలకు తావే లేకుండా చేశారు. కేవలం ఇంటిపని చేస్తూ జీవనం గడిపేవిధానం కనిపిస్తుంది. బాల్యవివాహాలు, సజీవదహనం, వరకట్నం వంటివి స్త్రీలను వేధిస్తున్న సమస్యలు. మన దేశంలోనే కాదు స్త్రీలు ప్రపంచవ్యాప్తంగా అణచివేతకు గురికాబడుతున్నారు. ఇందుకుగాను "నిర్దిష్టంగా 1975వ సంవత్సరంను అంతర్జాతీయ మహిళా సంవత్సరంగా గుర్తించింది. ఆ సందర్భంగా స్త్రీ సమస్యల గురించీ, సమాజంలో స్త్రీ స్థానం గురించీ, ప్రపంచవ్యాప్తంగా జరిగిన స్త్రీల ఉద్యమాల గురించీ ఎంతో చర్చ జరిగింది. ఆ ప్రభావం తెలుగు సాహిత్యం మీద కాస్త ఆలస్యంగానే పడినప్పటికీ, బలమైన వాదంగా

[38] తెలుగునాట మహిళల ఉద్యమం: విమర్శనాత్మక అంచనా. కాత్యాయని, విద్మహే. పుట: 150.

వెలుగులోకి వచ్చింది. 1980వ దశాబ్దం నుంచీ చలం, కుటుంబరావులు అందించిన రాడికల్ భావాలను యిప్పటి పరిస్థితుల్లో కొనసాగించడానికి స్త్రీవాదులు తమ కవితలతో, కథలతో, నవలలతో సాహిత్యరంగంలో ప్రవేశించారు."(ఉ, సా. (సంపా). 2011: 198).

స్త్రీవాద దృక్పథంతో తెలుగులో విస్తృతమైన కవిత్వం పుట్టుకొచ్చింది. 1980లో రేవతిదేవి 'శిలాలోలిత' కవితా సంకలనాన్ని తీసుకొచ్చింది. మరీ ముఖ్యంగా కవిత్వరంగంలో పురుషాధిపత్యాన్ని నిరసించిన విధానం తీవ్రంగా కనిపిస్తుంది. పూర్వం మాతృస్వామ్య వ్యవస్థ వున్న మనదేశంలో స్త్రీలను అబలగా చిత్రించి ఒక కీలుబొమ్మగా చేశారు. ఇప్పటికీ పురుషులు స్త్రీలను సమానంగా చూడలేకపోతున్నారు. స్త్రీలు అడుగడుగున లైంగిక వేధింపులకు గురవుతున్నారు. ఆడదై పుట్టిన కారణంగా పురుషునికంటే అధమురాలని, తన జీవితాన్ని తండ్రి కళ్ళతోనో, భర్త కళ్ళతోనో చూడవలసిందేనని, తన అభిప్రాయాలకు గౌరవం ఉండదనే విషయం స్త్రీలకు బోధపడింది. ఇలాంటి అవమానాలను అధిగమించే ప్రయత్నంలో భాగంగా విస్తృత కవిత్వం వెలుగులోకి వచ్చింది.

స్త్రీ అణచివేత విధానం ఎలా ఉంటుందో ఆ సమస్య స్వరూపాన్ని స్పష్టం చేసిన తీరు సావిత్రి 'బంధిపోట్లు' కవితలో అద్భుతంగా వర్ణితమైంది.

> "పాఠం ఒప్పచెప్పకపోతే పెళ్ళి చేస్తానని
> పంతులుగారన్నప్పుడే భయమేసింది
> ఆఫీసులో నా మొగుడున్నాడు
> అవసరమొచ్చినా సెలవివ్వడని
> అన్నయ్య అన్నప్పుడే అనుమానం వేసింది
> వాడికేమి మగమహారాజనీ
> ఆడ మగా వాగినప్పుడే అర్థమైపోయింది
> పెళ్ళంటే పెద్దశిక్ష అని
> మొగుడంటే స్వేచ్ఛా భక్షకుడని"[39]

[39] నీలి మేఘాలు. అస్మిత ప్రచురణ. పుట: 71.

స్త్రీవాద సిద్ధాంతాన్ని, స్త్రీ కోల్పోతున్న స్వేచ్ఛను కళాత్మకంగా ప్రకటించడంలో బంధిపోట్లు కవిత ప్రత్యేకతను నిల్పుకుంది. పితృస్వామ్య నమూనాకు రూపంగా నిలిచిన కుటుంబవ్యవస్థలో స్త్రీ స్థితి ఏ విధమైన నిర్బంధాలకు, నియంత్రణలకు లోనవుతుందో వివరించారు. ఈ స్థితిని వ్యక్తం చేస్తూ భయం వేసింది, అనుమానం వేసింది, అర్థమైపోయింది అని తనజీవితాన్ని నిర్ణయించిన కుటుంబంలో తనకు ఎదురవుతున్న అనుభవాలను తెలిసేలా వ్యక్తం చేసింది కవయిత్రి.

కుటుంబంలో పురుషాధిక్యమే కానీ స్త్రీలకు ఎలాంటి గుర్తింపు అనేది ఉండదు. స్త్రీలకు సమాజంలో తగిన గుర్తింపు లేదని విమల 'వంటిల్లు' అనే కవితలో ఈ విధంగా పేర్కొన్నది.

"ఈ వంటింటి సామ్రాజ్యానికి మా అమ్మే రాణి
అయినా చివరకు వంటింటి గిన్నెలపైనా మా నాన్న పేరే!"[40]

అని పురుషాధిపత్యాన్ని పేర్కొంటుంది విమల.

సమాజంలో స్త్రీలు లైంగికంగా, సామాజికంగా రకరకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఆ సమస్యలన్నింటిని ప్రతిబింబిస్తూ చాలా మంది స్త్రీలు, పురుషులు వారివారి దోరణిలో కవిత్వాన్ని సృష్టించారు. 'నీలి మేఘాలు' కవితా సంకలనంలో 30 మంది పైగా కవయిత్రులు 94 కవిత్వాలను అస్మిత పేరుతో ప్రచురించారు. 2001లో శిలాసుభద్రాదేవి గారి సంపాదకత్వంలో 'ముద్ర' కవితా సంకలనం వచ్చింది. ఇందులో 100 మంది కవయిత్రుల కవితలు ఉన్నాయి. శిలాసుభద్రాదేవి గారి 'ఆకలి నృత్యం', 'మోళి', 'తెగినపేగు', 'ఆవిష్కారం', 'ఒప్పులకుప్ప', 'యుద్ధం ఒక గుండెకోత', 'ఏకాంత సమూహాలు', 'బతుకుపాటలో అస్తిత్వ రాగం', 'పంజరాన్ని నేనే పక్షిని నేనే', జయప్రభ గారి 'యశోధర ఈ వగపెందుకే!', విమల గారి 'అడవి ఉప్పొంగిన రాత్రి', వాసా ప్రభావతి గారి 'మళ్ళీ మళ్ళీ పుడతా', సావిత్రి 'బంధిపోట్లు', అంజన 'స్త్రీ అమ్మ-బొమ్మ', పాటిబండ్ల రజని 'రాజీవనాలు', కొండేపూడి నిర్మల 'తెల్లార కట్ట కివతల', 'లేబర్ రూం', విజయ బండారు 'అలల అంతరంగం', జూపాక సుభద్ర 'అయ్యయ్యో దమ్మక్కా...', విజయలక్ష్మి పండిట్ 'ఆకాశంలో అర్ధభాగం', మందరపు హైమావతి 'నిషిద్ధాక్షరి', అనిశెట్టి రజిత 'నేనొక

[40] నీలి మేఘాలు. అస్మిత ప్రచురణ. పుట: 86.

నల్లమబ్బు నవుతా', 'చెమట చెట్టు', 'దస్తఖత్', 'అనగనగా కాలం', జ్వలిత గారి 'పరివ్యాప్తి' వంటి కవితా సాహిత్యం వచ్చింది.

## 2.10.2 ఎస్సీ కవిత్వం

వర్ణవ్యవస్థ నిర్మాణంలో సంప్రదాయ సాహిత్యం ఏర్పరచిన నియమాలు నిమ్నవర్గాలను నిర్లక్ష్యంచేసే శాసనాలుగా మారాయి. ఈ భావన వైదిక సాహిత్యంలో స్పష్టంగా కనిపిస్తుంది. మను సిద్ధాంతం ఆధారంగా నిర్మితమైన చాతుర్వర్ణ వ్యవస్థనుండి వెలివేతకు గురైనవారు పంచములుగా గుర్తించబడ్డారు.

"రుగ్వేద పురుషసూక్తాన్ని తానుబలంగా నమ్మటమేకాక దానినిబలంగా విస్తరించే శాస్త్రములో మనువు ఎవరూ పన్నలేని కుట్రను భారతీయ సమాజానికి వారసత్వంగా అందించారు. ఆయన చేసిన పని వర్ణవ్యవస్థ స్థిరీకరణకేకాదు, వివిధ వర్ణాల వారికి విధివిధానాల నిర్ణయం, ఈ విధులనుండి వైదొలగకుండా వివిధ వర్గాలు ఆచరించడం, విధింపబడిన విధులు విస్మరిస్తే కఠినమైన శిక్షలుకూడా నిర్దేశించారు. సృష్టిలోని అన్ని ప్రాణులకంటే మానవుడు అధికుడు. మానవులలో బ్రాహ్మణుడు ఉత్తమోత్తముడని మనుషులను విడదీస్తాడు. క్రిందిమెట్టున ఉన్న తక్కిన మూడు వర్ణాలవారు పైవారికి సేవచేయాలి. కాలక్రమంలో అయిదోవర్ణం ఏర్పడింది. ఇదిపంచమవర్ణం. ఈ వర్ణానికి ఆదిపురుషుని ఏ అంగమూ జన్మస్థానం కాలేకపోయింది. వారే ఆతిశూద్రులు. దీనినిబట్టి కుల వ్యవస్థ కేవలం కొద్దిమంది కుక్షింభరుల స్వార్థ ప్రయోజనాల నిమిత్తమే సృష్టించారని అర్థం. చేసుకోవచ్చు."[41]

మనువు విధించిన నియమాలు పంచమవర్ణానికి శాపంగా మారాయి. బ్రాహ్మణ భావజాలానికి అనుకూలంగా మలచబడ్డ శాస్త్ర నియమాలు నిమ్నకులాలను హీనంగా చూసేస్థితికి కారణాలయ్యాయి. ఇదంతా ఒకవర్గపు ప్రయోజనాలను మాత్రమే కాంక్షించేవిధంగా ఉండడం వల్ల ఈ విభజనలో కుట్ర దాగుందని బన్న అయిలయ్య ప్రతిపాదన. సాటిమనుషులకు మనుషత్వం ఆపాదించకుండా హీనస్థాయికి నెట్టివేయడం అమానుషం అవుతుందని వర్ణవ్యవస్థ దుర్నీతిని అయిలయ్య ప్రశ్నిస్తున్నారు.

[41] తెలుగు కవిత – అభినవ దృక్పథం. అయిలయ్య, బన్న. పుట: 80.

మంగిపూడి వెంకటకర్మ పంచముల దీనస్థితిని నిరుద్ధభారతం కావ్యంలో చిత్రించారు. రెండు భాగాలుగా రచితమైన ఈ కావ్యం 174 పద్యాలతో నిర్మితమైంది. కావ్య ప్రారంభానికి ముందు రచనా ఉద్దేశం స్పష్టంచేసినప్పుడు....

"పంచములారా! అంతరిత భవ్యగుణోత్కరులార! గర్భితో
దంచిత శక్తులార! యసమర్థులే మీరలు! గొఱ్ఱమందలో
వంచితమై చరించునల వ్యాఘ్ర కిషోరముర రీతుబూర్తిగా
వంచితులైతిరాత్మబలవైఖరినెంచుదు!మేల్కొండికన్"[42]

హిందుమత చాందసత్వం పంచమ కులానికి ప్రతిబంధకమైందని కావ్య ప్రారంభంలో పంచమ పదాన్ని జాతివాచకంగా వాడారు. స్వార్థభావంతో సవర్ణులు మూలవాసులను సేవకులుగా చేసుకొని వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని వాపోతూ పంచమజాతి జాగృతం కావాలని కవి ఉపదేశిస్తున్నారు. పంచమజాతి అభ్యున్నతిని కాంక్షిస్తూ ఒక బ్రాహ్మణకవి కావ్యం రాయడం విశేషం. ఉదారవాదానికి పునాదులు ఇక్కడి నుండే ఏర్పడ్డాయని స్పష్టమవడానికి ఈ కావ్యం నిదర్శనం.

పంచమ వర్ణ దీనస్థితిని గురించి జాషువా ఇలా పేర్కొన్నాడు.

"ముసలి వాడైన బ్రహ్మకు బుట్టినారు
నలువురు కుమారులనుట విన్నాముగాని
పసరముకన్న హీనుడభాగ్యుడైన
ఐదవ కులస్తుడెవరమ్మా సవిత్రి"(జాషువా, గుర్రం 1962:ఖ.కా.సం-2:35)

సవర్ణ భావజాలానికి మూలమైన చాతుర్వర్ణవ్యవస్థను బ్రహ్మసృష్టించాడని విశ్వసించి, ధర్మ వ్యవస్థ ఆధారంగా ఏర్పరచుకున్న కులవ్యవస్థ పంచములను కట్టడి చేసింది. ఐదవ కులస్తుడెవరని మనువు విస్మరించిన పంచముని ప్రస్తావన తెచ్చి వర్ణవ్యవస్థ దుర్నీతిని ప్రశ్నిస్తున్నారు జాషువా.

"ఆ అభాగ్యుని రక్తంబునునాహరించి
యినప గజ్జెలతల్లి జీవనము సేయు
గసరిబుసకొట్టు నాతని గాలిసోక

[42] నిరుద్ధ భారతం. వెంకటశర్మ, మంగిపూడి. పుట: 1.

నాల్గుపడగల హైందవనాగరాజు"[43]

చాతుర్వర్ణ వ్యవస్థను నాలుగు పడగల హైందవ నాగరాజుతో వర్ణిస్తున్నారు. పంచముని ధరిద్ర్యాన్ని తెల్పుతూ హిందుమతం పాటిస్తున్న అస్పృశ్యతా విధానాన్ని జాషువా పేర్కొన్నారు.

ఈ విధంగా అతిశూద్రుల గురించిన సాహిత్యం వచన కవితారూపంలో విరివిగా రావడం జరిగింది. జి.లక్ష్మీనరసయ్య, త్రిపురనేని శ్రీనివాస్ సంపాదకత్వంలో 'చిక్కనవుతున్నపాట' కె. లక్ష్మీనారాయణ గారి సంపాదకత్వంలో 'దళిత కవిత్వం – 1', 'దళిత కవిత్వం –2' 1995 లో హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు 'దళిత మేనిఫెస్టో' కవితా సంకలనం తీసుకొచ్చారు. తాటిపర్తి బాలాస్వామి సంపాదకత్వంలో 1997 లో 'చిత్తరువు' తీసుకొచ్చాడు. ప్రసాద మూర్తి 'కలనేత', బొజ్జా తారకం 'నేనస్పృశ్యుణ్ణి', 'నాలాగే గోదావరి' ఎండ్లూరి సుధాకర్ 'కొత్త గబ్బిలం', 'దళితాయణం', 'వర్గీకరణం', శిఖామణి 'వాడే అశుద్ధ మానవుడు', 'నల్లగేటు నందివర్ధనం చెట్టు', 'మువ్వల చేతికర్ర', నాగమ్మ పూలే 'కులగీత', యెన్నం ఉపేందర్ 'కర్రు పుట్టింది', సతీష్ చందర్ 'పంచమవేదం', 'ఆదిపర్వం', పరిమళ్ 'మట్టిగంప', మద్దూరి నగేష్‌బాబు 'మీరేవుట్లు', జాలా రంగస్వామి 'అంటరానివాడెవ్వడు', నాగప్పగారి సుందర్రాజు 'చండాల చాటింపు', 'మాదిగోడు', గుంటి ప్రశాంత్ 'మాలపల్లె', నేతల ప్రతాప్ కుమార్ 'అన్నంగిన్నె', కత్తిపద్మారావు 'ఆత్మగౌరవ స్వరం', 'భూమి భాష', 'నీలికేక', 'విముక్తి గీతం', 'ముళ్ళ కిరీటం', 'నల్లకలువ', 'జైలు గంటలు', నాగమ్మ పూలే 'కులగీత', కృపాకర్ మాదిగ 'కైతునకల దండెం', కొలకలూరి ఇనాక్ 'చెప్పులు', భూతం ముత్యాలు 'దుగిలి', సిద్దెంకి యాదగిరి 'మా తొవ్వ', అచ్చు మద్దెల శాంతయ్య 'ఓసి క్రీస్తు', గుండెడప్పు కనకయ్య 'వీణవంక', దార్ల వెంకటేశ్వరరావు 'దళిత తాత్వికుడు', 'నెమలి కన్నులు', తుల్లిమల్లి విల్సన్ 'దళిత వ్యాకరణం', జి.వి. రత్నాకర్ 'అట్లేటి అల', 'మట్టి పలక' సంపతి సోమయ్య 'ఏశకాంత', రావినూతల ప్రేమకిషోర్ 'గుండెదరువు', ఎదురీత ప్రచురణలో వచ్చిన 'ఖైర్లాంజి ఒక యుద్ధభూమి', మాదిగ మహాజన ప్రచురణల్లో వచ్చిన 'కందిలి' వేముల ఎల్లయ్య సంపాదకత్వంలో 'నిమాషి', తాళ్లూరి లాబాన్ బాబు 'మేకులు కొట్టిన గోడ' వంటి షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన సాహిత్యం విస్తృతంగా వచ్చింది.

[43] గబ్బిలం. జాషువ. పుట: 2

## 2.10.3 షెడ్యూల్డ్ తెగల కవిత్వం

షెడ్యూల్డ్ తెగలకు సంబంధించిన సాహిత్యం ప్రత్యేకంగా చాలా తక్కువగా వచ్చింది. వీరిని గిరిజనులు అంటారు. ప్రస్తుతం నాగరిక సమాజానికి దూరంగా అడవుల్లో జీవిస్తున్న గిరిజనుల జీవితం చాలా దయనీయంగా ఉంటుంది. పోలవరంవంటి ప్రాజెక్టులవల్ల గిరిజన నివాసితులు ముంపుకు గురవుతున్నారు. గత్యంతరం లేక వారంతా వీధిన పడుతున్నారు. గిరిజన సమస్యలపై ప్రభుత్వం శ్రద్ధ చూపదు. అడవుల్లో జీవిస్తున్న గిరిజనులకు ప్రాజెక్టులద్వారా కలుగుతున్న నష్టాన్ని, అడవిపై వారికున్న అనుబంధాన్ని, అడవిలో నివసిస్తున్న జంతువులపై వారికున్న వాత్సల్యాన్ని 'ఆదివాసీల బాసలు' కవిత్వంలో జీవన్ ఈ విధంగా తెలిపాడు.

"ప్రాజెక్టులు కట్టినా
పరిశ్రమలు పెట్టినా
నిండా మునిగేది మేమే!
అడవితల్లి పేగుబంధం
తెంచుకునేది మేమే!
మీ జలయజ్ఞాల్లో
సమిధలమయ్యేదీ మేమే!
నమ్ముకున్న అడవితల్లి
నట్టేటమునుగుతుంది!
కుందేళ్ళ పరుగులూ
జింకల గెంతులూ
నెమళ్ళ నాట్యాలూ
పులుల గర్జనలూ
కొండవాగుల గలగలలూ
పాపికొండల సోయగాలూ
కనుమరుగవుతాయంటేనే

గుండెల్లో ముల్లు గుచ్చుకున్నట్టవుతుంది!”[44]

అడవిని నమ్ముకొని జీవిస్తున్న గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించాడు కవి. ప్రాజెక్టులు కట్టిన, పరిశ్రమలు పెట్టిన గిరిజనుల జీవితాలు అగమ్యగోచరంగా మారిపోతాయి. ప్రభుత్వం మంచి వసతులు కల్పించడానికి ఆసక్తి కనబరచదు. ప్రాజెక్టులు, పరిశ్రమలు పేరుతో ప్రకృతిని నాశనం చేస్తున్నారని కవి వాపోయాడు.

ప్రస్తుతం వట్టెం రిజర్వాయర్ నిర్మాణంలో ముంపుకు గురవుతున్న తాండాల ఆవేదనను వెంకట్ పవార్ ‘మరో లదణీ’లో పేర్కొనాడు. పంతులు వద్ద్య ‘నసాబ్’, సూర్య ధనంజయ్ ‘బంజారా నానీలు’ వంటి ప్రసిద్ధ కవిత్వాలు రాశారు.

## 2.10.4 బి. సి. కవిత్వం

సమాజం బింబమైతే సాహిత్యం ప్రతిబింబమవుతుంది. బిసి సామాజిక స్థితిని బట్టే బిసి సామాజిక ఉద్యమం, బిసి సాహిత్య ఉద్యమం వుంటాయి. కనుక బిసి సామాజిక ఉద్యమానికైనా, బిసి సాహిత్య ఉద్యమానికైనా బి.సి. అస్థిత్వమే ప్రాతిపదిక అవుతుంది. బిసిల అభ్యున్నతికి, సాధికారతకి బిసిల సామాజిక అస్థిత్వమే ప్రాతిపదిక అయినప్పుడు పాదు లేనిదే పందిరి లేదన్నట్లు ఆ అస్తిత్వమే స్పష్టంగా లేనపుడు, బిసి సామాజిక ఉద్యమం, సాహిత్య ఉద్యమం కూడా అగమ్యగోచరంగా తయారవుతాయి. అందుకే అస్పృస్యవాద, ఆదివాసీ వాద, స్త్రీవాద, ముస్లీం మైనారిటీ వాద, తెలంగాణవాద సామాజిక సాహిత్య అస్తిత్వ ఉద్యమాలంత బలంగా బిసి సామాజిక సాహిత్య అస్తిత్వ ఉద్యమాలు తమదైన బలమైన ముద్ర వేసుకోవటంలో వెనుకబడిపోయాయి. ఈ వెనుకబాటుతనమే బిసి కులాలను, బిసి కలాలను వెన్నంటి వెంటాడుతోంది.

“అందుకే బిసి అస్తిత్వం సమస్యాత్మకమై, బిసి అస్తిత్వ సాహిత్యం వివాదాస్పదమైన చారిత్రక సంధి దశలో 12 ఏళ్లనాడు బిసిల తరపున వాకాల్తా పుచ్చుకొని, బిసి సాహిత్యోద్యమానికి గుర్తింపు తేవటం కోసం బిసి కవి మిత్రుడు జూలూరు గౌరీశంకర్ 2001లో “వెంటాడే కలాలు–వెనుకబడిన కులాలు” పేరిట బిసి కవితా సంకలనాన్ని

[44] అక్షర ప్రతిఘటన. తిరుమల రావు, జయధీర్ (ఎడిటర్).111

వెలువరించటం చారిత్రక ప్రాధాన్యతవున్న ఘట్టం. ఆనాడు హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన ఆ బిసి కవితా సంకలనం ఆవిష్కరణ సభకు అధ్యక్షత వహించే అవకాశం నాకు లభించటం నా బిసి ఉద్యమ, బిసి సాహిత్యోద్యమ జీవితంలో ఓ ముఖ్య ఘట్టం. బిసి సాహిత్యోద్యమ సూర్యోదయానికి చిరునామాగా నిలిచిన ఆ బిసి కవితా సంకలనం, తెలుగు నాట వెల్లువెత్తిన అస్తిత్వవాద సాహిత్య స్రవంతిలో చోటు సంపాదించి బిసి సాహిత్యానికి లోటు లేకుండా చేసింది. అది తెలుగు సాహిత్య వినీలాకాశంలో పొడిచిన తొలిపొద్దు పొడుపు లాంటిది గనుకనే దాన్ని "తెలుగు కవిత్వంలో బిసి సూర్యోదయం" గా అభివర్ణిస్తూ జూలూరు ఇప్పుడు ఈ తాజా విశ్లేషణా వ్యాసంతో ఓ కరదీపికను అందించాడు.

ఇందులో బిసి సాహిత్యోద్యమ చారిత్రక సామాజిక నేపథ్యాన్ని సూచనప్రాయంగా ప్రస్తావిస్తూ, బిసి కవితల రూపురేఖలు అపురూప 'లావణ్యాన్ని', వాటి అంతస్సారాంశాన్ని కులాలవారీ, అంశాల వారీ 'కళా లావణ్యాన్ని' సవివరంగా కళ్లకు కట్టించి బొమ్మ కట్టించాడు. అలా బిసి కవితా సూర్యోదయం పేరిట జూలూరు ఎంత జూలు విదిలించినా మబ్బులు కమ్మిన బిసి సూర్యోదయం మబ్బుల చాటు, కొండల మాటు సూర్యోదయంలానే కనిపిస్తోందని చెప్పక తప్పదు. అయితే ఈ పరిమితి జూలూరుది కాదు, బిసి సాహిత్యానిది కాదు, బిసి సామాజిక ఉద్యమానిది. బిసి సామాజిక అస్తిత్వానిది. బిసి అస్తిత్వంలో వున్న అస్తవ్యస్థితిది. బిసి అస్తిత్వం వ్యక్తావ్యక్తంగా అస్తవ్యస్తంగా వుండటం చేతనే బిసి సామాజిక ఉద్యమం తన సామాజిక సత్తా సరిగా చాటలేకపోతున్నది. బిసి సాహిత్యోద్యమం తనదైన బలమైన ముద్ర వేసుకోవటంలో వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్నది. అందుకే బిసి సాహిత్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచే బిసి సామాజిక ఉద్యమ స్థితిగతుల్ని వివరించి విశ్లేషించటం భావ్యం అని భావించి, జూలూరు బిసి సాహిత్యోద్యమ విశ్లేషణకి బిసి ఉద్యమ సామాజిక, చారిత్రక విశ్లేషణను జోడిస్తున్నాను."[45] అని బిసి వాద సాహిత్యం గురించి సాంబశివరావు పేర్కొన్నాడు.

---

[45] కవిత్వంలో బిసి సూర్యోదయం. జూలూరు గౌరీశంకర్. పుట: 05, 06.

"ప్రసాదమూర్తి రాసిన 'మహాత్మపూలే' అనే కవిత పూలేను భారతదేశ చరిత్ర ఎలా మరుగుపరిచిందో వివరిస్తుంది. ఈ మట్టిలో మొలకెత్తి మూడున్నర దశాబ్దాలైన నీపేరే విననందుకు సిగ్గుపడుతున్నాను, చితికిపోతున్నాను అంటూ...

"స్పార్టకస్ గురించో కార్ల్ మార్క్స్ గురించో
మండేలాగురించో మార్టిన్ లూథర్కింగ్ గురించో
చదువుకున్నాను గాని
వీధిబడి నుండి విశ్వవిద్యాలయందాకా
నీ బొమ్మనాకు కనబడలేదు
పాలు పట్టిన అమ్మా చెప్పలేదు
ఏ జెండాగాడూ నీ పేరెత్తలేదు
ఏ రాజకీయేతర గతుల్లోనూ నీ ఉసేత్తలేదు"

అని ఒక గొప్ప శూద్రమేధావికి జరిగిన అన్యాయాన్ని తలపోస్తారు. అంతేకాదు మహావీరులు మహర్షులై దూరంగా విసిరివేయబడ్డ దారుణంపోల్చుకుని–

"మనశత్రువే మనకు దేవుడై
మన గుండెగోడల్లో మేకై దిగబడ్డజాడ తెలుసుకున్నాక
ఈ మాయదారి దేవుళ్ళపటాలతో
మైలపడ్డ మా గోడలు
ఇంకా కూలిపోనందుకు కుమిలిపోతున్నాను.
నీ పుస్తకాలులేని ఇన్ని మహాగ్రంథాలయాలు
ఇంకా పురుగులు పట్టనందుకు బాధపడుతున్నాను
నీ విగ్రహాలులేని మా వీధులు
ఇంకా జనసంచారానికి దూరంకానందుకు
దిగులుపడుతున్నాను...

అని పూలే ఉనికిని దళితబహుజనుల వర్గాలకు దూరంచేసిన వైనాన్ని వివరిస్తారు. ఇప్పుడు పుట్ట బోయే ప్రతి శిశువుకీ పూలే గురించి చెప్పాలి అంటాడు."[46]

శ్రమనే నమ్ముకొని జీవిస్తున్న బి.సిల పరిస్థితి దయానియంగా ఉందని జూలూరి గౌరీశంకర్ 'నాలుగో కన్ను' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"శ్రమే నాది
శ్రమ నాది, శ్రమ మాది
శ్రమ నాది
సంపద మీది
దోచుకునేది నువ్వు
దోపిడీకి గురయ్యేది మేమంతా
అసలు నువ్వేలా నాకు నాయకుడివయ్యావ్
ఊరు బైటున్నోడికి దగ్గరోడ్ని
ఊరంతా నా చుట్టుంది
అసలు ఊరే నేనైతే
ఊరిని నువ్వు పాలించేదేంది
నా వాళ్ళను నా చేతే
నా వేళ్ళను నా కంట్లోకే నెట్టి
నువ్వాడే రాజకీయమేంది?"[47]

వృత్తి జీవన విధానంలో శ్రమనే నమ్ముకుని జీవిస్తున్న బీసీల సంపదపై అగ్రకుల ఆధిపత్యం తగదని కవి ప్రశ్నించాడు. అంతేకాక ఊరు బయట ఉన్న అస్పృశ్యులకు బీసీలకు మధ్య మంచి అనుబంధం ఉందని పేర్కొన్నాడు. ఊరే నాది అయినప్పుడు, నా ఊరిలో నీ పెత్తనం ఏందని అగ్రకుల ఆదిపత్యంపై విముఖత చూయించాడు. మాలో ఐక్యతను దెబ్బతీసి మా కంట్లో మేమే వేలు పొడుచుకునేలా చేశారని అగ్రకుల ఆధిపత్యాన్ని ఎండగట్టాడు.

[46] తెలుగులో కవిత్వోద్యమాలు. తెలుగు అకాడమి. పుట: 228, 229.

[47] నాలుగో కన్ను. జూలూరి గౌరిశంకర్. పుట: 12.

వర్ణ వ్యవస్థలో భాగంగా శూద్రులు పాదాలనుండి పుట్టారని, పైన ఉన్న బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య వర్ణాలకు సేవ చేయడమే వీరి ధర్మమని పేర్కొన్నారు. పై వర్ణాలవారు జీవించడానికి కావలసిన అన్ని వనరులను పొందడం కోసం వెనుకబడిన కులాలను బానిసలుగా మార్చుకొని వెట్టిచాకిరి చేయించుకున్నారు. మేమంతా ఒకటి కాకుండా ఎప్పటికప్పుడు చిచ్చు పెడుతూనే ఉన్నారు. ఇదంతా గమనించినటువంటి వెనకబడిన కులాలవారు మహనీయుల లక్ష్యంతో ఒకటవ్వాలని నిశ్చయించుకున్నారు. బహుజనులు ఐక్యతతో తమ హక్కులను సాధించుకునే దిశగా పయనించాలనేది కవి ఆశయం. ఇంకా ఈ బి.సి. లకు సంబంధించి చిత్తం ప్రవీణ్ కుమార్ 'సమూహం', వనపట్ల సుబ్బయ్య 'కుర్చీ', జాజుల గౌరీశంకర్ 'వెంటాడే కలాలు', 'నాలుగో కన్ను', 'కొలిమి', 'కల్జులు', 'కాటు', 'ముండ్ల కర్ర', 'మూడవ గుణపాఠం' వంటి ప్రసిద్ధ రచనలు వచ్చాయి.

## 2.10.5 మైనారిటీ కవిత్వం

ఈ దేశంలో మత మైనార్టీల మీద దాడులు జరుగుతున్నాయి. ముస్లింలనైతే ఉగ్రవాదులని, పరాయి దేశీయులని అంటూ కొందరు బహిరంగ ప్రకటనలు చేసి వారి మనస్సులను గాయపరిచిన సందర్భాలెన్నో లేకపోలేదు. దళితుల వలె తాము కూడా అగ్రవర్ణ భావజాలం, వివక్షలకు గురికావడం వల్లనే దయనీయమైన స్థితిలో ఉన్నామని గుర్తించారు. వలయాల్ని ఛేదించాలని ప్రయత్నించారు. ఛేదించే ప్రయత్నంలో దళితులతో కలిసి గొంతెత్తారు. పుట్టుమచ్చతో ముస్లిం తెలుగు కవులలో ప్రారంభమైన కదలిక అన్ని రకాల ఆధిపత్యాలను ప్రశ్నిస్తూ స్పష్టమైన దృక్పథంతో నిర్దిష్టమైన లక్ష్యంతో మైనారిటీ కవిత్వం ఆరంభమైనది.

"నా మౌనం
నన్ను నిందార్హుణ్ణి చేశాక
స్వరం సవరించుకోక తప్పింది కాదు.....
అంటూ మైనారిటీ కవిత్వం అంచెలంచెలుగా వికాసం పొందింది."

తెలుగులో కవిత్వం రాస్తున్న ముస్లిం కవులు అనేకమంది ఉన్నప్పటికీ, వాళ్ళంతా హైందవీకరించబడి ఆ వెల్లువలో పడి కొట్టుకు పోతున్నప్పుడు ఖాదర్ మొహియుద్దీన్ –

"ఒక కట్టుకథ నన్నుకాటేసింది
ఒక వక్రీకరణ నన్ను వంచించింది
ఒక అపనింద నన్ను అల్లరి పాల్జేసింది
… … ..
నేను పుట్టక ముందే
దేశ ద్రోహుల జాబితాలో
నమోదై వుంది నా పేరు
… … ..
కన్న బిడ్డని సవతి కొడుకుగా
చిత్రించింది చరిత్ర
అన్నదమ్ముల్నించి చీల్చి
నన్ను ఒంటరి వాణ్ణి చేసింది చరిత్ర"

పుట్టుమచ్చలో ఖాదర్ మొహియుద్దీన్ గొంతు సవరించుకున్నాడు.

ముస్లింల మాతృభూమి ఎక్కడో వుందని మొదటి నుంచీ మనకు విన్పిస్తున్న దుష్ప్రచారం. ముస్లింలను ఈ దేశం నుంచి వాళ్ళ దేశానికి వెళ్ళగొట్టాలని ఒక జాతీయస్థాయి పార్టీ డిమాండు చేసేంత వరకూ వివక్ష వెళ్ళింది. అది విషాదకరం. నిజానికి ఇదంతా ఒక కట్టు కథ పర్యవసానం. చరిత్రని వక్రీకరించి రాజకీయ శక్తుల పన్నాగం వల్ల ఇక్కడి ప్రజలు రెండుగా చీలిపోయింది. చరిత్రలో మరచిపోలేని ఒక నెత్తుటి అధ్యాయంగా మిగిలిపోయిన విభజన విషాదాన్ని తలుచుకుంటే ఏదేశ భక్తుడైనా చలించిపోవలసిందే. విభజన అనేది ప్రజలు కోరుకున్నది కాదని అందరికీ తెలిసిన చారిత్రక సత్యం. కాని ఇప్పుడు ఆ చరిత్ర సత్యం

విస్మృతిలోకి జారిపోతోంది అని బాధపడుతూ సవిస్తారమైన విషయం ద్యోతకమయ్యేటట్లు పై కవిత్వ పాదాల్లో ఖాదర్ పేర్కొన్నాడు."[48]

ముస్లింవాద దృక్పథంతో తెలుగులో విస్తృతమైన కవిత్వం వచ్చింది. 2002లో గుజరాత్ గాయం పేరుతో యాకుబ్ సంపాదకత్వంలో కవితా సంకలనం వచ్చింది. అఫ్సర్ 'ఊరి చివర', 'వలస', సయ్యద్ సాబిర్ హుసేన్ 'నిప్పు', ఇక్బాల్ చంద్ 'ఆరోవర్ణం', స్కైబాబ 'ముఖామి', 'రజ్మియ్యా', 'జల్ జలా', 'అలావా', షాజహాన 'దర్దీ', ఖాదర్ మొహియుద్దీన్ 'పుట్టుమచ్చ', రాజాహుస్సేన్ 'తిరంగా ముసల్మాన్', షేక్ కరీముల్లా 'ఈద్ ముబారక్', యాకుబ్ 'సరిహద్దు రేఖ', అన్వర్ 'తలవంచని అరణ్యం', 'ముర్తీ', మహమ్మద్ హనీఫ్ అలీ 'తమన్నా' వంటి ప్రసిద్ధమైన కవిత్వాలు వెలువడినాయి.

---

[48] మైనారిటీ కవిత్వం తాత్విక నేపథ్యం. షమీఉల్ల, ఎస్. పుట: 138, 139.

# అధ్యాయం-3

# మూడవ అధ్యాయం

# తెలుగులో బహుజన వచన కవిత్వం – వస్తు విశ్లేషణ

## 3.0 పరిచయం

క్రీస్తుపూర్వం పదిహేను వందల సంవత్సరాలకు పూర్వమే మనదేశం మాతృస్వామ్య వ్యవస్థతో నాగరికత కలిగిన దేశంగా విలసిల్లిందని రెండవ అధ్యాయంలో తెలుసుకోవడం జరిగింది. ఆ క్రమంలోనే వలసగా వచ్చిన బ్రాహ్మణులు మనదేశాన్ని వారి గుప్పిట్లోకి తీసుకున్నారు. వారి ఆధిపత్యం కోసం ఈ మానవ సృష్టిని “బ్రాహ్మణులు నాలుగు వర్ణాలు(చాతుర్వర్ణాలు)గా విభజించారు. సకల సృష్టికర్త అయిన బ్రహ్మముఖం నుంచి బ్రాహ్మణులు, బాహువుల నుంచి క్షత్రియులు, తొడల నుంచి వైశ్యులు, పాదాల నుంచి శూద్రులు జన్మించారు.”[1] అని మనుధర్మం చెప్తుంది. బ్రాహ్మణులు వేద శాస్త్రాలను చదువుతూ దేవతలకు యజ్ఞ యాగాదులు చేయాలని, క్షత్రియలు రాజ్యపాలన చేయాలని, వైశ్యులు వ్యాపారం చేయాలని, శూద్రులు పై మూడు వర్ణాల వారికి సేవచేస్తూ బ్రతకాలని నిర్దేశించారు. వర్ణాశ్రమం నుంచి వెలివేసిన వారిని అవర్ణులు(అతిశూద్రులు) అంటారు. వీరిని అంటరానివారిగా భావించి చిత్రహింసలకు గురిచేశారు. బ్రతకడానికి కావలసిన కనీస అవసరాలు కూడా వారికి దక్కకుండా చేశారు. వీరు ఉమ్మిస్తే భూమ్మీద పడకుండా ఎల్లప్పుడూ మూతికి ముంత ఉండాలి, వీళ్ళు నడిచిన నేల మైలపడుతుందని ముడ్డికి తాటాకు ధరించి ఉండాలి. ఒకవేళ వర్ణధర్మాన్ని పాటించకపోతే కఠినమైన శిక్షలకు గురిచేసేవారు. ఈ దేశ మూలవాసులైన బహుజనులు, వలసొచ్చిన ఆర్యుల ఆధిపత్యానికి గురై వేలసంవత్సరాలు బానిసలుగా, అంటరానివారిగా దుర్భర జీవితాన్ని గడిపారు.

[1] **మనుస్మృతి.** కృష్ణారెడ్డి, పానుగోటి. పుట: 10

అనాదిగా వర్ణవ్యవస్థ కారణంగా, ఉన్నత కులాలవారు పీడిత కులాలవారిని అణచివేశారు. ఇప్పటికీ అణచివేస్తూనే ఉన్నారు. స్వతంత్ర్య రాజ్యాంగ పాలనలో కూడా వర్ణవ్యవస్థ పీడన కొనసాగుతుంది. పీడనకు గురవుతున్న కులాలన్నీ కలిసి ఒకటిగా పోరాడటమే బహుజనోద్యమానికి పునాది. బహుజనుల ఆశయాలకై పాటుపడిన బుద్ధుడు, పూలే, అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలతో కాన్షీరాం బహుజనోద్యమాన్ని స్థాపించాడు. 1984 ఏప్రిల్ 14వ తేదీన భారతదేశంలో "బహుజన సమాజ్ పార్టీ" ఏర్పడిన తర్వాత సామాజిక రంగంలో బహుజనులు అనే భావన బాగా వ్యాప్తిలోకి వచ్చింది. మనువాద వ్యవస్థ వల్ల కష్టనష్టాలకు గురైన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులతోపాటు, మతపరంగా అల్పసంఖ్యాక వర్గాలైన సిక్కు, ముస్లీం, క్రైస్తవులు, పార్సీలు, బౌద్ధులంతా బహుజనులవుతారని బహుజన సమాజ్ పార్టీ తమ పార్టీ ప్రణాళికలో ప్రకటించింది. సమాజంలో ప్రకటించింది. సమాజంలో వీళ్లంతా సుమారు 85 శాతం మంది ఉన్నారనీ, అయినా 15 శాతం కూడా లేని అగ్రవర్ణ హిందువులు రాజకీయాధికారాన్ని చెలాయిస్తూ బహుజనుల్ని అన్ని రంగాల్లోనూ అణిచివేతకు గురిచేస్తున్నారనే భావాల్ని ప్రచారం చేసింది."[2] ప్రస్తుతం అణచివేతకు గురవుతున్న ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ, మహిళలందరు బహుజనులుగా చెప్పవచ్చు. "సహజ మిత్రులైన దళిత వెనుకబడిన కులాలవారు బహుజనులుగా ఏకీకృతమై అగ్రకులాధిపత్యాన్ని కూల్చినప్పుడే, సామాజిక ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని స్థాపించినప్పుడే, కులనిర్మూలనకు, అస్పృశ్యతా నిర్మూలనకు మార్గం సుగమం"[3] పీడింపబడిన ప్రజలు అన్ని రంగాలలో ఎంతో నష్టపోయారు. ఇప్పటికీ నష్టపోతూనే ఉన్నారు. పీడన నుండి బయట పడాలంటే బహుజనులు ఒక్కటి కావడం ఎంతో అవసరం.

సామాజిక అణచివేతకు గురవుతున్న బహుజనులకు సంబంధించిన కవిత్వంలో ఎంతో వైవిధ్యత కనిపిస్తుంది. కులాధిపత్యానికి కారణమైన వర్ణవ్యవస్థను తిరస్కరించడం,

[2] **బహుజన సాహిత్య దృక్పథం.**వెంకటేశ్వరరావు, దార్ల. పుట: 13

[3] **కవిత్వంలో బి.సి. సూర్యోదయం.** గౌరీశంకర్, జూలూరు. పుట: 17

మతాధిపత్యాన్ని నిరసించడం, పురుషాధిపత్యాన్ని అంతం చేయడం, బహుజనోద్యమాన్ని ముందుకు తీసుకువెళ్లడం, బహుజన ఉద్యమ లోపాల్ని ప్రతిఘటించడం, బహుజనుల్లో అంతర్గత సమస్యలను చూపెట్టడం చాలా రకాలైన అంశాలకు బహుజన కవులు వస్తువులుగా స్వీకరించి విస్తృతంగా రచనలు చేశారు. బహుజన కవుల వస్తువుకు సంబంధించిన అంశాలను ఈ అధ్యాయంలో పొందుపరిచాను.

## 3.1 వస్తువు

వస్తువుని ఆంగ్లంలో 'content' అంటారు. ఒకానొక దృగ్విషయంలో ప్రత్యేకంగా, నియమబద్ధంగా ఉన్న మూలకాల, క్రమవిధానాల మొత్తమే వస్తువు. మనిషి, మానవ సంబంధాలు, సామాజిక జీవితం వస్తువు అవుతుంది. కవిత్వంలో వ్యక్తమయ్యే ప్రధానమైన concept ని వస్తువుగా చెప్పుకోవచ్చు.

పింగళి లక్ష్మీకాంతం గారు కవిత్వ వస్తువును గురించి ఇలా పేర్కొన్నాడు. "కవిత్వమునకు ఇతివృత్తమే ప్రధానము. పురాణేతిహాసాదులను చదువునపుడును, లేదా లోకములో తన కనుల యెదుట జరిగెడి వృత్తాంతమును గమనించునపుడును కవికి ఆ కథలలో, ఆ వృత్తాంతములలో అంతర్భూతమైయున్న త్రివర్గ సంబంధమైన ఒక జీవిత ధర్మమో, లేదా ఆ కథారమణీయకమో లేదా ఆ కథాగమనమునకు హేతుభూతములైన పాత్రలవర్తనమో, అతని హృదయమును గాని మురిపింపజేయును. ఆ మురిపెమే అతనికి భావావేశమును కలిగించి కావ్యరచనా కుతూహలమును ప్రేరేపించును. ప్రకృతిలోని రమణీయ దృశ్యములను చూచి తాననుభవించిన ఆనందము భావకవి వ్యక్తము చేసినట్లే ఈ కవి ఆ కథలోనో, ఆ పాత్రలోనో, ఆ ధర్మములోనో తాను చూచిన మహత్త్వమును వ్యక్తము చేయుటకు ఆ కథను కావ్యవస్తువుగా స్వీకరించును. కథ అనెడి ఉపాధి లేకుండ ఆ పాత్రను చిత్రించుటకు వీలులేదు. అట్లే పాత్ర యనెడి ఉపాధి లేకుండ

కథయే లేదు. కాబట్టి అన్యోన్యాశ్రయములైన కథయు, పాత్రయు కలిసి కవికి కావ్యవస్తువుగా లభ్యమగును."[4]

"ఏ వస్తువుకైనా మానవ జీవితమే పునాది. ఒక సంఘటనగాని, అనుభవంగాని, భావనగాని ఏదైనా వస్తువుగా ఉపయోగపడుతుంది. దీనిని బట్టి వస్తువును రెండు రకాలుగా విభజించవచ్చు. ఒకటి – ప్రత్యక్ష వస్తువు – అంటే కవి భౌతిక ప్రపంచం వల్ల ఏర్పడిన సంబంధం నుండి గ్రహించింది. రెండోది పరోక్ష వస్తువు. అంటే కవికి సంబంధించిన అదృశ్య మనఃస్థితి నుండి ఏర్పడినది."[5] ఆధునిక కవి ఎక్కువ భాగం సమాజంలో వాస్తవికమైన ప్రత్యక్ష జీవితాన్నే కవితా వస్తువుగా స్వీకరిస్తున్నాడు.

ప్రాచీన కాలంలో వస్తువు ఎంపికలో కొన్ని పరిమితులు ఉన్నట్లు తెలుస్తోంది. ఆధునిక కాలంలో వివిధ సామాజిక నేపథ్యాలు, వివిధ సాహిత్య ఉద్యమాల కారణంగా వస్తు విస్తృతి పెరిగింది. మిగతా సాహిత్య ప్రక్రియలన్నింటికంటే కవిత్వంలో వస్తువైవిధ్యం ఎక్కువగా కనిపిస్తుంది.

తెలుగు సాహిత్యంలో బలమైన ఉద్యమంగా ముందుకొచ్చిన వాదం బహుజనవాదం. అంతకుముందు ఎవరూ స్పృశించని, తమకు మాత్రమే పరిమితమైన కొన్ని ప్రత్యేక సమస్యలను వస్తువులుగా మార్చి బహుజనకవులు కవిత్వంలో నిలిపారు.

భారతీయ నిచ్చెనమెట్ల వ్యవస్థలో చివరికి నెట్టబడిన బహుజనులు వేల యేండ్లుగా బానిసత్వ జీవితాన్ని గడుపుతున్నారు. కనీసం మనుషులుగా గుర్తించబడడానికి కూడా వారు నోచుకోలేదు. కుల వ్యవస్థలో తాము ఇన్నాళ్ళూ పడ్డ బాధల్ని గుర్తుచేసుకుంటూ, ఇకనుండి ఆత్మగౌరవంతో, ఆత్మస్థైర్యంతో ముందుకు నడిచేందుకు సిద్ధమయ్యారు. అందుకు దేశీయంగా, ప్రాంతీయంగా జరిగిన పోరాటాలను, ఉద్యమాలను తాత్విక నేపథ్యంగా ఎంచుకొన్నారు. పూలే

---

[4] సాహిత్య శిల్పసమీక్ష. లక్ష్మీకాంతం, పింగళి. పుట: 110.

[5] దళిత కవిత్వంలో హిందూ, బౌద్ధ, క్రైస్తవ మత ప్రతీకలు. వరప్రసాద్, ఊటుకూరి. పుట: 196.

అంబేద్కర్‌ను ప్రధాన తాత్విక భూమికగా చేసుకొని తద్వారా బహుజన సమస్యలను, పరిష్కారాలను, లక్ష్యాలను నిర్దేశించుకుని కవులు వస్తు వైవిధ్యాన్ని ప్రదర్శించారు. వాటిని ఇప్పుడు పరిశీలిద్దాం.

## 3.2 జంబూద్వీప కాలం – బహుజన మూలాలు

బహుజన సాహితీవేత్తలు ప్రస్తుతకాల పరిస్థితులను తెలుపుతూనే, తమ మూలాలకు సంబంధించిన చరిత్రను తవ్వుతున్నారు. ఆదిమకాలం నుండి జరిగిన పరిణామాలెన్నో చారిత్రక ఆధారాలతో బహిర్గతం చేస్తున్నారు. గోండ్వానా ఖండానికి చెందినవారు జాంబవులు అని బహుజన సాహితీవేత్తల విశ్వాసం. మొదటగా వీరి జీవన విధాన పరిణామం చూస్తే జన సమూహాల నుండి గుంపులుగా, తదనంతరం తెగలు, గణాలు, జనపదాలు, బహుజన పదాలు, మహా జనపదాలుగా విస్తృతి చెంది దినదినాభివృద్ధి పథంలో గొప్ప నాగరికతను నిర్మించారు. “ఆనాటి జన సమూహాలకు, తెగలకు, గణాలకు, నాయకుడుండెడివాడు. అతడ్ని ‘జంబువుడు’ అనెడివారు. ఈ గణనాయకుడి యెడల మిగిలిన ప్రజలకు అవ్యాజానురాగాలు ఎక్కువగా ఉండెడివి. నాటి గణరాజ్యాలలో ముఖ్యమైనవి, జంబు, సింధ, మరు, మరత, మల్లహ, మల్ల, భర, భరత, పుర మొదలయినవి ముఖ్యమైనవి. ఈ గణాలకు నాయకుడు ‘జంబువుడు’ ఇతర యుద్ధ విద్యలలో అధిక ప్రావీణ్యత కలిగినవాడు. ఈ గణాలు ‘జంబువుడి’కి మనస్ఫూర్తిగా కానుకలు చెల్లించెడివారు. కానుకలను ‘బలి’ లేదా ‘వాలి’ అనెడివారు. తాను ఇతర గణాల నుండి తెగల నుండి ఈ గణాల్ని రక్షిస్తుండెడివాడు.”[6] ఈ విధంగా భూభాగం రెండుగా ఉన్నప్పుడు గోండ్వానా భాగంలో భారతీయులున్నారని ఖండచలన సిద్ధాంతం చెపుతుంది. దీని ప్రకారం జాంబవంతుడు అనే మహారాజు ఈ భూభాగాన్ని సురక్షితంగా పాలించేవాడని బహుజనులు నమ్ముతారు. మొదటి రాజ్యపాలన నెలకొన్న పరిస్థితులను గుడిపల్లి నిరంజన్ ఈ విధంగా పేర్కొన్నాడు.

“వెనక్కి నడిచెల్లి చూస్తే

[6] అంటరానిజాతుల చరిత్ర. **రామారావు, బొనిగల.** పుట: 9

రెండు సమాంతర బాటలున్నై
ఒక్కొక్క బాట
ఒక్కో గమ్యానికి మోసుకుపోతుంది
పసురం మేతకై తొక్కిన
పంచకంతల బాట!
మిగ్గుబాట 'మూల వాసుల' పాదాల
స్పర్శతో పర్శిన బాట!
తానే బాటగా పుట్టి
మహా ప్రయాణమై సాగిన తొవ్వ!
.......................................
జాంబవంతుడు బలవంతుడు
ఆదిలో మానవుడికి ఆసరైండు
చెట్ల కోనలకు
ఆకుపచ్చని చిగురులు తొడిగిండు
ఆదిలో రాజ్యమయ్యిండు
జంబూ రాజ్యానికి రాజయ్యిండు."[7]

ఇక్కడ కవి భౌగోళిక చారిత్రక దృష్టితో పరిశీలించాడు. రెండు ఖండాలుగా విభజించబడిన కాలంలో "రెండు సమాంతర బాటలున్నై" అంటూ పేర్కొన్నాడు. ఒక బాటలో ఆర్యసంతతికి చెందినవారు పసులకాపరులుగా జీవనం సాగించడం, రెండవ బాటలో జాంబవ పాలన జీవనాన్ని వ్యక్తపరిచాడు. "మిగ్గుబాట మూలవాసుల పాదాల/స్పర్శతో పర్శిన బాట!" అని కవి అనడంలో జాంబవులు మాదిగ సంతతికి చెందినవారని, చర్మకార చెప్పులు కుట్టేవాడి పాలనలో నాటికాలంలో ప్రజలైన మూలవాసులు ఉన్నారని కవి పేర్కొన్నాడు.

[7] ఎరుక: నిరంజన్, గుడిపల్లి. పుట: 29, 31

జాంబవ కాలంనుండి సింధూనాగరికత వరకు భౌగోళికంగా భారతదేశం విడిపడినప్పటికీ, జాంబవంతుడి పాలన నుండి సింధూ నాగరికతకాలం వరకు ప్రజల జీవన సంస్కృతిలో పెద్ద మార్పులేమీ కనిపించకపోవడం గమనార్హం. మూలవాసుల ఔన్నత్యాన్ని చింతం నాగరాజు తన 'మహా జనం' కవితలో ఇలా పేర్కొన్నాడు.

"అడవులు దాటి నదుల్ని ఈది సముద్రాల మీదుగా మోసుకెళ్లి
అప్పుడు ప్రపంచానికి నాగరికతను అందించినోళ్ళం
అప్పుడు మమ్మల్ని జంబూద్వీప చక్రవర్తులన్నారు.
చెట్టును కొలుస్తూ, పాముల్ని పూజించి, ప్రకృతిని ఆరాధించిన వాళ్ళం"[8]

జాంబవకాలం నుండి సింధూ నాగరికత కాలం వరకున్న భారతదేశ మూల వాసులంతా ప్రపంచానికి మంచి నాగరికతను అందించారని పేర్కొన్నాడు. అప్పుడు వీరిని జంబూ ద్వీప చక్రవర్తులుగా పిలిచేవారు. వీరు చెట్టును కొలుస్తూ, పాముల్ని పూజిస్తూ, ప్రకృతిని ఆరాధించిన వాళ్ళని, దేశ మూలవాసులు సమాజానికి ఎలాంటి కీడు తలపెట్టకుండా మంచి నాగరిక సమాజాన్ని నిర్మించినవారిగా కవి అభిప్రాయపడ్డాడు. జిలుకర శ్రీనివాస్ 'పొదులం' అనే కవితలో బహుజన ములవాసుల భావాన్ని ఇలా పేర్కొన్నాడు.

"కూలిన హరప్పా గోడల మీద మా పూర్వీకులు రాసిన రాతల సాక్షిగా
ఈ దేశ మట్టి మా నెత్తుటి వారసత్వం"[9]

ఆర్యులు ఈ దేశంలోకి చొరబడ్డారని ఆర్యులు తప్పా ఈ దేశంలో ఉన్న జాతులంతా ఈ దేశవాసులనే ధోరణి కొనసాగుతుంది. జిలకర శ్రీనివాస్ కూడా హరప్పా ఆధారాలతో ఈ దేశ మూల వాసులం మేమే అనే ధోరణిని వ్యక్తపరచడం కనిపిస్తుంది.

గోండ్వానా భూమి ఒక ఖండంగా ఉన్నప్పుడు జాంబవంతుడు మహారాజుగా ఉన్నాడనే విషయం ఇంతకుముందే చెప్పుకున్నాం. దీన్నిబట్టి జాంబవంతుని కాలంలో పితృస్వామ్య వ్యవస్థ

---

[8] సమూహం. ప్రవీణ్ కుమార్, చిత్తం. పుట: 74.

[9] తత్వ. శ్రీనివాస్, జిలుకర. పుట: 60.

ఉందనేది స్పష్టమవుతుంది. తదనంతరకాలంలో భౌగోళిక మార్పులు సంభవించి భారత భూభాగం ప్రత్యేకంగా రూపుదిద్దుకున్నది. భారత భూభాగంలో మొదటగా సింధూ నాగరిక పాలన కనిపిస్తుంది. ఈ సింధూనాగరిక పాలన గురించి ఆంజనేయులు 'నిప్పుల ఉప్పెన' కవితలో ఇలా పేర్కొన్నాడు.

"మమతకు ప్రతీకలం
మాతంగి తనయులం
ఆది భారతీయులం
ఆధునిక మానవులం
మా చెమటతో తడిచిన ఈ నేలంతా
నాగరిక మొగ్గలనిచ్చింది
సామాజిక అసమానతలను సృష్టిస్తూ
మా శక్తి మీదే నిలిచి
మమ్మల్ని దాసుల్ని నిషాదుల్ని చెసింది"[10]

మొదటగా భారతీయ సమాజంలో మతృస్వామ్య పాలన కనిపిస్తుంది. మతృస్వామ్య పాలనలోని ప్రజలు ఆదరాభిమానాలతో కలిసిమెలసి ఉండేవారు. ఈ దేశం నాగరికంగా అభివృద్ధి చెందడం ఈ కాలంనుండే మొదలయ్యింది. స్వశక్తితో జీవిస్తున్న వీరిపై ఆర్య సంతతివారు దాడులు చేసి, వారి ప్రాంతాలను ఆక్రమించుకోవడం, చివరికి ఇక్కడున్న మూలవాసులనే దాసులుగా నియమించుకోవడం కాలక్రమంలో జరిగిపోయిందని కవి తన కవితలో సూచించాడు.

## 3.3 ఆర్యుల రాక – మూలవాసుల ఆక్రమణ

జాంబవంతుని కాలంనుండి సింధూనాగరికత కాలం వరకు ఈ భారతీయ భూభాగంలో నివసిస్తున్న ప్రజలు నిరంతరం శ్రమిస్తూ, నాగరిక అభివృద్ధిలో పాలుపంచుకున్నారు. ఎలాంటి

---

[10] కువ్వ. రమేష్, డప్పోల్ల(సంపా). పుట: 48.

పీడన లేకుండా సుఖసంతోషాలతో జీవనం కొనసాగించేవారు. తదనంతరం సింధూనాగరికతపై ఆర్యులు దాడి చేయడం, అక్కడి ప్రజల్ని లొంగదీసుకోవడం గురించి దండి వెంకట్ 'మనుస్మృతి అంటే..?' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"చాలా మందికి తెలియని విషయం
మనుధర్మం గురించి.
కొన్నివేల సంవత్సరాల క్రితం
విదేశీయులైన ఆర్యులు
పశువుల మేపుతూ
మధ్య ఆసియా ఖండం నుండి
మన దేశంలోని
సింధూప్రాంతంలోకి ఆర్యులు
వచ్చారని మన చరిత్రకారులు చెపుతున్నారు.
అప్పటికే ప్రపంచంలో కెల్ల గొప్ప
సింధూ నాగరికతతో అద్భుతమైన
స్వయం పోషక గ్రామీణ ఆర్థిక వ్యవస్థగా ఉన్న
మన గణారాజ్యాలను ధ్వంసం చేశారు ఆర్యులు.
సింధూ సంస్కృతి, సాంప్రదాయాలను,
హిందూగా మార్చినారు
అనేది చరిత్రకారులు మనకు అందించిన సమాచారం"[11]

సింధూ నాగరికత కాలంనాటికే ఈ దేశం గ్రామీణ వ్యవస్థలో స్వయంపోషక శక్తితో అభివృద్ధి సాధిస్తున్నది. నాటి ప్రజలు అప్పటికే భిన్నమైన సంస్కృతీ, సంప్రదాయాలను ఏర్పరచుకున్నారు. ఆనాటికే సింధూ ప్రజలకు ఇంతటి గణచరిత్ర కలిగి ఉంది. ఒక స్థిరనివాసం

---

[11] అక్షర దండి యాత్ర. వెంకట్, దండి. పుట: 156, 157.

ఏర్పరచుకోలేని ఆర్యులు, పశువుల కాపరులుగా సంచార జీవనం చేస్తూ ఉండేవారు. ఈ విధంగా ఆర్యులు సంచరిస్తూ మధ్య ఆసియానుండి మనదేశానికి వచ్చారు. ఇక్కడున్న గణ రాజ్యాలను ఆక్రమించుకున్నారు. ఇక్కడ సంస్కృతి, సంప్రదాయాలనే హిందూగా చిత్రించినప్పటికీ, ఆనాటి వాస్తవాలను చరిత్రకారులు బయటపెడుతున్నారని కవి వ్యక్తపరిచాడు.

ఆర్యులు ఈ దేశానికి వలసగా వచ్చినప్పుడు ఈ దేశంలో గణ రాజ్యాలు ఉండేడివి. గణ రాజ్యాలతో ఆర్యులు సంబంధాలు ఏర్పరచుకోవడం. వారి తెలివితేటలతో ఈ దేశ గణరాజ్యాలను ఆర్యులు ఆక్రమించుకోవడం వంటి పరిస్థితులను డి. నటరాజు 'నాగ జాతి గుండె చప్పుడు' అనే కవితలో ఈ విధంగా పేర్కొన్నాడు.

> కోటలో పాగా వేసినట్టు ఏకంగా నువ్వు
> మా రాణితోనో, మా గణనాయకుడితోనో, వ్యాపార నిమిత్తం, స్వార్థాల నిమిత్తం
> సంబంధాలు పెట్టుకునేవాడివి
> .....దేవుళ్ళు, మతాలు, మంత్రాలు, మాయలు, అర్థంకాని భాషలు, అన్నీ ప్రయోగించి
> మాలో కుట్రలు పెరిగేట్టు చేసి
> మాలో వారిచేతనే మా రాణినో, నాయకున్నో చంపించి వేసేవాడివి
> గద్దె నెక్కిన రెండవ రాజుని నీతొత్తుగా చేసుకొని
> పరోక్షంగా నువ్వే మమ్మల్ని పాలించేవాడివి"[12]

పశువుల కాపరులుగా సంచార జీవనం కొనసాగిస్తున్న ఆర్యులు మనదేశానికి వలసగా వచ్చారు. ఆ కాలంలోనే ఇక్కడ పటిష్టమైన గ్రామీణ వ్యవస్థ కొనసాగుతున్నది. ఆర్యులు వ్యాపారం కోసం, స్వార్థం కోసం ఇక్కడున్న గణ రాజ్యాల వారితో మొదట వారు సత్సంబంధాలు ఏర్పరచుకున్నారు. తదనంతరం గణ రాజ్యాలలో అంతఃకలహాలు సృష్టించి ఒకరినొకరు చంపుకునేలా చేసేవారు. చివరకు ఆర్యులకు నచ్చినవారినే నాయకుడిగా నియమించుకునేవారు.

[12] బహుజన శాసనం. నటరాజ్, డి. పుట: 149.

మాయ మంత్రాలు చెప్తూ, భయాందోళనలు కలిగిస్తూ, అంతఃకలహాలు సృష్టించి పూర్తిగా ఆర్యులు ఈ దేశ మూలవాసులను ఆక్రమించుకోవడం జరిగింది.

## 3.4 అమానవీయ వర్ణవ్యవస్థ – రూపకల్పన

భారతదేశంలో సింధూనాగరికత కాలంనాటి వరకు ప్రతి ఒక్కరు కష్టపడి జీవించే విధానమే చారిత్రకంగా కనిపిస్తుంది. వివిధరకాల వృత్తులు ఉండడంవలన అందరి అవసరాలు తీరేవి. వీరి మధ్య ఏనాడుకూడా వైరుధ్యాలు తలెత్తిన దాఖాలాలు కనిపించకపోవడం గమనార్హం. ఆర్యులు వలసగా వచ్చిన తర్వాతనే ముఖ్యంగా ఈ దేశంలో మనుషులమధ్య తారతమ్య భేదాలు కనిపిస్తున్నాయి. ఆర్యులు మనదేశానికి వచ్చిన తర్వాత మనుషుల్లో హెచ్చుతగ్గులు పుట్టించిన విధానాన్ని దండివెంకట్ 'మనుస్మృతి అంటే..?' అనే కవితలో పేర్కొన్నాడు.

"ఆర్యులు నిర్మించిన సామాజిక వ్యవస్థనే
మను ధర్మం.
మనువాద సిద్ధాంతం
బ్రాహ్మణులు శ్రమచేయకూడదు
పూజలు చేయాలి
కేవలం రాజ్యం చేయాలి
ప్రజలపై రాజ్యం ద్వారా శూద్రకులాలను
అణచి ఉంచాలి
క్షత్రీయులు యుద్ధాలుచేయాలి.
రాజ్యానికి రాజుకు రక్షణ కల్పించాలి
వైశ్యులు వ్యాపారం చేయాలి.
రాజుకు, రాజ్యానికి పన్నులు చెల్లించాలి
స్త్రీలకు చదువు,
ఉద్యోగం నిషేధం.

శూద్రులు..... అతిశూద్రులు

చదువు, రాజ్యం చేయడం నిషేధం,

ఆయుధం, ఆస్తి నిషేధం."[13]

ఆర్యులు ఇక్కడి మూలవాసుల ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకోవడం జరిగింది. ఈ ఆధిపత్యం నిరంతరం కొనసాగించాలనే దురాలోచనతో మనుధర్మం అనే సిద్ధాంతాన్ని రూపొందించారు. ఎన్నడులేని విధంగా ఈ సిద్ధాంతం మనుషుల్లో హెచ్చుతగ్గులకు దారి తీసింది. దీని ప్రకారం "సకల సృష్టికర్త అయిన బ్రహ్మముఖం నుంచి బ్రాహ్మణులు, బాహువుల నుంచి క్షత్రియులు తొడల నుంచి వైశ్యులు, పాదాల నుంచి శూద్రులు జన్మించినారు. వేదాలను, శాస్త్రాలను చదవడం, బోధించడం, యజ్ఞాలు చేయడం మొదలైనవి బ్రాహ్మణులు చేయాలి. ప్రజా సంరక్షణ, దానాలు చేయడం, యాగాలు చేయడం మొదలైనవి క్షత్రియ ధర్మాలు. గో సంరక్షణ, వ్యాపారం చేయడం, వ్యవసాయం చేయడం మొదలైనవి వైశ్య ధర్మాలు. శూద్రులకు ఒకటే ధర్మం. అది మిగిలిన వర్ణాల వారికి సేవలు చేయడం."[14] స్త్రీలు కేవలం ఇంట్లో పని చేయడం, మగవారికి సేవలు చేయడం. ఈ విధంగా ఆర్యులు వర్ణవ్యవస్థను సృష్టించి ఈ దేశ మూలవాసులను ఒక భయబ్రాంతులకు గురిచేసి వేలసంవత్సరాలుగా తమ ఆధిక్యతను కొనసాగించారు. ఈ వర్ణవ్యవస్థలో భాగం కానివారిని అంటరానివారుగా చిత్రించడం జరిగింది. వీరు గ్రామీణ వ్యవస్థకు ఏమాత్రం సంబంధం లేకుండా దూరంగా బ్రతకాలి. వీరి పుట్టుకే నీచమైనదిగా భావించారు. అస్పృశ్యులు ఉమ్మిస్తే నేల మైలపడిపోతదని మూతికి ముంతను తగిలించారు. వీరు నడిచిన నేల మైలపడుతుందని నడుముకు తాటాకు కట్టారు. ఎవరు ఏ వర్ణంలో పుడుతే ఆ వర్ణ ధర్మాలను కచ్చితంగా పాటించాలి. తమ ఆధిక్యతను కాపాడుకోవడం కోసం ఆర్యులు ఈ వర్ణ వ్యవస్థ విధానాన్ని ఏర్పాటు చేసుకొని అమలుపర్చారు.

---

[13] అక్షర దండియాత్ర. వెంకట్, దండి. పుట: 157.

[14] **మనుస్మృతి.** కృష్ణారెడ్డి, పానుగోటి. పుట: 10.

ఈ దేశంలో భిన్నమైన సంస్కృతులు, సంప్రదాయాలు, వృత్తులు ఉన్నప్పటికీ కలిసిమెలసి ప్రేమానురాగాలతో జీవించారు. మానవత్వానికి మారుపేరుగా ఉన్న ఈ దేశ స్థితిగతులను ఆర్యులు పూర్తిగా మార్చారంటూ గుడిపల్లి నిరంజన్ 'అది' అనే కవితలో వ్యక్తపరిచాడు.

"అది
ప్రజలను వేల సమూహాలుగా
విడదీసింది!
ఆత్మీయతకు అనురాగానికి
ఆలవాలంగా ఉండడంపోయి
అనైఖ్యతకు నిలయమైంది!
మనిషి పుట్టక ముందే
వృత్తిని నిర్ణయించింది
.....సాంఘిక వివక్షను
మూఢనమ్మకాలను
కులవిభజనను ఉత్పత్తి చేసింది
.....సతీ బాల్య వివాహాలను
బహిరంగంగా సమర్థించింది
.....శారీరక శ్రమ జీవుల్లో
విభజన రేఖలు గీసింది
.....అది మనుశాస్త్రం...!!"[15]

ఒకప్పుడు మనదేశంలో మానవులంతా ఒకటిగా ఉండేవారు. ఆర్యులు వచ్చి ఇక్కడున్న రాజ్యాలను ఆక్రమించుకొన్నారు. మనుధర్మం అనే పాలన గ్రంథాన్ని రూపొందించారు. ఈ గ్రంథం మనుషుల విభజనకు దారితీసింది. రకరకాల వృత్తులు చేస్తున్న వారందరిని వివిధ

[15] లందపొద్దు. నిరంజన్, గుడిపల్లి. పుట: 108, 109.

కులాలుగా ముద్రించింది. వీరు ఎల్లప్పటికి కలవకుండా వైరుధ్యాలను సృష్టించింది. తక్కువకులం, ఎక్కువకులం అనే భేదాలు కల్పించింది. బాల్య వివాహాలు, సతీసహగమనం వంటివి ప్రేరేపించడం, ప్రజల్లో మూఢనమ్మకాలు కలిగించడం అనేక రకాలయిన అసమానతలకు మనుశాస్త్రమే భూమికగా కవి ఉద్దేశ్యపూర్వకంగా పేర్కొన్నాడు. మరొక సందర్భంలో వి. కృష్ణ 'కుటిల మనువు చెప్పెను' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"శూద్రుల పుట్టుక
పూర్వజన్మ పాపాల ఫలం
అనుభవిస్తారు ఈ జన్మలో శూద్రులు సమస్తం
సమాజంలో వైషమ్యాల
కుటిల ఆచార వ్యవహారాలు రచిస్తారు
ధూర్తులకే చెల్లు ఈ అమానవీయ సిద్ధాంతం"[16]

ఈ విధంగా మనుధర్మమే మనుషులల్లో అసమానతలకు దారి తీసిందని బహుజన కవులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

ప్రస్తుతం ఇరవై ఒకటో శతాబ్దం. ప్రపంచం వేగంగా మార్పు చెందుతుంది. మనిషి జీవన విధానం ఆధునికంగా కొనసాగుతున్నప్పటికీ, మనిషి యొక్క ఆలోచనలను మాత్రం ఆధునీకరించలేకపోతున్నడు. నేటికి కూడా మనిషి ఆలోచనలు మారడం లేదంటూ గుడిపల్లి నిరంజన్ 'లందపొద్దు' కవితలో సూచించాడు.

"అంతరిక్షాన్ని అందుకుంటున్నాం
ఆకాశంలో సయ్యాటలాడుతున్నాం
అంగారక గ్రహం నుండి రాళ్ళురప్పలు
ఇష్టంతో ఏర్పరచుకొంటున్నాం
చంద్ర మండలంలో పునాదులు

[16] కావ్య పూలు. సావిత్రిబాయి, పూలే. పుట: 47.

త్రవ్వి ఇల్లే నిర్మిద్దామనుకుంటున్నాం

అయినా...

మనిషి మారలేదు

కుల'జ్యోతు'లారలేదు!"[17]

ఇప్పుడున్న సాంకేతిక ప్రపంచంలో మానవుడు సాధించనిదంటూ ఏమి లేదంటే అతిశయోక్తి కాదనిపిస్తుంది. భూమండలం దాటి అంతరిక్షంలో కూడా ఎన్నో ప్రయోగాలు చేస్తున్నారు. చంద్రమండలం మీద నివసించడానికి కావలసిన సదుపాయాల కోసం పరిశోధనలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి. ప్రపంచం ఇంతటి సాంకేతిక పరిజ్ఞానంతో దినదినాభివృద్ధి సాధిస్తుంటే, ఈ దేశంలో మనిషి కులాన్ని పట్టుకొని వేలాడుతున్నాడని కవి అంతరార్థం.

## 3.5 **ఆధిపత్య భావజాలం**

"ఏ దేశ చరిత్ర చూసిన ఏమున్నది గర్వకారణం, నరజాతి చరిత్ర సమస్తం పరపీడన పరాయనత్వం" అని శ్రీశ్రీ అన్న మాటలు ఎదో ఒక కోణంలో ప్రపంచానికంత అన్వయించుకోవచ్చు. భారతదేశంలో మాత్రం కులపీడన అధికంగా కనిపిస్తుంది. సమాజంలో ఈ ఆధిపత్యం కొనసాగుతున్న తీరును దండి వెంకట్ 'సమాజమంతా ఆధిపత్యాల మయమే' అనే కవితలో ఈ విధంగా పేర్కొన్నాడు.

"సమాజమంతా ఆధిపత్యాల మయమే

అది, ఆర్థికాధిపత్యం కావొచ్చు

కులాధిపత్యం కావొచ్చు

మతాధిపత్యం కావొచ్చు

జాత్యాధిపత్యం కావొచ్చు

ప్రాంతీయాధిపత్యం కావొచ్చు

భాషాధిపత్యం కావొచ్చు

[17] లందపొద్దు. నిరంజన్, గుడిపల్లి. పుట: 116.

పురుషాధిపత్యం కావొచ్చు"[18]

పైన పేర్కొన్న విధంగా చాలా రకాలుగా ఆధిపత్యం కొనసాగుతున్నది. భారతదేశంలో సింధూ నాగరికత కాలం వరకు ఆధిపత్యానికి సంబంధించిన ఆనవాలు కనిపించవు. ఆర్యులు వచ్చి మనుధర్మాన్ని అమలు చేశారు. ఈ మనుధర్మ శాస్త్రం వలన సమానత అనేది లేకుండా పోయింది. కొందరి జీవితాలను హీనంగా, కొందరి జీవితాలను హుందాగా చిత్రించింది. వర్ణ వ్యవస్థ కొనసాగిన కారణంగా ఇప్పటికీ కూడా ఆయా కులాల మధ్య తక్కువ, ఎక్కువ అనే భేదాలు అలాగే ఉన్నాయి. పై వర్ణం వారు లేదా పై కులం వారు, కింది వర్ణం లేదా కింది కులం వారిపై ఆధిపత్యం కొనసాగించడం చూస్తున్నాం.

## 3.6 కులాధిపత్యం

మనదేశంలో కులం లేనిదే మనుగడ అనేది లేకుండా పోయింది. ఇద్దరు వ్యక్తులు పరిచయం అయిన తర్వాత వెంటనే వారి కులం ఏమిటో తెలుసుకోవాలనే కుతూహలం ప్రతి ఒక్కరికి సహజంగానే కలుగుతుంది. పైగా కనీసం ఏ రెండు కులాలు కూడా సమానం అనే భావన ఎక్కడ కనిపించదు. తనకులం కాదంటే కచ్చితంగా ఎక్కువ కులానికో లేదా తక్కువ కులానికో చెందినవారై తప్పకుండా ఉండాల్సిందే. ఎక్కువ కులం వారు తక్కువకులం వారిపట్ల చిన్నచూపు చూడడం, ఆధిపత్యం చెలాయించడం నేటికి కొనసాగుతున్న ప్రక్రియే. ముఖ్యంగా మనుధర్మ సిద్ధాతం ప్రకారం శూద్ర, అతిశూద్ర, శూద్ర వర్ణాలలో ఉన్న మెజారిటీ కులాలు మాత్రం, పై మూడు వర్ణాలలో ఉన్న కులాలకంటే హీనంగా చూడబడుతున్నారు. 'కాలంతో పరుగెడుతున్న కుల సమాజంలో' అనే కవిత ద్వారా దండి వెంకట్ శూద్ర కులాల వారిని ఎలా దూషణకు గురిచేశారో పేర్కొన్నారు.

"కాలంతో పరుగెడుతున్న
కుల సమాజంలో
బ్రతుకుతున్న బక్కకులపోళ్లం..!

[18] అక్షర దండియాత్ర. వెంకట్, దండి. పుట: 30.

కులమెక్కడంటూ ప్రశ్నించే
కుహనా మేధా సంతతికేం తెలుసు
నా కులం బాధలు.
ఒరేయ్, గంగిరెద్దులోడా..,
ఒరేయ్ పిచ్చకుంట్లోడా..,
ఒరేయ్ దొమ్మరోడా..
ఒరేయ్ దాసరోడా..
ఒరేయ్ బహురూపులోడా..
ఒరేయ్ వడ్డెరోడా..
ఒరేయ్ చాకలోడా..
ఒరేయ్ మంగలోడా..
అంటూ
మమ్మల్ని తిట్లకులాలకు
చిరునామా చేసిన కుల సమాజంలో
బతుకున్న బక్కకులపోడి
బాదేం తెలుస్తుంది బడాకులం
చలామణి బాబులకు...?"[19]

ఒకప్పటిలాగ కులదూషణ ప్రత్యక్షంగా లేకపోయినంత మాత్రాన కుల వ్యత్యాసాలు లేవు అనే ప్రచారం బాగా కనిపిస్తుంది. ఒకప్పుడు మూతికి ముంత, ముడ్డికి తాటాకు పెట్టి హింసించారు. ఇప్పుడు అలా లేకపోవచ్చు. కానీ ఈ కాలానికి తగ్గట్టు అణచివేత, అవమానాలు అనేది లేకుండా పోలేదు. ఎవరినైనా హీనంగా తిట్టాలనుకుంటే ఇప్పటికీ కులం పేరును ఉపయోగించడం చూస్తుంటాం. ఈ విధంగా మాదిగోడా, మాలోడా, దక్కలోడా,

[19] అక్షర దండియాత్ర. వెంకట్, దండి. పుట:132,133.

గంగిరెద్దులోడా, పిచ్చకుంట్లోడా, దొమ్మరోడా, వడ్డెరోడా, చాకలోడా, మంగలోడా, అంటూ కులాల పేర్లతో తిట్టడం సహజంగా చూస్తూనే ఉంటాం.

ఆధిపత్య కులాలవాళ్ళు పీడిత కులాలపై వివక్ష చూయించడం ప్రతీచోట కనిపిస్తుంది. ఈ విధానాన్ని కొలకలూరి ఇనాక్ 'ఈ కులాన్నేం చేస్తారు?' అనే కవితలో పేర్కొన్నాడు.

"కులం వల్ల
ఎవరి ప్రయోజనం వాళ్ళకుంది
ఎవరి ప్రమాదం, పరాభవం
పరాజయం, అవమానం వాళ్లకున్నాయి.
పై కులం వాళ్ళు నెత్తిన తన్నినా
కింది కులం వాళ్ళు కాళ్ళు ఒత్తటం వీళ్ళకిష్టం"[20]

ఈ విధానం గ్రామాలలో ఇప్పటికీ కూడా కనిపిస్తుంది. క్రింది కులాలవాళ్ళు ఊరిలో ఉన్న పై కులాలవారి ఆధీనంలో ఉంటూ బ్రతుకుతారు. వారికి ఎదురు తిరగే ప్రయత్నం చేయరు. పై కులాలవారి కుట్రలు కింది కులాలవారికి తెలియనంత కాలం ఎవరికి జరిగే లాభం వారికి జరుగుతుంది. ఎవరికి జరిగే నష్టం వారికి జరుగుతుందని కవి వ్యక్తం చేశాడు. తమ బతుకంతా ఇంకా పై కులాలవాళ్ళ చేతిలోనే ఉందని, వారి ఆధీనంలోనే ఉంటూ బ్రతకడం ఇప్పటికీ చూస్తుంటాం. ఈ విధంగా సమాజంలో కుల వివక్షత అనేది నేటికీ కూడా సజీవంగానే ఉంది.

## 3.7 న్యాయవ్యవస్థ – ఆధిపత్య ధోరణి

ఈ దేశంలో న్యాయదేవతకు కళ్ళు లేవు. అందుకే శిక్షల్లో వ్యత్యాసం సర్వసాధారణం అయిపోయింది. ఈ వ్యత్యాసం అనేది ఇప్పటిది కాదు. దీనికి బీజం వేసింది మనుధర్మ పాలనే. తప్పేదయిన పుట్టిన వర్ణం శిక్ష పరిధిని నిర్ధారిస్తుంది. "బ్రాహ్మణునికి నాలుగు వర్ణాలలో భార్యలుండి వారికి పుత్రులు పుడితే ఉన్న ఆస్తిని పది భాగాలు చేసి నాలుగు భాగాలు బ్రాహ్మణ స్త్రీ

[20] సర్పయాగం. ఇనాక్, కొలకలూరి. పుట: 33.

పుత్రుడికి, మూడు భాగాలు క్షత్రియ స్త్రీ పుత్రుడికి, రెండు భాగాలు వైశ్య స్త్రీ పుత్రునికి, ఒక భాగం శూద్ర స్త్రీ పుత్రునికి ఇవ్వాలి. శూద్ర స్త్రీకి సంతానం లేకపోతే ఆ సంపదను మిగిలిన వాళ్ళు తీసుకోవచ్చు. మిగిలిన వారికి సంతానం లేకపోతే ఆ సంపదలో శూద్ర స్త్రీ పుత్రునికి వాటా రాదు."[21] ఈ విధంగా న్యాయం అనేది సమానంగా ఉండదు. ఈ కాలంలో కూడా న్యాయం అనేది ఆధిపత్య హిందూ భావజాలానికి కట్టుబడి ఉంది. ప్రజాస్వామ్యానికి కట్టుబడి లేదు. ఈ విధానాన్ని పులికొండ సుబ్బాచారి "ఆదర్ ఆదర్...నేను గుడ్డిదాన్ని" అనే కవితలో పేర్కొన్నాడు.

"కళ్లకు గంతలు కట్టుకున్నాను
తరాజు సమంగా ఉందో లేదో ఎలా కనిపిస్తుంది.
ఒక పళ్ళెం ఒరిగిందా
ఏమో...
అవును నిజమే....
అక్కడ రక్తం పారింది నిజమే
కొన్ని "అంటరాని" దేహాలు
కసిగా నరకబడ్డాయి
వరిపొలాల్లో నీటికి బదులు
నెత్తురు పారింది నిజమే...
గుండె తరుక్కుపోతూంది...నిజమే...
ఏండ్లు పూండ్లయినయి
బుగ్గ మీదికి జారిన
కన్నీటి చుక్క ఇన్నేండ్లయినా ఆరలేదు...
నిజమే...
అఫ్ కోర్స్ అఫ్ కోర్స్

[21] మనుస్మృతి. కృష్ణారెడ్డి, పానుగోటి. పుట: 7.

ఆడర్ ఆడర్...

అన్యాయం జరిగిందా...ఎక్కడా ఎక్కడా

సాక్ష్యాలు లేవు...

ఇంకా జైల్లో ఉన్నారా..

వదిలేయండి వాళ్ళు నిర్దోషులు...

మిలార్డ్....మిలార్డ్...మిలార్డ్...ఒక గావుకేక...

ఇష్ మాట్లాడకండి వాళ్లు నిర్దోషులు...

వదిలేయండి....న్యాయం వర్ధిల్లుతూనే ఉంది."[22]

న్యాయానికి కళ్ళు లేవు అని కవి పేర్కొనడంలో అంతరార్థం న్యాయం అనేది అందరిపట్ల ఒకేతీరుగా ఉండదని అవగతం అవుతుంది. కాకపోతే ఈ న్యాయమనేది ఎప్పటికీ ఆధిపత్య పాలకుల భావజాలంవైపు తూగి ఉంటుంది. ఈ దేశంలో కులం పేరుతో ఎన్నో హత్యలు జరిగాయి. కానీ వారికి శిక్ష పడటం లేదు. కారణం ఏమనగా పై కులాలవారు చంపడం వలన వారికి శిక్షలు లేవు. ఒకవేళ నేరస్తులను మొదట బంధించినప్పటికీ, తదనంతరం వారిని నిర్దోషులుగా ప్రకటిస్తుంది న్యాయవ్యవస్థ. న్యాయంలో ఆధిపత్య భావజాల పాలకులదే తుది తీర్పని కవి వ్యక్తపరిచాడు.

## 3.8 ఆధిపత్య భావజాలం – నేటి పరిస్థితులు

పాలన ఏదైనా ఆధిపత్య భావజాలం వాళ్ళ దృక్పథమే అంతిమంగా కొనసాగుతుంది. భారతదేశానికి రాజ్యాంగం రాసిన అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తిని సైతం కేవలం దళితుల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తిగానే చిత్రిస్తుంది ఈ కుల సమాజం. రాజ్యాంగ రచనలో అంబేద్కర్ కృషి లేకపోతే నేటికాలం పరిస్థితులు కనీసం ఈ మాదిరిగా కూడా ఉండేడివి కాదు. అయినప్పటికీ నేడు మనకు సరైన చట్టం లేదనే ధోరణితో రాజ్యాంగంపట్ల అసహనం వ్యక్తం చేయడం జరుగుతుంది. ఈ అసహనానికి కారణం రాజ్యాంగంలో సమాన అవకాశాలకు

[22] బాడిశ ముక్కబోయింది. సుబ్బాచారి, పులికొండ. పుట: 65.

అవకాశం ఇవ్వడమే. దళితుల ప్రతిభ అనేది సమాజంలో కనుమరుగవుతుందని డి. నటరాజు 'సజీవ నెత్తురు' అనే కవిత్వంలో ఇలా పేర్కొన్నాడు.

"మేమెన్ని చదువులు చదువుకున్న సేవల్లో సాహసాల్లో, త్యాగాల్లో
మేము ఎన్ని శిఖరాలు అధిరోహించినా
మీరు మీ పత్రికలు మమ్మల్ని దళితులనే అంటారు
అట్టడుగు ప్రజలే, అంటరాని వాల్లే అంటారు
మా బహుజన కులాల్ని ఎత్తిచూపి, ఆయా కులాల్లో
గొప్ప వాళ్ళు అని మాత్రమే అంటారు
మమ్మల్ని అందరికీ చెందిన వారిగా, ఈ దేశపు
ఘనమైన బిడ్డలుగా మీరు చూడరు"[23]

ఈ విధంగా దళితులు దేశానికి ఎన్నో సేవలు చేసిన ఎన్ని త్యాగాలు చేసిన అగ్రకులాల వారికి వచ్చినంత పేరు రాదు. కేవలం దళితుల్లో ఆణిముత్యం అంటారే కానీ, దేశంలో గొప్ప వ్యక్తిగా కీర్తించడం అరుదుగా కనిపిస్తుంది. వీరనారి ఝాన్సీ పేరు దేశం నలుమూలలా పరిచయం ఉన్నప్పటికీ, వీరనారి ఝాన్సీ గెలుపులో ప్రధాన భూమిక అయినటువంటి ఝల్కరీభాయ్ పేరు నామరూపం లేకుండా చేశారు.

ప్రాంతీయ ఉద్యమాలన్నీ ఆధిపత్య పాలకుల ఆధీనంలో ఉండడానికే పోరాడినట్లుగా కనిపిస్తుంది. ఈ విధానాన్ని కె.పి. లక్ష్మీనరసింహ 'చించిన పేజీ' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"తెల్లోడు పోతే
నల్లోడు బాగుపడుతరంటిరి
దేశం అభివృద్ధిలో జెడ్ స్పీడ్ అంటిరి
బడుగు బలహీన వర్గాలు
బలం పుంజుకుంటయంటిరి

[23] బహుజన శాసనం. నటరాజ్, డి. పుట: 169.

చరిత్రలో మీకు పేజంటిరి

పెన్ను మాత్రం మాదంటిరి..."[24]

దేశం కావొచ్చు, ప్రాంతం కావొచ్చు, ఇంతకాలం పరాయి పాలనలో మనం అభివృద్ధి కాలేమని రకరకాల అభిప్రాయాలు చెప్పి బడుగులను ఉద్యమింపజేసి, తీరా ప్రత్యేక దేశాలు, రాష్ట్రాలు సాధించుకున్నాక అగ్రకుల ఆధిపత్యంలోనే పాలన కొనసాగిస్తారు. బడుగు, బలహీన వర్గాల ఎదుగుదలకు కృషి చేస్తున్నామని కొందరు మాటల్లో చెప్పడమే కాని, ఆచరణలో ఉండదు. అందుకే కవి "చరిత్రలో మీకో పేజంటిరి/పెన్ను మాత్రం మాదంటిరి" అనగా బడుగుల జీవితాలన్నింటిని తమ ఆధీనంలో పెట్టుకొని ఆధిపత్య భావజాల పాలనను కొనసాగిస్తున్నారని పేర్కొన్నాడు.

## 3.9 వర్ణవ్యవస్థపై తిరుగుబాటు

"సవర్ణులు భ్రమింపజేసిన

వర్ణ లోకంలో

ఇవాళ నేను

అవర్ణం గురించి మాట్లాడుతున్నాను

ధర్మాన్ని నాలుగు పాదాలా నడిపిస్తున్నామని

మనిషిని జంతువును చేసిన

వర్ణాశ్రమ మానవ మృగాన్ని వేటాడుతున్నాను"[25]

వర్ణ వ్యవస్థ అనేది మనుధర్మ పాలన వలన మొదలైంది. ఇక్కడ "సవర్ణులు భ్రమింపజేసిన వర్ణలోకంలో" అనగా వివక్ష, పీడన, అంటరానితనం లేని బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు వర్ణధర్మ పాలన ఉండాలని, వర్ణధర్మంతో నడచుకోవాలని సూచించడం జరిగింది. కావున నేడు ఆధిపత్య భావజాలంతో కూడిన వర్ణవ్యవస్థ దురుద్దేశాన్ని బయటపెట్టే ఉద్దేశంతోనే, అవర్ణం

[24] వెన్నెలవాడ. లక్ష్మీనరసింహ, కె.పి. పుట: 52.

[25] చూపుడువేలు పాడేపాట. శిఖామణి. పుట: 41.

గురించి మాట్లాడుతానని కవి చెప్తున్నాడు. మానవ సమూహమంతా ఒక్కటే. వర్ణాశ్రమంపై తిరుగుబాటు చేయాలని కవి అంతరార్థం. నిర్మలమైన మనసు కలిగిన ఈ మానవ లోకంలో వర్ణాలు ఎలా ఆపాదించబడ్డాయని శిఖామణి 'ఆవర్ణం' అనే కవితలో పేర్కొన్నాడు.

"ఒకే ఒక స్వచ్ఛమైన తెల్లటి కాంతి కిరణం లాంటి మనిషిని
రంగు రంగులుగా విడగొట్టిన
ఈ కులం గాజు పట్టకాన్ని
ముక్కలు ముక్కలుగా పగలకొడుతున్నాను"[26]

ఈ భూ ప్రపంచంలోని మానవులందరి మీద స్వచ్ఛమైన తెల్లటి కాంతికిరణాలు పడుతున్నాయి కదా అలాంటప్పుడు మనుషులు ఇన్ని రంగులుగా ఎలా విడగొట్ట పడ్డారని, వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ మొత్తం కూడా ధ్వంసం కావాలని కవి ఉద్దేశం. మానవులను నాలుగు విభాగాలుగా చేసిన వ్యవస్థను అంతం చేస్తానంటాడు శిఖామణి.

"ఏ వర్ణం నన్ను
అవమానవీకరణకు గురి చేసిందో
ఏ వర్ణం నా ఆత్మగౌరవాన్ని
పత్రహరితాన్ని నాకి వేసే ఆకు పురుగులా నాకి వేసిందో
ఆ వర్ణాన్ని తుడిచి వేస్తున్నాను
కవిని నేను
వర్ణ చాపాన్ని విడగొట్టడానికి వచ్చిన
దళిత కవిని నేను"[27]

మానవులలో అసమానత జీవితాలకు ప్రతీకగా నిలిచింది వర్ణ వ్యవస్థ. పత్రహరితాన్ని నాకివేసిన ఆకుపురుగు మాదిరిగా ఆధిపత్య పాలనలో బహుజన ప్రజల జీవితాలు

---

[26] చూపుడువేలు పాడేపాట. శిఖామణి. పుట: 41

[27] చూపుడువేలు పాడేపాట. శిఖామణి. పుట: 42.

అంధకారంలోకి నెట్టబడుతున్నాయి. బహుజనులు మనుషులమనే భావన లేకుండా కేవలం బానిసలుగానే బ్రతకడానికి అలవాటు పడిపోతున్నారు. ఆత్మ గౌరవంగా బ్రతకకుండా చేసిన ఈ వర్ణవ్యవస్థను పూర్తిగా విస్మరించాలని అందుకు దళిత కవులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చాడు.

## 3.10 ఆహారంపై ఆంక్షలు

ప్రపంచంలో ఉన్న ఏ జీవి అయినప్పటికీ, బ్రతకాలంటే మాత్రం ఆహారం అనేది తప్పనిసరిగా కావాల్సిందే. ఆదిమ కాలంలో బలమైన జీవులు బలహీన జీవులను ఆహారంగా ఉపయోగించుకోవడం అనేది సర్వసాధారణమైన విషయం. మొదట మానవుడు కూడా ఇతర జీవులను వేటాడి తిన్నాడు అనే విషయం మనందరికీ తెలిసిందే. అదేవిధంగా ఇప్పటికీ ఈ భూమి మీద ఉన్న జీవులు చాలా జీవులను తమ ఆహారంగా ఉపయోగించుకుంటున్నాయి. కానీ మనుషులలో కొన్ని వర్గాలవారు కొన్ని జీవులను తినకూడదని ఆంక్షలు విధించారు. ముఖ్యంగా ఈ దేశంలో చాలా రకాల సంస్కృతులు, ఆచారాలు ఉన్నాయి. కానీ ఒకే ఒక వర్గానికి చెందిన ఆచారాలను మిగతా వర్గాల వారికి రుద్దడం జరుగుతుంది. ఇది అతిక్రమించిన వారికి శిక్షలు కూడా వేస్తున్నారు.

ఈ దేశంలో ఏ రెండు కులాల సంస్కృతి, ఆచారాలు ఒకే విధంగా ఉండాలనే నిబంధన లేదు. కొన్ని కులాలవారు ఈ దేశంలో గొడ్డు మాంసం తినడం అనేది సాధారణమే. ఎప్పటినుండో తింటున్నారు కూడా. కానీ నేడు హిందూ ఆధిపత్య భావజాలం గల వ్యక్తులు గో మాంసం తినడం మన సాంప్రదాయం కాదని భారతదేశంలో ఎవరు తినకూడదని ఆంక్షలు విధిస్తున్నారు. దానికి వ్యతిరేకంగా కొమ్ము సుధాకర్ 'ఇంగిలం' అనే కవిత్వంలో ఇలా పేర్కొన్నాడు.

> "గాడిదలు, పందులు, గుర్రాలు
> తింటే లేని రోత
> గడ్డిదినే గొడ్డును తింటే

గలతెందిరా బద్మాష్"[28]

ఈ దేశంలో ఎన్నో రకాల మాంసాహారాలు తింటున్నారు. ఇన్ని రకాల మాంసాహారాలు తింటే ఏమీ కానప్పుడు కేవలం గోడ్డును తింటే ఏమవుతుంది అని కొమ్ము సుధాకర్ ఆవేదనను వ్యక్తపరిచాడు. పశువులను రక్షించాలని, హత్య చేయకూడదని, మనుషులను మాత్రం హతమార్చడం విడ్డూరంగా ఉంది. ఇలాంటి సంఘటనలు ఎన్నో కనిపిస్తున్నాయి. అధికారపక్షంలో ఉన్న రాజకీయ నాయకులే బహిరంగంగా గోహత్యలు చేస్తే చంపేస్తామంటూ బెదిరిస్తున్నారు. ఇలాంటి విధానాన్ని నిరసిస్తూ గుడిపల్లి నిరంజన్ 'గోవుల పై...!' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"పక్కనున్న మనిషిని
అసహ్యించుకుంటూ
ధర్మశాస్త్రాలు బహు గొప్పవంటాడతడు
మనిషి ఆకలిపై
లేని ప్రేమను
గోవులపై కుమ్మరించిండు
విశ్వ మానవ ప్రేమ వర్ధిల్లాలని
త్రిశూలం పైకెత్తిండు....!
బహుజనులు జాగ్రత్త....!"[29]

ఈ దేశంలో గోహత్యలు, దాడులు అనేకం జరుగుతున్నాయి. మనిషికి, మనిషికి మధ్య ఉన్న ప్రేమానురాగాలకంటే మిగతా జంతువుల పట్ల ఉన్న ప్రేమ గొప్పగా మారిపోయింది. మనిషిని మనిషిగా గుర్తించలేని ధర్మం ఎలా గొప్పది అవుతుందంటూ కవి అంతరార్థం 'మనుషుల ఆకలిపై లేని ప్రేమ' అని అనడంలో మనుషులకు కూడు లేక అలమటించిపోతున్న దేశంలో గోవులపై మమకారం చూపించడం ఎలా ప్రేమ అవుతుందని పేర్కొన్నాడు. హిందూ

---

[28] ఉగ్గం. సుధాకర్, కొమ్ము. పుట: 29.

[29] లందపొద్దు. నిరంజన్, గుడిపల్లి. పుట: 51.

సంస్కృతి పేరిట దేశం నలుమూలల హత్యలు జరుగుతున్నాయి. కావున గోమాసం తినే ప్రజలు మతోన్మాదులపట్ల కాస్త జాగ్రత్తగా ఉండాలని కవి పేర్కొన్నాడు.

## 3.11 దేశభక్తికి కొలమానం ఏమిటి?

భౌగోళిక సరిహద్దులను ఏర్పాటుచేసుకొని నేడు దేశమని వ్యవహరించుకుంటున్నాం. భౌగోళికంగా ఉన్న మనదేశమునకు భారతదేశం అని నామాతరం కలదు. భారతదేశంలో ఉన్న మనుషులందరిపట్ల సమానమైన ప్రేమానురాగాలు కలిగి ఉండడమే దేశభక్తికి నిదర్శనం. మనుషులను కాకుండా కేవలం భౌగోళిక సమూహాన్ని దేశభక్తిగా భావించే వారిని ఉద్దేశించి గురజాడ ఇలా పేర్కొన్నాడు. దేశమంటే మట్టి కాదోయ్/దేశమంటే మనుషులోయ్ అని తెలిపాడు. అంటే మనుషుల మధ్య ఉండే బంధాలని దేశభక్తికి కొలమానంగా గురజాడ పేర్కొనడం గమనార్హం. దేశం మీద ప్రేమ ఉండడం అంటే చుట్టుపక్కల ఉన్న మనుషుల మీద ప్రేమానురాగాలు కలిగి ఉండటం. ఇక్కడే పుట్టి, పెరిగిన మనుషులకు ప్రత్యేకంగా దేశభక్తిని ఎలా నిరూపించుకుంటారని, దేశభక్తిని నిరూపించుకోవడానికి ఏమైనా కొలమానం ఉందా అని దండి వెంకట్ ఇలా ప్రశ్నిస్తున్నారు.

> "స్వయం ప్రకటిత దేశభక్తుడికి
> దేశభక్తి సర్టిఫికెట్ కావాలట!
> అదెలా సాధ్యం?
> దేశభక్తి సర్టిఫికెట్ అంటే మాటలా ఏంటి?"[30]

దేశభక్తి కలిగి ఉండాలనే భావనతో హిందూ ఆధిపత్య భావజాలం ఉన్న వ్యక్తులు ఆశించడం జరుగుతుంది. ఈ రకంగా వారి దృష్టిలో దేశభక్తి కంటే మతభక్తికి ప్రాధాన్యం ఎక్కువగా ఉంటుంది. దీనినే వారు దేశభక్తిగా కొలుస్తారు. దేశంపై భక్తిని ఎలా నిరూపించుకోవాలో వారే నిర్దేశిస్తారు. దానికి ప్రత్యేకంగా ఒక సర్టిఫికెట్ పెట్టిన బాగుండు.

[30] అక్షర దండయాత్ర. వెంకట్, దండి. పుట: 28.

ఒకవేళ సర్టిఫికెట్ పెట్టిన దానికి ఎలాంటి కొలమానాలు అవసరం అవుతాయి? ఇది సాధ్యపడే విషయమేనా అంటూ ప్రశ్నించాడు.

ఒకవేళ దేశభక్తిని నిరూపించుకోవాలి అనుకుంటే దానికంటూ ఒక సర్టిఫికెట్‌ను ఏర్పాటుచేసిన నిజమైన దేశభక్తుడిగా నిరూపించుకోగలవా అని దండి వెంకట్ 'దేశభక్తి సర్టిఫికెట్ కావాలంట?' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"అయినా నీవు పెట్టుకున్న
దరఖాస్తు పరిశీలించాలి కదా?
నీవు ముందుగా
పూలే, బాబాసాహెబ్‌లకు
నష్టపరిహారం చెల్లించి
రసీదు పొందు"[31]

ఒకవేళ దేశభక్తి సర్టిఫికెట్ పొందాలనుకున్నా ప్రధానంగా మనుషులంతా సమానం అనే భావన ఉండాలి కదా!, మనుషులు సమానమనగా ఇంతకాలం ఆధిపత్యంతో దోచుకున్న బహుజనుల సంపదను అందరికీ పంచి దేశభక్తిని నిరూపించుకో అని కవి భావన. పూలే, అంబేద్కర్‌లు ఈ సమానత కోసమే కదా పోరాడింది. వారి లక్ష్యాలను నెరవేర్చి ఈ దేశానికి నిజమైన వారసుడనని నిరూపించుకో అని కవి పేర్కొన్నాడు. ఇంకా చెప్పాలంటే ఈ దేశం కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన వారిలో బహుజనులు ఉన్నారంటూ 'పునరావృతం' అనే కవితలో దండి పేర్కొన్నాడు.

"ఈ దేశం కోసం
ఎన్నో త్యాగాలు,
బలిదానాలు
చేసిన వారసత్వానికి

[31] అక్షర దండయాత్ర. వెంకట్, దండి. పుట: 29.

దేశభక్తి సర్టిఫికెట్ అడుగుతారా"[32]

ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించిన వారిలో బహుజనులు ప్రధాన భూమిక అని కవి పేర్కొన్నాడు.

ఆధిపత్య భావజాలం ఉన్న వర్గాల కింద అణిగిమణిగి ఉండడమే దేశభక్తిగా మారిందంటూ దిలావర్ తన 'త్యాగాలమై రాలిపోదాంరా' అనే కవితలో పేర్కొన్నాడు.

"దేశ భక్తి అంటే
మీసం మెలేసే నీ భావజాలానికి
నేను దాసోహం అనడం కాదు"[33]

ఏదో ఒక భావజాలానికి ముడిపడి ఇదే దేశభక్తి అన్నట్లయితే, అది దేశభక్తి కాదని అది దాసోహమని కవి పేర్కొన్నాడు. దేశభక్తికి కొలమానమంటే, చుట్టుపక్కల మనుషులపై చూపే ప్రేమ మీదనే ఆధారపడి ఉంటుంది. ఈ దేశంలో ఉన్న వారిని అవమానపరుస్తూ, దాడులు చేస్తూ ఉండడం దేశభక్తిగా పరిగణించబడదు. పైగా పొరుగు రాష్ట్రంలో మనజాతి వారికి అన్యాయం జరుగుతుందని వాదనలెన్నో చూస్తుంటాం. ఇది కూడా దేశభక్తిగా పరిగణింపబడదు. దేశభక్తి అంటే ఏ కులమైన, మతమైనా ఈ దేశస్థులపై ఉండే అభిమానమే దేశభక్తికి నిదర్శనంగా తీసుకోబడుతుంది.

## 3.12 ప్రశ్నించే గొంతును నొక్కివేయడం

"2014 ఎన్నికల ద్వారా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి హయాంలో ఆర్ఎస్ఎస్ శక్తులు హిందుత్వ ఎజెండాను అమలు చేయడానికి పూనుకుని దేశంపై విరుచుకుపడ్డాయి. ఈ దేశంలో బతికి ఉండాలంటే తిండి, బట్ట, ఇష్టాలు ఇలా ప్రతి అంశంపై వారు చెప్పిందే అమలుచేయాలన్నాయి. ఆవు మాంసం పేర దళితులు, ఆదివాసీలు, మైనార్టీలు, మహిళలు ఇలా భిన్న వర్గాల ప్రజల మీద దాడులు చేస్తాయి. తర్వాత ఆ ప్రజల తరపున మాట్లాడే

---

[32] అక్షర దండయాత్ర. వెంకట్, దండి. పుట: 36.

[33] లంబ హై సఫర్. దిలావర్. పుట: 65.

మేధావులు, హక్కుల కార్యకర్తలు, జర్నలిస్టులు, న్యాయవాదులు ఇలా గొంతు విప్పే ప్రతి ఒక్కరిపై ప్రారంభమైన దాడులు చివరకు హత్యల వరకు సాగాయి. నేటికీ సాగుతూనే ఉన్నాయి."[34] వాస్తవానికి భావప్రకటన అనేది మనకు రాజ్యాంగం కల్పించిన హక్కు. కానీ ఆధిపత్య భావజాలం గల సమాజం ఈ భావప్రకటన చట్టాన్ని అధిగమించి తమ చేతుల్లోకి తీసుకుంటుంది. బహుజనులు తమకు జరిగిన అణిచివేతకు సంబంధించిన అంశాలను లేవనెత్తినప్పుడు అగ్రకుల భావజాల వర్గాల వ్యక్తులు వారిపై దాడికి దిగుతున్నారు. హత్యలు కూడా చేస్తున్నారు.

"హిందూ ఫాసిస్ట్ క్రౌర్యానికి మరో ప్రజాతంత్ర మేధావి బలైపోయింది. ఈసారి దళితుల పక్షాన, రైతుల పక్షాన, అణగారిన కులాల, వర్గాల, మైనార్టీల పక్షాన అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని పోరాడుతున్న గౌరీ లంకేశ్ వంతయింది. సెప్టెంబర్ 5,2017 రాత్రి 8గంటల సమయంలో తన పని ముగించుకుని ఇంటికి వచ్చిన గౌరీ లంకేశ్‌ని బైక్‌పై వచ్చిన సాయుధ దుండగులు పాయింట్ బ్లాంక్ రేంజిలో తుపాకితో కాల్చి చంపారు. స్వేచ్ఛగా ఒక అభిప్రాయం చెప్పానుగా ఒక భావజాలం కలగనివ్వని ఫాసిస్టు శక్తుల పరాకాష్ట గౌరీ లంకేశ్ హత్య. రోజు రోజుకి సమాజం పక్షాన నిలబడి నిలదీసే గొంతుకలను నులిపి వేస్తున్న శక్తులదే పైచేయి కావడం ఆందోళన కలిగిస్తుంది. తమ భావజాలంతో ఏకీభవించని వారిని హతమార్చడాన్ని ఒక విధానంగా కాషాయి మూకలు అభివృద్ధి చేస్తున్నారు."[35] ఈ విధంగా జరుగుతున్న మూక హత్యలకు వ్యతిరేకంగా దండి వెంకట్ 'ప్రశ్నించే గొంతుకు రక్షణ కావాలి' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"ప్రశ్నించే గొంతుకు
రక్షణ లేని రాజ్యం
అంతరించడం ఖాయం
ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలకు

---

[34] నడుస్తున్న తెలంగాణ సెప్టెంబర్ 2018(మాసపత్రిక). స్నేహలత, ఎం(సంపా). పుట: 05

[35] బహుజన కెరటాలు అక్టోబర్ 2017(మాసపత్రిక). సుబ్బారావు, దుర్గం. పుట: 02.

ప్రజాస్వామ్యమే రక్షణ కదా
ప్రభుత్వాలు చట్టాన్ని అతిక్రమించినప్పుడు
ప్రశ్నించేది ప్రజాస్వామ్యమే కదా…"[36]

ఇక్కడ 'ప్రశ్నించే గొంతుకు రక్షణలేని రాజ్యం అంతరించడం ఖాయమని' పేర్కొంటూ కవి భావప్రకటనకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలన్నాడు. లేదంటే ప్రశ్నించడమనేది నశించిపోతుంది. ప్రశ్నించడమనేది నశించినట్లయితే సామాజిక న్యాయమనేది జరగదు. ప్రభుత్వాలు చట్టాన్ని అతిక్రమించినప్పుడు ప్రజలు తిరుగుబాటు చేసే వాతావరణం లేనట్లయితే ప్రజాస్వామ్యానికి తావుండదు. చట్టాన్ని ధిక్కరిస్తూ హిందూ ఆధిపత్య భావజాల పాలనతో ప్రశ్నించే గొంతును ఎలా నొక్కివేయబడుతుందో ఉదయమిత్ర 'పయనించే కోయిలా' అనే కవితలో పేర్కొన్నాడు.

"అది గొంతెత్తి పాడిందనీ…
హక్కులకోసం నినదించిందనీ…
మతపుకత్తి అంచున
గడ్డకట్టిన రక్తాశ్రువుల పట్టి చూపిందనీ
దాని గూడును చెదరగొట్టారు…
దాని బతుకుల నిప్పులు పోశారు…"[37]

కవి అభిప్రాయం ప్రకారం హిందూ ఆధిపత్య భావజాల పాలకులు స్వేచ్ఛను,(ప్రశ్నను) అణచి వేస్తున్నారు. ఆధిపత్య పాలనను పాట రూపంలో పాడటం లేదా తమహక్కుల కోసం నినదించడం, కరుడు కట్టిన మతఛాందస భావజాలాలను ఎత్తిచూపడం వంటి వాటిని సహించక మనువాద భావజాలమే ఎల్లకాలం కొనసాగాలని ప్రశ్నించడం అనే విధానాన్ని నామరూపాలు లేకుండా చేస్తున్నారు.

---

[36] అక్షర దండియాత్ర. వెంకట్, దండి. పట: 63

[37] కాలిబాట. ఉదయమిత్ర. పుట: 38.

### 3.13 మూలవాసులు, విదేశీయులు – బహుజనుల వాదన

కొన్ని వర్గాలకు చెందినవారు మూలవాసులని, కొన్ని వర్గాలకు చెందినవారిని విదేశీయులనే వాదోపవాదాలు సమాజంలో వినిపిస్తూనే ఉంటాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈ దేశం మూలచరిత్రను హిందూ సంస్కృతిగా చెబుతారు. అందరూ హిందువులు అయినప్పుడు అందరి సంస్కృతులు ఒకేలా ఉండాలి కదా! శ్రామిక వర్గాలైనవారు గ్రామదేవతలను కొలిస్తే, ఆర్యసంతతి వర్గానికి చెందినవారు బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు మొదలగు దేవుళ్ళను కొలుస్తారు. పరిపాలనాధికారం బ్రాహ్మణ వర్గాలవారి చేతిలో ఉండటం కారణంగా ముస్లీం, క్రిస్టియనేతరులు తప్ప మిగతా వారందరం హిందువులమేననే భావాన్ని అందరిపై రుద్దారు. ఈ విధంగా శ్రామిక వర్గాలవారు ఆర్యసంతతి సంస్కృతిని తమ సంస్కృతిగా భావించుకున్నప్పటికీ, ఆర్యసంతతివారు మాత్రం శ్రామికవర్గాల వారి సంస్కృతిని సొంతం చేసుకోలేకపోయారు. అందుకే శ్రామికవర్గాల దేవుళ్లకు, ఆర్యసంతతి వర్గాల దేవుళ్లకు ఏ విధంగానైనా ఒకటిగా కలవలేరు. మనమంతా హిందువులమే అని చెప్పే ఆర్యులు, శ్రామికుల మూలసంస్కృతిని సొంతం చేసుకోవాడానికి మాత్రం సిద్ధంగా ఉండరు. ముస్లీంలు, క్రిస్టియన్లు మాత్రం విదేశీయులని, వారిది మన సంస్కృతి కాదని పనిగట్టుకొని ప్రచారం చేస్తుంటారు. ఏ మతం నుండి ఏ మతంలోకి మారినప్పటికీ, వాళ్లంతా ఈ దేశ ప్రజలు అనే విషయం మరిచిపోవద్దు. ఈ దేశ మూలవాసులమని చెప్పుకునే ఆర్యులను ఉద్దేశించి దండి వెంకట్ ‘ఎవరిదిరా విదేశీ భావజాలం?’ కవితలో ఇలా పేర్కొన్నాడు.

> “వలసవాద ఆర్యులు సృష్టించిన
>
> మనువాద భావజాలం స్వదేశీనా?”[38]

ఈ దేశం మూలవాసులము, ఈ దేశ మూల సంస్కృతి మనది అని ఆర్యులు చెప్పుకోవడం సమంజసంకాదని కవి అభిప్రాయం ఎందుకనగా ఆర్యులు మొదటగా ఈ దేశానికి వలస వచ్చినవారు. ఇక్కడి మూల వాసులను లోబర్చుకొని మనువాదాన్ని ప్రజలకు అంటగట్టారు. వీరు

[38] అక్షర దండియాత్ర. వెంకట్. దండి. పుట: 198.

ప్రజలలో కల్పించిన మనువాదం కూడా మనదేశానికి మూలం ఎలా అవుతుందని కవి వ్యక్తం చేశాడు. ఈ దేశ మూలవాసులను ఆర్యులు లోబరుచుకున్నారు. అనంతరం చాతుర్వర్ణ వ్యవస్థను రూపొందించి శూద్రులను బానిసలుగా మలచుకున్నారు. లొంగనివారిని దూరంగా వెలివేశారు. వర్ణవ్యవస్థలో హీనంగా చూడబడిన అతిశూద్ర వర్ణాలవారు మనుషులుగా గుర్తించే వారిపట్ల ఆసక్తత కనబరిచారని ఇలాంటి కారణాలే మతం మారడానికి దోహదం చేశాయని డి.నటరాజు 'నిజం' అనే కవితలో తెలిపాడు.

"వందల ఏళ్ల క్రితం మా మాల మాదిగలే
ఇస్లాం మతం పుచ్చుకొని ముస్లింలయ్యారు
వాళ్లు రక్త బంధురీత్యా మా అన్నదమ్ములే"[39]

హిందూ మతంలో కనీసం మనిషిగా గుర్తించక వెలివేయబడ్డవారు అతిశూద్రులు. ఇలాంటి పరిస్థితులలో కనీసం మనిషిగా ఆదరించే వారిపట్ల అతిశూద్రులు ఆకర్షితులయ్యారు. ఆ విధంగానే ఇస్లాం మతంలోకి వెళ్లారు. తర్వాత వచ్చిన క్రిస్టియన్ మతంలోకి కూడా వెళ్లారు. ఈ విధంగా ఇతర మతంలోకి వెళ్లారే కానీ, ఆయా మతాలలో ఉన్న ముస్లింలైన, క్రైస్తవులైన ఈ దేశ మూలవాసులేనని కవి అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు.

ఈ దేశంలో ముస్లీంల పట్ల వివక్ష ఎక్కువగా ఉంటుంది. వారు పరాయీకరణకు గురయ్యే సందర్భాలు ఎన్నో ఎదురవుతూనే ఉంటాయి. అలాంటి ఘటనలకు నిసార్ తన 'ముసల్మానులం' అనే కవితలో తీవ్రంగానే స్పందించాడు.

"ముసల్మానులం మేము
ఈ దేశ మూలవాసులము
రంగు జూడు మాది, రూపు జూడు
ఎత్తు జూడు మాది, లావు జూడు
భాష జూడు మాది యాస జూడు

[39] బహుజన శాసనం. నటరాజ్, డి. పుట: 132.

జంబూని స్థానీయులం మేము! అంత

జాంబవంతుడి వారసులము"[40]

ముస్లీం మతాన్ని స్వీకరించినప్పటికీ, ముస్లీంలుగా విభజించినప్పటికీ మేము ఈ దేశ మూలవాసులమే అని చెప్తున్నాడు కవి. ఎందుకనగా శ్రామికవర్గాల వారికి అతి దగ్గరగా కలగలుపుగా ఉండే దేశ ముస్లీంలది జాంబవ వారసత్వమని ముస్లీం అయినంత మాత్రాన మేము పరాయి దేశస్థులం కాదని ఈ దేశ మూలవాసులమని కవి తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు.

ఆయాకాలంలో ఉన్న పాలకుల ప్రభావం కావచ్చు. మరే ఇతర కారణాలైన ఇక్కడున్నవారే రకరకాల మతాలను అవలంబించారు. అంతమాత్రాన వారు విదేశీయులు కారని, దేశీ, విదేశీ, సంస్కృతులు, ఆచారాలనే వాదనలు ఈ ప్రపంచీకరణ యుగానికి సమతూగుతున్నాయి. అందుచేత ఇక్కడున్న ప్రజలపట్ల విదేశీకరణతో వివక్ష చూపడం సరైనది కాదు.

## 3.14 బహుజన– బ్రాహ్మణ వ్యత్యాసం

ఈ దేశంలో కులాన్నిబట్టి, ప్రాంతాన్నిబట్టి, మతాన్నిబట్టి రకరకాల సంస్కృతులు ఉన్నాయి. ఒకే కులం అయినప్పటికీ కూడా ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో సంస్కృతి, ఆచారాలు కనిపిస్తాయి. ఈ విధంగా దేశంలో రకరకాల సంస్కృతి, ఆచారాలు ఉన్నప్పటికీ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ(బహుజన)లకు, బ్రాహ్మణులకు మధ్య వ్యత్యాసం ఎక్కువగా కనిపిస్తుంది. ముస్లీంలు తప్ప మిగతా వారంతా హిందువులుగా ముద్ర వేసినప్పటికీ బ్రాహ్మణులకు, బహుజనులకు జీవన విధానంలో, సంస్కృతిలో, ఆచార వ్యవహారాల్లో ఎలాంటిపొంతన కనిపించదు. గ్రామ, కులదేవతలు కేవలం శ్రామిక వర్గాల వారికి మాత్రమే ఉంటాయి. ఈ గ్రామ, కుల దేవుళ్ళకు బ్రాహ్మణులకు ఎలాంటి సంబంధం ఉండదు. అంటే బహుజనులు దైవంగా ఆరాధించే దేవుళ్ళకు బ్రాహ్మణులు ఏమాత్రం దగ్గరవ్వరు. బ్రాహ్మణుల దేవుళ్ళను మాత్రం అందరం హిందువులమనే భ్రాంతిని కలిగించి బహుజనులను ఆకర్షితులు చేశారు. బహుజనులు పూర్తిగా శ్రమను

---

[40] ముఖామి. స్కై బాబ(సంపా). పుట: 69.

నమ్ముకొని బ్రతుకుతారు. బ్రాహ్మణులు మాత్రం ఈ దేశంలో దైవారాధన చేయడం తప్పా మిగతా శ్రమ చేసిన దాఖలాలు కనిపించవు. బ్రాహ్మణులు, ముస్లీంలను, క్రైస్తవులను శత్రువుగా, పరాయీకరణగా చేసి బహుజనులను సొంతం చేసుకున్నారు. అందరం హిందువులమని చెప్పే బ్రాహ్మణుల కపటత్వమును గుడిపల్లి నిరంజన్ 'ఎరుక' దీర్ఘ కవిత్వంలో ఇలా పేర్కొన్నాడు.

"అబ్బా...!
ఎంత తేనెపూసిన కత్తులు
గొంతులు తెగేంత వరకు తీపినే
మీ మతం మా మతం ఒక్కటే నంటివి
మీ సంస్కృతి మా సంస్కృతి ఒక్కటేనంటివి
మీ జాతి మా జాతి ఒక్కటేనంటివి
మరి మీకున్న సంపద మాకేదీ?
మీకున్న హక్కులు మాకేవి?"[41]

బ్రాహ్మణులు బహుజనులను కలుపుకొని అందరం ఒకటే అనే నినాదం వెనుక ఎంత కుట్ర దాగి ఉంది. ఇక్కడ కవి 'ఎంత తేనె పూసిన కత్తులు/గొంతులు తెగేంత వరకూ తీపినే' అనడంలో బహుజనులను అక్కున చేర్చుకుంటూనే వారిని నిలువునా ముంచెత్తుతున్నారని కవి అంతరార్థం. పొంతనలేని బహుజనుల బ్రాహ్మణుల సంస్కృతి ఒక్కటే ఎలా అవుతుంది. ఒకవేళ ఒకటే అయినప్పుడు ఈ దేశంలో బ్రాహ్మణుల దగ్గర ఉన్న సంపద బహుజనుల దగ్గర ఎందుకు లేదని బహుజన కవుల ఆవేదనలో తెలుస్తుంది.

## 3.15 విప్లవం, బహుజనం – వైవిధ్యం

ఈ దేశంలోకి ఆర్యులు వచ్చిన తర్వాత మనుషులను విభజించడం, మనుషులను అసమానతలకు గురి చేయడం జరిగింది. అనగా మనువాద పాలన వలన హిందూ ఆధిపత్య భావజాలంతో బహుజనులకు వివక్షత అనేది ఎదురయింది. ఈ అసమానత వివక్ష కారణంగా

[41] ఎరుక. నిరంజన్, గుడిపల్లి. పుట: 99.

బహుజనులు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటుకు గురికావడం జరిగింది. ఏదో ఒక కారణంగా హిందూ ఆధిపత్య భావజాలంతో హిందూయేతర ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వామపక్ష భావజాలంగల పార్టీలైన, సంఘాలైన ఈ దేశంలో కేవలం వర్గ దృక్పథంతో మాత్రమే వివక్షతను చూస్తున్నారు. మనదేశంలో అత్యధికంగా వివక్షత అనేది కులాన్ని ప్రాతిపదికగా చేసుకొని జరుగుతుంది. కావున హిందూ ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాడుతున్న వామపక్ష భావజాలం, బహుజన భావజాలం కలిగిన వారందరూ ఐక్యం కావాల్సిన అవసరం ఉంది. వామపక్ష పార్టీలలో కూడా అగ్రకులాల వారిదే ప్రధాన భూమికగా ఉన్నందున కులాధిపత్యం అనేదానికి వారు ఒప్పుకోరు. అదే దృక్పథం ఉంది. కాబట్టి దళితులు వామపక్ష భావజాలంలో సైతం వ్యతిరేకించే ధోరణి కనిపిస్తుంది. "కంచికచర్ల కోటేశు వంటివారిని చెట్టుకు కట్టేసి కాల్చినా ప్రతిస్పందనే గాని ఆవిర్భవించిన ఉద్యమం ఆవిర్భవించకుండా పోయింది. దళితుల సారథ్యంలోనే అది ఉద్యమంగా చారిత్రక మలుపు తిరిగింది. అగ్రకుల దురహంకారాన్ని ఎదిరించి ప్రతిఘటించే దళిత కులాల ఆత్మగౌరవ పోరాటంగా ఆవిర్భవించింది. అయినా దాన్ని కుల ప్రమేయంలేని భూస్వామ్య వర్గదాడిగా చిత్రించి కమ్మకులాన్ని కాపాడచూశారు. ఆ సందర్భంగా ఉ. సాంబశివరావు, 'డా.కంచ ఐలయ్యలు' కారంచేడు దళితులపై కమ్మ భూస్వాముల దాడి అని ఓ కరపత్రం రాస్తే...విప్లవపార్టీ కమ్మ అనే పదం తొలగించి "కారంచేడు హరిజనులపై భూస్వాముల దాడి"అని మార్చారు."[42] వామపక్ష భావజాలంలో కూడా అగ్రకుల ధోరణి కనిపిస్తోందని డి.నటరాజ్ 'ప్రేమ ప్రపంచం' అనే కవితలో పేర్కొన్నాడు.

> "విప్లవాల యుగం మనది– విప్లవిస్తే జయం మనది అంటూ
> మా తండ్రి తాతల జీవితాల్ని బలిగొన్నావు
> ఇంకా ఎంతమంది ఎన్ని తరాలు బలి కావాలి నీకు?
> ఆది నుంచి పేరుగన్న మానవ శత్రువులలో

[42] దళిత ప్రతిఘటనా పోరాట నినాదం. నాగరాజు. పాపని. పుట: 69,70.

నువ్వు ఒక కొత్త శత్రువుని అనీ

నీ గమ్యం నియంతృత్వమూ అధికార కాంక్షయేననీ తెలిసింది మాకు,

ఓ కమ్యూనిస్టు ప్రభావిత సోదరులారా!"[43]

వామ పక్షంలో ఉన్న అగ్ర కులస్తులు బహుజనులను విప్లవంవైపు మలచుకున్నారు. ఈ విప్లవ పోరాటంలో బహుజనులు ఎందరో బలైపోయారు. వేల సంవత్సరాలుగా మనువాద పాలనకు బహుజనులు అణచివేతకు గురయ్యారు. కులాధిపత్యంతో వామపక్ష భావజాల పార్టీలు కూడా బహుజనులను అణచివేస్తున్నారు. ఈ వామపక్ష భావజాల కాంక్ష కూడా బహుజనులను ఎల్లకాలం వివక్షతకు గురిచేసే ధోరణుల్ని కవి పేర్కొన్నాడు. వామపక్ష పార్టీలలో, సంఘాలలో అగ్రకుల ధోరణి ఉన్నదని బహుజన సాహితీవేత్తలు ఈ విధానంపై తీవ్రంగా ప్రతిఘటించారు. జిలుకర శ్రీనివాస్ 'ఎర్ర మనువు' అనే కవితలో వామపక్షంపై వ్యతిరేక ధోరణిని ఇలా తెలిపాడు.

"యెహీ! నీ తలలో ఎర్రగుడ్డ

అది మా ముసలి విసిరేసిన ముట్టు గుడ్డ

నీ ఎద మీద వేలాడే తుపాకీ

అది మా తాత విసిరేసిన వెదురు బొంగు

నెత్తురు గురించో రాలిన వెన్నెల కన్నుల గురించో చెప్పకు మాకు

అడవి ఒంటినిండా మొలిచిన వాళ్ళం

మనువును వెలేసి

వాడి నీడ కూడ పడకూడదని

చిక్కటి అరణ్యాలను అల్లుకుంటే

ఎర్ర మనువు ఎగేసుకొంటూ రానే వచ్చాడు."[44]

---

[43] బహుజన శాసనం. నటరాజ్. డి. పుట: 82.

[44] తత్వ. శ్రీనివాస్, జిలుకర. పుట: 53

మనువాద పాలనలో ఇన్నేళ్లుగా బహుజనులు అణచివేతకు గురయ్యారు. ఈ అణచివేత నుండి విముక్తి లభించడం కోసం బహుజన వీరులు పోరాడుతూనే ఉన్నారు. ఈ పోరాటంలో ఎందరో బహుజనవీరులు బలైనారు. కాబట్టి పోరాటం గురించి బహుజనులకు వామపక్షాలవారు కొత్తగా నేర్పించవలసిన అవసరం లేదని, కుట్రలతో మా బ్రతుకులను అంధకారంలోకి నెట్టేయ్యడానికే వామపక్షాలవాళ్లు వచ్చారని కవి అతని అభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు.

ఒకవేళ వామపక్ష పార్టీలు, సంఘాలవారు, ఆధిపత్య పాలనపై నిజమైన వ్యతిరేకత ఉన్నట్లయితే బహుజనులకు సంబంధించిన ఆశయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని దండి వెంకట్ 'చరిత్రకు లాల్ – నీల్ సలాం' అనే కవిత్వంలో ఈ విధంగా పేర్కొంటున్నాడు.

> "దేశంలో మార్కిస్టు ప్రేమికులు
> పూలే, అంబేద్కర్ ప్రేమికులు
> వాస్తవాలు తెలుసుకోవడం అత్యవసరమైనది
> ఈ వేళ మార్క్స్, పూలే, అంబేద్కర్ రచనలు వెంటనే చదవాలి.
> నిజాలను తెలుసుకోవాలి"[45]

ఈ దేశంలో ఉన్న మార్క్సిస్ట్ పాలనకు వ్యతిరేకంగా ఉన్నట్లయితే ముఖ్యంగా ఈ దేశంలో జరుగుతున్న కుల వివక్షతను తెలుసుకోవాలి. పూలే, అంబేద్కర్ వంటి బహుజన మార్గదర్శకుల ఆశయాలను కూడ తెలుసుకోవాలని కవి వ్యక్తం చేశాడు.

బహుజన, విప్లవ భావజాలంగల పార్టీలు, సంఘాలు ఒకటిగా పని చేయవలసిన ఆవశ్యకతను దండి వెంకట్ 'నీల్ – లాల్ జై అంటే అనుమానం ఎందుకు?' అనే కవితలో ఇలా తెలిపాడు.

> "ఈ దేశంలో నీల్ – లాల్ జెండాలు వేరువేరుగా
> ఉన్నంతకాలం మార్క్స్, పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్‌ల

[45] అక్షర దండి యాత్ర. వెంకట్, దండి. పుట: 44

ఆశయాలు సాధించడం
అసాధ్యమనే విషయం గుర్తించకపోతే,
నీల్ – లాల్ జిందాబాద్,
జై భీమ్ నినాదాలు నినాదాలుగానే
మిగిలిపోయే ప్రమాదముంది.
భావి చరిత్ర క్షమించదు.”[46]

ఈ దేశంలో బహుజన, విప్లవ ఆలోచన ధోరణి కలిగినవారు ఒకటిగా పోరాడితేనే వారనుకున్న లక్ష్యం నెరవేరుతుందని లేదంటే ఆధిపత్య భావజాలానికి బహుజనులు ఎప్పటికీ అణచివేయబడ్డవారు అవుతారనే విషయాన్ని కవి వ్యక్తపరిచాడు.

## 3.16 బహుజనులపై దాడులు

జాంబవంతుడు పరిపాలించిన కాలమైనప్పటికీ, సింధు నాగరికతకాలం అయినప్పటికీ, ఆనాటి కాలంలో మనిషిపై మనిషి దాడి చేసినటువంటి ఆధారాలు ఇప్పటికీ మనకు కనిపించవు. సింధు నాగరికతకాలంలో ఆర్యతెగవారు మనదేశానికి వలసవచ్చి ఇక్కడి గ్రామాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆర్యులు మనదేశానికి వచ్చేంతవరకు మనదేశంలో ఆధిపత్యం చెలాయించాలనే వాతావరణం లేకున్నది. మనగ్రామాలను ఆర్యులు తమగుప్పిట్లోకి తీసుకొని ఇక్కడ ఉన్న మూలవాసులపై ఆధిపత్యం చెలాయించడం మొదలుపెట్టారు. ఇదే విధానం ఎల్లప్పటికీ కొనసాగించడానికి, ఆధిపత్యం అనేది ఆర్యుల చేతుల్లోనే చిరకాలం ఉండడం కోసం ఒక పాలనా వ్యవస్థను నిర్మించుకున్నారు. ఈ పాలనా వ్యవస్థ పేరే మనుధర్మం. ఇది పూర్తిగా అమానవీయ లక్షణాలు కలిగిన ధర్మగ్రంథం, ఈ గ్రంథం బ్రాహ్మణులను ఉన్నతంగా, ఈ దేశ మూలవాసులను హీనంగా చిత్రించింది. ఈ అమానవీయ సిద్ధాంతాన్ని అతిక్రమించినట్లయితే కఠిన చర్యలకు గురయ్యేవారు. తప్పులేవైనా సరే శిక్ష అందరికీ ఒకేలా ఉండవు. నేటి పరిస్థితి కూడా అదేవిధంగా ఉంది. భారత రాజ్యాంగం ద్వారా ఇలాంటి విధానాలకు కాలం

[46] అక్షర దండి యాత్ర. వెంకట్, దండి. పుట: 151.

చెల్లిందనుకున్న మనుషుల మెదళ్ళలో మనుధర్మమే జీర్ణించుకుపోయింది. కాబట్టి హెచ్చుతగ్గులనేవి కనుమరుగు కాలేకపోతున్నాయి. ఈ విధానంతోనే అంటరానితనం అనేది సజీవంగా నిలిచి ఉంది. ఈ కాలంలో కులాధిపత్యం లేదనే వారిని సహితం విస్మయానికి గురిచేసే సంఘటనలెన్నో మనకు కనిపిస్తున్నాయి. పీడిత కులాలవారు కాళ్ల మీద కాలు వేసుకున్న, ఎదురుమాట్లాడిన, చెప్పిన పని చేయకున్న, కులాంతర వివాహాలు చేసుకున్న, నచ్చిన ఆహారం తిన్న, సెల్ ఫోన్‌లో నచ్చిన రింగ్‌టోన్ పెట్టుకున్న, ఉన్నతంగా చదివిన, వాహనాన్ని ఓవర్టేక్ చేసిన, హక్కుల కోసం పోరాడిన, భావ ప్రకటనను వెలువరించిన, గుడిలోకి ప్రవేశించినా, హత్యలకు, దాడులకు గురవుతున్నారు. మనిషిని మనిషిగానే చూడని మనువాద భావజాలంపై శిఖామణి 'వాడే అశుద్ధ మానవుడు' అనే కవిత్వంలో తన ఆవేదనను వ్యక్తపరిచారు.

"ఒక అమ్మ బాబుకు పుట్టిన మనిషి
అక్షరాల మనిషేరా
వాడు మలం తిన్నాడు
ఒరేయ్ నీ 21వ శతాబ్దం
ఆదిమ యుగం నాటి
అజ్ఞానపు గుహలో దాక్కుందా?
నీ అణుబాంబు
గాలి తీసిన బుడగలా తుస్సుమందా
నీ స్టార్ వార్స్
రాలిపడిన ఉల్కల్లా నేలకొరిగాయా?
చేతులెత్తి మొక్కే
నీ దేవుడికి ఎయిడ్స్ సోకిందా?
ఇప్పుడు చెప్పరా
మళ్లీ మళ్లీ అడుగుతున్నాను

ఒరే! లంజా కొడకా

నీ పేరు మనీషా?"[47]

కర్ణాటకలో షెడ్యూల్డ్ కులానికి సంబంధించిన ఒక వ్యక్తి గుడిలోకి ప్రవేశించాడని అతనిచేత మలం తినిపించారు. ఈ వార్త విన్న వెంటనే కవి ఆవేదన చెంది ఈ కవిత్వం రాశాడు. దళితులు గుడిలోకి ప్రవేశిస్తే కఠిన శిక్షలకు గురికావడం అనేది దేశమంతటా జరుగుతుంది. గుడిలోకి ప్రవేశిస్తే ఇంత కఠిన శిక్షలు విధించడం అనేది అమానవీయ చర్యగా కవి భావించాడు. అందరి పుట్టుక ఒకే విధంగా ఉన్నప్పుడు మనుషులంతా ఒక్కటే అవుతారు కదా! ఇప్పటికీ కూడ వేల సంవత్సరాల వెనుక ఉన్న నీ అజ్ఞానపు తెలివితేటలతో మనుషులను హింసించడమనేది ఎంతవరకు న్యాయం. 21వ శతాబ్దంలో కూడ ఇంత వివక్షత కొనసాగుతుందంటే నీవు మొక్కే దేవుడికి ఎయిడ్స్ ఏమైనా సోకిందా? లేదంటే నీది మనిషి పుట్టుకేనా? అని కవి ఆవేదనను వ్యక్తపరిచాడు. అమానవీయ మనుధర్మ సిద్ధాంతంలో కింది కులాలవారిపై ఆదినుండి పాశవికమైన దాడులు చేయడం జరిగింది. అది ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. కొమ్ము సుధాకర్ ఈ విధానాన్ని 'వెలిగడియ' కవితలో ఈ విధంగా పేర్కొన్నాడు.

"అధికారం పెత్తనం అహంకారమై

చట్టం హోరెత్తిన వర్ణ పోరుకు చట్టమై

తెగ నరుకుతున్న... తడి తప్పీ

వేట కొడవళ్లు, గండ్రగొడ్డళ్ళు

బరిశలు, నాటు బాంబులు

మనువు సైన్యం"[48]

హిందూ ఆధిపత్య భావజాలం కొనసాగుతుందన్న అహంకారంలో అగ్రకుల వర్గాలవారు బహుజనులను హత్యలు చేస్తున్నారు. వర్ణవ్యవస్థ పరిరక్షణకు సిద్ధమైనట్లుగా అడుగడుగునా బహుజనులను హతమారుస్తున్నారు. బహుజనులను హతమార్చడానికి అగ్రకులస్తులు

---

[47] ఒక చూపుదు వేలు పాడే పాట. శిఖామణి. పుట:31.

[48] ఉగ్గం. సుధాకర్, కొమ్ము. పుట: 3.

వేటకొడవళ్లు, గండ్రగొడ్డళ్ళు, బరిశలు, నాటు బాంబులను ఆయుధంగా మలుచుకున్నారని కవి అభివ్యక్తీకరించాడు.

దేశం నలుమూలలా బహుజనులపై అగ్రకులస్తులు హత్యలు చేస్తున్నారు. మనకు కంటికి కనిపిస్తున్న హత్యలు, దాడులకంటే బయటకిరాని హత్యలే ఎక్కువగా ఉంటాయి. శాస్త్రాలపేరుతో మనుషులకు కీడు చేస్తే పాపం తగులుతుందని నమ్మజెప్పే మతోన్మాదులు, సాటి మనుషులను ఇంత క్రూరంగా చంపడం పవిత్రత ఎలా అవుతుందో ప్రశ్నించుకోవాలి. కింది కులస్తుల హత్య సంఘటనలను పులికొండ సుబ్బాచారి 'పులి కోర జారిన నెత్తురు' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"వ్యాఘ్రాలు వ్యాహ్యాళించిన సవ్వడి
క్రొన్నెత్తురు ఇంకిన జాడ
పచ్చపచ్చని వరి దుబ్బు దిగాలు పడ్డ చూపు
నా చుట్టూ నీరు ఎర్రగా ఉందే....
ఏ మాదిగో ఏ మాలో ఇక్కడ నరకబడ్డాడా
వెన్నుకంకిని గట్టిగా విసురుకుంది. అమ్మో...
నేటికీ నేను నెత్తురే తాగాలా
కయ్యలోని నీటిలో మిల మిలా మెరిసే మీను పిల్లల కోసం
ఎగిరే పాలపిట్ట అనుకుంటుంది చేపలు ఎర్రబడ్డాయేం
ఇక్కడేదైనా పెద్ద కులాల గొడ్డళ్ళు మిడిసి పడ్డాయా
నేను చుండూరు కొచ్చానా... కాదే ఇది లక్షింపేట... ఓహ్
కంచికచర్ల, చుండూరు, కారంచేడు, ఖైరాం, లక్షింపేట
కుల రాక్షసత్వానికి ఊర్ల పేర్లే
గొడ్డళ్ళ లిపి సంకేతాలవుతున్నాయి
పులుల కాళి గుర్తుల లెక్కలు కాదు

కులం పులి కాలి గుర్తులు పడ్డ ఊర్ల లెక్కలు తీయండి”[49]

దేశమంతటా అడుగడుగునా అగ్రకులస్తులు బహుజనులపై దాడులు చేస్తున్నారు. అడవిలోని పులి మిగతా జంతువులను వేటాడి, వెంటాడి చంపుకుతిన్నట్లుగా, అగ్రకుల పంజాకు బహుజనులు బలవుతున్నారు. పచ్చని పొలాల్లోకి నీరుకి బదులుగా రక్తమే ప్రవహిస్తున్నదా? అని కవి అనడంలో అంతరార్థం లేకపోలేదు. బహుజనులపై అడుగడుగునా హత్యలు జరుగుతున్నాయని పేర్కొన్నాడు. బహుజనుల రక్తంతో మడుగులోని చేపలు సైతం పక్షులకు ఎర్రగా కనిపిస్తున్నాయి. ఈ విధంగా అగ్రకుల అహంకారానికి కారంచేడు, చుండూరు, లక్ష్మీంపేట, ఖైర్లాంజి మొదలైన ఊర్లు సామూహిక హత్యలకు చిహ్నంగా నిలుస్తున్నాయి. ఇవి బయటికి కనిపించే సంఘటనలు, బయటకురాని సంఘటనలన్నీ ఇంకా లెక్కలోకి రావాలని కవి అడుగుతున్నాడు. మనకు కనిపించని హత్యాకాండలెన్నో అంతర్గతంగా దాగి ఉన్నాయని అంతరార్థం.

బహుజనులు బయటి సమాజంలో అంబేద్కర్ భావజాలంతో బ్రతికిన కూడా హత్యకు గురైన సంఘటనలను చూసి శిఖామణి ‘చూపుడువేలు పాడే పాట’ అనే కవితలో ఈ విధంగా పేర్కొన్నాడు.

“భీమ్ పాట వినిపించిన

సెల్‌ఫోన్ రింగ్‌టోను నొక్క గలిగావు”[50]

అంబేద్కర్ ఆలోచన విధానంతో కూడిన పాటను మహారాష్ట్రలో సాగర్ అనే విద్యార్థి సెల్‌ఫోన్ రింగ్‌టోన్‌ను పెట్టుకున్నాడు. ఈ రింగ్‌టోన్ విన్న మనువాదులు సాగర్‌ను కొట్టి చంపారు. అంబేద్కర్ ఆలోచన కలిగి ఉన్న కూడా హత్యకు గురికావడం అనేది హేయమైన చర్య.

---

[49] బాడిస ముక్కబోయింది. సుబ్బాచారి, పులికొండ. పుట: 49.

[50] చూపుడువేలు పాడేపాట. శిఖామణి. పుట: 167.

రింగ్‌టోన్ గొంతును నొక్కినంత సులభంగా అంబేద్కర్ ఆలోచనలను నొక్కివేయలేరని కవి సవాల్ విసిరాడు.

## 3.17 ప్రపంచీకరణ పరిణామం శ్రామికులపై ప్రభావం

పూర్వకాలం నుండి ఈ దేశంలో గ్రామీణవ్యవస్థ అనేది పటిష్టంగా ఉన్నది. గ్రామంలోనే ప్రజలందరికీ కావలసిన అవసరాలు నెరవేర్చుకోవడానికి వివిధ వృత్తులు ఉండేవి. వస్తుమార్పిడి విధానంతో అందరికీ సమానమైనట్టి పని, సమానమైన ఆహారం లభించేది. ఎప్పుడైతే ప్రపంచీకరణ ప్రభావం ఆరంభమైందో అప్పటినుండి గ్రామాల్లో ఉపాధి తగ్గుముఖం పట్టింది. ఇంతకుముందు వ్యవసాయం చేయడానికి వందమంది అవసరం ఉండేది. కానీ ఇప్పుడు 100 మంది పని ఒక్క యంత్రమే చేస్తుంది. ఈ విధంగా దాదాపు అన్ని వృత్తులపై ఈ ప్రభావం పడింది. ఈ ప్రభావాన్ని పులికొండ సుబ్బాచారి ఇలా పేర్కొన్నాడు.

> "గడ్డ పలుగు చెలకపార మాట్లాడుకుంటున్నాయి
> తమను పట్టుకునే చేతులకేమైందని
> వరి దుబ్బులు అనుకుంటున్నాయి
> కలుపు తీసి ప్రేమతో తమ వేళ్ళు చక్క నొత్తిన చేతులకేమైందని
> నాగలి మేడి కన్నీరు పెట్టుకుంటుంది
> తన నొగను పట్టుకున్న చేతులకేమైందని
> ఇంటి వసారాలో మూలకున్న తలపగ్గం ముల్లుగర్ర గుసగుసలాడుతున్నాయి
> ఆ చేతులు తమను ప్రేమతో పొదువు కోవడం లేదేమని
> మెట్ట చేలో కొండ్ర తిరిగిన దుక్కి సాళ్ళు
> తమ వెంట నడిచిన పాదాలకేమైందని బుగులుకున్నాయి.
> ఇంటి దారి అరక, కోటేరు వెనుక గీసిన పడికర్ర గీత
> తనను ప్రేమతో తొక్కిన పాదాలకేమైందని దిక్కులు చూస్తుంది.
> ఎండిన మబ్బులు చూస్తున్నాయి అతని కళ్ళ కేసి

నుదిటి చేత్తో తల పైకెత్తే ఆ నింగి చూపులెక్కడా అని
దమ్ము చెయ్యని వరి మడి....
తన బురద గంధాన్ని అలదుకునే ఆ దేహం ఎక్కడా అనీ...
ఎండిన కృష్ణా గోదావరులు నిండుగా ఎడ్ల జత కళ్ళల్లో....
బి.బి మోన్ సాంటో ఏదైతేనేం
ఇక్కడ వేసిన గ్లోబల్ పెత్తనం
ఏ దేశంలో డబ్బు కురిసిందో ఇక్కడ కళ్ళల్లో నీళ్లు విత్తింది"[51]

గ్రామంలో జీవిస్తున్న బహుజన కులాలు(శ్రామిక కులాలు) దాదాపుగా ఏదో ఒకరకంగా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తారు. ప్రస్తుతం యాంత్రిక విధానంతో ప్రజలకు ఉపాధి లేకుండా పోయింది. వ్యవసాయ పనిముట్లన్నీ నేడు మటుమాయమైపోయినవనీ కవి కళ్ళకు కట్టినట్లు చూపించాడు. గడ్డపలుగు, నాగలి, మేడి, ముల్లుగర్ర వంటి వస్తువులు తగ్గుముఖం పట్టినాయి. వ్యవసాయ పనిలో భాగమైన వరి దుబ్బులు, కలుపు, దుక్కి, సాళ్ళు వంటి పదాలే కనుమరుగవుతున్నాయి. వ్యవసాయంతో పెనవేసుకుపోయిన రైతుబంధం నేడు క్షీణించిపోతుంది. ఈ దేశంలో గ్లోబలైజేషన్ అనే విత్తనం విస్తారంగా పాకుతున్నందున శ్రామికుల పరిస్థితులు అడుగంటినాయని కవి వ్యక్తపరిచాడు.

బహుజనులు(శ్రామిక కులాలవారు) వివిధ రకాల వృత్తులుచేస్తూ జీవనం కొనసాగించేవారు. వీరు సమకాలంలో అన్ని అవసరాలను తీర్చుకుంటూ సుఖంగా గడిపేవారు. కానీ ప్రపంచీకరణ ప్రభావంతో వృత్తులన్ని కనుమరుగవుతున్నాయని కందాళ శోభారాణి 'మరణానికి దగ్గరైన కులాలు' అనే కవితలో ఈ విధంగా పేర్కొన్నది.

"సాంప్రదాయ వృత్తులు చతికిల పడ్డాయి
అంటి పెట్టుకున్న వనరులు చేజారిపోయాయి
కలిసి సాగిన వృత్తులు కలహించుకున్నాయి

[51] బాడిస ముక్కబోయింది. సుబ్బాచారి, పులికొండ. పుట: 22,23.

పెనవేసుకొని బ్రతికిన వృత్తులు కనుమరుగైనవి
చెదిరిన మనిషి మరణానికి చేరువయ్యాడు
కుమ్మరి వాములు గానుగ మరలు
మేదరి బుట్టలు తడకలు శాలలు మగ్గం
కర్రన నాగలి చేసిన కమ్మరి బండి చక్రం తిప్పిన వడ్రంగి
చిర్ర చిప్ప నుండి గాబులను చేసి తట్ట బుట్టలల్లి
తడకలల్లి ఆవాసాలకు సొగసులద్దిన మేదరి
వరానవ నాగరికత వికాసానికి చేవనిచ్చిన
చేతివృత్తులన్ని మంట కలిసి కులాలు ఒంటరయ్యాయి"[52]

మనదేశంలో వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న కులాలు నేడు ఉపాధి లేకుండా పోయాయి. ఇంతకాలం ఎంతో ఇష్టంగా చేస్తున్న వృత్తులు ప్రపంచీకరణ ప్రభావం వల్ల నామరూపాలు లేకుండా పోతున్నాయి. కుమ్మరి, మేదరి, కమ్మరి, మొదలగు వృత్తులన్ని ఒంటరైనాయని అనగా వాటికి ఆదరణ లభించలేదని కవి పేర్కొన్నాడు. వీటి మాదిరిగానే మాదిగ, మాల, వడ్రంగి, చేనేత మొదలగు వృత్తులపై ప్రపంచీకరణ ప్రభావం అధికంగా పడింది.

## 3.18 విద్య ప్రాముఖ్యత

భారతదేశంలో అక్షరాస్యత ప్రస్తుతం 73% ఉన్నప్పటికీ కనీసం ఉన్నత చదువులకు నోచుకోని బహుజనులు ఈ దేశంలో నేటికి అధికంగానే ఉన్నారు. మనుధర్మ సిద్ధాంతం ప్రకారం చదువు అనేది కేవలం బ్రాహ్మణులకు మాత్రమే ఉండేది. మిగతా వారికి చదువును నిషేధించారు. పొరపాటున బహుజనులు చదివిన, విన్న కఠినమైన శిక్షలకు గురయ్యేవారు. నిర్బంధమైన చదువును గాజుల శ్రీధర్ 'సర్కార్ బడి' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"అక్షరం అందరిదీ కాకూడదు

[52] సమూహం. ప్రవీణ్ కుమార్, చితం. పుట: 44, 45.

జ్ఞానం ఇనుప కంచెల్ని దాటకూడదు”[53]

ఆర్యులు, చదువును, జ్ఞానాన్ని విస్తీర్ణం చేయలేదు. పైగా అక్షరాన్ని, జ్ఞానాన్ని నిర్బంధం చేశారు. ఈ కారణంగా బహుజనులు చదువులో వెనుకబడిపోయారు అని పేర్కొన్నాడు.

మనువాద పాలనలో బహుజనులు అసమానతలకు, బానిసత్వానికి అలవాటుపడి జీవిస్తున్నారు. అసమానత, బానిసత్వం వల్ల తమకు జరుగుతున్న అన్యాయాన్ని పసిగట్టి పోరాట చైతన్యాన్ని కలిగించింది అక్షర జ్ఞానం. అక్షరం వల్ల కలిగిన జ్ఞానం బహుజనులలో ఎంతటి మార్పు తీసుకువచ్చిందో కె. పి. లక్ష్మీ నరసింహ ‘అక్షరాలు’ అనే కవిత్వంలో ఈ విధంగా పేర్కొన్నాడు.

“అక్షరాలే... మాకు రూపాయి నోట్లు
అక్షరాలే... మా బతుకులకు పెరుగన్నం
అక్షరాలే... మాకు కనకం
అక్షరాలే... మా ఆరాటం
అక్షరాలే... మా అంబేద్కర్
అక్షరాలే... మా జ్యోతిబాపూలే
అక్షరాలే... మా అమ్మ సావిత్రిభాయ్”[54]

బహుజనుల బానిసత్వ సంకెళ్ళ నుండి విముక్తి చేయడంలో చదువు ప్రాముఖ్యత మరువలేనిది. చదువువల్లనే బహుజనుల ఆలోచనల్లో మార్పులు వచ్చినవి. అసమానత మూలాలను తెలుసుకొని వాటిని అధిగమించడానికి పోరాటం చేస్తున్నారు. అందుకు బహుజనుల చైతన్యానికి చదువు ఎంతో కీలకం. కాబట్టి వారి జీవితాలకు డబ్బు అయినా, పెరుగన్నమైన, బంగారమైనా చదువే అని కవి పేర్కొన్నాడు. చదువుతో ఎంతో విజ్ఞానం పొందిన

---

[53] వెన్నెల కొలిమి. శ్రీధర్, గాజుల. పుట:37.

[54] వెన్నెల వాడ. లక్ష్మీనరసింహ, కె. పి. పుట: 36.

అంబేద్కర్, పూలే, సావిత్రిభాయిలు బహుజనుల కృషి కోసం పోరాడారు. జ్ఞానానికి ప్రతీకగా కవి వీరిని చిత్రించాడు.

బ్రాహ్మణీయ ఆధిపత్యంలో ఉన్న సంస్కృతం, తెలుగు భాషలు మనకు లభించలేదు. ఆంగ్లేయులు మనదేశానికి వచ్చిన మొదటిలోనే బహుజనులకు ఆంగ్ల చదువు లభించింది. సంస్కృతం, తెలుగు భాషతో ఇంతకాలం జీవిస్తున్నప్పటికీ అక్షరాలకు అందనంత దూరంలో బహుజనులు ఉండేవారు. కానీ ఇంగ్లీషువారు మనదేశానికి వచ్చిన మొదట్లోనే ఆంగ్ల చదువును మనకు అందించడానికి ఆసక్తి చూయించారని వి. కృష్ణ "ఇంగ్లీష్ తల్లి" అనే కవితలో ఇంగ్లీషుపై మమకారాన్ని చూపిస్తున్నాడు.

"ఇంగ్లీష్ తల్లి
త్రెంచావు పశుత్వపు సంకెళ్ళను
ప్రసాదించావు మానవత్వం
సమస్త శూద్ర లోకానికి"[55]

ఎలాంటి ఆంక్షలు, నిర్బంధం లేకుండా బహుజనులకు ఇంగ్లీష్ చదువును అందించడంతో, ఇంగ్లీష్ భాషపట్ల కవి అభిమానాన్ని వ్యక్తపరిచాడు. ఈ చదువు వల్లనే పోరాటశక్తి వచ్చి, అసమానతలపై తిరుగుబాటు లభించినందున, బానిస సంకెళ్లను తొలగించడానికి ఇంగ్లీష్ భాష కూడా దోహదపడిందని, మానవత్వ ధోరణి లభించిందని తెలుస్తుంది.

బహుజనుల అక్షరజ్ఞానం పొందుతున్నారన్నలోపే చదువును వ్యాపారం చేస్తున్నారు. ప్రభుత్వపు చదువులో మంచి వసతులు కల్పించడకుండా ప్రైవేటు వైపు విద్యార్థులు వచ్చేలా చేస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడినవారు, ఈ దేశంలో అధికంగా ఉన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న విద్యార్థులకు ఉన్నతమైన చదువు అందని ద్రాక్షపండులా మారిపోయింది. నిరక్షరాస్యత, పేదరికం అధికంగా ఉన్న దేశంలో విద్య ప్రైవేటీకరణ చేస్తే అధిక శాతం ప్రజలకు

[55] కావ్యపూలు. సావిత్రిబాయి, పూలే. పుట: 40.

మంచి చదువులు లభించవు. ఈ విధానాన్ని గాజుల శ్రీధర్ 'సర్కార్ బడి' అనే కవిత్వంలో ఈ విధంగా పేర్కొన్నాడు.

> "ప్రైవేటైజేషన్ ఓ పవిత్రమైన విద్యా మిషన్
> సమాన విద్య సరిపడని ఈక్వేషన్"[56]

ప్రభుత్వం ప్రైవేటీకరణను ప్రోత్సహించడం అంటే బహుజనులకు చదువులో అన్యాయం జరుగుతున్నట్లే. అధికంగా ఉన్న బహుజనుల బాగుకోసం ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం సమంజసం కాదు. ఈ విధంగా ఉన్నంతవరకు దేశంలో సమానమైన విద్య అందరికీ లభించదని కవి పేర్కొన్నాడు.

## 3.19 రాజకీయ బానిసత్వం

రాజ్యాంగ బద్ధంగా మనదేశం ప్రజాస్వామ్యమే అయినప్పటికీ అగ్రకుల ఆధిపత్యం అనేది రాజకీయ రంగంలో కూడా ఉంటుంది. దాదాపుగా మెజారిటీగా ఉన్న పార్టీలలో అగ్రకులాల ఆధిపత్యమే కొనసాగుతోంది. ఎమ్మెల్యే, ఎంపీలుగా ఆయా పార్టీలలో బహుజనులు ఉన్నప్పటికీ వీరికి సొంత నిర్ణయాలు వెసులుబాటు లభించదు. బహుజనుల్లో కూడ అంబేద్కర్ పేరు చెప్పుకొని అమాయక జనాలను తాకట్టుపెట్టే నాయకులు సైతం లేకపోలేదు. ఈ విధానాన్ని డి. నటరాజ్ 'బానిస' అనే కవితలో రాజకీయ బానిసత్వాన్ని ఇలా పేర్కొన్నాడు.

> "అన్నయ్య పెళ్లికి పెద్ద పెద్ద పార్టీ లీడర్లే వచ్చారని
> అమ్మ మురిసిపోయినప్పుడు నాకు నవ్వు వచ్చింది
> ఒక పెద్ద రాజకీయ పార్టీయే వాడి వెంట పడి
> ఎస్.సి. ఎస్.టి సెల్‌కి నాయకుడిని చేసిందని
> పదిమంది మెచ్చుకుంటూ ఉన్నప్పుడు కూడా
> నాకు నవ్వు వచ్చింది. వాడు లీడర్ ఎప్పుడయ్యాడు?

[56] వెన్నెల కొలిమి. శ్రీధర్, గాజుల. పుట: 37

వాడు నాయకుడు ఎప్పుడయ్యాడు?

వాడు లీడర్ కాదు. నాయకుడసలే కాదు

ప్రజలకీ అణగారిన పేదలకీ

మేలు చేసే వాడేవడో, చెయ్యని వాడెవడో తెలిసుండి కూడా

తాను ఓటు వేసిందే. కాక, తన వాళ్ళందరి చేతా

అంబేద్కర్ పేరు చెప్పి వాళ్లకి ఓటు వేయించినప్పుడే

వాడు తాబేదారు అయ్యాడు"[57]

పార్టీలు బహుజనులకు వారివారి కులాలకు నాయకున్ని చేస్తే వారిజాతిని ఉద్ధరించినట్లుగా చలామణి అవుతుంటారు. ఒకరిద్దరు బహుజన నాయకులు అమ్ముడుపోయి మిగతా అమాయక ప్రజల జీవితాలను తాకట్టు పెడుతున్నారు. దీనినే కాన్షీరాం చెంచాయుగం అన్నాడు. ఇలాంటి చెంచాలే పేదల బతుకులని వెనుకబాటుకు గురిచేస్తున్నారు. అంబేద్కర్ పేరు వాడుకుంటూ, తమ కులాల ఓట్లను అగ్రకుల పార్టీలకు అప్పజెప్పడం అనేది నాయకత్వం అనిపించుకోదని పేర్కొన్నాడు.

అగ్రకుల ఆధిపత్య భావజాలం కలిగిన పార్టీలు బహుజన కులాల వారిని నాయకులుగా నియమించడం బానిసత్వానికి నిదర్శనమేనని దండి వెంకట్ 'రాజకీయ పార్టీలకు కులం లేదా?' అనే కవితలో పేర్కొన్నాడు.

"లేకుంటే, రాజకీయ పార్టీలకు

అనుబంధంగా, ఎస్సీ, ఎస్,టి, మైనార్టీ

సెల్స్ ఎందుకు?

బ్రాహ్మణ, వైశ్య, రెడ్డి, కమ్మ, వెలమ సెల్స్ ఎందుకు లేవు?

అంటే మైనారిటీ కులం రాజ్యమేలుతూ,

[57] బహుజనశాసనం. నటరాజ్, డి. పుట: 52.

మెజార్టీ కులాలను బానిసలుగా మార్చింది వాస్తవమే కదా!"[58]

అగ్రకుల పార్టీలన్నీ కూడా బహుజన కులాలను తమ ఆధీనంలో ఉంచుకోవడానికి బహుజన కులాల్లో ఒక్కో కులానికి ఒక్కో నాయకున్ని నియమిస్తుంది. దీనితో ఆ కులమంతా కూడా ఆ పార్టీ ఆధీనంలో ఉండాలనేదే వారి ముఖ్యోద్దేశం. పార్టీలన్నీ కూడా అగ్రకులాల చేతుల్లో ఉంటాయి. కనుకనే ఆయా పార్టీలలో అగ్ర కులాలవారి సంఘాలు, నాయకులు ఉండరని కవి వ్యక్తపరిచాడు. దీనినే రాజకీయ బానిసత్వం అంటారు.

"పోరు కెరటమై ఎగుస్తున్నది
కట్లు తెంచి
కొత్త ఊపిరిపోసుకుంటున్న సూర్యుళ్ళం
నా జాతి మూలవాసులు
బహుజన శ్రమజీవులు...!"[59]

రాలిపోయిన పువ్వు మళ్లీ చిగురించింది. అని కవి అనడంలో అంతరార్థం లేకపోలేదు. ఇంతకాలం ఆధిపత్యానికి బహుజనులు బలై పోయినారు. ఈ ఆధిపత్య ధోరణిని బహుజనులు పసిగట్టారు. బానిసత్వ విముక్తికై పోరాడటానికి బహుజనులు సిద్ధమవుతున్నారని కవి వ్యక్తపరిచాడు. ఈ దేశ మూలవాసులు బానిసత్వ ఆలోచనల నుండి బయటపడి, ఉద్యమానికి సిద్ధమవుతున్నారని కవి ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు.

ఈ దేశాన్ని అభివృద్ధికి బాటలు వేసిన సింధునాగరికత చరిత్ర బహుజనులదే. ఇంతటి చరిత్ర కలిగిన బహుజనులను అణచి, బహుజనుల ప్రాముఖ్యతను కనుమరుగు చేసిన విధానాన్ని జిలుకర శ్రీనివాస్ 'హొదులం' అనే కవితలో ఈ విధంగా పేర్కొన్నాడు.

"నెత్తురోడిన వరా తల్లినేల సాక్షిగా
ఇక్కడే మా రాజ్యం నిర్మించుకుంటాం

---

[58] అక్షర దండియాత్ర. వెంకట్, దండి. పుట:145.

[59] వెన్నెల వాడ. లక్ష్మీనరసింహ, కె. పి. పుట: 130.

హరప్పా గోడల మీది లిపిని

ప్రతి గుండె శిఖరం మీద లిఖిస్తం!

అశోక స్తంభాల మీది బుద్ధబోధను

అవనంతా చాటిస్తం!"[60]

బహుజనులను ఆర్యులు బానిసలుగా చేసుకొని ఇంతకాలం చిత్రహింసలకు గురిచేశారు. పాశవికమైన దాడులు, హత్యలు చేశారు. ఈ విధానాన్ని ప్రతిఘటిస్తూ కవి నెత్తురోడిన ఈ నేల తల్లి సాక్షిగా బహుజన రాజ్యాన్ని సాధించుకుంటామని సవాల్ చేస్తున్నాడు. హరప్పా కాలంనాటి తమ గొప్పచరిత్రను ప్రజలందరికీ తెలియజేస్తామని బుద్ధ బోధనలతో కూడిన అశోకుని సామ్రాజ్యాన్ని తిరిగి సాధించుకుంటామని కవి ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

నేటికి కూడా ఈ దేశంలో అగ్రకుల ఆధిపత్య పాలనే కొనసాగుతుందని, ఈ ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుల ఆశయాలతో ముందుకు కదలాలని కె.పి. లక్ష్మీ నరసింహ 'నామాలకు చెదలు' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"మనువు నుదుటి మీది నామాలకు చెదలు

కాన్షీరాం కలలు

పారుతున్న అలలు

జ్యోతిరావు పూలే

వెలిగించిన దివిటీలం

మసిబారిన బతుకుల వెలుగులం

యుద్ధభూమిలో

కలమే మా ఆయుధం

సావిత్రిభాయి పుత్రులమై

సమరానికి సిద్ధమైనం

---

[60] తత్వ. శ్రీనివాస్, జిలుకర. పుట:61.

రంగుల్ని తరిమే చర్నాకోలలం...!”[61]

ఇంతకాలం మనువాద పాలన కొనసాగిందని, ఇప్పుడు మనువాద ఆధిపత్య పాలనకు కాలం చెల్లుతుందని కవి వ్యక్తపరిచాడు. బానిసత్వానికి వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే దారులు వేశారని, పూలే, అంబేద్కర్ ఆశయాలను కాన్షీరాం సాధించి చూపెట్టాడు. ఈ విధంగా బహుజనులమంతా సావిత్రిభాయి పుత్రులమై ఉద్యమించి వర్ణవ్యవస్థను నిర్మూలిస్తామని, తదనంతరం బహుజన రాజ్యం వెలుగొందుతోందని కవి ఆశాభావం వ్యక్తం చేశాడు.

అగ్రకుల ఆధిపత్య పాలనలో బహుజనులకు ఇప్పటికే తీరని అన్యాయం జరిగింది. ఈ ఆధిపత్య పాలనకు అంతం కావాలని, అందుకోసం అందరూ ఉద్యమించాలని, హిందూ ఆధిపత్య భావజాలాన్ని అంతమొందించె వారంతా ఒకటి కావాలని గాజుల శ్రీధర్ ‘కాలానికి కాపలా’ అనే కవితలో ఈ విధంగా పేర్కొన్నాడు.

“ఇప్పుడిక
మార్క్స్– మావోల స్వప్న గీతాలకు
పూలే – అంబేద్కర్‌ల డప్పు దరువులు మోగాలి”[62]

మార్క్స అయిన, మావో అయిన ఏ విప్లవకారులయినా కూడా బాధిత ప్రజలను విముక్తి చేయడం కోసమే పాటుపడ్డారు. ఈ దేశంలో అణచివేతకు విముక్తి జరగాలంటే వివిధ భావజాలాలతో విడిపోవడం సరైనది కాదని, విప్లవ బహుజన ఆలోచన కలిగిన వారంతా ఉమ్మడిగా పోరాటం చేయ్యాలని, అప్పుడే బహుజనుల ఆశయం సిద్ధిస్తుందని కవి వ్యక్తపరిచాడు.

## 3.20 బహుజన కవిత్వం – సంస్కరణ దృక్పథం

భారతదేశం క్రీస్తు పూర్వం పదిహేనువందల సంవత్సరాలకు పూర్వమే మంచి నాగరికతతో విలసిల్లినది. భారతదేశంలోని ప్రజలు నేటికి కూడా అన్ని సౌకర్యాలతో ఆనందంగా జీవించలేకపోతున్నారు. కూడు, గుడ్డ, గూడు అనే కనీసవసరాలు లేక ప్రజలు అల్లాడిపోతున్నారు.

[61] వెన్నెల వాడ. లక్ష్మీనరసింహ, కె. పి. పుట: 27.

[62] వెన్నెల కొలిమి. శ్రీధర్, గాజుల. పుట: 3.

పట్టణాలలో మురుగునీరు సమస్య విపరీతంగా ఉంటుంది. సాంకేతిక యుగంలో కూడా మనుషులు కనీసవసరాలు పొందడానికి ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. అలాంటిది క్రీస్తు పూర్వం పదిహేనువందల సంవత్సరాలకు పూర్వమే భారతదేశం నాగరిక అభివృద్ధి సాధించగలిగింది. నాగరికంగా దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలోనే చాతుర్వర్ణ వ్యవస్థ విధానం అమలయ్యింది. "సకల సృష్టికర్త అయిన బ్రహ్మముఖం నుంచి బ్రాహ్మణులు, బాహువుల నుంచి క్షత్రియులు, తొడల నుంచి వైశ్యులు, పాదాల నుంచి శూద్రులు జన్మించారు"[63] బ్రాహ్మణులు వేద శాస్త్రాలను చదువుతూ దేవతలకు యజ్ఞయాగాదులు చేయాలని, క్షత్రియులు రాజ్యపాలన చేయాలని, వైశ్యులు వ్యాపారం చేయాలని, శూద్రులు పై మూడు వర్ణాలవారికి సేవచేస్తూ బ్రతకాలని నిర్దేశించారు. వర్ణాశ్రమం నుండి వెలివేసిన వారిని అవర్ణులు(అతిశూద్రులు) అంటారు. వీరిని అంటరానివారిగా భావించి చిత్రహింసలకు గురిచేశారు. బ్రతకడానికి కావలసిన కనీసవసరాలు కూడా వారికి దక్కకుండా చేశారు. బహుజనుల వెనుకబాటుకు కారణమైన వర్ణ వ్యవస్థ ధిక్కరణ గుడిపల్లి నిరంజన్ 'అది...' కవితలో పేర్కొన్నారు.

> "అది/ప్రజలను వేల సమూహాలుగా/ విడదీసింది!
> ఆత్మీయతకు అనురాగానికి/ఆలవాలంగా ఉండడంపోయి
> అనైక్యతకు నిలయమైంది!/మనిషి పుట్టక ముందే/వృత్తిని నిర్ణయించింది
> విద్య అగ్రవర్ణాల/గుత్తాధిపత్యమన్నది/సాంఘిక వివక్షను/మూఢనమ్మకాలను
> కుల విభజనను ఉత్పత్తి చేసింది/ఆ పుస్తకం!
> మానవత్వాన్ని మానవీయ విలువలను/దహిస్తూనే ఉంది
> తరతరాల అంటరానితనాన్ని/వెంటతీసుకొని/సతీ బాల్య వివాహాలను
> బహిరంగంగా సమర్థించింది"[64]

---

[63] *మనుస్మృతి*. కృష్ణారెడ్డి, పానుగోటి. పుట: 10

[64] *లంద పొద్దు*. నిరంజన్, గుడిపల్లి. పుట: 108

మనుసిద్ధాంతం ప్రకారం మనుషులను నాలుగు వర్ణాలుగా విభజించారు. ఈ విధానం వల్ల పుట్టుకనే మనం ఎలా జీవించాలనేది నిర్ణయించింది. ఈ విభజన ఆధిపత్య, అసమానతకు దారి తీసింది. వర్ణవ్యవస్థ విధానం వల్ల అత్యధికంగా ఉన్న శూద్ర, అతిశూద్ర వర్ణాల ప్రజలు సమాజంలో అన్ని రకాలుగా వెనుకబాటుకు గురయ్యారు. అమానవీయ లక్షణాలతో కూడిన అంటరానితనం, బాల్యవివాహాలను బహిరంగంగా సమర్థించేంత దిగజారుదుతనం ఇప్పటికీ ఈ సమాజంలో ఉంది. ఈ మూఢత్వం నుండి బయటపడాలనేదే కవి ఉద్ధేశం.

ఈ దేశంలో అత్యధికంగా ఉన్న బి.సి.లు ఆర్థిక, సామాజిక రంగాలన్నింటిలో వెనుకబాటుకు గురికాబడ్డారు. వీరి శ్రామిక విధానం మీదనే దేశం ఆధారపడి ఉంది. అయినప్పటికీ బి.సి. లకు సమాజంలో సామాజిక న్యాయం జరగడం లేదు. ఈ వెనుకబాటుతనం అంతమొందాలని అడపరాజు 'మేల్కోవాలె!' కవితలో ఈ విధంగా సూచించారు.

"'బిసి' లందరు మేల్కోవాలె!/బడుగు బలహీనతలు తరిమెయ్యాలె!!
అగ్రాధిపత్యం ఆయువు తీరగ!/సమన్యాయం సజీవం కావలె!!"
"వెనుకబడిన కులాల పేరున/వెను – వెనక్కి నెట్టబడుతున్నోళ్ళం!
అన్నింటిలో అవసరమొస్తూనే/అసలు విషయాల్లో/పక్కకు పెట్టబడుతున్నోళ్ళం!!"
"రావాలందరు.../రణమో రాజ్యమో తేల్చుకునేందుకు
అగ్రభావజాలమనే అమానుషాన్ని/అంతమొందించేందుకు!"[65]

అగ్రకుల భావజాలంతో అణచబడుతున్న బి. సి.లందరు ఒక్కటి కావలసిన అవసరం ఉంది. బి. సి.లను శూద్రులుగా చిత్రించి వేలసంవత్సరాలు బానిసలుగా చేసింది అగ్రకుల సమాజం. నేటికి కూడా ఏదో ఒక రూపంలో కూడా అణచివేత కనిపిస్తూనే ఉంది. ఇకనైన అగ్రకుల ఆధిపత్య భావజాలం నశించి బి. సి.లకు సమాజంలో సామాజిక న్యాయం జరగాలి. అందుకోసం బి. సి.లందరు ఒక్కటిగా ఉద్యమించాలని కవి పేర్కొన్నారు.

---

[65] *సమూహం*.ప్రవీణ్ కుమార్, చితం (సంపా). పుట: 70

పూర్వం మాతృస్వామ్య వ్యవస్థ ఉన్న మనదేశంలో స్త్రీలను అబలగా చిత్రించి ఒక కీలుబొమ్మగా చేశారు. ఇప్పటికీ పురుషులు స్త్రీలను  సమానంగా చూడలేకపోతున్నారు. స్త్రీలు అడుగడుగున లైంగిక వేధింపులకు గురవుతున్నారు. స్త్రీల బానిసత్వాన్ని అనిశెట్టి రజిత 'శతబ్దాల శృంఖలాలు' అనే కవితలో తెలిపింది.

> " బానిస సమాజంలో దాసిగా,
> రాచరిక భూస్వామ్యంలో అలంకారపు ఆటబొమ్మగా
> పెట్టుబడిదారీ వ్యవస్థలో అంగట్లో మారకపు సరుకుగా
> సామ్రాజ్యవాద వలస పాలనలో వట్టి కామక్రీడా సాధనంగా
> వాడబ(డిన)డుతున్న స్త్రీ – తరతరాల సంకెళ్ళను ఛేదించుకొని
> గుర్తింపు బిళ్ళలూ – యోగ్యతా చిహ్నాలైన మంగళసూత్రాలనబడు
> యుగయుగాల ఉరిత్రాళ్ళను త్రెంచుకొని, పీడకులను, కాముకులను
> ఉరిమురిమి చూస్తూ నేడు స్వేచ్ఛా సమరానికి – ఉద్యుక్తమౌతున్నది"[66]

మన దేశంలో పితృస్వామ్య వ్యవస్థ మొదలైనప్పటినుండి స్త్రీ జీవితం మగవాడి సేవలకు ఉపయోగపడు యంత్రంగా కనిపిస్తుంది. రాచరికం, పెట్టుబడిదారీ, సామ్రజ్యవాదం వంటి ఏ వ్యవస్థ పాలనలో అయినా స్త్రీ బానిస విధానం మారలేదు. ఇంతకాలం మగాడు స్త్రీని ఆటబొమ్మగా, సరుకుగా, కామక్రీడగా ఉపయోగించుకున్నాడు. బానిస విధానానికి సంకేతమైన మంగళసూత్రమనే ఉరిత్రాడును తీసేసి, బానిస విధానాన్ని తొలగించి సమసమాజ నిర్మాణం కోసం స్త్రీలంతా ఉద్యమిస్తున్నారని కవయిత్రి పేర్కొనడం జరిగింది.

మనువాద ఆధిపత్య భావజాలంతో వేలసంవత్సరాలుగా శూద్రులు, అతిశూద్రులు అన్ని రంగాలలో వెనుకబాటుకు గురి అయ్యారు. స్వాతంత్ర్యానంతరం కులం, మతం, లింగం వంటి వివక్షలకు    రాజ్యాంగం ముగింపు పలికినప్పటికి కూడా అగ్రకులాల ఆధిపత్యం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ ఆధిపత్య భావజాలం నుండి విముక్తి లభించాలనే భావనతో దండి

---

[66] *నిర్భయాకాశం కింద.*రజిత, అనిశెట్టి. పుట: 35

వెంకట్ ‘నాకు మనువాదం నుండి స్వాతంత్ర్యం కావాలి.’ అనే కవితలో కింది విధంగా పేర్కొన్నారు.

“నాకు దేశ సంపదలో వాటా కావాలి
నాకు అగ్రకుల దాష్టీకం నుండి స్వాతంత్ర్యం కావాలి
నాకు ఆకలి నుండి స్వాతంత్ర్యం కావాలి
నాకు మూఢ నమ్మకాల నుండి స్వాతంత్ర్యం కావాలి
నాకు రిజర్వేషన్ల వ్యతిరేకుల నుండి రక్షణ కావాలి”[67]

రాజ్యాంగం అమల్లోకి వచ్చి దాదాపు డెబ్బై సంవత్సరాలు అవుతున్నప్పటికీ అగ్రకుల ఆధిపత్య భావజాలంతో బహుజనులు అణచివేతకు గురవుతూనే ఉన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబాటుకు గురయ్యారు. సామాజికంగా, ఆర్థికంగా బహుజనులకు సమన్యాయం జరగడం కోసం దేశ సంపదలో వాటా కావాలనడం సముచితం. ఆధిపత్య దాడులు అంతం కావాలి. ఆధిపత్య భావజాలంతో ఇంతకాలం వివక్షకు, వెనుకబాటుకు గుర్రైన బహుజనులకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించబడినవి. ఈ రిజర్వేషన్లతో విద్య, ఉపాధి పరంగా కొంతమంది బహుజనులకు లబ్ది చేకూరుతుంది. బహుజనులకు ఉపశమనంగా ఉన్న రిజర్వేషన్లు ఎత్తివేయాలనే ఆలోచన రావడం సరికాదని కవి సూచించాడు.

ఈ దేశంలో మత మైనార్టీల మీద దాడులు జరుగుతున్నాయి. ముస్లింలనైతే ఉగ్రవాదులని, పాకిస్తానీయులని అంటూ కొందరు బహిరంగ ప్రకటనలు చేసి వారి మనస్సులను గాయపరచిన సందర్భాలెన్నో లేకపోలేదు. మనది లౌకిక దేశం. ఇక్కడ అందరికి జీవించే స్వేచ్ఛ ఉందని జరీనా బేగం ‘తిరగెయ్యలేని చరిత్ర’ కవితలో పేర్కొన్నారు.

“ఈ గడ్డమీద పుట్టి ఈ గడ్డ మీద విరిసిన/అనేక రకాల మాతృభాషలు పలికే
ప్రజలలో మాదీ ఓ ఆత్మగౌరవ భాషా ప్రభంజనమే/మెజార్టీ మీదైనట్లు
మైనార్టీ మాదైనట్లు ఈనాడు/కొందరి స్వార్థ నిశ్వాసాల విశృంఖలత్వం పెరిగి

[67] *అక్షర 'దండి' యాత్ర*. వెంకట్, దండి. *పుట: 65*.

తమ స్వార్థ అస్తిత్వాలను స్థిరీకరించుకోవాలని/విషసంస్కృతిని వీచితే
చివరికి చరిత్ర వారసత్వం కూడా మిగలదు"[68]

ఈ దేశంలో రకరకాల భాష, సంస్కృతులకు చెందిన వాళ్ళు ఎన్నో ఏళ్ళుగా ఇక్కడ స్థిరపడిపోయి జీవిస్తున్నారు. కాబట్టి ఈ దేశం ఎవ్వరి సొత్తు కాదు. ఈ దేశంలో ముస్లింలను పరాయివారిగా భావించే సంఘటనలెన్నో జరుగుతున్నాయి. మరీ ముఖ్యంగా కొందరు స్వార్థ పూరిత ప్రయోజనాలకోసం మత విద్వేషాలు పుట్టిస్తున్నారు. మత విద్వేషాలతో మనలో మనం సంఘర్షించుకుంటూ పోతే చివరికి ఈ భూమ్మీద మానవ మనుగడే ఉండదని, మతకలహాల వల్ల దేశానికి జరిగే నష్టాన్ని కవయిత్రి పేర్కొన్నది.

తెలుగు సాహిత్యంలో బహుజన దృక్పథంతో కూడిన కవిత్వం విస్తృతంగా వచ్చింది. మనువాద ఆధిపత్య భావజాలానికి బహుజనులు ఇంతకాలం అణచివేత, అవమానాలకు గురయ్యారు. అందుకుగాను బహుజన కవిత్వంలో ఆధిపత్య భావజాలంపై తీవ్ర వ్యతిరేకత అనేది సహజంగా కనిపిస్తుంది. ఆవేశం, ఆలోచన కలగలిపి బహుజనులను చైతన్యపరుచుటకు బహుజన కవుల పాత్ర ప్రముఖమైనది. బహుజన కవిత్వం ఎంత ఆవేశపూరితంగా కనిపించిన, వారి అంతిమ లక్ష్యం మాత్రం ఆధిపత్య భావజాలాన్ని అంతమొందించి, సమానతను సాధించడం అనేది గమనించదగ్గ విషయం. కావున బహుజనులంతా ఒక్కటిగా ముందడుగు వేస్తూ కులం, మతం, లింగం వంటి ఆధిపత్య ధోరణికి స్వస్తి పలికి, సమసమాజ నిర్మాణాన్ని సాధించాలనేదే బహుజన కవుల అంతిమ లక్ష్యం.

## 3.21ప్రభుత్వ రిజర్వేషన్– సమస్య

ఆదిమకాలం నుండి మనుషులను వర్గాలుగా విభజించి, అందరికీ సమాన అవకాశాలు లభించకుండా కొందరిపట్ల వివక్షత చూపడం జరిగింది. రాజుల పాలన కొనసాగినంత వరకు ఈ విధమైన వివక్షతనే కనిపిస్తుంది. ఈ విధానంతో సమాజంలో అన్ని వర్గాల ప్రజల జీవన

[68] స్కై బాబ (సంపా). *ముఖామి.* పుట: 30

విధానం ఒకేలాగా లేదు. కావున కొందరికి ఉన్నతమైనటువంటి వసతులకు చాలా దగ్గరగా, కొందరికి కనీస అవసరాలు తీర్చుకోలేనటువంటి పరిస్థితి ఏర్పడింది. కనీసం ఆధునిక జీవన విధానంలో ఇలాంటి వ్యత్యాసాలు ఉండకుండా దానికి ఇంతకాలం వెనుకబడిన వర్గాల వారికి ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కొందరు సమానత్వంపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. బి.ఎస్ రాములు భారతదేశంలో రిజర్వేషన్ ప్రాముఖ్యతను "బహుజన తత్వం" అనే గ్రంథంలో ఇలా పేర్కొన్నాడు. "మొదటగా మహాత్మా పూలే స్ఫూర్తితో 1902లో సాహూ మహరాజ్ బ్రాహ్మణేతరులకు తన ప్రభుత్వంలో యాభై శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేశాడు. అంతకు ముందే బ్రిటిష్ ప్రభుత్వంలో ఉద్యోగాల్లో బ్రాహ్మణులు రిజర్వేషన్లు కావాలని కోరి సాధించుకున్నారు. నిజాం ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానికేతరులకు పెద్ద పీట వేయడాన్ని నిరసిస్తూ స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఉద్యమించారు. 1906లో బ్రాహ్మణులకు వ్యతిరేకంగా దక్షిణ భారత విముక్తి సమాఖ్య ఏర్పడింది. 1909లో మింటో మార్లే సిఫార్సుల మేరకు బ్రిటిష్ ప్రభుత్వ ఉద్యోగాల్లో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. అంబేద్కర్‌కు పూర్వం దళిత నాయకులు తమకు కూడా రిజర్వేషన్లు కల్పించాలని ముస్లింలను చూసి కోరారు. మద్రాస్ ప్రావిన్స్‌లో 1916లో జస్టిస్ పార్టీ బ్రాహ్మణేతర నాయకత్వంలో బ్రాహ్మణిజానికి వ్యతిరేకంగా ప్రారంభించబడింది. 1917లో కర్ణాటకలో శూద్రులతో ఏర్పడిన ప్రజామిత్ర మండలి ఉద్యమం వల్ల 1921లో ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించారు. జస్టిస్ పార్టీ 1919లో అధికారంలోకి వచ్చి మద్రాసు ప్రావిన్స్‌లో నాన్- బ్రాహ్మన్స్‌కి ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇస్తూ 1918లో మెస్టన్ అవార్డు ప్రకటించబడింది."[69] భారతదేశంలో ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అసమానతలను తొలగించడానికి రిజర్వేషన్ ప్రారంభించబడింది. తదనంతరం విద్యలో కూడా సమానత్వం సాధించడానికి రిజర్వేషన్ అమల్లోకి వచ్చింది.

బి.ఎస్. రాములు బహుజనులకు రాజ్యాంగం ద్వారా రిజర్వేషన్‌ను చట్టబద్ధం చేసిందని "బహుజన తత్వం" అనే గ్రంథంలో పేర్కొన్నాడు. "రాజ్యాంగం పుట్టుక బహుజనుల చరిత్రని

[69] బి.ఎస్. రాములు. బహుజన తత్వ్వం. పుట:20.

కొత్త శకంలోకి మార్చింది. సమాన హక్కులతో, సమాన ఆత్మగౌరవాలతో ముందుకు సాగడానికి మొట్టమొదట అది రాజకీయ హక్కులను సమానంగా అందించింది. ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో పోరాటం ఇంకా మిగిలే వున్నది. ఈ పోరాటాన్ని చేయడానికి రాజకీయ రంగంలో సమాన వాటా కోసం, చట్టసభల్లో జనాభా నిష్పత్తిలో రిజర్వేషన్లకై ఉద్యమాలు కొనసాగుతున్నాయి."[70] ఇప్పుడున్న రిజర్వేషన్ కొద్దివరకు మాత్రమే బహుజనులకు మేలు జరుగుతుంది. బహుజనులలో పూర్తిస్థాయి అభివృద్ధి జరగాలంటే ముఖ్యంగా ఆర్థిక రంగంలో రిజర్వేషన్ ఉండాలని, అందుకోసం బహుజనులు ఉద్యమించాలని బి.ఎస్. రాములు సూచించాడు. సమానత్వం అనగా దేశంలోని ప్రజలందరికీ కుల, మత, వర్గ వివక్ష లేకుండా సమాన అవకాశాలు కల్పించడం. సమానవత్వం గురించి రాజనీతిజ్ఞులు వివిధ రకముల అభిప్రాయాలను వెలిబుచ్చారు. లాస్కీ అభిప్రాయం ప్రకారం రాజ్యం ప్రజలందరికీ కనీస అవసరాలు తీర్చాలి. అవసరం కొద్దీ ఏ కొద్దిమందికో ప్రత్యేక సౌకర్యాలను కలుగజేయకుండటమే సమానత్వం.

"భారతదేశంలో రిజర్వేషన్ మొదటగా అమలు పరిచింది– సాహూ మహారాజ్ రిజర్వేషన్ అమలుపరచడానికి గల కారణాలను సాహూ మహారాజ్ ఈ విధంగా చెప్పాడు. భారతదేశంలోని దక్కన్ ప్రాంతం శతాబ్దాలుగా బ్రాహ్మణాధిక్యత కింద నలిగిపోతున్నది. మత పరమైన విషయాల్లో మాత్రమే కాక, రాజకీయాలు, వాణిజ్యం, విద్య, ఆర్థిక విషయాలు వంటి అన్ని రంగాల మీద బ్రాహ్మణుల పెత్తనమే కొనసాగుతున్నది. ఈ దేశంలోని సాధారణ ప్రజల ప్రయోజనాల రక్షణ కోసం ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం అవసరం. లేకపోతే వాళ్ళు బ్రాహ్మణ యజమానుల ఆధిపత్యంలో నిస్సహాయంగా నలిగిపోక తప్పదు. ఈ ప్రజల రక్షణయే సరైన మార్గం ప్రాతినిధ్యం కల్పించడమేనని నా అభిప్రాయం"(ఛత్రపతి సాహు మహారాజ్:2007 పుట:80) కొన్ని సంవత్సరాలపాటైన కింది కులాలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయాలని సాహో భావించాడు. సాహూ చేసిన ఈ ప్రతిపాదనను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది.

---

[70] బి.ఎస్. రాములు. బహుజన తత్త్వం. పుట:20.

అంతేకాదు కాంగ్రెసులో అతివాదిగా పేరుపొందిన తిలక్ 'కేసరి' పత్రికలో రిజర్వేషన్లు వ్యతిరేకమైన అభిప్రాయాలను వ్యక్తం చేశాడు. దర్భంగా మహారాజు దళితులకు, వెనుకబడిన వారికి విద్య అవసరం లేదని వాదించాడు. 'వర్గాల పిల్లలు చదువుకోవడానికి బడికి వెళ్తే మా పొలాలలో పని చేసేది ఎవ్వరని' అన్యాయంగా అడిగాడు."[71] ఈ విధంగా రిజర్వేషన్ వ్యతిరేకించే తత్వం దేశమంతటా ఉంది. అతి స్వల్పంగా ఉన్న అగ్రకులాలే అన్ని రంగాలలో ముందంజ ఉన్నారని దండి వెంకట్ 'నా ప్రశ్నకు జవాబు చెబుతారా?' అనే కవితలో ఈ విధంగా ప్రశ్నిస్తున్నాడు.

"దేశ జనాభాలో
అగ్రకుల సామాజిక వర్గం
(బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు) 3.5 శాతం
ఎలాంటి రిజర్వేషన్లు లేకుండానే
రాజకీయరంగంలో 65 శాతం
విద్య, వైద్య రంగాల్లో 43 శాతం
ఉపాధి రంగంలో 87 శాతం
వాణిజ్యం, వ్యాపార రంగాల్లో 97 శాతం
వాటా అనుభవిస్తున్నారు.
ఇప్పుడు చెప్పండి...!
85 శాతంగా ఉన్న
వివిధ సామాజిక వర్గాల వాటా
వీరి జనాభా దామాషా ప్రకారమే
అడుగుతుంటే మీరెందుకు,
మీ కొంపలు కొల్లగొట్టినట్లు,

[71] రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళనలు అగ్రకులతత్వం. కాశీం, సి. పుట: 10,11

మీ ఆస్తులు దోచుకున్నట్లు

తెగ బాధ పడుతున్నారు?”[72]

2001లో కేంద్ర ప్రభుత్వం కార్మిక శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం దేశ సంపదను ఎవరు ఎంత శాతం వినియోగించుకుంటున్నారో కవి పేర్కొన్నాడు. 3.5 శాతం ఉన్న బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు రాజకీయరంగంలో 60 శాతం ఉన్నారు. విద్య, వైద్య రంగాలలో 43 శాతం ఉన్నారు. ఉపాధి రంగంలో 87 శాతం ఉన్నారు. వాణిజ్య, వ్యాపార రంగాలలో 97 శాతం వాటా అనుభవిస్తున్నారు. దీన్ని బట్టి రిజర్వేషన్ ద్వారా లబ్ధి పొందుతున్నది చాలా తక్కువని అర్థమవుతుంది. వివిధ రంగాలలో అగ్రకులస్తులవారు ఉన్న జనాభా శాతం కంటే ఎన్నో రెట్లు వాటా అనుభవిస్తున్నప్పటికీ రిజర్వేషన్ ద్వారా తమకు లభించాల్సిన వాటా దక్కలేదని వాపోతుంటారు. ఈ దేశ సంపదలో అధిక లబ్ధి పొందుతున్న వాటాదారులెవరో చెప్పమని అగ్ర కులస్తులను ఉద్దేశించి కవి ప్రశ్నిస్తున్నాడు.

దేశంలో ఉన్న సంపదంతా తక్కువగా ఉన్న అగ్రకులస్తులే వినియోగించుకుంటున్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫస్ట్ ర్యాంకు వచ్చిన వాళ్లకు రిజర్వేషన్‌లోనే సీటును కేటాయించే అగ్రకుల అధికారులు ఎందరో ఉన్నారు. చైతన్యం ఉండి నిలదీస్తే తప్ప ఓపెన్ కేటగిరీలో సీటు దక్కడం లేదు. ఎంత కష్టపడి చదివినా విశ్వవిద్యాలయ అగ్రకుల ఆచార్యులు ‘గోల్డ్ మెడల్’ను దళితులకు ఇవ్వరు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం గురించి అధ్యయనం చేసి సూచనలు, సలహాలు ఇవ్వడానికి ఒక పార్లమెంటరీ కమిటీ ఉంటుంది. అది ప్రతి సంవత్సరం ఈ కులాల స్థితిగతులపై నివేదికను తయారుచేసి పార్లమెంటుకు ఇస్తుంది. ఈ కమిటీ కొన్నిసార్లు సంవత్సరాలకు సంవత్సరాలు సమావేశం కూడా కాదు. పార్లమెంట్ ఏర్పాటు చేసిన కమిటీ తీరే ఈ విధంగా ఉంటే ఇతర సంస్థల పనితీరు ఏ విధంగా ఉంటుందో అంచనా వేయవచ్చు. ఈ కమిటీ 1988లో తన నివేదికను సమర్పిస్తూ రైల్వే శాఖలోని ఇరవై ఎనిమిది రకాల ఉద్యోగాలలో రిజర్వేషన్ నిబంధనలు అమలు చేయలేదని తెలియజేసింది. ఇప్పటికీ చాలా రకాల కేంద్ర సంస్థలలో 27

[72] అక్షర దండియాత్ర. వెంకట్, దండి. పుట: 31.

శాతం బిసి రిజర్వేషన్ అమలుకు నోచుకోవడం లేదు. బి.సి రిజర్వేషన్‌ను ఎలాగు పాటించడం లేదు."[73] 50 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ బహుజనులకు ఏ విధమైన లాభం లేదని కొలకలూరి ఇనాక్ 'నూరు శాతం రిజర్వేషన్లు' అనే కవితలో ఈ విధంగా సూచించాడు.

> "నాకు తెలియక అడుగుతాను
> అందరికీ వాళ్ళ వాళ్ళ జనాభాను బట్టి
> రిజర్వేషన్లు ఇస్తే నష్టమేంటి?
> ............................
> నూరు శాతం రిజర్వేషన్లు ఇవ్వండి
> విద్య ఉద్యోగాలకే కాదు
> వ్యవసాయ పరిశ్రమ రంగాలకే కాదు
> రాజకీయాలకు వర్తింపజేయండి
> నూరు శాతం రిజర్వేషన్ల వల్ల
> విడిపోయిన పడిపోయిన మనుషులు
> కలుస్తారు, నిలుస్తారు, పాలిస్తారు."[74]

యాభై శాతం బహుజనులకు రిజర్వేషన్ ఉన్నప్పటికీ ఏ వ్యవస్థలో కూడా 50 శాతం ఉద్యోగాలు బహుజనులకు లేవు. దీన్నిబట్టి రిజర్వేషన్ సరిగా అమలు అవుతలేదని అర్థమవుతుంది. అందుకే వంద శాతం రిజర్వేషన్ ఉండడం వలన ఎవరు ఎంత శాతం ఉంటే అంత శాతం లబ్ధి పొందవచ్చని దీనిద్వారా సమానత్వాన్ని సాధించవచ్చని కవి పేర్కొన్నాడు. విద్య, ఉద్యోగాలకే గాక మిగతా అన్ని రంగాలలో రిజర్వేషన్ వర్తింపజేస్తే అందరికీ సమాన న్యాయం జరుగుతుంది. అప్పుడు అందరూ ఒక్కటిగా కలిసి మెలిసి ఉండే అవకాశం ఉంటుంది.

---

[73] రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళనలు అగ్ర కులతత్వం. కాశీం, సి. పుట: 18

[74] సర్పయాగం. ఇనాక్, కొలకలూరి. పుట: 53,54,55.

ఈ రిజర్వేషన్ పొందుతున్న వర్గాలలో కూడా అందరికీ సమాన ప్రతిఫలం లభించడం లేదు. ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాలలో ఉన్న రిజర్వేషన్లు అధికంగా మాలవారు మాత్రమే ఉపయోగించుకుంటున్నారు. ఇందులో ఉన్న మిగతా కులాలకు అన్యాయం జరుగుతుంది. వివిధ రంగాలలో మాల, మాదిగలకు రిజర్వేషన్లో ఉన్న వ్యత్యాసంను కాశీం పేర్కొన్నాడు.

"రాజకీయరంగంలో

| | మాలలు | మాదిగలు |
|---|---|---|
| 1. ఎంపీలు | 7 | 2 |
| 2. ఎమ్మెల్యేలు | 25 | 15 |
| 3. మండల అధ్యక్షులు | 102 | 57 |
| 4. మున్సిపల్ చైర్మన్లు. | 7 | |
| విద్య, ఉద్యోగ రంగాలు | | |
| 1. ఐఏఎస్‌లు | 28 | 07 |
| 2. ఐపీఎస్‌లు | 10 | 03 |
| 3. కేంద్ర రాష్ట్ర ఉన్నత ప్రభుత్వఉద్యోగులు | 20 | 03 |
| 4. జిల్లా మెజిస్ట్రేట్‌లు | 12 | 03 |
| 5. ఆర్టీసీ ఉన్నతోద్యోగులు | 20 | 04 |
| 6. రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ ఉద్యోగులు | 70,655 | 20,884 |
| 7. అక్షరాస్యతలో | 6.54% | 3.12% |
| 8. హైకోర్ట్ అడ్వకేట్‌లు | 20 | 05 |
| 9. ప్రభుత్వ ప్లీడర్‌లు | 10 | 00"[75] |

షెడ్యూల్డ్ కులాల్లో రిజర్వేషన్ ఉపయోగించుకోవడంలో మాదిగ, మాల కులస్తులకు ఎంతో వ్యత్యాసం కనిపిస్తుంది. మిగతా ఉపకులాలకు రిజర్వేషన్ అనేదే అందనంత ఎత్తులో

[75] ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సామాజిక న్యాయం. కాశీం, సి. పుట: 13, 14.

ఉంది. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ డప్పోల రమేష్ 'చిటికెకోల దండోరా' అనే దీర్ఘ కవితలో ఈ విధంగా పేర్కొన్నాడు.

"మనం
కడివెడు ఉన్న నీళ్లను
తలా ఓ గ్లాసెడు
తాగుదామంటున్నా
మొత్తం నేనే తాగేస్తానంటున్నావ్"[76]

షెడ్యూల్డ్ కులాలలో ఉన్న రిజర్వేషన్ కేవలం మాలలే అధికంగా వినియోగించుకుంటున్నందున, కవి అందరికీ సమానమైన లబ్ధి చేకూర్చాలని కడివెడు ఉన్న నీళ్లను సమానంగా తాగుదామని పేర్కొంటున్నాడు.

రిజర్వేషన్ అనేదే వెనుకబడిన వారిని ఉద్దేశించి రూపొందించినది. ఇందులో కూడా వ్యత్యాసం ఉండడాన్ని కాలువ మల్లయ్య 'అంబేద్కర్ జాడలో' అనే కవితలో ఈ విధంగా పేర్కొంటున్నాడు.

"వర్గీకరణమనేది ఓ మానవీయ పంపకం
అన్నదమ్ముల మధ్య జరిగే ఆస్తి విభజన లాంటిదే
ఎవరి వాటా వారికి చెందాలనడం తప్పేం కాదు
న్యాయబద్ధమైన పంపకాన్ని వ్యతిరేకించటం తప్పు
ఎవరి జనాభా నిష్పత్తి ప్రకారం వాళ్లకు చెందాల్సిందే
దీని కోసం 20 ఏళ్లుగా ఎదురుచూడటమే చారిత్రక తప్పిదం."[77]

---

[76] చిటికెకోలా దండోర, రమేష్, డప్పోల్ల. పుట: 42.

[77] కువ్వ. రమేష్, డప్పోల్ల(సంపా). పుట:56.

వర్గీకరణమనేది న్యాయమైన డిమాండ్ అన్నదమ్ముల ఆస్తి పంపకం లాంటిదని ఎవరి వాటా వారికి ఇవ్వడం అనేది సామాజిక న్యాయమని, దీని కోసం 20 ఏళ్లకు పైగా ఎదురుచూడటం చారిత్రక తప్పిదమని కవి పేర్కొన్నాడు.

ఈ వర్గీకరణ ఉద్యమాన్ని అడ్డుకోవడానికి మాలలు చాలా రకాలుగా ప్రయత్నించారు. మాల, మాదిగలో ఐక్యత దెబ్బతింటుందని కారణాలు చూపెడతారు. కొన్ని సందర్భాలలో వర్గీకరణ ఉద్యమంపైన భయాందోళనలు కూడా సృష్టించారని ఎండ్లూరి సుధాకర్ 'వర్గీకరణ వ్యథ' అనే కవితలో ఈ విధంగా పేర్కొన్నాడు.

"వర్గీకరణ పేరిట
నోరెత్తితే నాలుక కోస్తాం
నామరూపాలు లేకుండా చేస్తాం
ఏ పార్టీ అయినా
ఏ నాయకుడికైనా ఇది తప్పదు"
ఈ మాటలు
తూటాలు పేల్చే ఉగ్ర తాలిబన్లవి కావు
మా వాళ్ళనే
మాలో వాళ్లనే
కావడి కుండల్లా కలిసుందాం
అన్నదమ్ముల్లా విడిపోదాం'
అన్న వాళ్లవే
ఇంగిత జ్ఞానం
ఇంగ్లీష్ జ్ఞానం ఉన్న వాళ్ళవే
'బుద్ధి'స్టులు పచ్చి టెర్రరిస్టుల్లా మాట్లాడుతున్నారు"[78]

---

[78]కువ్వ. రమేష్, డప్పోల్ల(సంపా). పుట: 49

వర్గీకరణ పేరెత్తితే నామరూపాలు లేకుండా చేస్తాం. నాలుక కోస్తాం అని భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని కవి ఆవేదనను వ్యక్తం చేశాడు. అన్నదమ్ముల్లా కలిసి ఉందామని చెప్పేవాళ్లే ఇలాంటి మాటలు పలకడం తగదని బుద్ధిస్టులై ఉండి కూడా టెర్రరిస్టుల్లా మాట్లాడుతున్నారని కవి మండిపడ్డాడు.

## 3.22 బహుజన అంతర సమస్యలు

బహుజనులు వివక్ష నుండి విముక్తి కావాలని పోరాటం చేస్తున్నారు. ఇదే క్రమంలో బహుజనులకు, వివిధ కులాల మధ్య అంతర సమస్యలు నిరంతరం వెంటాడుతూనే ఉన్నాయి. విభజించు, పాలించు అనే సూత్రీకరణకు బహుజన కులాలు బంధీయైనవి. బహుజన కులాల్లోనే హెచ్చుతగ్గులనేవి కనిపిస్తాయి. ఎస్సీ,ఎస్టి, బిసి, మైనార్టీలలో కూడా ఒకరంటే ఒకరికి పొసగదు. ఒకే వర్గానికి చెందిన వారైనప్పటికీ ప్రత్యక్షంగా కొందరు వివక్షతకు గురి కావడం జరుగుతుంది. ఈ విధానాన్ని దండి వెంకట్ 'ప్రత్యేక సమస్యలకు ప్రత్యేక పోరాటాలే మార్గం' అనే కవితలో పేర్కొన్నాడు.

"సమాజంలో ప్రత్యేక సమస్యలు ఉన్నాయి
ప్రత్యేక పోరాటాలు జరగాలి
దళిత జాతిలో డక్కలి,చిందుల సమస్యలు,
ఆత్మగౌరవ సమస్యలు వేరు
గిరిజన సమాజంలో ఆడబిడ్డల
ఆదివాసి ఆత్మగౌరవం సమస్య వేరు
బీసీ సమాజంలో దొమ్మర, పిచ్చకుంట్ల
గంగిరెద్దుల, కాటిపాపల లాంటి
సంచార జాతి ఆత్మగౌరవ సమస్యలు వేరు"[79]

[79] అక్షర దండియాత్ర. వెంకట్, దండి. పుట:136.

అగ్రకుల ఆధిపత్య భావజాల వివక్షతకు వ్యతిరేకంగా కొన్ని కులాలవారు పోరాడుతూ ఎంతోకొంత చైతన్యవంతులవుతున్నారు. కానీ ఇప్పటికీ తమకంటూ స్వేచ్ఛగా బ్రతకడానికి ప్రత్యేక హక్కులు ఉన్నాయని తెలియని కులాలు, తెలిసినా పోరాటం చేయలేని కులాలు ఎన్నో ఉన్నాయి. షెడ్యూల్డ్ కులాల్లో డక్కలి, చిందు వంటి కులాలవారు గిరిజన సమాజంలో ఎరుకలి, కొండరెడ్డి వంటి కులాలవారు, బీసీ సమాజంలో దొమ్మర, పిచ్చకుంట్ల, గంగిరెద్దుల, కాటిపాపలవంటి కులాలవారు ఆయా వర్గాలలోనే వివక్షకు గురవుతున్నారు. ప్రత్యేకంగా వారి సమస్యల కోసం పోరాడే చైతన్యం వారిలోపల ఇంకా రాలేదు. కావున చైతన్యంలేని అట్టడుగు కులాలవారి కోసం ప్రత్యేక పోరాటాలు అనివార్యమని కవి అభిప్రాయం.

## 3.23 పురాగాథలు – వర్ణ వ్యత్యాసం

పురాణాలలో అంతవరకూ ఆదర్శపురుషులుగా, యుగ పురుషులుగా చలామణిలో ఉన్నవారి ఔన్నత్యాన్ని ప్రశ్నించడం ద్వారా 'ఆదర్శీకరణను తిరస్కరించటం' దళిత కవిత్వంలో కనిపిస్తుంది. స్వీయత్వం కోసం చేసిన అన్వేషణ కారణంగా నిరాదరణకు గురైన పురాణ పాత్రలను ఆదర్శంగా గ్రహిస్తూ వాటి ఔన్నత్యాన్ని పెంపొందించడం మరో అంశం. పౌరాణిక పాత్రలని వర్తమాన సంఘటనలకి అన్వయిస్తూ, సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా ఆ పాత్రల ప్రతిఘటన స్వభావాన్ని గుర్తించటం పౌరాణిక వివక్షకు స్పందనగా బహుజన కవిత్వం ముందుకు తెచ్చిన అంశం. పురాగాథలలో దేవుళ్ళు, రాక్షసులు అనే వ్యత్యాసం కుట్రతో కూడుకున్నదని బహుజన సాహితీవేత్తల అభిప్రాయం. దేవుళ్ళుగా పిలువబడుతున్నవారు ఈ దేశ మూలవాసులపైన దాడి చేసిన వారిని రాక్షసులుగా చిత్రించారు. రాక్షసులుగా చిత్రించబడిన వారంతా ఈ దేశం మూలవాసులని దండి వెంకట్ 'నా ప్రతిభకు సర్టిఫికెట్ ఇచ్చేది ఎవడురా?' అనే కవిత్వలో ఈ విధంగా పేర్కొన్నాడు.

"ఏకలవ్యుడు, శంభూకుడు
జాంబవంతుడు వారసత్వం నేను

సుసంపన్నమైన భారతావనిలో

గాయపడ్డ నా జాతిపక్షి

దురాక్రమణ దారుడికి

వాహనమైన నెమలి నేను"[80]

పురాగాథలలో వివక్షతకు, వంచనకు గురికాబడ్డ ఏకలవ్యుడు, శంభుకుడు వంటి మొదలైనవారు ఈ దేశ మూలవాసులని ఆ కారణంగా కులంపేరుతో రాక్షసులపేరుతో అవమానానికి గురిచేశారని, మేమంతా రాక్షసులుగా పిలువబడుతున్న వారికి వారసులమని కవి పేర్కొన్నాడు.

పౌరాణిక కథలలో పురుషులుగా కీర్తింపబడినవారి కుట్రలను పొన్నాల బాలయ్య 'లడాయి తుంగ్ నా' అనే కవితలో బహిర్గత పరిచాడు.

"మూలరాసి శంభుకుని తల నరికినప్పుడు

శూర్పణఖ ముక్కు చెవులు కోసినప్పుడు

వానర రాజు వాలిని అధర్మంగా చంపినప్పుడే

మీ విజయగర్వం దశదిశల కెక్కింది

అన్నదమ్ముల బాపి ఆయంల గుచ్చిన గాయం

రావణ కాష్టంలా రగులుతుందిప్పటికీ

పరమ పతివ్రత సీతమ్మను అగ్నిగుండంల కాల్చినప్పుడే

మీ ధీరత్వం మీ పరాక్రమత్వం ప్రజ్వరిల్లింది"[81]

పౌరాణిక కథలలో ఈ దేశ మూలవాసులను చెడుకు ప్రతీకగా కల్పించి హతమార్చడం అనేది కనిపిస్తుంది. శంభుకుడు ఒక శూద్రయోగి. శ్రీరాముడు రాజ్యం చేయునప్పుడు ఈ యోగి తపస్సు చేసి తన తపోమహిమచే ఇంద్ర లోకమునకు పోవసిద్ధముగా ఉండెను. ఈ శూద్రుడు

---

[80] అక్షర దండియాత్ర. వెంకట్, దండి. పుట: 1.

[81] మిగ్గు. బాలయ్య, పొన్నాల. పుట: 46.

తపస్సు చేయడం వలన బ్రాహ్మణ బాలుడు చనిపోయెను. శంభూకుడు శిక్షించబడ్డాడు. విలువిద్యలో ఎంతో ప్రతిభ కనపరిచిన ఏకలవ్యుని బొటనవేలును ద్రోణుడు గురుదక్షిణగా అడిగాడు. తక్కువ కులానికి చెందినవాడనే కారణంగా ఈ వివక్షత కనిపిస్తుంది. వాలి, సుగ్రీవుల అన్నదమ్ముల గొడవలలోకి తలదూర్చి అన్యాయంగా రాముడు వాలిని చంపాడు. సీతను అశోకవనంలో పెట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకున్న రావణుణ్ణి రాముడు హతమార్చడం, రాముడు సీతను తీసుకొచ్చి అగ్ని ప్రవేశం చేయించి హతమార్చడం ఇటువంటివన్నీ కూడా ఏ విధంగా ధర్మం అవుతుంది. కుల, వర్ణ వ్యత్యాసంతో కూడిన అధర్మం పౌరాణిక గాథలలో కనిపిస్తుందని కవి వ్యక్తం చేశాడు.

ఏ దేవుళ్ళ చరిత్ర చూసిన హింసాకాండనే కనిపిస్తుందని కత్తి పద్మారావు 'ఎవరు హంతకులు?' అనే కవితలో ఈ విధంగా పేర్కొన్నాడు.

"నరకాసురుడు, జరాసంధుడు
ఒకరేమిటి
ఎందరినో చంపిన, చంపించిన
కృష్ణునికి ఏ కోర్టులో
శిక్ష వేశారు!
శంభూకుని తల తుంచిన రాముడికి
ఏ శిక్ష వేశారు?
హంతకులందరూ దేవుళ్ళే
వారి చేతిలో మారణాయుధాలు
వధించబడ్డవాడు రాక్షసుడు
వధించినవాడు దేవుడు
ఇదెక్కడి న్యాయం
అన్యాయాలందరూ,

దుష్టులు

ఆర్యులందరూ,శిష్టులునా?

ధర్మం అందరికీ ఒక్కటి కాదా?”[82]

పౌరాణికంగా ఏ దేవుళ్ళ చరిత్ర చూసినా కూడా నేరచరిత్రనే కనిపిస్తుంది. నరకాసురుడు, జరాసంధుడు వంటి వాళ్లను శ్రీకృష్ణుడు చంపాడు. ఒక్కొక్క దేవుళ్ళకు ఒక్కొక్క మారణాయుధం ప్రత్యేకంగా ఉంటుంది. హత్య చేసినవాళ్ళు దేవుళ్ళుగా, వధించబడినవాళ్ళు రాక్షసులని కల్పించడం జరిగిందని, ఆర్యులందరు శిష్టులుగా, ఆనార్యులందరు దుష్టులుగా కల్పించబడిన సంఘటనలన్నీ కూడా కల్పితాలేనని కవి పేర్కొన్నాడు.

## 3.24 బహుజనులు – రాజ్యాధికారం

రాజకీయ రంగంలో విధాన నిర్ణయాలపరంగా, నాయకత్వపరంగా బహుజనులకు సముచిత స్థానం లభించకపోవడంవల్ల బహుజనులకు రాజకీయ రంగంలో వివక్ష జరుగుతుందని భావించాలి. ఈ విధమైన ఆధిపత్య ధోరణిని ప్రతిఘటించడం బహుజన కవిత్వంలో ప్రధాన వస్తువైంది. సిద్ధాంతాలతో నిమిత్తం లేకుండా సామాజికంగా, రాజకీయంగా, సంస్థా నిర్మాణపరంగా కొందరు ప్రదర్శిస్తున్న నాయకత్వ స్పృహను నిరాకరించటం బహుజన కవిత్వంలో భాగమైంది.

సాధారణ రాజకీయ పార్టీలతోపాటుగా బహుజనులను ప్రజా పోరాటాలలో భాగస్వాములను చేసి సామ్యవాద సిద్ధాంతంతో ముందుకు సాగుతున్నట్లుగా చెప్పుకుంటున్న కమ్యూనిస్టు పార్టీలలో సైతం నాయకత్వపరంగా బహుజనులు ఎదుర్కొంటున్న వివక్షతను బహుజన కవులు గుర్తించారు. విప్లవోద్యమంలో సైతం ఈ ధోరణి ఉందన్నది దళితుల భావన. ఇంతే కాకుండా బహుజన ఉద్యమంలో కనిపిస్తున్న నాయకత్వ స్పృహను కూడా గుర్తించడం ద్వారా బహుజన కవిత్వం తన దృష్టిని మరింత విస్తృత పరచుకున్నది.

[82] ఈ యుగం మాది. పద్మారావు, కత్తి. పుట: 318.

అగ్ర కులాధిపత్యంలో ఇంతకాలం అణచబడ్డ బహుజనులకు సామాజిక న్యాయం జరగాలంటే రాజ్యాధికారమే అంతిమలక్ష్యం అనేది వారి దృఢసంకల్పం. బహుజనులకోసం పాటుపడిన మహనీయుల ఆశయాలే అందుకు దిక్సూచిగా గుడిపల్లి నిరంజన్ 'అంబేద్కర్ సాక్షి రూపం' అనే కవితలో కవి పేర్కొన్నాడు.

"ఒక మనిషి స్వేచ్ఛ
మరొక మనిషి అదుపులో ఉంది
ఒక వర్గపు భూమి
మరొక వర్గం చేతిలో ఉంది
ఒక కులం ఆత్మగౌరవం
మరో అహంకార
కులంలో ఒదిగింది
మన ఆర్థిక విప్లవం
వాడి ఉత్పత్తి సాధనాల కింద
నాలుక కరిచింది
ఒక వర్గం రాజ్యాధికారం
మరో వర్గం నాశనంలో ఉంది
ఒక జాతిని 'తట్టి' లేపే శక్తి
అంబేద్కర్‌లో ఉంది!
పూలేలో ఉంది!!
బుద్ధుడిలో ఉంది!!!"[83]

ఇంతకాలం కులాధిపత్య వ్యవస్థలో పీడితుడు ఏనాడు స్వతంత్రంగా, స్వేచ్ఛగా జీవించలేకపోయాడు. కనీసం ఆత్మగౌరవంతో జీవించలేకపోయాడు. ప్రపంచీకరణ నేపథ్యంలో

[83] **లందపోద్దు.** నిరంజన్, గుడిపల్లి. పుట:112

ఉత్పత్తి కులాలవారి జీవితం దారిద్రరేఖకు దగ్గరగా ఉంది. బుద్ధుడు, పూలే, అంబేద్కర్ వంటి మహనీయుల ఆశయాలతో రాజ్యాధికారమే బహుజనులకు శరణ్యమని కవి పేర్కొన్నాడు.

బహుజన రాజ్యాధికారం అనేది మానవీయ లక్షణాలు కలిగినట్టిది. అణచివేత, అవమానం, ఆధిపత్యధోరణిని రూపుమాపి సమసమాజాన్ని స్థాపించడం అంతిమ లక్ష్యం. బహుజనుల రాజ్యాధికార పాలన లక్ష్యం గురించి గుడిపల్లి నిరంజన్ 'చరిత్ర గర్వం' కవితలో ఇలా పేర్కొన్నాడు.

"ఆశో…అత్యాశో…దురాశో కానీ
చరిత్ర మారుతుందనే ఎదురుచూపు! చరిత్ర గర్వాన్ని
మాదిగ డప్పు స్వరం చేత
మార్చాలనే ఆశ
చరిత్ర నిగర్విలా ఉండాలి
నీలాకాశంలో ఉండాలి
పసిపాప నవ్వులా ఉండాలి"[84]

రాజ్యాధికారాన్ని సాధించి, సామాజిక న్యాయపాలన జరగాలని బహుజనుల ఆశయం. ఇక్కడ చరిత్ర మారుతుంది. ఆధిపత్య ధోరణి మారాలనే భావన స్ఫురిస్తుంది. పసిపాప నవ్వువలే కల్మషంలేని రాజ్యపాలన జరగాలని కవి ఉద్దేశం. అందుకోసం బహుజనులు ముందుకు సాగాలని 'అడుగులు' అనే మరో కవితలో సూచించాడు.

"మన అడుగులు
రాజ్యాధికారాన్ని
లాక్కోవడానికి వేయవద్దా?
వడిగా వడిగా
అడుగులు వేస్తూనే వెళ్లాలి

[84] **లందపొద్దు.** నిరంజన్, గుడిపల్లి. పుట: 82.

అడుగులు ఆ పూట కొరకే వేస్తే
బడుగులకు ఎండమావే!
దిక్కులు పిక్కటిల్లేలా
సుడిగాలులు చెలరేగేలా
సవర్ణపు గుండెల్లో
మంటలు రేపి...
బహుజన మహనీయుల స్ఫూర్తితో..
ఈ దేశ
పార్లమెంట్ సింహాసనం వైపు...
అడుగులు పిడుగుల్లా పడాలి!!"[85]

కులాధిపత్యంలో బహుజనులు ఇంతకాలం కోల్పోయింది చాలు. ఇకనైనా మన అంతిమ లక్ష్యం రాజ్యాధికారమే కావాలని ఇందులోని భావన. అందుకోసం బహుజనోద్యమాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఇక్కడ "అడుగులు ఆ పూట కొరకేస్తే ఎండమావే" అని అనడంలో సొంత లాభంకోసం పీడితులు అమ్ముడు పోవద్దనేది అంతరార్థం. మహనీయుల ఆశయాలతో ఉద్యమించి దేశ రాజకీయాలను బహుజనులు అభివృద్ధిపథంలో నడిపించాలని గుడిపల్లి నిరంజన్ పేర్కొన్నాడు.

బహుజనులు వివిధ పార్టీలలో పదవులకోసం ఆశపడి పావులుగా మారొద్దని భైతి దుర్గయ్య 'బలహీనుల సత్తా' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"పెత్తందార్ల ఆధిపత్య పోరులో
సమిధలుగా మారిన
బలహీన వర్గాలు
జన గణనలో జయ కేతనాన్ని

[85] **లందపొద్దు.** నిరంజన్, గుడిపల్లి. పుట: 115.

ఎగురవేసినా

రాజకీయ పదవుల పాచికలకు

బలైన పావులు

నేతల నీడలా నడిచే

అనుచర భావనకు

చరమ గీతం పాడి

రాజ్యాధికార మార్గానికి

ప్రజాస్వామ్య స్ఫూర్తినివ్వాలి

చట్ట సభల్లో సభ్యత్వం

ఎవరి సొత్తు కాదని

బడుగుల సత్తా చాటాలి”[86]

బహుజన నాయకులు ఆధిపత్య పెత్తందార్ల దగ్గర వారి పార్టీలలో పదవుల కోసం పావులుగా ఉంటూ బహుజన ప్రజలను అందకారంలోకి నెట్టకూడదని, బహుజనులందరూ ఏకమై రాజ్యాధికారం సాధించుకోవాలని, చట్టసభల్లో బహుజనుల సత్తా చూపాలని కవి ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు.

## 3.25 బహుజనులు – ప్రతిఘటనోద్యమం

ఆర్యులు మూలవాసులపై దండెత్తి ఈ దేశాన్ని ఆక్రమించుకున్నారు. మనుధర్మ సిద్ధాంతాన్ని నిర్మించి బహుజనులను బానిసలుగా మలచుకుని, చిత్రహింసలకు గురిచేశారు. ఆర్యుల నియంతపాలనలో బహుజనులు దేశంలో సర్వసంపదలను కోల్పోయారు. తీరని అన్యాయం జరిగింది. ఇకపై ఇలాంటి ఆధిపత్యం చెలాయించలేరని శిఖామణి ‘ఇనుప పాళీలు మొలచుకొస్తున్నాయి’ అనే కవితలో పేర్కొన్నాడు.

“ఏ అధర్మ శాస్త్రం

[86] అలుకు మొలకలు. దుర్గయ్య, బైతి. పుట: 56.

మా నాలుకలు కోయమందో
ఆ శాస్త్రమే ఇప్పుడు మా నాలుక మీద
పాచిని తీసేసే తాటాకు బద్ద అయ్యింది
శంభూకుని తలను నరికిన కత్తి
శతాబ్దాల నుండి
పదును తగ్గకుండా అలాగే ఉంది
అయితే అది ఇప్పుడు చేతులు మారింది
ముమ్మాటికి మిమ్మల్ని గుర్తు పడుతుంది
ఇక ఇప్పుడు ఏ మనువు మిమ్మల్ని రక్షించలేదు"[87]

బ్రాహ్మణేతరులు చదివితేనే చెవిలో సీసం పోయమని చెప్పింది మనుధర్మం. ఒకప్పుడు అక్షరాలను బంధించిన తాటాకులు ఇప్పుడు నా నాలుక పాచిని తొలగిస్తుంది. నీ అధర్మాన్ని తొలగించి విద్యావంతులం అవుతామని కవి వ్యక్తం చేశాడు. శూద్రుడయిన కారణంగా శంభూకుడు చదివాడని హత్య చేశారు. ఆ సంఘటనలు ఇంకా గుర్తుకున్నాయి. బహుజనులను వివక్షతలకు గురిచేసిన మనుధర్మ విలువలను బహుజనులు కనిపెడుతున్నారని, బహుజన పోరాటంలో మనువు ఆటలు సాగవని, ఇకపై ఆధిపత్య ధోరణిని అంతం చేస్తామని కవి ఘాటుగానే స్పందించాడు.

ఎన్నో ఏళ్ళు ఆర్యులు బహుజనులను బానిసలుగా చేసి చిత్రహింసలకు గురిచేశారు. ఈ విధానాన్ని ఖండిస్తూ దండి వెంకట్ 'ప్రతీకారం తీర్చుకొనే సమయం వస్తుంది...' అనే కవితలో ఇలా కోపోద్రిక్తుడయ్యాడు.

"అణగారిన బక్క కులాల బిడ్డలను
అవమానించినోడిపై
కసితీరా ప్రతీకారం

---

[87] చూపుడువేలు పాడే పాట. శిఖామణి. పుట:51.

తీర్చుకోవడాని సమయం కోసం

ఎదురు చూస్తున్న వాణ్ణి నేను"[88]

ఆర్యులు బహుజన కులాలవారిని బానిసలుగా చేసుకొని, అవమానాలకు గురిచేశారు. ఎన్నో ఏళ్లుగా వివక్షతకు గుర్తైనారు. బహుజనులపై వివక్షకు గురిచేసిన వారిపై ప్రతీకారం తీర్చుకుంటామని, ఆ సమయం కోసం ఎదురు చూస్తున్నామని కవి ఆవేశంగా పేర్కొన్నాడు.

కేవలం కాయకష్టం చేసి, బ్రతికినోళ్ళను కుట్రపూరితంగా దోపిడికి గురిచేశారని కొమ్ము సుధాకర్ 'ఉగ్గం' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"గొడ్డును పడేసి

గోరుతో గొంతును తప్పించి

నేనుగాబ్బాసన గాన్నై

గదరోన్నై, తొల్లోన్నై

తొండాలు గుట్టినోన్ని

.........................

దళారివై దారిదోపిడి కారివై

నీ గడిలోని మట్టి గూనలు నింపుకుని

నన్ను నిత్య దరిద్రుని చేస్తివి గదరా!

నీ దగాకోరు తనం ఇక ముగిస్తా

నా మురికి గోలెంలో నీ తోలు నానుస్తా

నా మిక్కొమ్ములో నీ కొవ్వు కరగబోస్తా..."[89]

సమాజం నుండి వెలివేయబడి అంటరానితనం అనుభవించిన జీవితాలు శూద్రులవి, అతి శూద్రులవి. వెనుకబాటుకు గురిచేసినప్పటికీ కాయకష్టం చేసి బ్రతికిన జీవితాలు వారివని

---

[88] అక్షర దండియాత్ర. వెంకట్, దండి. పుట: 190.

[89] ఉగ్గం. సుధాకర్, కొమ్ము. పుట:5.

కవి వ్యక్తం చేశాడు. ఆర్యులు దళారులుగా చలామణి అయ్యి ఈ దేశ సంపదను దోచుకున్నారని కుళ్ళుకుతంత్ర ఆలోచనలు బహిర్గతం చేస్తానని అక్రమంగా కొల్లగొట్టిన సంపదనంతా తిరిగి పొందుతామని కవి ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు.

## 3.26 షెడ్యూల్డ్ కులాలపై వివక్షత

మానవ పరిణామక్రమంలో అనేక మార్పులు సంభవించినా, అగ్రకుల ఆధిపత్యం మాత్రం అంతం కాలేదు. ఈ ఆధిపత్యమంతా వర్ణవ్యవస్థ ప్రతిబింబంగానే కొనసాగుతుంది. ఈ ఆధిపత్యంలో పీడితుల బ్రతుకు పోరాటాన్ని గుడిపల్లి నిరంజన్ మాటల్లోనే చెప్పాలంటే.

"ఇన్నేండ్లు వ్యవస్థ
అవమానిస్తూనే నన్ను బతకనిచ్చింది
నాకేమో బతకడం ఇష్టంలేదు
జీవించడం ఇష్టం"[90]
"ఇక్కడి వేదమునకు...
నా వేదనలు అర్థం కాలే
ఇక్కడి నాదానికి...
నా గుండె ప్రతిధ్వని అర్థం కాలే
ఇక్కడి చదువుల తల్లి
నన్ను కొడుకుగా స్వీకరించలే
ప్రసవించని శిశువునని
పైగా పంచమున్నని వేలవేల సంవత్సరాల
తరతరాల వెలిని వెంట పంపించిన భూమి
ఈ వేదభూమి"[91]

[90] లందపోద్దు. నిరంజన్, గుడిపల్లి. పుట: 56.

[91] లందపోద్దు. నిరంజన్, గుడిపల్లి. పుట. 78.

"ఎప్పుడూ కాళ్లకు
హత్తుకుపోయే
చెప్పులు తిరగబడి
దేశ కుల చరిత్ర ముఖచిత్రం మీద
పల్లుమని రెండు సరిసింది"[92]

వర్ణవ్యవస్థ వల్ల నష్టపోయిన పీడితుల ఆవేదనను కవికళ్ళకు కట్టినట్లు చూయించాడు. అగ్రకులాలవారు బహుజనులను అణచివేతకు గురిచేశారు. బహుజనులు ఏనాడు కూడా సుఖంగా జీవించలేదు. పీడితుల ఆలోచన, అభిప్రాయాలకు స్థానమే లేదు. సాటిమనుషులనే విషయాన్ని మరచి అంటరానివారిగా చిత్రించి వెలివేసిన జీవితాలను చూసి జాలైనా కలగని వేదభూమి మనది. ఇలాంటి కులాధిపత్యం ఉన్న సమాజం అంతం కావాలనేది కవి ఆశయం.

## 3.27 గిరిజనులపై వివక్షత

ప్రస్తుతం నాగరిక సమాజానికి దూరంగా అడవుల్లో జీవిస్తున్న గిరిజనుల జీవితం చాలా దయనీయంగా ఉంటుంది. పోలవరంవంటి ప్రాజెక్టులవల్ల గిరిజన నివాసితులు ముంపుకు గురవుతున్నారు. గత్యంతరం లేక వారంతా వీధిన పడుతున్నారు. గిరిజన సమస్యలపై ప్రభుత్వం శ్రద్ధ చూపదు. అడవుల్లో జీవిస్తున్న గిరిజనులకు ప్రాజెక్టులద్వారా కలుగుతున్న నష్టాన్ని, అడవిపై వారికున్న అనుబంధాన్ని, అడవిలో నివసిస్తున్న జంతువులపై వారికున్న వాత్సల్యాన్ని 'ఆదివాసీల బాసలు' కవితలో జీవన్ ఈ విధంగా తెలిపాడు.

"ప్రాజెక్టులు కట్టినా
పరిశ్రమలు పెట్టినా
నిండా మునిగేది మేమే!
అడవితల్లి పేగుబంధం

[92] లందపోద్దు. నిరంజన్, గుడిపల్లి. పుట. 67.

తెంచుకునేది మేమే!

మీ జలయజ్ఞాల్లో

సమిధలమయ్యేదీ మేమే!

నమ్ముకున్న అడవితల్లి

నట్టేటమునుగుతుంది!

కుందేళ్ళ పరుగులూ

జింకల గెంతులూ

నెమళ్ళ నాట్యాలూ

పులుల గర్జనలూ

కొండవాగుల గలగలలూ

పాపికొండల సోయగాలూ

కనుమరుగవుతాయంటేనే

గుండెల్లో ముల్లు గుచ్చుకున్నట్టవుతుంది!"[93]

అడవిని నమ్ముకొని జీవిస్తున్న గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని కళ్ళకు కట్టినట్లు చూపించాడు కవి. ప్రాజెక్టులు, పరిశ్రమలు అధికం చేయడంవల్ల ప్రకృతికి అంత మంచిదికాదని పేర్కొన్నాడు. అడవులు నాశనం కావడం, అడవిని నమ్ముకొని జీవించే ప్రాణులు నశించడంవంటివి జరిగే ప్రమాదముంది. అడవులు, కొండలు, ప్రాణులు నశిస్తే గుండెల్లో ముల్లుగుచ్చుకున్నట్లు అవుతుందని కవి ఆవేదన వ్యక్తం చేశాడు.

పోలవరం ప్రాజెక్ట్ వల్ల జరుగుతున్న నష్టం గురించి హలావత్ సీత్లా నాయక్ 'ఛిద్రమవుతున్న బతుకు చిత్రం' అనే కవితలో ఇలా పేర్కొన్నారు.

"గూడేల గుర్తు చెరిగి

రాష్ట్ర చిత్రపటంలో

---

[93] అక్షర ప్రతిఘటన. తిరుమలరావు, జయధీర్. పుట. 111.

ఛిద్రమవుతున్నాయి
విధ్వంసం మొదలై
వికృత రూపం శివతాండవమైంది
పోలవరం పొగిలి పొగిలి
పొంగి పొర్లేలా వేదనతో రోదిస్తుంది!
కొందరి ప్రయోజనాలకోసం
ఎందరినో జలదిగ్బంధనం చేయడం
ప్రపంచీకరణ విషజ్వాలలు
విహంగ వీచికలై
మానవ మనుగడను ప్రశ్నిస్తున్నాయి
మానవత్వాన్ని మంటగలుపుతున్నాయి
పోలవరం రగిలి రగిలి జ్వాలవుతుంది
జనం ఘోష దిక్కులు పిక్కటిల్లుతుంది!
తాతముత్తాతలనాటి సంస్కృతి
మనసును మురిపించి ముచ్చటగొల్పె
ఆహ్లాదకర ఆనంద క్షణాల
మంచు తిమ్మెరల కనువిందు దృశ్యాలు
కాల గతుల జతుల
కమనీయ రమణీయ వన్యసంపద
గలగలల సెలయేటి సవ్వడి
కల్తీలేని కమ్మని రుచుల
అడవి ఒడిలో అమృత రుచులు
ఆరోగ్యకర పండ్లు ఫలాలు
అమాయక గిరిజనుల అంతరంగాన్ని చీల్చి

నీళ్ళతో నిజాలు పాతరేస్తుంటే
ఆవేదనతో రగిలిన అగ్నికణం
అడవి రాజుకోక ముందే ఆనకట్టను మార్పు చేస్తే మంచిది!”[94]

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంతో గిరిజనుల బ్రతుకులు అగమ్యగోచరంగా మారిపోతాయని కవి తెలిపాడు. దీనితో వారి సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగావుతాయని ఈ కవితలో పేర్కొన్నాడు. అంతే కాకుండా వన్యప్రాణులు అంతరించిపోతాయని పేర్కొన్నాడు. ఈ విధంగా జరిగితే ప్రకృతి కళ తప్పుతుందని హెచ్చరించాడు కవి. ఇలా జరుగకుండా ఉండేందుకు అందరు కలిసి పోరాటం చేయాలని పేర్కొన్నాడు.

ప్రస్తుతం వట్టెం రిజర్వాయర్ నిర్మాణంలో ముంపుకు గురవుతున్న తాండాల ఆవేదనను వెంకట్ పవార్ ‘నిర్వాసితులం’ అనే కవితలో ఇలా పేర్కొనాడు.

“సర్వపరిత్యాగియైన నన్ను
గొంతెమ్మ కోరికలు
వెంటాడుతున్నయ్
నా మెడలో “త్యాగశీలి”
బోర్డ్ ఒకటి వేలాడుతూ... ఉంది
ఆ బోర్డు తగిలించిన,
నన్ను భుజాలపై మోస్తున్న
వారిని నేనొక్కటే అడిగేది
నన్ను ముంచే నీరు, పారే
పొలాల్లో ఒక ఎకరం
అదే వెలకు నాకిచ్చి
మీరు బోర్డ్ ఒకటి

[94] అక్షర ప్రతిఘటన. తిరుమలరావు, జయధీర్. పుట. 103, 104.

తగిలించుకోమంటున్నా...

పొలాలతో పంచుకున్న

మమతలతో నన్ను

కౌగిలించుకోమంటున్నా

పాలమూరు పచ్చబడుతుంటే

నేను మాత్రం ఎండిపోవాలా...?

తెలంగాణ దూపదీరి పచ్చటి

పసిరికతో మనువాడుతుంటే

గొంతెండి నేను తనువు

చాలించాల్నా...?"[95]

ప్రస్తుతం ఉమ్మడి పాలమూరు జిల్లా వట్టెం రిజర్వాయర్ నిర్మాణంవల్ల కొన్ని గిరిజన ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. ఈ కవిత్వం రాసిన వెంకట్ పవార్ ప్రాంతం కూడా ముంపుకు గురయ్యింది. ముంపు బాధితుడైన కవి వాస్తవ సంఘటనల్ని కవిత్వీకరించాడు. ప్రభుత్వం ఇచ్చిన డబ్బులతో బయట భూములు కొనలేకపోయామని, అందువల్ల మేం నష్టపోయామని పేర్కొన్నాడు. ఈ ప్రాజెక్ట్ వల్ల పాలమూరు పంటపొలాలతో పచ్చగా ఉంటే, మేం మాత్రం ఏమి లేకుండా ఎండుకపోవాల? అని కవి నిలదీశాడు.

చారిత్రక ఆధారాల కోసం, ప్రాజెక్టుల కోసం రకరకాల కారణాలతో అడవులను నరికివేయడంతో తమ అస్తిత్వమే కనుమరుగవుతుందని ఆదివాసి 'గుటకాయ స్వాహా' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"మాకిక్కడ ఇంకేం మిగిలింది

మా నీడ బాయె మా జాడబాయె

మాకిప్పుడు తీరని వేదన

---

[95] మరో లదణీ. వెంకట్ పవార్, ఆంగోత్. పుట. 8.

ఒడువని దుఃఖమే
కడతేరని కష్టాలే
గుట్టలన్నీ విధ్వంసమై
వనరులన్నీ వినాశనమై
పర్యావరణమంతా పరిహాసమాడుతాంది
మా గుట్టల, గుహల
తరతరాల చరిత్రంతా పాతరై
గుత్తేదార్ల కిప్పుడు జాతరై
ఊళ్లకూళ్ళన్నీ ఆనవాళ్ళు
కోల్పోయిన అనాథలయినై
అండవుంటే మింగేటోనికి
రాచకొండలయితేనేమీ
రాకాసి కొండలయితేనేమీ
బద్మాషిగాళ్ళ బట్టెబాజితనానికి
గుట్టలన్నీ గుటకాయ స్వాహా...”[96]

అడవుల్ని ఆశ్రయంగా నమ్ముకొని ఎంతోకాలంగా జీవిస్తున్న మా బ్రతుకులు అడవుల నరకివేత వలన నేడు అగమ్యగోచరంగా మారిపోయినవి. మా మనుగడే అంతరించిపోయే స్థితికి పోతుంది. చివరికి అనాథలుగా సంచరించే దుస్థితి గిరిజనులకు ఏర్పడుతుందని ఆదివాసి వ్యక్తపరిచారు.

అడవి తల్లికి గిరిజన బిడ్డలకు విడదీయరాని అనుబంధం ఉంటుందని చిత్తలూరి సత్యనారాయణ ‘వాళ్లు అడవిని ప్రేమిస్తారు’ అన్న కవితలో ఇలా చెప్పాడు.

“వాళ్లు అడవిని ప్రేమిస్తారు
అడవి వాళ్లను ప్రేమిస్తుంది

[96] మా ఊరి పెద్దర్వాజ. రాజయ్య, నల్లెల్ల(సంపా). పుట: 61.

చెట్టు, పుట్ట, గుట్ట
వాళ్ళ దేహంలో ఒక భాగంగా వుంటుంది."[97]

గిరిజనులకు అడవిలో ఉన్న చెట్టు, పుట్ట, గుట్ట వంటివన్ని గిరిజనుల దేహంలో ఒక భాగమేనని, అడవికి గిరిజనుల జీవితాలకు మధ్య అంతలా పెనవేసుకుపోయే బంధం ఇమిడి ఉంటుందని కవి వ్యక్తం చేశాడు.

పంతులు వడ్త్య 'నసాబ్', సూర్య ధనంజయ్ 'బంజారా నానీలు' వంటి ప్రసిద్ధ కవిత్వాలు గిరిజనుల సాధక బాధకాల గురించి వ్యక్తం అయినాయి.

## 3.28 బి. సి. లపై వివక్షత

తెలుగు వచన కవిత్వంలో అస్తిత్వవాదాలకు సంబంధించిన స్పృహ ఎక్కువ కనిపిస్తుంది. ముఖ్యంగా మనువాద పాలనలో నిచ్చెనమెట్ల విధానం కొనసాగినందున, అగ్రకుల ఆధిపత్య భావజాలనికి శూద్ర, అతిశూద్ర వర్గాలు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. నష్టానికి గురైన శూద్ర, అతిశూద్ర వర్గాలవారు ఆధునిక తెలుగు సాహిత్యంలో అగ్రకుల ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా రచనలు చేశారు. కుల ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా అన్ని వర్గాలవారు తమ గొంతుకను వినిపించారు. పీడనకు గురవుతున్న వారి సాహిత్యాన్ని దళిత సాహిత్యంగా పరిగణించేవారు. ప్రస్తుతం ఇది బహుజనవాద సాహిత్యంగా రూపుదిద్దుకున్నది. నాటికైన, నేటికైన ఈ దేశంలో అంటరానితనం అనేది పట్టిపీడిస్తున్న అంశం. కావున ప్రతి ఒక్కరు మొదటగా అంటరానితనంపై దృష్టి పెట్టడం జరిగింది. అంటరానితనం ఎక్కువగా ఎదుర్కొనేది అతిశూద్రులైన షెడ్యూల్డ్ కులాలవారు. షెడ్యూల్డ్ కులాల సమస్యలకు, బి.సి. కులాల సమస్యలకు అంతరం ఉందనే వివాదం తెరపైకి వచ్చింది. దళిత అనే పదం అస్పృశ్యత, అవమానం, అణచివేత మొదలగు లక్షణాలు కలిగిన ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలకు వర్తిస్తుంది. "ఎస్.సి., ఎస్.టి., బి.సి., ముస్లిం., మైనారిటీలు దళితులు అని జి.లక్ష్మీనరసయ్య నిర్వచిస్తే, ఊరు దళితులైన బి..లు, వాడ దళితులైన ఎస్.సి.లు ఒకటి ఎలా అవుతారు. దళిత ఉద్యమానికి ఔట్

[97] నల్ల చామంతి. సత్యనారాయణ, చిత్తలూరి. పుట: 123.

సైడర్స్ అనీ, బి.సీలు డీకాస్ట్ పై కావాలని సతీష్ చందర్ విమర్శించారు" ఇలాంటి కారణాలతో బి.సిలు తమను దళితుల్లో చేర్చుకోలేదని బి. సీ.లను సంకేతించడానికి బహుజనులు అనే కేటగిరిని వాడుకల్లోకి తెచ్చారు. దీనితో దళిత బహుజన అనే భావనలు ఉనికిలోకొచ్చాయి. ఈ దళిత, బహుజన వాదాలపై ఇప్పటికీ పలువురు భిన్న ధోరణులు చెబుతూనే ఉన్నారు. ఇలాంటి వివాదస్పదాలతో దళితులల్లో చీలికలు మొదలై కొంతమంది బి.సి.లు తమ ఉనికిని ప్రత్యేకంగా చాటుకునే ప్రయత్నం చేశారు. ఇలాంటి తరుణంలోనే బి.సి.వారి సాహిత్యం ప్రత్యేకంగా వెలుగులోకి వచ్చింది. మొదటగా జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో 2011లో వెంటాడే కలాలు అనే బి.సి.వాద కవితా సంకలనం వెలువడింది. ఇందులో ఇరవై మూడు మంది కవుల నుండి వెలువడిన డెబ్బైమూడు కవితలు ఉన్నాయి. తదనంతరం బి.సీ.వాద సాహిత్యంలో భాగంగా కొనసాగింపుగా వస్తూనే ఉంది.

మనుధర్మం ప్రకారం శూద్రులను(బి.సీ.లను) నాలుగవ వర్ణంగా(అట్టడుగు వర్ణంగా) చిత్రించడం జరిగింది. వీరిని పై వర్గాల వారు సేవకులుగా, బానిసలుగా మలచుకున్నారు. శూద్రులను అవమాన పరచడం, నీచంగా చూడడం సర్వసాధారణంగా భావించేవారు. ఈ విధానాన్ని దండి వెంకట్ "కాలంతో పరుగెడుతున్న కుల సమాజంలో" అనే కవిత ద్వారా శూద్ర కులాలవారిని ఎలా దూషణకు గురిచేశారో పేర్కొన్నారు.

"కాలంతో పరుగెడుతున్న
కుల సమాజంలో
బ్రతుకుతున్న బక్కకులపోళ్లు..!
కులమెక్కడంటూ ప్రశ్నించే
కుహనా మేధా సంతతికేం తెలుసు
నా కులం బాధలు,
ఒరేయ్ గంగిరెద్దులోడా..,
ఓరేయ్ పిచ్చకుంట్లోడా..,
ఒరేయ్ దొమ్మరోదా..,

ఒరేయ్ బహురూపులోడా,

ఓరేయ్ వడ్డెరోడా.. ఒరేయ్ చాకలోడా..

ఒరేయ్ మంగలోడా..

అంటూ

మమ్మల్ని తిట్లకులాలకు

చిరునామా చేసిన కుల సమాజంలో

బతుకున్న బక్కకులపోడి

బాధేం తెలుస్తుంది బడాకులం

చలామణి బాబులకు...?”[98]

ఒకప్పటిలాగ కులదూషణ ప్రత్యక్షంగా లేకపోయినంత మాత్రాన కుల వ్యత్యాసాలు లేవు అనే ప్రచారం బాగా కనిపిస్తుంది. కానీ నేటికి కూడా అణచివేత, అవమానాలు అనేది లేకుండా పోలేదు. ఎవరినైనా హీనంగా తిట్టాలనుకుంటే ఇప్పటికీ కులం పేరును ఉపయోగించడం చూస్తుంటాం. అభివృద్ధికి సూచికగా చెప్పుకునే మన దేశంలో అత్యధికంగా ఉన్న బి.సి.లు పేదరికంతో జీవనం కొనసాగిస్తున్నారు. ఇలాంటి వెనుకబడిన కులాలను కులాల పేరుతో గంగిరెద్దులోడా, పించకుంట్లోడా, వడ్డెరోడా, చాకలోడా, మంగలోడా, అంటూ శూద్రుల కులాల పేర్లతో తిట్టడం సహజంగా చూస్తూనే ఉంటాం.

2009 సంవత్సరంలో దాసరి నారాయణరావు అధికారమంటే మంగలిషాపు కుర్చీ కాదని కులం పేరుతో హేళన చేశాడు. దీనికి బదులుగా వనపట్ల సుబ్బయ్య ‘కుర్చీ’ అనే కవిత్వం ద్వారా ధీటుగానే బదులిచ్చాడు.

“మేస్త్రీ

నీది మేసే కుర్చీ

నాది ఊరుమ్మడి సేవలో తెలే కుర్చీ

---

[98] అక్షర దండి యాత్ర. వెంకట్, దండి. పుట. 132, 133.

నా కుర్చీకి సామాజిక సేవాభావం

నీది కుట్రల కుటిలాల కార్పోరేటు కుర్చీ

నాదిి కష్ట జీవుల చెమట చుక్కల కుర్చీ"[99]

అంటూ మంగలిషావు ప్రజాస్వామ్యానికి చిరునామాగా అర్థమయ్యేటట్లు వివరణ ఇచ్చాడు కవి. కింది కులవృత్తుల్ని వ్యాపారంగా మార్చుకుంటూ కింది కులస్థుల్ని దూరం పెడుతున్న అగ్రకుల సంస్కృతిని విమర్శిస్తూ అద్భుతంగా కవిత్వీకరించాడు కవి.

ఈ దేశంలో అత్యధికంగా ఉన్న బి. సీ.లు ఆర్థిక, సామాజిక రంగాలన్నింటిలో వెనుకబాటుకు గురికాబడ్డారు. వీరి శ్రామిక విధానం మీదనే దేశం ఆధారపడి ఉంది. అయినప్పటికి బి.సి.లకు సమాజంలో సామాజిక న్యాయం జరగడం లేదు. ఈ వెనుకబాటుతనం అంతమొందాలని అడపరాజు 'మేల్కోవాలె!' కవితలో ఈ కింది విధంగా సూచించారు.

"బి. సీ. లందరు మేల్కోవాలె!

బడుగు బలహీనతలు తరిమెయ్యాలె!!

అగ్రాధిపత్యం ఆయువు తీరగ!

సమన్యాయం సజీవం కావలె!!

.......................................

వెనుకబడిన కులాల పేరున

వెను – వెనక్కి నెట్టబడుతున్నోళ్ళం!

అన్నింటిలో అవసరమొస్తూనే

అసలు విషయాల్లో

పక్కకు పెట్టబడుతున్నళ్ళం!!

........................................

రావాలందరు...

[99] కుర్చీ. సుబ్బయ్య, వనపట్ల. పుట. 119.

రణమో రాజ్యమో తేల్చుకునేందుకు
అగ్రభావజాలమనే అమానుషాన్ని
అంతమొందించేందుకు!"[100]

అగ్రకుల భావజాలంతో అణచబడుతున్న బి.సి.లందరు ఒక్కటి కావలసిన అవసరం ఉంది. బి.సీ.లను శూద్రులుగా చిత్రించి వేలసంవత్సరాలు బానిసలుగా చేసింది అగ్రకుల సమాజం. నేటికి కూడా ఏదో ఒక రూపంలో కూడా అణచివేత కనిపిస్తూనే ఉంది. ఇకనైన అగ్రకుల ఆధిపత్య భావజాలం నశించి బి.సీ.లకు సమాజంలో సామాజిక న్యాయం జరగాలి. అందుకోసం బి.సీ.లందరు ఒక్కటిగా ఉద్యమించాలని కవి పేర్కొన్నారు.

చాతుర్వర్ణ వ్యవస్థలో భాగంగా పాదాలనుండి పుట్టిన శూద్రులను బానిసలుగా చేసి వెట్టిచాకిరి చేయించారు. వీరి దయనీయ పరిస్థితిని కొండ్రు బ్రహ్మం 'మేమే పాలించుకుంటాం' కవితలో ఇలా పేర్కొన్నారు.

"మనువుగాడి రాతలకు
మా తలరాత గిట్లయింది
అరికాలు నుంచి పుట్టి
ఆధిపత్యాలకు సేవచేసే
అంగడి సరుకులం మేం
మురికి బట్టలను
మల్లెగ జేసే ముతక జీవులం
గచ్చపొదల గడ్డాల గొరిగి
మీ ముఖాలను బంతి పూలుగా జేస్తిమి
ఊపిరితిత్తుల నిండా
గాలి పీల్చి ఊది ఊది ఊపిరాగుతుంటే

[100] సమూహం. ప్రవీణ్ కుమార్, చింతం. పుట. 70, 71.

పేరుకు మాత్రమే “స్వర్ణకారులం”
మా బతుకంతా “మరణకాలమే”
ధనవంతుల భవంతులకు
తవ్విన పునాదులం
బతుకుబండల్ని పగులగొట్టిన వడ్డెర్లం
నీ శాఖాహార సూత్రానికి బువ్వ దొరక్క
కత్తితో కండగ కోయడానికి సిద్దంగున్న
మటన్ కొట్టులో మాంసం ముద్దలం
కఠిన బతుకుల కటికలం’
..............................................
‘చాకలి మంగలి పొత్తు
ఇంటికి దాని ఇత్తు’
అనే పిచ్చి సామెతలతో
మా ఐక్యత దెబ్బతీస్తిరి
.................................
ఇక మేము పూలే – అంబేద్కర్ బాటలో నడుస్తం
మమ్మల్ని మేమే పాలించుకుంటాం”[101]

వర్ణ వ్యవస్థలో భాగంగా శూద్రులు పాదాలనుండి పుట్టినారని, పైన ఉన్న బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య వర్ణాలకు సేవ చేయడమే వీరి ధర్మం అని పేర్కొన్నారు. పై వర్ణాలవారు జీవించడానికి కావలసిన అన్ని వనరులను పొందడం కోసం వెనుకబడిన కులాలను బానిసలుగా మార్చుకొని వెట్టిచాకిరి చేయించుకున్నారు. మేమంతా ఒకటి కాకుండా ఎప్పటికప్పుడు

[101] సమూహం. చింతం ప్రవీణ్ కుమార్. పుట. 33, 34.

చిచ్చుపెడుతూనే ఉన్నారు. ఇదంతా గమనించినటువంటి వెనకబడిన కులాలవారు మహనీయుల లక్ష్యంతో ఒకటవ్వాలని కవి పేర్కొన్నాడు.

మండల్ కమీషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం బి.సీ.లు సామజిక వెనుకబాటు కారణంగా విద్య, ఉద్యోగ, ఆర్థిక, వ్యాపారం మొదలగు రంగాలన్నిటిలో వెనుకబడి ఉన్నారు. మండల్ కమీషన్ బి.సీ.లకు రిజర్వేషన్ అనివార్యమైన విషయమని భావించగా 1990లో అప్పటి ప్రధానమంత్రి పి.వి.సింగ్ బి.సీ.లకు రిజర్వేషన్ అమలు చేశాడు. బి.సీ.లకు రిజర్వేషన్ ప్రాముఖ్యతను పి.వి. సింగ్ ఇలా పేర్కొన్నాడు. జనాభాలో 52% ఉన్న ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగాలలో ఇప్పుడున్న ప్రాతినిధ్యం 12. 55% ఇక అధికార వ్యవస్థలో అది 4.49% మించి లేదు. ఈ రీతిలో ఇప్పుడున్న సామాజిక ఆర్థిక వ్యవస్థ పూర్తిగా వివక్షతో ఉంది. అలాంటి వారిని వ్యవస్థలో ఇప్పటికే ముందున్నవారితో సమానంగా పోటీ పడాలని చెప్పడం ఏ రీతిలో సమంజసం?"[102] అని పేర్కొన్నాడు. అప్పటికీ బి.ఎస్.పి పార్టీ మినహాయించి అన్ని పార్టీలవారు రిజర్వేషన్లపై వ్యతిరేక ఉద్యమాలు చేశారు. రిజర్వేషన్ ఉన్నప్పటికీ కూడా ఇప్పటికి ఏ వ్యవస్థలో సరిగ్గా అమలు చేయడం లేదు. సరియైన న్యాయం జరగాలంటే 100% రిజర్వేషన్ కావాలని కొలకలూరి ఇనాక్ 'నూరు శాతం రిజర్వేషన్లు' అనే కవితలో ఇలా పేర్కొన్నారు.

"నాకు తెలియక అడుగుతాను
అందరికీ వాళ్ళ వాళ్ళ జనాభాను బట్టి
రిజర్వేషన్లు ఇస్తే నష్టమేంటి?
.......................................
నూరు శాతం రిజర్వేషన్లు ఇవ్వండి
విద్య ఉద్యోగాలకే కాదు
వ్యవసాయ పరిశ్రమ రంగాలకే కాదు
రాజకీయాలకు వర్తింపజేయండి

[102] మండల్ ఉద్యమం. సింహాద్రి, ఎస్. పుట. 60.

……………………………………

నూరు శాతం రిజర్వేషన్ల వల్ల

విడిపోయిన పడిపోయిన మనుషులు

కలుస్తారు, నిలుస్తారు, పాలిస్తారు”[103]

యాభై శాతం బహుజనులకు రిజర్వేషన్ ఉన్నప్పటికీ ఏ వ్యవస్థలో కూడా 50 శాతం ఉద్యోగాలు బహుజనులకు లేవు. దీన్నిబట్టి రిజర్వేషన్ అమలవుతలేదని అర్థమవుతుంది. అందుకే వందశాతం రిజర్వేషన్ ఉండడం వలన ఎవరు ఎంత శాతం ఉంటే అంత శాతం లబ్ధి పొందవచ్చని దీనిద్వారా సమానత్వాన్ని సాధించవచ్చని కవి పేర్కొన్నాడు. విద్య, ఉద్యోగాలకే గాక మిగతా అన్ని రంగాలలో రిజర్వేషన్ వర్తింపజేస్తే అందరికీ సమాన న్యాయం జరుగుతుంది. అప్పుడు అందరూ ఒక్కటిగా కలిసి మెలిసే అవకాశం ఉంటుంది. బుద్ధుడు, పూలే, సావిత్రి, పెరియర్, అంబేద్కర్, సాహుమహారాజ్ వంటి మహనీయుల ఆలోచన విధానంతో తెలుగు సాహిత్యంలో బి.సీ.వాద ధోరణి కొనసాగుతుంది. ననుమాసస్వామి, దెంచనాల శ్రీనివాస్, అమ్మంగి వేణుగోపాల్, బి.ఎస్. రాములు, ఉ, సాంబశివరావు, అల్లంనారాయణ, బెల్లి యాదయ్య, నాళేశ్వరం శంకర్, ప్రసేన్ వంటి ప్రముఖ కవులు బి.సీ.వాద కవిత్వాన్ని విస్తృతపరుస్తున్నారు. సామాజికంగా బి.సీ లకు జరుగుతున్న అన్యాయాలపై అవగాహన కల్పించి అన్ని కులాలను ఏకతాటిపైకి తెచ్చి ఉద్యమింపజేయవలసిన అవసరం ఉంది. అప్పుడే బి.సీ. లకు సరియైన న్యాయం జరుగుతుంది.

## 3.29 ముస్లీంలపై వివక్షత

నేటికాలంలో తెలుగు సాహిత్య పరిధి విస్తృతమైనది. ఎవరికి వారు తమ సొంత మూలాల్ని వెతుక్కుంటున్నారు. మూలాలలోని గుణ, దోషాలను స్పర్శించకుండా కవిత్వం రాయడమనేది కవికి అసహజమైన విషయం అయిపోయింది. ఇలాంటి సందర్భంలోనే

[103] సర్పయాగం. ఇనాక్, కొలకలూరి. పుట. 53, 54, 55.

ముస్లీంవాద కవిత్వం చారిత్రక పరిణామంలో భాగంగా మొదలయ్యింది. ఈ కవిత్వం ఏ వర్గానికో మరే సెక్యులర్ కవిత్వ శిబిరానికో వ్యతిరేకం కాదు, ఇది ఆలోచనాత్మకమైనది.

కారంచేడు, చుండూరు, నీరుకొండ తదితర ప్రాంతాల్లో జరిగిన దళితుల ఊచకోత, నిత్యం దళిత స్త్రీలపై జరిగే అత్యాచారాలు, తరతరాల అవమానాలు దళిత కవిత్వాన్ని ఉప్పెనలా లేపాయి. ఇదే తరహాలో ముస్లీంవాద కవిత్వం కూడా పెనుతుఫానులా దూసుకొచ్చింది. బాబ్రీ మసీదు కూల్చివేత, అడుగడుగున ఎదుర్కొంటున్న వివక్షత, అభద్రతా భావం ముస్లీం సమాజాన్ని ఆలోచనలో పడేసింది. ఇలాంటి పరిస్థితులలో తప్పనిసరిగా ముస్లీంవాద కవిత్వం తన ఆవేదనను, ఆగ్రహాన్ని, దారిద్ర్యాన్ని, దుర్బలత్వాన్ని ఆవిష్కరించింది. షేక్ కరీముల్లా అభిప్రాయం ప్రకారం "దేశవ్యాప్తంగా ఉన్న ఉర్దూ లేదా ఇతర భాషల కవుల కన్నా తెలుగు ముస్లీం కవులు తార్కికంగా ముందున్నారు. ఇప్పటివరకు గజల్స్ ప్రవాహంలోనో, గజిబిజి ఫిలాసఫీలోనూ ఉయ్యాలలూగుతున్న ఇతర భాషలకు చెందిన ముస్లీం కవుల్ని తెలుగు ముస్లీం కవులు పునరాలోచనలో పడేశారని చెప్పవచ్చు."[104] తెలుగులో ముస్లీంవాద దృక్పథంతో విస్తృతమైన సాహిత్యం పుట్టుకొస్తుంది.

మైనార్టీవాదములో ముస్లీంల గాయాల అభివ్యక్తి ఉంది. ఈ దాడులను నిరసిస్తూ సయ్యద్ గఫార్ కానీ కొందరు అభిప్రాయ పడుతున్నట్లుగా, గుర్తిస్తున్నట్లుగా, చెవులు కొరుక్కుంటున్నట్లుగా మతవాసన వేయటం లేదు. మతోన్మాదాన్ని వ్యక్తం చేయడం లేదు. భారతదేశపు విశాలమైన దేశీయ సమాజంలో భాగంగా గుర్తింపబడకపోవడం అనే ఆవేదన, అందరిచేత కాకున్నా కొందరి లెక్కల్లో దేశ ద్రోహులుగా తప్పుడు ప్రచారం చేయబడుతున్న బాధ మైనార్టీ వాదంలోని ముస్లీం సాహిత్యంలో వ్యక్తమవుతుంది.

ఈ దేశంలో మత మైనార్టీలమీద దాడులు జరుగుతున్నాయి. ముస్లీంలనైతే ఉగ్రవాదులని, పాకిస్తానీయులని అంటూ కొందరు బహిరంగ ప్రకటనలు చేసి వారి మనస్సులను గాయపరిచిన

[104] ముల్కి. ఎల్లయ్య, వేముల. పుట: 91.

సందర్భాలెన్నో లేకపోలేదు. మనది లౌకిక దేశం. ఇక్కడ అందరికీ జీవించే స్వేచ్ఛ ఉందని జరీనా బేగం 'తిరిగెయ్యలేని చరిత్ర' కవితలో పేర్కొన్నాడు.

"ఈ గడ్డమీద పుట్టి ఈ గడ్డమీద విరిసిన
అనేక రకాల మాతృభాషలు పలికే
ప్రజలలో మాదీ ఓ ఆత్మగౌరవ భాషా ప్రభంజనమే
మెజార్టీ మీదైనట్లు
మైనార్టీ మాదైనట్లు ఈనాడు
కొందరి స్వార్థం విశ్వాసాల విశృంఖలత్వం పెరిగి
తమ స్వార్ధ అస్తిత్వాలను స్థిరీకరించుకోవాలని
"విష సంస్కృతిని వీచితే
చివరికి చరిత్ర వారసత్వం కూడా మిగలదు"[105]

ఈ దేశంలో రకరకాల భాష, సంస్కృతులకు చెందిన వాళ్లు ఎన్నో ఏళ్లుగా ఇక్కడ స్థిరపడిపోయి జీవిస్తున్నారు. కాబట్టి ఈ దేశం ఎవ్వరి సొత్తు కాదు. ఈ దేశంలో ముస్లింలను పరాయివారిగా భావించే సంఘటనలెన్నో జరుగుతున్నాయి. మరీ ముఖ్యంగా కొందరు స్వార్థపూరిత ప్రయోజనాల కోసం మత విద్వేషాలు పుట్టిస్తున్నారు. మతవిద్వేషాలతో మనలో మనం సంఘర్షించుకుంటూపోతే చివరికి ఈ భూమ్మీద మానవ మనుగడే ఉండదని, మత కలహాలవల్ల దేశానికి జరిగే నష్టాన్ని కవయిత్రి పేర్కొన్నది.

హిందూ మతాధిపత్య భావజాల ముసుగులో తన ఎదురుగా ఉన్న మతాన్ని శత్రుమతంగా భావించి దాడికి దిగుతుంది. ఆ మతానికి సంబంధించిన జ్ఞాపకాలు, విలువైన కట్టడాలను, నిర్మాణాలను, ఆలయాలను ధ్వంసం చేస్తుంది. ఈ హిందుత్వ ఆధిపత్య భావజాల పన్నాగాలకు బలైన మతాల్లో ఇస్లాం మతం మినహాయింపు కాదు. ఈ దాడులను నిరసిస్తూ సయ్యద్ గఫార్ 'ఊరడిస్తావా...కోయిలా' అనే కవితలో పేర్కొన్నాడు.

---

[105] ముఖామి. స్కై బాబ(సంపా). పుట:30.

“పాసిజపు

పిశాచ దాహానికి

అయోధ్య మొదలు

ముంబై

గుజరాత్...ఒడిశా

కర్ణాటక పొలిమేరలు దాటి

ముజఫర్ నగర్ లో...చిమ్మిన

రక్త కాసారాలను గాంచి

ఛిద్ర శరీరాలను

రాసులుగా పోసి–కాల్చిన

కళేబరాల కమురు వాసన పీల్చి

సామూహిక అత్యాచారాలకు గురయ్యా

గుబులు గుడారాల్లో...

మిగులు శ్వాసల్ని ఉగ్గబట్టుకున్న

జీవచ్ఛవాల్లా

వెతల...విషాద కథల అంతరంగాలు తడిమి

కలవరపడకుండా

గుండెలవిసి పోకుండా

కంట నీరు ఉప్పనలవకుండా

గొంతు జీరబోకుండా

రాత్రింబవళ్లు

ఎగిరిపడే ఎక్కిళ్ళను సముదాయించి

కోయిలా

నన్ను ఊరడిస్తావా

కమ్మనైన–నీ స్వరంతో

స్వరం జతచేసి పాడుతా"[106]

ఈ దేశంలో మతోన్మాద శక్తులకు ముస్లీంలు బలవుతున్నారు. లౌకిక రాజ్యమని చెప్పుకుంటున్న దేశంలో ఇలాంటి దారుణాలు జరగడం సమంజసమైన విషయం కాదు. ఈ దాడులు, హత్యలు ముంబై, గుజరాత్, కర్ణాటక, ఒడిస్సా, ముజఫర్నగర్ ఇలా దేశమంతటా దాడులు జరుగుతూనే ఉన్నాయి. మూకుమ్మడిగ ఇలాంటి సామూహిక హత్యలు జరగడం శోచనీయమైన విషయం. ఇలాంటి దారుణాలను చూసి ఎలా జీర్ణించుకోవాలంటూ కవి ఆవేదనను వ్యక్తం చేశాడు.

ఈ దేశంలో ముస్లింల దేశభక్తి శంకించబడుతూనే ఉంటుంది. ఈ విధానాన్ని ఖండిస్తూ ఏ రాజా హుగ్దేన్ "అల్లా కరుణ" అనే కవితలో ఈ విధంగా పేర్కొన్నాడు.

"పుట్టుకే ప్రశ్నార్థకమైన చోట

దేశభక్తికి గ్రేడింగ్ లిస్తున్నచోట

నా పుట్టుక, చావు, బతుకు మంగళగిరి మట్టి

నేనే కాదు

నా నీడా అపనమ్మకమే"[107]

పుట్టుకే ప్రశ్నార్థకమైన చోట అని కవి సంబోధించడంలో అంతరార్థం లేకపోలేదు. ఎందుకనగా మత చాందసవాదులు ఈ దేశంలో ముస్లీంలు ఎందుకు పుట్టారు అనే అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తారు. వీరికి దేశభక్తి ఉండదని, వీరు ముస్లీం దేశంలో ఉండడమే సమంజసమని రకరకాలుగా అవమానిస్తారు. అందుకు ముస్లీంల చావు, పుట్టుక, బ్రతుకు అనేవి శాశ్వతంగా లేవని, చివరికి ముస్లీంల నీడ కూడ శంకించబడుతుందని కవి ఆవేదన వ్యక్తం చేశాడు.

---

[106] జనన వాంగ్మూలం. సయ్యద్ గఫార్. పుట:62,63

[107] తిరంగా ముసల్మాన్. పుట: 08.

ముస్లీంలను మత ఛాందసవాదులు వెలివేతకు గురిచేస్తున్నారు. వెలివేతకు సంబంధించిన వివక్షతను షేక్ కరీముల్లా ‘నో ఎంట్రీ’ అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

“ఇల్లు అద్దెకు ఇవ్వం పొమ్మంటున్నారు
నా పేరడిగాక
గేటుకు టులెట్ బోర్డ్
బాణంలా వేలాడుతూ
ఇండియానే
వదిలి పొమ్మంటున్నారు
నా చిరునామా అడిగాక
నోటికి టాయిలెటో బోర్డు
పాయ్ఖానాలా కంపు కొడుతూ
సాఫ్ట్‌వేర్‌లో
స్థానం లేదంటున్నారు
నా మతమడిగాక
నో ఎంట్రీ బోర్డ్
మేధస్సును వేటాడుతూ”[108]

ముస్లీంలకు ఎన్నోరకాల అవమానాలు జరుగుతున్నాయి. ముస్లీంలకు ఇల్లు అద్దెకు ఇచ్చే దగ్గర కూడా వివక్ష చూపిస్తున్నారు. ఈ దేశమే కాని వాళ్లకు అద్దె ఎలా ఇస్తామనే ధోరణి చూపెడుతున్నారు. సాఫ్ట్‌వేర్ వంటి ఉద్యోగాలలో కూడా నిరాశే ఎదురవుతుందని కవి వ్యక్తపరిచాడు.

---

[108] ఎదురుమతం. కరీముల్లా, షేక్. పుట: 56.

## 3.30 స్త్రీ–సామాజిక వివక్ష

ఈ దేశంలో మహిళలు వేదకాలం నుండి దేవతలుగా పూజింపబడుతున్నారని అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి రాజుల కాలంలో స్త్రీలను విలాసాలకు ఉపయోగించుకున్నారు. స్త్రీలను చదువుకు దూరం చేశారు. భర్తకు, పిల్లలకు, చాకిరికి, గృహ బానిసగా చాకిరి చేస్తూ స్త్రీ బాధింపబడింది. పతివ్రత, మాతృదేవోభవ, గృహ దేవత, దేవత వంటి పేర్లతో స్త్రీని కీర్తిస్తూ అనేక పుక్కిటి పురాణాలను కథలు కథలుగా వినిపించారు. స్త్రీలను వితంతువుగా సృష్టించి ఆంక్షలు విధించింది. స్థానం హిందూమత ఆధిపత్య భావజాల సమాజంలో నలిగిపోయింది. అందుకే ఇంటి నుండి బయటకు రాకండి. అత్యాచారాలు చేయబడతారు అని చెప్పకనే చెబుతున్నది సమాజం. వీరికున్న ఈ భావజాలం భూస్వామ్య సమాజం పెంచి పోషించిన మనువాద భావజాలమే. స్త్రీకి స్వాతంత్రం ఉండకూడదు. ఆమె నిరంతరం పురుషులపై ఆధారపడాలి. సింధూరం, గాజులు, మంగళ సూత్రాలు, పట్టుచీరలు వంటివి హిందూ స్త్రీకి గుర్తులుగా చూపించబడ్డాయి. హిందూమతంకు కులవ్యవస్థ అనేది ఆత్మవంటిది. కేవలం బ్రాహ్మణకుల సంస్కృతే హిందూ సంస్కృతి అని అదే భారతీయ సంస్కృతి అని ప్రచారం చేసింది. భూస్వామ్య పితృస్వామ్యం మహిళలను అదుపులో ఉంచడానికి మతాన్ని ఆయుధం చేసుకున్నది. మతం మనువాద భావాలను ఆశ్రయించింది. పూర్వం మాతృస్వామ్య వ్యవస్థ ఉన్న ఈ దేశంలో తదనంతరం స్త్రీలను అబలగా చిత్రించి ఒక కీలు బొమ్మగా చేశారు. ఇప్పటికీ పురుషులు స్త్రీలను సమానంగా చూడలేకపోతున్నారు. స్త్రీలు అడుగడుగునా లైంగిక వేధింపులకు గురవుతున్నారు. స్త్రీల బానిసత్వాన్ని అనిశెట్టి రజిత 'శతాబ్దాల శృంఖలాలు' అనే కవితలో ఇలా తెలిపింది.

> "బానిస సమాజంలో దాసీగా
> రాచరిక భూస్వామ్యంల్లో అలంకారపు ఆటబొమ్మగా
> పెట్టుబడిదారీ వ్యవస్థలో అంగట్లో మారకపు సరుకుగా
> సామ్రాజ్యవాద వలస పాలనలో వట్టి కామక్రీడా సాధనంగా
> వాడబ(డిన)తున్న స్త్రీ– తరతరాల సంకెళ్లను ఛేదించుకొని

గుర్తింపు బిళ్ళలూ– యోగ్యతా చిహ్నాలైన మంగళసూత్రాలనబడు

యుగయుగాల ఉరిత్రాళ్ళను త్రెంచుకొని, పీడకలలను, కాముకులను

ఉరుమురిమి చూస్తూ నేడు స్వేచ్ఛా సమరానికి – ఉద్యుక్తమౌతున్నది"[109]

దేశంలో పితృస్వామ్య వ్యవస్థ మొదలైనప్పటినుండి స్త్రీ జీవితం మగవాడి సేవలకు ఉపయోగపడు యంత్రంగా కనిపిస్తుంది. రాచరికం, పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాదం వంటి ఏ వ్యవస్థ పాలనలో అయినా స్త్రీ బానిస విధానం మారలేదు. ఇంతకాలం మగాడు స్త్రీని ఆటబొమ్మగా,సరుకుగా, కామక్రీడగా ఉపయోగించుకున్నాడు. బానిస విధానానికి సంకేతమైన మంగళ సూత్రమనే ఉరిత్రాడును తీసేసి, బానిస విధానాన్ని తొలగించి సమసమాజ నిర్మాణం కోసం స్త్రీలంతా ఉద్యమిస్తున్నారని కవయిత్రి పేర్కొనడం జరిగింది. ఆర్యుల రాకతో పితృస్వామ్య వ్యవస్థ బలపడింది. పితృస్వామ్య వ్యవస్థలోని స్త్రీ అంటే మగవారి అవసరాలకు ఉపయోగపడు ఒక యంత్రం వంటిది. స్త్రీ బాల్యంలో తండ్రి ఆధీనంలో, యవ్వనంలో భర్త ఆధీనంలో, వృద్ధాప్యంలో కొడుకుల ఆధీనంలో ఉండాలనే నిబంధనలతో స్త్రీల యొక్క స్వేచ్ఛా హరించబడింది. స్త్రీల దయనీయ స్థితిని గుడిపల్లి నిరంజన్ ఈ విధంగా పేర్కొన్నాడు.

"ఒక స్త్రీ కూడా తిరుపతి గుడిలో...

ప్రధాన పూజారి ఎందుగ్గాలేదో!

నాలుగు పడగల హైందవ నాగరాజు

స్త్రీలను చూస్తే ఎందుకు బుసకొడ్తడో

జెర్ర సెప్పరాదు రాజా!

స్త్రీల అణచివేతను...

దైవానుగ్రహ నైతికతగా ప్రకటించింది..."[110]

"మతమౌఢ్యంతో

మగ మృగాలు వికటాట్టహాసంతో

---

[109] **నిర్భయాకాశం కింద.** రజిత, అనిశెట్టి. పుట: 35.

[110] **లందపొద్దు.** నిరంజన్, గుడిపల్లి. పుట:41.

క్రూరత్వమే వికృతమై
ప్రతిసారి నిన్ను
సెక్స్ బొమ్మగానే అనుభవిస్తుంది
తెలియకుండానే బలిపీఠం ఎక్కిస్తుంది"[111]

............................

ప్రతి మతం కత్తి కట్టింది
స్త్రీల శరీరాలపై
ప్రతి ఆచారానికి
బలైంది స్త్రీ మూగజీవాలే!
ప్రతి సాంప్రదాయం
పితృస్వామ్య భావజాల జనితాలే!
ఏ దుస్తులు వేసుకోవాలోనుండి
ఎక్కడ ఎలా ఉండాలో
నిర్దేశించేది మగరాయులే"[112]

దైవానుగ్రహం పేరుతో స్త్రీలను కొన్ని కట్టుబాట్లు పెట్టి ఇంతకాలం వేధించారు. స్త్రీ,పురుషుల మధ్య వ్యత్యాసం నేటికి బహిర్గతంగా కనిపిస్తుంది. తిరుపతి గుడిలో స్త్రీ ప్రధాన పూజారి కావాలని అనడంలో అంతరార్థం లేకపోలేదు. దైవాన్ని అడ్డుపెట్టుకొని స్త్రీలను అణచివేసే విధానం పోవాలని, అన్ని రంగాల్లో పురుషులతోపాటు స్త్రీలకు సమానత్వం ఉండాలనే భావన స్ఫురిస్తుంది. పురుషాధిపత్యం నిలబెట్టుకోవడం కోసం ఏ మతస్తులయిన సాంప్రదాయం పేరుతో స్త్రీలపై రకరకాల నిబంధనలను కల్పించారు. తదనుగుణంగా స్త్రీ పుట్టింది మొదలు చనిపోయేంతవరకు ఏ మాత్రం స్వేచ్ఛ లేని జీవితాన్ని గడిపింది. ఈ పురుషాధిపత్య ధోరణి

[111] **లందపొద్దు.** నిరంజన్, గుడిపల్లి. పుట: 120, 121.

[112] **లందపొద్దు.** నిరంజన్, గుడిపల్లి. పుట: 122.

అంతమొంది స్త్రీ,పురుషులు సమానం అనే భావన కలగాలని కవి ఆవేదన. స్త్రీని కామక్రీడగా మార్చిన జోగిని వ్యవస్థ గురించి వకుళాభరణం లలిత ఈ విధంగా పేర్కొన్నది."దళిత కులాలలో ముఖ్యంగా మాల, మాదిగలు వెనకబడ్డ జాతుల్లో దొమ్మరవారు, బోయలు, రజకుల కులాల్లోని అమ్మాయిలను జోగినిలుగా చేస్తారు. జోగినీలను ఏ మతం, ఆచార సంప్రదాయాలు నియంత్రించవు. వీరిని జోగినిలనీ, మాతమ్మలనీ, తాయమ్మలనీ ఆయా ప్రాంతాలను బట్టి పిలుస్తారు. జోగినులను మొట్టమొదట సామాజిక అనుమతితో సాంప్రదాయ ముసుగులో, వ్యభిచార వృత్తికి దించడం సహజం. జోగిని విధానంలో పోతరాజు అంటే గ్రామ దేవత సోదరుడు. అతడే మంగళ సూత్రధారణ చేస్తాడు. మాతంగులు, తాయమ్మల్లో మేనమామ, పెద్దమాదిగ, పెద్దగొల్ల కాని వివాహ కార్యక్రమంలో ప్రధాన భూమికను నిర్వహిస్తాడు. వీళ్లకు తోడు బైనీడ్లు, ఎల్లమ్మ, మాతమ్మ కథలను చెప్పారు. కొమ్ము వారు తమ కొమ్ము వాయిద్యంతో పల్లె జనులను ఉర్రూతలూగిస్తారు."[113] జోగిని వ్యవస్థలో స్త్రీ పడుతున్న బాధను శిలాలోలిత 'బసవి' అనే కవితలో ఈ విధంగా పేర్కొన్నది

"ఆమెప్పుడు నవ్వగలదు?
ఆమెప్పుడు నడవగలదు?
మాట్లాడగలదు?
అందరిలాంటి మనిషిగా జీవించగలదు?
చిన్నప్పటి నుంచీ సూస్తున్నాను
చెట్టు బెరదు లాంటి శరీరం
భావ రహితమైన గాజుకళ్ళు
ఆకలితో అలమటించే ఒళ్ళు
పగలంతా వెలివేత రాత్రంతా జాగారం
ఊరందరి ఆకలినీ

[113]జోగిని వ్యవస్థ. లలిత, వకుళాభరణం. పుట: 62,63.

ఊరంతటి అమానుషత్వాన్ని

మదమెక్కిన పిశాచుల క్రౌర్యాన్ని

శరీరమున్నందుకు

ఆడదానిగా అవయవమునందుకు

మరల మరల మరల మరలా

ఆమె చిన్నాభిన్నమౌవుతూనే ఉంది"[114]

సాంప్రదాయబద్ధంగా స్త్రీని పితృస్వామ్యవ్యవస్థ ఒక కామక్రీడగా తయారు చేసింది. ఈ జోగిని వ్యవస్థలో స్త్రీ అణచివేయబడుతుంది. ఆమెకు సాటి మనిషే అనే గౌరవం ఉండదు. ఊరిలో ఉన్న ప్రతి మగవాడి కామాన్ని తీర్చే ఒక వస్తువుగా ఉపయోగించుకుంటున్నారు. ఆడదానిగా పుట్టినందుకు జోగినిగా స్త్రీ జీవితం ఎప్పటికీ చిన్నాభిన్నమౌతుందని కవయిత్రి ఆవేదనను వ్యక్తం చేసింది. సమాజంలో స్త్రీకి గౌరవం అనేది చాలా తక్కువ, ఒంటరిగా ఉన్న మహిళలపై ప్రతి మగవాడి కన్ను పడుతుంది. ఆర్థిక సమస్యల కారణంగానైన, మరి ఇతర కారణాలతోనైన స్త్రీ వేశ్యగా మారే వాతావరణం గాని సమాజం సృష్టించింది. వేశ్యగా స్త్రీలు అనుభవిస్తున్న బాధలను చైతన్య ప్రకాష్ 'దేహ వ్యాపారం' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"వచ్చేవాడెవడో పోయేవాడెవడో

పెయ్యంతా పుండు పుండైనా

పుట్టెడు దుఃఖాన్ని దిగమింగి

మనసు రంజింపజేసే

మాటలకలవడి

మనసు చంపుకోవాలి"[115]

బ్రతుకుతెరువు కోసం దేహాన్ని వ్యాపారంగా మార్చుకున్నది స్త్రీ. వచ్చేవాడు ఎలాంటివాడు, వాడికి ఎలాంటి రోగం ఉంది? అనే సంబంధం లేకుండ తన దేహాన్ని పుండుగా చేసుకొని,

---

[114] గాజునది. శిలాలోలిత. పుట:105.

[115] ఆమె. చైతన్యప్రకాశ్. పుట: 57.

మనసును చంపుకొని, దుఃఖాన్ని దిగమింగికొని ప్రతి ఒక్కరికి తను దేహాన్ని అర్పిస్తుందని కవి ఆవేదన వ్యక్తం చేశాడు. ఇంటా బయటా స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలు, అణచివేత, మతం, పురుషాహంకారం, సామాజిక కట్టుబాట్లు– అడ్డంకులు, పితృస్వామ్య వ్యవస్థ, శరీరం చుట్టూ పితృస్వామ్య వ్యవస్థ అల్లిన మిత్‌లనే మామూలు మిగతా సమాజంలో ఉన్న స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు ముస్లిం స్త్రీ భిన్నమైన సమస్యలు ఎదుర్కొంటుంది. ఇస్లాం మతం కారణంగా– బురఖా, షరియత్‌లతోపాటు 'మతం' విధించిన కట్టుబాట్లు ఆమెను భౌతికంగా ఇంటికే కట్టుబడేటట్లు చేశాయి. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ సాబిర్ 'మగ నీతి' అనే కవితలో పేర్కొన్నాడు.

"ఎదుటి మనిషి ముఖం
కనిపించకపోవడం బాధాకరమే
దేహమంత నల్ల దుప్పటి కప్పుకొని తిరగమని
నిన్నెవరు బలవంతపెట్టారో కానీ
వాడ్ని ఇస్లాం ఇంగితం తెలియని
మూర్ఖుడనే అంటాను"[116]

ముస్లింలో కూడ స్త్రీలకు వివక్షత విపరీతంగా కనిపిస్తుంది. ముఖ్యంగా మనిషి ముఖం బయటకు కనిపించకుండ చెయ్యడమంటే స్త్రీకి ఎలాంటి గుర్తింపు కల్పించకపోవడమే అని అర్థమవుతుంది. ఇలాంటి విధానాన్ని ఇస్లాం మతం ఎలా సమర్పిస్తుందని కవి ప్రశ్నిస్తున్నాడు.

మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన శ్రియా అనే చిన్నారిని ఒక దుండగుడు కిడ్నాప్ చేసి హత్య చేశాడు. ఈ సంఘటనతో ఆ ప్రాంతంలో చిన్నపిల్లలను బయటికి పంపాలంటే భయపడే పరిస్థితి ఎదురయ్యింది. శ్రియా అనే చిన్నారిని స్మరిస్తూ 'నీ మరణం అబద్ధమైతే బాగుండు' అనే కవితలో కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి తన ఆవేదన వ్యక్తం చేశాడు.

"శ్రియా!
నీవు ఎవరి బిడ్డవు అయితే ఏమి

[116] ఒక దేశ ద్రోహి ప్రేమ కథ. సాబిర్. పుట: 56

నీ మరణ వార్త అబద్ధమైతే బాగుండు
కవిత్వానికి సంజీవనీ విద్య తెలిసుంటే
నీ కోసం ధారపోసేవాడిని!
నిన్ను మీ అమ్మానాన్నలకిచ్చి
అక్షరం కర్చీఫ్ తో కన్నీళ్ళను మాయంచేసేవాడిని
శ్రియా ! నీ మరణం అబద్ధమైతే బాగుండు
అబద్ధమైతే బాగుండు !"[117]

బాలికను ఒక దుర్మార్గుడు కిడ్నాప్ చేసి హత్య చేయడంతో చలించిన కవి తన కవిత్వానికి సంజీవని శక్తి ఉంటే ఆ చిన్నారిని బ్రతికించుకొనేవాడినని వాపోయాడు. నేటికీ ఏమీ ఎరుగని బాలికలను కామాంధులు బలిచేసే ఘటనలెన్నో సమాజంలో కనిపిస్తూనే ఉన్నాయి.

ఆడపిల్లగా పుట్టడం కన్నా అడవిలో మానుగా పుట్టడం మేలన్న దారుణమైన స్థితిలోనే ప్రస్తుత సమాజముంది. ఆడపిల్ల పుట్టుకనే అవమానించే సమాజంపట్ల బలమైన నిరసన స్వరం 'మందివ్వమ్మా' కవిత కనిపిస్తుంది.

"ఎంతమంది కీచకులు వెంటపడ్డా
తప్పించుకునే కొత్తమంత్రం చెప్పమ్మా
ఆడాళ్ళందరం నేర్చుకుంటాం
పుట్టిన ఆడపిల్లకి నామకరణంతో పాటు ఊదేస్తాం
మానని గాయాలు
మరెప్పుడు మరెవ్వరికీ తగలకుండా
మందేదైనా ఇవ్వమ్మా
ఆడజాతంతా మింగేస్తాం

[117] శ్రియా స్మృతిలో.... శ్రీకాంత్, భీంపల్లి. పుట: 7.

పుట్టే ప్రతి ఆడపిల్లకి పురిట్లోనే వేసేద్దాం"[118]

అంటూ సాగిన కవిత ఎంతో ఆవేదనగా సమాజంలోని విషాదకరమైన పరిస్థితిపై పాఠకులను ఆలోచింపజేసే కవిత. కిరాతకమైన మనుషుల నుండి ఆడపిల్లల్ని రక్షించే మాత్రలు ఉంటే బాగుండని కవి ఆవేదన చెందాడు. దీన్నిబట్టి సమాజంలో ఆడపిల్ల ఎంత అభద్రత భావంతో బతుకుతుందో అర్థం చేసుకోవచ్చు.

స్త్రీ జీవితం పుట్టిన నుండి, మరణించే వరకు కూడా చలనం లేనిదిగా ఉంటుందని శైలజామిత్ర 'స్త్రీ ఏకాక్షరం కాదు' అనే కవితలో ఇలా పేర్కొన్నారు.

"అనుగ్రహించిన అమ్మనుండి మొదలై
అవహేళనలకు గురి అవుతూ
ఆవేదనల రెప్పల అంచులపై బరువుగా వాలిపోతూ
అనంత విశ్వంలో అందని ఆలాపనై
అడుగడుగునా వినిపించే అపనిందల చంద్రికై
అయోమయంగా సుషుప్త్యవస్థలో నడుస్తున్నట్లుంది స్త్రీజీవితం..!!"[119]

ఆడపిల్ల పుట్టినది మొదలు పెరుగుతున్న క్రమంలో అనునిత్యం అవహేళనకు, అవమానాలకు, అణచివేతకు, అపనిందలకు, లైంగిక వేధింపులకు గురవుతూ కూడా ఏమీ చేయలేని పరిస్థితిలో జీవిస్తున్నదని కవయిత్రి పేర్కొన్నది.

అమ్మాయిలు చదువు కోవడానికి వెళ్ళినప్పుడు అక్కడక్కడ లైంగిక దాడులను చూస్తూనే ఉంటాం. ఈ పరిణామాన్ని సరికొండ  నరసింహ రాజు 'కస్తూరి మృగం' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"జాగ్రత్తగా వెళ్లమ్మ కాలేజీకి...

---

[118] ఈ కిటికీ తెరుచుకునేది ఊహాల్లోకే. షంషాద్. పుట: 21.

[119] రాతిచిగుళ్ళు. శైలజామిత్ర. పుట:122.

ప్రేమతోడేళ్ళు పొంచివుంటాయ్...

లేతకుందేళ్ళమాంసం పీక్కుతింటాయ్...

కత్తిమీదో...యాసిడ్మీదో...నీ పేరు రాస్తాయ్...

నీ కలలచిరునామాను స్మశానంగా మారుస్తాయ్!"[120]

అనునిత్యం లైంగిక వేధింపులకు గురవుతున్న సంఘటనలు చూసి కవి అమ్మాయిలకు సమాజంలో తగు జాగ్రత్తలతో ఉండాలని సూచిస్తున్నాడు. మానవ మృగాలు ఉన్నాయని, అవి పీక్కుతింటాయని, కత్తి దాడులు, యాసిడ్ దాడులు కూడా చేస్తాయని అందుకోసం అమ్మాయిలు జాగ్రత్తగా ఉండాలని కవి హితబోధ చేశాడు.

ఈ విధంగా భారతదేశంలో మహిళలపై జరుగుతున్న వివక్షతలను బహుజన కవులు విస్తృత కోణాల్లో పేర్కొనడం జరిగింది.

తెలుగులో బహుజన కవులు బహుజన సమస్యలను విస్తృతంగా వ్యక్తపరుస్తున్నారు. బహుజన కవిత్వం తెలుగులో ఆలస్యంగా ప్రారంభమైనప్పటికీ కూడా అనతి కాలంలోనే ఎక్కువ కవిత్వం వెలుగులోకి వచ్చింది. బహుజన దృక్పథ కవిత్వం రోజురోజుకు పెరుగుతూనే ఉంది. ఈ విధంగా తెలుగు సాహిత్యంలో బహుజన ఉద్యమ దృక్పథం ప్రత్యేక స్థానమును ఏర్పరచుకొని అనేక అంశాలను స్పృశిస్తూ కొనసాగిస్తున్నారు.

[120] చూపుడు వేలుపై సూర్యోదయం. నరసింహరాజు, సరికొండ. పుట: 27.

# అధ్యాయం-4

# నాల్గవ అధ్యాయం

# తెలుగులో బహుజన వచన కవిత్వం – రూప విశ్లేషణ

## 4.0 రూపం – నిర్వచనం

తెలుగులో రూపం అనే పదాన్ని ఆంగ్లంలో ఫామ్(from) అనే పదానికి సమానార్థకంగా ఉపయోగిస్తున్నారు. రూపానికి సంబంధించి వీరభద్రయ్య ఈ విధమైన నిర్వచనాలు పేర్కొనాడు. "విషయాన్ని లేదా వస్తువును కళాత్మకంగా వ్యక్తం చేసే విధానమే రూపం. కవి మనోగతమైన అనుభవం పటిత హృదయంలో జాగృతం చేయగలిగిన లయాత్మకమైన భావాన్ని మోసుకొని వచ్చే వాక్యవృత్తుల చరణ విన్యాసం రూపం."[1] ప్రకృతిలోని ప్రతి వస్తువు రూపం ద్వారానే కనబడుతుంది. రూపం లేనప్పుడు వస్తువుకు అస్తిత్వం ఉండదు. అందువల్లనే రూపం ప్రాముఖ్యతను సంతరించుకున్నది. రూపం అంటే గోర్కి చెప్పినట్లు వాస్తవాలకు మాటలనే ఉడుపులను అమర్చడమొక్కటి కాదు. ఆ ఉడుపు విషయాన్ని బట్టి నిర్ణయించబడినప్పటికీ అది ఉదాసీనమైనది కాదు. క్రియాశీలమైనది(not passive but active) సరైన రూపం లేని విషయం చప్పగా శక్తిహీనంగా తయారై జనరంజకత్వాన్ని కోల్పోతుంది. సరైనరూపం సరైనవస్తువుకు అమర్చినప్పుడు అది విషయాన్ని మరింత సూటిగా, స్పష్టంగా, అర్థవంతంగా, ప్రయోజనాత్మకంగా విశదపరచగల్గుతుంది. చక్కని వ్యూహం, అందమైన మాటల పొందిక కదిలించే సన్నివేశాలు, స్పందింపచేసే భావచిత్రాలు, ప్రాసానుప్రాసలు, అలంకారాలు, జాతీయాలు, నుడికారాలు, చమత్కారాలు మొదలైన అంశాలు రూపానికి వివిధ పార్శ్వాలు. తెలుగు అకాడమివారు ప్రచురించిన 'పాశ్చాత్య సాహిత్య విమర్శనారీతులు' అనే గ్రంథంలో 'రష్యన్ రూపవాదం' అనే వ్యాసంలో రూపం గురించిన సమాచారం ఇలా ఉంది. "గుర్తించటానికి వీలయిన కొన్ని ప్రత్యేక కవితాప్రక్రియల ద్వారా సాహిత్యరూపం ఉద్భవిస్తుంది. అందువల్ల ఒక సాహిత్య రచనను విలువ కట్టటానికి అవసరమైన సమాచారం ఆ సాహిత్య రచనలోనే లభ్యమవుతుంది. ఇందుకు ఆ రచనలో ఉండే అర్థాన్ని లేదా ఇతివృత్తాన్ని, దాని మూలాలనూ, చరిత్రనూ ఆశ్రయించవలసిన అవసరంలేదు. అలంకారాలూ, ఉత్ప్రేక్షలూ, ఉపమలూ, ప్రతీకలూ, అనుప్రాసా, లయా, ఛందోలక్షణాలూ ఒక్క సాహిత్యరచనల్లోనే కాక ప్రజలు

[1] సాహిత్యంలో వస్తు రూప సంబంధాలు, వీరభద్రయ్య, ఎం. పుట: 74, 76.

మామూలుగా ప్రయోగించే భాషలో కూడా గోచరిస్తాయి. అయితే సాహిత్యం ఈ ప్రక్రియల కలయిక ఫలితంగా ఒస్త్రానిన్యా(Otraninja) అంటే 'అపరిచయీకరణం' లేదా 'నూతన దర్శనం' అన్న ప్రభావానికి దారితీస్తుంది. ఈ లక్షణం సామాన్య భాషావ్యవహారంలో కనిపించదు. రష్యన్ రూపవాదులకు సాహిత్యాధ్యయనానికంటె సాహిత్య భాషా లక్షణాలే ముఖ్యం. సామాన్య, సాహిత్య భాషల్లో భేదం రూపగతమైంది. కనుక సాహిత్య రచనల్లో గల భాషారూప పరిశీలనమే వారి లక్ష్యం."[2] కవితా ప్రక్రియ పరంగా రూప సృష్టి జరుగుతుందని, అదేమాదిరిగా భాషా, అలంకారాల్లో రూపం వ్యక్తం అవుతుందని పేర్కొనడం జరిగింది. ప్రధానంగా రూపానికి సంబంధించి పైన పేర్కొన్న అంశాలను దృష్టిలో పెట్టుకొని ఈ అధ్యాయంలో వాదనాశిల్పం, వర్ణనాత్మక శిల్పం, సత్యనిరూపణ శిల్పం, కథానాత్మక శిల్పం, భావచిత్రాలు, మాండలిక పదాలు, అలంకారాలు, సామెతలు, జాతీయాల గురించి పేర్కొన్నాను. ప్రక్రియాపరంగా చూస్తే వచన కవిత్వానికి సంబంధించిన పూర్తి సమాచారం మొదటి అధ్యాయంలో పేర్కొన్నాను. ఈ అధ్యాయంలో దీర్ఘ కవిత్వం, గేయ కవిత్వం, నానీల నుండి వచ్చిన బహుజన దృక్పథంతో కూడిన కవిత్వమును పేర్కొనడం జరిగింది. మిగతా ప్రక్రియలలో బహుజన దృక్పథంతో కూడిన సాహిత్యం అంతగా రాలేదు.

### 4.0.1 రూపం – లక్షణాలు

రూపానికి సంబంధించిన లక్షణాలను ఎస్. జ్యోత్స్నారాణి ఇలా పేర్కొనారు.

"1. వస్తువును ఆశ్రయించుకొని రూపం ఉంటుంది. రూపాన్ని ఆశ్రయించుకొని వస్తువు ఉంటుంది. అంటే రెండూ విడదీయలేనంత సంబంధాన్ని కలిగి ఉంటాయి.

2. వస్తురూపాలు విడదీయలేనంత సంబంధాన్ని కలిగివుండి కూడా వైరుధ్య స్థితిలో ఉంటాయి. అంటే ఒక దానిపై మరొకటి ఆధిక్యతను కలిగి ఉంటాయి.

3. రూపాన్ని బట్టి వస్తువును కొన్నిసార్లు, వస్తువును బట్టి రూపం మరికొన్ని సార్లు పాఠకులు ఆకర్షణకు గురవుతుంటారు.

4. 'రూపం' కొన్ని సార్లు 'ప్రక్రియగా' పిలవబడుతుంది. కాని ప్రక్రియ రూపంగా అరుదుగా అంగీకరింపబడుతుంది.

[2] పాశ్చాత్య సాహిత్య విమర్శనారీతులు. తెలుగు అకాడమి. పుట: 64, 65

5. కాలానుగుణంగా వస్తువుతో పాటు రూపంలోనూ మార్పు కనిపిస్తుంటుంది. అయితే అది చారిత్రక సంబంధంలోనే కన్పిస్తుంటుంది."[3]

### 4.0.2 రూపం – ప్రాధాన్యత

ఒక రచన పాఠకునికి చేరడంలో మొదట పనిచేసేది రూపమే. వస్తువు ఎంత అభ్యుదయమైనప్పటికీ దానికి అనుగుణమైన రూపం లేనట్లయితే ఆ విషయం వస్తువు నిర్దేశించిన రీతిలో పాఠకునికి చేరదు. కేవలం వస్తువే పాఠకుని కదిలించదు. వస్తువు దానికదిగా నిష్క్రియ అంటే శక్తి హీనం.

కవి సృజించిన కవిత్వాన్ని ఒక రూపంలో చదువుకున్న పాఠకుడు ఆ రచనపట్ల ఆకర్షితుడౌతాడు. రూపం ఆకర్షణీయంగా ఉండి పాఠకునిచే పూర్తిగా చదివింపచేయాలి. ఉదా: నవలలు ఎక్కువగా చదివేవాళ్ళు కవిత్వం చదువకపోవచ్చు. అంటే ఒక ప్రక్రియను చదివితే మరొక ప్రక్రియను చదవవచ్చు. చదవకపోవచ్చు.

అంతేకాదు ఏ వస్తువైనా ఆ పాఠకుడు తనకు ఆసక్తిగల రూపంలో ఉంటే తొందరగా గ్రహించగలడు. స్త్రీవాదం, దళిత వాదంలో వస్తువేదైనా కావచ్చు. కాని ఆ వస్తువును పాఠకుడు పొందే మార్గాలు వేరువేరుగా ఉంటాయి. కొందరు నవల ద్వారా, కథల ద్వారా, మరికొందరు కవిత్వం ద్వారా ఇంకొందరు పాటద్వారా వస్తువును పొందుతారు. అందరికీ చేరే వస్తువు ఒక్కటే.

రూపాన్ని బట్టి ఆ వస్తువుకు అభివ్యక్తి విధానం, క్లిష్టత, సులభత్వం అనేవి మారుతుంటాయి. రూపమనేది అభివ్యక్తి విధానంలో ప్రధానపాత్ర వహిస్తుందని చెప్పవచ్చు.

### 4.0.3 రూపం – విశిష్టత

రూప విశిష్టత అన్నది వస్తువుకి అనుగుణంగా ఉంటుంది. కవి ఏ వస్తువుని(లేదా) ఏ రచన ఆధారంగా చేసుకొని కావ్యాన్ని రాస్తాడో, దానికి అనుగుణంగా రూపవిశిష్టత ఉంటుంది. కవి రాసిన కావ్యం పాఠకుడికి చేరుతుంది. పాఠకుడు రూపాన్ని ఏర్పరచాడు.

కావ్యం మరింత విస్తృత రూపం దాల్చాలంటే రూపవిశిష్టత అనేది చాలా ప్రధానం. ఇంకొంతమంది దాన్ని చదివి ఒక మంచికావ్యంగా నిర్ధారించాలంటే దానికి రూపప్రాధాన్యం, రూపవిశిష్టత రెండూ ఉండాలి. కావున కావ్యానికి రూప విశిష్టం చాలా ముఖ్యం.

[3] స్వాతంత్ర్యానంతర తెలుగు కవిత వస్తువు, రూపం, శిల్పం. జ్యోత్స్నారాణి, ఎస్. పుట: 27

## 4.1వస్తు రూప సంబంధాలు

కవిత్వంలో వస్తువు, రూపం ఒకదాన్ని ఆశ్రయించి మరొకటి ఉంటుందని త్రిపురనేని మధుసూధనరావు ఇలా సూచించాడు. "సాహిత్యంలో మౌలిక సమస్య వస్తు శిల్పాలకున్న సంబంధం ప్రాచీన యుగాలనుంచీ ఆ యుగాల పరిధిలో అనేకమంది ఈ విషయాన్ని గూర్చి అభిప్రాయాలను ప్రకటించారు. అన్నింటిలాగానే ఈ విషయంలోనూ శిల్పం వర్గ స్వభావమే పునాదిగా వుంది. ప్రపంచంలో ప్రతిదానికి ఏదో ఒక రూపం వుంది. పదార్థాల్లో సారాంశం వస్తువే అయినా అది రూపంతోనే అస్తిత్వంలో వుంటుంది. రూపాన్ని ఆశ్రయించుకునే వస్తువు వ్యక్తం అవుతుంది. సమాజ జీవితంలో వచ్చే ప్రతి చిన్న మార్పు వస్తువులో మార్పును తెస్తుంది కాని రూపంలో కొన్ని అతి ముఖ్యమైన చారిత్రక సందర్భాల్లోనే మార్పు కనిపిస్తుంది. జీవితానుభవంలో కొత్తశక్తులు కొత్త రూపాలను అభివృద్ధి చేస్తాయి. సాధారణంగా అభివృద్ధి క్రమంలో వస్తువే రూపాన్ని నిర్ణయిస్తుంది."[4] రూపంలేని వస్తువుకానీ, వస్తువులేని రూపంగానీ ఉండదు. అందువల్లే ఈ రెండు పరస్పర ఆశ్రితాలు వస్తురూపాలు రెండూ ఎల్లవేళలా కలిసి ఉంటాయి. వస్తువును ఆశ్రయించుకొని సాహిత్యంలో రూపం ఉంటుంది.

కవిత్వంలో రూపం ప్రాముఖ్యతను గురించి ఎస్. ఎస్. నళిని సాహిత్య విమర్శ పదాల డిక్షనరీలో ఇలా పేర్కొన్నారు. "ఒక రచనకు రూపం దృష్ట్యా, ప్రక్రియ దృష్ట్యా ఉన్న లక్షణాలను ఆధారం చేసుకుని చేసే విమర్శ. సాహిత్య విమర్శలో 'రూపం' కేంద్ర బిందువుగా ఉండాలని భావించే విమర్శనాపద్ధతి నేపథ్యమూ, ఇతివృత్తం, దృశ్యం, కథనం, భావచిత్రం, ప్రతీక – వంటి సాహిత్యపరమైన అంశాలన్నీ కలిసి రచనకు ఒక సజీవ రూపాన్ని ఇస్తాయని రూపవాద విమర్శకుల అభిప్రాయం. ప్రారంభంలో రూపవాద విమర్శ రచయితల శైలిని శాస్త్రీయంగా పరిశీలించే పద్ధతిగా ప్రారంభమయ్యింది. వ్యాకరణ సంబంధమైన ఛందస్సూ, అలంకారాలూ తదితర భాషా సంబంధమైన లక్షణాల పరిశీలనే ప్రధానంగా ఉండింది."

బహుజన కవులు వస్తువుని ఆశ్రయించి వివిధ రూపాలలో కవిత్వాన్ని వ్యక్తపరిచినారు. ఆయా రూపాల గురించి క్రింది విధంగా పరిశీలించాను.

## 4.2 వాదనా శిల్పం

కులాలుగా మతాలుగా వేరుగా ఉంటున్నప్పటికీ మనమంతా భారతీయులం అనే వాదాన్ని బయటికి చెప్తూనే అంతర్గతంగా బహుజనులపై అగ్రకులాదిపత్యం చూపిస్తున్నారు.

---

[4] సాహిత్యంలో వస్తు శిల్పాలు. మధుసూదన్ రావు, త్రిపురనేని. పుట: 13

ఇలాంటి దుస్థితిని ఖండిస్తూ బహుజన కవులు తమ ఆలోచనలను  వాదనారూపంలో వ్యక్తపరుస్తున్నారు. నేటికి కూడా బహుజనులను కులమనే చట్రానికి ఆధిపత్య కులాలవారు ఎలా  బంధిస్తున్నారో నటరాజు 'సజీవ నెత్తురు' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"మేమెన్ని చదువులు చదువుకున్నా సేవల్లో సాహసాల్లో, త్యాగాల్లో
మేమెన్ని శిఖరాలు అధిరోహించినా
మీరూ మీ పత్రికలు మమ్మల్ని దళితులనే అంటారు
అట్టడుగు ప్రజలే, అంటరాని వాళ్ళే అంటారు.
మా బహుజన కులాల్ని ఎత్తి చూపి, ఆయాకులాల్లో గొప్పవాళ్ళు అని మాత్రమే అంటారు. మమ్మల్ని అందరికీ చెందిన వారిగా, యీ దేశపు ఘనమైన బిడ్డలుగా మీరు చూడరు
మళ్ళా మీలో ఒక్కడు ఏ కొంచెం ప్రతిభ చూపినా వాళ్ళు అందరికీ నాయకులైపోతారు.......
ఏదో పొరపాటున, రిజర్వేషన్స్ బట్టి పైకి వచ్చాడంటారు..........
మమ్మల్ని కులాలుగా, మతాలుగా చీల్చి
మాలో మాకు యుద్ధాలు పెట్టి మీరు వినోదాలు చూశారు
అణగారిపోయాం మీ భయంకర అణచివేతలో
బానిసలమైపోయాం, దరిద్రులమై పోయాం
ఇపుడు మా తండ్రి అంబేద్కర్ అందించిన ధైర్యంతో, సాహసంతో
మేం మా ప్రతిభ ఏమిటో సవాల్ చేసి చూపిస్తుంటే
హిమాలయ శిఖరాలనధిరోహిస్తుంటే
ఓర్వలేక పోతున్నారు.........
ఇంకాయింకా మోసాలు చేస్తూనే వున్నారు, కుట్రలు పన్నుతున్నారు.........
అందరం ఒక తల్లి బిడ్డలమే అని గర్వంగా
ప్రకటించగలరా మీరు?"[5]

ముఖ్యంగా బహుజన కులాలకు చెందిన వారైనప్పటికీ దళిత, గిరిజన, వెనుకబడిన, మైనారిటీ మరియు స్త్రీలని పేర్లతో సూచిస్తారే తప్పా. భారతీయులుగానో, రాష్ట్రానికి చెందిన

[5] బహుజన శాసనం, నటరాజ్,డి. పుట: 169, 170

ప్రతిభావంతులుగానో సంభోధించడం అనేది కనిపించదు. బహుజన కులాలవారికి సరైన గుర్తింపు ఉండదు. ఎదుగుతున్న వారిని చంపివేయడం కూడా చాలా సందర్భాల్లో చూశాం. రిజర్వేషన్లు లేకుండా బహుజనులు ఉపాధి పొందలేరనే విధంగా అవమానించడం తరచూ జరుగుతూనే ఉంది. స్త్రీలను లోబరచుకొని వేశ్యలుగా, ఉంపుడుగత్తెలుగా చిత్రించడం గమనించవచ్చు. అంబేద్కర్ ఇచ్చిన ధైర్యంతో ఎదుగుతున్న బహుజనులను చూసి అగ్రకుల ఆధిపత్యశక్తులు, కుట్రలు పన్నుతున్నారు. పై కవిత్వం ద్వారా అగ్రకుల ఆధిపత్య భావాజాలాన్ని కవి మనముందు ఉంచాడు. ఇప్పటికైనా ఆధిపత్య భావజాలం ఉన్న కులాలవారు మనమంతా ఒకతల్లి బిడ్డలం అని గర్వంగా ప్రకటించగలరా? అని కవి ప్రశ్నిస్తున్నాడు. అందుకు వారు సిద్ధంగా ఉండరని అంతరార్థం.

ఈ దేశంలో బాధించబడిన కులాల ఆశాజ్యోతి అంబేద్కర్. అంబేద్కర్ స్ఫూర్తితో రోజురోజుకు బహుజన కులాలవాళ్ళు – చైతన్యవంతులు కాగలుగుతున్నారు. అందుకు సహించని అగ్రకుల ఛాందసవాదులు అడుగడుగునా అంబేద్కర్ విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారు. ఈ విధానాన్ని నిరసిస్తూ పులికొండ సుబ్బాచారి 'ధ్వంసించిన విగ్రహాన్ని...' అనే కవితలో ఇలా పేర్కొన్నారు.

"తల తెగి పడడం
ఒళ్ళు చితకబొడిచిన చిమ్మి కావడం ఆహ్ కొత్తా
నా కిది శతాబ్దాల అనుభవం కదా
నేను ముడ్డికి తాటాకు కట్టుకున్నది
నోటికి ముంత కట్టుకున్నది
నా వేసిన ఉమ్మి నా కాలి అడుగులు
మీకు తగలకుండానే గా
సాయంకాలం వేళ ఊళ్లోకి రాకుండా ఉంది
నా పొడుగ్గా ఉన్న నీడ మీ మీద పడకుండానే కదూ
లక్షలా కోట్లా సూర్యోదయాలు దాటినాయే
నేనింకా ఈ చిమ్మచీకట్లోనేనా
నీ చెయ్యి అలా అలా దూరంగా నెడుతూనేనా
నేనింకా రెండో గ్లాసునే కదూ

నేనింకా మీ గుడి బయట తచ్చాడుతూ
మంగళ కైశికి పాడుతూ
కాలవ సోరణి లోవచ్చే కడుగుకు చాపిన చేతినే కదూ
నేనింకా మీరు చల్లుతున్న పసుపు నీళ్ళ కింది
చర్మాన్నే కదూ దూరంగా ఉన్న గూడేన్నే కదూ
నా చేతులు నా ఆరె నా లంద నా కళ
నీ కాలి కింద పెట్టానా
కల్లం కొట్టి కావలి కాచి వరిగడ్డివాము దాపున
నీ జాంతవ దాహాన్ని తీర్చింది సరే
రాజ్యాంగాన్ని రాసినా రాష్ట్రపతినయినా సరే
మళ్ళీ ఇదేంటి నీ వేట
నీ ఆటవిక రూపం జూలు దులిపే దెందుకు
ఈ ధ్వంసం దేనికి.
ఊరి చివరి మంచినీళ్ళ బావి దాపున
పెద్దలు పోసే నీళ్లకు
నిలువుజీతం చేసిన కుండనే లే
ఇక నీకులం కట్టెల పైనుంచిన
నీ పాడెచుట్టూ అది మూడు చుట్లు తిరుగుతుంది...
నడిం ఊరి బొడ్రాయి దగ్గర సియ్యలు చీల్చే
జాంబవుని కొంగాలకత్తి జెండా ఎగరేస్తుంది
నీ కులం బొంద తవ్వడానికి
నేను బేగరోణ్ణయితా”[6]

సుబ్బాచారి విగ్రహ ధ్వంసాన్ని నిరసిస్తూ అగ్రకుల ఆధిపత్య ధోరణిని ఎండగట్టాడు. నాటి మనువాద భావజాలాన్ని కొనసాగించటానికి పూనుకున్నారు. బహుజనుల ప్రత్యేక హక్కులకై ఉద్యమించిన అంబేడ్కర్ ఆలోచనలను నామరూపం లేకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అందుకు కవ్వింపు చర్యగా అంబేడ్కర్ విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారు.

[6] బాడిశ మొక్కబోయింది, సుబ్బాచారి, పులికొండ. పుట: 53, 54.

ఈ దాడులు బహుజనులకు కొత్త కాదు. మూతికి ముంత, ముడ్డికి తాటాకు పెట్టినప్పటినుండి నేటికి కొనసాగుతూనే ఉన్నాయి. దళితులను ఊరవతలికి నెట్టారు. ఒకవేళ మీకు ఎదురుపడితే పసుపునీళ్ళు చల్లేవారు. ఇలాంటి సంఘటనలు ఇప్పటికీ కూడా అక్కడక్కడ కనిపిస్తాయి. రాజ్యాంగం రాసినవారైన, దేశ ప్రథమ పౌరుడిది హోదాలో ఉన్నవారైన సరే బహుజనులకు సముచిత గౌరవం ఉండలేదు. ఆధిపత్య పాలన అంతమొంది బహుజన రాజ్యపాలన వచ్చినప్పుడే కులాధిపత్య భావజాలం అంతమవుతుందని కవి ఆశాభావాన్ని వ్యక్తం చేశాడు.

బహుజనులు చదువుకు దగ్గర కావడంవలన వారి ఆలోచనలో మార్పురావడం జరుగుతుంది. చైతన్యవంతులుగా కాగలుగుతున్నారు. వారిలో ప్రశ్నించే ధోరణి కూడా పెరుగుతుంది. ప్రశ్నించే గొంతును ఆధిపత్య భావజాల సమాజం అణగదొక్కుతుందని సాబిర్ 'ప్రశ్నల్ని బ్రతికించుకుందాం' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"రేపటిని
చీకటిని చేసే కుట్ర
ప్రశ్నలు మొలకెత్తకుండా
తూటాలను విత్తే కుతంత్రం
లోక కళ్ళుగప్పి
నేరాలకు ఒడిగట్టే
బరితెగింపు
పులుల సంరక్షణకు
పావురాల్ని బలిచ్చే
ఎత్తుగడ
ఏదైతేనేమి
వాడు మనుషుల్ని చంపుతున్నాడు
భవిష్యత్తు కలలమీద
కత్తుల్ని వేలాడదీస్తున్నాడు
ప్రజలారా మేలుకోండి
ప్రశ్నల్ని బ్రతికించుకోవడానికి

పిడికిళ్ళను ఎగరేయండి ...!"[7]

అగ్రకుల ఆధిపత్య భావజాలంపై తిరుగుబాటు చేసే చైతన్యం బహుజనులల్లో పెరగడంతో తమ ఆధిపత్యానికి ముప్పువస్తుందని ప్రశ్నించే గొంతుని నొక్కివేస్తుంది సమాజం. బహుజనులను చైతన్యం చేసే కవులను, జర్నలిస్టులను చంపేస్తున్నారు. పులుల సంరక్షణకు పావురాల్ని బలీయడం అని కవి అనడంలో అంతరార్థం లేకపోలేదు. ఆధిపత్య భావజాలాన్ని సంరక్షించడానికి మనువాద భావజాలాన్ని రక్షించడానికి, మనువాద భావజాలాన్ని ప్రశ్నించినవారిని హత్య చేస్తుంది అగ్రకుల సమాజం. ఎన్ని పరిణామాలు ఎదురైనప్పటికి ప్రశ్నించడానికి సిద్ధంగా ఉండాలనే బలమైన వాదాన్ని కవి పేర్కొన్నాడు.

ముస్లింలు భారతీయులు కాదనే వాదనను మత ఛాందసవాదులు బలంగా వినిపిస్తుంటారు. ఈ వాదాన్ని నిరశిస్తూ షేక్ కరీముల్లా 'నో ఎంట్రీ' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"ఇల్లు
అద్దెకు ఇవ్వం పొమ్మంటున్నారు
నా పేరడిగాక
గేటుకు టులెట్ బోర్డు
బాణంలా వేలాడుతూ
ఇండియానే
వదిలి పొమ్మంటున్నారు
నా చిరునామా అడిగాక
నోటికి టాయ్లెట్ బోర్డు
పాయ్ఖానాలా కంపుకొడ్తూ
సాఫ్ట్‌వేర్‌లో
స్థానం లేదంటున్నారు
నా మతమడిగాక
నో ఎంట్రీ బోర్డ్

[7] ఒక దేశద్రోహి ప్రేమకథ, సాబిర్, పుట: 9.

మేధస్సును వేటాడుతూ"[8]

ముస్లింలను మతం పేరుతో బహిరంగంగానే దూషించడం చూస్తుంటాం. ముస్లింలు పరాయి దేశస్తులనే ముద్ర వేస్తారు. ఇలాంటి భావన ముస్లింలకు ఇబ్బందికరంగా ఉంటుంది. అంతేకాకుండా ముస్లింలకు ఇల్లు అద్దెకు ఇవ్వకపోవడం, ఉపాధి అవకాశం ఇవ్వకపోవడం అనేది సముచితం కాదని కవి పేర్కొన్నాడు.

ఎస్సీ కులాల్లోనే వ్యక్త సమాజంలోకి ముందుగా ప్రవేశించిన మాలకులం, నిన్నటివరకూ అదృశ్యంగా మసలుతున్న మాదిగ తదితర కులాలకు దక్కాల్సిన సామాజిక న్యాయఫలాల్ని తన ఖాతాలో వేసుకుంటున్న విపత్కరతను గుడిపల్లి నిరంజన్ 'అన్నంగిన్నెలో అగ్నిపర్వతం' అనే కవిత ద్వారా ఇలా ప్రశ్నిస్తాడు.

"కలిసి తిన్న అనుభవం
ఒక ఎక్కిరింతైంది
సోదరుడు మూలుగలన్నీ పీల్చినాక
ముడ్డిబొక్కలు నాకిచ్చిండు
కాడ్జాలు సప్పలు ఎగిరేసుకపోయి
కాళ్ల గిట్టెలు మిగిల్చిండు
సప్పకున్న కండకూర
ఎండుతుంకల దండెంపై ఆరేసుకుని
గొడ్డు బక్కదన్నాడు
ఐనా కలిసే తిందామంటాడు
.......................................
రిజర్వేషన్ల అన్నంగిన్నెలో
అగ్నిపర్వతం బద్దలవ్వాలి
59 ముక్కలను సమానంగా ఏరుకుని తినాలి"[9]

కలిసి తింటూ వస్తున్న అనుభవం ఒక 'ఎక్కిరింతయిన' నేపథ్యంలో సమాన భాగాలు లేని కలిసితినుడు, పెట్టుడు అనైక్యతకు సూచికని కుండబద్దలు కొడతాడు. 'రిజర్వేషన్ల

[8] ఎదురుమతం, షేక్ కరీముల్లా, పుట. 56.

[9] లందపొద్దు, నిరంజన్, గుడిపల్లి. పుటః 58, 59.

అన్నంగిన్నెలో/ అగ్నిపర్వతం బద్దలవ్వాలి/ 59 ముక్కలను సమానంగా ఏరుకుని తినాలి' అని మాదిగ ఉపకులాల వాదనని వినిపిస్తాడు.

## 4.3 వర్ణనాత్మక శిల్పం

ఒక ఘటన్నో, దృశ్యాన్నో వర్ణించడం ద్వారా చాలా మంది కవులు కవిత్వం చెబుతున్నారీ రోజు. వాస్తవ జీవితం నుంచి తాను పొందిన ఒక భావాన్ని వాస్తవ జీవితంలోని ఒక ఘటనగానో, ఒక దృశ్యంగానో వర్ణించడంద్వారా కవి కవిత్వాన్ని ఉత్పన్నం చేయడం ఒక పద్ధతిగా స్థిరపడింది. తన భావానికి సంబంధించిన వివరణని ఇస్తూ ఎక్కడో ఒక భావగర్భిత వాక్యాన్ని జమచేయడం కూడా ఇందులో భాగమే. కవితలో కనిపించే ఘటన, వర్ణనల అమలు ఉపయోగం కవిత చివర్లో కానీ, మధ్యలో కానీ లభించే భావగర్భిత వాక్యానికి సంబంధించి వుంటుంది.

బహుజన ఇతివృత్తంలోకి ప్రవేశించినప్పుడు ఆటోమెటిక్‌గా బహుజన ఈస్తటిక్స్ ఎంతో కొంతమేరకు ఆవిష్కరణకు గురవుతాయి. సున్నితంగా మార్ధవంగా ఆర్ధతని పలికించిన అనుభూతి కవి శిఖామణి సైతం కటువుగా వర్ణించిన సందర్భం 'కిర్రు చెప్పుల భాష' అనే కవితలో స్పష్టంగా కనిపిస్తుంది.

"ఇన్నాళ్లూ
నేనొక ధ్వన్యనుకరణ శబ్దాన్ని మాత్రమే
అరువు తెచ్చుకున్న అపస్వరాల మధ్య
నా అసలు స్వరాన్ని పోగొట్టుకున్నాను
..................................................
ఇప్పుడు అక్షరాలు పుట్టేవి
శివుని చేతి డమరుక శబ్దం నుంచి కాదు
వీరబాహుని కిర్రు చెప్పుల చప్పుళ్ల నుండి
ఇప్పుడు వర్ణమాల
సవర్ణుని చేతిలో రుద్రాక్షమాల కాదు
గూడెం గుడిసె ముందు పచ్చిపొరుగుల దండెం
ఇప్పుడు మనువు వొంటి మీది జందెం

నా నల్లజాతి చెప్పుకు తెల్లని లేసు అల్లిక”[10]

‘అరువు తెచ్చుకున్న అపస్వరాల మధ్య/నా అసలు స్వరాన్ని పోగొట్టుకున్నాను’ అని ఒకచోట కవే నిజాయితీగా అంటాడు. తద్వారా బహుజన వాస్తవికత తన కవిత్వంలోకి తెచ్చిన అసలు తనాన్ని అంగీకరించాడు. అందుకే అక్షరాలు ‘వీర బాహుని కిర్రు చెప్పుల చప్పుళ్ళ నుండి’ పుడుతున్నాయని తాను గమనించాడు. ఆవేశపూరిత భావానికిది అంతరార్థం అని చెప్పవచ్చు.

మనదేశంలో గ్రామాల్లో నివసిస్తున్న బహుజనులు(శ్రామిక కులాలు) వ్యవసాయం ఆధారంగా జీవనం కొనసాగిస్తున్నారు. పరిశ్రమల పేరుతో బహుజన కులాలు భూముల్ని కోల్పోతున్నారు. భూమిని నమ్ముకున్న రైతు ఎలా బ్రతుకుతాడని గుడిపల్లి నిరంజన్ ‘పోరు కేకేస్తున్నా...’ కవితలో రైతు గోసను పేర్కొన్నాడు.

“పావురాల్లాంటి పంటపొలాల్ని కబ్జాచేసి
సెజ్‌తో దుఃఖాన్ని
కన్నీళ్ల కాలువలు పారిస్తున్నావు!
.........................................
ఈ మట్టి భూమిలో
మా తాతల జ్ఞాపకాలు
కదలాడుతున్నై
త్యాగాలకు వెరవని
పిడికిళ్లు పొడుసుకొస్తున్నై!
మళ్లీ చెప్తున్నా
మరణించమని
మట్టిమనుషులకు మార్గం చూపావు
ఇప్పుడు రైతు లేడు
రాజ్యం ఉంది
సెజ్ డేగలు
రైతు భూమిని కోడిపిల్లల్లా

[10] చూపుడువేలు పాడే పాట, శిఖామణి, పుట: 38, 39.

తన్నుకుపోతుంటే

ఆపమని

నిరసన పిడికిళ్ల కంఠమెత్తి

పోరు కేకేస్తున్నా...”[11]

భూమినే నమ్ముకొని బ్రతుకుతున్న బహుజనుల యథాస్తితిని కవి పేర్కొనడం గమనార్హం. పావురాల్లాంటి పంటపొలాల్ని కబ్జాచేసి/ సెజ్‌తో దుఃఖాన్ని/ కన్నీళ్ల కాలువలు పారిస్తున్నావు! అని పేర్కొనడంలో మంచి పంటను పండిస్తూ స్వేచ్ఛగా సంచరించే రైతులు సెజ్‌ల పేరుతో దయానీయ పరిస్థితిని అనుభవిస్తున్నారని కవి పేర్కొన్నాడు. ఒకరకంగా చెప్పాలంటే మరణించమని/ మట్టిమనుషులకు మార్గం చూపావు’ అని చెప్పడంలో రైతులపట్ల ప్రభుత్వ వైఖరి ఎట్లా ఉందో తేటతెల్లం అవుతుంది. సెజ్ పేరుతో రైతుల భూములను లాక్కోవడం మానేయాలని కవి పేర్కొన్నాడు.

పూర్వం మాతృస్వామ్య వ్యవస్థ ఉన్న మనదేశంలో స్త్రీలను అబలగా చిత్రించి ఒక కీలుబొమ్మగా చేశారు. ఇప్పటికీ స్త్రీలను సమానంగా చూడలేకపోతున్నారు. స్త్రీలు అడుగడుగున లైంగిక వేధింపులకు గురవుతున్నారు. స్త్రీల బానిసత్వాన్ని అనిశెట్టి రజిత ‘శతాబ్దాల శృంఖలాలు’ అనే కవితలో తెలిపింది.

“బానిస సమాజంలో దాసిగా,

రాచరిక భూస్వామ్యంల్లో అలంకారపు ఆటబొమ్మగా

పెట్టుబడిదారీ వ్యవస్థలో అంగట్లో మారకపు సరుకుగా

సామ్రాజ్యవాద వలస పాలనలో వట్టి కామక్రీడా సాధనంగా

వాడబ(డిన)డుతున్న స్త్రీ – తరతరాల సంకెళ్ళను ఛేదించుకొని

గుర్తింపు బిళ్ళలూ – యోగ్యతా చిహ్నాలైన మంగళసూత్రాలనబడు

యుగయుగాల ఉరిత్రాళ్ళను త్రెంచుకొని, పీడకులను, కాముకులను

ఉరిమురిమి చూస్తూ నేడు స్వేచ్ఛా సమరానికి ఉద్యుక్తమౌతున్నది”[12]

నాటినుండి నేటివరకు స్త్రీ ఆటబొమ్మగానో, అంగట్లో సరుకుగానో, కామక్రీడగానో ఒక్కొక కాలంలో ఒక్కో రకంగా అవమానం, పీడనకు గురయింది. ఇంకా గురవుతూనే

[11] లందపొద్దు, నిరంజన్, గుడిపల్లి. పుట. 104, 105.

[12] నిర్భయాకాశం కింద. రజిత, అనిశెట్టి. పుట: 35

ఉందని కవి పేర్కొనడం వాస్తవస్థితికి నిదర్శనం. మనదేశంలో పితృస్వామ్య వ్యవస్థ మొదలైనప్పటి నుండి స్త్రీ జీవితం మగవాడి సేవలకు ఉపయోగపడు యంత్రంగా ఉంది. రాచరికం, పెట్టుబడిదారీ, సామ్రాజ్యవాదం వంటి ఏ వ్యవస్థ పాలనలో అయినా స్త్రీ బానిస విధానం మారలేదు. బానిస విధానానికి సంకేతమైన మంగళ సూత్రమును త్రుంచివేస్తేనే సమాజంలో సమతాభావాన్ని పెంపొందించగలమని కవయిత్రి ఆశాభావం తెలిపింది.

ప్రజ్యస్వామ్య దేశంలో మత ఛాందస దాడులు జరగడం అనేది దుశ్చర్య. ఇలాంటి సంఘటనలను నిరసిస్తూ మొహ్మద్ నసీరొద్దీన్ 'విష సంస్కృతికి ద్వారాలు' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"వాళ్ళు పుట్టుకతోనే కావచ్చు– ఆయుధాలు చేతబట్టారు
అమ్మపాలు తాగకుండానే
వారి మెదడుకు సరఫరా అయ్యేది
రక్తంకు బదులు విషగుళికలు కావచ్చు
వారి శరీరంలో నిముషానికి 72 సార్లు స్పందించేది
హృదయం కాకపోవచ్చు. కత్తులు కటార్లు కావచ్చు
..................................................................
తెల్లారిన ప్రతిసారి ఉదయించే సూర్యుడులో
కిరణాలకు బదులు అరాచకాలను లెక్కిస్తారు"[13]

సాటి మనిషిని మతంపేరుతో చంపే ఆలోచన మెదడులో ఏ విధంగా చొప్పించబడుతుందో పై కవితలో పేర్కొన్నాడు కవి. మతోన్మాదుల అమానవీయ చర్యను ప్రత్యేకంగా వర్ణించడం గమనించవచ్చు. 'అమ్మపాలు తాగకుండానే/ వారి మెదడుకు సరఫరా అయ్యేది/ రక్తంకు బదులు విషగుళికలు కావచ్చు' అని చెప్పడంలో అర్థం చిన్నప్పటినుండే ముస్లీంలపట్ల వ్యతిరేకదోరణితో కూడిన ఆలోచనలకూ భీజాలు వేస్తున్నారని, అందుకుతగిన దుష్టశక్తులు అనేకం ఉన్నాయని కవి పేర్కొన్నాడు.

## 4.4 సత్యనిరూపణ శిల్పం

కవిత్వంలో ఒక విషయమును పాఠకుడికి బోధపడడం కోసం ఏదైనా ఒక అంశముతో కవి నిరూపితం చేస్తాడు. పాఠకుడే జడ్జిగా మారి ఒక విషయాన్ని అవగాహన

[13] ముఖామి, స్కైబాబ(సంపా), పుట: 55.

చేసుకోవడమే సత్యనిరూపణ. ఇలాంటి ధోరణి బహుజన కవిత్వంలో స్పష్టంగా కనిపిస్తుంది. అనిశెట్టి రజిత రచించిన 'నిర్భయాకాశం కింద..' అనే కవితలో ఈ భావన స్పష్టంగా కనిపిస్తుంది.

"అనాదిగా దేవతలు కొలువున్న దేశాన
స్త్రీలను దైవ సమానంగా పూజించే
మహోన్నతమైన సమాజాన
నేను భారతీయ పుత్రికను!

.........................................

మాతగా నాతిగా నాడు పూజలూ
నేడు పురస్కారాలూ అందుకుంటూ
జగానికి ఆధారమైన జగజ్జననిని
మహానదిలా చలనశీలమైన స్త్రీని!
కనిపించే దేవతనని కలిమినిచ్చే గృహలక్ష్మినని
సృష్టికి ప్రతిసృష్టి చేసే అమ్మనంటూ
నా పాదాల చెంత స్వర్గం వెలిసిందంటారు
నాకు ప్రణామాలు చేస్తూ మాతృదేవోభవంటారు!
నాడు గుంపులకు గణాలకూ నాయకురాలినై
రాజ్యాలకు మహా ఏలిక రాణినై
చరిత్రాధ్యాయాల్లో వీర తిలకాలద్దిన
యోధను ధీర మహిళను
సర్వమానవాళినీ తన కుటుంబాన్నీ
రెక్కల గూటిలో పొదుముకొని
కమ్మన్ని ప్రేమలు పంచు
పట్టుగొమ్మనైన అమ్మను..
ఈనాటి భారతం ఏం చాటుతోంది
ఆడపిల్ల జననాన్ని నిరాకరిస్తూ
పిండంగానే హతమార్చాలనా

భారతీయ పుత్రికలకు బతకు నిషేధమనా..?

....................................................

సగం మానవ జాతిని అర్థాంతరం

అసంపూర్ణం చేస్తే

స్త్రీలంటూ అంతరిస్తే సృష్టి వెలవెలై

తల్లిలేని జన్మలను ఊహించగలరా..

స్త్రీని ఆటబొమ్మగా అంగట్లో సరుకుగా

అమ్ముకొని సొమ్ము చేసుకుంటుంటే

నిర్భయాకాశం కింద? నిలవ నీడలేని

దేశాన మహిళ ఆక్రందిస్తుంది..

మన సమాజం భయంతో కాదు

అభయంతో రూపొందాలి

మగవాడికైనా స్త్రీలోకానికైనా

జీవించే నిర్భయం కావాలి..”[14]

నేడు స్త్రీ ఎన్నో విధాలుగా అవమానింపబడుతుంది. అలాంటి స్త్రీ నాడు ఈ దేశంలో ఏవిధంగా గౌరవింపబడిందో  కవయిత్రి ఇలా పేర్కొంది. అనాదిగా దేవతలు కొలువులున్న దేశాన/ స్త్రీలను దైవ సమానంగా పూజించే/ మహోన్నతమైన సమాజాన/ నేను భారతీయ పుత్రికనని ఈ దేశంలో ఒకప్పుడు మహిళకున్న స్థానాన్ని గుర్తుచేయడం జరిగింది. అంతే కాకుండా ఒక దేవతగా, గృహలక్ష్మిగా, ప్రతిసృష్టిచేసే అమ్మగా భావిస్తారు. మాతృస్వామ్యపాలన ఉన్న దేశం, స్త్రీలు వీర వనితలుగా ఏలిన రాజ్యాలున్న గడ్డ మనది. అంతటి కీర్తి ప్రతిష్టలు కలిగిన స్త్రీలను కడుపులోనే చంపుకునే స్థాయికి దిగజారడం నీచమని, అభద్రతభావం లేకుండా స్త్రీ జీవించాలని కవయిత్రి పేర్కొంది.

బహుజనుల్లోకూడా అంతర్గత సమస్యలు ఎన్నో ఉన్నాయి. మరీ ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల్లో ఉన్న రిజర్వేషన్ లబ్ధిపొందడంలో అన్ని రంగాలలో మాల సామాజిక వర్గమే ముందుంది. షెడ్యూల్డ్  కులాల్లో ఉన్న మిగతా కులాలవారికి న్యాయం జరగడం లేదు. ఈ అంశమును డప్పోల్ల రమేష్ ‘చిటికకోల దండోర’ అనే దీర్ఘ కవితలో ఇలా పేర్కొన్నాడు.

---

[14] నిర్భయాకాశం కింద, రజిత, అనిశెట్టి. పుట: 155, 156, 157.

"పంపుకంకాడ పొసగనప్పుడు
పాలన...
ఐక్యత...
అరవడం...
అన్యాలమే గదా
బిక్షగాదుకదా బింగిళ్ళు
తీయించేటందుకు
కాలం నిరీక్షించిన కొలది
నిరాశే ఎదురువద్తున్నది
ఇద్దరమొక్కటై
పంపకంలో పాలిభాగస్తులమవుదాం
పంపుకంలో ఉన్నంత ప్రశాంతత
ఎక్కడున్నది చెప్పు?
ఏ
కాకిగూడా
ఏకాకిగా భుజించదు గదా
మనమే ఎందుకింత అజ్ఞానులం
మనువును ఏకిపారేసిన
కలాలకూ...
మలినం ఉన్నదంటే
మనుసుకు వద్తలే
ఇరవైమూడేండ్లుగా నీ మనుసు
మారకపోవడమే అంతుబట్టని
అన్వేషణగా మిగిలింది"[15]

ఇందులో కవి 'కాలం నిరీక్షించిన కొలది/ నిరాశే ఎదురువస్తున్నది' అని చెప్పాడు. అనగా 1994లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పాటయింది. అప్పటినుండి

[15] చిటిక కోలా దండోర. రమేష్, డప్పోల్ల 67, 68.

ఇప్పటిదాకా కాలం గడుస్తుండగా నిరాశే మిగులుతుంది. కానీ మాదిగలకు న్యాయం దక్కడం లేదని కవి ఆవేదన తెలిపాడు. నాకు కావలసిన వాట నాకు ఇవ్వనప్పుడు రాజ్యాధికారం, ఐక్యత వంటి వాటి గురించి మాట్లాడుకోవడం ఏమిటని, 25 ఏళ్ళకి పైగా పోరాడుతుంటే నీ మనస్సు కరగకపోవడమేంటని మాల సోదరులకు సూటి ప్రశ్న వేశాడు కవి.

## 4.5 కథానాత్మక శిల్పం

కవి నిర్దిష్టమైన అంశాన్ని తీసుకొని కథ చెప్తున్నట్లుగా కవిత్వం అల్లుతాడు. కథ, కవిత వైవిధ్యభరితమైన సాహిత్య ప్రక్రియలు. కథకుడికి స్వేచ్ఛ ఉంటుంది. తాను స్వీకరించిన అంశాన్ని సన్నివేశ కల్పనతో వివరణాత్మకంగా కథలో చెప్పగలుగుతాడు. అనుభవంలోకి వచ్చిన అంశాల చుట్టూ సృజనాత్మకంగా, ఆలోచనాత్మకంగా కథను అల్లడానికి ఎక్కువ సమయం తీసుకుంటాడు. కానీ కవితా నిర్వహణ దీనికి పూర్తి భిన్నమైంది. కవి తనలో కలిగిన అనుభవాలను, అనుభూతులను ఒకానొక భావావేశంతో కవితగా మలుస్తాడు.

కథ, కవితల అంతిమ లక్ష్యం పాఠకుణ్ణి చేరడమే. అయితే మార్గాలు మాత్రం వేరు. ఒక కవిత కథాశిల్ప ధర్మాన్ని కలిగి ఉంటే ఆ అభివ్యక్తిని కథనశిల్పం అనవచ్చు. పాఠకుడు కవితను పఠిస్తున్నా, కథను చదువుతున్నామన్న అనుభూతి కలిగించడం కథన శిల్పం యొక్క ప్రత్యేకత. బహుజన కవిత్వంలో కథన శిల్పానికి సంబంధించిన కొన్ని కవితల్ని ఇప్పుడు పరిశీలిద్దాం.

కొలకలూరి ఇనాక్ రాసిన 'చెప్పులు 2' అనే కవితలో ఊరి బయట ఉన్న మాదిగ, మాల వారి గురించి కథనాత్మక రూపంలో చెప్పడం జరిగింది.

> "ఆ రెండు పల్లెలూ ఊరికి దూరం
> ఊరు వాటిని అంటుకోదు
> ఆ పల్లెలు చెప్పులు
> ఊరు వాటిని తొడుక్కొని నడిచే యజమాని
> యజమాని చాతుర్వర్ణ్యం
> చెప్పులు చెప్పరాని పంచమం
> ........................................
> చెప్పులు కలాలై, రాతలై
> తలరాతలు మారుస్తాయి.

కత్తులై కాపలా కాస్తాయి,

విచ్చుకత్తులై గుండెలు చీలుస్తాయి.

అక్షరాలు తిని ఆలోచనలైతాయి.

ఆకలిని జీర్ణించుకొని ఆయుధాలౌతాయి.

ఇక ఊరికి దూరంగా ఉండవు.

వాకిళ్లలో పడిగాపులు కాయవు.

ఊరి అహంకారాన్ని ప్రశ్నిస్తాయి.

తరతరాల అన్యాయాన్ని పరాభవిస్తాయి.

ఊరికి ఓట్లేసి చెప్పులు

ఓట్లు, నోట్లు, సీట్లు మావంటాయి

వల్లకాడేకాదు జిల్లా మాదంటాయి

వళ్ళు దగ్గరుంచుకోమని

కాళ్ళకు చూపు మొలిపిస్తాయి

నాగళ్ళై నదుల్ని ఆహ్వానిస్తాయి

గొడ్డళ్ళై కొడవళ్ళను పిలుస్తాయి.

అడవులై తుపాకుల్ని ఆహ్వానిస్తాయి.

గంగలై నింగిని నేలకు దించుతాయి.

నిప్పై కాలుస్తాయి.

పరాభవాలకు, అసమానతలను

పంచభూతాలలో కలుపుతాయి.

..............................................

ఎవరూ ఎక్కకుండా తొక్కకుండా

చెప్పులు భవిష్యత్తులోకి నడుస్తాయి.

దేశం చెర విడిపిస్తాయి"[16]

మనువాద భావజాలం ప్రకారం మాల మాదిగలను ఊరికిదూరంగా నెట్టివేయడం జరిగింది. మాదిగలు కుట్టిన చెప్పులు ఊరంతా సంచారం చేస్తాయి కానీ, మాల మాదిగలకు

[16] కువ్వ. రమేష్, డప్పోల్ల. పుట: 61, 64,65.

మాత్రం ఊరిలోకి ప్రవేశం ఉండదంటూ మాల మాదిగల జీవితాల్ని కథనాత్మక శైలిలో రూపొందించాడు కవి. 'ఊరు వాటిని తొడుక్కొని నడిచే యజమాని/ యజమాని చాతుర్వర్ణ్య / చెప్పులు చెప్పరాని పంచమం' అంటూ వర్ణ వ్యవస్థలో భాగంగా మాల, మాదిగలపై అగ్రకుల పెత్తనాన్ని కళ్లకు కట్టినట్లు పేర్కొన్నాడు. చివరికి 'పరాభవాలకు, అసమానతలను/ పంచభూతాలలో కలుపుతాయని రానున్నది బహుజనుల రాజ్యం అని కవి కితాబిచ్చాడు.

భారతదేశంలో కుల, మత, ప్రాంత, జెండర్ అనే భేదాభిప్రాయం లేకుండా జీవించే హక్కు మనకు భారత రాజ్యంగం ఇచ్చింది. అయినప్పటికీ కొన్ని అసాంఘిక శక్తులు వీటిని చెరిపేస్తున్నాయంటూ నబి కె ఖాన్ 'రా మిత్రమా!' అనే కవితలో ఇలా పిలుపునిస్తున్నాడు.

"నా దేశం ఇప్పుడు అడుగడుగునా
స్వేచ్ఛగా తిరగనీయని సరిహద్దు రేఖల్ని గీసుకుంటుంది..
స్వేచ్ఛగా
...........................
ఈ దేశపు దేహం మీద
ఎగిరే మత చిహ్నపు
మరణశాసనానికి
చర్చించే గొంతులు
ప్రశ్నించే కలాలు
వేలాడదీయబడ్డాయి.
భయాలు, బాధ్యతలు
ప్రశ్నలు, సమాధానాలు
అక్షరాలు, అశ్రువులు
నిషేధించబడతాయి...
.............................
ఇప్పుడు మాత్రం
నా దేశం మనుషుల్ని వేరు చేసి
మతాలతో సరిహద్దు రేఖలు గీసుకుంటుంది
రా మిత్రమా..

మన మొకసారి

మతం సరిహద్దులపై

దండెత్తే ధైర్యాన్ని కూడబట్టుకుని

కొన్ని ఆత్మీయ ఆలింగలాల్ని స్వప్నిద్దాం....”[17]

దేశంలో ఉన్న వారందరం ఒక్కటే అనే భావనతో కాకుండా మనుషుల మధ్య రకరకాల సరిహద్దులు గీస్తున్నారంటూ మత చాందసవాదుల కుతంత్రాన్ని బయట పెట్టాడు కవి. ‘ఈ దేశపు దేహం మీద/ ఎగిరే మత చిహ్నపు/ మరణశాసనానికి/ చర్చించే గొంతులు/ప్రశ్నించే కలాలు వేలాడదీయబడ్డాయి’ అని మత విద్వేషాలతో కూడిన అనేక కథనాలు ఈ కవిత్వంలో కవి పేర్కొనడం జరిగింది. మత సరిహద్దులపైన దండెత్తి, మానవత్వం నిలబెడదామనే భావాన్ని సూచించాడు.

వేల సంవత్సరాలుగా అడవినే నమ్ముకొని జీవిస్తున్న గిరిజనుల ఆగడాలను అనిశెట్టి రజిత ‘వాళ్ళను ఉరితీద్దాం రండి..’ అనేక కవితలో ఇలా పేర్కొంది.

“వాళ్ళను ఇన్నాళ్ళూ దయతో

బతకనిచ్చాం

చిన్నచూపు చూస్తూనో

నిర్లక్ష్యం చేస్తూనో

వాళ్ళ ఉనికిని పశుప్రాయంగా

భావిస్తూనే ఉండనిచ్చాం

వాళ్ళ దారిద్రాన్ని

అడివికి హారతినిచ్చాం

వనశక్తులకు బలిచ్చాం..

వాళ్ళను వేటాడుతూ

మోసగిస్తూ దోచుకుతింటూ

ఇష్టారాజ్యంగా ఉంటున్నాం

మైదానాల నుండి వచ్చాం

అని వాళ్ళ గూడాలపై దిగబడి

[17] ముఖామి. స్కైబాబ(సంపా). పుట: 63, 64.

నాగరికత తెచ్చాం అని
నమ్మబలుకుతూ కులికాం
వాళ్ళ సంస్కృతిని కల్తీచేసి
బతుకుల్ని కొల్లగొట్టి
వాళ్ళ హక్కుల్ని కాలరాసాం..
ఇంకా వాళ్ళ అటవీ భూముల్ని
అన్యాక్రాంతం చేసి బలిసిపోవడానికి
వాళ్ళపై గద్దలతో దాడులు చేయించి
భయభీతుల్ని చేసి చెదరగొట్టాం
అన్నెం పున్నెం ఎరుగని ఆడబిడ్డలపై
అత్యాచారాలు చేయించి
సాయుధ బలగాల శక్తిని
రుచి చూపించాం
పచ్చని ఆ గ్రామాలను
రాబందుల్లా తొక్కి పొక్కిళ్ళు చేసాం..”[18]

ఎన్నో ఏళ్ళుగా అడవిలో జీవిస్తున్న గిరిజనులపై ప్రాజెక్టులు, కబ్జాల పేరుతో వారిని ఒక దగ్గర బ్రతకనివ్వడం లేదు ప్రభుత్వం. వారికి చాల మందికి స్థలానికి సంబంధించిన ఆధారాలు కూడా ఉండవు. ప్రాజెక్టుల పేరుతో ముంపుకు గురవుతున్న గిరిజనులు ఎక్కడ తలదాచుకోవాలో దిక్కుతోచని పరిస్థితులన్నిటిని కవయిత్రి పేర్కొన్నది. స్వేచ్ఛగా జీవిస్తున్న వారిపై ఇలా అనునిత్యం వేధించడం కంటే పూర్తిగా ఒక్కసారి ఉరితీయండని గిరిజనుల ఆవేదనను కళ్లకు కట్టినట్లు వ్యక్తం చేసింది.

శిఖామణి ‘పద్య సమాధి’ అనే కవితలో మద్దూరి నగేష్ బాబు మరణాన్ని స్మరించుకొని రాసిన కవిత ఇది. ఇందులో దళిత సాహిత్యానికి మద్దూరి నగేష్ బాబు సాహిత్య సామాజిక కృషిని గురించి కథానాత్మకంగా పేర్కొనడం జరిగింది.

“నాగూ!
నువ్వుచేల మధ్య గోగుమొక్కలా

[18] నిర్భయాకాశం కింద. రజిత, అనిశెట్టి. పుట: 91, 92.

జాతి కవుల మధ్య నువ్వు ఆజానుబాహుడివి
కవిత్వపు సంపన్నులలో వీరబాహుడివి
కళ్లలో మమకారాల మబ్బు దొంతరలు కలవాడా
గొంతులో గంధకపు గనులు దట్టించుకున్నవాడా
మాటల్లో డైనమైట్లు పొదుగుకున్నవాడా!
విధ్వంసం చేయవలసింది ఎంతో వుంది కదరా
ఇంతలోనే ధ్వంసమైపోయావా?

..............................................

కవిత్వాన్ని ఉప్పెన కెరటమై ముంచెత్తినవాడా
నీలో బద్దలౌతున్న సునామీ కెరటాల్ని గుర్తించలేకపోయావా?
ఓ నా విధ్వంసకుడా!
దళిత సాహిత్యానికి నువ్వో నోవా పడవనుకున్నామే
ఇలా మూన్నాళ్లకే ముక్కచెక్కలయ్యావేమిటయ్యా?

..................................................................

అలవోకగా కవిత్వం చెప్పే అలవాటు ఉన్నవాడా
నువ్వు కాసేపు పద్య సమాధిలోకి వెళ్లావని అనుకుంటాం
మేం రాయబోయే కవిత్వంలో
నలుగు పెట్టిన నల్లని వాక్యంలాంటి
ఒక మంచి పదబంధం
వొచ్చి వొదిగి కూచుంటే అది నువ్వే అనుకుంటాం
పత్రికల్లో ఎక్కడ ఏ దళిత కవిత అచ్చైనా
చేవ్రాలులో నీ పేరే చూసుకుంటాం”[19]

మద్దూరి నాగేష్ బాబు అకాల మరణవార్త విన్న శిఖామణి ఆవేదనను కథానాత్మకంగా కవిత్వీకరించాడు. అసమానతలకు గురైన వారి పక్షాన నిలబడి బలమైన స్వరం మూగబోయిందని, అస్పృశ్యులకు శోకం మిగిల్చావని కవి ఆవేదన చెందాడు. ‘విధ్వంసం చేయవలసింది ఎంతో వుంది కదరా / ఇంతలోనే ధ్వంసమైపోయావా?’ అని అనడంలో నగేష్

[19] చూపుడువేలు పాడే పాట. శిఖామణి. పుట: 76, 77, 78.

బాబు ఉద్యమ స్ఫూర్తి ఎలా ఉన్నదో ఉహించవచ్చును. అంతేకాకుండా శిఖామణికి, మద్దూరి నగేష్ బాబుకు గొప్ప అనుబంధం ఉందనే విషయం కూడా స్ఫురిస్తుంది.

## 4.6 భావ చిత్రాలు

'Imitari' (ఇమిటారి) అనే లాటిన్ పదం నుండి 'Imagen' (ఇమేజిరీ) అనే ఆంగ్ల పదం రూపొందింది. 'ఇమేజిరి' అనగా ఊహకు సంబంధించింది. మానసిక అవస్థకు సంబంధించింది. దీనినే మనం భావచిత్రం అంటున్నాం. శిల్ప, చిత్ర కళల్లో రూపం స్పష్టంగా కన్పిస్తుంది. కానీ కవిత్వంలో ఆ సౌలభ్యం లేదు. అనుభూతికి, భావనలకు అక్షర రూపమే భావచిత్రం. అక్షరాల ద్వారా అంటే శబ్దాల ద్వారా, భావాల ద్వారా పాఠకుడి మనస్సులో ఒక చిత్రం ఏర్పడేటట్లు కవి చేయడమే భావచిత్రం. దీనిని పదచిత్రం అనికూడా వ్యవహరిస్తారు. "ఒక పదార్థానికి సంబంధించిన పోలికను చెప్పటంలో ఆ పదార్థ సౌందర్యం దగ్గరే ఆగిపోకుండా అనేక అంశాల సమ్మేళనంలోని నవ్యత వలన సందర్భానికి తగిన ఒక భావనని, ఒక అవస్థని ప్రతిబింబించినట్లయితే అది కేవలం 'చిత్రము' కాకుండా భావచిత్రమవుతుంది"[20] అని లంకా వెంకటేశ్వర్లు తన 'సమకాలీన కవిత్వంలో ప్రతీకలు, భావచిత్రాలు' అనే గ్రంథంలో పేర్కొన్నారు.

చిత్రం కంటికి కనిపిస్తుంది. భావం కనిపించదు. ఈ రెండింటి కలయికే భావచిత్రం. కవి తాను పొందిన అనుభూతిని, భావనను వ్యక్తంచేసే క్రమంలో మనసులో ఒక ఊహాచిత్రాన్ని గీసుకుంటాడు. "కవి తన అనుభవాన్ని వ్యక్తీకరించడం కోసం ఎన్నుకొన్న విధానం మాత్రమే కాదు భావచిత్రం. ఆ అనుభవం శ్రోతలో కలిగేట్లుగా తీర్చిదిద్దేట్లుగా భావచిత్ర రచన జరిగితేనే భావచిత్రం అవుతుంది"[21]. ఒక మాటలో చెప్పాలంటే కవి తాను పొందిన తన్మయత్వాన్ని పాఠకుడు పొందడానికి చేసే ప్రయత్నమే భావచిత్రం. భావచిత్రాన్ని ఏ చిత్రకారుడు గీయలేడు. మనసు అనే కుంచెతో గీసిన ఆ భావచిత్రం మనసుకే కనిపిస్తుంది.

"నిత్యజీవితంలో మనకు తెలీకుండానే కొన్ని కొన్ని విషయాల్ని కొన్ని ప్రతీకలద్వారా (symbols) అర్థం చేసుకుంటాం. ఒక దేశం సార్వభౌమాధిపత్యానికి ప్రతీక ఆ దేశపు 'జెండా'. అలాగే 'సుత్తీకొడవలి' కమ్యూనిజానికి ప్రతీక. 'శిలువ' క్రిస్టియానిటీకీ, త్యాగానికీ ప్రతీక. 'తెల్లదనం' పవిత్రతకు ప్రతీక. 'ఎరుపు' విప్లవానికి ప్రతీక, 'మల్లెపూలు' అందానికీ,

[20] సమకాలీన కవిత్వంలో ప్రతీకలు, భావచిత్రాలు. వెంకటేశ్వర్లు, లంకా. పుట: 37.

[21] విమర్శ, కళాతత్త్వ శాస్త్రాలు. వీరభద్రయ్య, ముదిగొండ. పుట: 33.

శుభ్రతకు ప్రతీకలు. ఇట్లా చెప్పదలుచుకున్న విషయాన్ని సరిగా సంకేతించగల ప్రతీకలద్వారా బయటపెట్టే పద్ధతి కవిత్వంలోకి ప్రవేశించడంలో ఆశ్చర్యంలేదు. 19వ శతాబ్దపు ఫ్రెంచి కవిత్వంలో Baudelaire, Mallarme మొదలయిన కవులు రాసిన కవిత్వంలో ఈ పద్ధతి ఉంది. ఇంగ్లీషులో W.B. yeats ని ఈ పద్ధతికి ప్రతినిధిగా చెబుతారు."[22] అని జి. లక్ష్మీనరసయ్య పేర్కొన్నారు.

భావచిత్రం, పదచిత్రం అనే మాటలను మనం సమానార్థకాలుగా వాడుతున్నాం. వీటి మధ్య వ్యత్యాసం చాలా స్వల్పం. భావ ప్రధానమైనవి భావచిత్రాలు, పద ప్రాధాన్యం ఉండేవి పదచిత్రాలు. ఏ పేరుతో పిలిచినా నిర్మాణ లక్ష్యం ఒక్కటే. బహుజన కవులు భావచిత్రాలను సందర్భోచితంగా వాడారు. బహుజనుల అస్తిత్వాన్ని నేపథ్యంగా చేసుకున్న భావచిత్రాలు బహుజన కవిత్వంలో విరివిగా కనిపిస్తాయి. మిగతా కవితా ధోరణులకు భిన్నమైన భావచిత్రాలు బహుజన కవిత్వ సొంతం. బహుజన కవిత్వంలో బహుజనుడి అస్తిత్వం, ఆత్మగౌరవంతోపాటు వేదనాభరితమైన జీవిత కోణాలు భావచిత్రాలుగా మారి పాఠకుడి గుండెను పిండి చేస్తాయి.

షెడ్యూల్డ్ కులాల్లో రిజర్వేషన్ల అవకతవకలను గురించి ఎండ్లూరి సుధాకర్ 'వర్గీకరణ వ్యథ' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

ఏమడిగాం మేము ఎ బి సి డి లే కదా
ఎవరి మానాన వాళ్లం బతుకుదామనే కదా
ఎంగిలి మెతుకుల కోసం
ఎగబడుతుంటే ఏం చేయాలో చెప్పండి
ఒక్కొక్కటి ఒక్కొక్క అమృత భాండం
..............................................
ఒక్కొక్కరి చేతిలో ఒక్కొక్క అమృత భాండం
మా చేతుల్లో ఖాళీ కుండలు
ఒక సుదీర్ఘ నిద్ర తర్వాత
దండోరా ధర్మ ఘంటికలు మోగిస్తే
కడుపుకాలి మాట్లాడితే

---

[22] కవిత్వనిర్మాణ పద్ధతులు. లక్ష్మీనరసయ్య, జి. పుట: 90.

కన్నీటి నాల్కల మీద
కారం చల్లుతారా?
బువ్వ తినాల్సిన వారసుల్ని
భ్రూణ హత్యలు చేస్తారా?
కలిసి ఉందాం
కలిసి తిందాం అంటే
కత్తులు దూస్తారా?
నాల్కలు కోస్తారా?"[23]

సుధాకర్ వర్గీకరణ గురించి కవిత్వంలో పేర్కొన్న పదాలలో, పదబంధాలలో పాఠకుడి మనస్సులో ఒక భావాన్ని ఊహించుకోగలడు. 'అమృతభాండం', 'ఖాళీ కుండలు', 'ఒక సుదీర్ఘ నిద్ర', 'కన్నీటి నాల్కలు' వంటి భావ చిత్రాల ద్వారా ఒక కులానికి అన్యాయం జరగడం, మరోకులానికి లబ్ధి చేకూరడం వంటి భావనలను అర్థం చేసుకోగలడు. వర్గీకరణ ఉద్యమం చేస్తే చంపుతం, మాట్లాడితే నాల్కలు కోస్తాం అని బెదిరించిన వారిని ఉద్దేశించి కవి 'కన్నీటి నాల్కల' మీద కారం చల్లడం వంటి భావచిత్ర ప్రయోగం చేశాడు. ఇలాంటి పద ప్రయోగాలు పాఠకుడి హృదయాన్ని ద్రవించేలా చేస్తాయి.

ముస్లీంలను మతం పేరుతో అణిచి వేసిన దుస్థితిని షాజహాన 'జమానత్' అనే కవితలో ఇలా పేర్కొన్నది.

"కాలం ఎలా గడిచిందో ఏమో?
నేనే బలవంతంగా తోశానేమో?
35 సంవత్సరాలుగా నాకు
అంటిన అత్తరు మరకలేం లేవు
అంతా నెత్తుటి మరకలే..
ఊహ తెలిశాక మసీదు కూల్చబడింది
కులాలు మతాలు రాజకీయాలు
నా బాల్యం తెల్లటి మస్తిష్కపు తెరమీద తోలుబొమ్మలాడాయి
భూగోళం గుండ్రంగా పరుచుకున్న చుట్టీస్ అండ్ లాడర్స్ పటం

[23] కువ్వ. దప్పోల్ల రమేష్(సంపా). పుట: 54, 56.

యవ్వనం దూకింది మతం గోడల మీదుగా..

డొక్కుపోయిన అనుభూతులు"[24]

భారతదేశంలో ముస్లింల అణచివేతను షాజహాన పై కవితలో పేర్కొంది. ఇక్కడ కవయిత్రి 'నా బాల్యం తెల్లటి మస్తిష్కపు తెరమీద తోలుబొమ్మలాడాయి' అని చెప్పగానే పాఠకుడి మనస్సులో ముస్లింలపై జరిగిన దాడులు, హత్యలు, అణచి వేతలు ఊహల్లోకి వస్తాయి. కొన్ని సంఘటనలను వారి అనుభవంలో నుండి వచ్చినవనే విషయం అవగతం అవుతుంది.

మైనారిటీ మతస్థులను పరాయి దేశానికి చెందిన వారని భావిస్తున్న వారిని ఉద్దేశించి ఉదయ మిత్ర 'యుద్ధం మాకెప్పుడూ వర్తమానమే' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"నేనో కాందిశీకుణ్ణి....

ఆకలిచేత అలమటించినవాణ్ణి

గాయాలు పూసిన మోదుగు చెట్టయినవాణ్ణి

నిజానికి

పోగొట్టుకోవడానికీ, భయపడ్డానికీ

ఏమీలేని ఉత్త దేశదిమ్మరులం మేము

చిట్లిన మాపెదవుల్తో ముద్దిడుకొనడానికి

అలిసిన మాకాళ్లు సేదదీరడానికి

మాకంటూ ఓ మాతృభూమి లేదు

మాకేది శాశ్వతం కాదు

మాకే భద్రతా లేదు"[25]

మైనారిటీ మతస్థలకు చెందినవారి మీద దాడులను పాఠకుడి మదిలో బలంగా ముద్రించడానికి కవి 'గాయాలు పూసిన మోదుగు చెట్టయినవాణ్ణి' అని పేర్కొనడం జరిగింది. బ్రతుకడానికే నానా ఇబ్బందులు పడుతున్నవారిని భయభ్రాంతులకు గురిచేస్తే వారి మనస్సులు ఎంత గాయపడతాయో అనేది కళ్ళకు కట్టినట్లు చిత్రించాడు కవి.

---

[24] దర్గీ. షాజహానా. పుట: 37.

[25] కాలిబాట. ఉదయమిత్ర. పుట: 34.

తెలుగు కవిత్వంలో తాత్వికత రీత్యానే కాక అభివ్యక్తి రీత్యా కూడా జిలుకర భిన్నమైన కవి.

“ఎంత వికారంగా ఉన్నదీ వెన్నెల
ఈ చంద్రుడింత మసక బారిపోయాడేమి అంటాడు.”[26]

వెన్నెలను ఇలా నెగిటివ్‌గా  చెప్పడం అరుదుగా చూస్తాం. బహుజన సిద్ధాంతానికి ప్రతీకగా తీసుకుంటే తప్ప ఈ నెగిటివ్ వర్ణన సార్థకత అర్థం కాదు. మరొక సందర్భంలో ఇలా పేర్కొన్నాడు.

“ఏ సౌందర్యాగ్ని ముందూ చలికాచుకోవద్దు అంటే
ఢిల్లీ వీధుల్లో ఒంటిమీద స్వెట్టర్లోని ముసలాడిలా ఉంది యవ్వనం”[27]

సౌందర్యాన్ని పువ్వుతోనో, వెన్నెలతోనో పోలుస్తారు. అగ్నితో పోల్చడం కొత్తది. సౌందర్యం మానసిక ఆహ్లాదాన్ని కలిగిస్తది. శరీరానికి వేడినిస్తదా? మానసికశక్తి భౌతికశక్తిగా మారడమంటే ఇదే.

జిలుకర ఎంత సంక్లిష్ట సిద్ధాంతాన్ని ప్రతిపాదించగలడో, దాన్ని ఎంత సరళంగా వివరించగలడో కవిత్వంలో అతి సంక్లిష్టమైన ఇమేజ్ వెయ్యగలడు అనడానికి ఉదాహరణలు ‘తత్వ’ కవితా సంకలనంలో చాలా వున్నాయి.

“ఈ రాత్రి వెన్నెల నల్లనిరాతి కొండమీద వాలిపోయింది
పొరలు పొరలుగా విప్పుకున్న దానిమ్మ ముడతలు చితికిపోయాయి
ఎన్ని చీకటి యుగాల వెచ్చటి కోర్కె
ఎన్ని మోహగీతాల కుండపోత
చిలిపికళ్ల పిల్లా
బతుకులో బొత్తిగా సొగసు లోపించింది
కళ్ళలో పూర్తిగా తీపి స్కలనం నీరసించింది
పనిలో నువ్వు
పరుగులతో నేను ఇలా మొద్దుబారి పోయాం”[28]

---

[26] తత్వ. శ్రీనివాస్, జిలుకర. పుట: 86.

[27] తత్వ. శ్రీనివాస్, జిలుకర. పుట: 112.

[28] తత్వ. శ్రీనివాస్, జిలుకర. పుట: 94.

బహుజనులు యుగాలుగా కోల్పోయిన భౌతిక జీవన సౌఖ్యాలను, దుర్భర దారిద్ర్యాన్ని అణచివేతను అవమానాన్ని అనేక కవితలు తెలుగు సాహిత్యంలో చిత్రిక పట్టినవి. దాని కొనసాగింపుగా లేదా భిన్నంగా యుగాలుగా కోల్పోయిన ఈస్తటిక్స్‌ని అద్భుతంగా కవి వర్ణించాడు.

ప్రతీకలు, ఇమేజెస్‌లు, కొత్త పోలికలు చాలామటుకు బహుజన జీవితం నుంచి తీసుకున్నవి. మరో రకంగా చెప్పాలంటే బహుజన దృక్కోణం నుంచి రాయడం వెన్నెలను కొత్తపోలికలతో – వల్లే కొత్త పోలికలు, ప్రతీకలు, ఇమేజేస్ రావడం సాధ్యమైంది. వస్తువు మారినప్పుడు దానికనుగుణంగానే రూపం రూపొందుతుందన్న సిద్ధాంతానికి ప్రబల నిదర్శనం జిలుకర కవిత్వం.

గుడిపల్లి నిరంజన్ 'ఎరుక' అనే దీర్ఘ కవితలో బుద్ధుని సమాజానికి చేసిన మేలును గురించి ఇలా పేర్కొన్నాడు.

"అతని ఆలోచనలు సైన్స్
అతని మాట సైన్స్
అతని బాట సైన్స్
అతని బోధన సైన్స్
సైన్స్ + మనిషి = అతడు!
బోధివృక్షం జ్ఞానఖడ్గమైంది
మహాబోధి వృక్షమైంది!
బౌద్ధగయలో చీకటి 'గయా'
ఒక మనిషి బోధకుడయ్యిందు
పొందింది ప్రవహించాలంటే
మనుష్యుడి నాభిని
జ్ఞాననాభిని చేయాలి"[29]

అసమానతలతో, మూఢత్వంతో నిద్రావస్థలోను ఉన్న సమాజాన్ని మేల్కొల్పడానికి బుద్ధుడు ఎంతో శ్రమించాడని కవి పేర్కొన్నాడు. ఈ కవితలో 'బోధివృక్షం జ్ఞాన ఖడ్గమైంది' అనే వాక్యం చదవగానే పాఠకుడి మనస్సులో గయా అనే ప్రాంతం బోధివృక్షం కింద

[29] ఎరుక. గుడిపల్లి నిరంజన్. పుట. 46.

బుద్ధుడు జ్ఞానాన్ని పొందడం, ఆ జ్ఞానమనే ఆయుధమును సమాజానికి ఇచ్చి ప్రజల్ని చైతన్యవంతులను చేశాడు అనే స్ఫురణ కలుగుతుంది. వృక్షం నీడను, గాలిని ప్రాణులకూ ఉచితంగా ఇచ్చినట్లుగా, బుద్ధుడు కూడా తను పొందిన జ్ఞానాన్ని ప్రజలకు అందించాడనే స్ఫురణ పాఠకుడికి కలుగుతుంది.

## 4.7 బహుజన కవిత్వం – భాష

"భారతీయ సాహిత్య చరిత్ర పొడవునా ఇప్పటివరకూ రెండు సంప్రదాయాలు సమాంతరంగా కొనసాగుతూ వచ్చాయి. ఒకటి బ్రాహ్మణ సంప్రదాయం – రెండు బహుజన సంప్రదాయం. బౌద్ధ సాహిత్యం కాలంనుండి ఇప్పటి దళిత సాహిత్యం దాక బహుజన సంప్రదాయం బ్రాహ్మణ సంప్రదాయానికి వ్యతిరేకంగా తన సొంతగొంతును కాపాడుకుంటూ ప్రవహిస్తూనే ఉంది. దీన్నే మరింత సరళంగా చెప్పాలంటే ఒకటి అగ్రకుల కవిత్వం – రెండు నిమ్నకుల కవిత్వంగా భావించవచ్చు. నిమ్నకులాల సాహిత్యమంతా ఆశు సంప్రదాయాన్ని పాటిస్తూ పాటల రూపంలో, పదాల రూపంలో, కీర్తనల రూపంలో, గేయాల రూపంలోనే వుంది. అగ్రకుల సాహిత్యమంతా లిఖితరూపంలో వుంది. వెయ్యేళ్ళ తెలుగుసాహిత్యం లిఖిత రూపంలో వున్న బ్రాహ్మణవాద సాహిత్యమే. దీనికి ప్రత్యామ్నాయంగా చదువుకు దూరంగా వుంచబడ్డ వారి సాహిత్యం ప్రజల నోళ్ళల్లోనే గూళ్ళు కట్టుకుని వుంది. చార్వాక, బౌద్ధ సాహిత్యం, భక్తి సాహిత్యం లిఖిత రూపంలో లభిస్తున్నప్పటికీ బహుజన సంక్షేమాన్ని ఉద్దేశించి వచ్చిన ఈ సాహిత్యం వెనుక వున్నది ఆశు సంప్రదాయమే. తమను వేల సంవత్సరాలుగా అణచివుంచిన లిఖిత సాహిత్య సంప్రదాయాన్ని దళితులు ఇప్పుడు తమ సొంతం చేసుకుని అందులో తమ బహుజన సంస్కృతిని పటిష్టంగా పలికిస్తున్నారు. ఈ సంప్రదాయంలో అత్యున్నత కవితారూపమైన వచనపద్యాన్ని వీరు తమ ఆయుధం చేసుకున్నారు. పాటకీ, వచన కవిత్వానికీ పోటీ పెట్టి వినోదించడం కంటే ఎవరు సంస్కృతిని బోధిస్తున్నారన్నదే ముఖ్యం. ఇలా చూసినప్పుడు దళిత కవులు తమ జీవితాల నుండి, తమ నేటివిటీ నుండి, తమ అలవాట్లు, ఆచారాలు, సంప్రదాయాల నుండి అక్షరాలను కవిత్వీకరిస్తున్నారు. బ్రాహ్మణీయ సంస్కృతికి విరుద్ధంగా వచ్చిన ఈ కవిత్వం తన సంస్కృతినే తనదైన భాషలో రూపుకడుతోంది.

మానవ జీవన విధానంలో భాష లేకుండా ఉండలేమనేది సత్యం. అలాంటి భాష మనుషులలో సమానత్వాన్ని కలిగించాలని తుల్లిమల్లి విల్సన్ సుధాకర్ "మాకు ఒక భాష కావాలి" అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"మ్లేచ్ఛితమన్నా సరే
మమ్మల్ని మ్లేచ్ఛులన్నా సరే
మెకాలేకు వందనాలు చెప్తాం
అప్పుడే పుట్టిన మా పసిపిల్లల చెవుల్లో
ఏబిసిడిలే ఉచ్చరిస్తాం....
..........................................
జీన్ ప్యాంట్లు వేసుకునేవాళ్ళ దగ్గర
దేశాభిమానం మీద
నిక్కర్లతో చక్కర్లు కొట్టే వాళ్ల దగ్గర
సంస్కృతీ సంప్రదాయాలమీద
లెక్చర్లే వినాల్సిన ఖర్మపడితే
............................................
జాతిలో సమైక్యం కాలేనప్పుడూ
నీతిలో సమతుల్యం లేనప్పుడూ
వాచకాల్లో ఒక్క గౌరవ పదమూ
దళితుల గౌరవం కోసం రాయనప్పుడూ
సమానత్వం ప్లాట్ఫారాల మీద
సగౌరవంగా వీధులూడ్చే వాళ్ల పిల్లల్ని
సివంగిలా తరిమికొట్టేదెవడిభాష!
దేశమంటే కులమే!
దేశీయ భాషల యౌగికమే!
ఒకడు చెండాలుడట!
మరొకడు అగ్నిహోత్రావధానుడట!
.............................................

ఏం భాషలురా ఇవీ?
అంటరాని తల్లిని అమ్మన్నా తప్పు...
అష్టావధానంలో నీ యమ్మన్నా ఒప్పు...
.................................................
ఈ నుడికారాల్నింక మ్యూజియంలోకీ
ఈ భాషాదెయ్యాల్నింక గురుకులాల్లోకీ
సర్కారు భాషా సౌందర్యపు గోడౌన్లలో
తరిమి పడేయ్యాలి.......
మాకిప్పుడొక కొత్త భాష కావాలి
అది మా హృదయ ఘోషకావాలి
కన్న బిడ్డల్నే అస్పృశ్యులంటూ
చేతులతో మలాన్నెత్తించిన భాష
సజీవ దహనం కావాలి.....
మ్లేచ్ఛితమన్నా సరే!
మమ్ముల్ని మ్లేచ్ఛులన్నా సరే!"[30]

ఇక్కడ కవి చాలా స్పష్టంగా ఒక విషయం చెప్తున్నాడు. బహుజనులను నీచులుగా, చండాలురుగా, మ్లేచ్ఛులుగా, పంచములుగా, అంటరానివారిగా చిత్రించి అవమానించిన భాషలేవీ కూడా మాకొద్దని కితాబిచ్చాడు. ఆ భాషలో బహుజనులకు గౌరవం అనేది ఎప్పటికీ ఉండదనీ, ఆ భాషలు బ్రతికి ఉన్నంతకాలం బహుజనులు అవమానింపబడుతూనే ఉంటారని కవి భావించాడు. ఆధిపత్య కులాలవారు ఇంగ్లీషు పాఠశాలలో చదువుతూ, ఇంగ్లీషు ఆచారాలు పాటిస్తూ దేశీయ భాషల గురించి బహుజనులకు చెప్పాల్సిన పని లేదని సూటిగానే చెప్పాడు. ఇంగ్లీషు వాళ్ళ సాయంతోనే చదువుకు దగ్గర కాగలిగామనే దృక్పథం పేర్కొని వారి పట్ల కృతజ్ఞత భావాన్ని పేర్కొన్నాడు. ఆధిపత్య కులాల చేతిలో ఉన్న భాషలేవి తమకొద్దని పేర్కొన్నాడు.

దేశంలో బహుజనులపై హత్యలు, దాదులు, స్త్రీలపై మానభంగాలు అనేవి రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. నేటికి కూడా ఇలాంటి వివక్షలు జరుగుతుండడాన్ని

[30] మాకు ఒక భాష కావాలి. విల్సన్ సుధాకర్, తుల్లిమల్లి పుట: 149, 150, 151, 152, 153.

సహించని బహుజన కవులు తీవ్రమైన పదజాలంతో వ్యతిరేకించడం కనిపిస్తుంది. నాగరాజు 'నాగజాతి గుండెచప్పుడు' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"నెమ్మది నెమ్మదిగా ఒక్కటిగా వుండే విశ్వకర్మలను
అయిదుకులాలుగా చీల్చి వేశారు
ఒకడు వడ్రంగి, ఒకడు కంసాలి, ఒకడు కమ్మరి, కంచరి, శిల్పి.. యిలా యిలా
చీల్చి పెత్తనాలు సాగించారు
ఒకసారి మీరు చీల్చి వేసిన కులాలు మళ్ళాకలవకుండా
భయంకర తేడాలు చూపిస్తారు
పెళ్ళిళ్ళు పేరంటాళ్ళు నిషేధిస్తారు
శ్మశానాలు సైతం వేరు వేరు చేస్తారు
మీరు చివరికి విశ్వకర్మను నడి వీధుల పాల్జేశారు
అతడ్ని మీరే తూచినట్టు, కంసాలివాడు
కుక్క పియ్యి కన్న ఏడు వీసాలు తక్కువ అన్నారు
విశ్వకర్మ బంగారం కొలిస్తే మీరు
కుక్క పియ్యి కొలుస్తారని లోకానికి యింకా తెలియలేదు"[31]

ఇక్కడ కవి 'కుక్కపియ్యి' అనే అసభ్య పదజాలం ఉపయోగించాడు. ఈ కవిత్వంలో మనం ఇంకో విషయాన్ని గమనించాలి. ఆధిపత్య కులాలవారు. బహుజన కులాలవారిని అసభ్య పదజాలంతో దూషించేవారు. 'కంసాలివాడు కుక్కపియ్యి కన్నా ఏడు వీసాలు తక్కువ' అనే ప్రయోగం ఇక్కడ కనిపిస్తుంది. ఇదేమాదిరిగా బహుజన కులాలవారిని అగ్ర కులాలవారు చాలా రకాలుగా దూషించడం కనిపిస్తూనే ఉంది. బహుజన కులాన్ని అవమానించే సామెతలు కనిపెట్టినందుకు గాను, ప్రతిస్పందనగా కవి కూడా అసభ్య పదాలు వాడడం కనిపిస్తుంది.

పేదరికంతో ఉన్న స్త్రీ ఇల్లు గడవడానికై వ్యభిచారం చేయడాన్ని భూతం ముత్యాలు 'రతి పగిడి' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"ఆకలి ఆంటరానితనం
పేదరికం చుట్టుముట్టి తర్ముతుంటే

[31] బహుజన శాసనం. నటరాజ్, డి. పుట: 154.

గూడుగట్న తలపాణం ఆగలేక వేగలేక
బతుకు బరువు మోయలేక
అయినవారి ఆకలిదప్పులు తీర్చ
ఆడతనం పనంగా పెట్టి మేందీ వీదుల్లో
అంగడిబొమ్మై అమ్ముడుపోయింది అబల
అబలిప్పుడు పగిడీ
మిడ్సరం పుట్టి పసరం కమ్మిన
కామాందుల చేతిలో కమిలి కమిలి
మదాందుల కాళ్ళకింద నలిగి నలిగి
గతి తప్పిన నడకలతో
మతి తప్పున దేహంతో
లోకనీతిని కాళ్ళకింద రతిగా మార్చుకుంది పగిడీ”[32]

ఆకలి, అంటరానితనం చుట్టుముడుతున్న మహిళ అంగడివస్తువుగా మారి కామాందుల చేతిలో నలిగిపోతుంది. ఇక్కడ ‘మిడ్సరం పుట్టి’ అని కవి వాడిన పదానికి బలుపు, అహంకారం అనే అర్థం వస్తుంది. కామందులను ఉద్దేశించి ‘మిడ్సరం పుట్టి’ అసభ్య పదజాలం కవి ప్రయోగించాడు.

బ్రహ్మణీయ భావజాలంతో కొనసాగుతున్న దుర్మార్గాలను ఎండగడుతూ ఆచార్య కొలకలూరి ఇలాక్ ‘మూడు భారతాల ఇండియా’ అనే కవిత్వంలో ఇలా పేర్కొన్నాడు.

“ఈ రాజకీయం పచ్చి వ్యభిచారం
మగవేశ్య అయిదుగురి దగ్గర
అయిదు సొమ్ములు తీసుకొంటుంది.
మగవేశ్య తలకాయతో, వ్యక్తిత్వంతో
పచ్చిగా, పిచ్చిగా, పబ్లిక్కుగా,
నిస్సిగ్గుగా, నిర్లజ్జగా నడిరోడ్డులో
జేబుల్లో కుక్కుకున్న నోట్లతో–
నీతిలేని జాతుల్ని పెంచే

[32] దుగిలి. ముత్యాలు, భూతం. పుట: 23.

ద్విజాదిదేశ వాసులారా!

పేదరికం నుంచి, అనైతిక నుంచి

అయోగ్యతనుంచి దాస్యానికి

తోవ, రోడ్డు, హైవే, స్కైవేలు

ఎప్పుడేశారు?

ఇది పంచరంగుల వర్ణచిత్రం

పంచమవర్ణుల పరాభవ దృశ్యం.

ముద్దేశాల భారతంలో సుస్థిరం

దోపిడీ దొంగల ప్రజాస్వామ్యం.

ఇది బుర్రను అమ్మిన, కొనిన

బుద్ధి హీనుల ప్రజాస్వామ్యం."[33]

భారతదేశంలోని మనువాద రాజకీయాన్ని వ్యభిచారంతో పోల్చడం అన్నది కొంత అసభ్యంగానే అనిపిస్తుంది. అధికార వ్యామోహంతో ఐదు వర్ణాల ప్రజలతో దోచుకుంటుందని, ఇది 'దోపిడీ దొంగల' ప్రజాస్వామం అని, 'నిర్లజ్జ'గా వ్యవహరిస్తుందని, 'బుద్ధిహీనుల' ప్రజాస్వామ్యమంటూ అసభ్య పదజాలం ఉపయోగించాడు కవి.

మాదిగలు పూర్వం నుండి చెప్పులు కుట్టి జీవనం సాగించారని, ఆ చెప్పులు పాదాలకు రక్షణ కవచంలాగా ఉన్నాయని సి. నారాయణ రెడ్డి 'చెప్పులు ఎదురు తిరుగుతాయ్' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"నెత్తురోడుస్తూ వేళ్లాడే తోళ్లం మేము

ఏ మురికి గుంటలోనో కలిసిపోవలసిన

చచ్చుపుచ్చు బతుకులు మావి

కొత్త జన్మ యెత్తి

మీ పాదాలకు కవచాలమయ్యాం

మీ అరికాళ్లు కందిపోకుండా

రొమ్ముల మీద మోసే తల్లులమయ్యాం

కరిచే చలిలో కాల్చే ఎండలో

[33] సర్పయాగం. ఇనాక్. కొలకలూరి. పుట: 22, 23.

మిమ్మల్ని అంటిపెట్టుకు తిరిగాం
మా చావుకంపు తొలిగించి
జీవకళ తొణికిసలాడించి
మమ్మల్ని మీ చేతుల్లో పెట్టిన
మా ప్రాణ దాతలను రూపశిల్పులను
"చెప్పుతో కొడతా నా కొడకా" అని
నోరూ చెయ్యీ పారేసుకుంటే
ఎగిరి తంతాం జాగ్రత్త
అప్పుడైనా మీకు తెలుస్తుంది
ఒదిగి వుండే అడుగు జీవులు
తిరగబడితే తీవ్రశక్తులని"[34]

పూర్వం నుండి మాదిగలు చెప్పుల గుట్టి జీవించారని. ఆ చెప్పులు మన పాదాలకు రక్షణ కవచంలాగా ఉన్నాయని కవి పేర్కొన్నాడు. ఇంతమేలు చేసిన మాదిగలను మీ ఇష్టం వచ్చినట్లు 'చెప్పుతో కొడతా' లాంటి పదాలతో దూషిస్తే తగదని హెచ్చరించాడు. మాదిగలను దూషిస్తే 'ఎగిరి తంతా' అని కటువైన పదజాలంతో బదులిచ్చాడు. బహుజన కులాలవారిని అగ్రకుల ఆధిపత్య ప్రజలు జనవ్యవహారంలో నిత్యం అసభ్య పదజాలంతో దూషిస్తూనే ఉంటారనేది గమనార్హం. బహుజన కవిత్వంలో అగ్రకులస్తులు వాడే అసభ్య పదజాలం కూడా కనిపిస్తుంది.

సంతు రవిదాసు చమార్ కులంలో పుట్టినప్పటికీ, ఆధ్యాత్మిక ఆధిపత్య భావజాల సంకెళ్లకు దూరంగా బ్రతికి చూపించాడని గుడిపల్లి నిరంజన్ 'ఎరుక' అనే దీర్ఘ కవితలో ఇలా పేర్కొన్నాడు.

"మానవ ధర్మమే మాదిగ ధర్మమని
ఏకనాదం మోతై మోగిందు.
అడుగు కులాల పాదాలకు అచ్చులు కోసి
ఆత్మన్యూనతను పడగొట్టిందు!
అంతరాలొదిలి నిరంతరం

[34] కువ్వ. నారాయణ రెడ్డి, సి. పుట: 136.

చైతన్య బహుజనశీలురు కమ్మన్నాడు.
నీలో సచ్చుబడిన జ్ఞాననాడులకు
నిప్పుపెట్టిండు.
రాజువు నీవేనని
నీ నరాలకు కరెంటద్దిండు.
నీవే అన్నింటిలో గొప్పోడివని
సచ్చుబడిన నీ శుక్రకణాలకు
సిచ్చుబుడ్డులను చూయించిండు!"[35]

సంతు రవిదాసు చమార్ కులానికి చెందినవాడు అయినప్పటికీ, ఆధ్యాత్మిక వైపు నడిచి చూపించాడు. ఆయన జీవించిన కాలంలో ఎందరో రాజులు, రాణులు సైతం తన మార్గంలో నడిచేలా చేశాడు. దేశం నలుమూలల నుండి రవిదాస్‌కు భక్తులు ఉన్నారు. రవిదాస్ మార్గంలో బహుజన కులాలు చైతన్యవంతులు కావాలని పిలుపునిస్తూ 'సచ్చుబడిన నీ శుక్రకణాలకు / సిచ్చుబుడ్డులను చూయించాడు' వంటి పదజాలాన్ని కవితలో పేర్కొన్నాడు.

స్త్రీలపై హత్యలు, దాడులు, హింసలు జరుగని క్షణమంటూ ఉండదంటే అతిశయోక్తి కాదు. రక్షణలేని స్త్రీ జీవితం గురించి తమ్మెర రాధిక 'భయం లేని బ్రతుకు కోసం' అనే కవితలో ఇలా పేర్కొంది.

"నిర్భయ దేశంలో
తల దాచుకునేందుకు మనకు ఆచ్ఛాదన లేదు
బ్రతుకు పోరాటంలో మన అంతిమ దినాలకు
వాళ్ళే విధిస్తారు డెడ్లైన్!
అత్యాచారం.. హత్యలు.. కిడ్నాప్.. లతో..
అమ్మ ఒళ్లో.. నాన్న మెళ్లో గారాలుపోయే నిర్భయసోయగం
ఒంటరిగా చిక్కినపుడు
రక్తపు చారికలతో, పగిలిన బుగ్గలతో
చిరిగిన గుడ్డలతో – ఎవరు చేసారో

[35] ఎరుక. నిరంజన్. గుడిపల్లి. పుట. 74.

హత్యాచారం!

............................................

మృగాళ్ళతో కలిసి జీవించే దౌర్భాగ్యత

అంతరించాలని ప్రయత్నిద్దాం

ఎలా అంటే

స్త్రీల ఎముకల నుంచి సృష్టించిన వీర్యకణాల్లో 'ఎక్స్'

క్రోమోజోములే వుంటాయట!

'వై' కలిసే అవకాశం వద్దు అనుకుంటే

ఆడపిల్లలు మాత్రమే పుడతారట!

ఇలాంటి అద్భుత ప్రపంచం కోసం

పసిపిల్లలతో సహా ప్రయోగాలు చేద్దాం!!!"[36]

ప్రతిక్షణం కూడా భయంతో బిక్కుబిక్కుమని జీవిస్తున్న స్త్రీలను ఉద్దేశించి పురుష ప్రపంచంలేని దేశం కావాలని పేర్కొంది రచయిత. అందుకు గాను 'స్త్రీల ఎముకల నుంచి సృష్టించిన వీర్యకణాల్లో 'ఎక్స్'/ క్రోమోజోములే వుంటాయట!/'వై' కలిసే అవకాశం వద్దు అనుకుంటే/ ఆడపిల్లలు మాత్రమే పుడతారట!' అంటూ పురుషులే లేని దేశమంటూ ఉంటే అప్పుడు స్త్రీ భయపడకుండా బ్రతుకొచ్చనే కోణంలో 'వీర్యకణాల్లో 'ఎక్స్', క్రోమోజోములనే పదాల ప్రయోగాలు చేసింది కవయిత్రి.

బహుజన కవిత్వంలో తిట్లప్రయోగం ఎక్కువనే విమర్శ కూడా ఉంది. తిట్లు ఎక్కువగానే ఉన్నాయి అందుకు కారణం అగ్రకుల ఆధిపత్య భావజాలమే. జన వ్యవహారంలో వారుకూడా బహుజన కులాలను దూషించడం, అవమానించడం, దాడులు, హత్యలకు పాల్పడడం వంటి కారణాలే బహుజన కలాల తిట్లకు భీజాలనే విషయం గమనార్హం.

### 4.7.1 మాండలిక పదాలు

బహుజన కులాలవారి జీవన విధానంలో భాగంగా, వృత్తిపరంగా వారికంటూ ప్రత్యేకమైన పదాలు ఎన్నో వాడుకలో ఉన్నాయి. వనపట్ల సుబ్బయ్య 'ఉరిపోసుకున్న చెట్టు' అనే కవితలో వృత్తి మాండలిక పద ప్రయోగం చేశాడు.

"కొమ్మలు పెరిగి కండ్లు మండి

[36] ఉద్విగ్న. రజిత, అనిశెట్టి(సంపా). పుట: 29, 30.

కమల కత్తులతో చెలిగిన
రెక్కలు తెగిన పక్షినైనా
మేకల ఆకలికి
కపిస్కడంతా అండైతానని అనుకున్న"[37]

తుమ్మ, వేప వంటి ఆకులను మేకలకు ఆహారంగా వేస్తారు. ఆ చెట్ల కొమ్మలను తెంచడానికి 'కమల కత్తుల'ను ఉపయోగిస్తారు. కొమ్మలకు ఉన్న ఆకులను తెంచడాన్ని 'చెలగడం' అంటారు. కొంచెం అనే అర్థంలో 'కపిస్కడంతా' అనే మాండలిక పదాన్ని కవి ఉపయోగించాడు.

వ్యవసాయం పదాలను పులికొండ సుబ్బాచారి 'బాడిశ మొక్కబోయింది' అనే కవితలో కుల వ్యవసాయ మాండలిక పదాలు ఇలా పేర్కొన్నాడు.

"ఒక జడ్డిగం చేసిన చేయి
ఒక నాగలి చెక్కిన చేయి
దంతె, గుంటక, గొర్రు, కాడిమాను,
బండి చక్రాలు, పందిరిమంచాలు
కార్నీసు దూలాలు తీర్చిన మేజాలు
అన్నింటిపైన స్వేద స్పర్శను పేర్చిన చేయి
ఇంటినిండా కంటి నిండా
కళను కుమ్మరించిన చేయి
ఊరి ఇండ్లన్నింటినీ చుట్టి వచ్చిందా
ఏడాది మేరలు ఏ ఏట్లో గలిసినయ్యో
అరచేతి చెమట ఆరలేదు
పట్టుకున్న గంప నిండలేదు"[38]

ఈ కవితలో వ్యవసాయానికి సంబంధించిన అనేక పనిముట్లను పేర్కొన్నాడు. జడ్డిగం, నాగలి, దంతె, గుంటక, గొర్రు, కాడి మాను, బండిచక్రాలు వంటి పద ప్రయోగాలు బహుజన కవిత్వంలో ఎక్కువ కనిపిస్తాయి.

[37] కుర్చీ. సుబ్బయ్య, వనపట్ల. పుట: 41.

[38] బాడిశ మొక్కబోయింది. సుబ్బాచారి, పులికొండ. పుట: 19.

కొమ్ము సుధాకర్ 'నా మిక్కొమ్ములో నీ కొవ్వు కరగబోస్తా' అనే కవితలో గొడ్డుకూరకు సంబంధించిన మాండలిక పదాలు పేర్కొన్నాడు.

"గొడ్డును పడేసి
గోరుతో గొంతును తప్పించి
నేనుగబ్బాసన గాన్నై,
గదరోన్నై, తోల్లోన్నై
తొండాలు గుట్టినోన్ని
మాదిగ మాన్యం నాపేరిట
మతలబులన్నీ నీ చేతిలో
ఈ భూమికి కాపలాధారునై
నేను కళ్ళమలికితే
నన్ను నీ చేతిల ఒరిసెల రాయిని జేస్తివి గదరా!
దళారిపై దారిదోపిడి కారివై
నీ గడీలోని మట్టి గూనలు నింపుకుని
నన్ను నిత్య దరిద్రున్ని జేస్తివిగదరా!
నీ దగాకోరు తనం ఇక ముగిస్తా
నామురికి గోలెంలో నీతోలు నానుస్తా
నా మిక్కొమ్ములో నీ కొవ్వు కరగబోస్తా..."[39]

మాదిగలు ఎద్దుకూర చేసేటప్పుడు వాడే మాండలిక పద ప్రయోగాలు ఈ కవితలో ఉన్నాయి. గొడ్డు, తోలు, తొండాలు, కళ్ళుమలకడం, గూనలు, గోలెం, మిక్కొమ్ము వంటి మాండలిక ప్రయోగాలు కవి ప్రయోగించాడు.

వేముల ఎల్లయ్య కవితలలో మాండలిక ప్రయోగాలు ఎక్కువగా కనిపిస్తాయి. బహుజనుల జీవన విధానంలో ఉన్న పద ప్రయోగాలన్నీ ఎల్లయ్య కవిత్వంలో దర్శనమిస్తాయని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి ఉండదు. 'రండీ' అనే కవితలో మండలిక పదాలకు అందాన్ని చేకూర్చిండు.

"ఇంటింటికి తిర్గి గోడ దుంకులై కూసుని

[39] ఉగ్గం. సుధాకర్, కొమ్ము. పుట: 5.

కుషి మీది తల్పుగొల్లెం లిర్కి
ఇంగెటు దిర్గుదుల్లని మూల్గవట్టే...
అచ్చు ముద్దెర దుకునాల్దిరిగి
అదమ్మ నాత్రిలు గొంతుమింగి
సిమ్మిన సీకటి రమ్మనని సోసి
కందిలి ఒత్తిపై గోర్కొళ్ళు వొడ్డినై
కద్పదాటిన అడ్డు కుంకుమబొట్టు
సిల్లి తొక్కెన అగ్గొల్లె మాగాది తట్టలు కొర్కిన మట్టి
నీతుల కొప్పులు పూడ్చె మాయకు కొదువుందా!
గీ భూమ్ల ఆడిది పెండ్లిజేసుకొని వొలిషన్ని నాత్రిలుపాసముండె."[40]

'కుషి' అంటే సంతోషం అనే అర్థంలో, 'కూసుని' అంటే కూర్చోవడం అనే అర్థంలో, 'అద్దమ నాతిరి' అంటే అర్థ రాత్రి  అనే అర్థంలో మాండలిక పదాల్ని కవి ఉపయోగించాడు. జయదీర్  తిరుమలరావు 'మచ్చల మై సాక్షి సాక్షిగా' అనే కవితలో.

"తాతా జాంబవుడు ఆదిశక్తి ఆసరాకోసం చేయి సాచాడు.
లందలో మాగిన చర్మం బిగిసే తాడై
పురిపెట్టడానికి తహతహలాడుతోంది
జమదగ్ని పరుశరాముళ్ళను ధిక్కరించిన
జాంబవుడే ఆడపడచు
ఎల్లమ్మ సాక్షిగా చెర్నాకోల అందుకొమ్మంటున్నది
ప్రతాపరుద్రుణ్ణి వణికించిన
మచ్చల మైసాచ్చి శాపం
కాకతీయ సామ్రాజ్యం సరిహద్దుల్ని నాకేసింది"[41]

ఈ కవితలో 'లందలో మాగిన చర్మం' అనే కుల మాండలికం ఉంది. ఎద్దు తోలును లందలో నానబెట్టి, అది బాగా మాగిన తర్వాత ఆ చర్మంతో చెప్పులను తయారు చేస్తారు.

---

[40] ముల్కి. ఎల్లయ్య, వేముల. పుట: 58.

[41] కువ్వ. రమేష్, దప్పోల్ల. పుట. 79.

'చెర్నాకోల' మాండలిక పద ప్రయోగం వ్యవసాయానికి సంబంధించినది. కట్టెకు తాడు కట్టి పశువులు కాయడానికి దీనిని ఉపయోగిస్తారు.

కృపాకర్ మాదిగ 'తెరతీయగ రాదా' అనే  కవితలో చెప్పులు కుట్టేటప్పుడు వాడే మాండలిక పదాలను పేర్కొన్నాడు.

"ఘంటా! గూటం గుర్తుకు రాదా?
ఎంకమ్మా! గోసంగి గోసని గొంతులోనే నొక్కమాకు
గోరంతటి తడి చేసుకోరా
చెప్పులు డప్పులు కొమ్ములు కాలెముంతలు
గూటం కత్తి అరె సెల్ల
పోగర పన్రాయి సూర్రాలు తోలు వారు
మా పనిముట్లు మా సంస్కృతి మియ్యేట్లవుతయ్?
మీ అకౌంట్లో ఏసుకుంది చాలు! చాలించండిక!
అయ్యోరే!
దిష్టి తగలకుండ చెప్పు యాలగట్టు
పనికత్తి తీసుకో
ఇదిగో! యీ కొవ్వు తడపల్ని ఆరెయ్
సియ్యల్ని పోగులేద్దాం సమానంగా పంచుదాం
పాయందుకో అడ్డమొస్తె పట్టదీద్దాం."[42]

చెప్పులు కుట్టేటప్పుడు గూటం, కత్తి, అరె, పన్రాయి, తోలు, కొవ్వు వంటి మాండలిక పద ప్రయోగాల్ని గురించి కవి పేర్కొన్నాడు.

లోహానికి సంబంధించిన పదాలను బెల్లి యాదయ్య 'లోహయజ్ఞం' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"ఆ గుడారం కింద
నిప్పుల తలగడ ఎప్పటికీ చల్లారదు
ఆ గువ్వల జంట పొగచూరిన కలల తోటల్లోకి
గబ్బిలాలే తప్ప సీతాకోకచిలుకలు ఎన్నటికీ రావు

[42] కువ్వ. రమేష్, డప్పోల్ల. పుట: 158.

రండి! రండి!
మొక్కపోయిన కొడవళ్లూ
మలిగిపోయిన ఈలపీటలూ
మొండికేసిన గడ్డపలుగులూ
పలకబారిన కుద్దాలములూ
బద్దెకట్లూ బండిరుసులూ
రోకలి పొన్నులూ రొట్టెల పెనాలూ
అప్పల మూకుళ్లూ అరిసెల బొచ్చెలూ”[43]

లోహానికి సంబంధించిన పదాలు కొడవళ్ళూ, ఈల పీటలూ, గడ్డపలుగులూ, బండిరుసులూ, పెనాలు, అరిసెల బొచ్చెలూ మొదలగు మాండలిక పదాలు కవి ప్రయోగించాడు.

## 4.7.2 అలంకారాలు

అలంకారాలు అనేవి రచనకు శోభను కలిగిస్తాయని చాలా మంది పండితులు, కవులు అభిప్రాయపడ్డారు. బహుజన కవిత్వంలో కూడా అలంకారాల ప్రయోగాలు ఎక్కువగానే కనిపిస్తాయి. బహుజన కవులు తమ రచనలో అలంకారిక ప్రయోగం ఏవిధంగా చేశారో చూద్దాం.

## 4.7.3 శబ్దాలంకారాలు

శబ్దాన్ని ప్రధానంగా చేసుకొని ప్రయోగింపబడిన అలంకారాలు శబ్దాలంకారాలు. బహుజన కవిత్వంలో ప్రయోగింపబడ్డ కొన్ని శబ్దాలంకారాల్ని ఇప్పుడు విశ్లేషించుకుందాం.

## 4.7.4 వృత్యానుప్రాస అలంకారం

ఒక హల్లు అనేక సార్లు పునరావృత్తం కావడాన్ని వృత్యానుప్రాస అలంకారం అంటారు.

కె. రాజు ‘కసితో... రగులుతున్న హృదయం’ అనే కవితలో ఈ అలంకారం పేర్కొన్నాడు.

“దమన నీతిని గోతి తీసి లోతులో పాతే దండొవుతామ్”[44]

---

[43] నేను గొర్రెల్ని కాస్తుంటాను. యాదయ్య, బెల్లి. పుట: 11.

[44] కువ్వ. రమేష్, డప్పోల్ల. పుట: 120.

పై వాక్యంలో 'త' అనే హల్లు అనేకసార్లు రావడం జరిగింది. అందుకే దీనిని వృత్యాను్రపాస అలంకారం అంటారు.

సి. కిరణ్ కుమార్ పేర్కొన్న 'మానసిక విధ్వంసమే' అనే కవితలో 'క' అనే హల్లు అనేక సార్లు ఉచ్చరించబడింది.

"కత్తుల కలయికకు కాలం చెల్లింది"[45]

కె.ప్రతాపరెడ్డి 'మేమంతా మనుషులం' అనే కవితలో 'ర' అనే హల్లు అనేకసార్లు వచ్చింది.

"రాయి రాయి రాపిడిలో రగులుతుంది జ్వాలా
రాను రాను మాలో రగులును విప్లవజ్వాలా"[46]

## 4.7.5 చేకానుప్రాస అలంకారం

రెండుగాని, అంతకంటే ఎక్కువ హల్లుల జంట అర్థ భేదంతో వెంటవెంటనే వచ్చినట్లయితే చేకానుప్రాస అలంకారం అంటారు.

ఎండ్లూరి సుధాకర్ 'వర్గీకరణ వ్యథ' అనే కవితలో ఈ అలంకారం గురించి ఇలా పేర్కొన్నాడు.

"ఈ పంతం పంతుళ్ళముందు ఏమయిందో కాని"[47]

## 4.7.6 లాటానుప్రాస అలంకారం

రెండుకానీ, అంతకంటే ఎక్కువగానే హల్లుల జంట తాత్పర్య భేదంతో వెంటవెంటనే రావడాన్ని లాటానుప్రాస అలంకారం అంటారు.

తుల్లిమల్లి విల్సన్ సుధాకర్ 'బతుకొక ఎర్రదీపం' అనే కవితలో ఈ అలంకారం పేర్కొన్నారు.

"పోను పోను కీర్తి కిరీటాల కోసం
రాసి రాసి రంపాన పెడుతుంటాం...."[48]

పై రెండు వాక్యాలలో 'పోను పోను', 'రాసి రాసి' అనే హల్లుల జంట తాత్పర్య భేదంతో కవి ప్రయోగించాడు.

చింతం ప్రవీణ్ కుమార్ 'వాట్ ఈజ్ అట్రాసిటీ' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

---

45 అక్షర జాబిలి. కిరణ్ కుమార్, సి. పుట: 19.

46 దళిత సాహిత్య నేపథ్యం. సత్యనారాయణ, ఎస్వీ. పుట: 65.

47 కువ్వ. రమేష్, డప్పోల్ల. పుట: 53.

48 మాకు ఒక భాష కావాలి. విల్సన్ సుధాకర్, తుల్లిమల్లి. పుట: 58.

"మీ వేల వేల సంతోషాల్లో

మీ వేల వేల ఉషారు నిశాలల్లో"[49]

పై రెండు వాక్యాలలో కూడా 'వేల వేల', అనే జంట పదాలు తాత్పర్య భేదంతో కూడిన జంటపదాలు.

### 4.7.7 అంత్యానుప్రాస అలంకారం

వాక్యం కానీ, పాదం కానీ చివరలో ఒకే హల్లు లేదా ఒకే పదం. వచ్చినట్లైతే అంత్యానుప్రాస అలంకారం అంటారు.

బెల్లి యాదయ్య 'లోహయజ్ఞం' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"మొక్కవోయిన కొడవళ్లూ

మలిగిపోయిన ఈలపీటలూ

మొండికేసిన గడ్డపలుగులూ

పలకబారిన కుద్దాలములూ

బద్దెకట్లూ బండిరుసులూ

రోకలి పొన్నులూ రొట్టెల పెనాలూ

అప్పల మూకుళ్లూ అరిసెల బొచ్చెలూ"[50]

పై కవితలో ప్రతి వాక్యములో చివర 'లూ' అనే హల్లు రావడం జరిగింది.

షాజహాన 'హునర్' అనే కవితలో అంత్యానుప్రాస అలంకారాన్ని ఇలా పేర్కొన్నారు.

"మాకిప్పుడు అవమానాల్లేని బాల్యం కావాలి

ఆకలిదప్పులు తీరే భరోసా కావాలి

మేము డాక్టర్లు ఇంజనీర్లు కావాలి

ఐఏఎస్లు ఐపిఎస్లు కావాలి

మాకిప్పుడు కొత్తజీవనోపాధులు కావాలి"[51]

పై కవితలో ప్రతి వాక్యములో చివర 'లి' అనే హల్లు పునరుతం అయ్యింది.

[49] సమూహం. ప్రవీణ్ కుమార్, చింతం(సంపా). పుట: 101.

[50] నేను గొర్రెల్ని కాస్తుంటాను. యాదయ్య, బెల్లి. పుట: 11.

[51] దర్జీ. షాజహానా. పుట: 36.

### 4.7.8 యమకాలంకారం

అర్థభేదం గలిగిన అక్షరాల జంట మరల మరల ప్రయోగించినట్లైతే అది యమకాలంకారం అవుతుంది. ఎండ్లూరి సుధాకర్ 'వర్గీకరణ వ్యథ' అనే కవితలో ఈ యమకాలంకారం గురించి ఇలా పేర్కొన్నారు.

"ఒక గోసంగి గోస విన్నారా?
ఎడారిలాంటి కుల బిడారులో
ఒక గొడారిని కలుపుకున్నారా?"[52]

'గోసంగి', 'గోస' అనే పదాలలో గోసంగిలో ఉన్న గోస అనగా కులం పేరు. మరోపదం గోస అనగా బాధ అనే అర్థం స్ఫురిస్తుంది.

శిఖామణి 'క్షమాపణ' అనే కవితలో కూడా యమకాలంకారం పేర్కొన్నాడు.

"కారంచేడు కారం రోకళ్ల గురించి
నీరు కొండ నిప్పు గురించీ
ముమ్మాటికీ కవితలల్లలేను
అంతర్జాతీయ కవినైన నేను"[53]

పై కవితలో 'కారం చెడు'లోని 'కారం' ఊరుపేరు, తరువాత ఉన్న 'కారం' అనేది కోపానికి ప్రతీకగా వాడాడు. తర్వాత ఉన్న 'కవిత' అనే పదానికి అర్థం సాహిత్య ప్రక్రియ అయితే 'కవి' అనగా కవిత్వం రాసే వ్యక్తిని సూచిస్తుంది. వేరు వేరు అర్థాలు ఉన్న అక్షరాలు మరలా మరలా రావడం వల్ల యమకాలంకారం అయ్యింది..

### 4.7.9 అర్థాలంకారాలు

అర్థాన్ని ప్రధానంగా చేసుకొని ప్రయోగించబడిన అలంకారాలను అర్థాలంకారాలు అని అంటారు. ఇవి చక్కటి శిల్ప చాతుర్యంతో దళితవాద కవిత్వంలో ప్రయోగించబడ్డాయి.

### 4.7.10 ఉపమాలంకారం

ఉపమేయానికి, ఉపమానానికి చక్కని పోలిక చెప్పినట్లైతే అది ఉపమాలంకారం అవుతుంది. ఇందులో ఉపమేయం, ఉపమానం, ఉపమావాచకం, సమానధర్మం అనే లక్షణాలు ఉండాలి.

---

[52] కువ్వ. రమేష్. డప్పోల్ల. పుట: 54

[53] చూపుడువేలు పాడే పాట. శిఖామణి. పుట: 53.

జిలుకర శ్రీనివాస్ 'రోహితా.. నీవు రోదించకు!' అనే కవితలో ఉపమాలంకారానని ఇలా ప్రయోగించాడు.

"అనకొండ శరీరంలా వొంపులు తిరిగిన ఆ నల్లని తారురోడ్డు"

ఉపమేయం: తారురోడ్డు

ఉపమానం: అనకొండ

ఉపమావాచకం: లా

సమానధర్మం: వొంపులు తిరిగి నల్లగా ఉండడం

పై లక్షణాలు ఉన్నందున ఈ వాక్యం ఉపమాలంకారం అయ్యింది.

శిఖామణి 'రొట్టెలాంటి మనిషి' అనే కవితలో ఉపమాలంకారం పేర్కొన్నాడు.

"ముడుచుకు పడుకున్న
పెంపుడు కుక్కలాంటి అలిగిన కోడలూ"[54]

ఉపమేయం: కోడలు

ఉపమానం: పెంపుడు కుక్క

ఉపమావాచకం: లాంటి

సమానధర్మం: ముడుచుకు పడుకోవడం

పై లక్షణాలు ఉన్నందున ఈ వాక్యం ఉపమాలంకారం అయ్యింది.

## 4.7.11 రూపకాలంకారం

ఉపమేయానికి, ఉపమానానికి అభేదం చెప్పినట్లైతే దానిని రూపకాలంకారం అంటారు.

బహుజన కవులు పేర్కొన్న రూపకాలంకారానికి చెందిన వాటిని ఇలా పేర్కొన్నారు.

"ఉదయ పుష్పం"[55]

"ఆయుధాక్షరం"[56]

"విషపు కోరలను"[57]

[54] ఒక మాట చెప్పి వెళ్లు. శిఖామణి. పుట: 6.

[55] గాజునది. శిలాలోలిత. పుట: 75.

[56] తడిఆరని దు:ఖం. విజయ, బండారు. పుట: 67.

[57] తడిఆరని దు:ఖం. విజయ, బండారు. పుట: 68.

"జిత్తుల కత్తులు"[58]

"జ్ఞానాక్షరాలు"[59]

"దుఃఖాగ్ని"[60]

"కన్నీటి వరద"[61]

"పాటల కాగడాల్ని"[62]

పైన పేర్కొన్న అలంకారాలన్నీ కూడా ఉపమేయానికి, ఉపమానానికి అభేదం లేకుండా పేర్కొనడం జరిగింది. ఇవన్నీ కూడా రూపకాలంకారాలు.

## 4.7.12 ఉత్ప్రేక్ష అలంకారం

ఉపమేయాన్ని ఉపమానంగా ఊహించబడడాన్ని ఉత్ప్రేక్షాలంకారం అంటారు. చిత్రా రాజేష్ కన్నా 'బానిసకొక బానిస' అనే కవితలో ఇలా వర్ణించాడు.

"ఏ రాయైతేనేం తల పగుల గొట్టుకోవడానికి
అన్నట్టు
ఏ పార్టీ అయితేనేం భావ దాస్యంలో ముంచడానికి"[63]

మొదటి వాక్యంలోని ఉపమేయమును, రెండవ వాక్యంలోని ఉపమనముతో ఊహించడం జరిగింది. కావున ఇది ఉత్ప్రేక్ష అలంకారం అయ్యింది.

## 4.7.13 స్వభావోక్తి అలంకారం

జాతి, గుణ, క్రియాదుల చేత వస్తువు స్వభావాన్ని ఉన్నది ఉన్నట్లుగా వర్ణించబడినట్లైతే అది స్వభావోక్తి అలంకారం అవుతుంది.

బంగారంలో రకరకాల నగలను తయారు చేసేవారి జీవనాన్ని కటుకోఝ్వల రమేష్ ఇలా వర్ణించాడు.

"పొద్దున్నే పట్టెడు చప్పుడు
మా బతుకుల్ని తట్టిలేపేది

---

58 వెన్నెల కొలిమి. శ్రీధర్, గాజుల. పుట: 43.

59 తత్వ. శ్రీనివాస్. జిలుకర, పుట: 38.

60 తత్వ. శ్రీనివాస్, జిలుకర. పుట: 38.

61 తత్వ. శ్రీనివాస్, జిలుకర. పుట: 38.

62 కాలిబాట. ఉదయమిత్ర. పుట: 66.

63 సమూహం. ప్రవీణ్ కుమార్, చింతం. పుట: 32.

పలుగు రాళ్ళతో పట్టెడ సానబెట్టి
పని మొదలెట్టేవాడు నాయిన
ఊపిరి గొట్టంతో ఊదీ ఊదీ
నాయిన కళ్లు రెండూ..
కొలిమిలోని నిప్పు రవ్వలయ్యేవి
కడుపులో ఆకళ్ళు
సెగలు సెగలుగా రగిలినా
నాయిన పనిలోనే మునిగిపోయేవాడు
సిరాకు మంటకు
మొఖమంతా ఎర్రబడ్డా
పుస్తల తాడును పేనీ.. పేనీ...
పట్టీలకు గజ్జల్ని అతికీ అతికీ..
అస్తమిస్తున్న సూర్యుడయ్యేవాడు"[64]

బంగారు ఆభరణాలు తయారు చేసేవారి స్వభావాన్ని పై కవితలో వర్ణించబడింది. కావున ఇది స్వభావోక్తి అలంకారం అవుతుంది.

తెల్లవారు జాము వర్ణనను శిఖామణి 'పొయ్యి రాజేస్తున్న అమ్మ' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"మా అమ్మ పొయ్యి రాజేస్తోంది
చంద్రుడు
పడమటి కొండల్లో గుంకకపోయినా
సూర్యుడు
తూర్పు కనుమల్లో కనువిచ్చకపోయినా
మా ఊరి కోరాటి ఆదినారాయణగారి కోడిపుంజు
మూడో ఝామున కొక్కురొక్కొక్కో
అని కూయకపోయినా
ఎలాగో ఒకలాగ

[64] సమూహం. ప్రవీణ్ కుమార్, చింతం. పుట: 42.

మా వా తెల్లవారుద్ది
కానీ మా అమ్మ చీకటి తొలినే లేచి
పొయ్యి రాజెయ్యకపోతే
మా బతుకులు తెల్లారవుగాక తెల్లారవు గాక తెల్లారవు"[65]

పై కవితలో కోడికూతతో అమ్మ లేచి అన్ని పనులు చేసి, తరువాత ప్రపంచాన్ని మేల్కొలుపుతుందని కవి వర్ణించాడు.

## 4.7.14 అనన్వయాలంకారం

ఒకే వస్తువు ఉపమానమును ఉపమేయమును అయినచో అది అనన్వయాలంకారం అవుతుంది.

చిత్రా రాజేష్ ఖన్నా 'ఒక యుద్ధం చేయాలే' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"ముల్లును ముల్లుతోనే తియ్యమన్నరు
వజ్రాన్ని వజ్రంతోనే కొయ్యమన్నరు"[66]

ముల్లును ముల్లుతో పోల్చడం, వజ్రాన్ని వజ్రంతో పోల్చడంలో ఉపమేయ, ఉపమాన ధర్మాలు పోల్చడం జరిగింది. కావున వీటిని అనన్వయ అలంకారం అంటారు.

## 4.7.15 సామెతలు

ప్రజల జీవితానుభవం నుండి పుట్టినవి సామెతలు. సామెత అనే మాట 'సామ్యత' అనే పదంనుండి వచ్చింది. సంక్షిప్తంగా ఉండే సామెత భాషాసౌందర్యాన్ని, అనుభవసారాన్ని, ఉపదేశాన్ని, హాస్య చతురతను కలిగి ఉంటుంది. సామెతలు సరళంగా ఉండి ఆ భాష మాట్లాడే ప్రజల సంస్కృతులను, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయి.

సామెతలు ఉపయోగించి సాగిపోయే సంభాషణగానీ, ఉపన్యాసం గానీ ఎదుటి వారిని ఇట్టే ఆకట్టుకుంటుంది. సాహిత్య ప్రక్రియల్లో వీటి వాడకం భాషా పుష్టిని కలిగిస్తుంది. వచన కవిత్వంలో అందునా బహుజన కవిత్వంలో కవులు సామెతల్ని ఎలా వినియోగించుకున్నారో పరిశీలిద్దాం.

కొండ్రు బ్రహ్మం 'మేమే పాలించుకుంటాం' అనే కవితలో.

"చాకలి మంగలి పొత్తు

---

[65] చూపుడువేలు పాడే పాట. శిఖామణి. పుట: 160.

[66] సమూహం. ప్రవీణ్ కుమార్, చింతం. పుట: 91.

ఇంటికి దాని ఇత్తు అనే పిచ్చి సామెతలతో

మా ఐక్యతను దెబ్బతీస్తిరి

ఇగ రాజ్యమెట్లస్తది?"[67]

ఈ కవితలో బహుజన కులాలు ఒక్కటి కాకుండా ఆధిపత్య కులాలవారు కుట్రలు చేశారని పేర్కొన్నాడు. 'చాకలి మంగలి పొత్తు/ఇంటికి దాని ఇత్తు' వంటి సామెతలతో బహుజన కులాల మధ్య గొడవలు పెట్టారని కవి పేర్కొన్నాడు.

ఆంగడిభాగ్య 'చదువుకొన్న సావిత్రి భాయిలం' అనే కవితలో.

"సర్వసంగ పరిత్యాగి ఐన సన్యాసులకు

చాకలి ఆడబిడ్డతో ఏం పని?

మడిలేని జీవితాలు

మైల చేస్తే పోయేదేముందనే చులకన తప్పు!"[68]

పై కవితలో 'మడిలేని జీవితాలు మైల చేస్తే పోయేదేముందనే చులకన తప్పు!' అనే సామెతను కవయిత్రి  పేర్కొన్నది. బట్టలు ఉతకడానికి వెళ్లిన ఆడపడచుల జీవితాలను నాశనం చేయాలని చూసే అగ్రకుల దుర్మార్గపు ఆలోచనను సామెత రూపంలో వ్యక్తం చేసింది.

పొన్నాల  బాలయ్య గారు 'తస్సల కూర' అనే కవితలో.

"బతుకును కుక్కలు చింపిన ఇత్తారిజేసి

తీర్పాటంగా గద్దెమీద గూసున్న పరాన్న భుక్కు

మా నేల మీదె మమ్ముల ఉప్పుపాతరేసె కుట్రలు"[69]

అగ్రకుల పాలకులు బహుజన కులాలను కుక్కలు చింపిన ఇత్తారిజేసి అన్యాయం చేస్తున్నారన్నా కోణంలో ఈ సామెతను ప్రయోగించాడు కవి.

భూతం ముత్యాలు 'కర్వు' అనే కవితలో.

"కర్వు కోత, అర్వు మోత, ఆకలి కేకలు

ఆగలేక ఏగలేక డొక్కెండిన మానవ దేహాలు

---

[67] సమూహం. ప్రవీణ్ కుమార్, చింతం. పుట: 34.

[68] సమూహం. ప్రవీణ్ కుమార్, చింతం. పుట: 53.

[69] మిగ్గు. బాలయ్య, పొన్నాల. పుట: 32.

అడ్డికి పావుశేరులెక్క అమ్ముడు పోతున్నయ్"[70]

బహుజన ప్రజలు అమ్ముడు పోవడానికి గల కారణాలు చెప్తు ఈ సామెత ప్రయోగించాడు కవి.

డి. నటరాజు 'నాగజాతి గుండె చప్పుడు' అనే కవితలో.

"..........కంసాలివాడు
కుక్క పియ్యి కన్న ఏడు వీసాలు తక్కువ అన్నారు
విశ్వకర్మ బంగారం కొలిస్తే మీరు
కుక్క పియ్యి కొలుస్తారని లోకానికి యింకా తెలియలేదు"[71]

అగ్రకుల ఆధిపత్య కులాలవారు బహుజన కులాలవారిని తక్కువ చేసి అవమానించేవారని కవి పేర్కొన్నాడు. అందులో భాగంగానే కంసాలివాడు కుక్క పియ్యి కన్న ఏడు వీసాలు తక్కువ అన్నారనే సామెతను పేర్కొన్నాడు.

## 4.7.16 జాతీయాలు

ఒక జాతి ప్రజలు ఒక భావాన్ని ప్రకటించడంలో వ్యక్తం చేసే భాషాపరమైన విలక్షణతను జాతీయం అంటారు. దీన్నే పలుకుబడి అని కూడా వ్యవహరిస్తారు. ఆంగ్లంలో 'జాతీయం' అనే పదానికి 'Idiom' అనే పదాన్ని వాడుతున్నాం. పైకి ఒక అర్థం కనిపించి లోన ఇంకో భావం ఉండడం జాతీయం యొక్క ప్రత్యేకత. బహుజన కవిత్వంలో అక్కడక్కడా కనిపించే జాతీయాలు కవితకు నిండుదనాన్ని చేకూరుస్తున్నాయి.

భండారు విజయ 'వాడికి ఒళ్లంతా....' అనే కవితలో.

"ముళ్లపొదలు, రాళ్లకుప్పలు
దుర్గంధ భూయిష్టమైన సందులైనా, ఫరవాలేదు
ఒంటరి ఆడవాసన వస్తే చాలు
వాడి అంగం ఉరుముతుంది
పండు వెన్నెలలు, పట్టు పరుపులు,
మల్లెల పరిమళాలతో పిశాచాలకు పనిలేదు
వరస, వాయిలు, ముసలి, ముతక భావనలు

---

[70] దుగిలి. ముత్యాలు, భూతం. పుట: 45.

[71] బహుజన శాసనం. నటరాజ్, డి. పుట: 154.

వాడి పుచ్చిపోయిన అంగానికి ఎలా తెలుస్తాయి?"[72]

ఇక్కడ ముళ్లపొదలు, రాళ్ల కుప్పలు అనేవి మనుషులు సంచరించడానికి ఇబ్బంది కలిగించేవిగా అర్థం స్ఫురిస్తుంది. కామవాంఛ కలిగినవారు సైతం అమ్మాయిల జీవితాలకు ఆటంకం కలిగిస్తారనే భావనతో ఈ జాతీయాన్ని కవయిత్రి పేర్కొన్నది.

జిలుకర శ్రీనివాస్ 'బంగారు తల్లి!' అనే కవితలో కడుపుకోత అనే జాతీయాన్ని వాడాడు.

"బంగారు తల్లీ!
మా కోసం
ఆకలిని మరిచిపోతివి
మాకోసం
అవమానం సహిస్తివి
మా కోసం
కడుపు కోతను భరిస్తివి
నీ ప్రేమ ముందు
ఏ కన్నతల్లి పేగుబంధమూ నిలబడదు
నీ ఎత్తైన ఆత్మగౌరవం ముందు
ఏ ఎవరెస్టూ శిఖరమూ కొరగాదు
అమ్మా రమాబాయీ!
నీ త్యాగాలు తలుచుకున్నపుడల్లా
నాలో కన్నీటి చెరువులు పొడుస్తాయి"[73]

రమాబాయి తన కూతురు ఆరోగ్యం కోసం దాచుకొన్న డబ్బులు, తప్పని పరిస్థితులల్లో అంబేద్కర్ చదువుకోసం పంపించడం జరిగింది. తదనంతరం రమాబాయి కూతురు చనిపోయింది. భారతదేశంలోని పేదల బతుకులు మార్చడానికి చదువుకుంటున్న అంబేద్కర్ కోసం డబ్బులు పంపించగా తన కూతురును పోగొట్టుకున్నది. ఇలాంటి సందర్భంలో కవి

---

[72] తడి ఆరని దు:ఖం. విజయ, భండారు. పుట: 119.

[73] తత్వ. శ్రీనివాస్. జిలుకర, పుట: 77.

కడుపుకోత, పేగుబంధం, కన్నీటి చెరువులు అనే జాతీయాలు చెపుతూ రమాబాయి కన్నీటి స్థితిని పేర్కొన్నాడు.

భండారు విజయ 'సర్వాయి పాపన్న' అనే కవితలో.

"బడుగు ప్రజల ఆరాధ్యుడా
ఓ సర్వాయి పాపన్న
నీవు బహుజన చైతన్యానికి స్ఫూర్తివి
తెలంగాణ వీరోచిత పోరాటానివి
ఖిలాషాపూర్ ముద్దుబిడ్డవు
జమిందార్ల గుండెల్లో రైళ్లను పరుగెత్తించిన వాడవు
గడీల్లో ఖైదీలను ఏకతాటిపై తెచ్చిన నాయకుడవు
ఏ రాజకీయ వారసత్వం లేకపోయినా
గోల్కొండ కోటను పాలించిన రారాజువు
సామాన్య గౌడ కుటుంబంలో పుట్టి
ఎవరి వృత్తి వారు స్వేచ్ఛగా చేసుకునేందుకు
దారులేసిన ఛత్రపతివి"[74]

ఇక్కడ కవయిత్రి 'గుండెల్లో రైళ్ళ'ను పరిగెత్తించిన వాడవు అనే జాతీయాన్ని ఉపయోగించింది. ప్రజల్ని వేధిస్తున్న జమీందారులకు సర్వాయి పాపన్న భయం కలిగేలా ఎదిరించాడని అర్థం ఇందులో ఉంది.

శిఖామణి 'మండేలా! ఓ మండేలా!!' అనే కవితలో.

"సూర్యుడికి వయసేమిటి
కిరణాలకు కొలతేమిటి
మండేలా! ఓ మండేలా!!
నల్లజాతి కోపోద్రిక్త
రక్త పారావారానివి
నువ్వు స్వేచ్ఛా గళాన్ని నొక్కిపట్టిన
శ్వేత జాత్యహంకారపు కబంధహస్తాల్ని

[74] తడి ఆరని దు:ఖం. విజయ, భండారు. పుట: 115.

ధ్వంసం చేసి ఎగిసి వచ్చిన

ఝంఝానిల ప్రభంజనా నిశ్వాసానివి”[75]

పై కవితలో ‘కబంద హస్తాల్ని’ అనే జాతీయ పదం ఉంది. శ్వేత జాతులవారి బంధనలో చాలాకాలం నల్లజాతి ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఆ బంధనాల నుండి నల్లజాతి ప్రజలను విముక్తుల్ని చేయడానికి మండేల పోరాటం చేశాడు. అందుకే కవి ‘కబందహస్తాల్ని’ ధ్వంసం చేసిన అనే జాతీయాన్ని వాడాడు.

ఆంగోత్ వెంకట్ పవార్ ‘నిర్వాసితులం’ అనే కవితలో.

“ఏడాదికేడాది, నిండా ముంచే

పొలాలతో, పంచుకున్న మమతల్ని

ఇడువలే

ఇప్పుడే.... మో...!

సర్వపరిత్యాగియైన నన్ను

గొంతెమ్మ కోరికలు

వెంటాడుతున్నయ్

నా మెడలో “త్యాగశీలి”

బోర్డ్ ఒక్కటి వేలాడుతూ... ఉంది”[76]

ఇందులో కవి ‘గొంతెమ్మ కోరికలు’ అనే జాతీయాన్ని వాడిండు. ప్రాజెక్టుల పేరుతో గిరిజనుల ఆవాసాలు ముంపుకు గురవుతున్న నేపథ్యంలో ఈ పద ప్రయోగం చేశాడు. త్యాగాలతో కూడిన మా జీవితాలు, బ్రతకాలనే ఆశతో ‘గొంతెమ్మ కోరికలు’ వెంటాడుతున్నాయ్ అనే అంతరార్థం స్ఫురిస్తుంది.

వనపట్ల సుబ్బయ్య ‘యుద్ధంలో గెలిచిన పువ్వు’ అనే కవితలో.

“కాలమెప్పుడైనా తిరుగబడి

కండ్లముందున్న

కారుచీకట్లను ఛేదిస్తది

మనుషుల

---

[75] చూపుడువేలు పాడే పాట. శిఖామణి. పుట: 32.

[76] మరో లదణీ. వెంకట్ పవార్, ఆంగోత్. పుట: 8.

మబ్బుల పొరల్ని చీల్చిన

ప్రకృతి వికాసం

అస్తిత్వ ఉద్యమ పోరు పతాకం

బతుకు పోరాటానికి చైతన్య కెరటం"[77]

ఇక్కడ కవి 'కారుచీకట్లు' అనే జాతీయ ప్రయోగం చేశాడు. వేల సంవత్సరాలుగా అణచివేయబడిన బహుజనులు అంధకార జీవితాలనుండి విముక్తి పొందుతారనే భావనతో కారుచీకట్లను ఛేదిస్తది' అనే జాతీయాన్ని కవి ప్రయోగించాడు.

వేముల ఎల్లయ్య గారు 'బేగరోన్ని' అనే కవితలో.

"శవం బుగ్గయ్యేదాకా బొగ్గయినోణ్ణి నేనయితే

తద్దినాల్నాడొచ్చి

పెద్దవై గద్దలా అన్నీ తన్నుకుపోతావా?

పుక్కిటి పురాణాల రోతంతా రాతలుగా రాసినోడా

నిత్యం వేధింపులతో

మనస్సులో మాటు వేసుకున్న గునపాలతో కాయం కదులుతుంది"[78]

ఇక్కడ కవి 'పుక్కిటి పురాగాలు' అనే ప్రయోగం చేశాడు. ఊరిలో ఎవరైనా చనిపోతే అంతిమ సంస్కారాలు చేసేది బేగరొళ్ళు అయితే, తద్దినాల నాడు వచ్చి లేనిపోని మాటలు చెప్పి కావలసిన పదార్థాలు పూజారి తీసుకువెళ్తాడు అనే భానవతో 'పుక్కిటి పురాణాలు' అనే జాతీయ పదం ఉపయోగించాడు కవి.

కొమ్ము సుధాకర్ 'అంగడి' అనే కవితలో.

"కసాయివర్ణం పాపిష్ఠిపాలన

నెత్తిమీద కుంపటై ఆగమై అంగడి గోడై

బతుకు బండి బోడదై తనువు పక్కటెముకలగూడు

ఎండిన కండ్ల నిండా తడి దేవులాటై

మట్టిపొరలకింద తంగడిపూల పరుపు

ఊరూ బొందలగడ్డ"[79]

---

[77] కుర్చీ. సుబ్బయ్య, వనపట్ల. పుట: 31.

[78] ముల్కి. ఎల్లయ్య, వేముల. పుట: 3.

[79] ఉగ్గం. సుధాకర్, కొమ్ము. పుట: 8.

ఆధిపత్య అహంకార పాలన గురించి, దీనమైన బ్రతుకుల గురించి అనేకమైన జాతీయ పదాలను కవి ప్రయోగించాడు. 'పాపిష్ఠి పాలన', 'అంగడి గోడై', 'బతుకు బండి', 'ఎండిన కండ్లు' వంటి జాతీయాలు పై కవితలో కనిపిస్తాయి.

## 4.8 వచన కవిత్వ రూప విశ్లేషణ

"ఆధునిక కవిత్వ లక్షణాలలో ప్రక్రియా వైవిధ్యమే కాదు, ప్రక్రియా వైశిష్ట్యం కూడా ముఖ్యమైనదే. అంతకుముందులేని కవిత్వ ప్రక్రియలు ప్రవేశించాయి. పాశ్చాత్య కవిత్వ ప్రభావంవల్ల కొత్తదనానికి ప్రాధాన్యం ఇవ్వాలనుకోవటం వల్ల ఉద్యమాల ప్రభావం వల్ల కొత్తప్రక్రియలు ఆవిర్భవించాయి."[80] అని ద్వానా శాస్త్రి పేర్కొన్న మాదిరిగా తెలుగు సాహిత్యంలోకి విభిన్న వచన కవితా రూపాలు ఆవిర్భవించాయి. దీర్ఘ కవిత్వం, మినీ కవిత్వం, హైకులు, నానీలు, గేయ కవిత్వం వంటి ప్రక్రియా రూపాలు వెలువడ్డాయి. వాటి గురించి సంక్షిప్తంగా తెలుసుకోవలసిన అవసరం ఉంది.

### 4.8.1 దీర్ఘ కవిత్వం

"దీర్ఘ కవిత దీర్ఘ (మహా) కావ్యానికి పునాది – భూమిక. ఒక ఉద్యమం, ఒక సమస్య, ఒక భావన ఒక సంఘటన తీసుకొని ఒక తాత్విక నేపథ్యంతో దాని పరిణామాన్ని, పర్యవసానాన్ని వివరించి, కవి తన తీర్పు నివ్వడమే దీర్ఘ కవితాలక్షణం"(చంద్రశేఖర్ రెడ్డి, రాచపాలెం, 2002, 47). చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నట్లుగా దీర్ఘ కవిత్వానికి ఒక ఉద్యమ నేపథ్యం ఉండి దానిని తాత్విక నేపథ్యంతో కవిత్వాత్మకంగా రచించడం అని తెలుస్తుంది. దీర్ఘ కవిత వచనంలో అనగా జీవద్భాషలో ఉంటుంది. కాబట్టి పద్యభాష గ్రాంధికభాష, ఛందస్సులను వదిలించుకున్నప్పటికి కవిత్వ తొలి రూపాలను పరిశీలించడం ద్వారా దీర్ఘకావ్య ఆవిర్భావాన్ని తెలుసుకోవచ్చు. కథా విరహితంగాను, సంక్షిప్తంగాను, జీవద్భాషలోను ఉన్న కవిత్వం మరల ఇతిహాసయుగంలో వలే "దైర్ఘ్యత"ను సంతరించుకోడానికి అనుకూలించిన పరిస్థితులని తవ్వి పోయడం ద్వారా దీర్ఘకావ్య ఆవిర్భావ వికాసాలు స్పష్టపడతాయి.

దీర్ఘకవిత లక్షణాలు అంతా విలక్షణమైనవేమి కాదు. ఒకటి, రెండు పద్ధతులపై ఈ ప్రక్రియ సాగుతుంది. దీర్ఘకవిత విస్తృతమైనది దైర్ఘ్యత, ఏకరూపత కల్గి ఉంటుంది(ఒక ఇతివృత్తం). పుటల పరిమితి 1-100 అంతకు మించి కూడా ఉండవచ్చు. ఇది కవి

[80] తెలుగు సాహిత్య చరిత్ర. శాస్త్రి, ద్వా. నా. పుట: 304

చెప్పదలచుకున్న భావనను బట్టి ఉండును. ఈ దీర్ఘకవిత కథ, పాత్రలు లేని ఒక అవిచ్ఛిన్న భావధార. కనులకు కనిపించని భావం ఉండి మనస్సునకు మాత్రమే గోచరమౌతుంది. దీర్ఘకవితలు అయినప్పటికీ అన్నీ ఒక పద్ధతిలో ఉండవు. అసలు అలా ఉంటే సృజన అనిపించుకోదు అవి నకలు ప్రతుల స్థాయికి దిగజారిపోతాయి. అలంకార వ్యాకరణంలోను, కథాగమనం నడిచే పద్ధతిలోను తీసుకున్న వస్తువులోను దేని ప్రత్యేకత దానిదే అయినప్పటికీ వీటన్నిటిని దీర్ఘకవిత అంటున్నాం. ఎందుకంటే దైర్ఘ్యత ఏకసూత్రత అనేవి వాటిలోని సామాన్య గుణాలు. కాబట్టి దీర్ఘకవితలో అలంకారి వ్యక్తీకరణలు, కథగమన పద్ధతులు వినూత్నంగా విభిన్నంగా ఉంటూనే కావ్య అవిచ్ఛిన్నతను పరిపోశించే ఏక సూత్రత సాధిస్తాయి. దీర్ఘకవితల్ని పరిశీలించాక ఇంతకు ఈ విభిన్న ప్రయోగాల లక్షణాంశాలు నిర్దేశిత లక్షణాల సమ్మిశ్రితమేనని అర్థమౌతుంది. ఇలాంటి లక్షణాలతో దీర్ఘ కవితా ప్రక్రియా రూపంలో బహుజన కవిత్వం వెలువరించారు.

బహుజన దృక్పథంతో కూడిన అంశాలను వ్యక్తం చేయడానికి బహుజన కవులు దీర్ఘకవితా ప్రక్రియను ఎన్నుకున్నారు. గుడిపల్లి నిరంజన్ 'ఎరుక' అనే దీర్ఘ కావ్యాన్ని బహుజనోద్యమ కావ్యంగా రాయడం విశేషం. ఈ దీర్ఘకవిత్వంలో బహుజన ఉద్యమ భావాన్ని ఇలా తెలిపాడు.

"సొప్పు వామిలో
నిప్పు దాసి పెట్టినోన్ని
పట్టి పదిమందిల లందల ముందుకీడ్సింది!
బాటలో ఒక్కొక్కరు...
బాటకై సాగింద్రొక్కొక్కరు
బాటలో గణరాజ్య వనాలు
రెపరెపలాడుతున్న బహుజన జండాలు"[81]

అంటూ బహుజనోద్యమానికి పయనించే దశలో గణ రాజ్యాల మార్గమును అనుసరించాలని కవి పేర్కొన్నాడు. చరిత్రలో చేసిన ద్రోహాలను, వాటిని అధిగమించి ముందుకు సాగిన బహుజన చైతన్యాన్ని పదిలపర్చిండు.

[81] ఎరుక. నిరంజన్, గుడిపల్లి. పుట: 19

ఎండ్లూరి సుధాకర్ గోసంగుల ఆవేదనను 'గోసంగి' అనే దీర్ఘ కవితలో ఇలా పేర్కొన్నాడు.

"నేను గోసంగిని
నేను మాతంగిని
నేను మాదిగని
నేను మాలని
నేను గొడారిని
నన్నే పేరుతో పిలిస్తేనేం
నా దేహానికీ
దేవాలయానికీ మధ్యన
అంటుగోడలున్నంత కాలం
నేను పదహారో శతాబ్దపు పీడకలని
నన్ను పలకరించకండి
నేనొక వాడశిలని
నేను పదహారో శతాబ్దపు చేదు చిరకని
కొండనాగు విరజిమ్మిన విషపుమరకని
పదహారో శతాబ్దం
నా జన్మకు ప్రారబ్ధం.
నన్ను గుర్తుపట్టలేదా కృష్ణరాయా !"[82]

16వ శతాబ్దంలో మొదటిసారి గోసంగుల ప్రస్తావన కృష్ణదేవరాయలు రాసిన ఆముక్త మాల్యదలో కనిపిస్తుంది. అప్పటి వరకు కూడా గోసంగుల ప్రస్తావన ఎక్కడ కనిపించదు. గోసంగులను ఇతర కులాలవారిగా గుర్తించేవారని గోసంగుల అస్తిత్వం గురించి, ఆవేదన గురించి ఎండ్లూరి సుధాకర్ పేర్కొన్నాడు. గోసంగుల చరిత్రను అద్భుతమైన వర్ణనతో పరుగులు ఎత్తించాడు కవి. గోసంగుల ప్రస్తావన ఆముక్తమాల్యదలో ఉన్నప్పటికీ అది అంతగా ప్రచారంలోకి రాలేదు. ఎండ్లూరి సుధాకర్ గోసంగి అనే దీర్ఘ కవిత్వం రాసిన

[82] గోసంగి. సుధాకర్, ఎండ్లూరి. పుట: 27, 28

తర్వాత గోసంగులు అందరికి పరిచితులయ్యారు అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

షెడ్యూల్డ్ కులాల్లో వర్గీకరణను వ్యతిరేకిస్తున్న వారిని ఉద్దేశించి డప్పోల్ల రమేష్ 'చిటికకోలా దండోర' అనే దీర్ఘ కవితలో ఇలా పేర్కొన్నాడు.

"ఏ
కాకిగూడా
ఏకాకిగా భుజించదు గదా
మనమే ఎందుకింత అజ్ఞానులం
మనువును ఏకిపారేసిన
కలాలకూ...
మలినం ఉన్నదంటే
మనుసుకు వద్దులే
ఇరవైమూడేండ్లుగా నీ మనుసు
మారకపోవడమే అంతుబట్టని
అన్వేషణగా మిగిలింది"[83]

రెండు దశాబ్దాలుగా షెడ్యూల్డ్ కులాలలో రిజర్వేషన్ ద్వారా లబ్ధిపొందని కులాలవారు, మాకు ఎ. బి. సి. డి. వర్గీకరణ కావాలని పోరాడుతుంటే, మనువుకు వ్యతిరేకంగా పోరాడుతున్న మాల సోదరులు వర్గీకరణ పట్ల వ్యతిరేకత చూయించడం ఆశ్చర్యంగా ఉందని కవి వ్యక్తపరిచాడు. షెడ్యూల్డ్ కులాల్లో రిజర్వేషన్ పరంగా సరిగ్గా లబ్ధిపొందని జీవితాల్ని వర్ణనాత్మకంగా ముందుకు తీసుకెళ్ళాడు కవి.

అనేక సంవత్సరాలుగా వృత్తినే నమ్ముకొని బతుకుతున్న ప్రజల దీనస్థితిని బి.ఎస్. రాములు 'విహారం' అనే దీర్ఘ కవితలో ఇలా పేర్కొన్నాడు.

"వేల చరితకు గుర్తులు...
చేతి పనులు... వృత్తి పనులు...
......................................
వేల ఏండ్ల నైపుణ్యం

[83] చిటిక కోలా దండోర. రమేష్, డప్పోల్ల. పుట: 68

నేల పాలు కావద్దు."[84]

వేల సంవత్సరాలుగా బహుజన ప్రజలు వృత్తిపని చేసుకొని బతికేవారు. నేటి కాలంలో వృత్తులు అంతరించి బహుజనులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. ఎంతో చరిత్ర ఉన్న ఈ వృత్తులు నాశనం కావొద్దని కవి అభిప్రాయం వ్యక్తం చేశాడు.

తెలుగు సాహిత్యంలో దీర్ఘ కవిత్వం ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నది. జి. వి. రత్నాకర్ 'అట్లేటి అల', గోనా నాయక్ 'బతుకు', ఆకారపు పాండురంగ ప్రజాసింగం 'కడ', వనపట్ల సుబ్బయ్య 'జయశంకరుడు', జూలూరి గౌరీశంకర్ 'నీటిగుమ్మ', దేవదానం రాజు 'ముద్రబల్ల', ఆర్. రామకృష్ణ 'గౌడి ముక్క', రావినూతల ప్రేమకిశోర్ 'గుండెదరువు', ఎండ్లూరి సుధాకర్ 'కొత్త గబ్బిలం', 'వర్గీకరణీయం', గుడిపల్లి నిరంజన్ 'నిట్టాడి' వంటి దీర్ఘ కవిత్వం తెలుగు సాహిత్యంలో బాగానే వచ్చింది.

## 4.8.2 గేయం – గీతం – పాట

"సాహిత్య ప్రక్రియలన్నింటిలోనూ పాట శక్తివంతమైనది. సంగీత సాహిత్యాల మేలి కలయికలో పుట్టిన ప్రక్రియ కాబట్టి పాటను ఆబాలగోపాలం విశేషంగా ఆదరించి అక్కున చేర్చుకున్నారు. భావ ప్రచారానికి బలమైన సాధనం పాట కావడం వల్ల మానవుడి సాంస్కృతిక వికాసానికి పునాది వేసింది. అనాదిగా ఈ నేల మీద పుట్టిన అన్ని రకాల ఉద్యమాల స్థితిగతులకు పాట ప్రాణమై నిలిచింది. ప్రధానంగా ప్రాచీన సాహిత్యమంతా పద్య ప్రక్రియ ద్వారానే సాగినప్పటికీ, ద్విపద, రగడ, యక్షగానం, పదం తదితర ప్రక్రియల రూపంలోపాట తన ఉనికిని చాటుకుంటూ పద్యానికి పోటీగా నిలిచింది. శ్రమైక జీవులైన దళితుల చమట బిందువుల్లో పురుడు పోసుకున్న పాటకు అవసరమైన మార్పులు, చేర్పులు చేసి శాస్త్రీయ సంగీతమనే పేరుతో బ్రాహ్మణవాదులు తమ సొంతం చేసుకున్నారు. దళితులు శ్రమోపాసన కోసం, విశ్రాంతి కోసం, సంతోషం కోసం పాటను ఉపయోగించుకుంటే, పరాన్నభుక్కులైన బ్రాహ్మణవాదులు రక్తి కోసం, భక్తి కోసం, ముక్తి కోసం వాడుకొని పాట యొక్క మౌలిక ప్రయోజనాన్ని దెబ్బతీసారు. కేవలం ఆధ్యాత్మిక చింతన కోసమే దీన్ని ఎక్కువగా ఉపయోగించుకున్నారు. మౌఖిక సాహిత్య చరిత్ర కూడా 'పాట' ఆధారంగానే జీవించిందన్న విషయం అందరికీ తెలిసిందే. నన్నయకు ముందున్న మౌఖిక సాహిత్యాన్ని పరిశీలించినట్లయితే, 'పాట' యొక్క ప్రాధాన్యత స్పష్టంగా అర్థమవుతుంది. పాటకి గీతం,

[84] విహారం. రాములు, బి.ఎస్. పుట: 18

గేయం అనేపర్యాయపదాలు కూడా ఉన్నట్లు తెలుగు సాహిత్యంలో మనకు తెలుస్తుంది."[85] ఈ విధంగా ఎంతో చరిత్ర కలిగిన పాట బహుజన జీవితాల్లో ఒక భాగం అయ్యింది. బహుజన సమస్యలను తెలుపడానికి పాటను ఒక వాహికగా వినియోగించుకున్నారు. ఉద్యమ పాటలు సాహిత్యంలో భాగమైనాయి. బహుజన జీవితాలకు సంబంధించిన పాటలు సినిమాలలో, సామాజిక మీడియాల్లో కూడా బాగానే ప్రచారంలో ఉన్నాయి. "ఒకే అంశాన్ని ఆయా కాలాల్లో వివిధ పేర్లతో ఉచ్చరించే పద్ధతి వ్యవహారంలో చూడవచ్చు. పాటకు పర్యాయ పదాలుగా గేయం, గీతం అనేవి పుట్టుకొచ్చాయి. గాన యోగ్యమైంది గేయం. ఛందస్సును రెండు భాగాలుగా విడగొట్టినప్పుడు పద్యం ఒక భాగమైతే, రెండో భాగం గేయం అవుతుంది. పద్యంలో గల ఛందస్సు అక్షర ఛందస్సు, గేయంలో గల ఛందస్సు మాత్రా ఛందస్సు. అంటే గేయం మాత్రా ఛందస్సుకు సంబంధించినది. మాత్ర అంటే లఘువు అని అర్థం. రెండు మాత్రలు గురువు. యతి ప్రాసలు లేకుండా గురులఘువులతో కూడినదే గేయం. గురువును రెండు మాత్రలుగానే పరిగణిస్తారు. పద్యం కంటే గేయం ముందున్నదనే విషయం, పై పరిశీలన ద్వారా తేలింది. అటువంటి గేయమే కాలక్రమంలో శాస్త్రాభివృద్ధి జరిగిన తర్వాత లక్షణాలను, నియమాలను రూపొందించుకొని పద్యమైందనీ చాలా మంది అభిప్రాయం. సంగీత సాహిత్యాల కలయిక గేయం, గేయం అతి ప్రాచీనమైన ప్రక్రియ. మాత్రా ఛందస్సుకి గాన గుణం ఉంటుంది. గేయాత్మకతా ఉంటుంది. వ్యవహారికంలో గేయం, పదం, పాట అనేవి సమానార్థకాలుగా కనిపిస్తాయి."[86]

వర్ణాశ్రమ ధర్మంలోని కుల వివక్షను ఖండిస్తూ గురజాడ అప్పారావు 'లవణరాజు కల' అనే ఖండికలో ఇలా పేర్కొన్నాడు.

"మలిన దేహుల మాల లనుచును
మలిన చిత్తుల కధిక కులముల
నెల వొసంగిన వర్ణ ధర్మమ
ధర్మ ధర్మంబే?"[87]

అసమానతలు ఉన్న వర్ణ వ్యవస్థ ధర్మం ఎలా అవుతుందని గురజాడ అప్పారావు ప్రశ్నించాడు.

---

85 మాష్టార్జీ దళిత గీతాలు మూలవాసుల సిసిద్ధాంతం. మద్దెల రాజు. పుట: 32

86 తెలంగాణ గేయ సాహిత్యం – ప్రాదేశిక వమర్శ. పసునూరి రవీందర్. పుట: 2

87 దళిత గీతాలు. తిరుమల రావు, జయధీర్(సంపా). పుట: 4

గరిమెళ్ళ సత్యనారాయణ 'హరిజన పాటల' ద్వారా అంటరానితనాన్ని నిరసిస్తూ ఇలా పేర్కొన్నాడు.

"అంటరానివాడని నన్నంటే ఇక ఒప్పుకోను
ఒంటరి! నీ కిష్టము – లేకుంటే అటు తొలగిపొమ్మ"[88]

సాటి మనిషిని మనిషిగా చూడని దుర్బుద్ధి గల నీకు ఒంటరిగా జీవించడం మేలని అంటరానితనం పట్ల సత్యనారాయణ విముఖత చూయించాడు. నన్ను అంటరానివాడిగా చూడడం కంటే నాకు నీవే దూరంగా తొలగిపో అని తన ఆవేదన వ్యక్తం చేశాడు.

బహుజన రాజ్యాధికారం సాధించుకుందామని మాష్టార్జీ తన పాట ద్వారా ఇలా పేర్కొన్నాడు.

"మైనారిటీలతో కలిసి – మన మీ దేశంలో
యస్సి, యస్టి, బిసి – మన మెనుబై యైదు శాతం
ఇంకెంత కాలముందాం – ఈ రాజ్య మేలకుండా
ఇంకెంత కాలముందాం – ఈ దేశ మేలకుండా
పదిహేను మందిలేని – దోపిడి అగ్రకులము
దేశాన్ని దోస్తవుంటే – సూస్తెట్ల వూరుకుందం
కూసుండి మేస్తవుంటే – కాస్తెట్ల వూరుకుందం"[89]

పదిహేను శాతం కూడా లేని కులాల వారు ఈ దేశాన్ని పాలిస్తున్నారు. ఎనభై ఐదు శాతం ఉన్న బహుజనులు ఎంతకాలం అంధకారంలో బ్రతకాలని, ఇప్పటికైనా మేల్కొని అందరూ ఒక్కతాటిగా రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని మాస్టార్జీ సూచించారు.

మహనీయులు చూపిన బాటలో పయనించాలని పి. ఆర్. అనిల్ కుమార్ 'బహుజనులు రాజ్యమేలాలి' అనే పాటలో ఇలా పేర్కొన్నాడు.

"పూలే మార్గం దాపులేనిది
పెరియార్ మాట అజేయమైనది
అంబేద్కర్ ఆలోచన తెలుసునులే ఓ దళితసోదర
అంతిమంగా గెలుపునీదేలే ఓ దళితసోదర

[88] దళిత గీతాలు. తిరుమల రావు, జయధీర్(సంపా). పుట: 22

[89] దళిత గీతాలు. తిరుమల రావు, జయధీర్(సంపా). పుట: 111

భారత రాజ్యమేల్దానికి
అగ్రకులాల మూర్ఖులంత
చీల్చినారనేక కులాలుగా ఓ దళితసోదర
బహుజనులు రాజ్యమేలాలి ఓ దళిత సోదర"[90]

బహుజన ప్రజలకోసం పూలే, పెరియార్, అంబేద్కర్‌లు తమ జీవితాలను ఎంతో త్యాగం చేశారు. వారి ఆలోచనలే బహుజనులకు మార్గదర్శకాలని, ఆ దిశగా వెళ్లి బహుజన రాజ్యాన్ని సాధించుకోవాలని అనిల్ కుమార్ పాట ద్వారా తెలిపాడు.

కారంచేడు దళితుల హత్య తెలుగు దేశంలో ఒక విషాద గాథ. హత్యకు గురికాబడ్డప్పటికి కారంచేడులో ఉన్న దళితుల తిరుగుబాటును గద్దర్ 'దళిత పులులు' అనే పాటను కళ్ళకు కట్టినట్లు చిత్రించాడు.

"దళిత పులులమ్మ
కారంచేడు భూస్వాములతోటి
కలబడి నిలబడి పోరుచేసినా........ !దళిత!
కారంచేడులో కలదొక పల్లె
పల్లె పేరురా మాదిగ పల్లె
మాలాసాయిబు వడ్డెరజాతికి
మాదిగపల్లె తల్లిలాంటిది
శరణుకోరినా శత్రువునైనా
ప్రేమతో చూసే పేదలపల్లె
మాదిగపల్లె పేరు వింటెరా
కమ్మదొరలకే కాళ్ళు వణుకురా
బరిశె నెత్తుకుని పందెమాడితే
ఊరి దొరలకు ఉచ్చబడతది"[91]

భూ వివాదంలో కారంచేడులో ఉన్న కమ్మలు, ఆ ఊరి దళితులను దాడిచేసి చంపారు. ఆ సంఘటనతో ఆ ఊరిలో ఉన్న దళితులు భయభ్రాంతులకు గురికాకుండా

[90] దళిత గీతాలు. తిరుమల రావు, జయధీర్(సంపా). పుట: 125
[91] దళిత గీతాలు. తిరుమల రావు, జయధీర్(సంపా). పుట: 161

ధైర్యంగా ఎదురు తిరిగారు. ఆ ఊరిలో ఉన్న మిగతా కులాలవారికి కూడా అండగా నిలిచారని గద్దర్ పాట రూపంలో వ్యక్తపరిచాడు. ఈ పాట అప్పట్లో దళితుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపింది.

మను సిద్ధాంతంను ఆసరాగా చేసుకొని బ్రాహ్మణులు చేసే ఆగడాలను ఎర్ర ఉపాళి 'మనువా' అనే పాట ద్వారా వ్యక్తం చేశాడు.

"ఓరోరి మనువా నీ మాయల్ని దెలుసుకొని
కోయబడ్డ గొంతు గేయమైనాదిరా
నువ్వు నిర్మించిన నాలుగు వర్ణాల
నక్కజిత్తుల ఎత్తు చిత్తవ్వతుందిరా
బాపనోడ నీ బంధనాలు దెంచుకొను
కత్తి ఆరెకు మెత్తని సానబట్టినం
కట్లుదెంపుకోని నీ కుతికబట్టుకోను
ఎత్తి గూటం దెబ్బలను సూటిబెట్టినం
కీడు తలబెట్టె నీ పాడు ధర్మానికి
పాడెగట్టి పాడె ముత పాతరేస్తాం"[92]

మనువు నిర్మించిన అసమానతల వల్ల బహుజన ప్రజలు పీడనకు గురయ్యారు. ఈ వర్ణ వ్యవస్థ నిర్మాణం అనేది ఒక కుట్ర అనే విషయం బహుజనులు గ్రహించారని, ఈ కుట్రలను తిప్పికొట్టే సమయం ఆసన్నమయిందని ఎర్ర ఉపాళి 'మనువా' అనే పాట ద్వారా అగ్రకుల ఆధిపత్య భావజాలంపై విరుచుకుపడ్డాడు.

సమాజంలో ఆడపిల్లల మీద ఉన్న వివక్షతను సుద్దాల అశోక్ తేజ 'అమ్మ నీ కడుపులోని ఆడపిల్లనే' అనే పాటలో ఇలా పేర్కొన్నాడు.

"అమ్మా నీ కడుపులోని ఆడపిల్లనే
ఓ నాన్నా నిను చూడాలని ఆశవున్నదే
కసాయిలా మారకే
కడుపులోనె చంపకే
పొరపాటున పుడితే వడ్లగింజ గొంతులోన వేయకే

[92] ఉపాళీయం. రమేష్, డప్పోల్ల. పుట: 34

పాలిండ్లకు జిల్లేడు పాలు పూసి ఇవ్వకే
నాకు కూడ భూమిపైన పుట్టాలని వున్నదే
దోపిడీలపై పిడికిలి ఎత్తాలని వున్నదే"[93]

పుట్టబోతుంది ఆడపిల్లని తెలిసిన మరుక్షణమే కడుపులోనే చంపివేస్తున్న కాలం ఇది. ఇలాంటి సంఘటనలు సమాజంలో చాలానే ఉన్నాయి. ఒక ఆడపిల్లగా నాకు కూడా జీవించాలని, ఈ సమాజంలోకి రావాలనే ఆశ ఉంటుందని ఆడపిల్ల ఆవేదనను కవి వ్యక్తం చేశాడు. అంతేకాకుడా దోపిడీ సమాజాన్ని అంతం చేయాలని పేర్కొన్నాడు.

## 4.8.3 నానీలు

తెలుగు సాహిత్యంలో నానీలను సృష్టించినది ఎన్. గోపి "నానీలు మొదట వార్తా దిన పత్రికలో అక్టోబర్ 5, 1997వ సంవత్సరం నుండి ఫిబ్రవరి 8, 1998 తేదీ వరకు ధారావాహికంగా వెలువడ్డాయి. పత్రికలో వస్తున్న రోజుల్లోనే గోపి నానీలకి మంచి గుర్తింపు, మన్నన లభించాయి. తరువాత ఇవే 1998లో 'నానీలు' పేరుతో పుస్తక రూపంలో వెలువడ్డాయి. సోమేపల్లి వెంకట సుబ్బయ్య వీటిని అనుసరించి 'చెప్పుల చప్పుడు' అనే నానీల సంపుటాన్ని తీసుకువచ్చారు. ఇలా వివిధ పత్రికలలో నానీలను రాసేవారి సంఖ్య, సంపుటాలను ప్రచురించేవారి సంఖ్య పెరిగింది."[94] ఈ రచన ఎంత ఎక్కువగా జరిగిందో, అంతకంటే వెయ్యిరెట్లు వీటి పట్ల పాఠకుల ఆదరణ పెరిగింది. క్రమక్రమంగా నానీల రూపం ఎక్కువగా వ్యాపించి మంచి లఘు కవిత్వ రూపంగా స్థిరపడింది. ఛందో నియమంగా ఈ నానీలు ఉన్నాయి. "నానీలలో అక్షర నియతి వలనే, వెసులుబాటు అనే మరొక రూప సౌకర్యం ఏర్పడుతుంది. అందుకే ఈ రెండు అంశాలు ఒకే చోట తెలుసుకోవడం అవసరం. నానీలలో 20 నుంచి 28 అక్షరాలుండాలి. అంటే 20కి తగ్గకుండా, 25కు మించకుండా ఉండేలా అక్షరాలతో నానీ రాయాలి. దీనివల్ల ఒక నానీలో –

20 అక్షరాలుండవచ్చు.

21. అక్షరాలుండవచ్చు.

22 అక్షరాలుండవచ్చు.

23 అక్షరాలుండవచ్చు.

---

93 నేలమ్మా నేలమ్మా.... అశోక్ తేజ, సుద్దాల. పుట: 27

94 ఆధునిక తెలుగు లఘు కవితలు నిర్మాణం, వస్తువు. సురేష్. టి. పుట: 78

24 అక్షరాలుండవచ్చు

25 అక్షరాలుండవచ్చు.

20 అక్షరాలు లేదా 25 అక్షరాలు ఉండాలి అనే దానికన్నా, 20 నుండి 25 అక్షరాలు ఉండాలి అనే నియమం వలన రూప నిర్మాణంలో ఒక సౌకర్యం ఏర్పడుతుంది."[95] కవి తన ఇష్టాన్ని బట్టి నానీని 20 నుంచి ప్రారంభిస్తే 25లోపు లేదా, 25తో ఎక్కడైనా నానీ ముగించవచ్చు. ఇది భావ గాఢతను బలచబరచకుండా, నియమంకోసం భావ వ్యక్తీకరణపై కుదింపు గానీ, విస్తరణ కానీ చేయకుండా ఉంటుంది. దీనినే గోపి వెసులుబాటు అన్నారు. ఈ విధంగా తెలుగు సాహిత్యంలో నానీలు వెలువడ్డాయి.

వర్ణ వ్యవస్థ వల్ల బహుజన ప్రజలకు తీవ్ర నష్టం సంభవించింది. ఈ వర్ణ వ్యవస్థ ఓ బూటకం అని కాలువ మల్లయ్య 'జీవన దృశ్యాలు'లో ఇలా పేర్కొన్నాడు.

"చాతుర్వర్ణం
మయా సృష్ట్యా
భగవంతుడి మాట కాదు
బతుక నేర్చినోడి పాట"[96]

బ్రహ్మకు నాలుగు భాగాలనుండి పుట్టడంవల్ల చాతుర్వర్ణ వ్యవస్థ పుట్టిందని మనుధర్మం చెబుతుంది. ఈ విధానాన్ని కాలువ మల్లయ్య ఖండించాడు. వర్ణవ్యవస్థ అనేది అవాస్తవమని, ఒక మాయాసృష్టి అని పేర్కొన్నాడు. బహుజన దృక్పథానికి సంబంధించి మరొకచోట కాలువ మల్లయ్య ఇలా వ్యక్తపరిచాడు.

"ఏ స్త్రీకీ
స్వాతంత్రం ఇవ్వలేదు
దేవతలు తిరిగే
పుణ్యభూమి కదా!
సాహిత్యంలో, సమాజంలో
స్త్రీవాదోద్యమం
ఓ ఉత్తుంగ

---

[95] ఆధునిక తెలుగు లఘు కవితలు నిర్మాణం, వస్తువు. సురేష్, టి. పుట: 81

[96] జీవన దృశ్యాలు. మల్లయ్య, కాలువ. పుట: 47

తరంగం

తెలుగు సాహిత్య చరిత్రలో

దళితవాదం

ఓ మహోజ్వల

నాదం

నా వాటా

నాకు కావాలనడం

తిరుగుబాటు కాదు తిండి 'బాట'"[97]

భారతదేశం దేవతలు తిరిగిన పుణ్యభూమి అని స్త్రీలను కొలుస్తం అని చెప్తూనే స్త్రీకి గౌరవం, స్వాతంత్ర్యం ఇవ్వకపోవడం అనేది విడ్డూరం. స్త్రీవాద, దళితవాదాలు తెలుగు సాహిత్యంలో మహోజ్వలంగా వెలిశాయి. బహుజన ప్రజలు తమ వాటాకు సంబంధించి అన్నిరకాల తిరుగుబాటు చేయాలని విభిన్న అంశాలను కాలువ మల్లయ్య సూచించాడు.

కడుపులో ఉన్నది ఆడపిల్ల అని తెలిసిన వెంటనే చంపుతున్నారు. ఈ విషయాన్ని అన్నోజు లక్ష్మీకాంతం 'చార్మినార్ నానీలు' అనే సంపుటిలో ఇలా పేర్కొన్నాడు.

"భ్రూణహత్యల్తో

ఆడపిల్ల జన్మ

భావి తరాల అబ్బాయిలు

అంతే సంగతా!"[98]

స్త్రీ పురుషులు సమానంగా ఉండాలనీ, ఆడపిల్లల్ని కడుపులోనే చంపడం తగదని కవి పేర్కొన్నాడు. స్త్రీ, పురుషుల నిష్పత్తి సమంగా ఉండడం భావితరానికి మంచిదని సూచించాడు.

వెన్నెల సత్యం 'నానీలు వెన్నెల' అనే సంపుటిలో ఇలా పేర్కొన్నాడు.

"మహిళ

ప్రపంచానికి

వెలుగునిచ్చే ప్రమిద

---

[97] జీవన దృశ్యాలు. మల్లయ్య, కాలువ. పుట: 50. 51

[98] చార్మినార్ కథలు. లక్ష్మీకాంతం, కన్నోజు. పుట: 11

మృగాళ్ళ చేతిలో సమధ"[99]

ప్రపంచానికి వెలుగునిచ్చే శక్తియుక్తులు మహిళలకు ఉన్నాయని, అలాంటి మహిళలను చంపుతున్నారని కవి ఆవేదన వ్యక్తం చేశాడు.

సతీష్ గొల్లపూడి 'న్యూజిల్యాండ్ నానీలు' అనే సంపుటిలో ఇలా పేర్కొన్నాడు.

"కులం వాసన
ఇంకా వస్తూనే ఉంది
కులాంతర వివాహాల
స్ప్రే చల్లాలి"[100]

సమాజంలో రోజురోజుకు కులం ఇంకా బలపడుతుందని, కులం అంతం కావాలంటే కులాంతర వివాహాలు జరగాలని సతీష్ పేర్కొన్నాడు.

డా. ఎం. విజయశ్రీ 'ప్రాణం ప్రణవం' అనే నానీల సంపుటిలో స్త్రీ, పురుషులు సమానత్వమెక్కడా? అని ఇలా ప్రశ్నిస్తుంది.

"అర్థనారీశ్వరం
సగభాగమేనా
మరి ఎక్కడండి
సమానత్వం"[101]

శివుడిలో పార్వతి సగ భాగం ఉందని, భర్తలో భార్య సగభాగం అనే సూక్తులు చాలా ఉన్నాయి. కానీ నిజ జీవితంలో మహిళకు తగిన గౌరవ, మర్యాదలు ఎక్కడ ఉన్నాయని, మహిళకు ఎలాంటి హక్కులు లేవని అంతరార్థం.

తెలుగు సాహిత్యంలో ఎన్. గోపితో మొదలైన నానీలు ఇప్పటికీ కవులు రచిస్తూనే ఉన్నారు. కె.జె.రమేష్ 'పాయలు', 'పొనుగోటి నరసింహారావు 'వర్తమానాలు', 'మంత్రి కృష్ణమోహన్ 'మట్టిపలకలు, ఎస్. ఆర్. భల్లం 'గూడు వదిలిన గువ్వలు', డా. ఎం. దేవేంద్ర 'నానీల మణిహారం', వాసా ప్రభావతి 'అలల కొలువు', 'అలల సవ్వడి', ఎం. ధనంజయ్ నాయక్ 'నీటి నానీలు' మొదలగు నానీలు తెలుగు సాహిత్యంలో వెలువడినాయి.

---

[99] నానీల వెన్నెల. సత్యం, వెన్నెల. పుట: 45

[100] న్యూజిలాండ్ నానీలు. సతీష్, గొల్లపూడి. పుట: 90

[101] ప్రాణం ప్రణవం. విజయశ్రీ, ఎం. పుట: 25

# ఉపసంహారం

# ఉపసంహారం

ఏ సిద్ధాంతానికి అయినా సరే ఒక సామాజిక పునాది ఉంటుంది. ఆ సమాజంలో ఉన్నటువంటి వాస్తవిక పరిస్థితుల అనివార్యతే సిద్ధాంతాన్ని రూపొందిస్తాయి. అట్లా చూసుకున్నప్పుడు సమాజంలో ఇప్పటికీ ఉనికిలోకి వచ్చిన ఏ సిద్ధాంతమైనా సామాజిక వ్యవస్థ పునాదిగానే ఏర్పడినటువంటి సిద్ధాంతాలు. అటువంటి ఒకానొక క్రమంలోనే భారతీయ వ్యవస్థలో కులం పుట్టింది. మొదట వర్ణంగా ఉన్నది, తరువాత కులంగా రూపాంతరం చెందింది. కులం వల్ల భారతీయ సమాజం అనేక విపత్కర పరిస్థితులను ఎదుర్కొన్నది. తద్వారా మనిషి అస్తిత్వమే ప్రతిఘటన నిర్మాణమై ఉండే పరిస్థితి ఏర్పడింది. మనిషి అస్తిత్వం కోసం చేసే సంఘర్షణే మానవ నాగరికతకు మూలం. ఈ క్రమంలో రెండువేల ఏళ్లుగా మానవ పరిణామక్రమాన్ని అత్యంత ప్రభావితం చేసిన కుల వ్యవస్థ మూలాల్ని కనుక్కోవడం కోసం చాలా మంది ప్రయత్నం చేశారు. బుద్ధుడు, చార్వాకుడు మొదలుకొని రాజులు, తత్వవేత్తలు, సామాజిక ఉద్యమకారులు వేల సంవత్సరాలుగా ఉద్యమిస్తూ, సంఘర్షణకు ఉపక్రమిస్తూ తత్ఫలితంగా అంబేద్కర్ 20వ శతాబ్దం కంటే ముందు ఒక సిద్ధాంతం చేశాడు. ఆ సిద్ధాంతం కుల నిర్మూలన సిద్ధాంతం. ఇప్పటి బహుజన సిద్ధాంతానికి మారు పేరే కులనిర్మూలన సిద్ధాంతం.

మను సిద్ధాంతం ప్రకారం నిచ్చెనమెట్ల వ్యవస్థలో బహుజనులు కింది భాగాన ఉన్నారు. బహుజనులను పీడితులుగా మారబడడానికి ప్రధాన కారణం కులం. కాబట్టి కులం పుట్టుక, పెరుగుదల, దాని పనితీరు ఏ విధంగా ఉందో అధ్యయనం చేయడం, దానినుండి కుల నిర్మూలన సిద్ధాంతాన్ని అర్థం చేసుకోవడం, కుల నిర్మూలన సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టడమే బహుజన సిద్ధాంతం.

కులం పుట్టుకకు సంబంధించి అంబేద్కర్ లోతైన అధ్యయనం చేశాడు. ఆర్యావర్తనం జరుగక ముందు భారతదేశంలో కులం అనేది లేదని పేర్కొంటూ “బహిర్వివాహ కట్టుబాటు (Exogamy) ఆదిమ యుగాలలో బహిర్వివాహ పద్ధతి ఎంత విస్తారంగా అమలయ్యిందో

ప్రత్యేకంగా వివరించవలసిన పనిలేదు. నాగరికతా వికాస క్రమంలో బహిర్వివాహ పద్ధతి తన ప్రాధాన్యతను కోల్పోయింది. అతి దగ్గరి రక్త బంధువులు మినహా వివాహ విషయంలో ఎలాంటి సాంఘిక ఆంక్షలు పని చేయని స్థితి ఏర్పడింది. భారత ప్రజల విషయంలో బహిర్వివాహం అనే ఆచారం/కట్టుబాటు ఈనాటికీ ప్రబలంగానే వున్నది. తెగలు ఏనాడో అంతరించి పోయినా భారత సమాజం తెగల వ్యవస్థ నాటి జ్ఞాపకాలను పట్టి వేలాడుతూనే వుంది. పెళ్ళిని శాసించే నియమాలను చూస్తే బహిర్వివాహ పద్ధతి ఎంత శక్తి వంతంగా పని చేస్తున్నదో మనకు అర్థం అవుతుంది. సపిండ (రక్త బంధువులు) వివాహాన్నే కాదు, సగోత్ర (ఒకే మూల పురుషుని వారసుల) వివాహాన్ని కూడా భారత సమాజం అంగీకరించదు. దీన్ని మహా పాపంగా భావిస్తుంది."[1]

భారతదేశానికి ఆర్యావర్తనం జరుగకముందు ప్రజలు ఇక్కడ గుంపులు గుంపులుగా జీవించేవారు. గుంపులుగా జీవించడాన్ని గణ సామ్రాజ్యం అనేవారు. ఒక గుంపు వాళ్ళు ఇంకో గుంపువారితో పెళ్ళిళ్ళు చేసుకునేవారు. ఈ విధమైన వివాహాన్ని బహిర్వివాహం అంటారు. ఆర్యులు వచ్చిన తర్వాత ఆయా గుంపులవాళ్ళు మాత్రమే పెళ్ళిళ్ళు చేసుకోవడం మొదలయ్యింది. ఈ విధంగానే భారత దేశంలో కులం పుట్టిందని అంబేద్కర్ పేర్కొన్నాడు. "భారత దేశానికి సంబంధించినంత వరకూ కులాల పుట్టుక అన్నది బహిర్ వివాహం పైన అంతర్ వివాహాన్ని ఆపాదించడం వల్ల ఏర్పడిన పరిణామం. అయితే బహిర్ వివాహ పద్ధతిని అచంచలంగా పాటించే సమాజంలో అంతర్ వివాహ పద్ధతిని ప్రవేశపెట్టడం చాలా గడ్డు సమస్య. అలలు అలలుగా వ్యాపించే బహిర్ వివాహ సముద్రంలో అంతర్ వివాహ నియమాన్ని మునిగి పోకుండా కాపాడేందుకు ఎలాంటి విధానాలు ఉపయోగించబడ్డాయి అన్నది మనం అర్థం చేసుకోగలిగితే కులం చిక్కుముడిని విప్పగలిగినట్లే.

"బహిర్ వివాహంపై అంతర్ వివాహ ఆపాదనం అంటే కులం పుట్టుక" అన్నది నా ప్రతిపాదన అయితే ఇది చెప్పినంత తేలిక వ్యవహారం కాదు. కులంగా మారాలనుకుంటున్న ఒక

[1] భారతదేశంలో కులాలు వాటి పుట్టుక, పనితీరు, అభివృద్ధి. అంబేద్కర్, బి. ఆర్. పుట: 10.

ఊహాకల్పిత సముదాయాన్ని తీసుకుని దాని లక్ష్యం నెరవేరాలంటే అది ఏ విధానాలు పాటించాల్సి వుంటుందో కొద్దిగా విశ్లేషణ చేద్దాం. కులాంతర వివాహాలను నిషేధిస్తూ ఒక ఉత్తర్వు జారీ చేయడం ద్వారా ఆ సముదాయం సాధించేదేమీ వుండదు. ఎందుకంటే అంతర్ వివాహ పద్ధతి కన్నా ఎంతో ముందు నుంచీ బహిర్ వివాహ పద్ధతి బలంగా అమలులో వున్నది. అంతేకాక పరస్పర సన్నిహిత సంపర్కంతో సహజీవనం సాగిస్తున్న వివిధ సాంఘిక బృందాలు ఒకదానితో ఒకటి సంబంధబాంధవ్యాలను పెంచుకొని ఒక సమరూప సమాజంగా విలీనమై పోయేందుకే ఎక్కువగా ప్రయత్నిస్తుంటాయి. కుల నిర్మాతలు ఈ సహజమైన ధోరణికి విరుద్ధంగా, కుల నిర్మాణం దిశగా బలమైన చర్యలు చేపట్టాల్సి వుంటుంది. ఒక సముదాయంలోని ప్రజలు మరొక సముదాయం వారితో పెళ్ళి సంబంధాలు, ఏర్పరుచుకోకుండా ఒక శక్తివంతమైన పరిధిని గీయవలసి వుంటుంది."[2] ఆర్యావర్తనం ద్వారా బహిర్వివాహ పద్ధతి తీసుకురావడం కారణంగానే ఈ దేశంలో కులం పుట్టిందని అవగతం అవుతుంది. మొదలు వర్ణంగా ఉన్నది. ఈ వర్ణం క్రమంగా కులంగా మనుషుల్లో అసమానతలకు భీజాలు వేసింది. నిచ్చెనమెట్ల వ్యవస్థగా కులం రూపాంతరం చెందింది. మను సిద్ధాంతం ప్రకారం వర్ణవ్యవస్థలో ఉన్న బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్ర వర్ణాలలో ఉన్న వారే ఆయా వర్ణాలలోని కులాలుగా విభజించబడ్డారు. బ్రాహ్మణులు శాస్త్రాలు చదవాలి. క్షత్రియులు పాలన చేయాలి. వైశ్యులు వ్యాపారం చేయాలి. శూద్రులు పైన ఉన్న మూడు వర్ణాల వారికి సేవ చేయాలి అనే సిద్ధాంతమును మను సిద్ధాంతం ప్రకారం చట్టబద్ధం చేశారు. ఐదవ వర్ణంగా అతి శూద్రులను పేర్కొంటారు. వీరు ఊరికి దూరంగా నేట్టివేయబడ్డారు. ఆయా వర్ణాల వారు మను సిద్ధాంతం ప్రకారం సూచించిన విధంగానే పని చేయాలని చెప్పేదే నిచ్చెనమెట్ల వ్యవస్థ.

భారతీయ సమాజంలో అంతర్వివాహ పద్ధతి ద్వారా కులం పుడుతుందనే విషయం చెప్పుకున్నాం. ఇప్పుడు ఆ కులం ఏ విధంగా పని చేస్తుందనే విషయం గురించి తెలుసుకోవలసిన అవసరం ఉంది. కొందరు శ్రమ విభజనే కుల విభజన అనే దాన్ని బలపరుస్తారు. కులాన్ని శ్రమ

[2] భారతదేశంలో కులాలు వాటి పుట్టుక, పనితీరు, అభివృద్ధి. అంబేడ్కర్, బి. ఆర్. పుట: 10.

విభజనగా భావించేవారినుద్దేశించి అంబేద్కర్ ఈ విధంగా పేర్కొన్నాడు. "ఈ రోజుల్లో కూడా కుల వ్యవస్థను సమర్థించే వాళ్లుండడం ఒక దురదృష్టం. సమర్థించడం ఎన్నో రకాలు. అందులో ఒకటి – కుల వ్యవస్థను శ్రమవిభజన (పనిని పంచుకునే) పద్ధతితో పోల్చడం. అన్ని నాగరిక సమాజాలలోను శ్రమ విభజన పద్ధతి అత్యావశ్యకంగా ఉంటున్నది కనుక, అదే రకమైన కులవ్యవస్థ మన సమాజంలో ఉండడం తప్పుకాదని ఈ వాదాన్ని సమర్థించేవాళ్లు అంటున్నారు. ఈ వాదం వాస్తవానికి విరుద్ధం. కులవ్యవస్థ శ్రమ విభజనే కాదు. అది శ్రామికుల విభజన కూడా. నాగరిక సమాజానికి శ్రమ విభజన అవసరమే. అయితే శ్రమ విభజనతోపాటు శ్రామికుల విభజన జరగడం, వారి నడుమ అసహజమైన దాటడానికి వీలులేని అడ్డుగోడలు కట్టబడడం ఏ నాగరిక సమాజంలోను లేదు. అంతేకాదు, శ్రామికులలోని ఈ విభాగాలు ఒక దానిపై ఒకటి నిమ్నోన్నత కులాలవారీగా నిర్మించబడ్డ వారసత్వపు నిరంకుశత్వం ఇది. శ్రామికులలో శ్రామికులు హెచ్చుతగ్గు తారతమ్యాలతో తరగతులుగా విభజింపబడ్డ ఈ రకమైన పద్ధతి మరి ఏ దేశంలోను లేదు. మరొక విషయం ఏమిటంటే భారతదేశంలోని ఈ కార్మిక విభజన స్వచ్ఛందమైనట్టిది కాదు. వారి వారి సహజ స్వభావాలను, అభిరుచులను బట్టి చేయబడ్డ విభజన కాదది. సాంఘిక సామర్థ్యాన్ని, వ్యక్తిగత సామర్థ్యాన్ని అభివృద్ధి పరచాలంటే ముందుగా తన జీవిత మార్గాన్ని తాను ఎన్నుకొని పురోగమించగల సామర్థ్యాన్ని మనం వ్యక్తిలో పెంపొందించాలి. ఈ సూత్రం కుల వ్యవస్థలో పూర్తిగా అతిక్రమించబడింది. స్వభావసిద్ధమైన, సురక్షితమైన, శక్తి సామర్థ్యాలను బట్టి కాక, కేవలం తల్లిదండ్రుల సాంఘిక స్థాయిని బట్టి వ్యక్తులు చేయవలసిన పనులను ముందుగానే నిర్ణయించడం కులవ్యవస్థలోని ముఖ్యోద్దేశం."[3] కులం శ్రమతో విభజించబడినది అని చెప్పడం సరైనది కాదు. ఎందుకనగా పుట్టుకతోనే మనిషి ఏ పని చేయాలనే నిబంధనను మను సిద్ధాంతం చట్టబద్ధం చేయడంవలన ఇష్టం ఉన్నా లేకపోయినా పుట్టిన  కులమే మనం ఏ పని చేయాలో నిర్ణయిస్తుంది. మను సిద్ధాంతం ప్రకారం శ్రామికుడు స్వేచ్ఛాయుత జీవితాన్ని ఏర్పాటు చేసుకోలేకపోయాడు.

---

[3] కులనిర్మూలన. అంబేడ్కర్, బి. ఆర్. పుట: 28. 29.

కులం సజీవంగా ఉండడంకోసం అందుకు కఠిన  నియమాలు అవలంభించుకున్నారు. “దీన్ని బట్టి, కులం పుట్టుకకు నిర్వహణకూ వివాహ యోగ్యత కల స్త్రీ, పురుషుల సంఖ్య సమానంగా వుండడం అనేది అతి కీలకమైన సమస్య అని చెప్పవచ్చు. ఈ సంఖ్యా సమానత్వాన్ని ప్రకృతికి వదిలేస్తే కుదరదు. ఎందుకంటే భార్య, భర్త ఇద్దరూ ఒకేసారి మరణించినప్పుడు మాత్రమే సంఖ్యా సమానత్వం సాధ్యం. అది ఎప్పుడో ఒకసారి కానీ జరగదు, భార్యకన్నా భర్త ముందే మరణించవచ్చు. అప్పుడు ఆమె ఆ సమూహంలో ‘అదనపు స్త్రీ’ అవుతుంది. ఆమెను ఎలాగో వదిలించుకోవాలి. లేకపోతే ఆమె అంతర్ వివాహ కట్టుబాటును ఉల్లంఘించే అవకాశం వుంది. అదే విధంగా భార్యముందుగా మరణించి భర్త మిగిలినప్పుడు, అందరూ ఆయనపై సానుభూతి చూపవచ్చు. కానీ ‘అదనపు పురుషుడి’గా అతనివల్ల తలెత్తే సమస్య నుంచీ బయటపడాలంటే అతన్ని కూడా ఎలాగో వదిలించుకోవాలి. లేకపోతే అతను కులం కట్టును ధిక్కరించవచ్చు. అలా ‘అదనపు స్త్రీ లేక అదనపు పురుషుడు’ కులానికి ఎదురయ్యే అతిపెద్ద సవాళ్ళు. వాళ్ళ సంగతి పట్టించుకోకుండా, వారి సమస్యకు పరిష్కారం చూపకుండా వదిలేస్తే, వారు కులం బయటి వారితో సంబంధాలు పెట్టుకుంటారు. అంతేకాదు కులం బయటి వారి ద్వారా సంతానాన్ని కూడా పొంది కులం లోపలికి తీసుకు వచ్చే ప్రమాదం వుంటుంది.

‘కులం’గా మారాలనుకుంటున్న మన ఊహాజనిత సముదాయం, ఈ ‘అదనపు స్త్రీ, అదనపు పురుషుని’ సమస్యను ఎలా పరిష్కరించగలదో కొద్దిగా ఆలోచిద్దాం. మొదట ‘అదనపు స్త్రీ’ సమస్య గూర్చి ఆలోచిద్దాం. కులంలోపల అంతర్ వివాహ పద్ధతిని కాపాడ్డానికి అదనపు స్త్రీని రెండు విధాలుగా వదిలించుకోవచ్చు......మొదటిది; మరణించిన భర్త చితి మంటల్లో ఆమెను కూడా కాల్చేయడం......రెండవ మార్గం: ఈమె మళ్ళీ పెళ్ళి చేసుకోకుండా, జీవితాంతం వితంతువుగానే వుండిపోయేలా కట్టడి చేయడం రెండవ మార్గం.”[4] కులం అనే వ్యవస్థను సజీవంగా ఎల్లప్పటికీ ఉంచడం కోసం మనం పుట్టడానికి ప్రధాన కారణమైన స్త్రీని, భర్త మరణిస్తే భర్తతోపాటు చంపడం అనేది చాలా ఘోరమైన పని. ఇదే పరిస్థితి పురుషులకు మాత్రం

[4] భారతదేశంలో కులాలు వాటి పుట్టుక, పనితీరు, అభివృద్ధి. అంబేడ్కర్, బి. ఆర్. పుట: 11, 12.

వర్తించదు. ఒకవేళ భార్య చనిపోతే భర్తకు సపర్యాలు చేయడం కోసం ఎవరో ఒకరు ఉండాలని, భార్య చనిపోయిన పురుషుడికి చిన్నపిల్లనైన ఇచ్చి పెళ్లి చేయడం గమనార్హం. ఈ విధంగా మనదేశంలో కుల వ్యవస్థను సజీవంగా ఉంచడం కోసం ఇలాంటి హేయమైన చర్యలకు పాటుపడడం అనేది సరయిన పని కాదు.

హిందూమత కులవ్యవస్థలో తమ కులంపట్ల అభిమానం తప్పా ఇతర కులాలపట్ల ఎలాంటి సానుభూతి ఉండదని ఆదిమవాసులను ఉదహరిస్తూ అంబేడ్కర్ ఇలా పేర్కొన్నాడు. "మినహాయించబడి, పాక్షికంగా చేర్చుకోబడిన ప్రాంతాలను గురించి లోగడ జరిగిన చర్చలు భారతదేశంలో ఆదిమవాసులనబడుతున్న తెగల పరిస్థితి ఏమిటో తెలుసుకోవడానికి కొంత అవకాశం ఇచ్చాయి. ఈ తెగల ప్రజలు ఒక కోటి ముప్పై లక్షల మంది ఉన్నారు. బహుశ ఇంకా ఎక్కువ మందే ఉండవచ్చు. వారందరినీ క్రొత్త రాజ్యాంగం నుంచి మినహాయించడం ఉచితమా, అనుచితమా అన్న ప్రశ్నలను అలా ఉంచి – వాళ్ళ వాస్తవ పరిస్థితిని గురించి ఆలోచించి చూస్తే అది చాలా దుర్భరంగా ఉంటుంది. తమ నాగరికత కొన్ని వేల సంవత్సరాల నాటిదని గొప్పలు చెప్పుకొనే ఈ దేశంలో ఈ నాటికి ప్రాచీన కాలంనాటి దుర్భర అనాగరిక పరిస్థితిలోనే నివసిస్తున్నారంటే ఏమనాలి? కాని ఇది మాత్రం నగ్న సత్యం. ఇన్ని వేల సంవత్సరాలుగా ఈ దురదృష్టవంతులు నాగరికులు కాలేకపోవడం ఒక్కటే కాక ఇందులో కొందరు దుష్టవృత్తుల నవలంభించే దుస్థితికి దిగజారి నేరస్తజాతులు (క్రిమినల్సు) గా పరిగణించబడుతున్నారు. కోటి ముప్పై లక్షల మంది, నాగరికత మధ్య బ్రతుకుతూ అనాగరిక ఘోర దుస్థితిలో ఉండిపోవడం! పైగా వంశపరంపరగా నేరస్తులుగా బ్రతకడం! దీనికి హిందువులు సిగ్గయినా పడకపోవడం! ప్రపంచంలో ఎక్కడా లేని విచిత్ర పరిస్థితి ఇది. ఈ ఆదిమవాసుల్ని నాగరికులుగా మార్చడానికి, గౌరవ ప్రదమైన వృత్తులు చేపట్టేలాగ చేయడానికి అసలు ప్రయత్నమే జరగలేదు. ఎందువల్ల?"[5] ఈ దేశంలో ఉన్న ఆదిమవాసులు హిందూ దేవుళ్లను నమ్ముకొని పూజచేస్తూ ఉండడం గమనార్హం. హిందూ దేవుళ్లను పూజించినప్పటికీ కూడా వాళ్ళ యొక్క ఆటవిక దుర్భర పరిస్థితుల

[5] కులనిర్మూలన. అంబేడ్కర్, బి. ఆర్. పుట: 35. 36.

నుండి బయటకు తీసుకురావడం కోసం మిగతా హిందూ కులాలవారు ఎలాంటి ప్రయత్నం చేయరు. చేయకపోగా కనీసం సానుభూతి కూడా చూపించే విధానం మనకు కనిపించదు. కులం అనేది తమ కులం కోసం మాత్రమే పని చేస్తుంది తప్ప, ఇతర కులాలకు ఎలాంటి చేదోడువాదోడుగా ఉండదని చెప్పడానికి తగిన ఉదాహరణ ఇది.

కులం యొక్క పనితీరు అనేది ప్రమాదకరమైనది అని చెప్పవచ్చును. గుణాన్ని బట్టి హెచ్చుతగ్గులు ఉండొచ్చు కానీ, కులాన్ని బట్టి హెచ్చుతగ్గులు ఉండడం, కులాన్ని బట్టి మర్యాద ఇవ్వడం అనేది సముచితమైన పనికాదు. మను సిద్ధాంతం ద్వారా ప్రకటితమైన ఈ కుల వ్యవస్థలో సమతా భావం అనేది కనిపించదు. కులం యొక్క పనితీరు పరిశీలిస్తే వేల సంవత్సరాలుగా అగ్ర కులం అనేది కింది కులాలపై పెత్తనం కొనసాగిస్తూనే ఉంది. ఈ విధానం వల్ల ఎస్సీ, ఎస్టీ, బిసి. మైనారిటీ మరియు మహిళలు నేటికి కూడా అగ్రకుల ఆధిపత్య ధోరణిలో పీడింపబడడం కొనసాగుతూనే ఉంది. దేశంలో ఇప్పటికి కూడా బహుజనులను బహిష్కరించడం, దాడులు చేయడం, హత్యలు చేయడం, అవమానించడం వంటి పరిణామాలు చేపడుతూనే ఉన్నారు. కులం ఉన్నంతవరకు బహుజనులు నష్టపోతూనే ఉంటారని చెప్పడంలో ఎలాంటి సందేహం ఉండదు. కాబట్టి కుల నిర్మూలనే బహుజనులకు మేలైనదని అంబేడ్కర్ అభిప్రాయం.

కులం మనిషి యొక్క మెదళ్ళలోకి ఇంకిపోయింది. ప్రస్తుతం కులం అనే అస్తిత్వం లేకుండా మనిషి మనుగడ సాగించలేకపోతున్నాడు. ప్రతి కులంవాడు మాది గొప్ప కులమనే గర్వంతో ముందుకుపోతున్నాడు. ఇలాంటి పరిణామ క్రమంలో కులం అనేది దినదినాభివృద్ధి చెందుతుంది. ఇది ఇలాగే కొనసాగితే ప్రపంచం మొత్తం కులం వ్యాపిస్తుందని అంబేడ్కర్ పేర్కొన్నాడు. "భారతదేశంలో కులం అనేది వునికిలో వున్నంతవరకూ హిందువులు ఇతరులను పెళ్ళి చేసుకోవడం కానీ, ఇతరులతో ఎలాంటి సాంఘిక సంపర్కం పెట్టుకోవడం కానీ

జరగనిపని. ఒకవేళ హిందువులు ప్రపంచంలో ఏ ఇతర ప్రాంతాలకైనా వలసపోతే అప్పుడు కులం ప్రపంచ సమస్య అవుతుంది”[6] అని పేర్కొనడంలో ఎలాంటి సందేహం లేదు.

బహుజనులను కులము వేల సంవత్సరాలుగా పట్టిపీడిస్తున్నటువంటి ఒక వ్యాధి అని చెప్పవచ్చు. కులం వల్లనే బహుజనులకు సమాజంలో సరైన గుర్తింపు దక్కడం లేదు. కులం వల్లనే బానిసత్వం అలవడుతుంది. కులం వలన అవమానాలు ఎదుర్కొంటున్నారు. కులం వల్లనే దాడులు జరుగుతున్నాయి. కులం ఎక్కడైతే పుట్టిందో దాని విరుగుడు కూడా అక్కడే ఉంటుందని అంబేద్కర్ చెప్పాడు. దీనినే కులనిర్మూలన సిద్ధాంతం అంటారు. ఎగ్జాగామి కారణంగానే కులం పుట్టిందని, ఎగ్జాగామి పోతే కులం పోతుందని చెప్పి బహిర్వివాహ పద్ధతిని ప్రవేశపెట్టాలని అంబేద్కర్ పేర్కొన్నాడు. ఈ విధంగా చేయడమే కులనిర్మూలనకు పరిష్కారం అని పేర్కొన్నాడు. రక్త సమిశ్రం జరిగేంత వరకు కులనిర్మూలన జరుగదని పేర్కొన్నాడు.

ఒక కులం వాళ్ళు ఇంకో కులం వారిని చేసుకున్నంత మాత్రాన వెంటనే కులం పోదు కొంత సమయం పడుతుంది. సమాజంలో బహిర్వివాహ పద్ధతి అనేది సహజంగా అయినప్పుడు తర్వాత వచ్చిన తరం వారి నుండి మెల్లగా కులం అంతరించడానికి అవకాశం ఉంటుందని అంబేద్కర్ పేర్కొన్నాడు. లక్ష్యం ఎంత గొప్పదైనప్పటికి లక్ష్య సాధన పద్ధతులు సరిగ్గా లేనట్లయితే ఎంత లక్ష్యమైన నిర్వీర్యం అవుతుందని అంబేద్కర్ పేర్కొన్నాడు.

గుంపులుగా జీవిస్తున్న కాలంలో ఒక గుంపు వారు ఇంకో గుంపు వాళ్ళను పెళ్లి చేసుకునేవాళ్ళు. అప్పటికి కులం అనేది లేదు. ఈ దేశంలోకి ఆర్యులు వచ్చిన తర్వాత ఏ గుంపులలో ఉన్నవాళ్ళు ఆ గుంపు వాళ్లనే పెళ్లి చేసుకోవాలనే నిబంధన తీసుకొచ్చారు. ఆయా గుంపుల వాళ్లే పెళ్ళి చేసుకోవాలనే నిబంధన ఉన్న కారణంగానే, ఒక్కో గుంపు ఒక్కో కులంగా రూపుదిద్దుకున్నాయి. కావున కులం అనేది ఈ విధంగా పుట్టిందని పేర్కొన్నాడు. ఏ కులం వాళ్ళు ఆ కులం వాళ్ళనే పెళ్లి చేసుకున్నంత కాలం కులం అనేది బలంగా పని చేస్తుంది. ఇది

[6] భారతదేశంలో కులాలు వాటి పుట్టుక, పనితీరు, అభివృద్ధి. అంబేడ్కర్, బి. ఆర్. పుట: 5.

అంతర్వివాహ పద్ధతి. కులం పోవాలంటే రక్త సమిశ్రం జరగాలని అంబేద్కర్ చెప్పాడు. రక్త సమిశ్రం అనేది వేరే కులం వారిని పెళ్లి చేసుకోవడం వల్ల జరుగుతుంది. ఈ విధంగా జరగడం వల్ల కులం అనేది పరిణామ క్రమంగా రద్దు అవుతుందని అంబేద్కర్ చెప్పాడు.

కులనిర్మూలన అనేది సంఘపరివర్తన ద్వారా జరుగుతుంది. సంఘపరివర్తన అనేది బహిర్వివాహ పద్ధతి ద్వారా జరుగుతుంది. బహిర్వివాహ పద్ధతి ద్వారా సంఘ పరివర్తన జరిగినప్పుడు బహుజనులలో ఐక్యత అనేది వస్తుంది. ఐక్యత సాధించినప్పుడే బహుజన ఆశయం నెరవేరుతుంది. కులం అనేది ఎప్పటికీ కూడా వ్యత్యాసానికి, అనైక్యతకు సూచికనే గాని, కుల భావజాలంతో ఉంటూ అందరం ఒక్కటవుదాం అని అనుకోవడం కష్టంతో కూడుకున్న పని. ఒకవేళ ఈ దిశగా బహుజనులు విజయం పొందినప్పటికీ అది ఎక్కువకాలం నిలబడలేకపోవచ్చు. కావున నిజమైన బహుజనోద్యమ లక్ష్యం నెరవేరాలంటే కులనిర్మూలన దిశగా అడుగులు వేయవలసిన అవసరం ఉంది.

దళిత సాహిత్య ఆవిర్భావ కాలంలో ఎవరు దళితులు అనే అంశంపై విస్తృతమైన చర్చ జరిగింది. దళితులు మాత్రమే దళిత కవిత్వం రాయాలని చర్చ ఒకవైపు జరుగుతున్నప్పటికీ, అందరూ కలిసి దళితుల సమస్యలను ప్రధాన భూమికగా చేసుకొని రచనలు చేశారు. దళితవాదం గురించిన చర్చ జరిగిన తొలినాళ్లలోనే కొందరికి బహుజన వాద స్పృహ కూడా కలిగింది. కానీ బహుజన భావనకు మొదటగా అంత ఆదరణ లభించలేదు. బీసీ వాదాన్ని ప్రత్యేకంగా వినిపిస్తున్న తొలినాళ్లలో బీసీలను ఉద్దేశించి బహుజనులు అని, కేవలం బహుజన వాదాన్ని బీసీలకే పరిమితం చేసే ప్రయత్నం జరిగింది. ఎవరు దళితులు అనే చర్చ జరిగినంత విస్తృతంగా, ఎవరు బహుజనులు అనే చర్చ జరగలేదు. ఎవరికి తోచిన భావనను వాళ్లు తెలిపారు కానీ, ఎక్కువగా చర్చ జరగలేదనే చెప్పవచ్చు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మాత్రం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, స్త్రీలందరిని బహుజనులుగా ఆమోదించడంలో పెద్దగా అభ్యంతరాలు చూపడం లేదనే చెప్పవచ్చు. ప్రారంభకాలంలో ఎక్కువగా స్త్రీలకు సంబంధించిన, షెడ్యూల్డ్ కులాకు సంబంధించిన కవిత్వమే ఎక్కువగా చెప్పే ప్రయత్నం చేశారు. బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత

ముస్లీంలకు సంబంధించిన సమస్యలను వ్యక్తపరచడానికి ఆసక్తి చూపారు. తదనంతరం ముస్లీంల సమస్యలను భూమికగా చేసుకొని విస్తృత కవిత్వం వెలుగులోకి వచ్చింది. నేటికి కూడా వస్తూనే ఉంది. 2000ల సంవత్సరం తర్వాత బీసీ కులాలవాళ్ళు కొంతమంది బిసి వాదాన్ని తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. ఆయా కాలాల్లో బీసీ వాదాన్ని బలంగా వినిపించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇంకా బీసీలకు సంబంధించిన అంశాలను విభిన్న కోణాల్లో కవిత్వం రావలసిన అవసరం ఉంది. అటవీ ప్రాంతంలో ఉంటూ ఎంతో దుర్భరమైన జీవితాలను అనుభవిస్తున్న గిరిజనుల గురించి కవిత్వంగా అక్కడక్కడ పేర్కొంటున్నారు. గిరిజన సమస్యలను కేంద్రీకరిస్తూ బహుజన కవులు రచనలు వెలువరిస్తున్నారు. బహుజనులకు ఎక్కడ అన్యాయం జరుగుతుందో పసిగట్టనంతకాలం మోసపోతూనే ఉంటారు. నేటికి కూడా దేశం నలుమూలల కుల వివక్ష అనేది కనిపిస్తూనే ఉంది. అంతరిక్షంలో మానవుడు సంచరించే కాలంలో కూడా ఆత్మగౌరవం కోసం పోరాడే దుస్థితి రావడం హేయమైన చర్యగా భావించాలి. ఇలాంటి దుస్థితి నుండి బహుజనులకు విముక్తి లభించే వరకు బహుజనుల కవులు కలం కదుపుతూనే ఉంటారనడంలో ఎలాంటి సందేహం లేదు. దేశం నలుమూలల బహుజనులకు సంబంధించి ఎలాంటి అవాంతరాలు జరిగిన బహుజన కవల నుండి బలమైన గొంతుక వినబడుతుంది. బహుజన కవులు అత్యుత్సాహంతో నిరంతరం రచనలు చేస్తూనే ఉన్నారు. భవిష్యత్ తరానికి మార్గదర్శకమైన సూచనలను రచనల ద్వారా వెలువరిస్తూనే ఉన్నారు. బహుజనలు ప్రజలు ఐక్యతగా ఉద్యమించి, సత్ఫలితాలు పొందడమే బహుజన కవుల యొక్క అంతిమ లక్ష్యం.

# ఉపయుక్త గ్రంథసూచి

# ఉపయుక్త గ్రంథ సూచి


1. అంజయ్య, పున్న. *చేనేత కవిత.* నల్లగొండ: సాహితీ మేఖల ప్రచురణలు, 2015.
2. అరుణకుమారి, జి. తెలుగు కవిత్వం భవిష్యద్దర్శనం. డి. లిట్ సిద్ధాంత గ్రంథం, 2008.
3. అశోక్ తేజ, సుద్దాల. *నేలమ్మా నేలమ్మా*....(గేయ రూప కవిత్వం). హైదరాబాదు. నవచేతన పబ్లిషింగ్ హౌస్, 2016.
4. అస్మిత స్త్రీలు. నీలి మేఘాలు. హైదరాబాదు: స్వేచ్ఛ ప్రచురణలు, 1996.
5. ఆరుద్ర. సమగ్ర ఆంధ్ర సాహిత్యం(మొదటి సంపుటి). హైదరాబాదు: తెలుగు అకాడమి, 2012.
6. ఇనాక్, కొలకలూరి. *సర్పయాగం.* అనంతపురం: జ్యోతి గ్రంథమాల, 2016.
7. ఇబ్రహీం నిర్గుణ్. *ఇప్పుడేది రహస్యం కాదు.* హైదరాబాద్: అనుపమ ప్రింటర్స్, 2017.
8. ఈశ్వరరావు, శెట్టి. గురజాడ రచనలు. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2007.
9. ఉదయమిత్ర. *కాలిబాట.* మహబూబ్ నగర్: పాలమూరు అధ్యయన వేదిక, 2014.
10. ఉమాకాంతం, అక్కిరాజు. నేటికాలపు కవిత్వం. వావిళ్ళ రామ శాస్త్రులు అండ్ సన్స్, 1928
11. ఎండ్లూరి, *తెలుగునాట దళిత ఉద్యమం.* హైదరాబాదు: సమాంతర ప్రచురణలు, 2017.
12. ఎస్.ఎస్.రాజు, (సంపా). రూప పరిశీలన. హైదరాబాద్: శ్రీ సత్య ప్రచురణలు, 2006.
13. ఎల్లయ్య, వేముల(సంపా). *ముల్కి.* హైదరాబాద్: హైదరాబాదు బుక్ ట్రస్ట్, 2005.
14. ఎల్లయ్య, వేముల. *ముల్కి.* హైదరాబాద్: గుంపు సాహితీ సంస్థ, 2011.
15. ఐలయ్య, కంచ. నేను హిందువు నెట్లయిత. హైదరాబాదు: హైదరాబాద్ బుక్ ట్రస్ట్, 2000.
16. ఐలయ్య, కంచ. మన తత్వం. హైదరాబాద్: హైదరాబాద్ బుక్ ట్రస్ట్, 2000.
17. ఓల్గా. *ఓల్గా కవితలు కొన్ని.* హైదరాబాదు: స్వేచ్ఛ ప్రచురణలు, 2011.
18. కరీముల్లా, షేక్(సంపా). *కవాతు.* విజయవాడ: మిత్రా ప్రింటర్స్, 2008.
19. కరీముల్లా, షేక్. *ఎదురుమతం.* ఆంధ్రప్రదేశ్: ముస్లీం రచయితల సంఘం, 2015.
20. కవులు, మిత్రులు, విద్యార్థులు. *నక్షత్ర ధూళి.* హైదరాబాదు: రోష్ని పబ్లికేషన్, 2016.

21. కాన్సీరామ్. చెంచాయుగం. హైదరాబాద్: సమాంతర పబ్లికేషన్స్, 2007.

22. కాశీం, సి. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ. హైదరాబాదు: స్నేహ ప్రచురణలు, 2011.

23. కాశీం, సి. రిజర్వేషన్ వ్యతిరేక ఆందోళనలు. హైదరాబాదు: స్నేహ ప్రచురణలు, 2018.

24. కిరణ్ కుమార్, సి. *అక్షర జాబిలి.* హైదరాబాదు: అంకుష్, 2016.

25. కుసుమ ధర్మన్న. మా కొద్దీ నల్ల దొరతనం. విజయవాడ: ప్రజాశక్తి బుక్ హౌస్, 2018.

26. కుసుమ ధర్మన్న. హరిజన శతకము. హైదరాబాద్: హైదరాబాద్ బుక్ ట్రస్ట్, 2003.

27. కృపాకర్ మాదిగ,పొనుగోటి(సంపా). *కైతునకల దండెం.* హైదరాబాద్: చరిత ఇంప్రెషన్స్, 2008.

28. కృష్ణ, అరసవిల్లి. *తడి ఆరని నేల.* హైదరాబాదు: పాలపిట్ట బుక్స్, 2012.

29. కృష్ణ, కదిరె. *బహుజన.* హైదరాబాదు:భూమి బుక్ ట్రస్ట్, 2017.

30. కృష్ణ, వి. *కావ్యపూలు.* హైదరాబాదు: అన్వేషి రీసెర్చ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్, 2017.

31. కృష్ణయ్య, బి(సంపా). *అంబేద్కర్ అనంతర దళిత ఉద్యమాలు, సాహిత్యం.* వరంగల్: డా. బి.ఆర్ అంబేద్కర్ స్టడీస్ సెంటర్ (యు.జి.సి), 2011.

32. కృష్ణారెడ్డి, పొనుగోటి. *మనుస్మృతి.* విజయవాడ: జయంతి పబ్లికేషన్స్, 2017.

33. కేశవకుమార్(సంపా). దళిత మేనిఫెస్టో. హైదరాబాదు: విస్ఫోటన ప్రచురణ, 1995.

34. కొండలరావు, కె. *ఈ శతాబ్ది బి.సి.వాదం.* హైదరాబాదు: చరిత ఇంప్రెషన్స్, 2007.

35. కోటేశ్వరరావు, నేరెళ్ళ. రాజ్యాధికారం. హైదరాబాదు: శివశక్తి పబ్లికేషన్స్, 2016.

36. ఖాజా. *ముస్లింవాద తాత్వికత.* హైదరాబాదు: హేలీ ప్రింట్ మీడియా, 2005.

37. గుడిపాటి, అభివ్యక్తి. హైదరాబాదు: స్పృహ సాహితీ సంస్థ, 2006.

38. గుడిపాటి. అభివ్యక్తి కవిత్వ విమర్శ. హైదరాబాదు: స్పృహ సాహితీ సంస్థ, 2006.

39. గురజాడ రచనలు కవితల సంపుటి. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2007 .

40. గోపీనాథ్, ఎం. ఎఫ్. *కులాంకలీ.* ఖమ్మం: పూలే-అంబేడ్కర్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, 2011.

41. గౌరీశంకర్, జూలూరి. *కవిత్వంలో బిసి సూర్యోదయం.* హైదరాబాదు: స్పృహ సాహితీ సంస్థ, 2015.

42. గౌరీశంకర్, జూలూరు(సంపా). *వెంటాడే కలాలు.* కోదాడ: స్పృహ సాహితీ సంస్థ, 2001.

43. గౌరీశంకర్, జూలూరు. ఓబిసి. హైదరాబాదు: స్పృహ సాహితీ సంస్థ, 2007.

44. గౌరీశంకర్, జూలూరు. నాలుగో కన్ను. కోదాడ&హైదరాబాదు: స్పృహ సాహితీ సంస్థ, 2005.

45. గౌరీశంకర్, జూలూరు. బీసీ కులాలు సంచార జాతులు. హైదరాబాదు: అడుగు జాడలు పబ్లికేషన్స్, 2018.

46. చంద్రశేఖర రెడ్డి, రాచపాళెం. ఆధునికాంధ్ర కవిత్వం– ఉద్యమాలు – సందర్భాలు. అనంతపురం: సరాలు ఆర్ లక్ష్మీ లౌకికనాథ కోలు, 2002.

47. చంద్రశేఖర్, ఎస్జీడి. ఆధునికాంధ్ర కవిత్వం ఆవిర్భావ వికాసాలు. తిరుపతి: ఎస్జీడి చంద్రశేఖర్ 60వ జన్మదిన వేడుకలు నిర్వహణ కమిటీ, 2012.

48. చంద్రశేఖర్, ఎస్జీడి. వచన కవిత్వం: కుందుర్తి పాత్ర. తిరుపతి: ఎస్జీడి ప్రచురణలు, 1985.

49. చినవీరభద్రుడు. వందేళ్ళ తెలుగు కవిత. విజయవాడ: ఎమెస్కో ప్రచురణ, 2001.

50. చిన్నారావు, యాగాటి. నూరేళ్ళ దళిత ఉద్యమం. హైదరాబాద్: సమాంతర పబ్లికేషన్స్, 2012.

51. చైతన్యప్రకాశ్. *ఆమె.* ఆలగడప: మట్టిముద్రణలు, 2015.

52. జగన్నాథం, పేర్వారం(ప్ర. సంపా). డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు – ప్రసంగాలు(సంపుటం. 1). హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రచురణలు, 1993

53. జనజ్వాల. *రేపు భూమి ముఖచిత్రం నా పోయెం.* మహబూబ్ నగర్: అరుణ్ గ్రాఫిక్స్, 2016.

54. జాషువ. గబ్బిలం. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. 2004.

55. జ్యోతి, పాకనాటి. *డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు సంపుటం-15.* హైదరాబాదు: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, 2016.

56. జ్యోతిరావు, పూలే. *గులాంగిరీ.* హైదరాబాదు: హైదరాబాదు బుక్ ట్రస్ట్, 2017.

57. జ్వలిత. *పరివ్యాప్తి.* హైదరాబాదు: నిరుపమ సంజన ప్రచురణలు, 2007.

58. తిరుమలరావు, జయధీర్. *అక్షర ప్రతిఘటన.* హైదరాబాదు: పోలవరం ట్రైబల్ ప్రొటెక్షన్ పోరం, 2014.

59. తోరుమలరావు, జయధీర్. దళిత గీతాలు. హైదరాబాదు: సాహితీ సర్కిల్, 1993.

60. దిలావర్. *లంబా హై సఫర్.* హైదరాబాదు: నసల్ కితాబ్ ఘర్, 2016.

61. దేవేందర్, అన్నవరం. *బువ్వకుండ.* కరీంనగర్: సాహితీ సోపతి, 2016.

62. ద్వా. నా. శాస్త్రి. తెలుగు సాహిత్య చరిత్ర. హైదరాబాదు: ప్రగతి పబ్లిషర్స్, 2008.

63. నగేష్ బాబు, మద్దూరి. *మీరేవుట్లు.* ఒంగోలు: బహుజన కెరటాలు ప్రచురణలు,1998౨ 2013.

64. నటరాజు, డి. *బహుజన శాసనం.* విజయవాడ: పల్లవి పబ్లికేషన్స్, 2017.

65. నటరాజ్, డి. అంబేద్కర్ మార్గం. విజయవాడ: పల్లవి పబ్లికేషన్స్, 2007.

66. నరసింహం. కె.వి.ఆర్. ఆధునికాంధ్ర కవితా సమీక్ష. విజయవాడ: గంగాధర పబ్లికేషన్స్, 1982.

67. నరసింహరాజు, సరికొండ. *చూపుడు వేలుపై సూర్యోదయం.* నాగార్జునసాగర్: సృజన ఆర్ట్స్ అకాడమి, 2015.

68. నరసింహారావు, ఆర్. అభ్యుదయ కవిత్వంలో ఆరుద్ర. హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1992.

69. నరసింహారెడ్డి, ఏనుగు. అంతరంగం. హైదరాబాద్: పాలపిట్ట బుక్స్, 2018.

70. నళిని, ఎస్. ఎస్. సాహిత్య విమర్శ పదాల డిక్సనరీ. హైదరాబాదు: నవోదయ బుక్ హౌస్, 2021.

71. నళిని. *స్త్రీవాదసాహిత్యం ఒక పరిశీలన.* హైదరాబాదు: వందన ప్రచురణలు, 2010.

72. నాగమ్మ, పూలే. *కులగీత.* కర్నూలు: మహాత్మా జ్యోతిరావు పూలే మెమోరియల్ ట్రస్టు, 2005. హెచ్.సి.యు.(ఎల్)

73. నాగయ్య, జి. తెలుగు సాహిత్య సమీక్ష(రెండవ సంపుటము). తిరుపతి: నవ్య పరిశోధక ప్రచురణలు, 2009.

74. నాగరాజు, పాపని(సంపా). దళిత ప్రతిఘటనా పోరాటాల నినాదం. 2013.

75. నారాయణ రావు, వెల్చేరు. తెలుగులో కవితా విప్లవాల స్వరూపం. USA: తానా ప్రచురణలు, 1978.

76. నారాయణ రెడ్డి, సి. *ఆధునికాంధ్ర కవిత్వం సంప్రదాయములు: ప్రయోగములు.* హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2007.

77. నారాయణరెడ్డి, సుంకిరెడ్డి. *గనుమ.* హైదరాబాదు: తెలంగాణ సాహితీ పబ్లికేషన్స్, 2010.

78. నిరంజన్, గుడిపల్లి. *ఎరుక.* నాగర్ కర్నూల్: పూలే–అంబేడ్కర్ అధ్యయన వేదిక, 2017.

79. నిరంజన్, గుడిపల్లి. *లంద పొద్దు.* నాగర్ కర్నూల్: పూలే–అంబేడ్కర్ అధ్యయన వేదిక, 2016.

80. నిర్మల, కొండేపూడి. *బాధశాప్తనది.* హైదరాబాదు: నవ్య ప్రచురణ. 1994.

81. నిర్మల, కొండేపూడి. *మల్టీ నేషనల్ ముద్దు.* హైదరాబాదు: అనుపమా ఆఫ్ సెట్ ప్రింటర్స్, 2001.

82. పద్మారావు, కత్తి. *ఆత్మ గౌరవ స్వరం.* గుంటూరు: లోకాయుత ప్రచురణలు, 2010.

83. పద్మారావు, కత్తి. *ఈ యుగం మాది.* గుంటూరు: లోకాయుత ప్రచురణలు, 2017.

84. పద్మారావు, కత్తి. *బహుజన దర్శనం.* హైదరాబాదు: అనుపమ ప్రింటర్స్, 2013.

85. పద్మారావు, కత్తి. బ్రాహ్మణవాదం – మూలాలు. హైదరాబాద్: లోకామత ప్రచురణలు, 2015.

86. పద్మారావు, కత్తి. *భూమిభాష.* గుంటూరు: లోకాయుత ప్రచురణలు. 2004.

*87.* పరిమళ్. మట్టిగంప. మహబూబ్ నగర్: పాలమూరు ప్రచురణలు, 2005.

88. పాలమూరు అధ్యయన వేదిక. *మేమున్నాం.* మహబూబ్ నగర్: పాలమూరు ప్రచురణలు. 2016.

89. ప్రతాప్ కుమార్, నేతల. *అన్నంగిన్నె.* పశ్చిమ గోదావరి: అంబేడ్కర్ సాహిత్య అకాడమీ, 2009.

90. ప్రభాకర రావు, జూపూడి. భారతదేశంలో కులాలు. హైదరాబాదు: భూమి బుక్ ట్రస్ట్, 2019.

91. ప్రభాకర్, బెల్లం. *అర్థం కాని సందర్భాలు.* కర్నూల్: శరణ్య సాహితీ సంస్థ ప్రచురణలు, 2016.

92. ప్రవీణ్ కుమార్, చితం (సంపా). *సమూహం.* హైదరాబాదు: బి.సి. రైటర్స్ వింగ్, 2016.

93. ప్రశాంత్, గుంటి. *మాలపల్లె.* గుంటూర్: జయంత్ పబ్లికేషన్స్, 2009.

94. ప్రసాదమూర్తి. *దళిత కవిత్వం.* ప్రకాశం: బహుజన కెరటాలు ప్రచురణ, 2016.

95. ప్రసాదమూర్తి. దళిత కవిత్వం. హైదరాబాద్: అంకుష్ ప్రింటర్స్, 2016.

96. ప్రసాద్, కలేకూరి. ఆంధ్రప్రదేష్ దళితులు. హైదరాబాదు: ప్రజాశక్తి బుక్ హౌస్, 2005.

97. బాలగోపాల్, కె. ఆదివాసులు వైద్యం, సంస్కృతి, అణచివేత. హైదరాబాదు: పర్స్పెక్టివ్స్, 2015.

98. బాలగోపాల్, కె. *దళిత.* హైదరాబాదు: పర్స్పెక్టివ్ సామాజిక శాస్త్రం/ సాహిత్యం, 2011.

99. బాలయ్య, పొన్నాల. *మిగ్గు.* హైదరాబాదు: తెలంగాణ రచయితల సంఘం, 2016.

100. బొజ్జా తారకం. *నేనడుగుతున్నాను.* హైదరాబాద్: అనుపమ ప్రింటర్స్, 2017.

101. బోజ్జాతారకం, *కులం వర్గం.* హైదరాబాదు: హైదరాబాదు బుక్ ట్రస్ట్. 2013.

102. భక్తవత్సలరెడ్డి. ఎన్. స్వాతంత్ర్యానంతర కాలాన తెలుగు కవిత. హైదరాబాదు: నాగపట్ల పబ్లికేషన్స్, 1986

103. భవానిదేవి, సి. నది అంచున నడుస్తూ. హైదరాబాద్: హిమబిందు పబ్లికేషన్స్, 2017.

104. మంజులత, ఎ(సం). తెలుగులో కవితోద్యమాలు. హైదరాబాదు: తెలుగు అకాడమీ, 2003.

105. మందేశ్వరరావు, వడలి. పాశ్చాత్య సాహిత్య విమర్శ చరిత్ర – సిద్ధాంతాలు. హైదరాబాదు: తెలుగు విశ్వవిద్యాలయం, 1994.

106. మల్లయ్య, కాలువ. కుల రహిత భారతం. హైదరాబాదు: సమాంతర పబ్లికేషన్స్, 2018.

107. మల్లయ్య, కాలువ. *జీవన దృశ్యాలు.* కరింనగర్: సామాజిక భారత్ ప్రచురణలు. 2014.

108. మల్లయ్య, కాలువ. బహుజన రాజ్యం. హైదరాబాద్: భూమి బుక్ ట్రస్ట్, 2019.

109. మల్లయ్య, కాలువ. మీ రాజ్యం మీరేలండి. హైదరాబాదు: సామాజిక భారత్ ప్రచురణలు, 2016.

110. మల్లా రెడ్డి, కొండి(సంపా). *అలికిడి*. మెదక్: తెలంగాణ రచయితల వేదిక, 2013.

111. మల్లా రెడ్డి, కొండి(సంపా). *ఎనగర్ర*. మెదక్: తెలంగాణ రచయితల వేదిక, 2013.

112. మల్లికార్జున్, పి. *తెలుగులో దళిత కవిత్వం – రూపం, వస్తువు*. హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయం ఎం.ఫిల్. అముద్రిత సిద్ధాంత గ్రంథం, 1997.

113. యాదగిరి, సిద్దెంకి. *బతుకు పాఠం*. దరువు ప్రచురణలు, 2014.

114. యాదగిరి,సిద్దెంకి. *మాతొవ్వ*. హైదరాబాదు: దరువు ప్రచురణలు, 2008.

115. యాదయ్య, బెల్లి. *నేను గొరెల్ని కాస్తుంటాను*. నల్లగొండ: పదం ప్రచురణలు, 2011.

116. యువ భారతి రజతోత్సవ సదస్సు పత్రాలు. స్త్రీవాద ధోరణులు–సమకాలీన సాహిత్యం. హైదరాబాదు: యువ భారతి సాహితీ సాంస్కృతిక సంస్థ, 1994.

117. యెండ్లూరి. *తెలుగు నాట దళిత ఉద్యమం.* హైదరాబాదు: సమాంతర పబ్లికేషన్స్, 2017.

118. రంగనాథాచార్యులు, కె.కె. (సంపా). *ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు.* హైదరాబాదు: ఆంధ్ర సారస్వత పరిషత్తు, 2005.

119. రఘుపతిరావు, జె. ఎస్. దళిత ప్రస్థానం. హైదరాబాద్: జనశ్రుతి పబ్లికేషన్స్: 2004.

120. రజిత, అనిశెట్టి. *అనగనగా కాలం*. హైదరాబాదు: చరిత ఇంప్రెషన్స్, 2005.

121. రజిత, అనిశెట్టి. *ఉద్విగ్న*. వరంగల్: రుద్రమ్మ ప్రచురణలు, 2013.

122. రజిత, అనిశెట్టి. *నిర్భయాకాశం కింద*. వరంగల్: రుద్రమ్మ ప్రచురణలు, 2016.

123. రమేష్, దప్పోల్ల(సంపా). *కువ్వ*. హైదరాబాదు: బహుజనం సాంస్కృతిక వేదిక, 2016.

124. రమేష్, దప్పోల్ల(సంపా). *చిటిక కోలా దండోర*. హైదరాబాదు: బహుజనం సాంస్కృతిక వేదిక, 2016.

125. రవికుమార్, పి. *వలసానంతర బహుజన నవలలు – విమర్శనాత్మక అధ్యయనం*. హైదరాబాదు: హైదరాబాదు విశ్వవిద్యాలయం పిహెచ్.డి. అముద్రిత సిద్ధాంత గ్రంథం, 2015.

126. రవీందర్, పసునూరి. తెలంగాణ గేయ సాహిత్యం – ప్రాదేశిక విమర్శ. పీహెచ్డి పట్టా కోసం హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయానికి సమర్పించిన సిద్ధాంత గ్రంథం. 2012.

127. రాందాస్, రూపావత్. తెలంగాణలో గిరిజనులు – తిరుగుబాట్లు. హైదరాబాదు: నవచేతన పబ్లీషింగ్ హౌస్, 2016.

128. రాందాస్, రూపావత్. *తెలంగాణలో గిరిజనులు తిరుగుబాట్లు.* హైదరాబాదు: నవచేతన పబ్లిషింగ్ హౌస్, 2016.

129. రాజారాం, జె(సంపా). *కాలంబు రాగానే...*వరంగల్: బంజారా రచయితల సంఘం, 2017.

130. రాజాహుస్సేన్, ఏ. తిరంగా ముసల్మాన్. రామయ్య విద్యాపీట్టం, కోదాడ. 2006.

131. రాజు, మద్దెల. మాస్టార్జీ దళిత గీతాలు మూలవాసుల సిద్ధాంతం. హైదరాబాదు: భాగ్యనగర్ బుక్ ట్రస్ట్, 1998

132. రాజ్యశ్రీ, కేతవరపు. *ఆకాశాన్ని మింగాలని.* నల్లకుంట: మార్వేలాస్ ప్రింటర్స్, 2014.

133. రాధేయ. కవిత్వం ఓ సామాజిక సత్యం. అనంతపురం: ఉమ్మడిశెట్టి సాహితీ ప్రచురణలు, 2013.

134. రామానుజం సుజాత లక్ష్మణ్. *మనసు పొరల్లోంచి.* కరీంనగర్: సాహితీ సోపతి, 2016.

135. రాములు, గనిశెట్టి. గోసంగులు ఎవరు. నిజమాబాద్: అంకుష్ ప్రింటర్స్ 2015.

136. రాములు, దామెర. భిన్నకాలం. హైదరాబాదు: పాలపిట్ట బుక్స్, 2017.

137. రాములు,బి.ఎస్, *బహుజన తత్వం.* హైదరాబాదు: విశాల సాహిత్య అకాడమీ ప్రచురణ, 2003.

138. లక్ష్మయ్య, మల్లెపల్లి. *దళితపక్షం(1).* హైదరాబాదు: సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్, 2010.

139. లక్ష్మీనరసయ్య, జి(సంపా). *చిక్కనవుతున్న పాట.* విజయవాడ: కవిత్వం ప్రచురణలు,1995.

140. లక్ష్మీనరసయ్య, జి. *కవిత్వ నిర్మాణ పద్ధతులు.* హైదరాబాదు: ప్రతీక ప్రచురణలు, 2015.

141. లక్ష్మీనరసింహ, కె.పి. *వెన్నెలవాడ.* హైదరాబాదు: హిమాలయ గ్రాఫిక్స్, 2017.

142. లక్ష్మీనారాయణ, కె(సంపా). *దళిత కవిత్వం-1.* అనంతపురం: రమా పబ్లికేషన్స్, 2002.

143. లక్ష్మీనారాయణ, కె(సంపా). *దళిత కవిత్వం-2.* అనంతపురం: రమా పబ్లికేషన్స్, 2003.

144. లక్ష్మీనారాయణ, గంగిశెట్టి. *సాహిత్య పరిశోధన కళ: విధానం.* హైదరాబాదు; హిమాలయా గ్రాఫిక్స్, 2017.

145. లక్ష్మీనారాయణ, పి. *అరచేయి ఆకాశం.* హైదరబాద్: జనమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక, 2014.

146. వద్త్య, పంతులు. *నసాబ్*.హైదరాబాదు: మేగ్యా తండా ప్రచురణలు, 2008.

147. విజయ విహారం. బి. సి. కుర్చీలపై అగ్ర కులాల కబ్జా ఎన్నాళ్ళు?. హైదరాబాద్: జైభారత్ పబ్లికేషన్స్, 2008.

148. విజయ, బండారు. *తడి ఆరని దుఃఖం.* హైదరాబాద్: నవ్య ఆర్ట్ ప్రింటర్స్, 2016.

149. విజయభారతి, బి(సంపా). *డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రచనలు-ప్రసంగాలు సంపుటం-4* . హైదరాబాదు: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 1993.

*150.* విజయలక్ష్మి పండిట్, పి. ఆకాశంలో అర్ధభాగం. హైదరాబాదు: సి. ఆర్. రెడ్డి. పబ్లికేషన్స్, 2009.

151. విద్మహే, కాత్యాయని. తెలుగునాట మహిళల ఉద్యమం. న్యూడిల్లీ: సాహిత్య అకాడమి, 2009.

152. విప్లవ రచయితల సంఘం. *కవితా ఝుంకార్.* చరిత ఇంప్రెషన్స్, 2013.

153. విప్లవ రచయితల సంఘం. *మంది పాట ఉరవడిలో*...చిక్కడపల్లి: సూర్య గ్రాఫిక్స్, 2016.

154. విరసం. *లక్షింపేట.* హైదరాబాదు: చరిత ఇంప్రేషన్స్, 2012.

155. విల్సన్ సుధాకర్, తుల్లిమల్లి. *మాకు ఒక భాష కావాలి.* హయ్దరాబాద్: విజయ భారతి పబ్లికేషన్స్, 2013.

156. వీరభద్రాచారి, ఎ.వి. *ఆమె వేకువ.* హైదరాబాదు: చరిత ఇంప్రేషన్స్, 2012.

157. వీరభద్రాచారి, ఎ.వి. *దర్పణం.* హైదరాబాదు: చరిత ఇంప్రేషన్స్, 2014.

158. వెంకటేశ్వరరావు, దార్ల. *దళిత సాహిత్యం మాదిగ దృక్పథం.* హైదరాబాదు: సొసైటీ & ఎడ్యుకేషన్ ట్రస్టు, 2008.

159. వెంకటేశ్వరరావు, దార్ల. *నెమలికన్నులు.* హైదరాబాదు: మంజుశ్రీ ప్రచురణలు, 2016.

160. వెంకటేశ్వరరావు, దార్ల. *బహుజన సాహిత్య దృక్పథం.* హైదరాబాదు: సొసైటీ & ఎడ్యుకేషన్ ట్రస్టు, 2012.

161. వెంకటేశ్వరావు, దార్ల. *పునర్మూల్యంకనం.* హైదరాబాదు: సొసైటీ & ఎడ్యుకేషన్ ట్రస్టు, 2010.

162. వెంకటేశ్వర్లు, బూదాటి. *తెలుగు సాహిత్య విమర్శ.* హైదరాబాదు: హిమకర్ పబ్లికేషన్, 2014.

163. వెంకట్ పవర్, ఆమ్ గోత్. *మరో లదణీ.* తెలంగాణ: గోర్ పరివార్ సాహిత్య పరిశోధక సంస్థ, 2017.

164. వెంకట్, దండి. *అక్షర'దండి'యాత్ర.* హైదరాబాదు: సాయి తిరుమల ప్రింటర్స్, 2017.

165. శరత్ జ్యోత్స్నారాణి. ఎస్. స్వాతంత్ర్యానంతర తెలుగు కవిత వస్తువు, రూపం, శిల్పం. హైదరాబాదు: జ్యోత్స్న కళాపీఠం. 2003.

166. శర్మ, ఆర్. ఎస్. *శూద్రవర్ణం ఎలా పుట్టింది.* హైదరాబాదు: హైదరాబాదు బుక్ ట్రస్ట్, 2016.

167. శాంసన్, పిల్లి. దళిత సాహిత్య చరిత్ర. గుంటూరు: స్వీయ ప్రచురణ, 2000.

168. శాస్త్రి, ఎం .వి .ఆర్. మనుధర్మం మనకు గిట్టని మనువు. హైదరాబాద్: దుర్గా పబ్లికేషన్స్, 2018.

169. శిఖామణి. *ఒక మాట చెప్పివెళ్లు.* హైదరాబాద్: కవిసంధ్య గ్రంథమాల, 2017.

170. శిఖామణి. *గిజిగాడు.* హైదరాబాద్: కవిసంధ్య గ్రంథమాల, 2012.

171. శిఖామణి. *చూపుడువేలు పాడే పాట.* యానాం: కవిసంధ్య గ్రంథమాల, 2017.

**172.** శిఖామణి. తెలుగు మరాటి దళిత కవిత్వం. హైదరాబాద్: కవిసంధ్య గ్రంథమాల, 2015

*173.* శిఖామణి. మువ్వల చేతికర్ర. హైదరాబాద్: కవిసంధ్య గ్రంథమాల, 1987.

*174.* శిఖామణి. *సమాంతర.* హైదరాబాదు: సాహితీ రజతోత్సవ ప్రచురణలు, 2006.

175. శిలాలోలిత. *గాజునది.* హైదరాబాదు: అనుపమ ప్రచురణ, 2013.

176. శివరామకృష్ణ, పెన్నా. వచన కవిత ఆలంకారికత. హైదరాబాదు: ప్రవాహినీ ప్రచురణలు, 2018.

177. శివశంకర్. పాపినేని. కవితా ఓ కవితా (తెలుగు వచన కవితా సంకలనం). విజయవాడ: పల్లవి పబ్లికేషన్స్, 1998.

178. శైలజామిత్ర. *రాతిచిగుళ్ళు*. ఓం సాయి గ్రాపిక్స్: నారాయణగూడ, 2013.

179. శ్రీధర్, గాజుల. *వెన్నెల కొలిమి*. హైదరాబాదు: తెలంగాణ రచయితల వేదిక, 2015.

180. శ్రీనివాస్, జిలుకర. *తత్వ*. హైదరాబాదు: ఇండస్ పబ్లికేషన్, 2017.

181. శ్రీనివాస్, జిలుకర. *పోతం*. హైదరాబాదు: ఇండస్ పబ్లికేషన్, 2012.

182. షమీ ఉల్లా, ఎస్. మైనారిటీ కవిత్వం తాత్త్విక నేపథ్యం. హైదరాబాదు: మొహరున్నిసా ప్రచురణలు, 2005.

183. షాజహాన. *దర్దీ.* హైదరాబాదు: అనుపమ ప్రచురణ, 2012.

184. షాజహానా(సంపా). *అలావా.* హైదరాబాదు: నసల్ కితాబ్ ఘర్, 2005.

185. షాజహానా. *నఖాబ్.* హైదరాబాదు: నసల్ కితాబ్ ఘర్, 2006.

186. షేక్ కరీముల్లా. ఈద్ ముబారక్. గుంటూర్: ముస్లిం రచయితల సంఘం, 2008.

187. సతీష్ చందర్. *ఆది పర్వం.*హైదరాబాదు: స్మైల్స్ అండ్ స్మైల్స్ ప్రచురణ, 2008.

188. సతీష్ చందర్. *పంచమ వేదం,* హైదరాబాదు: నవ్య ప్రచురణ.1995.

189. సతీష్, గొల్లపూడి. *న్యూజిలాండ్ నానీలు.* హైదరాబాదు: చరిత ఇంప్రెషన్స్, 2016.

190. సత్య బతుల. *కులవ్యవస్థ నిర్మాణం – వేదాలు.* హైదరాబాదు: నవచేతన పబ్లిషింగ్ హౌస్, 2016.

191. సత్యనారాయణ, ఎస్.వి. *దళిత సాహిత్య నేపథ్యం.* హైదరాబాదు: నవచేతన పబ్లిషింగ్ హౌస్, 2015.

192. సత్యనారాయణ, ఎస్వీ. *దళితవాద వివాదాలు.* హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2000.

193. సయ్యద్ గఫార్. *జనన వాంగ్మూలం.* నల్లగొండ: మట్టి ముద్రణలు, 2017.

194. సయ్యద్ నశీర్ అహమ్మద్. అక్షర శిల్పులు. గుంటూరు: అజాద్ హౌస్ ఆఫ్ పబ్లికేషన్స్, 2010.

195. సాంబయ్య, గుండిమెడ. ఉత్తర భారతాన నూరేళ్ళ దళిత సామాజిక రాజకీయ ఉద్యమాలు. హైదరాబాదు: హైదరాబాద్ బుక్ ట్రస్ట్, 2018.

196. సాబిర్. *ఒక దేశద్రోహి ప్రేమకథ*. గుంటూరు, స్వీయ ప్రచురణ, 2017.

197. సావిత్రిబాయి, పూలే. కావ్యపూలు(అనువాదం). హైదరాబాదు: అన్వేషి రీసెర్చ్ సెంటర్ ఫర్ ఉమెన్స్ స్టడీస్. 2017.

198. సింహాద్రి, ఎస్. కులం నీడలో అభివృద్ధి రాజకీయాలు. హైదరాబాదు: భూమిక బుక్ ట్రస్ట్, 2008.

199. సింహాద్రి, ఎస్. మండల్ ఉద్యమం. హైదరాబాదు: భూమి బుక్ ట్రస్ట్, 2016.

200. సిధారెడ్డి, నందిని, *కులవృత్తులు తెలంగాణ సాహిత్యం*. హైదరాబాదు: తెలంగాణ రచయితల వేదిక, 2008.

201. సుధాకర్, ఎండ్లూరి. *కొత్తగబ్బిలం*. రాజమండ్రి: మానస మనోజ్ఞ ప్రచురణలు, 2011.

202. సుధాకర్, ఎండ్లూరి. *గోసంగి*. విజయనగరం: అంబేద్కర్ సాహితీ విభాగం, 2011.

203. సుధాకర్, ఎండ్లూరి. *వర్గీకరణీయం*. రాజమండ్రి: మానస&మనోజ్ఞ ప్రచురణలు. 2004.

204. సుధాకర్, కొమ్ము. *ఉగ్గం*. నల్గొండ, గుంపు సాహితీ సంస్థ, 2013.

205. సుబ్బయ్య, వనపట్ల. *కుర్చీ*. హైదరాబాదు: హిమాలయ గ్రాఫిక్స్, 2016.

206. సుబ్బాచారి, పులికొండ. *బాడిశ మొక్కబోయింది*. హైదరాబాదు: నవోదయ బుక్ హౌస్, 2014.

207. సుబ్బారావు, దుర్గం. రాజ్యాధికారమే. హైదరాబాదు: భూమి బుక్ ట్రస్ట్, 2017.

208. సుబ్రహ్మణ్యం, జి.వి. సమాలోచనం, ఆధునికాంధ్ర సాహిత్య ప్రక్రియలపై సమీక్ష హైదరాబాద్: యువభారతి, 1980.

*209.* సుభద్ర, జూపాక. అయ్యయ్యో దమ్మక్కా.... హైదరాబాదు: దండోరా ప్రచురణలు, 2009.

210. సుభద్రాదేవి, శిలా. *నా ఆకాశం నాదే*. శ్రీ బాలాజీ ఆర్ట్ ప్రింటర్స్, చిక్కడపల్లి. 2014.

211. స్కై బాబ (సంపా). *జల్ జలా*. హైదరాబాదు: నసల్ కితాబ్ ఘర్, 2017.

212. స్కై బాబ (సంపా). *ముఖామి*. హైదరాబాదు: నసల్ కితాబ్ ఘర్, 2017.

213. స్కై బాబ(సంపా). *రజ్మియా*. హైదరాబాదు: నసల్ కితాబ్ ఘర్, 2012.

214. స్కై బాబ. అలావా. హైదరాబాదు: నసల్ కితాబ్ ఘర్, 2006.

215. స్కై బాబ. *జగ్ నేకీరాత్.* హైదరాబాదు: నసల్ కితాబ్ ఘర్, 2005.

216. స్కై బాబ. జల్ జలా. హైదరాబాదు: నసల్ కితాబ్ ఘర్, 1998.

217. స్ఫూర్తి. *పాదముద్రలు.* హైదరాబాదు: నవ తెలంగాణ బుక్ హౌస్, 2017.

218. స్వరూపరాణి, చల్లపల్లి. అస్తిత్వ గానం. విజయవాడ: మైత్రి ప్రచురణ, 2012.

*219.* హైమావతి, మందరపు. నిషిద్ధాక్షరి. హైదరాబాదు: చరిత ఇంప్రెషన్స్,2004.

*220.* The grolier international dictionary.

*221.* Websters Dictionary

*222.* Wikipedia

*223.* www.macmillan dictionary.com

224. అరపిరాల విశ్వం. వచన కవిత్వం అంటే ఏమిటి?. వీచిక. ఏప్రిల్ 1977.

225. సర్దేశాయి తిరుమలరావు. వచన పద్య – వచన కవిత్వం – పద్యవచనం. భారతి. అక్టోబర్ 1977

226. నేటి తెలుగు కవిత కొత్త పోకడలు – భారతి ఫిబ్రవరి, 1939. శ్రీరంగం శ్రీనివాసరావు. ఫిబ్రవరి, 1939

227. నడుస్తున్న తెలంగాణ సెప్టెంబర్ 2018(మాసపత్రిక). స్నేహలత, ఎం(సంపా).

228. బహుజన కెరటాలు. అక్టోబర్ 2017(మాసపత్రిక). సుబ్బారావు, దుర్గం.

# యుజిసి కేర్ జర్నల్ భావవీణలో, ఐ.ఎం.ఆర్.ఎఫ్. ఇంటర్నేషనల్ పబ్లిషింగ్ హౌస్ లో ప్రచురితమైన అంతర్జాతీయ సదస్సు పత్రాలు & వ్యాసాలు

# SIR C R REDDY COLLEGE

**(AIDED & AUTONOMOUS)**

**ELURU - 534 007, W.G. DIST. A.P. INDIA**

కందుకూరి వీరేశలింగం శతవర్ధంతి సందర్భంగా

## అంతర్జాతీయ సదస్సు International Conference

## సాహిత్యం - సంస్కరణ దృక్పథం

### साहित्यस्य संस्करणदृक्पथ: साहित्य-सुधारवादी दृष्टिकोण

**14th & 15th December 2018**

Sponsored by UGC (Autonomous Grants)

in Association with
Department of Language & Culture, Govt. of A.P.



## భావవీణ ప్రత్యేక సంచిక

International Journal of Telugu, Literary, Culture & Language Study
Special Edition. Vol - III. Dec - 2018
ISSN No. 2456-4702 (UGC approved Journal No. 42500)

**Organised by Telugu & Oriental Languages (Sanskrit & Hindi)**

*Affiliated to Adikavi Nannaya University, Rajamahendravaram*

(THRICE ACCREDITED AT 'A' LEVEL BY NAAC, BENGALURU : COLLEGE WITH POTENTIAL FOR EXCELLENCE)

AN ISO - 9001:2015 CERTIFIED INSTITUTION

భావవీణ ప్రత్యేక సంచిక
ISSN : 2456 - 4702

BHAVA VEENA SPECIAL EDDITION
UGC Approved Journal No. 42500



మా తెలుగు తల్లికి మల్లెపూదండ – మా కన్న తల్లికి మంగళారతులు

# BHAVA VEENA (భావ వీణ)

International Journal of Telugu Literary, Culture & Language Study

అంతర్జాతీయ తెలుగు సాహిత్య, సాంస్కృతిక, భాషాధ్యయన పత్రిక

Editor : Kolla Sri Krishnarao
E-mail : parisodhanatelugu@gmail.com

7989781963
9490847482.
Rohini Towers,
2/11 Brodipet,
GUNTUR-2

**Vol. 16 - Issue. 01 - Spl, Edition - Monthly - Dec 2018 - ISSN No. : 2456 - 4702**

**EDITORIAL BOARD**

*Chief Editor*
**PITTA SANTHI**
*M.A.(Tel), M.Sc(Psy).M.Ed.,M.Phil(Edu),(Ph.D).,*
C/o. **Dr. Busi Venkataswamy**
Holy Homes Apartment, Postal colony ,
4th Line,- 522 002, Guntur Dist., A.P. Cell no : 7386529274, 7989781963.

**ADVISORY COMMITTEE**

1. **Prof. G. Yohan Babu,** M.A., PhD.
Dept. of Telugu,
Andhra University, Visakhapatnam.
2. **Prof. K. Madhu Jvothi,** M.A., PhD.
Dept. of Telugu,
Sri Padmavathi Mahila University,
Tirupathi.
3. **Prof. C. Srirama Chandra Murthy,** M.A., PhD.
Dept. of Telugu, Faculty of Arts,
Benaras Hindu University, Varanasi, Utter Pradesh.
4. **Dr Bust Venkataswatny,** M.A. (Tel)., M.A (San).,
M.A (Ling)., PhD.
HOD & Research Guide, Dept. of Telugu
PAS College, Pedammdipadu.

**ASSOCIATE EDITORS**

1. Dr.**N. R. SADASIVA REDDY,** M.A.,M.Phil,PhD.
Asst. Professor,
Dept. of Telugu & Comparative Literature,
Sri Krishna Deva Raya University,
Ananthapuram, Andhra Pradesh.
2. **Dr.V.SANKARA RAO,** M.A.,M.A.,M.Phil,PhID.
Associate Professor, Dept. of Telugu,
Madras University,
CHENNAI, Tamiinadu.
3. **Dr. D. SESHUBABU,** M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept.of Hindi,
Moulana Azad National Urdu University,
HYDERABAD, Telangana.
4. **Dr. K. Lavanya,** M.Phil., PhD.
Board of Studies Chairman,
Telangana University, Dichpally,
Nizansabad, Telangana.
5. Prof. **N.V. KRISHNA RAO**, M.A.,M.Phil,PhD.
Dept. of Telugu & O.L.,
Acharya Nagarjuna University,
Najarjuna Nagar, Guntur District.
6. **Dr A. JYOTHI**, M.A.,M.Phil,PhD.
Associate Professor, Dept. of Telugu,
Kakatiya University, Warangal District.
Telangana.
7. **Dr. J. VENKATA RAMANA,** M.A.,M.Phil,PbD.
Asst.Professor, Dept.of Modern Indian Languages,
Madhurai Kamaraj University, Madhurai
Tamilnadu.
8. **Dr. N. Eswar Reddy,** M.A., PhD.
Asst. Professor, Dept. of Telugu,
Yogi Vemana University; Kadapa.

9. **Dr. P.R. Harinadh**, M.A., M.Ed., M.Phil,PhD.
Dept. of Telugu,
Regional Institute of Education (NCRT)
Manasa Gangothri, Mysore, Karnataka.

10. **Dr. B. Tirupathi**, M.A., PhD.
Associate Professor, Dept. of Telugu,
Dravidian University, Kuppam, Chittor Dist.

11. **Dr. T. SATYANARAYANA**, M.A.,M.Phil,PhD.
Asst.Professor, Dept. of Telugu,
Adikavi Nannaya University,
RAJAMUNDRY. East Godavari, A.P.

12. **Mr. D. ESWARA RAO**, M.A.,
Associate Professor, Dept.of English,
RA.S.College, PEDANANDIPADU-522 235,
Guntur, A.P.

13. **Dr.P. VLJAYA KUMAR**, M.A.,M.Phil,PhD.
Asst. Professor, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

14. **Dr.K. RAVI** M.A., M.Phil,PhD.
HOD, Dept. of Telugu, C.R. Reddy College,
West Godavari District. A.P.

15. **Dr. G. Swarnalatha,** M.A., PhD. Asst.
Proffesor, Dept. of Telugu,
Govt. Women's College (A), Guntur.

16. **Dr. V. Naga Rajyalakshmi**, M.A., PhD.
Rt Principal,Govt. Degree College, Chebrole ,
Guntur, A.P.

17. **Dr. Guntupalli Gowri**, M.A., PhD.
Dept. of Telugu,
Govt. College for Women, Guntur - 522 002.

18 **Dr. Kakani Sudhakar**, M.A., M.Phil., PhD.
Dept. of Telugu,
S.S.N. College, Narasaraopet - 522 601.

19. **Dr. K. Pushpamma,** M.A., PhD. HOD,
Dept. of Telugu,
SVRM College,
Nagaram - 522 035.

10. **Dr. P. Srinivasa Rao,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Andhra University, Visakhapathan.

11. Dr. **Ch. Praveen Kumar,** M.A., M.Phil., PhD.
PDF Scholar, Dept. of Telugu,
Kakatiya University, Warangal.

12. **Dr. N. Rambabu,** M.A., M.Phil., PhD.
Project Senior Fellow, Dept. of Classical
Literature, CIIL, Mysore.

13. Dr. **G. Sallamma,** M.A., M.Phil., PhD.
Editorial Assistat,
Centre for Publications Dravidian University,
Kuppam, Chittor Dist.

14. Dr. **M. Sangeetha Rao,** M.A., M.Phil., PhD.
Guest Faculty, Dept. of Telugu,
Central University of Andhra Pradesh,
Ananthapuram District. A.P.

15. **Dr. M. Prasad,** M.A.,M.A. (San)., Ph.D. Diploma M Maliyalam.
School Assistant (Telugu)
Govt. High School,
Rapuru, SPSR Nellore.

16. **Dr. V. Triveni**
Head & Assistant Professor,
Dept. of Telugu Studies,
Telangana University, Dichpally, Nizamabad.

**LEGAL ADVISER**

**Dr. A. GURAVAIAH,** *M.A., L.L.M., PhD.,*
Principal & Research Guide, Dept., of Law, A. C. Law College, GUNTUR - 522 002, A.P.

**COVER PAGE & PAGE SETTING**

**TENALI PRAKASH,** G.L.S. ENTERPRISES, Guntur. 9494 660 509

గమనిక : రచయితల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు – ఎడిటర్

Edited, Printed, Published and owned by Kolla Srikrishna Rao, Rohini Towers, 2/11 Brodipet, GUNTUR - 522 0022. Andhra Pradesh. Cell : 7386529274, 7989781963.
E-mail : parisodhanatelugu@gmail.com.Printed at : GLS Enterprises, Kavitha Nagar, Guntur - 522 002. Ph : 9703301698

# SIR C R REDDY COLLEGE

***(AIDED & AUTONOMOUS)***

ELURU-534 007, W.G.DIST. A.P., INDIA

Affiliated to Adikavi Nannaya University, Rajamahendravaram

(Thrice accredited at 'A' level by NAAC, Bengaluru: College with potential for Excellence)

**AN ISO-9001:2015 CERTIFIED INSTITUTION**

In Association with **LANGUAGE AND CULTURAL DEPARTMENT, GOVT OF A.P.**

Two Day International Conference on

LITERATURE - REFORMED PERSPECTIVE



అంతర్జాతీయ సదస్సు

సాహిత్యం - సంస్కరణాదృక్పథం

**साहित्य-सुधारवादी दृष्टिकोण**

साहित्यस्य संस्करणादृक्पथः

**Sponsored by**
**UGC, NEW DELHI**
**(Under Autonomy Grant)**

ज्ञान - विज्ञानं विमुक्तये

***14th & 15th DECEMBER 2018***

Organised by

DEPARTMENTS OF TELUGU & ORIENTAL LANGUAGES (SANSKRIT & HINDI)

SIR C. R. REDDY COLLEGE, ELURU



# విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| 01. | సమాజంలో మార్పుకోసం చేసిన ఒక అతి తీవ్ర ప్రయత్నం దిగంబర కవిత్వం | - డా. గోనిపాటి ధర్మారావు | 001 |
| 02. | స్త్రీవాద సాహిత్యం - సామాజిక స్పృహ | - డా. పి. విజయ కుమార్ | 009 |
| 03. | గురజాడ రచనలు సంస్కరణ - దృక్పథం | - డా॥ పి.ఎస్.బి.ఆర్.ఎస్.ఎస్.శర్మ | 015 |
| 04. | శారద లేఖలు-స్త్రీ చైతన్యపు రేఖలు | - నామా శ్రీకాంత్ | 018 |
| 05. | శతక సాహిత్యం - నైతిక విలువలు | - జి.శ్రీనివాస్, దాసరి సుశీల్ ప్రత్యూష | 021 |
| 06. | కవి కోకిల గుర్రం జాషువా రచనలు - వస్తు వైవిధ్యము | - డా॥ ఎస్.హెచ్.పి కిరణ్ కుమార్ | 024 |
| 07. | శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు విరచిత "సత్యరాజాచార్యులు పూర్వదేశ యాత్రలు - అదుమళయాళము - ఒక పరిశీలన | - డా. ఒమ్మి రామారావు | 027 |
| 08. | దళితసాహిత్యం - ఆర్థిక చైతన్యం | - డా. ఎస్. సుజాత | 031 |
| 09 | మహాభారతం - సామాజిక ప్రబోధం | - డా॥ గెరివి ఓబలేసు | 033 |
| 10. | అదమళయాళము కథా విశ్లేషణ | - డా.నదపన వేంకటేశ్వర రావు | 037 |
| 11. | ఆధునిక పద్య కవిత్వం - దళిత స్పృహ | - డా॥ ఎస్. భీమన్న | 044 |
| 12. | ఆంధ్ర కవులు - భాషా సంస్కరణ | - పిస్సక ఆంజనేయులు | 047 |
| 13. | భీష్మ - జి. క్రిష్ణ అభ్యుదయ జీవన ఆదర్శం | - డా॥ టి. మాల కొండయ్య | 050 |
| 14. | "తెలుగు పద్య నాటకం - హృద్య సాహిత్య సాహిత్యం" | - డా. అంగదాల వెంకట రమణమూర్తి | 054 |
| 15. | 15వ శతాబ్ది శైవ సాహిత్యరచనా విశిష్టతలు | - డా॥ కె. పుష్పమ్మ | 058 |
| 16. | 'షట్' కవుల 'దిక్' అంబర సంస్కార విన్యాసం - దిగంబర కవిత్వం | - డా॥ జి. వెంకట రమణ | 064 |
| 17. | నవ్యతకు నిదర్శనం (సుకన్య) నవల | - డా.డి.జీవనశ్రీ | 075 |
| 18. | పిల్లలమర్రి - రేవుణూరి దృక్పథంలో-శకుంతల | - శ్రీమతి డి. రమణమ్మ | 078 |
| 19. | స్త్రీ వాద సాహిత్యం | - డా॥ పి. ఉష | 083 |
| 20. | సాహిత్య వనంలో నన్నయ్య గారి భారతం - కవిత్వ గుణాలు ఆచార్య దేవోభవ | - కిషోర్ కుమార్ ఎమ్.ఎన్ | 085 |
| 21. | జానపదులు - కుటుంబ బంధాలు | - డా॥ బి. సరస్వతి | 090 |
| 22. | శ్రీ గోస్వామి తులసీదాసు జీవనరేఖలు | - కనపాల.జోసఫ్ | 092 |
| 23. | కాస్మిక్ జాతి కోసం - దిగంబర కవిత్వం | - సుంకర గోపాలయ్య | 095 |
| 24. | ఆంధ్ర సాహిత్యంలో హాస్యం | - డి.ముకుందరావు | 099 |
| 25. | సాహిత్యంలో వివిధ ప్రక్రియలు | - బి.శోభారాణి, | 102 |
| 26. | భారతీయ ముస్లింల గుండె చప్పుడు - కరీముల్లా "సాయిబు" | - డా. షేక్ఇబ్రహీం | 105 |
| 27. | సాహితీ జగత్తులో రామాయణం | - ఆర్.ఎస్.ఎల్.ఆర్.జి. విష్ణుప్రియ, | 111 |
| 28. | సమాజానికి షాక్ ట్రీట్మెంట్ దిగంబర కవిత్వం | - డాక్టర్. రెంటపల్లి. రవీంద్రభాస్ | 113 |
| 29. | నవ్య సంప్రదాయోద్యమం - చారిత్రక నవలలు | - డా॥ వి. ఎస్. మంగాదేవి | 118 |
| 30. | అత్తలూరి విజయలక్ష్మి "బలి " నాటిక- సంస్కరణ ద్ృక్పథం | - లక్ష్మణరావు ఆదిమూలం (అరసి శ్రీ ) | 120 |
| 31. | శ్రీనాథుని శైవభక్తి సంస్కారము | - బి.వీరబాబు | 125 |
| 32. | "శైవ సాహిత్యం-సంస్కరణీ దృక్పథం" | - బానోతు జాంబా | 130 |
| 33. | "గబ్బిలం" - దళిత సంస్కరణ దృక్పథం | - డా. విజయ కుమార్ బందారు | 133 |

| | | |
|---|---|---|
| 34. "సాక్షి వ్యాసాలు (మొదటి సంపుటం) - సంస్కరణ దృక్పథం" | - బానోత్ వెంకటేశ్వర్లు | 137 |
| 35. గురజాడకు ముందు కథానిక - విద్యావ్యవస్థ | - బిడుగు శ్రీనివాసులు | 140 |
| 36. శాంతి నారాయణ కథలు - సామాజిక చైతన్యం | - డా ॥ బిర్రు అశోక్ | 143 |
| 37. డా॥ సి.నారాయణ రెడ్డి మూర్తిమత్వం-సాహిత్యం | - మాధవి బొల్లు | 147 |
| 38. తెలుగు సాహిత్యంలో స్త్రీవాద రచయితలు - వివిధ కోణాలు | - దామనపల్లి పృథ్వీరాజ | 150 |
| 39. తెలుగు సాహిత్యం - సంఘ సంస్కరణ ఉద్యమం | - చేబ్రోలు జఖరయ్య | 154 |
| 40. అచార్యకొలకలూరి ఇనాక్ "అస్పృశ్య గంగ" - సామాజిక స్త్రీ చైతన్యం | - డి. సునీత | 158 |
| 41. తెలుగు నాటక రంగం - నూతన ధోరణులు | - డా॥ పద్దమూడి జయరాజు | 161 |
| 42. దళిత కవిత్వం-భాష-సామాజిక చైతన్యం | - డా॥ అంబటి శ్యామ్ సుందరరావు | 168 |
| 43. శైవమత పరిచయం - ప్రాధాన్యము | - ఈదురు రాజేంద్రప్రసాద్ | 173 |
| 44. "విధ్వంసపు ఆనవాళ్ళు" "మా ఊరు" - దార్ల రామచంద్ర | - రామారావు గంజికుంట్ల | 175 |
| 45. సాహిత్యం - సంస్కరణా దృక్పథం | - జీడి రమేష్ | 179 |
| 46. జాషువా రచనలు - సంస్కరణ దృక్పథం | - జి.యమ్. మల్లీశ్వరి | 182 |
| 47. జానపదుల నమ్మకాల్లో దిష్టి | - కె. మహేష్ | 185 |
| 48. జాషువా గారి "గబ్బిలం" - సంఘసంస్కరణ దృక్పథం | - కె. పుణ్యవతి | 189 |
| 49 . తెలుగులో బహుజన వచన కవిత్వం-సంస్కరణ దృక్పథం | - రాఘవేందర్ కె | 192 |
| 50. ఉన్నవ వారి మాలపల్లి నవల సంఘ సంస్కరణల చిత్రణ | - వెంకటేశ్వరరావు కె | 197 |
| 51. సాహిత్యంలో దిగంబర కవుల కవితా ప్రవాహం | - కె. ఏసురత్నం | 200 |
| 52. ప్రయోగ కవిత్వం 'కూలిపోయే కొమ్మ' | - కడకుంట్ల లత | 203 |
| 53. తొలి తరం తెలంగాణ కథ - సంస్కరణా దృక్పథాలు | - కల్లెబోయిన కుమారస్వామి | 206 |
| 54. దళితులు-దళితసాహిత్యం | - కల్లూరి నరసింహారావు | 209 |
| 55. మహాభారతం - ధృతరాష్ట్రుడు - పాత్ర | - కత్తి శ్రావణి | 212 |
| 56. సమాజంలోని అసమానతలు సంస్కరిస్తున్న దళిత సాహిత్యం | - కొమ్ము లలిత కుమారి | 214 |
| 57. జానపద కళారూపం చిందు భాగవతం - ప్రదర్శనా పద్ధతి | - కొండిగారి బుచ్చయ్య | 220 |
| 58. 'మనుషులు మారాలి' నవల - సామాజిక సంస్కరణ | - డా॥ లింగాల మంగమ్మ | 224 |
| 59. రవీంద్రనాథ్ ఠాగూర్ నవలలు సంఘ సంస్కరణ | - యం.ఝాన్సీపావని | 228 |
| 60. జానపదుల పచ్చబొట్టు - సంస్కరణ | - యం. మాధవి | 231 |
| 61. దళితతేజం కుసుమ ధర్మన్న - సామాజిక, సాహిత్య సేవ | - యం.శంకరబాబు | 233 |
| 62. జాషువా-గబ్బిలం-సామాజిక స్పృహ | - డా॥ మొంద్రు. దాసు | 236 |
| 63. జానపద కథా - దృక్పథాలు | - మూడ్ రాజు | 239 |
| 64 తెలుగు కావ్యాలలో గిరిజనుల పరిణామ దృక్పథం | - డా॥నూనావత్ రాంబాబు | 242 |
| 65. సంఘసంస్కరణా దృక్పథం - గురజాడ కవిత్వం | - ఓ.ఎస్.ఎన్. మోహన్ | 247 |
| 66. భారతారణ్య పర్వంలో-ద్రౌపది సంస్కరణ తీరు | - పి.రాజేశ్వరరావు | 251 |
| 67. దళిత సాహిత్యం - విశ్లేషణ | - పొన్నాల ఉపేందర్ | 255 |
| 68. సంఘసంస్కరణకు నిలువుటద్దం 'నీలిలాంతరు' | - డా॥పులపర్తి శ్రీనివాసరావు | 259 |

భావవీణ ప్రత్యేక సంచిక
ISSN : 2456 - 4702
BHAVA VEENA SPECIAL ADDITION
UGC Approved Journal No. 42500

# తెలుగులో బహుజన వచన కవిత్వం-సంస్కరణ దృక్పథం

రాఘవేందర్ కె
పిహెచ్.డి. పరిశోధక విద్యార్థి
తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం
చరవాణి: 9603454727
email :krvrammananna17@gmail.com

## ఉపోద్ఘాతం

సాహిత్యం, సమాజం అనేవి రెండు కూడా నాణానికి బొమ్మ, బొరుసు వంటివి. సమాజం సాహిత్యం అనే రెండింటిని వేరు చేసి చూడలేము. ఏ భాషా సాహిత్యమయినప్పటికి ఆయా కాలంలోని సామాజిక అంశాలు సాహిత్యంలో ప్రతిబింబించడం సహజం. సమాజంలోని లోటుపాట్లను మదింపు చేస్తూ, నూతన ఒరవడిని ఏర్పాటు చేయడం కోసం సాహితీవేత్తలు తమవంతు కృషి చేస్తున్నారు. ఈ భూమ్మీద ఉన్న జీవరాశుల జీవన విధానమంతా ఒకే విధంగా ఉంటుంది. కానీ మానవజాతి జీవనం మాత్రం ఒకేలా కనిపించదు. కాలక్రమంగా భౌగోళిక సమాజంలో విభిన్న వ్యతాసాలు పుట్టుకొచ్చాయి. క్రమంగా అవి ఆచారాలు, సంస్కృతులు, సంప్రదాయాలు, కట్టుబాట్లుగా స్థిరపరుచుకున్నాయి. కొన్ని ఆచార, కట్టుబాట్ల వల్ల సామాజికంగా కొందరు ఇబ్బందులకు గురి కాబడ్డారు. దీనినే ఆధిపత్య భావజాలంగా చెప్పవచ్చు. వర్ణవ్యవస్థ, కులం, మతం, బాల్య వివాహం, సతీసహగమనం, కన్యాశుల్కం వంటివి సమాజాన్ని పట్టిపీడిస్తున్నవి. ఈ ఆచార, కట్టుబాట్లతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వారి ఆలోచన విధానంలో మార్పు రావలసిన అవసరం ఉంది. నీచమైన కొన్ని ఆచార, కట్టుబాట్లతో ఇతరులను ఇబ్బంది పెడుతున్న వారి ఆలోచనల నుండి విముక్తి చేయునదే సంస్కరణ దృక్పథం. ఒకరకంగా చెప్పాలంటే మనలోని అమానవీయ లక్షణాలను తొలగించి, మానవీయ విలువలు పెంపొందు విధానమునే సంస్కరణగా చెప్పవచ్చు. ఈ సంస్కరణ దృక్పథంతో కూడిన సాహిత్యం ఆధునిక కాలంలో విస్తృతంగా వచ్చినప్పటికి, వీటికి బీజాలు ప్రాచీన కాలంలోనే చిగురించాయి. పాల్కురికి, అన్నమయ్య, వేమన వంటి వారి సాహిత్యాలలో సంస్కరణ దృక్పథం ఎక్కువగానే కనిపిస్తుంది.

తెలుగులో ఆధునిక కాలంలో సంస్కరణ దృక్పథంతో కూడిన సాహిత్యం విస్తృతంగా రావడం జరిగింది. "ఆంధ్రదేశములో పందొమ్మిదవశతాబ్ది అంతముననే వీరేశలింగం గారు సంఘసంస్కరణ మహోద్యమము ప్రారంభించిరి. ఇరువదవశతాబ్దినుండి ఆయన ఉద్యమము మరింత విజృంభించినది. వీరేశలింగం గారికి ఈ ఉద్యమ నిర్వహణలో రఘుపతివేంకటరత్నంనాయుడు గారు కుడిభుజమై నిల్చిరి. భాషా సాహిత్యరంగములలో గిడుగు గురజాడవలె, సంఘసంస్కరణరంగములో ఈ యిరువురు మహానుభావులు సూర్యచంద్రులవలె ప్రకాశించిరి"(నారాయణ రెడ్డి, సి. 2007: 420). కందుకూరి వీరేశలింగంగారు సమాజంలో ఉన్న మూఢాచారలను తొలగించడం కోసం సాహిత్యాన్ని ఆయుధంగా చేసుకుని విస్తృతమైన రచనలు రాశారు. తదనంతరం విస్తృతమైన సంస్కరణోద్యమ సాహిత్యం వెలుగులోకి వచ్చింది. సమాజ సంస్కరణ దృక్పథ కోణం నుండే స్త్రీవాదం, దళిత వాదం, మైనారిటీ వాదం, బి.సి. వాదాలు వెలువడినయి. ఆధిపత్య భావజాలానికి గురవుతున్న ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలందరు ఏకమై సమాజంలో సమతాభావాన్ని కలిగించే ఉద్దేశ్యంతో బహుజనోద్యమ సాహిత్యం వెలుగులోకి వచ్చింది. సామాజిక సంస్కరణ దృక్పథంతో వెలువడిన బహుజన వచన కవిత్వాన్ని ఈ పత్ర సమర్పణకు స్వీకరించాను.

## బహుజన వచన కవిత్వం-సంస్కరణ దృక్పథం

భారతదేశంలో క్రీస్తు పూర్వం పదిహేనువందల సంవత్సరాలకు పూర్వమే మంచి నాగరికతతో విలసిల్లినది. భారతదేశంలోని ప్రజలు నేటికి కూడా అన్ని సౌకర్యాలతో ఆనందంగా జీవించలేకపోతున్నారు. కూడు, గుడ్డ, గూడు అనే కనీసవసరాలు లేక ప్రజలు అల్లాడిపోతున్నారు. పట్టణాలలో మురుగునీరు సమస్య విపరీతంగా ఉంటుంది. సాంకేతిక యుగంలో కూడా మనుషులు కనీసవసరాలు పొందడానికి ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. అలాంటిది క్రీస్తు పూర్వం పదిహేనువందల సంవత్సరాలకు పూర్వమే భారతదేశం నాగరిక అభివృద్ధి సాధించగలిగింది. నాగరికంగా దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలోనే చాతుర్వర్ణ వ్యవస్థ విధానం అమలయ్యింది. "సకల సృష్టికర్త అయిన బ్రహ్మ ముఖం నుంచి బ్రాహ్మణులు, బాహువుల నుంచి క్షత్రియులు,

జన్మించారు"(కృష్ణారెడ్డి, పానుగోటి. 2017: 10) బ్రాహ్మణులు వేద తొడల నుంచి వైశ్యులు, పాదాల నుంచి శూద్రులు జన్మించారు"(కృష్ణారెడ్డి, పానుగోటి. 2017: 10) బ్రాహ్మణులు వేద శాస్త్రాలను చదువుతూ దేవతలకు యజ్ఞయాగాదులు చేయాలని, క్షత్రియులు రాజ్యపాలన చేయాలని, వైశ్యులు వ్యాపారం చేయాలని, శూద్రులు పై మూడు వర్ణాలవారికి సేవచేస్తూ బ్రతకాలని నిర్దేశించారు. వర్ణాశ్రమం నుండి వెలివేసిన వారిని అవర్ణులు(అతిశూద్రులు) అంటారు. వీరిని అంటరానివారిగా భావించి చిత్రహింసలకు గురిచేశారు. బ్రతకడానికి కావలసిన కనీసవసరాలు కూడా వారికి దక్కకుండా చేశారు. బహుజనుల వెనుకబాటుకు కారణమైన వర్ణ వ్యవస్థ ధిక్కరణ గుడిపల్లి నిరంజన్ 'అది...' కవిత్వంలో పేర్కొన్నారు.

"అది/ప్రజలను వేల సమూహాలుగా/ విడదీసింది!
ఆత్మీయతకు అనురాగానికి/ఆలవాలంగా ఉండడంపోయి
అనైక్యతకు నిలయమైంది!/మనిషి పుట్టక ముందే/వృత్తిని నిర్ణయించింది
విద్య అగ్రవర్ణాల/గుత్తాధిపత్యమన్నది/సాంఘిక వివక్షను/మూఢనమ్మకాలను
కుల విభజనను ఉత్పత్తి చేసింది/ఆ పుస్తకం!
మానవత్వాన్ని మానవీయ విలువలను/దహిస్తూనే ఉంది
తరతరాల అంటరానితనాన్ని/వెంటతీసుకొని/సతీ బాల్య వివాహాలను
బహిరంగంగా సమర్ధించింది"(నిరంజన్, గుడిపల్లి. 2016: 108)

మనుసిద్ధాంతం ప్రకారం మనుషులను నాలుగు వర్ణాలుగా విభజించారు. ఈ విధానం వల్ల పుట్టుకనే మనం ఎలా జీవించాలనేది నిర్ణయించింది. ఈ విభజన ఆధిపత్య, అసమానతకు దారి తీసింది. వర్ణవ్యవస్థ విధానం వల్ల అత్యధికంగా ఉన్న శూద్ర, అతిశూద్ర వర్ణాల ప్రజలు సమాజంలో అన్ని రకాలుగా వెనుకబాటుకు గురయ్యారు. అమానవీయ లక్షణాలతో కూడిన అంటరానితనం, బాల్యవివాహాలను బహిరంగంగా సమర్థించేంత దిగజారుడుతనం ఇప్పటికి ఈ సమాజంలో ఉంది. ఈ మూఢత్వం నుండి బయటపడాలనేదే కవి ఉద్దేశం.

అనాదిగా అంటరానితనం అంటువ్యాధిగా పట్టిపీడిస్తున్నది. నేటికి చాతుర్వర్ణ వ్యవస్థ కారణంగా బ్రాహ్మణీయ భావజాలం కొనసాగుతుంది. అందుకుగాను ఈ మధ్య జరిగిన సంఘటనలను తార్కాణంగా చెప్పవచ్చు. పీడిత కులాలవారు కాలుమీదకాలు వేసుకున్నా, ఎదురు మాట్లాడినా, చెప్పినపని చేయకున్నా, ఘనంగా పెళ్లి చేసుకున్నా, కులాంతర వివాహాలు చేసుకున్నా, నచ్చిన ఆహారం తిన్నా హత్యలకు, దాడులకు గురవుతున్నారు. కర్ణాటకలో గుడిలోకి దళితుడు వెళ్ళినందుకు మలాన్ని తినిపించిన సంఘటనకు చలించి, శిఖామణి తన ఆవేదనను 'వాడే అశుద్ధ మానవుడు' కవితలో కింది విధంగా పేర్కొన్నారు.

"ఒక అమ్మా బాబుకు పుట్టిన మనిషి/అక్షరాల మనిషేరా/వాడు మలం తిన్నాడు
ఒరేయ్ నీ ఇరవై ఒకటో శతాబ్దం/ఆదిమ యుగం నాటి/ తుస్సుమందా/నీ స్టార్ వార్స్
రాలిపడిన వుల్కల్లా నేలకొరిగాయా?/చేతులెత్తి మొక్కే/నీ దేవుడికి ఎయిడ్స్ సోకిందా?/
ఇప్పుడు చెప్పరా/ మళ్లీ మళ్లీ అడుగుతున్నాను
ఒరే! లంజాకొడకా/ నీ పేరు మనిషా?" (శిఖామణి. 2017 : 31)

నేటికి కూడా ఉన్నత కులాలవారు పీడిత కులాలపై ఆధిపత్యం చేలాయిస్తున్నారు. ఈ కాలంలో కూడా అస్పృశ్యత చూపిస్తున్న ఉన్నత వర్ణాల వారికి మనమందరం మనుషులమనే స్పృహ కలగించాలి. అజ్ఞాన ఆలోచనతో ఉన్నత కులాలవారు దేవుడి పేరుతో సాటి మనుషులను అంటరానివారిగా చేసి చిత్రహింసలకు గురిచేయడం వంటి దురాచారాలు రూపుమాపాలనేదే కవి భావన.

ఈ దేశంలో అత్యధికంగా ఉన్న బి. సి. లు ఆర్థిక, సామాజిక రంగాలన్నింటిలో వెనుకబాటుకు గురికాబడ్డారు. వీరి శ్రామిక విధానం మీదనే దేశం ఆధారపడి ఉంది. అయినప్పటికి బి. సి. లకు సమాజంలో సామాజిక న్యాయం జరగడం లేదు. ఈ వెనుకబాటుతనం అంతమొందాలని అడపరాజు 'మేల్కోవాలె!' కవితలో ఈ కింది విధంగా సూచించారు.

"బిసి' లందరు మేల్కోవాలె!/బడుగు బలహీనతలు తరిమెయ్యాలె!!
అగ్రాధిపత్యం ఆయువు తీరగ!/సమన్యాయం సజీవం కావలె!!"
"వెనుకబడిన కులాల పేరున/వెను %--% వెనక్కి నెట్టబడుతున్నోళ్ళం!
అన్నింటిలో అవసరమొస్తూనే/అసలు విషయాల్లో/పక్కకు పెట్టబడుతున్నోళ్ళం!!"
"రావాలందరు.../రణమో రాజ్యమో తేల్చుకునేందుకు
అగ్రభావజాలమనే అమానుషాన్ని/అంతమొందించేందుకు!"
(ప్రవీణ్ కుమార్, చింతం(సం). 2016: 70)

అగ్రకుల భావజాలంతో అణచబడుతున్న బి. సి. లందరు ఒక్కటి కావలసిన అవసరం ఉంది. బి. సి. లను శూద్రులుగా చిత్రించి వేల సంవత్సరాలు బానిసలుగా చేసింది అగ్రకుల సమాజం. నేటికి కూడా ఏదో ఒక రూపంలో కూడా అణచివేత కనిపిస్తూనే ఉంది. ఇకనైన అగ్రకుల ఆధిపత్య భావజాలం నశించి బి. సి. లకు సమాజంలో సామాజిక న్యాయం జరగాలి. అందుకోసం బి. సి. లందరు ఒక్కటిగా ఉద్యమించాలని కవి పేర్కొన్నారు.

పూర్వం మాతృస్వామ్య వ్యవస్థ ఉన్న మనదేశంలో స్త్రీలను అబలగా చిత్రించి ఒక కీలుబొమ్మగా చేశారు. ఇప్పటికీ పురుషులు స్త్రీలను సమానంగా చూడలేకపోతున్నారు. స్త్రీలు అడుగడుగున లైంగిక వేధింపులకు గురవుతున్నారు. స్త్రీల బానిసత్వాన్ని అనిశెట్టి రజిత 'శతబ్దాల శృంఖలాలు' అనే కవితలో తెలిపింది.

"బానిస సమాజంలో దాసిగా,
రాచరిక భూస్వామ్యంల్లో అలంకారపు ఆటబొమ్మగా
పెట్టుబడిదారీ వ్యవస్థలో అంగట్లో మారకపు సరుకుగా
సామ్రాజ్యవాద వలస పాలనలో వట్టి కామక్రీడా సాధనంగా
వాడబ(డిన)డుతున్న స్త్రీ - తరతరాల సంకెళ్ళను ఛేదించుకొని
గుర్తింపు బిళ్ళలూ - యోగ్యతా చిహ్నాలైన మంగళసూత్రాలనబడు
యుగయుగాల ఉరిత్రాళ్ళను త్రెంచుకొని, పీడకులను, కాముకులను
ఉరిమురిమి చూస్తూ నేడు స్వేచ్ఛా సమరానికి - ఉద్యుక్తమౌతున్నది"
(రజిత, అనిశెట్టి. 2016: 35)

మన దేశంలో పితృస్వామ్య వ్యవస్థ మొదలైనప్పటినుండి స్త్రీ జీవితం మగవాడి సేవలకు ఉపయోగపడు యంత్రంగా కనిపిస్తుంది. రాచరికం, పెట్టుబడిదారీ, సామ్రజ్యవాదం వంటి ఏ వ్యవస్థ పాలనలో అయినా స్త్రీ బానిస విధానం మారలేదు. ఇంతకాలం మగాడు స్త్రీని ఆటబొమ్మగా, సరుకుగా, కామక్రీడగా ఉపయోగించుకున్నాడు. బానిస విధానానికి సంకేతమైన మంగళసూత్రమనే ఉరిత్రాడును తీసేసి, బానిస విధానాన్ని తొలగించి సమసమాజ నిర్మాణం కోసం స్త్రీలంతా ఉద్యమిస్తున్నారని కవయిత్రి పేర్కొనడం జరిగింది.

మనువాద ఆధిపత్య భావజాలంతో వేల సంవత్సరాలుగా శూద్రులు, అతిశూద్రులు అన్ని రంగాలలో వెనుకబాటుకు గురి అయ్యారు. స్వాతంత్ర్యానంతరం కులం, మతం, లింగం వంటి వివక్షలకు రాజ్యాంగం ముగింపు పలికినప్పటికి కూడా అగ్రకులాల ఆధిపత్యం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ ఆధిపత్య భావజాలం నుండి విముక్తి లభించాలనే భావనతో దండి వెంకట్ 'నాకు మనువాదం నుండి స్వాతంత్ర్యం కావాలి.' అనే కవితలో కింది విధంగా పేర్కొన్నారు.

"నాకు దేశ సంపదలో వాటా కావాలి
నాకు అగ్రకుల దాష్టీకం నుండి స్వాతంత్ర్యం కావాలి
నాకు ఆకలి నుండి స్వాతంత్ర్యం కావాలి
నాకు మూఢ నమ్మకాల నుండి స్వాతంత్ర్యం కావాలి
నాకు రిజర్వేషన్ల వ్యతిరేకుల నుండి రక్షణ కావాలి"(వెంకట్, దండి. 2017: 65)

రాజ్యాంగం అమల్లోకి వచ్చి దాదాపు డెబ్భై సంవత్సరాలు అవుతున్నప్పటికి కూడా అగ్రకుల ఆధిపత్య భావజాలంతో బహుజనులు అణచివేతకు గురవుతూనే ఉన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబాటుకు గురయ్యారు. సామాజికంగా, ఆర్థికంగా బహుజనులకు సమన్యాయం జరగడం కోసం దేశ సంపదలో వాటా కావాలనడం సముచితం. ఆధిపత్య దాడులు అంతం కావాలి. ఆధిపత్య భావజాలంతో ఇంతకాలం వివక్షకు, వెనుకబాటుకు గురైన బహుజనులకు ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించబడినవి. ఈ రిజర్వేషన్లతో విద్య, ఉపాధి పరంగా కొంతమంది బహుజనులకు లబ్ధి చేకూరుతుంది. బహుజనులకు ఉపశమనంగా ఉన్న రిజర్వేషన్లు ఎత్తివేయాలనే ఆలోచనన రావడం సరికాదని కవి సూచించాడు.

ఈ దేశంలో మత మైనార్టీల మీద దాడులు జరుగుతున్నాయి. ముస్లింలనైతే ఉగ్రవాదులని, పాకిస్తానీయులని అంటూ కొందరు బహిరంగ ప్రకటనలు చేసి వారి మనస్సులను గాయపరచిన సందర్భాలెన్నో లేకపోలేదు. మనది లౌకిక దేశం. ఇక్కడ అందరికి జీవించే స్వేచ్ఛ ఉందని జరీనా బేగం 'తిరగెయ్యలేని చరిత్ర' కవితలో పేర్కొన్నారు.

"ఈ గడ్డమీద పుట్టి ఈ గడ్డ మీద విరిసిన/అనేక రకాల మాతృభాషలు పలికే
ప్రజలలో మాదీ ఓ ఆత్మగౌరవ భాషా ప్రభంజనమే/మెజార్టీ మీదైనట్లు
మైనార్టీ మాదైనట్లు ఈనాడు/కొందరి స్వార్థ నిశ్వాసాల విశృంఖలత్వం పెరిగి
తమ స్వార్థ అస్తిత్వాలను స్థిరీకరించుకోవాలని/విషసంస్కృతిని వీచితే
చివరికి చరిత్ర వారసత్వం కూడా మిగలదు"(స్కైబాబ(సం). 2017: 30)

ఈ దేశంలో రకరకాల భాష, సంస్కృతులకు చెందిన వాళ్ళు ఎన్నో ఏళ్ళుగా ఇక్కడ స్థిరపడిపోయి జీవిస్తున్నారు. కాబట్టి ఈ దేశం ఎవ్వరి సొత్తు కాదు. ఈ దేశంలో ముస్లింలను పరాయివారిగా భావించే సంఘటనలెన్నో జరుగుతున్నాయి. మరీ ముఖ్యంగా కొందరు స్వార్థ పూరిత ప్రయోజనాలకోసం మత విద్వేషాలు పుట్టిస్తున్నారు. మత విద్వేషాలతో మనలో మనం సంఘర్షించుకుంటూ పోతే చివరికి ఈ భూమ్మీద మానవ మనుగడే ఉండదని, మతకలహాల వల్ల దేశానికి జరిగే నష్టాన్ని కవయిత్రి పేర్కొన్నది.

ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీల(బహుజనుల)కు సంబంధించి ఇప్పటివరకు విస్తృతమైన కవిత్వం రావడం జరిగింది. ఎండ్లూరి సుధాకర్ గారి 'కొత్తగబ్బిలం', 'గోసంగి', కొలకలూరి ఇనాక్ గారి 'సర్పయాగం', నటరాజు గారి 'బహుజన శాసనం', గుడిపల్లి నిరంజన్ గారి 'లంద పొద్దు', 'ఏరుక', చిత్తం ప్రవీణ్ కుమార్ గారి 'సమూహం', డప్పోల్ల రమేష్ గారి 'కువ్వ', వనపట్ల సుబ్బయ్య గారి 'కుర్చీ', జూజుల గౌరీశంకర్ గారి 'వెంటాడే కలాలు', వేముల ఎల్లయ్య గారి 'ముల్కి', విమల గారి 'వంటిల్లు', సావిత్రి గారి 'బందిపోట్లు', కొండేపూడి నిర్మల గారి 'లేబర్ రూం', షాజహానా గారి 'నఖాబ్', 'దర్దీ' ఓల్గా గారి 'మెహందీ స్త్రీల విజ్ఞప్తి', రేవతి దేవి గారి 'శిలాలోలిత', ఘంటసాల నిర్మల గారి 'ఎ కాల్ గర్ల్స్ మోనోలాగ్', పాటిబండ్ల రజని గారి 'అబార్షన్ స్టేట్మెంట్' పంతులు వద్దు గారి 'నసాబ్', సూర్య ధనంజయ్ గారి 'బంజారా నానీలు' స్కైబాబ గారి 'ముఖామి', 'రజ్మియ్య' ,'జల్ జలా', ఖాదర్ మొహియుద్దీన్ గారి 'పుట్టుమచ్చ' వంటి ప్రసిద్ధ రచనలు ఎన్నో వచ్చినవి.

## ముగింపు

తెలుగు సాహిత్యంలో బహుజన దృక్పథంతో కూడిన కవిత్వం విస్తృతంగా వచ్చింది. మనువాద ఆధిపత్య భావజాలానికి బహుజనులు ఇంతకాలం అణచివేత, అవమానాలకు గురయ్యారు. అందుకుగాను బహుజన కవిత్వంలో ఆధిపత్య భావజాలంపై తీవ్ర వ్యతిరేకత అనేది సహజంగా కనిపిస్తుంది. ఆవేశం, ఆలోచన కలగలిపి బహుజనులను చైతన్యపరుచుటకు బహుజన కవుల పాత్ర ప్రముఖమైనది. బహుజన కవిత్వం ఎంత ఆవేశపూరితంగా కనిపించిన, వారి అంతిమ లక్ష్యం మాత్రం ఆధిపత్య భావజాలాన్ని అంతమొందించి, సమానతను సాధించడం అనేది గమనించదగ్గ విషయం. కావున బహుజనులంతా ఒక్కటిగా ముందడుగు వేస్తూ కులం, మతం, లింగం వంటి ఆధిపత్య ధోరణికి స్వస్తి పలికి, సమసమాజ నిర్మాణాన్ని సాధించాలనేదే బహుజన కవుల అంతిమ లక్ష్యం.

## పాదసూచికలు

1. కృష్ణారెడ్డి, పానుగోటి. మనుస్మృతి. విజయవాడ: జయంతి పబ్లికేషన్స్, 2017.
2. నారాయణ రెడ్డి, సి. ఆధునికాంధ్ర కవిత్వం సంప్రదాయములు: ప్రయోగములు. హైదరాబాదు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 2007.
3. నిరంజన్, గుడిపల్లి. లంద పొద్దు. నాగర్ కర్నూల్: ఫూలే-అంబేద్కర్ అధ్యయన వేదిక, 2016.
4. ప్రవీణ్ కుమార్, చిలం (సంపా). సమూహం. హైదరాబాదు: బి.సి. రైటర్స్‌వింగ్, 2016.
5. రజిత, అనిశెట్టి. నిర్భయాకాశం కింద. వరంగల్: రుద్రమ ప్రచురణలు, 2016.
6. వెంకట్, దండి. అక్షర'దండి'యాత్ర. హైదరాబాదు: సాయి తిరుమల ప్రింటర్స్, 2017.
7. శిఖామణి. చూపుడువేలు పాడే పాట. యానాం: కవిసంధ్య గ్రంథమాల, 2017.

ISSN 2349 - 1353

# ARTS & EDUCATION
## INTERNATIONAL RESEARCH JOURNAL

Biannual Referred Journal
SE Impact Factor 2.58

VOLUME 7 ISSUE 1 (2020)



imrfjournals.in
Biannual Journal
Peer Refereed Journal
Open Access - Print & Online

Editors
Dr.Ratnakar D B
Dr.Jagmohan Bajaj
Dr.Mannepalli Gundala

IMRF JOURNALS

# ARTS & EDUCATION

## INTERNATIONAL RESEARCH JOURNAL

BIANNUAL JOURNAL OF INTERNATIONAL MULTIDISCIPLINARY RESEARCH FOUNDATION
FOR RATNAPRASAD MULTIDISCIPLINARY RESEARCH & EDUCATIONAL SOCIETY (REGD)

ISSN 2349-1353

Volume 7 Issue 1
2020

Editors
**Dr. Ratnakar D B**
**Dr. Jagmohan Bajaj**
**Dr.Mannepali Gundala**

CHOOSE TO BE HUGE

**IMRF International Journals**
INTERNATIONAL MULTIDISCIPLINARY RESEARCH FOUNDATION
RATNA PRASAD MULTIDISCIPLINARY RESEARCH & EDUCATIONAL SOCIETY ANDHRA PRADESH, INDIA

**ARTS & EDUCATION**
**International Research Journal**

**BIANNUAL JOURNAL OF**
**INTERNATIONAL MULTIDISCIPLINARY RESEARCH FOUNDATION**
**FOR RATNAPRASAD MULTIDISCIPLINARY RESEARCH &EDUCATIONAL SOCIETY (REGD)**

ISSN 2349 - 1353

Copyright © 2014, IMRF PUBLICATIONS
International Multidisciplinary Research Foundation
Ratna Prasad Multidisciplinary Research & Educational Society(Regd)
Andhra Pradesh, India.

**All rights reserved.**
No part of this book may be reproduced in any form of print & electronic means without the written permission of the copyright owner.

**Published by**
Ratna Prasad Multidisciplinary Research & Educational Society(Regd)
# 1-90, Near VTPS Main Gate, Ibrahimpatnam, Krishna Dt, A.P., India

**DISCLAIMER**

The authors are solely responsible for the contents of the papers compiled in this volume. The Publishers or editors do not take any responsibility for the same in any manner. Errors, if any, are purely unintentional and readers are requested to communicate such errors to the editors or publishers to avoid discrepancies in future.

**Typeset & Printing by**

**IMRFInternational Publishing House,**
# 1-90, Near VTPS Main Gate,
Ibrahimpatnam, Krishna Dt, A.P., India
Website: www.imrfedu.org
Email: info@imrf.in
Mobile : 09533421234

# CONTENTS


| | | |
|---|---|---|
| 1 | COMMUNITY SERVICES AND THEIR IMPACT ON LEADERSHIP QUALITIES AMONG COLLEGE STUDENTS OF WEST GODAVARI DISTRICT OF ANDHRA PRADESH – A STUDY<br>*Dr. Sr. Marietta D'Mello* | 1 |
| 2 | GENDER EQUALITY<br>*Dr. K.V.Padmavathi, Major Dr.P.M.Celine Rose* | 16 |
| 3 | WOMEN'S ATTEMPTS TO DEFY PATRIARCHAL SUBJUGATION IN ANITA NAIR'S MISTRESS<br>*Dr. R.Madhavi* | 22 |
| 4 | WOMEN EDUCATION AN INVESTMENT WITH FULL RETURNS<br>*G. Khyathi Pushpasri* | 25 |
| 5 | INCULCATION OF SERVICE ORIENTED LEADERSHIP TO THE FUTURE CITIZENS IN EDUCATIONAL INSTITUTIONS<br>*Dr. Sr. Marietta D'Mello* | 27 |
| 6 | GOVERNMENT SCHEMES FOR THE BENEFIT OF WOMEN AND GIRL CHILD<br>*T. Jhansi Lakshmi* | 48 |
| 7 | MEGHNA PANT'S "ONE AND A HALF WIFE" – DEMYSTIFYING THE IDENTITY OF INDIAN WOMEN IN GENDERED SOCIETY<br>*M.K. Padma Lata, Dr. Prof S. Prasanna Sree* | 52 |
| 8 | A PRECARIOUS STRUGGLE OF THE SCATHING EXAMINATION FOR AFRICAN AMERICAN WOMEN IDENTITY: IN THE STUDY OF GLORIA NAYLOR'S LINDEN HILLS<br>*Dr. Kalluru Maheswaramma* | 57 |
| 9 | POSTWOMB APOCALYPSE AND BEYOND: WASTELANDS OF DYSTOPIA IN *MAD MAX FURY ROAD*<br>*Dr. Anupama Chowdhury* | 62 |
| 10 | BLENDED LEARNING AND FLIPPED CLASSROOM IN ENGINEERING MATHEMATICS EDUCATION: THEIR EFFECTIVENESS.<br>*Keshav Kumar.K., Dr.NVSL Narasimham, A.Sreedhar* | 67 |
| 11 | MADRASA A PLACE OF INSTRUCTION IN RELIGIOUS LAW WITH SPECIAL MENTION OF MADRASA IN ELURU<br>*Dr. M Esther Kalyani Asirvadam* | 70 |

# CONTENTS


| | | |
|---|---|---|
| 12 | స్త్రీ విద్య<br>పి. శారద | 73 |
| 13 | ज्योतिषशास्त्रे अनपत्यतायोगाः<br>डा. नारायणन् नम्पूतिरि न त | 77 |
| 14 | विदुरनीतौ व्यक्तित्वविकासांशाः<br>*Dr. Leenachandra K* | 82 |
| 15 | SOCIO-ECONOMIC STATUS OF MUSLIM WOMEN IN KARNATAKA A-STUDY<br>*Naseer Ahmed.S* | 85 |
| 16 | A STUDY ON THE ATTITUDES OF TEACHERS TOWARDS THEIR PROFESSION IN PRAKASAM DISTRICT<br>*Dr. Veturi Kotaiah* | 91 |
| 17 | MANIFESTATION OF VIOLENCE – AN ANALYTICAL STUDY OF NOVELS OF SHASHI DESHPANDE, ANITA NAIR AND ARUNDHATI ROY<br>*Deepti Srinivas* | 94 |
| 18 | IMPORTANCE OF ADULT EDUCATION IN THE EMERGING SOCIETY<br>*E.Sowjanya* | 100 |
| 19 | తెలుగులో గిరిజన నాటకాలు-వస్తు, రూప వివేచన<br>డా॥పాన్‌గోత్ భగ్గు | 102 |
| 20 | GENDER MAINSTREAMING CRADLE TO GRAVE –NEED OF THE TIME<br>*Swapna Jangamashetti, Pavni Randeo* | 110 |
| 21 | THE EXEMPLIFICATION OF LINGUISTICS IN COPYRIGHTS LAW<br>*Dr. N. Vani Shree, Mariyam Rula Irshad* | 114 |
| 22 | తెలుగు వచన కవిత్వం - బి.సి వాద స్పృహ<br>రాఘవేందర్ కె | 121 |
| 23 | A STUDY ON THE LIFE-SKILLS OF UNDER GRADUATE STUDENTS IN VISAKHAPATNAM TOWN<br>*Sreekala M, Dr. D Nagaraja Kumari* | 125 |

# తెలుగు వచన కవిత్వం - బి.సి వాద స్పృహ

రాఘవేందర్ కె
తెలుగుశాఖ, హైదరాబాద్ విశ్వవిద్యాలయం
మెయిల్: krvrammananna17@gmail.com

**Received: Jan. 2020 Accepted: Feb. 2020 Published: Feb. 2020**

తెలుగు వచన కవిత్వంలో అస్తిత్వవాదాలకు సంబంధించిన స్పృహ ఎక్కువ కనిపిస్తుంది. ముఖ్యంగా మనువాద పాలనలో నిచ్చెనమెట్ల విధానం కొనసాగినందున, అగ్రకుల ఆధిపత్య భావజాలానికి శూద్ర, అతిశూద్ర వర్గాలు తీవ్రంగా నష్టపోవడం జరిగింది. నష్టానికి గురైన శూద్ర, అతిశూద్ర వర్గాల వారు ఆధునిక తెలుగు సాహిత్యంలో అగ్రకుల ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా రచనలు చేశారు. కుల ఆధిపత్య భావజాలానికి వ్యతిరేకంగా అన్ని వర్గాల వారు తమ గొంతుకను వినిపించారు. వీరనకు గురవుతున్న వారి సాహిత్యాన్ని దళిత సాహిత్యంగా పరిగణించేవారు. ప్రస్తుతం బహుజన వాద సాహిత్యంగా రూపుదిద్దుకున్నది. నాటికైన, నేటికైన ఈ దేశంలో అంటరానితనం అనేది పట్టిపీడిస్తున్న అంశం. కావున ప్రతి ఒక్కరు మొదటగా అంటరానితనపై దృష్టి పెట్టడం జరిగింది. అంటరానితనం ఎక్కువగా ఎదుర్కొనేది అతిశూద్రులైన షెడ్యూల్డ్ కులాలవారు. షెడ్యూల్డ్ కులాల సమస్యలకు, బి.సి. కులాల సమస్యలకు అంతరం ఉందనే వివాదం తెరపైకి వచ్చింది. దళిత అనే పదం అస్పృశ్యత, అవమానం, అణచివేత మొదలగు లక్షణాలు కలిగిన ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలకు వర్తిస్తుంది. "ఎస్.సి., ఎస్.టి., బి.సి., ముస్లిం., మైనారిటీలు దళితులు అని జి.లక్ష్మీనరసయ్య నిర్వచిస్తే, ఊరు దళితులైన బి.సి.లు, వాడ దళితులైన ఎస్.సి.లు ఒకటి ఎలా అవుతారు. దళిత ఉద్యమానికి బెట్ సైడర్స్ అనీ, బి.సిలు దీనాస్థిపై కావాలని సతీష్ చందర్ విమర్శించారు". ఇలాంటి కారణాలతో బి.సిలు తమను దళితుల్లో చేర్చుకోలేదని "బి.సీలను సంకేతించడానికి బహుజనులు అనే కేటగిరిని వాడుకల్లోకి తెచ్చారు. దీనితో దళిత, బహుజన అనే భావనలు ఉనికిలోకొచ్చాయి". ఇలాంటి వివాదస్పదాలతో ఈ దళిత, బహుజన వాదాలపై ఇప్పటికీ పలువురు భిన్న ధోరణులు చెబుతూనే ఉన్నారు. ఇలాంటి దళితుల్లో చీలికలు మొదలై కొంతమంది బి.సి.లు తమ ఉనికిని ప్రత్యేకంగా చాటుకునే ప్రయత్నం చేశారు. ఇలాంటి తరుణంలోనే బి.సి. వాద సాహిత్యం ప్రత్యేకంగా వెలుగులోకి వచ్చింది. మొదటగా జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో 2011లో వెంటాడే కలాలు అనే బి.సి. వాద కవితా సంకలనం వెలువడింది. ఇందులో ఇరవై మూడు మంది కవుల నుండి వెలువడిన డెబ్బైమూడు కవితలు ఉన్నాయి. తదనంతరం బి.సి. వాదం సాహిత్యంలో భాగంగా కొనసాగింపుగా వస్తూనే ఉంది.

ఈ దేశంలో అత్యధికంగా ఉన్న బి.సి. కులాలవారు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అన్నిరంగాలలో అణచివేతకు గురౌతూనే ఉన్నారు. విడివిడిగా ఉన్న బి.సి. కులాల వారు ఐక్యం కావడం అనివార్యమైన విషయంగా భావిస్తూ జూలూరు గౌరీశంకర్ 'కొలిమి' అనే కవితలో ఇలా పేర్కొన్నాడు.

"చిగించిన తలపుల్లి బిడ్డలు కొట్టుకుంటూ
మా వాళ్ళ దుఃఖపు గేట్లన్ని ఎత్తేస్తూ
చీకటి చివర్లను నరుక్కుంటూ
విసురుగా విసిరిన వడిసెల రాయిలా
నా ఆలోచనల ఆకాశ మేఘాల మెరుపులు
నా గొంతును పెకలించిన మాటల అడుగులు
మనము మనందరం అయ్యేందుకు

నన్ను నేనుగ మీ ముందుకు తెస్తున్నా" (గౌరీశంకర్, జూలూరు. 2001: 60)

బి.సి. కులాల వారిపై అగ్రకులస్థుల పెత్తనం ఎన్నో ఏళ్ళుగా చలామణీ అయ్యింది. ఈ అగ్రకుల ఆధిపత్య భావజాలానికి స్వస్తి పలికి బి.సి. కులస్థులను విముక్తి మార్గంలోకి తీసుకురావలసిన అవసరం ఉంది. వారిని సంకెళ్ళను తెంచుకొని, రాష్ట్ర విముక్తికి నుసగుందరం ఒకటి కావాలని, నేను బి.సి. చైతన్యం కోసం మీ ముందుకు వస్తున్న, ఒక్కొక్కరుగా అందరం కలిసి ముందుకెళ్దామని కవి పిలుపునిస్తున్నాడు.

మనుధర్మం ప్రకారం శూద్రులను(బి.సి. లను) నాలుగవ వర్ణంగా(అట్టడుగు వర్ణంగా) పరిగణించడం జరిగింది. వీరిని పై వర్ణాల వారు సేవకులుగా, బానిసలుగా మలుచుకున్నారు. శూద్రులను అవమాన పరచడం, హీనంగా చూడడం సర్వసాధారణంగా భావించేవారు. ఈ విధానాన్ని దండి వెంకట్ 'కాలంతో పరుగెడుతున్న కుల సమాజంలో' అనే కవిత ద్వారా శూద్ర కులాల వారిని ఎలా చూసేదు గురించేలా తెలిపారు.

"కాలంతో పరుగెడుతున్న/కుల సమాజంలో
బ్రతుకుతున్న బిడ్డలుపోక్షం..!/కులమెక్కడంటూ ప్రశ్నించే
మనిషిగా మేధా సంతతికేం తెలుసు/నా కులం బాధలు.
ఒరేయ్, గంగిరెద్దులోడా.., /ఒరేయ్ పిచ్చకుంట్లోడా...
ఒరేయ్ దొమ్మరోడా..,
ఒరేయ్ బహురూపులోడా../ఒరేయ్ వడ్డెరోడా..ఒరేయ్ చాకలోడా..
ఒరేయ్ మంగలోడా.. / అంటూ
మమ్మల్ని తిట్టకులాలకు/చిరునామా చేసిన కుల సమాజంలో
బతుకున్న బిడ్డలబోడి/బాధేం తెలుస్తుంది బడాకులం
చలామణీ బాబులకు...?" (వెంకట్, దండి. 2017: 132, 133)

ఒకప్పటిలాగ కులదూషణ ప్రత్యక్షంగా లేకపోయినంత మాత్రాన కుల వ్యత్యాసాలు లేవు అనే ప్రచారం బాగా జరిగిస్తుంది. కానీ నేటికి కూడా అణచివేత, అవమానాలు అనేది లేకుండా పోలేదు. ఎవరినైనా హీనంగా తిట్టాలనుకుంటే ఇప్పటికీ కులం పేరును ఉపయోగించడం చూస్తుంటాం. అభివృద్ధికి సూచికగా చెప్పుకునే మన దేశంలో అత్యధికంగా ఉన్న బి.సి.లు పేదరికంతో జీవనం కొనసాగిస్తున్నారు. అలాంటి వెనుకబడిన కులాలను కులాల పేరుతో గంగిరెద్దులోడా, పిచ్చకుంట్లోడా, వడ్డెరోడా, చాకలోడా, మంగలోడా, అంటూ శూద్రుల కులాల పేర్లతో తిట్టడం సహజంగా చూస్తునే ఉంటాం. 2009 సంవత్సరంలో దాసరి నారాయణరావు అధికారమంటే మంగలిషాపు కుర్చీ కాదని కులం పేరుతో హేళన చేశాడు. దీనికి బదులుగా వనపట్ల సుబ్బయ్య 'కుర్చీ' అనే కవిత్వంలో ధీటుగానే బదులిచ్చాడు.

"మేస్త్రీ/ నీది మేసే కుర్చీ/నాది ఊరుమ్మడి సేవలో తెలే కుర్చీ
నా కుర్చీకి సామాజిక సేవాభావం/నీది కుట్రల కుటిలాల కార్పోరేటు కుర్చీ
నాది కష్ట జీవుల చెమట చుక్కల కుర్చీ" (సుబ్బయ్య, వనపట్ల: 119)

–అంటూ మంగలిషాపు ప్రజాస్వామ్యానికి చిరునామాగా అర్థమయ్యేటట్లు చెప్తాడు. కింది కుల వృత్తుల్ని వ్యాపారంగా మార్చుకుంటూ కింది కులస్థుల్ని దూరం పెడుతున్న అగ్రకుల సంస్కృతిని విమర్శిస్తూ అద్భుతంగా కవిత్వీకరించాడు కవి.

ఈ దేశంలో అత్యధికంగా ఉన్న బి. సి. లు ఆర్థిక, సామాజిక రంగాలన్నింటిలో వెనుకబాటుకు గురికాబడ్డారు. వీరి శ్రామిక విధానం మీదనే దేశం ఆధారపడి ఉంది. అయినప్పటికి బి. సి. లకు సమాజంలో సామాజిక న్యాయం జరగడం లేదు. ఈ వెనుకబాటుతనం అంతమొందాలని అడవరాజు 'మేల్కొవాలి!' కవితలో ఈ కింది విధంగా సూచించారు.

"బీసి' లందరు మేల్కొవాలి!/బడుగు బలహీనతలు తరిమెయ్యాలి!!
అగ్రాధిపత్యం ఆయువు తీరగ!/సమన్యాయం సజీవం రావలె!!"
"వెనుకబడిన కులాల పేరున/వెను - వెనక్కి నెట్టబడుతున్నాక్కం!
అన్నింటిలో అవసరమొస్తూనే/అసలు విషయాల్లో/పక్కకు నెట్టబడుతున్నాక్కం!!"

"రాజాలందరు.../రణమో రాజ్యమో తేల్చుకునేందుకు
అగ్రభావజాలమనే అమానుషాన్ని/అంతమొందించేందుకు!" (ప్రవీణ్ కుమార్, చింతం(సం). 2016: 70).

అగ్రకుల భావజాలంతో అణచివేయబడుతున్న బి. సి. లందరు ఒక్కటి కావలసిన అవసరం ఉంది. బి. సి. లను శూద్రులుగా చిత్రించి వేల సంవత్సరాలు బానిసలుగా చేసింది అగ్రకుల సమాజం. నేటికి కూడా ఏదో ఒక రూపంలో కూడా అణచివేత కనిపిస్తూనే ఉంది. ఇకనైన అగ్రకుల ఆధిపత్య భావజాలం నశించి బి. సి. లకు సమాజంలో సామాజిక న్యాయం జరగాలి. అందుకోసం బి. సి. లందరు ఒక్కటిగా ఉద్యమించాలని కవి పేర్కొన్నారు.

చాతుర్వర్ణ వ్యవస్థలో భాగంగా పాదాలనుండి పుట్టిన శూద్రులను బానిసలుగా చేసి వెట్టిచాకిరి చేయించారు. వీరి దయనీయ పరిస్థితిని కొంగ్రు బ్రహ్మం కవి 'మేమే పాలించుకుంటాం' కవితలో ఇలా పేర్కొన్నారు.

"మనువుగాడి రాతలకు/మా తలరాత గిట్లయింది
ఆదినాలు నుండి వృత్తి/ఆధిపత్యాలకు సేవచేసే
అంగడి సరుకులం మేం/మురికి బట్టలను
ముల్లిగ చేసే మురికి చేపులం/గచ్చపొదల గడ్డాల గొరిగి
మీ ముఖాలకు కాంతి పూలుగా చేస్తిమి/ ఊపిరితిత్తుల నిండా
గాలి పీల్చి ఊది ఊది ఊపిరాగుతుంటే
పేరుకు మాత్రమే "సర్జరాకులం"/మా బతుకంతా "మరణాలయే"
ధనవంతుల భవంతులకు తవ్విన పునాదులం
బతుకుబండన్ని పగులగొట్టిన వర్ణత్వం
నీ లాభాపేక్ష సూత్రానికి ముక్కు దొరక్క
కత్తితో కండగ కోయడానికి సిద్ధంగున్న
మటన్ కొట్టులో మాంసం ముద్దలం/ కటిన బతుకుల 'కటికలం'
..........'చాకలి మంగలి పొత్తు/ఇంటికి చాని ఇత్తు'
అనే పిచ్చి సామెతలతో/ మా బద్వత దిద్దుకేస్తిరి
.........ఇక మేము ఫూలే -అంబేద్కర్ బాటలో నడుస్తం
మున్ముళ్ళ మేమే పాలించుకుంటాం" (ప్రవీణ్ కుమార్, చింతం(సం). 2016: 33).

వర్ణ వ్యవస్థలో భాగంగా శూద్రులు పాదాలనుండి పుట్టినారని, పైన ఉన్న బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య వర్ణాలకు సేవ చేయడమే వీరి ధర్మం అని పేర్కొన్నారు. పై వర్ణాలవారు జీవించడానికి కావలసిన అన్ని వసతులను పొందడం కోసం వెనుకబడిన కులాలను బానిసలుగా మార్చుకొని వెట్టిచాకిరి చేయించుకున్నారు. మేమంతా ఒకటి కాకుండా ఎప్పటికప్పుడు చిచ్చు పెడుతూనే ఉన్నారు. ఇదంతా గమనించినటువంటి వెనకబడిన కులాలవారు దుర్నీతుల లక్ష్యంతో ఒకటవ్వాలని నిశ్చయించుకున్నారు.

మండల్ కమీషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం బి.సి.లు సామాజిక వెనుకబాటు కారణంగా విద్య, ఉద్యోగ, ఆర్థిక, వ్యాపారం మొదలగు రంగాలన్నిటిలో వెనుకబడి ఉన్నారు. మండల్ కమీషన్ బి.సి.లకు రిజర్వేషన్ అనివార్యమైన విషయమని భావించగా 1990లో అప్పటి ప్రధానమంత్రి వి.పి. సింగ్ బి. సి.లకు రిజర్వేషన్ అమలు చేశాడు. బి.సి.లకు రిజర్వేషన్ ప్రాముఖ్యతను వి.పి. సింగ్ ఇలా పేర్కొన్నారు "జనాభాలో 52% ఉన్నవారలకు ప్రభుత్వ ఉద్యోగాలలో ఇప్పుడున్న ప్రాతినిధ్యం 12. 55%... ఇక అధికార వ్యవస్థలో అది 4.49% మించి లేదు... ఈ రీతిలో ఇప్పుడున్న సామాజిక - ఆర్థిక వ్యవస్థ పూర్తిగా వివక్షతో ఉంది... అలాంటి వారిని వ్యవస్థలో ఇప్పటికే ముందున్న వారితో సమానంగా పోటీ పడాలని చెప్పడం ఏ రీతిలో సమంజసం?" (సింహాద్రి, ఎస్. 2016: 60) అని పేర్కొన్నారు. అప్పటికే బి.ఎస్.పి పార్టీ బిసహాయించి అన్ని

పార్టీలవారు రిజర్వేషన్లపై వ్యతిరేక ఉద్యమాలు చేశారు. రిజర్వేషన్ ఉన్నప్పటికి కూడా ఇప్పటికి ఏ వ్యవస్థలో సరిగ్గా అమలు చేయడం లేదు. సరియైన న్యాయం జరగాలి అంటే 100% రిజర్వేషన్ రావాలని కొలకలూరి ఇనాక్ 'నూరు శాతం రిజర్వేషన్లు' అనే కవితలో పేర్కొన్నాడు.

"నాకు తెలియక అడుగుతాను
అందరికీ వాళ్ళ వాళ్ళ జనాభాను బట్టి
రిజర్వేషన్లు ఇస్తే నష్టమేంటి?
.....నూరు శాతం రిజర్వేషన్లు ఇవ్వండి
విద్య ఉద్యోగాలకే కాదు
వ్యవసాయ పరిశ్రమ రంగాలకే కాదు
రాజకీయాలకు వర్తింపచేయండి
నూరు శాతం రిజర్వేషన్ల వల్ల
విడిపోయిన పడిపోయిన మనుషులు
కలుస్తారు, నిలుస్తారు, పాలిస్తారు" (ఇనాక్. కొలకలూరి. 2016:53,54,55)

యాభై శాతం బహుజనులకు రిజర్వేషన్ ఉన్నప్పటికీ ఏ వ్యవస్థలో కూడా 50 శాతం ఉద్యోగాలు బహుజనులకు లేవు. దీన్నిబట్టి రిజర్వేషన్ సరిగ్గా అమలవ్వతలేదని అర్థమవుతుంది. అందుకే వంద శాతం రిజర్వేషన్ ఉండడం వలన ఎవరు ఎంత శాతం ఉంటే అంత శాతం లబ్ధి పొందవచ్చని దీనిద్వారా సమానత్వాన్ని సాధించవచ్చని కవి పేర్కొన్నాడు. విద్య, ఉద్యోగాలకే గాక మిగతా అన్ని రంగాలలో రిజర్వేషన్ వర్తింపజేస్తే అందరికీ సమాన న్యాయం జరుగుతుంది. అప్పుడు అందరూ ఒక్కటిగా కలిసి మెలిసే అవకాశం ఉంటుంది.

బుద్ధుడు, ఫూలే, సావిత్రి, పెరియార్, అంబేద్కర్, సాహుమహారాజ్ వంటి మహనీయుల ఆలోచన విధానంతో తెలుగు సాహిత్యంలో బి.సి. వాద ధోరణి కొనసాగుతుంది. నసుమాసస్వామి, డెంచనాల శ్రీనివాస్, అమ్మంగి వేణుగోపాల్, టి. ఎస్. రాములు, ఉ. సాంబశివరావు, అల్లంనారయణ, బెల్లి యాదయ్య, నాళేశ్వరం శంకర్, ప్రసేన్ వంటి ప్రముఖ కవులు బి.సి. వాద కవిత్వాన్ని విస్తృతపరుస్తున్నారు. సామాజికంగా బి.సి. లకు జరుగుతున్న అన్యాయాలపై అవగాహన కల్పించి అన్ని కులాలను ఏకతాటిపైకి తెచ్చి ఉద్యమింపచేయవలసిన అవసరం ఉంది. అప్పుడే బి.సి. లకు సరియైన న్యాయం జరుగుతుంది.

పాదసూచికలు:

1. ఇనాక్, కొలకలూరి. సర్వదాగం. అనంతపురం: జ్యోతి గ్రంథమాల, 2016.
2. గౌరీశంకర్, జూలూరు(సంపా). వెంటాడే కలాలు. కోదాడ: స్ఫూర్తి సాహితీ సంస్థ, 2001.
3. చంద్రయ్య, గోపని. నిశ్శబ్దం. మాసపత్రిక ఏప్రిల్, 2018.
4. ప్రవీణ్ కుమార్, చిలం (సంపా). సమూహం. హైదరాబాదు: బి.సి. రైటర్స్ వింగ్, 2016.
5. వెంకట్, దండి. అక్షర'దండి'యాత్ర. హైదరాబాదు: సాయి తిరుమల ప్రింటర్స్, 2017.
6. సింహాద్రి, ఎస్. మండల్ ఉద్యమం. హైదరాబాద్: భూమి బుక్ ట్రస్ట్, 2016.
7. సుబ్బయ్య, వనపట్ల. దర్ఫీ. హైదరాబాదు: హిమాలయ గ్రాఫిక్స్, 2016.

***



# SIR C R REDDY COLLEGE

(AIDED & AUTONOMOUS), ELURU, W.G. DIST. A.P. INDIA

AFFILIATED TO ADIKAVI NANNAYA UNIVERSITY, RAJAMAHENDRAVARAM, THRICE ACCREDITED AT 'A' LEVEL BY NAAC

## INTERNATIONAL CONFERENCE అంతర్జాతీయ సదస్సు

Sponsored by UGC (with Autonomy Grants)

Organised by Telugu & Oriental Languages (Sanskrit & Hindi)

In Association with Department of Language & Culture, Govt. of A.P.

## సాహిత్యం-సంస్కరణ దృక్పథం

साहित्यस्य संस्करणदृक्पथः साहित्य-सुधारवादी दृष्टिकोण

## *Certificate*

This is to certify that Dr. / Prof. / Mr. / Ms. RAGHAVENDER K

Professor / Assoc. Prof. / Asst. Prof. / Research Scholar / Student of Ph.D Scholar

University / College University of Hyderabad has participated

/ Presented a paper entitled తెలుగులో బహుజన వచన కవిత్వం - సంస్కరణ దృక్పథం

He / She also chaired a session / delivered invited talk on 14th & 15th December 2018.

Dr. Konda Ravi
CONVENER

Dr. K.V.S.P.B. Acharya
ORGANISING SECRETARY

Dr. K.A. Rama Raju
CHAIRMAN & PRINCIPAL



EL043A

**SIR C R REDDY COLLEGE ELURU, A.P**

Aided & Autonomous, Thrice Accredited with A Grade by NAAC | College with Potential for Excellence | An ISO 9001:2015 Certified Institution
Affiliated to Adikavi Nannaya University, Rajamahendravaram

**International Conference on Impact of Languages, Literature and Education on Intellectual Property Rights – 2020**

**February 28 - 29, 2020**

In collaboration with

**IMRF INSTITUTE OF HIGHER EDUCATION & RESEARCH, INDIA**

CHOOSE TO BE HUGE

Govt., of India Approved Conference : MHA Vide : F.No 42180123/CC-1590 ; MEA : F.No. AA/162/01/2020-306

**PARTICIPATION & PRESENTATION CERTIFICATE**

This is to certify that

రాఘవేందర్ కె

has participated (in person / virtually) and presented (orally / by poster) in the International Conference on Impact of Languages, Literature and Education on Intellectual Property Rights – 2020 for the paper titled

తెలుగు వచన కవిత్వం – బి.సి వాద స్పృహ

at Sir C R Reddy College, Eluru, W.G Dt, Andhra Pradesh, India
Feb 28 - 29, 2020.

Dr. K A.Rama Raju
Conference Patron
Principal, Sir C R Reddy College Eluru, W G Dt, Andhra Pradesh

Dr. Ratnakar D Bala
Conference Chairman
Director (Academics ), IMRF Institute of Higher Education & Research, India

Jointly Organized by Sir C R Reddy College, Eluru, WG Dt, Andhra Pradesh, India & IMRF India

www.imrfedu.org | Proceedings ISBN 978-81-944859-5-7

AS PER THE UNIVERSITY POLICY, ANTI-PLAGIARISM SCREENING IS NOT REQUIRED FOR THE REGIONAL LANGUAGES

Librarian
Indira Gandhi Memorial Library
UNIVERSITY OF HYDERABAD
Central University P.O.
HYDERABAD-500 046.